డా ॥ కలిదిండి వెంకటరామరాజా,
ఎమ్. ఎ. పిహెచ్.డి.,
రీడర్ (రిటైర్డ్) డి. ఎన్. ఆర్. పి.జి. కోర్సెస్

భీమవరం
తేది : 28-12-94.

హరికథా ప్రక్రియ - సామాజిక ప్రయోజనములు

" ఆప్తవాక్యము "

శ్రీమతి డా డి. శారద పరిశోధన వైదుష్యమునకు అక్షర ప్రతీకగా వెలువడిన "హరికథా ప్రక్రియ – సామాజిక ప్రయోజనములు" అను ఈ శాశ్వత వాసనా వాసిత వాగ్దేవి గ్రైవేయకమునకు ఒకనాటి గురువుగా ఈ ఆప్తవాక్యమును వ్రాయుచున్నాను-

ఆ శారదా దేవ్యనుగ్రహ ప్రభావము చేత ఈ శారద యొక్క గ్రంథము ఒక హరికథా కళావిజ్ఞాన సర్వస్వంగ సర్వాంగీణ రూపమును ధరించినందులకు నాహార్దిక ప్రశంసా మందారమాల, సాధారణంగా కేవలము పరిశోధన పట్టభద్రతకు వెలవడే గ్రంథముల వంటిది కాదిది. విద్యావివేకములకు, విజ్ఞానవైదుష్యములకు, కళామయభావనలకు, సంగీత సాహిత్య నాట్య సమాహారాత్మక హరికథా కథన దీక్షాదక్షతలకు, ఆజన్మ సిద్ధ హరికథా విశిష్ట కథన రీతులకును నిలయముగా ఈ గ్రంథము రమణీయ చైతన్య శక్తితో జాలువారే ఒక కమనీయ కళాస్రవంతి వలె రసపూరితమై కానవచ్చును. దైవదత్తమైన ప్రతిభకు అభ్యాస బలము వలన చేకూరిన వ్యుత్పన్నతకును తగిన స్థాయిలో ఈ విదుషీమణికి సంగీత సాహితీ పరిజ్ఞాన పాటవములు తోడైనందువలన బంగారముకు పరిమళ మబ్బినట్లు ఈ రచనా విన్యాసము ఒక కళా త్రివేణీ సంగమము వలె సాగినది.

పుట్టింటి వారి కళాభిమాన వైదుష్యములు, మెట్టినింటి వారి కళామయ భావనలును ఈమె రచనకు చక్కని ప్రోత్సాహ ప్రోద్బలములు కల్పించినవి. ఈమె తండ్రి శ్రీయాళ్ళబండి తాతారావ్ భాగవతార్ ఒక సుప్రసిద్ధ కథాకథకులు. పెదతండ్రి వాయులీన విద్వాంసులు. సహోదరి శ్రీమతి శ్యామసుందరి సంగీత కథన కళాదక్షురాలు. మామగారు శ్రీ డి. రాధాకృష్ణ పట్నాయక్, M.A. (Retd. Principal) అత్తగారు కీ శే శ్రీమతి విద్యావతీ దేవిగారు, భర్త శ్రీ డి. విరజానంద్, M.A. M.Ed., గారు సంగీత

సాహితీ కళాభిమాన ప్రోత్సాహకులు అయినందున ఈ రచయిత్రి ఇంత సమగ్రముగా ఇంతటి విషయ ప్రధాన గ్రంథమును వ్రాయగలిగినది.

ఈ గ్రంథము విషయ వివేచనాత్మక దృష్టితో పంచప్రకరణములుగా విభజించి కూర్చబడినది. ఆయా ప్రకరణములలో హరికథకు గల ప్రాచీన ప్రక్రియా గౌరవము, యక్షగాన హరికథా సన్నిహిత సంబంధములు, సమీపస్థ భాషలలోని హరికథలకు, తెలుగు హరికథలకును గల సామ్యవైషమ్యములు, హరికథా ప్రక్రియా నిర్వచనములు, హరికథా పితామహాది సుప్రసిద్ధ కథకుల భావ వైదుష్యములు, హరికథా సాహితీ స్థితిగతులు, కథాకథన సన్నివేశములలో కానవచ్చు నాటకీయ రీతులు, భక్తిగాన బంధుర సరస ధోరణులు, హరికథకు సంగీత నాట్యములకును గల సన్నిహిత సంబంధములు, సామాజిక ప్రయోజనములకు, జాతీయ సమైక్యమునకును హరికథా ప్రక్రియ ఉపయోగపడు రీతులును, ఇందు ప్రజ్ఞాపాటవ సముచిత రీతులతో చక్కగా విశ్లేషింపబడినవి.

హరికథా విద్యా సాధనమునకు సంగీత సాహిత్యములు రెండును పట్టిష్ట మూల స్తంభములు. కథకుడు సంగీత శాస్త్ర పరిజ్ఞానముతో బాటు శ్రావ్యకంఠస్వరము, వివిధ రాగాలాపన సామర్థ్యము, ఆరోహణావరోహణాత్మక స్వర సంచార రీతులు, కథాగత సన్నివేశములకు తగిన నాట్య భంగిమలు, నృత్య, నాట్య, విన్యాస భేదములు, సరస ప్రకటనాత్మక అంగిక విన్యాసవైఖరులు, ఆంగిక, ఆహార్య, వాచిక, సాత్విక చతుర్విధాభినయ విశేషములు, ప్రసిద్ధ భాషాసౌష్ఠవము, ప్రధాన కథకు పోషకములైన ఉపకథలు, సమయానుకూలముగా శ్లోకములు, పద్యములు, గేయములు, అష్టపదులు, తరంగములు, లక్ష్యోచితముగా గానము చేయుటయందు మెలకువ బాగుగా నేర్చి ఉండవలెను. ఒక్కమాటలో చెప్పవలెనన్న కథకుడు సకల కళావేత్తయై సమయానుకూల విన్యాసములు సాధించగలిగి యుండవలెను.

"సాంగీతికసాహితీయుత కథకుడెప్పుడు
భావగతి విశేషంబుల సరసించి
సకలకళావేత్త తానవ్వ వలెను
చతుర విన్యాస వైఖరిన్ సాధనము"
ఓ. తంజావూర్

డా॥ కలిదిండి వెంకటరామరాజు,

నండూరి రామ కృష్ణమాచార్య

1-8-76

పి.జి. రోడ్డు - 35

జవహర్ నగర్, సికింద్రాబాద్-3

అభినందనములు

డాక్టర్ దొంకాడ శారద అగర్వ హరికథా భాగవతారిణి - శ్రీ యాళ్లబండి తాతారావు గారి జ్యేష్ఠకుమారి - వ్యావహారికంగా నా మానస పుత్రిక. ఆమె వ్రాసిన గ్రంథం - కేవలం ఒక సిద్ధాంత వ్యాసం మాత్రమే కాదు. అది హరికథా విజ్ఞాన సర్వస్వ సారసంగ్రహం. ఆమెకు నా అభినందనలు. ఆశీస్సులు.

ఆంధ్ర సాంస్కృతిక సామాజిక చరిత్రలో హరిదాసులు నిర్వహించిన భూమికకు నా హృదయ పూర్వక కవితా కర్పూర నీరాజనం సమర్పించుచున్నాను.

ప్రజల కడకు చేరి - పంచు జీవన్ముక్తి
ఆంధ్ర దేశమందు హరికథకుడు:
కవన గాన నృత్యకళల ముయ్యేల గట్టి:
గడపు వన్నెల నడగుడిగ - బ్రతుకు

నండూరి రామ కృష్ణమాచార్య

(నండూరి రామకృష్ణమాచార్య)


హరికథాప్రక్రియ

సామాజిక ప్రయోజనములు

(1990 ఆంధ్రవిశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి. పొందిన గ్రంథం).

రచన

డా॥ డి. శారద, ఎం. ఏ. ఎం. ఇడి., పి.హెచ్.డి.



శ్రీ వెంకటేశ్వర పబ్లికేషన్స్,

కళానగర్, భీమవరం – 1.

YERRA NARAYANASWAMY
MEMBER OF PARLIAMENT
(RAJYA SABHA)



40, MEENA BAGH,
NEW DELHI - 110011
PHONE : 3793649

UPPULURU - 534199
WEST GODAVARI DT.
Phone : 7436, Kolamuru Exchange

శుభాకాంక్షలు

డా॥ డి. శారద గారు రచించిన "హరికథా
ప్రక్రియ - సామాజిక ప్రయోజనములు" పరిశో

ధనా గ్రంథమునందలి విషయాలను పరిశీలించా
ను. హరికథల పుట్టుపూర్వోత్తరాలు, దాని ఆదర
ణ, అభివృద్ధి వగైరాలు విస్తృతంగా వివరించి విశ్వ
రూపాన్ని అక్షరరూపంగా ప్రదర్శించి చూపారు.

ఇట్టి గ్రంథాలు ఆంధ్ర సంస్కృతీ వికాసా
నికి ఎంతగానో తోడ్పడునని ఆశిస్తున్నాను.

30/9/94

ఉప్పులూరు,

తేది : 30-9-94

(Y.NARAYANA SWAMY)

కె. బ్రహ్మానందం ఎం. ఏ. లిట్
సినీ ఆర్టిస్ట్

ఫోన్ 238361
ఫిల్మ్‌నగర్,
హైదరాబాద్
తేది 1-1-95

ఇదీ నా అభిప్రాయం

పిట్ట మాటలు

కట్టుబొట్టు

గిట్టుమేళ్

దులపెట్టుకోయ్ అను

కవితాక్షు వ్యాసం చేసిన సోదరి శారద పరిశోధనలో గట్టిదనం ఉంది.

సినీ మాటల్లో చెప్పాలంటే రచన హాట్, రచనా పద్ధతి సూపర్‌హాట్. ఆయా శాస్త్ర రచనలు నరులకే పరిమితం కావని నిరూపించిన శారదను నారీలోకం గౌరవించాలి.

పాత సినిమాలను మళ్లీ తీసి ప్రొడ్యూసర్ సొమ్ము చేసుకుంటున్నారు. అలాగే కథావస్తువును కొత్త మెరుగులతో ముస్తాబు చేసి కథకులు పేరు ఆర్జించుకుంటున్నారు.

నీతి, ధర్మం, మానవతా విలువలను చాటిచెప్పే జనరంజకమైన హరికథను మనం బ్రతికిస్తే మన సంస్కృతిని హరికథ బ్రతికిస్తుందని నమ్ముతున్న

(బ్రహ్మానందం)

Prof.T.Donappa,
Ex. Vice Chancellor
H.No. G-8
Sri Sai Apartments
HYDERABAD-500482.

HYDERABAD
3.3.95

మనసులోని మాట

శాస్త్రీయ లలిత కళా వారధికీ
జానపద కళా సర్వస్వ మహోదధికీ
మన హరికథ వారావది.
సకలకళా రూపాలకు సదా సేవధిగా
ప్రజానంద వర్ధనానికి పరమావధిగా
మూర్తినందినది ఈ కళానిధి.
శాంత శృంగార భక్తి వాత్సల్యాది రసపోషణకూ
సకలేతి హాసాల స్థానిక గాథల రమ్యచిత్రణకూ
పేరుపొందినది ఈ పెన్నిధి.
ఈ కళా మూర్తి అనుపానుల రూపురేకల పరంగా
విహంగావలోకనంగా రూపెత్తిన ప్రకృత కృతి
సర్వజనానీక సన్నిధి.

(తూమాటి దోణప్ప)

V. NARSIMHA RAO, M.A.,
Rtd. Principal,
K.G.R.L COLLEGE,

BHIMAVARAM.

DATE:

DR. SARADA is not merely good Telugu Scholar and lecturer but also a good 'Harikatha' artist. This helped her to make an indepth study of the art of Harikatha.

She traced the evolution of the art of Harikatha from the very ancient times to the present day in a careful and interesting manner. Harikatha is multi-faceted art the artist must be well versed in music, dance and drama and he must be also be a good story teller with a capacity to create humour. In Harikatha, we find a harmony of all famous forms of Art.

DR. Sarada analysed how all these various forms of arts are combined in a balanced manner in Harikatha, a great and unique art. Harikatha attained glory and prestige during the time of Adibhatla Narayana Dasa, the greatest exponent of the 'Harikatha' art. However, in recent times, there has been some decline in its importance and prestige.

But DR. Sarada emphatically and convincingly argued that it is still a very powerful instrument of propaganda in a country like India where the majority of the people are illiterate and ignorant. Harikatha can be used very effectively in making the masses aware of the various problems the country is facing such as illiteracy, population explosion, communal conflicts, etc. She also emphasised that it can also be used as an instrument of social change and reform and national integration. She has made several suggestions for the revival and encouragement of the art and if these suggestions are implemented, the Harikatha" will certainly regain its past glory and prestige.

Many see conflict between tradition and Modernity. But we find a fine harmonious blend of tradition and modernity in Dr. Sarada. That is why she is an ideal women. I wish her all success in her intellectual pursuits.

గన్నాబత్తుల సుబ్బారావు
(పెదతాత)
సాహితీబంధువు 'కళాత్రాత' అభినవభోజ
అధ్యక్షులు : త్యాగరాజు గానసభ
అధ్యక్షులు : రామరాజు భూషణ సాహిత్య పరిషత్
గౌరవ అధ్యక్షులు : అంకాల ఆర్ట్సు అకాడమీ

ఫోన్ : 4222
గన్నాబత్తులవారి వీధి,
ప గో జిల్లా
ఆంధ్రప్రదేశ్.

తేది : 31-12-94

మంగళా శాసనం

ఏ కళైనా సామాజిక ప్రవాహానికి చేరువగా ఉంటేనే పదికాలాల పాటు బ్రతుకుతుంది. మా శారద వ్రాసిన 'హరికథా ప్రక్రియ – సామాజిక ప్రయోజనాలు' గ్రంథం చదివాక నాలుగు మాటలు వ్రాయాలనిపించింది.

హరికథా పితామహుడుగా జగద్విఖ్యాతి గాంచిన ఆదిభట్లనారాయణ దాసుగారి నుండీ వారిశిష్య – ప్రశిష్యకోటి కథలు చాలా విన్నాను, వింటున్నాను. నా ఉద్దేశ్యంలో హరికథ గొప్ప కళాత్మకమైన విలువలున్న ఒకే విశిష్ట కళారూపం. ఇందు సంగీతం - సాహిత్యం - నాట్యం - ఏకపాత్రాభినయం - హాస్యం - భక్తి ఒకటేవిటి సర్వకళామయం హరికథా దివ్య కథనం.

శారద హరికథక కుటుంబంలో జన్మించింది. తండ్రి శ్రీ యాళ్లబండి తాతారావుగారు కీ.శే. శ్రీముసునూరిసూర్యనారాయణగారి ప్రియ శిష్యులు. సుప్రసిద్ధహరి కథకులు. ఇంటబుట్టిన విద్యనే వంట బట్టించుకున్న శారదమరో ప్రక్క ఉన్నత విద్యాభ్యాసం కూడా చేసి, తాను తండ్రి వద్ద అభ్యసించి, ఆరాధించి, దేశం నాలుగు చెరగులా ప్రదర్శించి, ప్రావీణ్యతను సంపాదించిన ఈ హరికథల మీదనే పరిశోధనచేసి, డాక్టరేటు పట్టాను పొందడం ఈప్రక్రియ పట్ల ఆమెకున్న ఆరాధనా భావాన్ని చాటుతున్నది.

హరికథా ప్రక్రియ ద్వారా సామాజిక ప్రయోజనం ఏవిధంగా సాధించవచ్చునో తన హర్షించదగ్గవిషయము. ఉన్నత విలువలను సంతరించుకొన్న ఈ పుస్తకము ఆద్యంతము పఠనాసక్తిని కలిగించి ప్రయోజనకరముగా తీర్చిదిద్దిరి అనుటలో అతిశయోక్తిలేదు.

ఉపసంచాలకులు, వయోజన విద్య,
కార్యదర్శి, పశ్చిమ గోదావరి అక్షరసమితి,
ఏలూరు.

19-11-94.

"కవికథకరత్న"
శ్రీమాన్ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితదాస భాగవతులు

నరసాపురం.
పశ్చిమగోదావరిజిల్లా.

నా ఆరోగ్యం ఏమీ బాగాలేదు.... నా వయసిప్పుడు 92 సంవత్సరాలు - హరికథలు చాలా వ్రాశాను..... ఇప్పుడనిపిస్తుంది. ఇంత మంచి సాహిత్యం వ్రాసింది నేనేనా అని.... అదంతా గత వైభవం. అసలు ఈ రోజుల్లో కథలు చెప్పేవారిలో మంచి సాహిత్యాన్ని చదివేవారెవరు.... ? లేరు. ఎవరిష్టం వారిది. ఒక్కొక్కరిది ఒక్కొక్క సంప్రదాయం.

తెలుగు యూనివర్సిటీ లలిత కళాపీఠం వారు 'హరికథ' అనే అంశాన్ని డిప్లమో కోర్సుగా ప్రవేశపెడుతున్నారని, దానికి సిలబసు తయారు చేసే ప్రముఖులలో శారదను కూడా ఒకరుగా గుర్తించి ఆహ్వానించారని విని సంతోషించాను. ఇది నిజంగా శుభపరిణామం. హరికథకు మళ్ళీ పూర్వవైభవం వస్తుందనిపించింది.

శారద వ్రాసిన "హరికథాప్రక్రియ - సామాజిక ప్రయోజనాలు" గ్రంథం ముద్రణలో ఉందని, దానికి నా ఆశీస్సులు పంపించమని కోరింది. శారద ఒక మహాయజ్ఞంచేసింది. దాని ఫలితాన్నిప్పుడు పొందబోతోంది. ఆమె సహజంగా చక్కని కథకురాలు. తండ్రి శ్రీ తాతారావ్ తానే శిక్షణ నిచ్చాడు. నా శిష్యుడు శ్రీ ముసుమూరి సూర్యనారాయణ తాతారావుకి గురువు. చక్కని సంప్రదాయం.

ఈమె గ్రంథం మంచి ఫలితాన్నిస్తుంది. నాకు తెలుసు. ప్రస్తుతం హరికథల పరిస్థితి ఏమంత ఆరోగ్యంగాలేదు. ఈ గ్రంథం ఒక దివ్యౌషధమై, కథకలోకానికి మేల్కొల్పుకావాలి. ఈ విషయంలో కపిలేశ్వరపురం హరికథా పాఠశాల కూడా చక్కని కృషిచేస్తుంది. వారు కూడా హరికథలకు సిలబసు తయారు చేశారు. కృషిబాగుంది. ఫలితాన్నివేచిచూద్దాం.
ఇంతకంటే వ్రాయలేను.

ఇట్లు
సం. దీక్షితదాసు

1

ప్రథమ ప్రకరణము :

హరికథా ప్రక్రియ–ప్రాచీన స్వరూపం

శాశ్వతకాయులగు సత్పురుషుల పవిత్ర సాన్నిధ్యంలో సద్ధర్మాల నాలకిస్తూ దానికి అనుగుణంగా తను నడుచుకుంటూ నూతన జ్ఞానాన్ని, అనుభవాన్ని సముపార్జించుకుంటూ, సంతృప్తికరంగా జీవితాన్ని సాగించడానికి చేసే మానవ ప్రయత్నం అనాది నుండి అనంతంగా సాగుతూ వస్తున్న ఒక సజీవ సత్యం. ఆకారమాత్రపు మనుషులుగా కాక మానవోచితములైన పరిపూర్ణ లక్షణాలచే మానవత్వాన్ని పొందినవారే జీవన లక్ష్యాలను, జీవిత సత్యాలను సాధించడానికి సమర్థతను కలిగి వుంటారని విజ్ఞ వాక్కు.

తన జీవితాన్ని సార్థకపరుచుకోవడానికి, భగవద్దత్తములైన మానసిక శక్తుల్ని విస్తరింప చేసుకుంటూ, ఈ అనంత విశ్వ మండలములో కర్మక్షేత్రమునందు ప్రవేశించి, తన స్థితిననుసరించి, ఆత్మసంస్కారాన్ని పొందడానికి జీవితమనే సమరంలో ధైర్యక్షమాది శస్త్రాలను చేబట్టి వెనుతిరిగి చూడకుండా ముమ్ముందుకు సాగిపోవు మానవుడే కీర్తి కాయుడుగా, పరిపూర్ణ వ్యక్తిగా ప్రస్తుతింపబడుతున్నాడు.

ప్రతి వ్యక్తీ తను తలపెట్టిన పని ఎంత కష్టసాధ్యమైనదైనప్పటికీ దానిని యథాశక్తి, సాధించడానికి తగినంత కృషి చాలా అవసరం. ఈనాటి మానవుడు తన బుద్ధి బలాన్ని ఉపయోగించి, పరిసరాలకు అనుగుణంగా నడుచుకుంటూనే వాటిని తనకనుకూలంగా మార్చుకుంటున్నాడు. సత్యాన్వేషణ, సుఖాన్వేషణ, సౌందర్యాన్వేషణ అనునవి మనిషిలో నిత్యమూ కొనసాగవలసిన ఉత్తమ లక్ష్యాలు. వాటి కోసం అవసరమైతే పంచభూతాలను కూడా స్వాధీనం చేసుకుంటున్న మనిషికి "అసాధ్యము" అన్న మాటకు అవకాశం ఉండదు. **" The word impossible is not in my Dictionary"**అన్న నెపోలియన్ చక్రవర్తి మాట ఈ సందర్భంలో స్మరించుకోవడం అవసరం.

ఉన్నత లక్ష్యసాధనలకోసం అంతులేని కృషిచేస్తూ, జీవితంలో అలసిపోతున్న మానవుని మనస్సుకు ఏదో ఒకరకమైన విశ్రాంతి అవసరం. మానవుని బుద్ధిని వికసింపచేసుకోడానికి అనేక రంగాలలో పురోగమిస్తూ, అనేక శాస్త్రాలతో పరిచయాన్ని పెంచుకుంటూ, 'ఏదో సాధించాలనే తపనతో పరుగులు పెడుతున్న అతని మనసు సుందరములై, సుకుమారములై, ఆకర్షణీయములైన కళల ద్వారా ఆనందాన్ని,

హాసాన్ని పొందుతుందని చెప్పడం అత్యుక్తి కాదు. దీనినే "తర్క-కర్కశ పర్వంలో సాంకేతిక విజ్ఞాన గోష్ఠిలో యితర బౌద్ధిక విషయ కాలుష్యాలవల్ల మలినమైన మనోముకురం అవిచ్ఛేదమైన కళానుశీలన సాధనమూలంగా స్వచ్ఛమై, ప్రసన్నమై, సమావేశానికి ఉన్ముఖమౌతుంది"[1] అని శ్రీ దోణప్పగారు వక్కాణించారు.

మానవుని మానసికారోగ్యానికి కళలు ఎంతగానో దోహదం చేస్తాయనే విషయం సర్వవిదితం. దీనినే సుప్రసిద్ధ హరికథకులు శ్రీ రాజశేఖరుని లక్ష్మీపతిరావుగారు వివరిస్తూ, "సకల కళాసమగ్ర స్వరూపి సర్వేశ్వరుడు. కళలన్నీ ఆ కళాసింధువులోని బిందువులే. మానవుని భౌతికారోగ్యమునకు వివిధౌషధాలూ అత్యవసరాలు. అట్లే మానసికారోగ్యానికీ, అంతర్విజ్ఞానానందాలకూ కళలు అత్యంతోపయుక్తాలు. కళావికాసమునను సరించియే సమాజ సంస్కార ప్రాభవం గుర్తింపబడుట సర్వజనైక వేద్యము కదా"[2]

కళాశబ్దమును లలితకళలుగా అనేకమంది నిర్వచించియున్నారు. అందుకొన్ని:-

"Fine arts are those in which the mind the heart and the hand go together".[3]

"This unity is the stamp of art. In a work of art two and two make not four but one".[4]

"Every work of art imposes an order, an organisation, a unity on its materials".[5]

Art has been said to be made up of relations - if we prefer to avoid the vague word relations we may say that the necessary immediate materials of all fine arts are combinations of the ideas of their particular vehicles in music combinations of the ideas of sounds, in architecture, combinations of the ideas of masses and in the other art combinations of the ideas of whatever their vehicles may be"[6]

'తనంత తాను ప్రకాశించునది, ఇతరులను ప్రకాశింపచేయునది కళ. కళ మానవుని జీవనమును మాధురీ మహితమును, సాటిలేని సుందరమును గావించి, ఉదాత్త సంస్కృతి విలసిత మొనర్చు సమర్థమైనది. కష్ట, సుఖాదికాత్మకముగు ద్వంద్వమయి ప్రకృతి నొందే తట్టుకొనలేని హృదయమునకు గిలిగింతలు పెట్టి,

1. తె.సా.వ. - శ్రీ తూమాటి దోణప్ప - పుట3

2. ఆధ్యాత్మిక ఉపన్యాసం - శ్రీ రాజశేఖరుని లక్ష్మీపతిరావు, పిడుగురాళ్ల

3. John Ruskin 4. Y.H.R - 5. Ibid 6. IBID

మానవుని లాలించి, పాలించునది కళ. [1]"

దీన్ని బట్టి 'కళ' అనే పదం యొక్క ఉత్కృష్టత మనకు అర్థమవుతుంది. కళ మానవుని వ్యక్తిత్వాన్ని మధురంగా మలుస్తుంది. హృదయ సంస్కారాన్ని ఆవిష్కరిస్తుంది. జీవిత లాలిత్యాన్ని చేకూరుస్తుంది. మనదేశంలో ప్రాచీన కాలంనుండి ప్రచారం పొందియున్న కళలు మొత్తం 64. వీనినే చతుష్షష్టి కళలని వ్యవహరించారు. వీనిలో మానవ హృదయానికి మిక్కిలి ఆకర్షణీయములై రసానందాన్ని కలిగించే కళలను "లలిత కళలు" గా వ్యవహరిస్తున్నారు. సుందరము సుకుమారమూ, ఆకర్షణీయములైన కళలు కనుక వీనికీ పేరు సార్థకమైంది. వీనినే గీతగోవిందకారుడైన జయదేవుడు విలాస కళలుగా పేర్కొనియున్నాడు.

"యది హరిస్మరణే సరసంమనో
యది విలాసకలాసుకుతూహలం
మధుర కోమల కాంత పదావళీం
శృణుతదా జయదేవ సరస్వతీం" [2]

జయదేవునిచే పేర్కొనబడిన విలాసకళలు, ప్రాచీనులచేతిలో మలచబడ్డ లలిత కళలూ ఒక్కటిగానే చెప్పవచ్చును. ఈకళలలో సంపూర్ణత్వమూ, ఆధ్యాత్మికత్వమూ సౌందర్యపిపాస, రూపొంది ఉంటాయి. మానవుడు చేయు ప్రతి పనిలోనూ కళ తాండవిస్తూనే ఉంటుంది. "మానవజీవితంలో కళలేకున్న సూర్య గోళమును కాంతి లేకుండుటయే"[3] అని శ్రీ టి.యన్.సివి. నారాయణాచార్యులుగారు వక్కాణించారు.

లలిత, శబ్దమునకు సుకుమారము, సుందరము, అనునర్థములు గలవు. సుకుమారము, సుందరములునైన కళలు గనుక వీనిని లలిత కళలు అని వ్యవహరించుచున్నారు.

మధురభావముతో కూడి నవనవోన్మేషము చెంది హృదయవలలను ఆనంద ప్రవాహంలో ఓలలాడించు కళలని అభిప్రాయము. ఇవి బాహ్యేంద్రియాలకూ, అంతరేంద్రియాలకూ ఆనందాన్ని అందిస్తాయని చెప్పవచ్చును. ఇట్టి ఆనందజనకమైన లలితకళలలో సంగీతం, సాహిత్యం, నృత్యం మున్నగునవి

1. కళాకారుడు - సమాజము, మారేమళ్ల నాగేశ్వర రావు - పు - 95
2. గీత గోవిందం జయదేవుడు శ్లో॥ 3
3. సంగీత కళలో శృంగార రచనలు - నా.క 1964, పేపులు 6

ముఖ్యమైనవిగా చెప్పవచ్చును. ఈ మూడు మానవుని ఆనందానుభూతికి సర్వవిధాలా తోడ్పడుచున్నవి.

నేటి మానవుడు విజ్ఞానవీధిలో పరువులెత్తడానికి ఎంత ఆసక్తి కనపరుస్తున్నాడో ఆధ్యాత్మిక రంగంలో అంత వెనకపడి ఉంటున్నాడు. మానవుని భౌతిక విజయం అతన్ని విషయవాంఛలవైపు మాత్రమే మళ్లిస్తుంది. కాని మానసిక విజయం అతని మోక్షమార్గాన్ని పటిష్ఠం చేస్తుంది. విషయాసక్తుడగు మానవుని పతనం భగవద్గీతలో ఈ క్రింది విధంగా పేర్కొనబడింది.

"ధ్యాయతే విషయాన్ పుంసః సంగస్తేషూపజాయతే
సంగాత్ సంజాయతే కామః కామాత్ క్రోధో భిజాయతే
క్రోధోద్భవతి సమ్మోహః సమ్మోహాత్ స్మృతి విభ్రమః
స్మృతిభ్రంశా ద్బుద్ధినాశో బుద్ధి నాశాత్ప్రణశ్యతి" [1]

విషయాసక్తుడైన మానవుడు విషయభోగాలకే దాసానుదాసుడై వ్యవహరిస్తాడు. తత్ఫలితంగా కామాంధుడుగా, దాని వలన క్రోధుడుగా, మారి మోహాన్ని ఆశ్రయిస్తాడు. దీని ఫలితంగా బుద్ధి మాంద్యం ఏర్పడుతుంది. అది అతని సర్వనాశనానికే తోడ్పడుతుంది.

భగవంతుని చేరడానికి పెద్దవారు నవవిధ భక్తిమార్గాలను పేర్కొన్నారు. వానిలో సంకీర్తనము, సేవనము, చింతనము అను నవి ముఖ్యమైనవిగా పేర్కొనవచ్చును. సంకీర్తనాన్నే మరొక విధంగా 'గానమని' చెప్పవచ్చును. భగవంతుని చేరడానికి ఈ గానాన్నే సాధనంగా ఎంచుకొని తరించిన వారు పురాణ వీధుల్లో కోకొల్లలుగా మనకు దాహరణగా కన్పిస్తారు. "శిశుర్వేత్తి, పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణిః అని ప్రాజ్ఞుల సూక్తి. భగవంతుడు సంగీతప్రియుడు. భగవదారాధనకు సంగీతం ఒక సాధనం కాగలదని చెప్పడం సత్యదూరం కాదు.

అమాత్యుడైన దశరథ రాజమౌళి తనకులగురువగు వశిష్ఠమౌనీంద్రుని ఆదేశంతో సత్సంతానార్థం పుత్రకామేష్టి నిర్వహించాడు. విభాండక మహర్షి నందనుడగు ఋష్యశృంగుడు అధ్వర్యు స్థానమలంకరించాడు. సకల వేద ధర్మ విష్ణాతులు, యజ్ఞకర్మ రహస్య సంవేద్యులు, తపోనిధులగు యాజకశ్రేష్ఠుల సహకారంతో

---

[1]. శ్రీమద్భగవద్గీత - రెండవ అధ్యాయం, - జ్ఞానయోగం - శ్లో ॥ 62, 63

యజ్ఞదీక్షితుడైనాడు దశరథరాజచంద్రుడు. ఆ సందర్భంలో నిరంతరసర్వమంగళ సిద్ధ్యర్థం నృత్యగానాది కళాప్రక్రియలతో భగవంతుని సంతుష్టులను చేశారని పురాణాలు మనకు సాక్ష్యమిస్తున్నాయి.

భగవంతుని చేరడానికి ప్రధానమార్గంగా భక్తిని ఆశ్రయించారు అనేక మంది మహానుభావులు. ఆ భక్తిని సంగీత సాహిత్యాలలో కూడా ప్రదర్శించవచ్చునడానికి త్యాగయ్య రామదాసు, కబీరు మున్నగు భక్తాగ్రేసరుల చరిత్రలు అనేకుదాహరణలుగా కానవస్తున్నాయి. "Bhakti is the connection link between man and God"[1] అని ప్రసిద్ధులు పేర్కొన్నారు. అట్టి ఈ భక్తి ప్రాణమైన తత్వం రామదాస త్యాగరాజాది భక్త శేఖరులందరు ఈ విషయం తమ జీవిత గమనం ద్వారా, రచనల ద్వారా జాతికి ప్రబోధించి, తాము తరించి, లోకానికి తరణోపాయం చూపి మనకు నిత్య ప్రాతస్మరణీయులైనారు.

'కళ' అనే పదం చాలా ఉదాత్తమైంది. ఆ కళలో జీవించేవాడు కళాకారుడు. అట్టి కళాకారుడు సంఘంలో పేరుకుపోయిన శుష్కత్వం, నీరసభావం, మానసిక వికాసరాహిత్యం మున్నగువానిని తన కళ ద్వారా, తాను జీవించే కళారంగం ద్వారా తొలగించగలడు. కళను సేవించడం ద్వారా ప్రజలలో ధర్మాసక్తి పెరిగే అవకాశముంది. కళ ప్రతి మనిషినీ ఒక పరిపూర్ణ వ్యక్తిగా మలుస్తుందని చెప్పడం అతిశయోక్తియు, అసత్యమూ కాదు.

మానవుడు వికలాంగుడై కూడా జీవించవచ్చు. కాని, మనోహీనుడై జీవించడం పరమ దుర్భరం. కనుక మానవుడు తాను మానవునిగా మహోన్నత స్థితిని పొందాలని ఆశించినపుడు అతనికి కళలతోడి సంసర్గం తప్పనిసరి. రమ్యహృదయుడగు కళకారుని రసమయ జగత్తు యదార్థ వ్యవహార నిష్ఠుర జగత్తుకంటె విలక్షణమైనది. ఏ కళాకారుని ప్రక్రియా విశేషం తన చుట్టుప్రక్కలనున్నవారి జీవితాలను యదార్థ మనోహరములుగా మార్చగలుగుతుందో ఆ ప్రక్రియా విశేషమే అత్యంత ఉదాత్తమైనది. ఒకప్పటి కళా ప్రయోజనం కేవలం మానసిక ఆనందం. కళ కళ కొఱకే నన్నది పాత వాదం. కాని ఈ నాటి కళా ప్రయోజనం సామాజిక ప్రయోజనం కావాలి. జాతీయ సమైక్యాన్ని సాధించే మహత్తర సాధనం కావాలి. ఈనాటి కళలలో ప్రధాన పాత్రధారి సామాజికుడే. నిజానికి కళాకారుడు కిరీటంలేని విశ్వనేత. రక్షకభటుల శక్తిసామర్థ్యాలు

---

1. ఆధ్యాత్మికోపన్యాసం - శ్రీ రాజశేఖరుని లక్ష్మీపతిరావుగారు

కాని, ఐశ్వర్యాంధబుద్ధుల అధికారాలు గాని సాధించజాలని మహత్తర కార్యాలని సమర్థుడైన ఒక్క కళాకారుడు సాధింపగలడని చెప్పడం అత్యుక్తి కాదు.

భగవదారాధనకు, సద్విషయ ప్రచారానికి 'హరికథ' అను కళాప్రక్రియ ఉన్నతమై, ఉదాత్తమై, ఉత్కృష్టమైన కళాస్వరూపమని చెప్పవచ్చును. ఈ కళాసంపద కథాగానముగా అనేక ధర్మాలను, నీతులను, సాహిత్యంతో గుదిగుచ్చి లోకానికి ప్రచారం చేయడానికి ఎంతగానో తోడ్పడుతుంది. హరికథకుడు సాధారణంగా ఉపనిషత్తులు పఠించి, ఆధ్యాత్మిక విషయసంపన్నుడుగా పేరుగాంచి పురాణాలు, చరిత్రలు మున్నగు ప్రాచీన సాహిత్యంతో పరిచయం కలవాడు కనుక ప్రజలలో ఆధ్యాత్మిక ప్రబోధం మాత్రమే కాక సమాజ శ్రేయస్సుకు పనికివచ్చే అనేక అంశాలను తన కథలో చొప్పించి, సమగ్రమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ, వారిని పరిపూర్ణమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి అవకాశాలు కలిగి ఉన్నాడు".1

"హరికథ ఒక విశిష్టమైన ప్రయోజన విద్యా రూపం. వినోదంతో విజ్ఞాన మందించి, ప్రజలను నైతిక మార్గవర్తనులుగా జేయు సామర్థ్యముకల ప్రక్రియ" అని హరికథా ప్రక్రియకు సామాజిక ప్రయోజనాన్ని కూడా ఆపాదించారు. కనుక హరికథ అనునది భక్తి జ్ఞాన వైరాగ్య ప్రబోధనకు మాత్రమే సాధనముకాదని, సమాజంలోని మానవాళిని ఉత్తమ మార్గవర్తనులుగా మార్చడానికి కూడా సాధనమని ఈ ప్రక్రియను పేర్కొనవచ్చును.

"Harikatha Kalakshepam is a devine service. It is the right means of adult education inculcating the genuine spirit of discipline amongst the younger generation with devotion to the lord" [2]

అని హరికథా ప్రక్రియ సాంఘిక పారమార్థిక ప్రయోజనాత్మకంగా ప్రస్తుతింపబడింది.

సంగీత, సాహిత్య, నాట్య కళల సమాహార స్వరూపమే హరికథ కనుక దీనిని త్రౌర్యత్రిక కళగా చెప్పవచ్చును. ఈ ప్రక్రియ ఒక ప్రముఖ ప్రచార సాధనం. ఎంతటి క్లిష్టతర విషయాన్నైనా ప్రజల్లో సులభంగా ప్రచారం చేయడానికి యోగ్యమైంది. దీనిలో ప్రజలను బాగా ఆకట్టుకొనే శక్తి సంగీతానికి బాగా ఉంది. అందువల్లనే ప్రచారం చేస్తున్న ఇతి వృత్తానికి సరిపడు కీర్తనలను, పద్యాలను, గేయాలను చక్కని సంగీతంతో సమ్మేళనం చేసి ప్రజల హృదయాలలోనికి సూటిగా నాటుకొనేలా రసభావ సమ్మేళనంతో గానం చేసి హరికథా ప్రయోజనాన్ని పొందగలుగుతున్నారు.

---

1. యస్.బి.పి.బి.కె. సత్యనారాయణ రావుగారు హ.ము.ప్ర సంపుటి. 25

2. ఇండ్. శ్రీ బాంక్సజ గ్లోసర్ - పుట 30.

కథకులు.

అదే విధంగా కథ కొఱకు తాను తీసుకున్న ఇతివృత్తానికి వేదవేదాంగాల నుండియు, పురాణాలు, చరిత్రలనుండియూ సందర్భాన్ననుసరించి, అనేక ఉదాహరణలు తీసికొని, కథలో చొప్పించి, అసలువిషయానికి భంగం వాటిల్లకుండా సమయోచిత సరస సంభాషణలతో తన లక్ష్యాన్ని సాధించుకోగలుగుతున్నాడు కథకుడు. కథకునికి రసభావ పరిజ్ఞానము, బహుభాషాప్రవేశము, వాక్చాతుర్యము, ఉచితజ్ఞత మున్నగు లక్షణాలు సర్వకాల సర్వావస్థలయందు ఉండాలి. కనుక వాటితో ప్రజాహృదయాన్ని సులభంగా ఆకర్షించుకుంటాడు.

హరికథలో సంగీత సాహిత్యాలతో బాటు నాట్యానికి కూడా సమప్రాధాన్యమున్నది.

"చతుర్విధై రభినయైః సాత్త్వి కాంగిక పూర్వకైః

ధీరోదాత్తాద్యవస్థాను కృతిర్నాట్యం రసాశ్రయమ్" [1]

"భావాశ్రయంతు నృత్యం స్యా న్నృత్తం

తాళలయాన్వితమ్–ఇత్యుక్తం దశరూపకే" [2]

అని విద్యానాథుడు తన ప్రతాపరుద్రయశోభూషణములో (నాట్య ప్రకరణము) చెప్పాడు. రసాశ్రయమై, మానవ జీవితావస్థలను అనుకరిస్తూ అభినయ ప్రధానమైంది నాట్యం. కనుక కథకుడు తాను చెబుతున్న కథలోని ప్రతి పాత్రలోనూ జీవైక్యం చెందుతాడు. ఆ పాత్రలలో కనిపించే నవరసాలనూ తాను అభినయించి మనకందిస్తాడు. అయితే హరికథలో ఒకే వ్యక్తి అనేక పాత్రాభినయరూపాలలో వేదికపై మనకు దర్శనమిస్తాడు. ఏ పాత్రలో ఏ రసాన్ని తాను పరిపక్వస్థితిలో అనుకరించకపోయినా రసాభాసమౌతుంది. కనుక కథకుడు ఆ విషయంలో కడుజాగరూకతతో వ్యవహరిస్తూ అసిధారా వ్రతంలాగ దానిని ఆచరించవలెను.

కనుక అన్యోన్యాశ్రయాలగు సంగీత సాహిత్యాలతోబాటు కథకుడు రసపరమైన అభినయమే గాక ఆవేశంతో, ఉద్వేగంతో భావపరమైన అభినయాన్ని కూడా చేస్తాడు కాబట్టి, ఒక్కొక్క కళ ఒక్కొక్క పరిమిత ప్రయోజనాన్ని సాధిస్తే సకల కళా సమాహార రూపంలో ఏర్పడిన హరికథ మానవ హృదయాలకు రమణీయ రసానందంతోపాటు అపరిమిత సంస్కారాన్ని అందిస్తుందని చెప్పడం సత్యదూరం

---

1. విద్యానాథుని ప్రతాపరుద్రయశోభూషణం - నాటక ప్రకరణం – 1వ శ్లోకం పుట 85 వావిళ్ళవారి ప్రతి 1965 2. ఇబిడ్ - పుట - 86

కాదు.

"మనిషిలో మంచిని పెంచి, అమానుష లక్షణాలను త్రుంచి, పురుషోత్తమునిగా మలచుటకు సర్వమానవ కల్యాణానికి, సాంస్కృతిక ఉన్నతికి, దోహదపడుచునే కళకు ప్రయోజనం అన్న"[1] "ధర్మపురి వారి పలుకులు అక్షర సత్యాలు. మానవునిలోని గుణగణాలను వివేచించి, విమర్శించి, అతనిని సన్మార్గవర్తనునిగా మార్చడానికి హరికథా ప్రక్రియకు మించిన సాధనం మరొకటి లేదని చెప్పడం సాహసం కాదు. ఈనాడు హరికథగా పిలువబడుతున్న ఈ ప్రక్రియ వేదకాలం నుండియు ఏదో ఒక రూపంలో ప్రాముఖ్యాన్ని పొంది ఉన్నదని, క్రమపరిణామంలో అది వివిధమైన దశలలో వేరు వేరు రూపాంతరాలు చెంది నేటికి 'హరికథ'గా నిలిచియున్నదని చెప్పడం సముచితంగా ఉంటుంది.

ఆదిమ యుగాల నుండియు భగవద్గుణ కథాగాన మొనర్చుట అనూచానాచారమే. యజ్ఞయాగాదులొనర్చు సమయాల్లోనూ, తదితర మంగళ కార్యారంభ వేళల్లోనూ సర్వారిష్టనివారకమగు, పరమ పుణ్యప్రదమగు హరికథా గాన మొనర్చిరనుటకు పురాణ వీధుల్లో కోకొల్లలుగా నిదర్శనములున్నవి. ఇవన్నీ ప్రస్తుత హరికథా విధానానికి ఆదిమ రూపాలని చెప్పవచ్చును.

"మనమహర్షులందరూ జాతి ప్రయోజనాన్ని, విశేషించి పశుపక్ష్యాది ప్రాణుల ఆహ్లాదం కొరకు కళాసృష్టి చేశారు."[2] అని సుప్రసిద్ధ హరికథలు శ్రీ అమ్ముల విశ్వనాథంగారు ఒక సందర్భంలో పేర్కొన్నారు. సంగీత సాహిత్యాలను గురించి వివరిస్తూ శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసుగారు కూడా ఒక చోట-

"విశ్వ శ్రేయమే కావ్యము
విశ్వ శ్రేయమ్మె గాన విద్యయు వాణీ
విశ్వోచ్ఛ్వాసంబులె"
శాశ్వతమ్ములు మధుర గాన సాహిత్యముల్"[3]

అని కళావైశిష్ట్యాన్ని ఉగ్గడించారు. నారదాదుల నుండి ముల్లోకములను పులకితమొనర్చగలిగిన, జాతిని తీర్చిదిద్దగలిగిన ఉత్తమ కళ హరికథా గానం. జాతి సంస్కృతికి నిజమైన దర్పణం ఈ కళారూపం. అబాల గోపాలాన్ని ఆహ్లాదపరచి,

1. ధర్మపురి కృష్ణమూర్తి - హ.మ.ప్ర.సం. - పుట : 29
2. శ్రీ అమ్ముల విశ్వనాథ భాగవతార్ (personal interview)
3. శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితదాసుగారు (personal interview)

అవ్యక్త మధురానుభూతిని ప్రసాదించి. జాతికి ధర్మరక్ష కలిగించేది హరికథ.

“ప్రాచీన సాహిత్యంలో హరికథకు గల స్థానం”

ఆధునిక యుగంలో హరికథగా ప్రచారంలో ఉన్న ఈ సమాహార ప్రక్రియ ప్రాచీనకాలం నుండి ఏదో ఒక రూపంలో ప్రచారసాధనంగా ప్రయోగించిన ఒక కళాత్మక స్వరూపమని చెప్పవచ్చును. ప్రాచీన సాహిత్యంలో, ప్రాచీనులచేత హరికథ ఏవిధంగా వ్యవహరింప బడిందో పలువురు ప్రముఖుల అభిప్రాయాలను బట్టి మనం గ్రహింపగలము.

“హరికథ వేదకాలముననే బీజరూపమున ఉన్నట్లును, ఐతిహాసిక యుగమున కుశలవుల రామాయణ గానము మొదలగు సందర్భములందు దాని స్వరూపము విస్తరించినట్లును కొందరి తలంపు” [1]

“హరికథల స్వరూపం వేదకాలము నాటిదని, సర్వజ్ఞులైన అగ్నివేశాది మహర్షులు హరికథా శిల్పాన్ని తొలుదొల్త సృజించారని, బ్రహ్మమానస పుత్రుడైన నారదుడు భక్తి సూత్రాలనుపదేశిస్తూ, హరికథా గానం చేస్తూ ఉంటాడని ప్రతీతి” [2]

“హరికథాకథనం దివ్యమైన కళ. “దివిభవం దివ్యం” అను వ్యుత్పత్తిచే ఇది దివ్యము. అనగా ‘స్వర్గమున బుట్టినకళ’ అని అర్థము. స్వర్గమున బుట్టి మనకు సంక్రమించిన కళ ఇది” [3]

“హరికథా కళాసంపద ఆదిలో కథాగానంగా ధర్మాలను, నీతులను సాహిత్యంలో గుదిగుచ్చి కథాగానమున లోకమునకు ప్రబోధం చేయుటకు శ్రీ పార్వతీ కుమారుడైన వినాయకునిచే సృజింపబడినది” [4]

“ ఈ కథ మిక్కిలి సనాతనమైనదనుటకు భాగవతము ప్రథమ స్కంధంలో నారద మహర్షి వ్యాసమునీంద్రునితో

“దేవదత్తామిమాం వీణాం

స్వరబ్రహ్మ విభూషితం

మూర్ఛయన్ హరికథాగాయన్

---

1. యస్వీ. జోగారావు, ఆం.య.వా.చ - ప్రథమభాగం - పుట : 78
2. శ్రీ పాతూరి ప్రసన్నంగారు - నాట్యకళ - ఫిబ్రవరి, 1965 (పుట . 21)
3. శ్రీ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు - హ.మ.ప్ర.సం , పుట : 45
4. శ్రీ కదలి వీరదాసుగారు - హ.ప్ర.సం. - పుట : 41

విచరామి భువనేష్వహం

అన్నారు. ఇట్లమటచేత దీనియందు కథాగాన లక్షణము కూడా ఇమిడియున్నది. "విశ్వ శ్రేయః కావ్యం" అను మాత్రము హరికథా గాన రచనలో మిక్కిలి అన్వయిస్తుంది. "ఈ హరికథా గానం దేవర్షి అవలంభించిన కళ" [1]

"యస్యాంగాయంతి నృత్యంతి భూమ్యాం

మర్త్యావ్యైలబాః యుధ్యంతే యస్యామాక్రందో"

"ఏభూమి యందు గానము చేయుదురో ఆ భూమియందలి నరులు సంతోషంతో నిండినారు. ఏ భూమియందు యుద్ధము చేయుదురో, ఆ భూమి యందు దుఃఖము" అనుటచే నృత్యగీతములతో కూడిన కథావిధానము వైదికమైనదే కాని నిన్న మొన్న వచ్చినది కాదు" [2]

పైన ఉదహరించబడిన ప్రసిద్ధుల ప్రమాణములను బట్టి పరిశీలించి చూచినచో ఈ హరికథ ఈనాటిది కాదనియు, ఇది వేదకాలము నాటికే ఆవిర్భవించి ఉన్నదనియు చెప్పవచ్చును. ఇట్టి ప్రాచీన చరిత్ర కలిగిన ఈ హరికథా ప్రక్రియ శ్రీనారాయణ దాసుగారి పలుకుల్లో సర్వజనైక వేద్యము, హృద్యము, భగవన్నైవేద్యమగు కమనీయ కళారూపం". ఇది జాతి యొక్క అఖండ తపఃఫలం. జాతికీర్తిచంద్రికా ప్రసారకమగు అపూర్వ అమర కథా విధానమని సగర్వంగా చెప్పవచ్చును.

"పలుకుచున్నాను పలుకులు పలుకులు" అని ఆంధ్ర మహాభాగవత విధాత బమ్మెర పోతనామాత్యుని మందార మకరందోపమ ఒక మధుర వాణి. మానవులను ఇంద్రియాభిముఖులనొనర్చి, భోగపరాయణులుగా మార్చి, దివ్య జీవన గమ్య దూరులను జేయు ఇంద్రియ గ్రామమును ఈశ్వరాభిముఖమొనర్చి, పారమార్థిక దృక్పథమును పెంచి, జీవన గమ్యాన్ని గుర్తు చేయు అమర సుధానిధులు హరికథలు. ఇంద్రియ కింకరులను ఈశ్వర కింకరులుగా మార్చగల ప్రబల ప్రచార సాధనాలు హరికథలు. హరికథా ప్రవచనం, శ్రవణం, మానవ హృదయాంతర మాలిన్య ప్రక్షాళనమొనర్చి మాధవ రతికి శ్రుతి గలిపి జాతికి మహోన్నతి నొసగు మంగళ ప్రక్రియా సాధనములు ఈ హరికథలు. విజ్ఞాన వికాసాల ద్వారా పరమోన్నతి గడించుట మానవ జీవన పరమగమ్యం.

హరికథా గానానికి నృత్యగీత వాద్యములు దోహదకారములని నిరూపించబడినది.

1. శ్రీ పాతూరి మధుసూదనరావుగారు - వాల్మీకి 1963 అక్టోబరు - పుట : 14

2. "ఆదే" - పుట : 15

వీనికుదాహరణ శంకరభగవత్పాదులు ప్రవచించిన "స్వయము హామ్మచిత్రైర్ష్వితృవాదిత్ర గీతైర్భగవతి భవదీయం మానసరంజయామి"[1] అను సూక్తి హరికథల యొక్క ప్రాచీనతకు ప్రబలోదాహరణము.

"Education seems to consist of gymnastic for body and music for the soul" అని విద్యావిధానమును గూర్చి పలికిన గ్రీకు పండితుడగు ప్లాటో సుభాషితం కూడా ఈ సందర్భంలో హరికథా గానమునకు అనుకూలిస్తున్నది. అతి ప్రాచీనమగు ఈ పవిత్ర కళా స్వరూపమునకు 'యక్షగానము' అను పేరు సర్వత్రా వ్యాపితమై యున్నది. ప్రాచీన కావ్యాలలోనూ, ఆధునిక రచనలలోనూ యక్షగానమునకు హరికథకు అనేక మంది అభేదమే చెప్పియున్నారు. ఈ విషయంలో కొందరి వాదన వివాదాస్పదంగా ఉన్నప్పటికీ అనుభవజ్ఞులైన అనేకులు ప్రముఖులైనవారు "యక్షగానములే హరికథలు" అని నిర్ధారించి చూపించారు.

ఈ విధంగా నిర్ధారింపబడిన యక్షగానములే హరికథలు అని భావించిన పక్షం యక్షగానముల ప్రాచీనత హరికథలకు అన్వయిస్తుంది. ఈ రెంటికీ ప్రదర్శన విషయంలో కొంత భేదం కానవచ్చినప్పటికి యక్షగానంలో ఉండే అంగాలే మనకు హరికథలలోనూ కనిపిస్తున్నవి. కాకపోతే యక్షగానములో బహుపాత్రలను అనేక మంది నిర్వహించగా, హరికథలో ఒకే వ్యక్తి బహుపాత్రలను నిర్వహిస్తూ హరికథోత్కృష్టతను మరింత పెంచుతున్నాడు. కీర్తనలు, తత్త్వాలు మున్నగునవి రెంటిలోనూ ఒకేవిధంగా కానవస్తున్నవి. యక్షగానములను హరికథలుగా పేర్కొన్నవారు సామాన్యులు కారు. కనుక కళాద్రష్టలగు వారి వారి అభిప్రాయములను పరిశీలించి నిర్ణయించడం సముచితంగా ఉంటుంది.

యక్షగానములు – హరికథలు

"అప్పకవి యక్షగానమును గూర్చి వ్రాయుచు అందు అర్థచంద్రికలు, త్రిపుట, జంపె, అటతాళం – వీనితో యక్షగానముల నతుకవచ్చునని వాడు. అనగా 'యక్షగానం' అనేది గేయప్రబంధమని అప్పకవి అభిప్రాయమై యుండును."[2]

శ్రీనాథుడు తనభీమఖండంలో దక్షవాటీపురవర్ణన చేస్తూ, "కీర్తి తుగెద్దాని కీర్తిగంధర్వులు గాంధర్వమున యక్షగానఫణితి"[1] అని పేర్కొనుట చూడగా 15వ శతాబ్దమునకు ముందునుండియు యక్షగాన ప్రక్రియ వ్యాప్తిలోనున్నట్లు రూఢిగా చెప్పవచ్చును.

---

1. శ్రీ శంకర భగవత్పాదుల సూక్తి – బాలా త్రిపురసుందరీ మానసపూజాస్తోత్రమ్
2. శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితదాసుగారు – రేడియో ప్రసంగం

"మృత్యుంజయవిలాసం" యక్షగానకర్తయగు గోగులపాటి కూర్మనాధకవి అభిప్రాయం ప్రకారం యక్షగానము, నాటకము, ఒక్కటిగా భావించుటకా స్కారముున్నది. కాని యక్షగానమునకు అంక విభాగము లేకపోవుటచే దశరూపకములలో భాణము జాతికి చెందిన దానివిగా దీనిని భావింపవచ్చును." [2] అన్న శ్రీ దీక్షిత దాసు. రి అభిప్రాయము ఇక్కడ యక్షగానములే హరికథలుగా పరిణతిని పొందియున్నవను భావనను స్పష్టంచేస్తున్నది. అంతేగాక ఈ విషయంలో శ్రీ దాలప్పగారి పలుకులు కూడా సమర్థనీయంగా కనిపిస్తున్నవి. వీరు ఒక సందర్భంలో మృత్యుంజయ విలాసయక్షగానమును పేర్కొంటూ అది హరికథా రూపంగా చెప్పబడినదను విషయాన్ని బలపరుస్తూ, "పద్దెనిమిదో శతాబ్ది ఉత్తరార్ధానికి చెందిన ఈ గోగులపాటి కూర్మనాథకవి యొక్క మృత్యుంజయ విలాసం హరికథా రూపంగా ప్రచారంలో ఉన్నట్లు తెలియుచున్నది.. తూర్పుగోదావరి జిల్లా రాజోలు తాలూకా గుడిమెల్లంక వాస్తవ్యులు అయిన శ్రీ ప్రయాగరంగశర్మ ఈ మృత్యుంజయ విలాసాన్ని హరికథగా చెప్పేవారట" [3] అని తెలిపియున్నారు. దీనిని బట్టి వీరి అభిప్రాయం కూడా యక్షగానములకు హరికథలకు భేదం లేదనే విషయాన్నే స్పష్టపరుస్తున్నది.

అదే వ్యాసంలో శ్రీ దాలప్పగారు హరికథను మరింత ఉన్నత స్థితిలో గౌరవిస్తూ, "హరికథ కథకుడొక్కడే కథాగత పాత్రలన్నిటినీ ప్రకరణానుసారంగా పోషించడం యక్షగాన ప్రయోగం కంటె హరికథలలో వ్యావర్తకమైన విశిష్టలక్షణం.

అయితే రచనా విషయంగా చూస్తే యక్షగానానికీ హరికథకూ భేదం లేదు. ప్రయోగ విషయంగా మాత్రమే రెండింటికీ భేదం కనిపిస్తుంది."అని ఉద్ఘాటించారు. ఈ పై రెండు సందర్భాలలోనూ శ్రీ దాలప్పగారు హరికథకూ యక్షగానానికి సాదృశ్యం చెప్పడమే గాక యక్షగానముకంటే హరికథ మరింత ఉత్కృష్టమైనదని మాటవ ప్రాయంగానైనా వెల్లడించడం మనం గమనించవచ్చు. అంతేగాక వీరు దీనిని ఏకపాత్రాశ్రయమైన పురాణ ప్రవచనానికి పరిణత రూపమనీ, బహుపాత్రాశ్రయమైన యక్షగాన ప్రయోగానికి పూర్వరూపమనీ కూడా అభిప్రాయపడ్డారు.

"యక్షగానమన్నను, హరికథయన్నను ఒక్కటే యని కొందరు పండితులు

---

1. కిరుబాందం శ్రీనాథుడు
2. శ్రీ దీక్షిత దాసుగారు - హరికథా పరిణామం - రేడియో ప్రసంగం.
3. ఆం.ప. - శ్రీ తూమాటి దోణప్ప-వ్యాసం - 1981 డిసెంబరు పుటః 19

అభిప్రాయపడుట కలదు.[1] అని శ్రీ జోగారావుగారు తెలిపారు. దానికుదాహరణగా వారు శ్రీ బాగేపల్లి అనంతరామాచార్యులు ఆ అభిప్రాయమును వెలిబుచ్చిన వారిలో ఆద్యులనియు, వారు స్వయరగా హరికథోపన్యాసకులనియు, రచయిత అనియు, వారు వ్రాసిన కొన్ని రచనలను యక్షగానములుగా పేర్కొని యక్షగానమునకు హరికథకు అభేదము చెప్పిరనియు శ్రీ జోగారావుగారు తమ గ్రంథంలో పేర్కొన్నారు. వీరు వ్రాసిన దానిని బట్టి పరిశీలించగా శ్రీ బాగేపల్లివారు యక్షగానములే హరికథలను విషయాన్ని స్వయంగా నిర్ధారించి చూపినట్లుగా మనం గమనించవచ్చును.

ఇదే విధంగా హరికథా పితామహులుగా ప్రసిద్ధి చెందిన శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారు కూడా తాము రచించిన హరికథలనన్నింటినీ యక్షగానములుగనే పేర్కొనియున్నారు.

ఉదాహరణకు తాము వ్రాసిన "ప్రహ్లాద చరిత్ర" అను హరికథావతారికలో హరికథా–యక్షగానములకు అభేదము చెబుతూ వారు ఒకపద్యమును ఆ సందర్భంలో వ్రాశారు. అది –

"స్వకృత మృదు యక్షగాన ప్రబంధ వరణి
వివిధ దేశంబుల చిన్నపెద్దలుగల
పలు సభల హరిభక్తినుపన్యసింప
లేని సంగీత కవితాభిమానసౌల"[2]

"యక్షగానాలే హరికథలుగా రూపొందినట్లు కవిత్వవేది మొదలైన పండితులు తలంచుచున్నారు. అవి వ్రాసిన విషయం కూడ ఈ రెండు ప్రక్రియలు ఒక్కటే అన్న విషయాన్ని నిర్ధారించుచున్నవి. ఇవి గాక శ్రీ నారాయణదాసు గారి "అంబరీష చరిత్రము" అను హరికథోపోద్ఘాతంలో, అంబరీషోపాఖ్యానము దొట్టి మరికొన్ని యక్షగానములను వ్రాసి యుంటిన" వి తెలుపుట చూడగా శ్రీ దాసుగారు హరికథలకు యక్షగానములకు అభేదమును ఆరోపించిరనుట గమనించవచ్చు. అటు పిమ్మట వచ్చిన వారి శిష్యపరంపరలో కూడా దాసుగారివే అనుసరిస్తూ తమ హరికథలన్నింటినీ యక్షగానములనే పేర్కొనుట జరిగింది.

శ్రీ నల్లమిల్లి బసివిరెడ్డిగారి మాటల్లో "సంగీతంతో కూడిన కీర్తనలు, పద్యములు,

---

1. ఆం.య.వా.చ. - శ్రీ యస్వీ. జోగారావు : పుట : 74

2. "ప్రహ్లాద చరిత్ర " మినర్వాముద్రణాల - విజయనగరము (1899)

గద్యములంటో సకమునవన్నియు యక్షగాన కావ్యములే. యక్షగానములలో నాటకములు, హరికథలు, కావ్యములు మొదలగునవన్నియు చలామణియగుచుండెను.

"హరికథలన్నియు యక్షగాన కావ్యములే యని చెప్పనగును."[1] అని చెప్పిన శ్రీ బసివిరెడ్డి గారి అభిప్రాయము కూడా యక్షగానములే హరికథలను విషయమును నిరూపించుచున్నది.

పలువురు పండితులు, ధీమాన్యులు అయిన వారు ఎందరో యక్షగానములను హరికథలుగా పేర్కొనుట చూడగా ఈ రెంటికీ సాదృశ్యమును ఆరోపించుటకు సందేహించనవసరం లేదను అభిప్రాయము బలపడుచున్నది.

సాహితీ ప్రక్రియలన్నింటా పరమోత్కృష్టమైనది యక్షగానము. అని పలువురి ప్రశంసలందిన ఈ యక్షగానమే 'హరికథ' యని రూఢిగా చెప్పగలిగినపుడు సర్వోపభోగ్యమైన, సమాహార కళాస్వరూపమైన హరికథా ప్రక్రియ యొక్క ప్రాచీనత మనకు సువ్యక్తమగుచున్నది.

"యావదాంధ్ర వాఙ్మయమునను బహుముఖమై విధ్యమును, వైశిష్ట్యమును, కలిగి విశాల సాహిత్య శాఖగా విలసిల్లిన ప్రక్రియ యక్షగానమొక్కటియే. ప్రజా సాహిత్యమనబడు దానికంతటికీ ప్రతినిధివంటిది యక్షగానం. సాహిత్యమును ప్రజాసన్నిహితము చేసి ప్రజా హృదయమును సాహిత్యములో ప్రతిబింబింపజేసిన ప్రక్రియ యిది.[2] అని చెప్పిన శ్రీ జోగారావుగారి ప్రశంసావాక్యాలు హరికథకు అన్వయించి చూసినచో హరికథ ఎంతటి పరమోత్కృష్ట ప్రక్రియయో, అందు సంగీత సాహిత్యాలు ఎంతటి ప్రముఖ స్థానాన్ని పొంది యున్నవో మనమూహించవచ్చును.

హరికథల యొక్క ప్రాచీనతను తెలిసికొనుటకు మరొక ఉదాహరణ కూడా ఇక్కడ ప్రస్తావించడం అసందర్భం కాదు. యక్షగాన ప్రక్రియ దశరూపకములలో భాణము జాతికి చెందినదని పలువురి అభిప్రాయము. అట్టి యక్షగానమే 'హరికథ' అని చెప్పడానికి సాహసించినపుడు, "పంచమ వేదం" గా ప్రస్తుతింపబడిన నాట్యశాస్త్రానికి కూడా హరికథలతో సమన్వయాన్ని కుదిర్చడంలో సందేహించనవసరం లేదు.

"నాట్యం" అంటే ప్రదర్శింపబడుతున్న రూపకమని అర్థం. కావున నాట్యమన్నప్పుడు రూపక రచన, రూపక ప్రయోగం ప్రధానాంశాలగుచున్నవి." అని

1. ఆం.య.వా.చ. - పుట : 244 - ద్వితీయభాగం

2. ఆం.య.వా.చ.-పుట : 217 - శ్రీ యస్వి. జోగారావుగారు

చెప్పబడింది. అట్లే భరతముని నాట్యశాస్త్రాన్ని గురించి ప్రస్తావిస్తూ "సర్వశాస్త్రార్థ సంపన్నం సర్వశిల్పప్రవర్తకం నాట్యాఖ్యం పంచమం వేదం సేతిహాసం కరోమ్యహం" అనియు, "క్రీడనీయకమిచ్ఛామో దృశ్యం శ్రావ్యం చ యద్భవేత్" అనియూ నిర్వచించుటచే అది ఇతిహాసముఖ్యమై నృత్యగీతాభినయములతో కూడిన రసవత్కావ్యంగా భావింపవలెను. భరతముని నిరూపించిన నాట్యశాస్త్రలక్షణములన్నీ హరికథా గానంలో కానవచ్చుచున్నవి. ఒక ఇతివృత్తమును కథకుడు ఒకడే ప్రధానంగా భావరాగతాళ, నృత్యాభినయములతో ఏకపాత్రాభినయం చేస్తూ [illegible] కథావిధానమును శ్రవ్యంగాను, దృశ్యంగాను ప్రదర్శించి, సదస్యుల రంజింపచేయుట మనకనుభూత విషయమే.[2] అను శ్రీ దీక్షిత దాసుగారి అభిప్రాయంతో మనము ఏకీభవించిన ఎడల క్రీ.పూ. 2వ శతాబ్ది, క్రీ.శ. 2వ శతాబ్దికి మధ్యకాలం నాటి భరతముని నుంచీ ఈ హరికథ ప్రాచీనతను మనం చెప్పుకొనవలసియున్నది.

కళకు ఒక నిర్దుష్టమైన ప్రయోజనం ఉండితీరాలి. అలాంటి ప్రయోజనాన్ని సాధించినపుడే కళ సుగతమౌతుంది. కళ ద్వారా మానవుని కర్తవ్యం బోధింపబడాలి. అప్పుడే అతడు సంస్కారవంతుడై, కార్యాకార్య వివేకసిద్ధినంది లోకజ్ఞుడౌతాడు. ముదితహృదయుడగు మానవుని ద్వారా దేశకల్యాణం పరిపూర్ణంగా విరాజమానమౌతుంది.

సర్వోత్కృష్టమగు నాట్యకళ అట్టి ప్రయోజనాన్ని సాధిస్తుంది. ఇది బ్రహ్మ సృష్టి. భరతమునికి ప్రసాదింపబడింది. నాట్యమనగా ప్రదర్శింపబడు రూపకమని అర్థం చెప్పుకున్నాం. దృశ్యము, శ్రవ్యము, క్రీడనీయకమైన ఈ నాట్యాన్ని సమాహార కళ అని చెబుతున్నాం. కళ ఔన్నత్యానికిది పరాకాష్ఠ. నాట్యకళ యజ్ఞకర్మతుల్యమైంది. అతి పవిత్రమైంది.

పైన వివరింపబడిన సర్వాంగసుందరమైన నాట్యలక్షణాలు హరికథకు ప్రవర్తింపచేసి చెప్పినచో దీని ఔన్నత్యం మనకు బోధపడుతుంది. అందువల్లనే శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసు, గారి మాటల్లో "హరికథా గానం యుగయుగాలనుండి తరతరాలుగా ప్రజానీకానికి భక్తి భావ ప్రబోధకముగా [illegible] వస్తున్న ఆధ్యాత్మిక లలిత కళాదీప్తి. అది ఒక వైజ్ఞానిక విక్షేపం. [illegible]

1. నాట్యకళ - అక్టోబరు - పుట :

2. హరికథా పరిణామం - రేడియో ప్రసంగం - శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసుగారి (26.4.1965)

శిల్పము ఇందు ద్యోతకమౌచుండును. హావభావ ప్రదర్శనానుగుణముగా ఆడి పాడుటకిది ఒక నాట్య కళాధర్మ సువిష్టిత సంగీత సాహిత్య సమ్మేళన" మని చెప్పబడింది. జన జాగృతికి ఈ హరికథ ఒక ఉద్యమ సాధనం. సామాజిక ప్రజలలో అజ్ఞానంలో మగ్గుతున్న సమయంలో వారి మానసిక ప్రవృత్తి మారిపోతుంది. అశాంతి, అసంతృప్తి, తమ మనుసులపై విపరీత ప్రభావాన్ని చూపేస్తున్న తరుణంలో వారిలోని లోపాలను సరిదిద్ది, భారతీయ సంస్కృతిని, ఆచార వ్యవహారాలను, వారికి ప్రబోధించి, అశాశ్వతమైన ఈ భౌతిక ప్రపంచాన్ని మించిన మరో లోకం ఉందని, అది వారికి జన్మ సార్థక్యాన్ని కలుగజేసి మానవ మనుగడకు నిజమైన అర్థాన్ని కలుగజేస్తుందని చెప్పి, మానవ జీవితాన్ని అక్రమ మార్గం నుండి సక్రమ మార్గంలోనికి మలచగల శక్తి ఈ హరికథలకుందనే విషయం అనుభవజ్ఞులు అంగీకరించిన సత్యం. మూడులోకాలను పునీతం చేసి, జాతికి తీర్చిదిద్ది, జాతి సంస్కృతికి నిజమైన దర్పణంగా నిలిచేది హరికథ. ఆబాలగోపాలాన్ని ఆహ్లాదపరచి, అవ్యక్త మధురానుభూతిని ప్రసాదించి, జాతికి ధర్మరక్షణ కలిగించేది హరికథ.

పరిశోధించి చూచినచో ప్రతికళకూ సంప్రదాయ విహితమైన ఒక పద్ధతీ కట్టుబాటూ ప్రాచీన కాలం నుండీ కనిపిస్తూనే ఉంటాయి. ఆ కళరాణించడానికి అవకాశం కూడా అప్పుడే కలుగుతుంది. భావుక ప్రపంచంలో అది ప్రశంసాపాత్రమౌతుంది. కళాజగత్తులో యక్షగాన లక్షణ లక్షితమై తౌర్యత్రికంగా తన ప్రతిభను చాటుకుంటున్న ఈ హరికథా కథనం అత్యంత బాధ్యతాయుతమై అవధాన దీక్షైక సాధ్యమై సమయోచిత విశిష్ట విజ్ఞాన విలసితమై బహుముఖ పాండితీ ప్రాశస్త్యానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక విందు కళ.

"హరికథలు అన్నియు భగవంతుని దివ్యతత్వమును బోధించునవియు, జనన మరణ రూపమగు సంసారమునుపోగొట్టి దివ్యజ్ఞానమును యిచ్చునవియూ అగుట సిద్ధము. అందుచే భావ రాగ, తాళాత్మకమగు తౌర్యత్రికముతో హరికథను గానము చేయుట వలన సంగీత జ్ఞానముచే రసరూపమగు ఆత్మానుసంధానము భారతీయులకు అవసరమైన భారతీయతను చేకూర్చుచున్నది"[1] అని ఈ కళ ప్రముఖులచే ప్రశంసింపబడుట చూడగా, ఈ కథను ప్రవచించువాడు కవి, పండిత, గాయక, నటుడై యుండవలెనని మనం గ్రహించగలం.

---

1 శ్రీ తంగిరాల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు - నాట్య కళ - 1965 ఫిబ్రవరి - పుట : 34

హరికథా ప్రక్రియ ఇతర భాషలలో దాని రూపురేఖలు

హరికథాగానకళ ఒక ప్రబల ప్రచార సాధనంగా పేర్కొనవచ్చుననునది యిదివరకే చెప్పబడిన విషయం. సంగీత, సాహిత్యాలతోబాటు నాట్యాన్ని, వేదవేదాంగాలను మహాకావ్యాల నుండి సందర్భోచితమైన అనేక విషయాలను రంగరించి, హరికథా ప్రక్రియను ఒక సమాహార కళగా రూపొందించి, తద్వారా ప్రజలలో ఆధ్యాత్మిక తత్వాన్ని భగవంతుని ఉనికినీ చాటే ప్రబల సాధనంగా ఉపయోగిస్తున్నాడు కళాకారుడు. "పండితులుగా, ప్రవక్తలుగా, కవులుగా, నాట్యసంగీతాది కళానిపుణులుగా జన్మించి, ఏతత్ ప్రక్రియల ద్వారా అజ్ఞానం నుంచి, అంధకారం నుంచి, ఆకలి నుంచి ప్రజల్ని ఉద్ధరించి, వారికి తరణోపాయం చూపగలవారంతా కూడా అవతార పురుషులే"[1] అన్న శ్రీ బోయి భీమన్నగారి పలుకులు ఈ సందర్భంలో చక్కని సాక్ష్యాలు. సాధారణంగా సంగీత, సాహిత్య, నృత్య కళలలో ఏ ఒక్కదానిలో పరిణతిని పొందినా అతడు కారణజన్ముడుగా, మహాపురుషుడుగా లోకం చేత ప్రశంసింపబడడం కద్దు. కాని తౌర్యత్రికంగా పేర్కొనబడిన సంగీత సాహిత్య, నాట్యాలలో పరిపక్వతను పొంది, దానికింకా మానవుని మనుగడకు సహకరించే అనేక విషయాలను చేర్చి, ప్రజలకు నచ్చేలా, వారు మెచ్చేలా కథా కథనమొనర్చి, వారిని ఉన్నతులుగా, ఉదారులుగా తీర్చి దిద్దగలిగిన హరికథకుడు మహాపురుషుడే కాదు, అవతార పురుషుడు కూడ.

"గద్య పద్య గీతములు ఒకప్పుడు మాట్లాడునట్లు ఇంకొకపుడు రాగతాళాభినయ సహితరంబుగ జనరంజనమగునట్లు యథోచిత సంగీత ప్రయోజనమున నుచ్చరింప వలయును. తూచినట్లు పరిమితాభినయ గీతవాద్య సహితంబుగా గీతము పాడవలయును"[2] అని శ్రీ దాసుగారిచే నిర్దేశింపబడిన లక్షణాలను తు.చ. తప్పక పాటించు కథకుడు కారణజన్ముడని చెప్పడంలో సందేహించ పనిలేదు.

కథకుడు సందర్భాన్నిబట్టి, సభికులను బట్టి కథాగమనం కొనసాగించాలి. వారిని ఆకట్టే చిట్కాలు, చెణుకులు చాలా చక్కగా నేర్చినవాడు కావాలి. వ్యాకరణ పండితులున్న సభలో వ్యాకరణ పరిజ్ఞానాన్ని చూపి, సాహిత్యజ్ఞులున్న సభలో కవితా ప్రాభవం ప్రదర్శించి సంగీతజ్ఞులున్న సభలో సంగీత ప్రజ్ఞ చూపి, పామరులు

---

1. నారాయణాంశ-నారాయణదాసు. శ్రీ బోయి భీమన్న - నాట్యకళ-1965 ఫిబ్రవరి పుట:55 2. శ్రీ ఆదిభట్ల నారాయణ దాసు నవరస తరంగిణి

మాత్రమే వున్న సభలో వారిని రంజింప జేసే కథలు చెప్పుచూ, మూలకథకు అడ్డు రాకుండా ప్రచార విషయానికి భంగం కలుగనీయకుండా సభనంతటినీ ఆకట్టుకొన్నవాడు తన లక్ష్యాన్ని సాధించి, ప్రజలలో తాననుకున్న మార్పును తీసుకురావడమే గాక వారికి తాను మార్గ దర్శకుడౌతాడు. కనుక కళలలో హరికథా ప్రక్రియ సర్వోత్కృష్టము, సర్వోదాత్తము అని చెప్పడం అత్యుక్తి కాదు. అట్టి ఈ హరికథా ప్రక్రియ యొక్క పుట్టుకను పరిశీలించడానికి కొన్ని ఆధారాలు మాత్రమే మనకు లభ్యమౌతున్నాయి.

"నారద హనుమదాదులు హరికథకులుగా పురాణయుగమున ప్రసిద్ధికి వచ్చిరనిపించును. శ్రీ మద్భాగవతమునందు హరికథల విషయమున కొంత చర్చయున్నది. కనుక హరికథా ప్రసంగము నాటిది నేటిదీ కాదు. అది చాలా ప్రాచీనమైంది"[1] అని సరస్వతీ పుత్ర శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు అభిప్రాయపడ్డారు. వీరి అభిప్రాయంతో ఏకీభవించి పరిశీలించినచో హరికథా ప్రసక్తి అతి ప్రాచీన కాలం నుండి వస్తున్నప్పటికీ అది ఇప్పటి 'హరికథాప్రక్రియ'గా కాక కేవలం "విష్ణువునకు సంబంధించిన కథ" గా మాత్రమే ప్రాచుర్యము పొందినదని భావించవచ్చును. అట్టి 'హరికథ'కు ప్రక్రియా స్థానాన్ని కల్పించి, దానికి ఒక ప్రాశస్త్యాన్ని చేకూర్చిన ఖ్యాతి మధ్యయుగమునాటి మహారాష్ట్రులదని పలువురి అభిప్రాయం. దీనిని అనేక మంది సోదాహరణంగా నిరూపించారు. వారి వారి అభిప్రాయాలతో మనం ఏకీభవించినట్లైతే హరికథా ప్రక్రియకు ఆద్యులు మహారాష్ట్రులేనని నిస్సంశయంగా చెప్పవచ్చును. అయితే మహారాష్ట్రలో ఈ కళను చేపట్టినవారు మొదట సంగీత సాహిత్య విశారదులుగా ఖ్యాతికెక్కి, పిదప ఉదరపోషణార్థమై ఈ హరికథక వృత్తి నవలంబించినట్లు తెలియుచున్నది. ఏది ఏమైనను హరికథకు మూలబీజము మహారాష్ట్రలోనే ఉన్నదను విషయం అనేకులచే అంగీకరింపబడినది.

మహారాష్ట్రలో హరికథా రూపం :-

తెలుగు హరికథా సర్వస్వం గ్రంథకర్త శ్రీ తూమాటి దొణప్పగారు, "హరికథా కళను గూర్చి ఆలోచించిన ఆంధ్ర విమర్శకుల్లో చాలమంది తెలుగు హరికథకు మూలం మరాఠీ హరికథ అని భావించారు"[2] అని పేర్కొన్నారు.

శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితదాసుగారు కూడా తమ హరికథా పరిణామమను వ్యాసంలో "హరికథా గానం ముమ్మొందుగా మహారాష్ట్ర దేశంలో ప్రచార మెక్కువగా

1. శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు - భారతీయసంస్కృతి - హరికథలు-వ్యాసం
2. తె.హ.స. శ్రీ తూమాటి దొణప్ప - పుట 194

సాగించినట్లు 'కీర్తన తరంగిణి' అను గ్రంథం మనకు సాక్ష్యమిస్తున్నది."[1] అని చెప్పి మహారాష్ట్ర హరికథను ఒక కలగూరగంపగా పేర్కొన్నారు. అట్లే హరికథా పితామహ శ్రీ మదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారు కూడా హరికథకు పుట్టినిల్లు మహారాష్ట్రని చెప్పినట్లు కొన్ని సందర్భాలు సాక్ష్యమిస్తున్నవి.

ఈ ప్రక్రియ మహారాష్ట్రమందే జన్మించినదని నిరూపిస్తూ, శ్రీ గుండవరపు లక్ష్మీనారాయణ గారు "శివాజీ ప్రభువునకు గురుతుల్యుడు, సమకాలికుడు అయిన సమర్థ రామస్వామి హరికథలను చెప్పెడివాడు. ఈ సమర్థ రామస్వామి హరికథకుడు, ధనమునకు గాక భక్తికి ప్రాధాన్యమీయవలెనని ప్రచారం చేసిన భగవద్భక్తుడు 'దాస బోధ' అను గ్రంథమునందు హరికథకునకు సులభముగా మోక్షము కలుగునని ప్రకటించి హరికథకు ఉత్తమోత్తమమైన స్థానమిచ్చినాడు. పురాణము కంటె హరికథ భిన్నమని నిర్ణయించి హరికథకు ఒక ప్రత్యేకమైన స్థానమును కల్పించిన హరికథాప్రియుడు"[2] అని హరికథం ఔన్నత్యాన్ని చాటారు.

"ఒకానొక సాహిత్యశాఖకూ, ప్రయోగ సుందరమైన ఒకానొక కళారూపానికీ హరికథ అన్నది నిర్దుష్టమైన పారిభాషిక పదం. ఇది ఏక పాత్రాశ్రయమైన పురాణ ప్రవచనానికి పరిణతరూపమనీ, బహుపాత్రాశ్రయమైన యక్షగాన ప్రయోగానికి పూర్వ రూపమనీ చెప్పవచ్చును. పురాణ ప్రవచనంలో కనిపించని సంగీత, నాట్య ఆహార్యాదులు హరికథలో "అదనం"[3] అని పురాణ ప్రవచనం కంటె హరికథ భిన్నం కాదని నిరూపిస్తూనే హరికథ యొక్క ఆధిక్యమును సున్నితంగా అభివ్యక్తీకరించారు శ్రీ దొణప్పగారు.

శివాజీ కాలంలో సమర్థరామస్వామి చేత పేర్కొనబడిన ఈ హరికథ నాటి నుండి నేటి వరకూ మహారాష్ట్రలో కొనసాగుతూనే వస్తూ జీవకళలా నిలిచింది. అయితే ఇది 'అభంగ్' అనియూ, 'కీర్తన్' అనియూ పర్యాయపదాలతో వ్యవహరింపబడడం కూడా పరిశీలనలో గ్రహించగలము. "కీర్తనం కీర్తి వర్ధనం" అన్నారు. గనుక దీన్ని 'కీర్తన్' అనడం కూడా సమంజసంగానే ఉంది. నవవిధభక్తి మార్గాల ద్వారా తరించడానికి కీర్తనం కూడా ఒక మార్గమే గనుక హరికథను 'కీర్తన్' అని చెప్పడం

---

1. హరికథా పరిణామం - రేడియో ప్రసంగం - శ్రీ పె.సూ. దీక్షితదాసుగారు
2. నారాయణ దర్శనం, శ్రీ గుండవరపు లక్ష్మీనారాయణ - ఆంధ్ర విశ్వకళాపరిషత్తు - పు : 34
3. సప్తగిరి - తె.హ.నా. శ్రీ తూమాటి దొణప్ప

అంగీకార యోగ్యమైనదే.

"మహారాష్ట్రులు కథకుని 'కీర్తనకార్' కథాకార్ అనడం ప్రతీతి. వీరిలో నామదేవ్, తుకారామ్ గోరాకుంభార్, జనాబాయ్, చోఖామేళ మొదలగువారు ప్రసిద్ధులు. వీరిని నారదీయ విధానమని చెప్పడం కూడా కద్దు.

"కీర్తన తరంగిణి ఆధారంగా హరికథా గానం మునుముందుగా మహారాష్ట్రలో పుట్టిందని వ్రాకుచ్చిన శ్రీ పెద్దింటి సూర్యనారాయణ గారే ఈ కథలో ఒక విశిష్టత, విశేషత ఉన్నట్లు సూచించలేదు. దానిని కేవలం ఒక కలగూర గంపగా పేర్కొంటూ, "పలువురు కవులు రచించిన అభంగములు, దిండీలు, తోహరాలు మొదలగు, గేయరూపములతోడను, సందర్భానుసారముగా సేకరించిన శ్లోకములతోడను కూర్చబడి కథా నిర్వహణం మరాఠీ భాషలో వ్రాయబడినట్లు కనిపిస్తుంది. చెప్పేది కథలో వైవిధ్యమున్న కథాసామగ్రిలో మాత్రం అంతగా వైవిధ్యమున్నట్లు తోచదు." అని అభిప్రాయపడుట చూడగా మహారాష్ట్రలోనే దీని ప్రాదుర్భావం జరిగినప్పటికీ దీనికి సంతరించిన సర్వాంగాలైన సమాహార కళగా చెప్పదగిన హరికథా స్వరూపం మాత్రం వారు అనగా మహారాష్ట్రులు ఇవ్వలేకపోయిరను విషయం స్పష్టపడుచున్నది. 'అభంగ్', 'కీర్తన్' అనే పేర్లు వేరైనా ప్రక్రియా సాదృశ్యం కూడా అంతంత మాత్రంగానే వున్న ఈ హరికథకు పుట్టినిల్లు మహారాష్ట్ర అని మాత్రం చెప్పవచ్చును. బాగా పరిశీలించి చూచినచో నాటి వారి అభంగాలూ, కీర్తనలూ ప్రజల్లో ఆధ్యాత్మిక తత్త్వాన్ని, పారమార్థిక చింతనను బోధించేవిగా కనిపిస్తున్నవి

మహారాష్ట్రం కథా సంవిధానమును గూర్చి, శ్రీ సుందరపు లక్ష్మీనారాయణగారు తమ పరిశోధనా గ్రంథంలో "కథా ప్రారంభమునకు ముందు పాండిత్య ప్రకర్ష ప్రదర్శకములైన పెద్ద పెద్ద పీఠికలుండును. ప్రధాన కథకు, ఈ పీఠికకు సంబంధము తక్కువ. భక్తి జ్ఞాన వైరాగ్య సంబంధములైన అనేక విషయములకు ఈ పీఠిక ఒక వస్తువేదిక. ఈ అభంగములందు శాస్త్రీయ సంగీతమునకంత ప్రాధాన్యము లేదు. కనుక కథకుడు సంగీతశాస్త్ర నిష్ణాతుడు కానక్కరలేదు. గాత్రమాధుర్యమున్న చాలును" 2 అని పేర్కొన్నారు.

---

1. శ్రీ పెద్దింటి సూర్యనారాయణదీక్షితదాసు - షష్టిపూర్తి సంచిక హరికథ 1981
2. నారాయణ వ్యాసమాల శ్రీ సుందరపు లక్ష్మీనారాయణ : పుట : 36

రచన

శ్రీమతి డా॥డి.శారద

ఎం.ఏ.ఎం.ఇడి., పి.హెచ్.డి.

ప్రథమ ముద్రణ

జులై 1౯౯౫
ప్రతులు : వెయ్యి

వెల : రూ ౧౦

శ్రీ వెంకటేశ్వర పబ్లికేషన్స్

పబ్లికేషన్ కో ఆర్డినేషన్

డి. విజయనారాయణ

డి. వివేకానంద

డి. కిరణ్

ముద్రణ

శ్రీ పి. కౌశల్ కుమార్,

''మెగ్‌ట్రానిక్స్''

ఆఫ్‌సెట్ ప్రింటర్స్, సుల్తాన్‌బజార్,

హైదరాబాద్.

అంగీకార యోగ్యమైనదే.

మహారాష్ట్రులు కథకుని 'కీర్తనకార్' కథాకార్ అనడం ప్రతీతి. వీరిలో నామదేవ్, తుకారామ్ గోరాకుంభార్, జానాబాయ్, చోఖామేళ మొదలగువారు ప్రసిద్ధులు. వీరిని నారదీయ విధానమని చెప్పడం కూడా కద్దు.

"కీర్తన తరంగిణి ఆధారంగా హరికథా గానం మునుముందుగా మహారాష్ట్రలో పుట్టిందని వ్రాకుచ్చిన శ్రీ పెద్దింటి సూర్యనారాయణ గారే ఈ కథలో ఒక సంపూర్ణత, పరిపక్వత ఉన్నట్లు సూచించలేదు. దానిని కేవలం ఒక కలగూర గంపగా పేర్కొంటూ, పలువురు కవులు రచించిన అభంగములు, దిండీలు, తోహరాలు మొదలగు, గేయరూపములతోను, సందర్భానుసారముగా సేకరించిన శ్లోకములతోను కూర్చబడిన కథా నిర్వహణం మరాఠీ భాషలో వ్రాయబడినట్లు కనిపిస్తుంది. చెప్పిన కథంతో పై విధమైనా కథాసామగ్రిలో మాత్రం అంతగా పై విధ్యమున్నట్లు తోచదు" అని అభిప్రాయపడుట చూడగా మహారాష్ట్రలోనే దీని ప్రాదుర్భావం జరిగినప్పటికీ దీనికి సంపూర్ణ, పరిపూర్ణమైన, సమాహార కళగా చెప్పదగిన హరికథా వ్యవహారం మాత్రం వారు అనగా మహారాష్ట్రులు ఇవ్వలేకపోయిరను విషయం స్పష్టమవుతున్నది. 'అభంగ్', కీర్తన్ అను పేర్లు వేరైనా ప్రక్రియా సాదృశ్యం కూడా అంతంత మాత్రంగానే వున్న ఈ హరికథకు పుట్టినిల్లు మహారాష్ట్ర అని మాత్రం చెప్పవచ్చును. బాగా పరిశీలించి చూచినచో నాటి వారి అభంగాలూ, కీర్తనలూ ప్రజల్లో ఆధ్యాత్మిక తత్త్వాన్ని, పారమార్థిక చింతనను బోధించేవిగా కనిపిస్తున్నవి

మహారాష్ట్రుల కథా సంవిధానమును గూర్చి శ్రీ గుండవరపు లక్ష్మీనారాయణగారు తమ పరిశోధనా గ్రంథంలో "కథా ప్రారంభమునకు ముందు పాండిత్య ప్రకర్ష ప్రదర్శకములైన పెద్ద పెద్ద పీఠికలుండును. ప్రధాన కథకు, ఈ పీఠికకు సంబంధము తక్కువ. భక్తి జ్ఞాన వైరాగ్య సంబంధములైన అనేక విషయములకు ఈ పీఠిక ఒక [illegible]వేదిక. ఈ అభంగములందు శాస్త్రీయ సంగీతమునకంత ప్రాధాన్యము లేదు. కనుక కథకుడు సంగీతశాస్త్ర నిష్ణాతుడు కానక్కరలేదు. గాత్రమాధుర్యమున్న చాలును" 2 అని పేర్కొన్నారు.

---

1. శ్రీ పెద్దింటి సూర్యనారాయణదీక్షితదాసు - సప్తగిరి [illegible] హరికథ 1981
2. నారాయణ దర్శనము - శ్రీ గుండవరపు లక్ష్మీనారాయణ : పుట : 35

ఈ హరికథకు మూలస్థానం మహారాష్ట్ర అని చెప్పేవారిలో ముఖ్యులు, ప్రముఖులు చాలా మంది ఉన్నారు. శ్రీ దోణప్పగారు తమ గ్రంథంలో శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారి అభిప్రాయాన్ని వివరిస్తూ, "దక్షిణ దేశానికి చెందినంత వరకూ హరికథలు మహారాష్ట్ర సంప్రదాయాన్ని అనుసరించి వచ్చాయని చెప్పవచ్చునేమో గాని, ఆంధ్ర దేశానికి సంబంధించినంత వరకూ మాత్రం హరికథ యక్షగాన ప్రక్రియ నుండే పరిణమించినది"[1] అని తెలియజేస్తున్నారు.

[illegible] బట్టి పరిశీలించగా మహారాష్ట్రుల [illegible] ప్రాచుర్యం [illegible] [illegible] సంప్రదాయబద్ధంగా స్వీకరిస్తూ, అక్కడక్కడా అవసరమైన చోట [illegible] ప్రయోగిస్తూ నేటి హరికథలు "[illegible] సంప్రదాయ [illegible] అనుసరిస్తూ, [illegible] చెప్తున్నవి సుమా!" అని అనిపించుకుంటున్నాయి. [illegible] హరికథకు నేటి మహారాష్ట్ర హరికథా విధానానికీ చాలా భేదం కలదని నిర్ధారణగా చెప్పవచ్చును. ఇదే విషయం శ్రీ శ్రీనివాస చక్రవర్తి గారి అభిప్రాయంలో చెప్పాలంటే "హరికథకు మహారాష్ట్ర దేశం పుట్టినిల్లు. అక్కడి నుండి తంజావూరు రాజుల కాలంలో తమిళ దేశానికీ, అక్కడి నుండి తెలుగు దేశానికీ వచ్చిందని కొందరి అభిప్రాయం. మహారాష్ట్ర ప్రభావం తెలుగు హరికథల మీద పడింది అనడానికి తెలుగు హరికథలలో ప్రయుక్తమైన శౌహరాలు, మట్లు ఇందుకు ప్రబల సాక్ష్యం."[2] అని చెప్పబడింది. కనుక వీరు కూడ హరికథకు పుట్టినిల్లు మహారాష్ట్రమని అంగీకరించినట్లు తెలుస్తుంది. అలాగే శ్రీ యస్వీ. జోగారావు గారు శ్రీ [illegible] శ్రీ నిదానరావుగారు సైతం నిశ్చితంగా కాకపోయినా కేవలం ఊహాపూర్వకంగానైనా హరికథ మహారాష్ట్రమునుంచి వచ్చినదని విద్వాంసులు అవలంబించినట్లు తెలిపారు.

తరువాత కాలంలో కర్ణాటక తంజావూరాంధ్ర నాయక రాజ్యములు మహారాష్ట్రుల స్వాధీనంలోనికి వచ్చిన పిదప ఆంధ్ర దేశంలో మహారాష్ట్ర ప్రభువులు ఆదరించినది వారి అభంగములు కాక మన యక్షగానములనేయని తెలుస్తున్నది. శ్రీ గుండవరపు లక్ష్మీనారాయణగారు ఈ విషయాన్ని ఒక కారణంతో సమర్థించి చూపారు. "యక్షగానము వారి అభంగము వలె గానయోగ్యమైన ఆఖ్యానమై యుండుట, అభంగమునందు లేని వేషధారణము యక్షగానము నందుండుట యనెడి లక్షణము కూడా జతపడుట,

1. తెలుగు హరికథా సర్వస్వం - శ్రీ తూమాటి దోణప్ప : పుట : 114
2. "యక్షగానము" నాట్య కళ - ఫిబ్రవరి - మార్చి 1970 పుట : 14

అభంగమునందు అన్ని పాత్రలను ఒక్కడే అభినయించు కష్టముండ, యక్షగానము నందు ఒక్కొక్క పాత్రను ఒక్కొక్కడు గ్రహించి అభినయించు సుకరమైన అవకాశముండుట" అని తెలిపారు.

హరికథంకు మూలస్థానము మహారాష్ట్రయే అయినప్పటికీ తరువాత కాలంలో మహారాష్ట్ర ప్రభువులు కూడా దీనిని ఆదరింపక యక్షగానములందాసక్తిని ప్రకటించుట చూడగా మహారాష్ట్రుల అభంగములు అంతగా బహుళ జనాదరణ పొందియుండక పోవచ్చుననియూ, అందువల్లనే దానితో పోలియుండి, మరికొన్ని మార్పులను సంతరించుకున్న యక్షగానము వైపు ఆనాటి ప్రభువులు ఆకర్షింపబడియుండురనియు తెలియుచున్నది. తరువాత కాలంలో తమిళ దేశంలో 'కాలక్షేపము' అను నామాంతరముతోను, కన్నడ దేశమున హరికథా కాలక్షేపమను పేరుతోనూ ఈ ప్రక్రియ వ్యాపించుటకు మహారాష్ట్రుల అభంగములే మూలమని చెప్పుటలో అసత్యమెంత మాత్రమును లేదు.

"తమిళదేశంలో హరికథ"

సంగీతం మానవుని మేధస్సుపై అమితమైన ప్రభావాన్ని చూపి, అతని ఆలోచనా ధోరణిలో బ్రహ్మాండమైన మార్పు కల్పించడానికి అత్యధిక శక్తివంతమైన సాధనంగా తోడ్పడుతుందని చెప్పడం అతిశయం కాదు. మోడు వారిన హృదయాల్లో మృదుత్వాన్ని, ఎండిన వనంలో నవవసంతాన్ని, బండలో అమృతాన్ని సృష్టించగలిగేది సంగీత విద్య అని చెప్పడం సత్యదూరం కాదు.

విశ్వజనీనమైన ఈ నగ్న సత్యాన్ని తెలుసుకున్నవారు తమిళులు. తమిళులకు సంగీతం పై మోజు ఎక్కువే. ఈనాటికీ మనం పరిశీలించి చూచినచో తమిళ దేశంలో ఇంటికొక గాయకుడు కలడని చెప్పడం అతిశయోక్తి కాదు. అట్టి తమిళులు మహారాష్ట్రలోని అభంగమునకు "కాలక్షేపమని" పేరు మార్చి తమిళదేశానికి తరలించుకున్నారని చెప్పవచ్చును.

"హరికథా కాలక్షేపం తంజావూరు పాలకుల కాలం నాటికే స్థిరరూపాన్ని ధరించినట్లు, నిర్ధారించడానికి కావలసినన్ని ప్రమాణాలున్నాయి. సంకీర్తన పద్ధతి, హరికథా కాలక్షేప రీతి మహారాష్ట్ర ప్రభువుల రాజ్య వ్యాప్తినీ, లలిత కళాభిమానాన్ని

---

1. నారాయణ దర్శనము - శ్రీ సుందరయ్య లక్ష్మీనారాయణ : పుట : 47

పురస్కరించుకొని తంజావూరుకు తరలి వచ్చింది. అదివరకే తమిళ నాడులో ఏకదేశమైన తంజావూరు రాజ్యంలో విశిష్టమైన తగు ప్రచుర వ్యాప్తిలోనున్న కాలక్షేపరీతికి మరాఠ్వాడా సంకీర్తన పద్ధతితో సంఘర్షణ సంభవించింది. రాజకీయాధిపత్యం, సాంస్కృతికాధిపత్యం గల మరాఠీ బాణీ తమిళుల కాలక్షేపరీతిని గణనీయమైన స్థాయిలో ప్రభావితం చేసింది"[1] అని శ్రీ దోణప్పగారు తమ హరికథా సర్వస్వంలో పేర్కొన్నారు దీనినిబట్టి తమిళుల కాలక్షేపాన్ని ప్రభావితం చేసింది మరాఠీ భాషలోని హరికథా కాలక్షేప రీతి అని భావించవచ్చును.

తమిళులు ఈ ప్రక్రియను కాలక్షేపమనే పేరుతో మరాఠ్వాడా నుండి తెచ్చుకున్నప్పటికీ వీరికి సంగీతం పై గల సహజ వాత్సల్యంతో వీరి కాలక్షేపాలు అన్నీను సంగీత ప్రధానంగా ప్రాముఖ్యాన్ని వహించాయి. కథా కథనం కంటె అందలి సంగీతానికే మిక్కిలి ప్రాధాన్యము నీయడం తమిళ కాలక్షేపాలలో నేటికీ మనం గమనించగలం. కాలక్షేపములలో గానానికై తమిళులు సహకార గాయకుల్ని కూడా ఉపయోగించడం పరిపాటి.

తమిళ కాలక్షేపములకు తంజావూరు కృష్ణ భాగవతిని సుప్రసిద్ధుడుగా పలువురు ప్రముఖులు పేర్కొనుటను మనం గ్రహించగలము. ఆధునిక కాలక్షేప సంప్రదాయ పితామహునిగా ఈ కృష్ణ భాగవతుని పేర్కొనుటలో విప్రతిపత్తి లేదు.

"మహారాష్ట్రుల సంప్రదాయమునుపయోగించుకొని తన ప్రతిభతో కాలక్షేప ప్రక్రియను తమిళులలో ఎక్కువ ప్రచారము చేసినవాడు తంజావూరు కృష్ణ భాగవతి. ఇతనిని ఆధునిక కాలక్షేప సంప్రదాయమునకు పితామహుడుగా పేర్కొనవచ్చును. ఇతడు తమిళ మహారాష్ట్ర సంప్రదాయములను సమ్మేళనము చేసి అపూర్వమైన మార్గము సృష్టి కావించి కాలక్షేప బ్రహ్మగా ప్రఖ్యాతి కెక్కినాడు"[2] అని శ్రీ డా. జి. నాగయ్యగారు ఒక సందర్భంలో పేర్కొన్నారు.

దీనిని బట్టి తమిళ దేశంలో అంతకుముందు కాలక్షేపాలు ఉన్నప్పటికీ మహారాష్ట్ర సంప్రదాయాన్ని మేళవించి తమిళ హరికథలకు ఈనాడు వాడుకలోనున్న రూపాన్ని సంతరించి పెట్టింది తంజావూరి కృష్ణ భాగవతి అని చెప్పవచ్చును. అందువల్లనే యితనిని ఆధునిక కాలక్షేప సంప్రదాయానికి పితామహుడుగా పేర్కొనడంలో కూడా ఎలాంటి ఆక్షేపణా ఉండదు.

---

1. శ్రీ తూమాటి దోణప్ప - తెలుగు హరికథా సర్వస్వం - పుట : 30 - 31
2. దాక్షిణాత్య సాహిత్య సమీక్ష-యక్షగానములు - ద్విశ్వరీతులు డా. జి. నాగయ్య - పుట : 243

దీని బట్టి బహుభాషాకోవిదుడు, కథాకాలక్షేప బ్రహ్మ, సంగీత కళాకుశలుడు అయిన శ్రీ తంజావూరు కృష్ణభాగవతిలో

"సెంగంటిరసగురుండు నీ సాటి వాడెవ్ డోలు నీవాగ్ధరిన్

గానామృత వృష్టి - నీ రచన - నీ నృత్యమ్ము నీ తీవి - నీ

భోగంబున్ పరిపాల్చు వ్యక్తుత్తరీ భూమండలిన్, కీర్తి మూ

ర్తీ! కొమ్మనెమన్న మన్నితముగన్ శ్రీ యాదిభట్టాన్వయా" [1]

అని ప్రస్తుతించబడి, ఆంధ్ర హరికథా పితామహుడుగా దశదిశలా అపూర్వ ఖ్యాతినీ కీర్తిని పొందిన శ్రీ ఆదిభట్ల నారాయణ దాసవరేణ్యులను పొగడ్డం సముచితంగా ఉంటుంది.

నిరవద్యగాంధర్వ సాహిత్యాలను గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ దోణప్పగారు, కవితారంగంలో, అభినయవిద్యలో, కృష్ణ భాగవతి కంటె శ్రీ నారాయణదాసు పై చేయి అని చెప్పవచ్చు. కాని సంగీత విషయంలో నారాయణదాసు కంటె కృష్ణభాగవతి ఆమడ దూరముంటారని అనుకున్నానని. ఇద్దరూ త్రిస్థాయిలో అనర్గళంగా సంచారం చెయ్యగల గాత్ర సౌష్ఠవం కలవారు. ఈ రెండు భాషలలోనూ వీరిద్దరూ హరికథా సార్వభౌములని చెప్పడం వృథావాక్కు అని పేర్కొన్నారు.[2]

"సంగీతమపి సాహిత్యం - సరస్వత్యా స్తనద్వయం

ఏకమాపాత మధురం - అన్యదాలోచనామృతం"

అని చెప్పబడినట్లు సరస్వతీ దేవి దివ్యమంగళ స్వరూపంలో ఒకదానికొకటి పోటీపడే రెండు ప్రధానాంగాలలో ఒకటి ఆపాదమధురమైన సంగీతం కాగా రెండవది ఆలోచించిన కొలదీ ఆనందామృతాన్ని హృదయం నిండా నింపి, మానవునికి అలౌకికానంద అనుభూతిని అందించ గలిగే సాహిత్య సంపద. ఈ రెంటిలో శ్రీ నారాయణ దాస, కృష్ణ భాగవతులు నిష్ణాతులు. ఒకరు సంగీతంలో మరొకరు సాహిత్యాభినయాలలో. ఇరువురిలోనూ మెన వహించదగిన అధిక్యత వుంది. ఒకరిని మించే గొప్పదనం మరొకరిలో వుంది. కనుక వీరిరువురూ శారదాదేవి యొక్క ముద్దుబిడ్డలని పేర్కొనడంలో అతిశయం లేదు. ఆంధ్ర హరికథారంగంలో అనేకమంది హరికథకుల యొక్క ఉనికివున్నా కేవలం ఆదిభట్లనారాయణ

---

1 [illegible] - పుట 54

2 ఆ.పా.పి. - శ్రీ దోణప్పగారు - పుట. 33

దాసుగారినే హరికథా పితామహుడుగా పేర్కొనడానికి ఏ కారణాలు అన్వయిస్తాయో తమిళ దేశంలో ఆధునిక హరికథా కాలక్షేపానికి ఆద్యుడుగా, పితామహుడుగా కృష్ణభాగవతిని పేర్కొనుటకు కూడా అవే కారణాలను అన్వయించి, చెప్పవచ్చును.

మహారాష్ట్రలో ప్రప్రథమంగా ఆవిర్భవించిన ఈ కళారూపం తమిళ దేశానికి వచ్చే సరికి మరికొంత సంస్కారాన్ని సంతరింపజేసుకొని; కాలక్షేపంగా మారి, కొన్ని సందర్భాల్లో కొందరిచేత "సంగీతోపన్యాసమని పిలవబడి సుమారు 1950వ సంవత్సరం వరకూ సమర్థులైన పండితవరేణ్యులగు హరికథకుల ప్రాపులో తమిళనాడులో హరికథా కాలక్షేపం గొప్ప వెలుగు వెలిగిందని చెప్పవచ్చు. కాలక్రమంలో కాలక్షేపాలు కేవలం సంగీతమే ప్రధానంగా కాక సాహిత్యానికి కూడా సమప్రాధాన్యమివ్వడం ఈనాడు మనం పరిశీలిస్తే కానవస్తున్నది. దీనినే శ్రీ రాజప్పగారు "భక్తి ప్రపత్తులతో కేవలం పాటలతో సంతృప్తి చెందకుండా కథా ప్రవచనాలు సాగించడం తమిళ సంగీత లోకంలో చాలా మంది కెరుక" అని పేర్కొన్నారు.

ఏది ఏమైనా సభా సంప్రదాయ సంగీతంలో రాణించనివారూ, సహకార గానంతో కాలం వెళ్లదీసిన సామాన్య విద్వాంసులూ, ఇతర అవ్యుత్పన్నులూ తమిళ కాలక్షేప రంగాన్ని కొంత క్షీణ దశకు తీసికెళ్లినా మొత్తం మీద తమిళ కాలక్షేపాలు కూడా భక్తి జ్ఞాన ప్రబోధదాయకాలుగా జనబాహుళ్యంలో వాసికెక్కిన ఆదరాభిమానాలను చూరగొన్నవని చెప్పవచ్చును.

కన్నడ నాడులో హరికథ

"దయా సర్వభూతేషు, క్షాంతిరనసూయా, శౌచ
మనాయాసో మంగళమకార్పణ్య మస్పృహేతి" [1]

సర్వభూతములందు దయగలిగియుండుట, అసూయ లేకుండుట, త్రికరణ శుద్ధిగా ఎల్లప్పుడు శుభాలనే కాంక్షించుట, కోరికలను విడనాడి, దైన్యము లేకుండ జీవించుట – ఇవి సర్వమానవులకు ఉండవలసిన లక్షణములను విషయము ఎన్నో ఉదాహరణల ద్వారా మనం తెలుసుకొని వున్నాము. మానవ జన్మకు కారణమేమిటి? కర్మ అనగా ఏమిటి? పునర్జన్మకు అర్థమేమి? ఆత్మకు, పరమాత్మకు సంబంధమేమి? జీవన్ముక్తి అనగా ఏమి? జీవునకు, ఆత్మకు గల పరస్పర సంబంధమేమి? మున్నగు అనేక ప్రశ్నలకు మానవుడు సమాధానాన్ని అన్వేషిస్తున్నాడు. జన్మించిన ప్రతి మానవునికీ తెలుసు 'జాతస్య మరణం ధృవం'1 అని. కాని పుట్టేవాడు ఎక్కడ్నించి వస్తున్నాడు? వెళ్లేవాడు ఎక్కడికి పోతున్నాడు? అనే రహస్య సృష్టి రీతిని ఏ ఒక్కరూ ఇంతవరకూ తెలుసుకోలేదనేది సత్యం.

హరికథ అనేది అనేక వేదాంత విషయాలను సమీకరించి, ఉపనిషత్తులు, కావ్యాలూ మున్నగు వాటి నుం[డి] సంబంధిత విషయములను పరిగ్రహించి, హరికథలో గుది గ్రుచ్చి అంతటితో సంతృప్తి చెందని కథకుడు ప్రస్తుత రాజకీయములను, మానవుని సామాజిక జీవనము, ప్రాపంచిక భోగభాగ్యాల వలన కలిగే కష్టసుఖాలను విపులంగా వివరించి తద్వారా శ్రోతలకు విజ్ఞానాన్ని అందించడంతో బాటు వారి నడకను [illegible] తీర్చిదిద్దడానికి కృషి చేస్తాడు.

కన్నడ దేశపు హరికథలో వేదాంత సంబంధమైన అనేక విషయాలు చోటు చేసుకొని ఉంటాయి. హరికథా ప్రక్రియను కన్నడీయులు 'హరికథా కాలక్షేపం'గా వ్యవహరించారు. ఇంచుమించు తమిళంలో కాలక్షేపంగా ప్రసిద్ధి పొందిన లక్షణాలన్నీ కన్నడ హరికథా కాలక్షేపంలో కానవస్తాయి. కొన్ని కొన్ని సందర్భాలలో మరాఠ్వాడా సంప్రదాయము కూడా ఈ హరికథా కాలక్షేపంలో తొంగిచూడ్డం కద్దు. ఈ విషయాన్ని శ్రీ [illegible] గారు "మరాఠ్వాడా లాగ ఈ దేశపు హరికథలోనూ పూర్వరంగం, ఉత్తర రంగం అని రెండు విభాగాలు. పూర్వ రంగం బ్రహ్మపదార్థ నిరూపణానికి, ఉత్తర రంగం భక్తి మాహాత్మ్య నిర్వహణానికి అంకితమైనట్టివి"2 అని

---

1. [illegible] - 1.8.34 2. [illegible] శ్రీ [illegible] - పుట 40

నిరూపించారు. ద్రోణప్పగారి అభిప్రాయాన్ని ఆధారంగా చెప్పదలచిన ఎడల పైన పేర్కొనబడిన భక్తి జ్ఞానవైరాగ్యదాయకమైన అనేక వేదాంత విషయాలు కన్నడ హరికథా కాలక్షేపంలో ఇమిడి వున్నాయనేది స్పష్టము.

"కర్మయందు అభిరుచి గల మానవుడు కర్మ చేయవలెనని వక్కాణించుచు కర్మ వలన తుదకు జ్ఞానము కలుగునని బోధించుచు, తాను బ్రహ్మమే అనెడి నిశ్చిత జ్ఞానము కలిగిన పిమ్మట మానవుడు కర్మను విడిచిపెట్టగలడని "[1] చెప్పిన వేదవచనములన్నీ కన్నడ హరికథా కాలక్షేపంలో పూర్వ రంగమందు ప్రస్తావనకు వచ్చును.

కన్నడ దేశంలో ప్రముఖ హరికథా కాలక్షేపకర్తలుగా బహుముఖ ప్రజ్ఞాశాలురుగా వాసికెక్కిన వారు అనేకులున్నారు. వారిలో ఆధునిక కర్ణాటక హరికథా పితామహుడుగా పేర్కొనదగిన వ్యక్తి శ్రీ తూముకూరి వేణుగోపాలదాసు. గౌరీ మహిమ, పాండురాజు, విరాటపర్వం మున్నగు హరికథలను అనర్గళంగా, సర్వసభారంజకంగా వీరు చెప్పేవారని ప్రతీతి.

ఇక కన్నడ దేశంలో ప్రముఖ కథకులుగా చెప్పదగిన వారిలో 'జయవిఠల" మకుటంతో అనేక కీర్తనలు వ్రాసిన శ్రీ శ్రీనివాస దాసు అతి ముఖ్యులు. వీరి కుమారులు పేరెందిన హరికథకులుగా తెలియుచున్నది. అంతేగాక తెలుగు మాతృభాషగా కలిగిన మరికొందరు కళాకారులు కన్నడంలో హరికథలు చెప్పడం కనిపిస్తుందని ఉదాహరణగా శ్రీ ద్రోణప్పగారు, "లక్ష్మీ నారాయణ భాగవతార్, వారికుమారులు లక్ష్మీపతిగార్లను పేర్కొన్నారు. సంగీతాన్ని కూలంకషంగా అభ్యసించిన వీరు స్వయంగా కథా రచనలు కూడా చేసినట్లు తెలుస్తున్నది. "ఝాన్సీ లక్ష్మీబాయి, వివేకానంద – మొదలగు వీరి కన్నడ కథలు ఆకాశవాణి ద్వారా ప్రసారమయ్యాయి."[2] అని చెప్పిన శ్రీ ద్రోణప్పగారి పలుకులను పరిశీలిస్తే కేవలం వేదాంతపరమైన భగవద్భక్తి ప్రబోధితమై, ఆబాలగోపాలాన్ని భక్తిసాగరంలో మునకలెత్తించే పురాణ ప్రసిద్ధ కథలే కాకుండా దేశభక్తినీ, దేశస్వాతంత్ర్యాన్నీ, స్వాతంత్ర్య జీవనాన్నీ గూర్చి ఎలుగెత్తి చాటే ఝాన్సీ రాణీ, చికాగో నగరంలో హిందూమతాన్ని, హిందూ ధర్మాన్నీ గూర్చి అర్గళంగా ఉపన్యసించి, వేదాంత భేరి మ్రోగించడమే కాక, భరత ఖండానికి ఖండఖండాంతర ఖ్యాతి చేకూర్చిన విశ్వవేదాంతి వివేకానంద వంటి చరిత్రలను

1. ఐతరేయ అరణ్య కాండలోనిది

2. తె.హ.వ. – శ్రీ తుమాటి ద్రోణప్ప: పుట: 50

కన్నడ భాషలో అనాడే ప్రచార సాధనాలుగా నాటి కథకులు స్వీకరించినట్లు తెలియుచున్నది. దేశ సమగ్రతను, హిందూ మత ధర్మాన్ని పరిరక్షించడానికి ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి వీరు ఎంచుకున్న ఇతివృత్తాలు ప్రజల్లో అత్యంత సంచలనాన్ని కలిగించి ఉంటాయనడంలో ఎట్టి విప్రతిపత్తి వుండబోదు.

ఈ విధంగా హరికథా కాలక్షేపం కన్నడ దేశంలో బహుళ ప్రాచుర్యాన్ని పొంది ఉద్దండ పండితులచే స్వీకరింపబడి విశేషమైన జనాదరణ పొంది, సర్వమత సామరస్యానికి దేశభక్తి ప్రబోధానికి అంకితంగా నిలిచిందని చెప్పవచ్చును. తద్వారా ప్రజలు ఒక ప్రక్క భగవంతుని ఉనికిని గూర్చి తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూనే వేరొక ప్రక్క నవ సమాజ నిర్మాణానికి పునాదులు వేయగల విజ్ఞానాన్ని హరికథా కాలక్షేపం ద్వారా సముపార్జించుకొంటున్నారని చెప్పవచ్చును.

కన్నడ దేశంలో తెలుగువారు ఎక్కువగా నివసించే కోలారు, బెంగుళూరు, చిక్కబళ్ళాపురం, గౌరిబిదనూరు మున్నగు ప్రాంతాలలో కన్నడ కథలతోబాటు తెలుగు కథలు కూడా విశేషంగా ఆదరింపబడేవని తెలుస్తుంది.

తెలుగుదేశం నుంచి కన్నడ దేశానికి వలసవచ్చి స్థిరపడ్డ తెలుగు కుటుంబాలు అనేకమున్నట్లు శ్రీ దోణప్పగారి హరికథా సర్వస్వం తెలుపుతున్నది. అలా వలసవచ్చినవారిలో "బూరవల్లివారి కుటుంబం ప్రముఖమైంది. 'హెబ్బణి' అనే గ్రామంలో మొదట స్థిరనివాసం ఏర్పరచుకొన్న కారణంగా, కాలక్రమంలో వీరింటిపేరు కూడా 'హెబ్బణి'గా ప్రసిద్ధి చెందింది. వీరిలో 'హరికథా ప్రవీణ' అని బిరుదు పొంది, రామాయణ, మహాభారతాలను సీరియల్ కథలుగా విభజించి, తమిళ కర్ణాట ఆంధ్ర దేశంలో ప్రవచనం చేసిన కీ.శే. శ్రీ హెబ్బణి కృష్ణ శాస్త్రి భాగవతులు ముఖ్యులుగా పేర్కొనవచ్చును. వీరు రామాయణాన్ని నలభై రోజులకు సరిపడే నలభై కథలుగాను, భారతాన్ని ఎనభై అయిదు రోజులకు సరిపడే ఎనభై అయిదు కథలుగాను రచించి ప్రచారం సాగించి"[1] అని పేర్కొన్నారు.

వీరికి పెదతండ్రి కొడుకగు శ్రీ హెబ్బణి నరసింహ శాస్త్రిగారు ప్రసిద్ధిచెందిన పౌరాణికులు.

సంగీత సాహిత్యాలను చక్కగా ఆకళింపు చేసుకొని, తమ అన్నగారగు కృష్ణశాస్త్రిగారి సాంగత్యంలో హరికథా ప్రవచన రీతులు అనుసరించి, "భగవద్గీతా

1. తె.హ.స. శ్రీ తూమాటి దోణప్ప పుట : 51.

హరికథా మంజరి" అను పదుమెనిమిది రోజుల హరికథను స్వీయరచన చేసి యున్నారు. "ఉదాత్త హాస్యం కర్ణాటక సంగీత ప్రాచుర్యం, సంస్కృత భాషా పాండిత్యం సాత్త్వికాభినయం వీరి ప్రవచనంలోని విశిష్ట లక్షణాలు"[1] అని శ్రీ దొణప్పగారు వీరి కథా విధానాన్ని అభివర్ణించారు.

శ్రీ నరసింహ శాస్త్రిగారి కుమారులు శ్రీ బ్రహ్మానంద ఎం.ఏ. వెట్టభద్రులు. ప్రస్తుతం వీరు అనంతపురం స్నాతకోత్తర విద్యా కేంద్రంలో ఆంధ్రోపన్యాసకులుగా పదవీ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. వీరు ఔత్సాహిక కథాగాయకులు. సామాజిక స్పృహగల కథన విధానం వీరి హరికథలో ప్రత్యేకంగా దర్శనమిస్తుంది.

కన్నడ దేశంలో హరికథకులుగా పేరు ప్రఖ్యాతులు పొందిన కళాకారులను పేర్కొను సందర్భంలో శ్రీ బిడికాయలపల్లి వేంకట నరసింహాచార్యులు (1877-1951) గారిని స్మరించడం ఎంతైనా సముచితం. హరికథా గాయకులుగా, ప్రముఖ రంగస్థల నటులుగా, నాటక రచయితలుగా, ప్రయోక్తలుగా అటు కన్నడ, ఇటు, ఆంధ్ర రాష్ట్రంలో విజయదుందుభిని మ్రోగించిన సుప్రసిద్ధులు వీరు. ఆ కాలంలోనే మెట్రిక్ వరకూ, చదివి, తండ్రిగారి సమక్షంలో పంచకావ్యాలూ పఠించారు. ఇంగ్లీషు హిందీ భాషల్లో విశేష పరిజ్ఞానంగల వీరి మాతృభాష తెలుగు.

ఈ విధంగా జనబాహుళ్యంలో భక్తిప్రబోధనకూ, మత సామరస్యాన్ని పెంచడానికీ విజ్ఞానాభివృద్ధిని సాధించడానికీ, భగవదారాధనతోబాటు మానవ జీవన సరళిని గురించి తెలియజెప్పడానికీ ఉపకరించిన హరికథలు కన్నడ, ఆంధ్రదేశాలలో క్రమక్రమంగా దేశభక్తి ప్రబోధితంగా, స్వాతంత్ర్య సమరోన్ముఖంగా భారతీయులను చైతన్యవంతుల్ని చేసి, ఉత్తేజపరచే ఒక సాధనంగా రూపుదాల్చింది. నాటి బంకించంద్రుని వందేమాతర గీతం చెట్టునుంచీ పుట్ట నుంచీ కూడా ఏవిధంగా చైతన్యాన్ని తీసికొని వచ్చిందో ప్రతి చెట్టు నుంచీ దాని పరిమళం ఏ విధంగా గుబాళించిందో, ప్రతి పుట్టలోంచి దాని విప్లవ చైతన్య జ్వాల ఏ విధంగా నింగినంటిందో, అదే విధంగా నాటి హరికథలు కూడా జాతీయ ప్రేరణ, దేశ సమగ్ర పరిరక్షణ లక్ష్యాలుగా ప్రచారాన్ని ప్రారంభించాయి. ఇట్టి కథకులకు ఉదాహరణగా "కీర్తన కవి వంశంగా" పేరు పొందిన శ్రీ కుదురు నారాయణ రాజా భాగవతుల కుటుంబాన్ని పేర్కొనవచ్చును. ఆ కాలంలో పరప్రభుత్వాన్ని నిరసించి దేశసంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ఆశించి, వారు చెప్పే పురాణ కథలలో దేశభక్తినీ, ప్రజల కర్తవ్యాన్నీ రంగరించి, ప్రబోధనాత్మక శైలిలో సాగే వీరి కథలు అప్పట్లో బ్రిటిష్ వారి ఆగ్రహానికి గురైనవి.

---

1. తె.హ.వ శ్రీ తూమాటి దొణప్ప - పుట 52

బ్రిటిష్ పాలకుల ఉక్కు పాదాల క్రింద భారత దేశం నలిగిపోతున్న తరుణంలో 1857 జరిగిన ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం విఫలమైన తరువాత 1885లో జాతీయ కాంగ్రెస్ అవతరించింది. ఆ సమయంలోనే బ్రిటిష్‌వారు కల్పించిన విద్యావకాశాల వల్ల భారతీయులు వినూత్న సృజనాత్మక శక్తినీ, నవ్యసమాజ ఆవిష్కరణకై ఉత్సాహాన్నీ, పనికిరాని పాత సంప్రదాయాలపై తిరుగుబాటు తత్వాన్నీ, హేతువాదాన్నీ పెంపొందించుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ ప్రచారం సాగించి, నాటి బ్రిటిష్ ప్రభుత్వాధికారుల దృష్టిలో ప్రభుత్వ వ్యతిరేక కుటుంబంగా పేరొందినవారు శ్రీ కుదురు నారాయణ భాగవతులు. వీరు చెప్పే హరికథలు భారత భాగవతాది కథలే అయినా దేశభక్తి సామాజిక స్పృహ వీరి నరనరాల్లోనూ జీర్ణించుకుపోయిందని చెప్పవచ్చును. వీరిని గూర్చి శ్రీ దోణప్పగారు. "అనువైన శరీరం. ఆవశ్యకమైన పాండిత్యం, అనురూపమైన వాక్చాతుర్యం అపురూపంగా అమరిన రావుగారి హరికథా గానం ఆబాలగోపాలాన్ని అమితంగా ఆకర్షించేదట"1 అని వివరించారు.

వీరుకాక ఇంకా ప్రసిద్ధి గాంచిన ఎందరో మహానుభావులు హరికథా విశారదులుగా కన్నడ హరికథా కాలక్షేపంలో విజయవిహారం చేశారు. కాలక్రమంలో కన్నడీయుల హరికథలకు ఇతివృత్తాలుగా మతప్రవక్తలను, తీర్థంకరులను కూడా స్వీకరించినట్లు తెలుస్తున్నది. దీనిని బట్టి హరికథా ప్రక్రియను ఆకాలంలో కూడా ఒక ప్రబల ప్రచార సాధనంగానే వారూ భావించారు. దీని వైశిష్ట్యాన్ని గుర్తించిన క్రైస్తవులు కూడా తమ మత ప్రచారానికి దీనినే ఆశ్రయించినట్లు తెలుస్తుంది. ఆనాటి నుండి ఈనాటి వరకూ ఈ హరికథా ప్రక్రియ ప్రభుత్వ దృష్టిని ఆకర్షించింది. ఆకర్షిస్తుంది. కనుకనే కుటుంబ నియంత్రణ, ఆరోగ్య రక్షణ, నిరక్షరాస్యత నిర్మూలనం, ప్రభుత్వ ప్రణాళికలు మున్నగు అనేక రంగాలలో ఈ ప్రక్రియ ప్రచార సాధనంగా ప్రభుత్వం చేత ప్రచారం చేయబడుచున్నది. ఇది హరికథా ప్రక్రియ ద్వారా సాధించే సామాజిక ప్రయోజనమును మనం వేరుగా చెప్పనక్కరలేదు.

తరువాత కాలంలో జాతీయవాదులు, స్వాతంత్ర్యసమరయోధుల చేత కూడా ఈ ప్రక్రియ పరిగ్రహింపబడి "మహాత్మజననం" మున్నగు విశిష్టమైన కథావస్తువులను స్వీకరించి, ప్రజల్లో జాతీయతాభావం, అహింస, దేశభక్తి, స్వరాజ్య సముపార్జన

1. తె.హ.వి. - శ్రీ తూమాటి దోణప్ప - పుట : 54

మున్నగు ఆనాటి ప్రధానాంశాలను కథల్లో చొప్పించి, ప్రజలను కర్తవ్యోన్ముఖులను చేయడానికి ప్రబల సాధనంగా నాటి కథకులు గుర్తించి ప్రచారం చేశారు.

కన్నడ హరికథా కాలక్షేపంలో సంఖ్యలోకాకపోయినా స్థాయిలో చెప్పుకోదగిన కళాకారిణిలు గూడా చాలా మంది ఉన్నట్లు తెలుస్తుంది.

కన్నడ రాష్ట్రంలో హరికథా కాలక్షేపాలలో ప్రసిద్ధికెక్కిన అనేక మంది కళాకారులు కేవలం భారత, భాగవత, రామాయణాది ఇతివృత్తాలతో సంతృప్తి చెందక దేశనాయకుల యొక్క వేదాంత కేసరుల యొక్క వీరనారీమణుల యొక్క ఇతివృత్తాలను స్వీకరించి ప్రజల్లో నవచైతన్యాన్ని కలిగించి కర్తవ్యోన్ముఖులుగా చేయడానికి ఈ హరికథా కాలక్షేపాలను ప్రబల సాధనంగా వినియోగించుకున్నారని చెప్పడం అతిశయం కాదు. కన్నడుల తరువాత కేరళ రాష్ట్రంలో ఈ ప్రక్రియ ఏ విధంగా ప్రాచుర్యాన్ని పొందిందో పరిశీలించవలసియున్నది.

కేరళ రాష్ట్రంలో హరికథా స్థితిగతులు

సంగీత రంగంలో ముఖ్యంగా కర్ణాటక సంగీతంలో త్రిమూర్తులుగా చెప్పబడిన త్యాగయ్య, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితార్ తరువాత అంతటి ఉన్నత స్థానాన్ని సంపాదించినవాడు స్వాతి తిరునాళ్ మహారాజా. ఇతడు కేరళ దేశానికి ప్రభువు. ఆనాటి కృష్ణదేవరాయలవలె ఈతడు కూడా చక్కని కళారాధకుడు, కళాపోషకుడు కూడా. ఇతడు ప్రసిద్ధ వాగ్గేయకారుడుగా ప్రఖ్యాతి నందినవాడు. అట్టి స్వాతి తిరునాళ్ ఆస్థానంలో ప్రముఖ స్థానాన్ని అలంకరించిన అనంత పద్మనాభస్వామి (మేరుస్వామి) ప్రసిద్ధ హరికథా కాలక్షేపకారుడుగా తెలియుచున్నాడు.

ప్రభువైన స్వాతి తిరునాళ్‌కు సంగీత సాహిత్యాలపై అభిమానం ఎక్కువ. పైగా సుందర సుకుమార మనస్కుడు. "కళాకారుడి హృదయం సర్వకాలాల్లోనూ ఆర్ద్రంగా, ప్రేమరసభరితంగా వుంటుంది. అతడు ద్వేషాన్నీ దౌర్జన్యాన్నీ సహించలేడు. అంతటా ప్రశాంతతనే వాంఛిస్తాడు. మానవ జీవితానికి ప్రధానమైన ఆశయాలు అతనికి సాధన ద్వారా అలవడతాయి. తన బాధ్యతను తాను గుర్తించి, ప్రవర్తించగలుగుతాడు. ఇది తాత్త్వికంగానూ, తార్కికంగానూ ఋజువైన విషయం"[1] అని చెప్పిన కుమారి వింజమూరి లక్ష్మిగారి పలుకులు స్వాతి తిరునాళ్ విషయంలో అక్షర సత్యాలు. కనుక అట్టి నవనీత మనస్కుడైన స్వాతి తిరునాళ్ ప్రభువును

1. వాల్యకథ - లలిత సంగీతం పేటపోకడలు, వింజమూరి లక్ష్మి 1963 అక్టోబరు పుట 27

ప్రోత్సహించి, అనంతపద్మనాభస్వామి అతనిచేత అనేక కీర్తనలు, శ్లోకాల సమ్మేళనంతో ఒక హరికథను వ్రాయించగలిగారని జన వాక్యం. ఈ విషయాన్నే శ్రీ తూమాటి దోణప్పగారు కూడా బలపరుస్తూ, "మేరుస్వామి ప్రోత్సాహంతో స్వాతి తిరునాళ్ మహారాజా శ్రీమద్భాగవతంలోని అజామిళోపాఖ్యానం, కుచేలోపాఖ్యానం, కీర్తనలు, శ్లోకాలు, కథాకథనమూ కూర్చి సంస్కృత భాషలో హరికథారూపాన సంతరించారనియు, స్వాతి తిరునాళ్ రచించిన కుచేలోపాఖ్యానాన్ని కోకిలకంఠ బిరుదాంచితుడైన మేరుస్వామి గానం చేస్తూ వుంటే స్వాతి తిరునాళ్ సైతం తన గొంతుక కలిపి పాడేవారుట"[1] అనియు తమ గ్రంథంలో పేర్కొన్నారు.

దీనిని బట్టి ఆనాటి ప్రభువులూ, కళాకారులూ, పరస్పర సహకార, ప్రోత్సాహాలతో ఈ హరికథా ప్రక్రియకు ఒక సుస్థిర స్థానాన్ని కల్పించారని మనం ఊహించవచ్చును.

ఒకరకంగా కేరళ దేశంలో తెలుగు, తమిళ, కన్నడ దేశాలలో లాగ ఈ హరికథా గానం అంతగా అభివృద్ధి కాలేదని చెప్పినా అసత్యం కాదు. కేరళ రాష్ట్రంలో ఈ ప్రక్రియను హరికథా కాలక్షేపమనియు, కథా ప్రసంగమనియు, కాలక్షేపమనియు, వివిధములైన నామాలతో వ్యవహరిస్తారని తెలియుచున్నది.

ఉదాత్తమైన ఈ ప్రక్రియ కేరళ రాష్ట్రంలో అంతగా అభివృద్ధి చెందకపోవడానికి ప్రధానకారణం కథలలో వారుపయోగించిన భాషేనని చెప్పవచ్చును. సాధారణంగా ఏ ప్రక్రియకైనా అటు పండితాదరణ, యిటు పామరుల అభిమానం వున్ననాడే అది రాణిస్తుంది. కేవలం పండితులను మాత్రమే దృష్టియందుంచుకొని ప్రచారాన్ని పొందాలని ప్రయత్నిస్తే అది అప్పుడప్పుడూ చదివి ప్రక్కన పెట్టుకొన్న కావ్యాల పరిధిలోనికి మాత్రమే వస్తుంది. కాని ప్రబలమైన ప్రచార సాధనం కానేరదు. దీనికి కేరళ హరికథా ప్రక్రియ ఒక చక్కని ఉదాహరణ. ఇదే విషయాన్ని మాన్యశ్రీ దోణప్పగారు కూడా తమ పరిశోధనా గ్రంథంలో "మణిప్రవాళాది శైలుల మూలంగా అసలే సంస్కృత పదభూయిష్ఠం ఒకనాటి మళయాళం. పారిభాషిక పదాలను విరివిగా వాడడమే పాండిత్యమని, అదే ప్రతిష్ఠాహేతువని భావించిన రోజులవి. అందుచేత పూర్వ హరికథా గాయకుల కథా ప్రవచనం పాతకాలపు తమిళ పదాలతోనూ, సుదీర్ఘ సంస్కృత సమాసాలతోనూ నిండి, మలయాళ దేశీయ పదాలకోసం వెతుక్కోవలసినంత కృతకంగా ఉండేది. ఇలాంటి ప్రవచన పద్ధతికి పరమోదాహరణం పి.వి. రామన్ పిళ్లై సంప్రదాయం. పరానుకరణం ప్రబలి స్వస్థాన

---

1. తె.హ.వ. - శ్రీ తూమాటి దోణప్ప - పుట : 60

వేషభాషా ప్రియత్వం కొరవడి, కొన్ని వర్గాలలో తప్ప ప్రగాఢ వరముద్రాముద్రితమైన హరికథ ఈ దేశంలో సామాన్య జనానీకంలోకి చొచ్చుకు పోలేక పోయింది.[1] అని వ్యాఖ్యానించారు.

ఇక ఉత్తర భారతంలోని ఒరిస్సా, బెంగాల్ రాష్ట్రాలలోని హరికథలు ప్రస్తావనకు వస్తే సాధారణంగా అక్కడ జరిగే హరికథలన్నీ ఆంధ్రప్రాంతాలనుండి వెళ్ళినవారివే కాని అక్కడివారు ఈ కళలో నిష్ణాతులుగా చెప్పదగినవారు చాలా తక్కువ. వీరు కూడ విశేషమైన ప్రాచుర్యాన్ని పొందినవారుకారు. అదీగాక వీరి హరికథలు లిఖితపూర్వకంగా కానరావు. వీరి సంప్రదాయం బుఱ్ఱకథకు దగ్గర పోలిక కలది. కనుక ఒరిస్సా రాష్ట్రం హరికథల విషయంలో అంతగా చెప్పుకోదగిన కళాకారులను అందించలేకపోయిందనే చెప్పాలి. బరంపురం, నౌరంగ్‌పూర్; జయపూర్. కోరాపుట్ మున్నగు ప్రాంతాలలో కొందరు కథకులున్నా వీరంతా తెలుగు వారే కావడం విశేషం

ఇక బంగ్లాదేశానికి వస్తే యిక్కడ భక్తి సంగీత ప్రధానమైన కీర్తన సంప్రదాయం చిరకాలంగా ఉండినట్లు తెలుస్తున్నది. స్త్రీలు మొదట ఈ కళలో ప్రాముఖ్యము వహించగా పిదప పురుషులు ఒక్కరొక్కరుగా ఇందు ప్రవేశించారని ప్రముఖుల వ్రాతలు ఋజువు చేస్తున్నవి. 'సుగుణ' అను పేరు కలిగిక ఒక కళాకారిణి ఖర్గపూర్ వాస్తవ్యురాలు హరికథలు చెప్పి బెంగాల్ రాష్ట్రంలో విశేష ప్రచారం పొంది యున్నారు. ఈమె తప్ప నా పరిశోధనలో ప్రాచుర్యం వహించిన హరికథకులు కానరాలేదు.

ఏది ఏమైనా ఉత్తర భారత ప్రజలు సరైన హరికథా స్వరూపాన్ని ఈ ప్రక్రియకు ఇవ్వలేకపోయారని రూఢిగా చెప్పవచ్చును. వీరిగానంలో హిందుస్థానీ సంగీత బాణీయే ఎక్కువచోటు చేసుకుంటుందని పెద్దల వాక్కు. ఇప్పటికీ తెలుగు వారు ఎక్కువగా ఉన్న ప్రాంతాలైన ఖర్గపూర్, వింపూరా, కలకత్తా, తెలుగు అసోసియేషన్, ఇంకా అనేక ప్రాంతాల్లో కేవలం ఆంధ్ర ప్రాంతం నుండి వెళ్ళిన హరికథకులే యిటు ఆంధ్రులను అటు బెంగాలీవారిని అలరించడం జరుగుతుంది కాని ఆ రాష్ట్రంలో ఈ కళకు నిజమైన ప్రతిపత్తిని కలిగించినవారు లేరనే చెప్పవచ్చును.

ఆంధ్రులు ఈ కళను ఆదరించిన తీరు తెన్నులను వివరంగా పరిశీలించ వలసియున్నది.

---

1. తె.హ.వి. - శ్రీ తూమాటి దోణప్ప - పుట : 60

శ్రీ

ద్వితీయ ప్రకరణము.

ఆంధ్రావనిలో హరికథ

భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో భిన్నమైన నామాలతో బహుళ ప్రచారం పొందిన ఈ 'హరికథా ప్రక్రియ' ఆంధ్రదేశంలో దశలవారీగా అభివృద్ధి నొంది అపూర్వ కళాఖండంగా, అద్వితీయమైన తౌర్యత్రిక కళాసంపదగా, ఆంధ్రుల అభిమాన కళగా ఒక ఉత్కృష్ట స్థానాన్ని సంపాదించినదని చెప్పడం సత్యదూరం కాదు.

"హరికథ చాలా విచిత్రమైన కళ, సాహితీ ప్రక్రియ. తెలుగులో దీనికొక ప్రత్యేకత ఉంది. ఇది ఏ యితర సాహిత్యాల్లోనూ లేని విశిష్టతను తెలుగులో సంతరించుకుంది"[1] అని శ్రీ యస్. గంగప్పగారు తెలుగువారి హరికథా వైశిష్ట్యాన్ని వేనోళ్ల అభిమతించారు.

ఈ కళాసంపద ధర్మాలను, నీతులను, సాహిత్యంలో గుదిగ్రుచ్చి కథాగానంగా లోకంలో ప్రచార సాధనమైంది. ఈ ప్రక్రియ కేవలం పై నుదహరింపబడిన ధర్మం, నీతులు మున్నగువానిని బోధించడమేగాక సామాజిక ప్రయోజనాన్ని, జాతీయ, అంతర్జాతీయ ప్రయోజనాలను కూడా సాధిస్తుందని చెప్పవచ్చును. ఈ పవిత్ర కళ యావద్భారతావనిలోనూ కొంది పేరు మార్పులతో ధర్మాధర్మాలు, నీతులు, దేవునిలీలలు, పుణ్యపురుషుల గాథలు, అర్థాలూ ప్రబోధం చేస్తూ మానవలోక పురోభివృద్ధికి ఎంతో సహకారాన్ని అందిస్తుంది.

"ఈ హరికథా ప్రక్రియ మహారాష్ట్రలో రెబ్బటిల్లి, తమిళదేశంలో చిగిర్చి, ఆంధ్రదేశంలో పూసి, కాసి ఫలించిందని"[2] చెప్పిన శ్రీ కడలి వీరదాసుగారి పలుకులు హరికథ యొక్క క్రమ పరిణామాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ విధంగా ఆంధ్రదేశంలో ఈనాటి సర్వకళల సమ్మేళనంగా అవతరించిన ఈ ప్రక్రియ దివ్యపురుషులుగా చెప్పబడిన వ్యక్తుల చేతిలో తీర్చిదిద్దబడి నాటికీ, నేటికీ, ఒక ఉదాత్త కళగా నిలిచిపోయింది.

ఆంధ్రుల సాంఘిక జీవితంలో శ్రీ కందుకూరి వం. కి. సంస్కర్తలతో ఒక నవశకం ఆరంభమైనట్లు, సాహిత్య రంగంలో శ్రీ తిరుపతి కవుల వంటి

1. తెలుగు వాణి ప్రపంచ తెలుగు మహాసభల ప్రత్యేక సంచిక, 1975 ఉగాది డా॥ యస్. గంగప్ప, హరికథ, పుట : 200

2. శ్రీ కడలి వీరదాసు - హరికథామహోత్సవ ప్రత్యేక సంచిక పుట : 43

సాహితీతపస్వులతో ఒక నవయుగం అవతరించినట్లే ఆంధ్రుల హరికథా చరిత్రలోనూ ఒక నవీన అధ్యాయం ప్రారంభమైంది. శ్రీ మదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారు ఈ నవీన అధ్యాయమునకు వైతాళికుడు.

"శ్రీ మదజ్జాడ ఆదిభట్ల నారాయణ దాసుగారు మరుగునపడిపోయిన కథాగానమును మరల నృత్యగాన కథనములతో మథనము చేసి, సుధను తీసి, మధురతరాకృతి కల్పించి, ఆంధ్ర ప్రదేశమును పునీతం చేశారు."[1] అని శ్రీ పాటూరి మధుసూధన శాస్త్రిగారు పేర్కొనుటను పరిశీలిస్తే తెలుగుదేశంలో హరికథా ప్రక్రియ శ్రీ దాసుగారితోనే ప్రారంభం కాలేదనియు, అంతకు ముందే అనేక మంది యితర రాష్ట్రాల నుండి తెలుగునాటకు వచ్చి ఈ ప్రక్రియను ప్రచారం చేసియున్నారనియు తెలుస్తుంది. అందుచే శ్రీ దాసుగారు నభావేదికపైన హరికథా శిల్పానికి కొంగ్రొత్త వన్నెచిన్నెలు తీర్చిదిద్ది, ఉన్నత ప్రమాణాలను సృష్టించారని చెప్పవచ్చును.

తెలుగులో హరికథా ప్రక్రియకు పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు గారే అని చెప్పడంలో ఎట్టి విభేదాలూ కానరావు. కాని తెలుగులో హరికథకు శ్రీ దాసుగారే ఆద్యులని చెప్పడం మాత్రం నిజంకాదు. కారణం శ్రీ దాసుగారికి పూర్వమే తెలుగులో హరికథలు చెప్పిన వారున్నారు.

"ఆదిభట్ల వారు కళింగాంధ్రలో హరికథా రంగాధిరోహణం చేసిన కాలానికి చాలా ముందే సాగరాంధ్రంలో, పశ్చిమాంధ్రంలోనూ, తెలంగాణా ప్రాంతంలోనూ, చెన్నపురి పరిసరాలలోనూ ప్రసిద్ధులైన తెలుగు హరికథకులున్నట్లు తెలుస్తున్నది."[2] అని చెప్పిన శ్రీ దొణప్పగారి అభిప్రాయాన్ని పరిశీలించి చూచినచో శ్రీ దాసుగారికంటె ముందు ఆంధ్రదేశంలో హరికథా రచనమూ, ప్రవచనమూ సాగుతూనే ఉండేదని నిస్సంశయంగా పేర్కొనవచ్చును.

తెలుగులో గురుపద్య విద్యకు నన్నయభట్టు గురుస్థానం కానప్పటికీ నన్నయార్యునికి పూర్వపు రచనలు లభ్యంకాకపోవుటచేతను, అంతకు ముందు కవుల జీవితాదికాలను అన్యత్రా నిర్ద్వంద్వంగా నిర్ధారించడం దుస్సాధ్యమైనందువల్లనూ నన్నయ్యనే మనం ఆదికవి, వాగనుశాసనుడు అని పేర్కొంటున్నాం. లాక్షణికుల అభిప్రాయమూ

---

1. శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణ దాసు జయంత్యుత్సవ సంచిక నుండి "కథా గానము శ్రేయోవిధానము" శ్రీ పాటూరి మధుసూదన శాస్త్రి, పుట : 36

2. తెలుగు హరికథా వాఙ్మయం – శ్రీ తూమాటి దొణప్ప వస్తగిరి డి 1131 పుట : 18

డా॥డి. శారద
తెలుగువిభాగం, లెక్చరర్
కె.జి. ఆర్. ఎల్. కాలేజి

కళాఠివగర్
భీమవరం
18-6-95

నామాట

భారతీయ రచనా సరళిపై ఆంగ్ల భాషా ప్రభావం ఎంతో కాకపోయినా కొంత చూపించినమాట వాస్తవం.

సాంఘిక రుగ్మతలను సవాల్ చేస్తూ శ్రీ కందుకూరి, గురజాడ ఉన్నవ వంటి సంస్కర్తలు సమసమాజ నిర్మాణానికి కలాలతో పోరు సాగించారు. భావ విప్లవంతో విప్లవసాహిత్యం వంటి మార్గాల ద్వారా సామాజిక స్పృహకు రచనా విధానంలో సరిక్రొత్త పుంతలకు మార్గం సుగమమైంది.

"కొత్త వింత – పాత రోత" అనే భావం లలిత కళలనబడే సంగీత – సాహిత్య, నాట్య, నాటక కళలన్నింటిపైనా ప్రభావాన్ని చూపించిందన్న మాటను కాదనలేము.

భారతీయ దివ్య సంస్కృతికి లలితకళలు అపూర్వసంపదనిచ్చే స్ఫూర్తి కిరణాలు సంగీత సాహిత్య, నాట్య, నాటక సమాహార రూపమైన యక్షగానం లలిత కళలో గణింపదగిన ప్రక్రియగా ప్రాజ్ఞులచే ప్రశంసింపబడినది. అట్టి యక్షగానంతో బాటు యింకా అనేక లలిత విజ్ఞాన వీచికలు నిర్లక్ష్యం చేయబడుతున్న తరుణంలో ------
హరికథా పితామహులుగా ఆంధ్రావనిలో అవతరించిన శ్రీ మదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారు తనదైన శైలిలోను సమహార ప్రక్రియకు రూపురేఖలనిచ్చారు.
కాలక్రమంలో ---
దీని గమ్యం ప్రజాదరణ
దీని ఉద్దేశ్యం నైతిక ప్రగతి
దీని లక్ష్యం సామాజిక స్పృహ

ఈ అంశంపై పరిశోధన చేయడానికి అనుమతించిన సహృదయులు డి. ఆర్.జి. ఉమన్స్ కాలేజీ కరెస్పాండెంట్ శ్రీ సి. హెచ్. కామేశ్వరరావు గారు, తాడేపల్లిగూడెం, మరియు కె.జి. ఆర్. ఎల్. కాలేజీ కరెస్పాండెంట్ శ్రీ మెంటే పద్మనాభం, భీమవరం వారికి కృతజ్ఞతలు.

నారాయణ దాసుగారు విజాయితీ కలిగిన హరికథకుడు. అందుకే వీరిని గురించి శ్రీ బోయిభీమన్నగారు ఒక సందర్భంలో "వేదకాలంలో వేద వ్యాస మహర్షి సామాన్య ప్రజలకోసం వేదవిజ్ఞానాన్ని పురాణాలుగా వ్రాసి, ప్రచారం చేశాడు. ఈ కాలంలో నారాయణదాసుగారు పండితులకు మాత్రమే అందుబాటులో వున్న కావ్య పురాణాదులను హరికథల రూపంలో సామాన్య ప్రజల అందుబాటులోనికి తేగల్గినారు. ఈ విధమైన ఒక నూతన ప్రక్రియను, ప్రజాసాహిత్యాన్ని సృష్టించడంలో నారాయణ దాసుగారిని వ్యాసమహర్షితో పోల్చడం అనుచితమేమీ కాదనుకుంటాను."[1] అని శ్రీ నారాయణదాసుగారిని వేదవ్యాసునితో పోల్చి వారి వైశిష్ట్యాన్ని కొనియాడారు. అంతేగాక తెలుగుదేశంలో ఈనాటి హరికథకు రూపురేఖలనిచ్చిన వారు నారాయణదాసుగారేనని వారు నొక్కి వక్కాణించారు. ఆంధ్ర సారస్వత రంగంలో హరికథకు నారాయణదాసుగారే సృష్టి. ఇతరత్రా కాలక్షేపాలరూపంలో హరికథను పోలిన ప్రక్రియ ఉన్నప్పటికి "సంగీత, సాహిత్య, నృత్య కళాపరిపూర్ణమైన హరికథను తెలుగుదేశానికి ప్రప్రథమంగా అందించినవారు నారాయదాసుగారే. వీరు కవి, గాయకుడు, హరికథాజనకుడు, చతుర్భాషావేత్త. సకల శాస్త్ర పారంగతుడు. లయబ్రహ్మ, మహావైణికుడు" అని శ్రీ దాసుగారి విశిష్ట గుణగణాలను శ్రీ బోయిభీమన్నగారు వినయంగా మనవి చేశారు.

శ్రీ నారాయణ దాసుగారి గురించిన ప్రసంగంలో శ్రీ దివాకర్ల వెంకటావధానిగారు "ఆంధ్రమున హరికథా ప్రక్రియకు అపార ప్రాచుర్యం కలిగించిన అపూర్వ ప్రతిభా పాండిత్య పాథోధులు శ్రీ నారాయణదాసుగారు. ఆచంద్ర తారార్కమైన అఖండ యశస్సు నార్జించిన అప్రతిమాన ప్రతిభాశీలురు. ఆయన ప్రతిభ వలెనే వ్యక్తిత్వమూ అపూర్వమైనది. ఆంధ్రుల ప్రజ్ఞా పాండిత్య శౌండీర్యముల కాదర్శముగా చెప్పుకొనదగిన అపూర్వ మేధావిని శ్రీ దాసుగారు. ఆంధ్రదేశపు కీర్తిని అఖిలాశల నలమజేసిన ఆ మహనీయమూర్తి, ఆంధ్రులకెల్లరికి అనవరతస్మరణీయుడు"[2] అని శ్రీ దాసుగారి ప్రతిభా పాండిత్యాలను గూర్చి నొక్కి వక్కాణించారు.

హరికథా సంప్రదాయం మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతాలనుండి తెలుగు వారికి సంక్రమించినదన్న విషయం అనేకులు అంగీకరించారు. కాని, శ్రీ దాసుగారిక

---

1. 'నారాయణాంశ-నారాయణదాసు' శ్రీ బోయిభీమన్న నాట్యకళ 1965 ఫిబ్రవరి పుట - [illegible]

2. శ్రీ నారాయణదాస జయంత్యుత్సవ సంచిక - 'హరికథాపితామహుడు', శ్రీ దివాకర్ల వేంకటావధాని, పుట : [illegible]

తాత్పర్యం హరికథలు ఇప్పుడున్నంతటి ప్రచారయోగ్యానికి నోచుకోలేదనేది నిస్సందేహమైన విషయం. హరికథా సంప్రదాయం ప్రజాదరణ పొంది, వ్యాప్తిలోనికి వచ్చిందంటే అది నారాయణదాసుగారు పెట్టిన భిక్ష. అందుచే ఆయన "హరికథా పితామహుడు"

"చెన్నపట్టణం నుంచి విజయనగరం వచ్చి కానుకుర్తి వారి యింట సత్యం విస్తరింబకంగా ధ్రువచరిత్రము హరికథా రూపంగా చెప్పిన కుప్పుస్వామి నాయుడు అను హరికథకులు తమకు హరికథోద్బోధకులని స్వయముగా శ్రీ దాసుగారే తమ ఆత్మకథ 'నా ఎరుకలో' పేర్కొన్నారు.[1] తమ ఆత్మకథలో శ్రీ నారాయణదాసుగారు వ్రాసిన విషయాలను పరిశీలించి, చూస్తే శ్రీ కుప్పుస్వామి దీక్షితుల ధ్రువచరిత్ర వారి నెంతయో ఆకట్టుకున్నదనియు, ఆక్షణము నుండి వారికి తనుకూడా అదే కథను కథారూపంగా చెప్పవలెననెడుకోరిక "ఇంతింతై వటువింతై" అన్నట్లు హెచ్చుచున్నగ సన్నిభమై ఆ రాత్రే కొన్ని పేజీలలో ధ్రువచరిత్రమును అల్లుకొని మరియొక కవి వరేణ్యుని యక్షగానము నుండి కొంత విషయ పరిగ్రహణము చేసి, తాను చిన్న నాట నుండి చదువుకున్న భాగవతమందలి కొన్ని చక్కని పద్యములను, మరికొన్ని ఇతర విషయములను సేకరించి, "హరిదాసు కవి పండిత గాయక నటునికన్నా అధికుడని భావించి, హరికథను తౌర్యత్రిక కళగా మలచి, దానికి లక్ష్య లక్షణాలను ఏర్పరచి, తన సంగీత, సాహిత్య పరిజ్ఞానమంతటినీ అందు చొప్పించి కీర్తనలను, పద్యములను సందర్భోచితములగు రాగములలోనికి అల్లుకొని ప్రప్రథమంగా హరికథ చెప్పియున్నారని మనకు తెలుస్తుంది.

శ్రీ దాసుగారి రచనలను పరిశీలించి చూస్తే తనతోనే యీ ప్రక్రియ తెలుగునాట పాదుకొల్పిందనీ, తానే మొట్టమొదట కథకుడననీ వారు ఎక్కడా చెప్పుకున్నట్లు కానరాదు. వారి మీద అభిమానంతో కొందరు శ్రీ దాసుగారికి ప్రథమ స్థానమిచ్చినా తమ రచనం ద్వారా హరికథకు ఒక నూతనమైన ఒరవడినిచ్చి అనేకులకు మార్గదర్శకులైన శ్రీ దాసుగారు చరితార్థులని చెప్పగలమే కాని వారే తెలుగునాట హరికథా ప్రక్రియకు ఆద్యులని చెప్పడం సాహసమే అవుతుంది.

గానసరస్వతి తెలుగుదేశంలో ఆలంబనము లభించనందున త్యాగరాజ రూపంలో కావేరీ తీరంలో అవతరించి, కర్ణాటక సంగీతాన్ని వెలయింపజేసి, రామనామామృతాన్ని

---

1. నా యెరుక, శ్రీ నారాయణదాసు, పుట : 1, 2

పంచిపెట్టి, నాదబ్రహ్మోపాసన ద్వారా మోక్షానికి రాచబాట వేర్పరచి తనివి తీరక మరొక్కసారి యత్నిద్దామని సాహిత్య సరస్వతిని తనలో కలుపుకొని 1864 రక్తాక్షి నామ సంవత్సర శ్రావణ కృష్ణ చతుర్దశినాడు ఆంధ్రదేశంలో అజ్జాడనే గ్రామంలో అవతరించిందా అన్నట్లు కన్పిస్తుంద"ని శ్రీ హరి ఆదిశేషువుగారు శ్రీ దాసుగారి పుట్టువును అభివర్ణించారు.

ఆదిభట్ల వారి బహుముఖ ప్రజ్ఞ :

"సాహిత్యంలోనో, సంగీతంలోనో మరేదైనా ఒక విద్యలోనో పాండిత్యం సంపాదించిన వారు అరుదు కాదు కాని అనేక కళలలో అనమాన ప్రజ్ఞ కలిగినవారు కోటికొకరు, తరానికొకరూ కూడా ఉండరు. ఎందరో జన్మిస్తుంటారు. కాని ఏ ఒక్కరో మహత్తరమైన తమ వ్యక్తిత్వం వల్ల జీవితం వల్ల విశిష్టవ్యక్తులు కాగలుగుతారు. ఆ విధంగానే హరికథా జగత్తులో అసంఖ్యాకమైన ఎందరో వ్యక్తుల్లో ఏ కొద్దిమందో మాత్రమే తమ విలక్షణమైన వ్యక్తిత్వంతో సజీవమై మనకళ్ల ముందు అనుపిత్యం అజరామరంగా నిలిచిపోయారు. అట్టి మహత్తర వ్యక్తుల్లో శ్రీ ఆదిభట్ల నారాయణ దాసుగారు ప్రథమగణ్యులు"1

భాగవతార్‌గా శ్రీ నారాయణదాసుగారి కీర్తి దిగ్దిగంతాలకు వ్యాపించిందన్నది జగమెరిగిన సత్యం. అంతేగాక ఆయననివిధ భాషాకోవిదుడు. బహుగ్రంథకర్త. ఉద్దండుడైన పండితుడు. శ్రోతలను రంజింపజేయడం ఎలాగో తెలిసిన నవరస నటనా సార్వభౌముడు. సంగీతం, సాహిత్యం, నాట్యం – అను ఈ మూడు కళలూ విడివిడిగా ఉండేకంటే ఈ మూడింటినీ తనలో అంతర్లీనమొనర్చుకొని తౌర్యత్రిక కళగా, సమాహార ప్రక్రియగా రూపు దాల్చిన హరికథా కాలక్షేపం అటు పండిత ప్రకాండులను, ఇటు అక్షరజ్ఞానం లేని పామరులను విశేషంగా ఆకర్షించగలదని భావించి అట్టి అత్యుత్తమ హరికథా కాలక్షేపానికి బహుముఖ ప్రజ్ఞాపాటవాలను జతపరచి, ప్రజలనాడిని తెలిసికొని సంచరించిన శ్రీ నారాయణదాసుగారు ఆచంద్రతారార్కమూ శాశ్వతులే. శ్రీ హరి ఆదిశేషువుగారు ఒక సందర్భంలో నారాయణదాసుగారి గురించి వివరిస్తూ–

"నారాయణ దాసు పుంభావ సరస్వతి, సంస్కృతం, ఆంధ్రము, పారశీకం,

---

1. శ్రీ హరి ఆదిశేషువు, "బహుముఖ ప్రజ్ఞాశాలి – నారాయణదాసు, నారాయణదాస జయంత్యుత్సవ సంచిక పుట : 16

ఆంగ్లము మొదలైన భాషలను ఆపోశనముగా గ్రహించి పుక్కిట నుంచుకొన్న అగ్ర్యుడు. విద్వన్మణి. "తారకం" "హరికథామృతం" అనే సంస్కృత కావ్యాలను రచించి పండితుల మెప్పును పొందినవారు. ఋగ్వేదాన్ని స్వరసహితంగా అచ్చతెనుగులోనికి అనువదించి వేదంలోని విజ్ఞానాన్ని, మంత్రమహిమనీ తెలుగువారికి అందించిన ప్రజ్ఞాదాక్షిణ్యశాలి. నారాయణదాసుగారి యితర ప్రజ్ఞలన్నీ ఒక ఎత్తు. హరికథా కళను కాంక్షతో సంవిధానం రూపొందించి ప్రచారం చేయడం ఒక ఎత్తు. అత్యంతాకర్షణీయమై, రమణీయమై, కళాత్మకమైన ఈ సాధనము సంగీతాన్ని, సాహిత్యాన్ని, నృత్యాన్ని రంగరించుకొని నారాయణ దాసు కృషి ఫలితంగా రూపుదిద్దుకున్నది. అందుచేతనే ఆయన హరికథాపితామహుడైనాడు. కవిగా, పండితుడుగా, వైణికుడుగా, హిమాలయ శృంగ సదృశ్యమైనప్పటికీ ఆయన 'శంభో' అన్న నాదంతో హరిదాసుగా అందుకొన్న కీర్తి కైలాసశిఖరిలా ఉత్తుంగమైంది. భక్తి భావాన్ని, ధర్మాన్ని, పండిత పామర రంజకంగా ప్రచారం చేసే అవకాశం కల్పించిన ఈ సాధనం నారాయణదాసుగారికి అనన్య సామాన్యమైన కీర్తిని చేకూర్చింది."[1] అని పేర్కొన్నారు.

కళకూ, జీవితానికీ ఉన్న సన్నిహిత సంబంధాన్ని అర్థంచేసుకొని సంచరించినవాడే ఆ సౌందర్యమూ, ఆ ఆనందమూ తనవి అవుతాయి. తీర్థానికి తీర్థము, ప్రసాదానికి ప్రసాదముగా ఉంటేనే అనుకున్నది అందక ఆభాస మాత్రమే మిగులుతుంది. ఆనందానికి బదులు అశాంతి మాత్రమే లభిస్తుంది. కళాసౌకుమార్యం, ఉదాత్తత, ఔన్నత్యం, ప్రేమ, సౌభ్రాతృత్వం, నిత్య జీవితంలో ప్రత్యణువునా ప్రతిఫలించాలి. అప్పుడు కళ ఒక తపస్సుగా మారుతుంది. ఒక ఆరాధన అవుతుంది.

శ్రీ నారాయణదాసుగారిని "పుంభావ సరస్వతి" గా పేర్కొంటూ అనేక మంది కీర్తించారు. వారు అవతార పురుషులని బాల్యంనుంచే వారి జీవితాన్ని పరిశీలిస్తే ప్రతి సంఘటనా దాన్ని ఋజువుచేస్తుంది. 'ఏకసంథాగ్రాహిత్వము' శ్రీ దాసుగారికి జన్మసిద్ధం. దీనికుదాహరణలు వారి జీవితంలో కోకొల్లలు. "అన్నిటికన్నా ఈ మహనీయుని జీవితం సంగీత సాహిత్య నృత్య త్రివేణీ తీర్థమై కలి మానవుల పాలిట కల్పతరువై నిలచినది. అమరమునియైన నారదుని నాటి నుండియూ అవిర్భవమై యిప్పటికి నామమాత్రంగా నిలచియున్న ఆధ్యాత్మిక లలితకళా సందేశమనదగు ఈ

1. అనామక ప్రజ్ఞాశాలి - నారాయణ సు. శ్రీ హరి ఆదిభట్ల నారాయణదాసు జయంత్యుత్సవ సంచిక, పుట 27

తౌర్యత్రిక విధానమునకు రూపరేఖలు దిద్ది ఉద్ధరించిన ఋషిశ్రేష్ఠులు దాసుగారు. అట్టి మహాశక్తి వారికి మాతృమూర్తి కటాక్షమున ప్రాప్తించినది[1] శ్రీ అమ్ముల విశ్వనాథ భాగవతార్ గారు పేర్కొన్నారు.

శ్రీ దాసుగారు పసినాటి నుండి ప్రతి సంఘటనలోనూ ఒక 'సవాలు'గా తీసుకొని తన ప్రత్యేకతను నిల్పుకుంటూనే ఉండేవారని వారి జీవితంలో కొన్ని సంఘటనలు సాక్ష్యమిస్తున్నాయి. సాధారణంగా మహాపురుషుల బాల్యదశ విచిత్ర సన్నివేశాలతో నిండి ఉంటుంది. ఊహాతీతమైన ఘట్టాలు సంభవిస్తుంటాయి. కాని దానికంతా అదృశ్యరూపంలో మానవజీవితాన్ని సక్రమ మార్గంలో ఉంచే గ్రహాకర్షణాది దైవశక్తులనే చెప్పాలి. దాసుగారు తన నాల్గవ ఏటనే తెలుగు పురాణాలు చక్కగా చదివేవారని చెబుతూ దానికుదాహరణగా శ్రీ యస్.వి. సూర్యనారాయణగారు ఒక సంఘటనను పేర్కొంటూ "దాసుగారి తల్లిగారగు సరస్వతమ్మగారు ఒకనాటి యాత్రోత్సవం చూచి వస్తూ భాగవతం కొనే తలంపుతో పుస్తకాల అంగడికి వెళ్ళగా అడ్డా రంగయ్య అనే యజమాని నవ్వి, "నీవు అనుదానివి, నీ కొడుకు పసివాడు. భాగవతంతో నీకేం పని?" అని ప్రశ్నించాడు. బాలుడైన దాసుగారు సగర్వంగా "నేను చదువుతాను, మా అమ్మ అర్థం చెబుతుంది. అలా చేస్తే పుస్తకం డబ్బులేకుండా యిస్తావా?" అని అతనిని సవాలు చేసి జవాబు చెప్పారు"[2] అని వివరించారు. ఆ తర్వాత వారు చదవడమూ, పుస్తకం ఉచితంగా పొందడం, తల్లితండ్రులకు గర్వకారణమై నిలవడం జరిగింది. [illegible] పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్న సామెత శ్రీ దాసుగారి విషయంలో అక్షరాలా వర్తిస్తుందని చెప్పడంలో అత్యుక్తి లేదు.

నిర్మలమైన గాలిలో మచ్చలేని జీవితం గడిపిన పల్లీయుడు శ్రీ నారాయణ దాసుగారు. అట్టి వారిలోని వినయవిధేయతలు, విద్యార్జనలో ఉత్సాహం, సమయస్ఫూర్తి, వాగ్విజృంభణ, అంగసౌష్ఠవం, మధుర గాత్రం – ఇవన్నీ పండితులను విశేషంగా ఆకర్షించాయి. ఏ విద్య కోరి ఎవరిని ఆశ్రయించినా వారు పుత్రవాత్సల్యంతో వీరిని చేరదీసి ప్రోత్సహించేవారు.

శ్రీ దాసుగారి గురుపరంపరను సూక్ష్మంగా వివరిస్తూ శ్రీ యస్.వి. సూర్యనారాయణగారు ఈ క్రింది విధంగా చెప్పారు.

---

1. శ్రీ అమ్ముల విశ్వనాథం భాగవతులు 'మధురాని మనీష' శ్రీ నారాయణ దాస జయంత్యుత్సవ సంచిక పుట : 274

2. శ్రీ యస్.వి. సూర్యనారాయణగారు, నాట్యకళ – 1965 ఫిబ్రవరి, పుట : 44

వీరి ప్రథమ గురువు శ్రీ టేకుమళ్ల గోవిందరావు, శ్రీ సింహాద్రి అప్పయ్యగారు తెలుగుకు వ్యాకరణం నూరిపోసి, పునాది దిట్టంచేశారు. శ్రీ భాగవతము హరి శాస్త్రిగారు వీరి కవనోత్సాహం గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో కవితా లక్షణాలు, వ్యాసరచన, భాషాంతరీకరణం, మున్నగువానికి దారి చూపిరి. అచ్చ తెలుగులో ప్రత్యేక పరిశ్రమ యిప్పటి నుండే ప్రారంభమని చెప్పాలి. మల్లా జోస్యుల వెంకన్నగారితో కలిసి ఇంగ్లీషు పరిశ్రమ ప్రారంభించిరి." [1] అని పేర్కొన్నారు. వీరి వివరణను పరిశీలిస్తే బహుభాషాకోవిదుడుగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా శ్రీ దాసుగారు 'హరిదాసు' కాకముందే గుర్తింపబడ్డారని చెప్పడానికి సందేహించనవసరం లేదు.

వీరు కథకులుగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన రోజులలోనే హరికథలకు లక్షణాలు, హరిదాసులకు శిక్షణలు ఇచ్చి, తనదంటూ ఒక ప్రత్యేక బాణీని శాశ్వతంగా నిలుపుకొని, తన తరువాత ఎందరికో జీవనోపాధిని కల్పించారు. హరికథను చాలా ఉన్నత స్థానంలో నిలిపారు. దానికొక విశిష్ట స్థానాన్ని చేకూర్చారు. అరవై సంవత్సరాలు దానినే ఒక తపస్సుగా భావించి, హరికథా పితామహులై ఆటపాటలమేటి అనిపించుకొని తన తరువాత తనంతటి శిష్యులను ఎందరినో తయారుచేసి శాశ్వతులయ్యారు శ్రీ నారాయణ దాసుగారు.

"బహుముఖ ప్రజ్ఞాశాలియైన శ్రీ దాసుగారు కేవలం హరికథల కోసమే అవతారమెత్తిరనుట అత్యుక్తి కాదు" అన్న శ్రీ పాటూరి వారి పలుకులు అక్షరాలా నిజం. హరికథలను గురించి, కథకుల గురించి వీరికి కొన్ని నిశ్చితాభిప్రాయాలుండేవి. కథకుడన్న వాడు కవియై, గాయకుడై, కథాగానము నిర్వహింపవలెననుట శ్రీ దాసుగారి ముఖ్యాశయము.

"హరికథామృతము", "తారకము" మొదలగునవి వీరి సంస్కృత పాండితీ ప్రతిభకు మచ్చు తునకలు. వీరి యథార్థ రామాయణము సీరియల్ రూపంగానూ, విడి కథలుగాను అనేక మంది భాగవతోత్తములకు నేటికీ జీవనాధారమైనది. అంతేగాక, [illegible], రుక్మిణీకళ్యాణం, మార్కండేయ చరిత్రము, సావిత్రి, గజేంద్రమోక్షం, ప్రహ్లాదచరిత్ర మున్నగునవి శ్రీ దాసుగారి ప్రతిభకు అద్దం పట్టినట్టివి. వీరి కథల ద్వారానే శ్రీ అమ్ముల విశ్వనాథం భాగవతులు, శ్రీ యాళ్లబండి తాతారావ్ భాగవతులు, శ్రీ [illegible] శ్రీ రామశర్మగారు, బుఱ్ఱా శివరామకృష్ణ శర్మగారు మున్నగు ఈనాటి ప్రసిద్ధులు ప్రజలలో ఒక ప్రత్యేక స్థానాన్ని

1. శ్రీ యస్.వి. సూర్యనారాయణగారు, నాట్యకళ, 1965 ఫిబ్రవరి – పుట : 44

సముపార్జించుకున్నారంటే అసత్యం కాదు. అక్షరసత్యం. "శ్రీ దాసుగారు సంస్కృత ఆంధ్ర భాషల్లోనేకాక ఇంగ్లీషు, ఉర్దూ, అరబిక్, పర్షియన్ భాషల్లో కూడా అపార పాండిత్యాన్ని ఆర్జించుకున్నారు."[1] అని శ్రీ దాసుగారి ప్రతిభను శ్రీ జి. రామకృష్ణగారు వేనోళ్లకొనియాడారు. సంగీత సాహిత్యాల్లో వీరికి వీరే సాటని వేరుగా చెప్పనక్కరలేదు. వారిని ఒక్క మాటలో "పుంభావ సరస్వతి"గా పేర్కొనడం సహజంగా ఉంటుంది.

ఆంధ్రదేశంలో హరికథావతరణకు శ్రీ నారాయణదాసుగారు ఆద్యులు కాకున్నా ఈ రంగంలో వారిది ఒక నవచైతన్య యుగం కనుకనే హరికథా పితామహులుగా వారిని పేర్కొనడం. 60 సంవత్సరాల కాలం ఈ హరికథా రంగంలో ఎనలేని సేవ చేసిన శ్రీ దాసుగారు 'తమంతటి' శిష్యులను కూడా తయారుచేసి ఆంధ్ర దేశానికి సగర్వంగా సమర్పించారు. హరికథా కళామతల్లికి తన పంతు సేవను పరిపూర్ణంగా చేసి, అవతారపురుషుడై పరలోకానికి పయనమైనవారు శ్రీ దాసుగారు.

శ్రీ నారాయణ దాసుగారి శిష్య పరంపరలో ముఖ్యులు కొందరు.

వీరి శిష్య పరంపరలో ముఖ్యులుగా చెప్పదగినవారు శ్రీ నేతి లక్ష్మీనారాయణగారు. వీరికి గురువుగారి పట్ల అపారమైన భక్తి విశ్వాసాలుండేవి. ఆ విషయాన్ని ఆయన సగర్వంగా చెప్పుకున్నారు. "వారు హరిదాస జగత్తుకే గురువులు. కాని వారు నా శిష్యుడని నన్ను చెప్పుకోవాలని నా ఆశయం. ఆ మహద్భాగ్యం కోసం చేసిన నా తపస్సు ఫలించింది. ఆ ఫలమే నా జీవిత కుసుమానికి పారిజాత సౌరభ్యాన్ని ప్రసాదించింది"[2] అని చెప్పుకున్నారు. పరిశీలించి చూస్తే నారాయణాంశగా ప్రస్తుతింప బడిన శ్రీ దాసుగారి శిష్యులు వారిని సాక్షాత్తు భగవదంశగా భావించారని చెప్పడంలో అతిశయం ఎంత మాత్రమూ లేదు.

తమ గురువుగారి ప్రతిభా విశేషాలను ప్రస్తుతిస్తూ ఒక చోట శ్రీ లక్ష్మీనారాయణగారు వీరిని "హరిదాస జగద్గురువు" గా పేర్కొన్నారు. "సహజ సంగీత సాహిత్యకోవిదులు, మహాకవి సార్వభౌములు, బహుభాషావేత్తలు, భావ రాగ తాళ సర్వశబ్ద ప్రబంధ కల్పనా సముచిత పంచముఖేశ్వర స్తోత్ర సహస్రావధాన ధురీణులు, స్వవిరచిత నానా విధానేక సంస్కృతాంధ్ర కావ్యోత్తము సంపాదిత సంపూర్ణ యశశ్చంద్రి కాధవళిత దశదిశావకాశులు,

---

1. శ్రీ జి. రామకృష్ణ గారు, నాట్యకళ - 1965 ఫిబ్రవరి, పుట : 41

1. మా గురువుగారు - శ్రీ నేటి లక్ష్మీనారాయణగారు - నాట్యకళ - 1965 ఫిబ్రవరి పుట : 51

హరికథాగాన వాగనుశాసనులు, భాగవతశిఖామణులు, హరికథా గాయకులకు భుక్తి, ముక్తులను ప్రసాదించిన నిత్యానంద మూర్తులు, కాత్యాయనీ కటాక్ష విభవలబ్ధ జ్ఞానమూర్తి మోక్ష సామ్రాజ్యమలంకరించిన హరిదాస జగద్గురువులు శ్రీ నారాయణదాసుగారు" 1 అని తమలో అంతర్లీనంగా ఉన్న భక్తి భావాన్ని ప్రస్ఫుటింప చేశారు.

శ్రీ నేతి లక్ష్మీనారాయణగారు 30 సంవత్సరములు హరికథకులుగా ఆంధ్ర, తమిళ, కర్ణాటక ప్రాంతాలలో సంచరించి "హరికథా కేసరి" వంటి బిరుదులను గ్రహించి, 1940లో విజయవాడలో స్థిరపడ్డారు. ఈనాటి ప్రసిద్ధ హరికథకులుగా పేరుగాంచిన శ్రీ ములుకుట్ల సదాశివశాస్త్రి కుప్పా వీర రాఘవ శాస్త్రిగారు, కొర్లెద్ద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు అంబటిపూడి శివరామకృష్ణమూర్తిగారు వీరి శిష్యులే. వీరికి శిష్యులయెడ అమిత వాత్సల్యం. అట్లే గురువు నెడ అంతులేని భక్తి. సహృదయుల సహకారంతో విజయవాడలో శ్రీ నారాయణదాసుగారి విగ్రహ ప్రతిష్ఠను గావించి తమ గురుభక్తిని ప్రదర్శించుకున్నారు. "గురువుగారంటే సంగీత సాహిత్యాలు మూర్తీభవించిన పుంభావ సరస్వతి. వారు కథకు నిలబడి చెబుతూ ఉంటే వేదశాస్త్రాలు, కళలు వివరణ సమ్మేళనం పొంది ఆకాశగంగా ప్రవాహాన్ని పోలిన గానంతో వెల్లుబుకుతూ సాక్షాత్తూ పరమాత్ముని విశ్వరూపాన్ని తలపుకు తెచ్చేది." అని పారవశ్యంతో పలికే శ్రీ నేతి లక్ష్మీనారాయణ గారు తమ గురుదేవులకు అన్ని విధాలా తగిన వారసులని చెప్పడం ఎంతైనా వాస్తవం

శ్రీ దాసుగారి శిష్యకోటిలో ముఖ్యులుగా పేర్కొనదగినవారు శ్రీ వాజపేయాజుల సుబ్బయ్యగారు. శ్రీ నేతి లక్ష్మీనారాయణ గారికి ముందునుంచీ వీరు గురువుగారి వద్ద విద్య నేర్చుకుంటూ వుండేవారు. "వాల్మీకి వెంట కుశలవుల్లాగ రామాయణగానం, లేదా కథాసంపత్తితో ముచ్చటలు చెబుతూ మమ్మల్ని మా గురువులు మురిపింప చేసేవారు." అని చెప్పిన శ్రీ లక్ష్మీనారాయణ గారి మాటలలో శ్రీ సుబ్బయ్యగారు కూడా శ్రీ దాసుగారి వెంట ప్రముఖ స్థానాన్ని సంపాదించుకున్నారని తెలియ వస్తున్నది.

శ్రీ వడ్లమాని నరసింహదాసుగారు కూడా శ్రీ నారాయణదాసుగారి ముఖ్య శిష్యులలో ఒకరు. 1903లో శ్రీకాకుళం జిల్లా కృష్ణరాయపురంలో జన్మించిన వీరు కొంతకాలం ఆంగ్ల విద్యను కూడా అభ్యసించారు. శ్రీ జర్వ సోమయాజుల

1. శ్రీ నేతి లక్ష్మీనారాయణగారు, శ్రీ నారాయణదాసు జయంత్యుత్సవ సంచిక పుట : 9

లక్ష్మీనారాయణ శాస్త్రిగారి వద్ద శాస్త్ర సంగీతాభ్యాసం, శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారి వెంట వాయులీన వ్యాసం చేసి, అటు పిమ్మట శ్రీ దాసుగారి వెంట హరికథా శిక్షణ పొందారు. ఆంధ్రరాష్ట్రంలోనే కాక రాష్ట్రేతర ప్రాంతాలలో కూడా కథలు చెప్పి, సమ్మానాలనందిన కథక చూడామణి శ్రీ వద్దాది [illegible]

ఇలాగే శ్రీ దాసుగారికి ప్రత్యక్ష శిష్యులు కాకున్నా వారినే [illegible] [illegible] శ్రీ [illegible] శ్రీ [illegible] వారు [illegible] [illegible] ప్రసిద్ధ భాగవతోత్తములు శ్రీ [illegible] [illegible] ప్రసిద్ధులు.

[illegible] కళకు, రచనకు కూడా ప్రాముఖ్యత సంపాదించిన మహనీయుడు శ్రీ మైనంపాటి నరసింగరావుగారు [illegible] [illegible] పద్యాలు అభ్యసించారు. వీరి అగ్రజులు శ్రీ నారాయణ దాసుగారికి [illegible] సుప్రసిద్ధ కథకులుగా పేరు గడించారని శ్రీ దోణప్పగారి వంటి విద్వాంసులు [illegible]

"పదకర్త, ప్రబంధకర్త, భరతశాస్త్ర ప్రయోక్త, రాఘవ యాదవీయ వ్యాఖ్యకర్త అయిన మైనంపాటి కామయ్య (1840-1925) కుటుంబములో [illegible] హరికథను రచించినట్లు రాఘవ యాదవీయ కావ్యావతారికను బట్టి తెలుస్తున్నది. అంతేగాక విద్యావల్లనూ, హరికథాగానం వల్లనూ ఆత్మకూరు, గద్వాల, వనపర్తి మొదలగు తెలంగాణా స్థానాలలో సమ్మానితులయినవారు కామయ్యగారు."[1] అని పేర్కొనడంవల్ల శ్రీ దోణప్పగారి మాటలనుబట్టి శ్రీ మైనంపాటి వారిది వంశీక కళయని తెలియుచున్నది. కనుకనే శ్రీ నరసింగరావు గారు హరికథకులు మాత్రమే కాక కవులు, పండితులు, వాయులీన ప్రవీణులుగా ప్రసిద్ధి గాంచారు. శ్రీ నారాయణ దాసుగారికి వీరు సమకాలీకులు.

శ్రీ నరసింగరావుగారు సుమారు 60 సంవత్సరములు కథాగానం చేసి శ్రీ దాసుగారి చేత "హరికథా కేసరి" అని బిరుదునందుకున్నారు. ఇలాగా [illegible] సుబ్రహ్మణ్యంగారు, బెజవాడ లింగమూర్తిగారు, శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితులుగారు, శ్రీ రాజశేఖరుని లక్ష్మీపతిరావుగారు, శ్రీ [illegible] శ్రీ విశ్వనాథం భాగవతులు, మున్నగు ఎందరో మహానుభావులు రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలలో తమ

---

1. శ్రీ తూమాటి దోణప్పగారు, తెలుగు హరికథ సర్వస్వం - పుట : 225

కథాగానాలను ప్రదర్శిస్తూ, ఈ ప్రక్రియను సజీవ కళారూపంగా ఆరాధిస్తూ ఎనలేని కీర్తి ప్రతిష్ఠలను సముపార్జించి పెడుతునే ఉన్నారు.

సుప్రసిద్ధ కళాకారులుగా స్త్రీలు కూడా గుర్తింపబడడం ఆంధ్ర దేశం యొక్క విశిష్టతకు నిదర్శనం. ఈ ప్రక్రియను జీవనాధారముగా చేసికొని ఆరాధిస్తూ తరిస్తున్న భాగవతారిణులలో ముఖ్యులుగా పేర్కొనదగినవారు శ్రీమతి మండా కమల కుమారి, శ్రీమతి కొంచెం ఇందిరాబాల, శ్రీమతి మంత్రిప్రగడ లలితకుమారి శ్రీమతి మామిడి పద్మావతి మున్నగువారు కలరు. వీరికి ముందు ఈ కళను ఆరాధించి ప్రసిద్ధి కెక్కిన వారిలో శ్రీమతి పాలూరి సరోజినీదేవి, శ్రీమతి జ్యోతిర్మయి, శ్రీమతి బీబీ సుశీలారాణి, బెజవాడ నాగరాజ కుమారి, శ్రీమతి ప్రమీలారాణి, శ్రీమతి దుర్గాంబ మున్నగు వారిని పేర్కొనవచ్చును.

ఆంధ్రదేశంలో ఈ హరికథా ప్రక్రియ నేటికీ యింకా ఔత్సాహిక కళాకారుల ద్వారా సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతునే ఉంది. దేశకాల పరిస్థితులననుసరించి ఈ కథా ప్రక్రియ ఈనాటి కొందరిచే కొంగ్రొత్త రీతులను సంతరించుకుంటున్నప్పటికీ మొత్తము మీద ఈ ప్రక్రియకు ఆంధ్రదేశంలో గుర్తింపు ఉంది. ప్రోత్సాహం ఉంది. అభిమానం ఉంది. ఆరాధనా ఉంది.

తిరుపతి మున్నగుచోట 'హరికథ' ఒక ప్రత్యేక బోధనాంశముగా గుర్తింపబడి, సంగీత నృత్య కళాశాలలో పరిచయం చేయబడింది. దేశవ్యాప్తంగా అనేకమంది పేరు ప్రఖ్యాతులు కలిగిన కళాకారులను ఉద్యోగులుగా నియమించి ఈ ప్రక్రియకు సముచితమైన గౌరవాన్ని కల్పిస్తున్నారు. సహృదయుల నిర్వహణలో "హరికథా గురుకులం" వంటివి కులశేఖరపురం వంటి ప్రాంతాలలో కొనసాగుతూ 'తౌర్యత్రిక కళ' గా నృత్య గాన సాహిత్యాలతో కలిపి విద్యార్థులచే అభ్యసింపబడుతున్నది.

అట్టి మహోత్కృష్టమైన ఈ హరికథా ప్రక్రియకు ప్రసిద్ధులైనవారు ఎందరో లక్షణాలను నిర్దేశించారు. నిర్వచనాలు చెప్పారు. ఒక్కొక్క నిర్వచనంలో ఒక్కొక్క విశిష్టత కనిపిస్తుంది. వారి వారి ఆలోచనా పరిధిననుసరించియు, వారు ప్రతిపాదించదలచుకున్న విషయం యొక్క ప్రాధాన్యము ననుసరించియు కొందరు ఈ హరికథకు నిర్వచనం చెప్పారు.

అసలు హరికథకు సమాన నామాన్ని చెప్పదలచుకుంటే 'హరి యొక్క కథ' అని చెప్పగలము. ఇక్కడ కూడా 'హరి' శబ్దానికి నానార్థాలను పేర్కొంటే [illegible] తానసే పెరుగుతుంది. అలాకాక 'హరి' అను శబ్దమునకు 'విష్ణువు' అను అర్థా[illegible]

మాత్రమే మనము పరిగ్రహించ గలిగితే 'హరికథ' కు విష్ణువు యొక్క కథ అని మాత్రమే తాత్పర్యము చెప్పగలము. అయితే ఇది విష్ణు చరిత్ర అను అర్థమున ప్రారంభమైనను, కాలక్రమమున సాహితీ ప్రపంచంలో దేవతామూర్తి ఎవరిని గురించి చెప్పే కథ అయినను అది 'హరికథ' గానే పేర్కొనబడింది. అటు పిమ్మట కేవలం దేవతామూర్తుల కథలే గాక చారిత్రక కథలు, వ్యక్తుల జీవిత చరిత్రలు, ఇంకను మానవాళి యొక్క ప్రయోజనాన్ని ఆశించి, సామాజిక ప్రయోజనాన్ని చేకూర్చే ఏ ఇతి వృత్తమైనా హరికథగా తీర్చిదిద్దబడి బహుళ జనాదరణ పొంది ఈనాటి తౌర్యత్రిక కళగా, ప్రబల ప్రచార సాధనంగా మహోన్నత శిఖరాలను అధిరోహించింది.

"ఆంధ్ర సాహిత్యమున శతక ప్రబంధాదుల వలె హరికథ కూడా ప్రారంభదశలో నామమేర్పరచగల ప్రధానకారణమును ఉపసర్జనము చేసి మరికొన్ని ప్రత్యేక లక్షణములతో ఒక సాహితీ ప్రక్రియగా స్థిర పడినదని సిద్ధాంతం " [2]

1. గుండవరపు లక్ష్మీ నారాయణ "నారాయణ దర్శనము" పుట : 45

ప్రముఖుల నిర్వచనములు

"కవి తాను వ్రాసింది జీవించి చూపించాలి. గాయకుడు అపశ్రుతులు లేని జీవితాన్ని నడుపుకోవాలి. నాట్యకళా కోవిదుడు తన ప్రతిచర్యలోనూ నిజాయితీ నింపుకోవాలి"1 అని చెప్పిన శ్రీ రామారావుగారి పలుకులు ఎంతైనా వాస్తవం.

కళాకారుడు చెప్పేవాడు మాత్రమే కాకూడదు. చేసి చూపించాలి. ప్రజలకు ఆదర్శప్రాయమైన వ్యక్తిత్వాన్ని నిల్పుకోవాలి. ఏవాడు తమను ఆకర్షించగల వ్యక్తిత్వాన్ని సంతరించుకున్న వ్యక్తి తారసపడతాడో అట్టి వ్యక్తికి ప్రజలు బ్రహ్మరథం పడతారు. అతని ప్రతిమాటను వేదంలా భావించి ఆదరిస్తారు. అతని శాసనాన్ని శిరోధార్యంగా భావిస్తారు. అతని ప్రతి పలుకు మహాత్ముని చేతిలో ములుకై ప్రజలలోని అజ్ఞానమనే రాక్షసుణ్ణి సంహరించి వారిని పరపూర్ణ వ్యక్తులుగా తీర్చిదిద్దగలుగుతుంది, అట్టి వ్యక్తే నిజమైన కళామూర్తిగా భాసిస్తాడు. ప్రజల్చే పూజింపబడతాడు, అట్టి కళాకారుడి వల్లనే సామాజిక ప్రయోజనాలు సాధింపబడతాయి.

మానవ సంఘంలోని మార్పులన్నీ హరికథలో కనిపిస్తాయి. ఏనాటికానాడు మానవుడు అనుభవించే కష్టసుఖాలూ, అతని ఆవేదన, ఆశయాలు అన్నీ కథకుని హృదయకుహరం నుండి పోతపోసుకొని వివిధ రకాలుగా పాత్రల రూపాలను ధరిస్తాయి. అందుకే కళ యొక్క వైశిష్ట్యాన్ని ఉగ్గడిస్తూ, "ఒకనాటి సంఘాన్ని చరిత్ర కంటే కళే ప్రముఖంగా చూపిస్తుంది. చరిత్ర యుద్ధాల తేదీలు, రాచరికంలోని మార్పులు మాత్రమే చూపిస్తుంది. కళ మానవుని ఊర్పులు, నిట్టూర్పులు వినిపింప చేస్తుంది"2 అని చెప్పారు శ్రీ రామారావుగారు. వీరి మాటలు హరికథల విషయంలో మాత్రం అక్షరసత్యాలు. హరికథకుడు రామాయణ గాథను గానంచేస్తూ సీతమ్మ కష్టాలకు కన్నీళ్లు కురిపింప చేయగలడు, రాముని ధీర గంభీరమైన వ్యక్తిత్వానికి 'ఔరా' అని నొక్కుకుంటే అంగీకరింప చేయనూగలడు. అలాంటి అవకాశం హరికథలోనే ఎక్కువగా కనిపిస్తుందని చెప్పడం సాహసమూ కాదు, అత్యుక్తి అంతకన్నా కాదు.

సామాన్యులమధ్య నేరుగా వెళ్లి వారి మనసుల్లోని మాలిన్యాన్ని ప్రక్షాళనం చేసి, వారికి సరైన జీవనమార్గాన్ని నిర్దేశించగల కళాకారుడు హరికథకుడు మాత్రమే.

---

1. డా॥ శ్రీ రామారావుగారు - లలితకళల అభివ్యక్తి - నాట్యకళ జూలై 66 - పుట 21
2. పైదే

అతడు తన సంగీతంతో శ్రోతల మనస్సులను రంజింపచేస్తాడు. తన సాహిత్యంతో సహృదయులను ఆలోచింపచేస్తాడు. తన అభినయంతో నిరక్షరాస్యులను సయితం విషయజ్ఞాన సంపన్నులుగా చేయగలడు. మృదు మధురమైన సంభాషణా చాతుర్యంతో శ్రోతల మనసుల నాకట్టుకొని, వారిలోని సత్క్రమ ప్రవర్తనకు కారణభూతుడు కాగలడు హరికథకుడు.

హరికథ యందు నవరసాలు పోషింపబడతాయి. ఆ రసాస్వాదనవల్ల సహృదయుడు పరిణతిని చెంది పరిపూర్ణుడౌతాడు. కథకుడే కాగ్రచిత్తుడై కథాకథన కళాధిదేవతలో ఏలీనుడై 'కథే తాను, తానే కథ' గా అవినాభావ సంబంధంతో ఐక్యతా సిద్ధిని పొంది ప్రేక్షకులను తనతోబాటు ఆరసమయ జగత్తులోనికి లాక్కుపోతాడు. తాను ప్రవచించే కథలోని ప్రతీ ఉదాత్త పాత్రనూ ప్రేక్షకులకు ఒక ఉదాహరణగా చూపిస్తాడు. అట్టి వ్యక్తులను ఆదర్శంగా తీసికొని జీవితాన్ని తీర్చి దిద్దుకొనగలిగితే జీవితం నందనవనంగా ఎలా మారుతుందో వివరంగా చెబుతాడు.

"భగవద్విషయకమైన కథలతో ఒక ప్రక్క ఆధ్యాత్మిక జ్యోతిని వెలిగించుతూ, దైనందిన జీవితంలో జాతీయ భావనను, దేశ సమైక్యతను ప్రతిబింబించే రీతిగా కథా గానములను ఉపయోగపరచు కొనవచ్చును. విభిన్నత్వంలో ఏకత్వాన్ని సందర్శింపగలిగిన భారతీయ సంస్కృతిని ప్రచారం చేస్తున్న హరికథాగానము వలన జాతీయ ప్రయోజనములెన్నో సమకూరగలవనడంలో అతిశయోక్తి లేదు" [1] అని హరికథాగానంచేనోళ్ల కొనియాడబడింది. భారతీయ సంస్కృతికి నిజమైన దర్పణం హరికథా ప్రక్రియ.

సాధారణంగా ఆంధ్రదేశంలోని ప్రజలు హరికథను కాలక్షేపంగా పిలవడం గమనించదగిన విషయం. చిరకాలంగా ఆకాశవాణిలోను, ఇటీవల కాలంలో దూరదర్శన్ లోనూ ప్రసారమవుతున్న కథలను వారు కూడా హరికథా కాలక్షేపాలుగానే పేర్కొనడం జరుగుతుంది. దీనికి ఈ విధమైన పరిభాష ఏ రకంగా సిద్ధించిందనే విషయంపై పలువురు ప్రముఖుల అభిప్రాయాలు ఈ క్రింది విధంగా ఉన్నవి.

నిజానికి తమిళ హరికథలనే వారు కాలక్షేపంగా పేర్కొంటారు. ఇదే విషయాన్ని శ్రీ జోగారావుగారు వివరిస్తూ, దీనికి తమిళనాడులో మాత్రమే ఆ పేరు వుంది. తమిళుల కంటె ఆంధ్రులకు కాలం అమూల్యమైంది. కనుక ఆ పేరు మనకు తగదు" [2] అని.

---

1. శ్రీ పాతూరి ప్రసన్నం, నాట్యకళ - 1965 ఫిబ్రవరి - పుట : 21-24

2. Personal interviews

చెప్పారు. దీనిబట్టి కాలక్షేపమనేది ఆంధ్రులకు అనువర్తించేది కాదని తెలుస్తుంది.

ఈ ప్రశ్నకు శ్రీ చల్లా రాధాకృష్ణశర్మగారి సమాధానమిది. "ఆరోజుల్లో హరికథాత్మకం. మరి యీ రోజుల్లో ఇతి వృత్తంలో మార్పు వచ్చింది. కాని పేరు మాత్రం పాత పేరే".

ఒకప్పుడు హరిభక్తి ప్రబోధితమైన హరికథను హరికథా కాలక్షేపమని పేర్కొనడం జరిగింది. కాని ఈ రోజుల్లో దేశ నాయకుల చరిత్రలైనా, లేక సాంఘిక సంస్కర్తల జీవిత చరిత్రలైనా కడకు ప్రయోజన విద్య, కుటుంబసంక్షేమాలకు సంబంధించిన ఏ గాథలైనా హరికథా కాలక్షేపాలుగానే గుర్తించడం జరుగుతున్నదనే విషయం వీరి సమాధానంలో గోచరిస్తుంది. ఇతి వృత్తం ఏదైనప్పటికీ 'హరికథ' కాలక్షేపంగానే పిలువబడుతున్నది. అది ఎందువలన అనే ప్రశ్నకు యింకా మరి కొంతమంది ప్రముఖులు ఇచ్చిన అభిప్రాయాలివి.

"నేటి ఈ నవీన నాగరికత పెరగక పూర్వం మనిషికి బ్రతుకు భయం లేదు. ఇన్ని వ్యాపకాలూ లేవు. తీరిక సమయం హెచ్చు. పగలు మాత్రమే శ్రమిస్తే చాలు. కనుక ఆ రోజుల్లో పొద్దు పడ్డప్పటి నుంచి నిద్రపోయే వరకు కాలం వ్యర్థంగా గడిచేది. అదే వేళల్లో ఆనాటి ప్రజలు విశ్రాంతిగా ఈ కథా కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొనేవారు. తద్వారా శారీరక విశ్రాంతితో పాటు మానసిక విశ్రాంతి, పరిపక్వత పొందేవారు. వ్యర్థంగా గడిచే కాలాన్ని ఇహపర సాధ్యమైన ఒక మంచి కాలక్షేపంతో వారు సద్వినియోగపరచుకొనేవారు. వినోదానికి కాలక్షేపమంటే ఈనాడు వాడుకలోనున్నట్లు కాలాన్ని వ్యర్థంగా ఏదో ఒక విధంగా గడిపి వెయ్యడం అనే అర్థం ఆనాడు లేదేమో. కాలాన్ని వెచ్చిస్తున్నాం గనుక బహుశా దీనికి "హరికథా కాలక్షేపమనే పేరు వాడుకలోనికి వచ్చి ఉండవచ్చును." అంటారు యువ కథకులు శ్రీ అల్లక కేశవరావుగారు.

"ఉబుసుపోని కబుర్లతో కాలాన్ని వెళ్లబుచ్చకుండా మానవ మనుగడను నిర్దేశిస్తూ అది సార్థకపరచుకొనే మార్గాలను సూచిస్తూ మనిషిని ఉన్నతునిగా తీర్చి దిద్దగలిగే కొంత వాతావరణాన్ని సృష్టించేందుకు "హరికథా సత్కాలక్షేపము" అన్నది సరైన మాట. "దీనికి ఆక్షేపణలేదు" అంటారు సుప్రసిద్ధ భాగవతులు శ్రీ కోమూరి కృష్ణయ్యగారు.

"హరికథ కేవలం కాలక్షేపం కాదు. ప్రయోజన విద్య సామాజిక ప్రయోజనాలు సమకూర్చే ఇంకా అనేక విషయాలను ప్రబోధించ గల ప్రబల సాధనం. దీనిని

---

1. Personal Interviews - ప్రశ్నావళి సమాధానాలు

సామన్యార్థంగా కాలక్షేపమని పిలవడం సమంజసం కాదు." 1 అంటారు శ్రీ పెమ్మరాజు రాజగోపాలరావు భాగవతార్ గారు.

"హరికథా గానం" అంటే బాగుంటుంది కాని కాలక్షేపం అన్నది వ్యర్థపదం" అన్నారు శ్రీ రాజన్న కవిగారు.

"అది అరవ దేశం మాట. మనది హరికథా గానమే" అని వ్యక్తపరిచారు శ్రీ వంగల పట్టాభి భాగవతార్ గారు.

"వినోదము, ఆనందము, అహ్లాదము మున్నగువానిచే శ్రోతలలో సంభ్రమాశ్చర్యములను, కలిగించి వారిని ఆనంద డోలికలలో ఓలలాడించునది కనుక ఇది సత్కాలక్షేపమని పిలవబడుతున్నది." అంటారు కళాదిగ్గంతులు, వయోవృద్ధులు అయిన శ్రీ వానమామలై జగన్నాధాచార్యులుగారు.

హరికథా సారాంశము పారలౌకిక ప్రాధాన్యమైనది. దైవచింతన మనిషికి అత్యంతావశ్యకము. అయితే ఈ సారాంశము హరికథలో ఏ ఘట్టంవిన్నా గ్రహింపవచ్చును. దైవభక్తి అన్నది దీర్ఘకాలిక, సార్వత్రిక, సార్వకాలికమైన ప్రయోజనాన్ని సాధిస్తుంది. ఇది సామాజికునకు ప్రత్యక్షంగా సమస్యను పరిష్కరించదు కాని ముక్తి మార్గాన్ని చూపిస్తుంది, సద్భక్తి మార్గాన్ని బోధిస్తుంది, లౌకికమైన అనేక విషయాలకు పరిష్కారాన్ని సూచిస్తుంది. ఇన్ని విధాల ఉపయోగ పడి వ్యక్తిని ఇహ పరమార్గాలలో తీర్చిదిద్దే ఈ హరికథా శ్రవణము ఒక రకంగా సత్కాలక్షేపమే. దానిని కాలక్షేపంగా పిలవడం సమంజసము". అంటారు సుప్రసిద్ధ కథకులు శ్రీ దోరచినబాబుగారు.

హరికథ "కాలక్షేపంగా" పిలవబడుతూండడాన్ని గూర్చి శ్రీ బుట్టా శివరామ కృష్ణ శర్మగారు వివరిస్తూ.

"కాలక్షేపమనగా కాలమును గడుపుట. ఒకప్పుడు పల్లెలలో వ్యవసాయపు పనుల అనంతరం సుమారు నాలుగు మాసాలు రైతులకు ఏ విధమైన పనులు ఉండేవి కావు. అట్టి కాలాన్ని సద్వినియోగ పరచుకొనే నిమిత్తం ఈ హరికథాగానాన్ని కాలక్షేపంగా వారు ఎంచుకొనేవారు; కాని ఈ హరికథా గానం ఉబుసుపోని కాలక్షేపం కాదు. మానవ జీవితానికి మంచి సందేశాన్నీయగల కళాస్వరూపం.

"తమిళంలో "కాలక్షేపం" అనే మాట ఉంది. తెలుగులో "పాస్టు టైము" అనే

1. Personal interviews - ప్రశ్నావళి సమాధానాలు

మాట లేనేలేదం" టారు శ్రీ బ్రహ్మానందగారు.

"మన దేశంలో ఒకప్పుడు 65 శాతం, ఇప్పుడు 52 శాతం వరకూ నిరక్షరాస్యులున్నారు. అట్టివారికి రామాయణ, భారత, భాగవతాది గ్రంథాలలోని పవిత్ర విషయాలను బోధించడమేగాక, నిజ జీవితానికి సంబంధించిన అనేకమైన సూక్తులు, సామెతలు, వివరించి చెప్పేవారు హరికథకులు. అలనాటి ఆ ప్రజలకు హరికథలు బోధించే మాటల విషయాలే లోక జ్ఞాన క్షేత్రం. అదేవారికి కాలక్షేపం. రాను రాను అదే కాలక్షేపంగా మారింది" అంటారు సుప్రసిద్ధ హరికథకులు శ్రీ నలాది శావ్యరావు.

మానవాళిని విక్షేపంలా ఉంచగలిగిన కళ హరికథా ప్రక్రియ. అట్టి ఉదాత్తమైన కళ కాలక్షేపం కానేకాదు. ఇది యజ్ఞాన ప్రబంధం. కాలక్షేపమన్నది ఎవరో అన్న మాట తప్ప ఉన్న మాట మాత్రం కాదు" అంటారు అతి నిష్ఠూరంగా శ్రీ సామవేదం కోటేశ్వరరావు భాగవతార్ గారు.

పైన పేర్కొనబడిన ప్రముఖుల అభిప్రాయాలను పరిశీలించి చూస్తే హరికథ కాలక్షేపంగా జనబాహుళ్యంలో ప్రచారాన్ని పొంది ఉన్నది కాని నిజానికది కాలక్షేపం కానేకాదు.

ఈ విషయాన్ని గూర్చి ఆచార్య ద్రోణప్పగారు తెలుగు హరికథా సర్వస్వంలో అతి విపులంగా వివరణ ఇచ్చియున్నారు.

"హరికథకు ప్రచురమైన పర్యాయ వాచకం కాలక్షేపం. 'ఉబుసుపోక' అని యీ పద బంధానికి మౌలికార్థం. హరికథా ముఖంగా జరిగే కాలక్షేపమిది. భజన పరంగా జరిగే భజన కాలక్షేపం వేరు. ఇది తమిళదేశంలో హరికథలకు పర్యాయ వాచకంగా బహుళ ప్రచారంలో ఉంటున్న పద బంధం. "కాలవ్యక్షేపః - కర్తవ్య కర్మకాల క్షేపణే కాలయాపనే" అని కాలక్షేపానికి వాచ్యప్రత్య వ్యుత్పత్తి. సత్కథా మయంగా కాలాన్ని గడపడమే కాలక్షేపం. హరికథకు మారు పేరుగా కాలక్షేప శబ్దాన్ని వ్యాఖ్యాత ప్రఖ్యాత బళ్లారి రాఘవాచార్యులు ప్రయోగించారు. భక్తి ప్రీతమూ, సంగీత ప్రధానమూ, అయిన ఒకానొక వినోదమని వ్యవహారార్థం.

కథాగానం, లేక సత్కథాగానం అన్నది ఆధునిక కాలంలో ప్రచురమైన పర్యాయ నామాలుగా వాడుకున్న హరికథ అప్పుడప్పుడు ఇందులో ఏదో మతవాసన వేస్తున్నదని గాంచిన వారూ, మతాతీతవాద్యాయంలో ఒక కళారూపానికి మతాతీతమైన వాడుక

ఉండడం న్యాయమనీ, శ్రేయమనీ సంభావించిన పెద్దలూ 'హరికథ' అన్న పరిభాషను ఉపేక్షించి 'కథాగానం' అన్న కొత్త పరిభాషను ఆశ్రయించారు. క్రైస్తవ కథాగాయకులకు సైతం ఈ మార్పు సముచితంగా, సమాదరణీయంగా గోచరించడం వల్ల హరికథా శాఖను వీరు 'సత్కథాగానం' అనే పేరుతో వ్యవహరిస్తున్నారు. మంచికో చెడ్డకో పరిభాషలో మార్పువచ్చింది. ఈ రంగంలో కృషి చేస్తున్న వ్యక్తులందరూ గీనిని ఆమోదించారు. కాబట్టి 'కథాగాన' మన్న కొత్త పేరును మనం స్వాగతించవలసిందే".[1]

శ్రీ దోణప్పగారి వివరణ ఈ విషయంలో గల అనేక సందేహాలను పరిష్కృతం చేయగలిగిందనే చెప్పాలి. 'కాలక్షేపం' అన్న వాక్యార్థంలో ఉబుసుపోక కబుర్లకు కూడా అవకాశం ఉన్నది. అందువల్ల హరికథను తమిళులు కాలక్షేపంగానే పేర్కొన్నప్పటికీ ఆంధ్రలో హరికథకు కాలక్షేపమనే పరిబాషను ఉపేక్షించి, కథాగానమనిగాని, సత్కథాగానమని గాని వ్యవహరించడం సమంజసంగా ఉన్నది. శ్రీ దోణప్పగారి పలుకులతోబాటు, పైన పేర్కొనబడిన ధీమాన్యుల వివరణలన్నియూ హరికథ యొక్క ఉదాత్తతను స్పష్టపరుస్తున్నవి. "హరికి సంబంధించినది హరికథ" అన్నది సామాన్యార్థం. కాని కాలక్రమంలో సామాజిక ప్రయోజనాలను ఆశించి హరికథలోని ఇతివృత్తాలు అనేక రకములైన మార్పులను సంతరించుకొన్నవి.

"హరి పేర చెప్పే కథా సరళికి హరికథా గానమనియు, ఇతర సాంఘిక నైతిక చారిత్రాత్మక ప్రచార కథా సన్నివేశములకు కథాగానమని పేరు పుట్టుట కలదు." [2] అని శ్రీ నరసింహ శాస్త్రిగారు పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ హరికథ ఒక మహోదాత్తమైన కళావిశేషమని అందరూ అంగీకరించిన సత్యం. ఇట్టి ఉన్నతోన్నతమైన హరికథా ప్రక్రియను ప్రముఖులైనవారెందరో నిర్వచించారు. అయితే హరికథను నిర్వచించడం అంత సులువు కాదనే నా అభిప్రాయం. దేశంలో జాతీయ, సామాజిక ప్రయోజనాలను సాధిస్తూ, బహుముఖ ప్రతిభా సంపత్తులను సంతరించుకొని విశ్వమానవ కల్యాణాన్ని అనుక్షణమూ కాంక్షిస్తూ సమాహార కళగా కొనియాడబడుతున్న నేటి ఈ ప్రక్రియను సూత్రీకరించడం అనేది సమగ్రంగా జరుగదు.

హరికథా పితామహులు శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారు, వారి సమకాలికులు, శిష్య ప్రశిష్యులెందరో ఈ ప్రక్రియను నిర్వచించారు. వారి వారి కాలానుగుణంగా

---

1. ఆచార్య తూమాటి దోణప్ప తె.హ.స. పు : 103
2. శ్రీ ప్రయాగ నరసింహ శాస్త్రి హ.మ.ప్ర.సం పుట 48

ఆ నిర్వచనాలు అప్పటికి సమగ్రమైనవే అని అనిపించుకున్నవి. కాని కాలక్రమంలో నాటి ఈ ప్రక్రియకూ, నేటి హరికథకూ వ్యత్యాసం అవధులు లేనంతగా కానవస్తుంది. ఆనాటి హరికథకు ఒక రకంగా ఈనాటి హరికథ యంతటి విపుల వ్యాప్తి కనిపించదు. కనుక ఆనాటి వారి నిర్వచనాలు ఈనాటి హరికథకు అన్వయిస్తే సమగ్రతను సాధించకపోవచ్చు. ఆ విధంగా సూత్రీకరించినవారు విజ్ఞులు ప్రాజ్ఞులు, రసజ్ఞులు కావచ్చు. కాని కాలక్రమంలో అనేక మార్పులను సంతరించుకున్న ఈ హరికథా ప్రక్రియకు చేసిన నిర్వచనాలు ఎప్పటికీ సమగ్రమైనవి కావు.

హరికథకు నిర్వచనాన్నిస్తూ శ్రీ గుండవరపు లక్ష్మీనారాయణగారు, "ఆనందమును అనుభవించుటకు అర్హత కల్గినవారు అనేకులుండవచ్చును. కాని ఆనందానుభూతిని ఇతరులవారికి అందునట్లు అభివ్యక్తము చేసెడి అధికారము మాత్రము అందరికీ అందుబాటులో నుండని అసామాన్యమైన అంశము. అనుభూతిని అభివ్యక్తము చేయుటే అంత కష్టమైనప్పుడు ఇక ఆ అనుభూతికి ఆధారమైన దానిని అభివర్ణించుట ఎంత కష్టమో చెప్పనవసరము లేదు. ప్రయత్నించినను అది సంపూర్ణముగా వస్తు నిష్ఠము కాలేదు. కొంత వస్తు నిష్ఠము, కొంత వ్యక్తి నిష్ఠము అగును. ఎంత వస్తు నిష్ఠతకు దగ్గరై ఎంత వ్యక్తి నిష్ఠతకు దూరమైన అంత చక్కని అభివ్యక్తీకరణ మగును. అభివ్యక్తీకరణమే అంత కష్టసాధ్యమైనపుడు ఇక ఆ అనుభూతి సమస్తమును ఒక నిర్వచన ప్రాయంగా (సూత్రంగా) తెల్పుట ఎంత కష్టమో"[1] అని పేర్కొన్నారు.

ఏ విషయాన్ని నిర్వచించడానికైనా కొన్ని కట్టుబాట్లూ సంప్రదాయాలు తప్పనిసరిగా అనుసరించబడుతూనే ఉండాలి. అలా వాటిననుసరించి చేసిన నాడే అది సరైన నిర్వచనమౌతుంది. నిర్వచించుటకు అనుసరించవలసిన కట్టుబాట్లను వాయుపురాణం ఈ క్రింది విధంగా పేర్కొన్నది.

"అల్పాక్షర మసందిగ్ధం సారవద్విశ్వతోముఖమ్

అస్తోభ మనవద్యంచ సూత్రం సూత్రకృతో విదుః"[2]

అల్పాక్షరమై, అసందిగ్ధమై, సారవంతమై, విశ్వతోముఖమై, స్తోభరహితమై అనవద్యమై సూత్రము నిర్వచించబడవలెనని వాయుపురాణం పేర్కొంది.

ఇక్కడ నిర్వచనానికి లక్షణాలు కేవలం హరికథకు మాత్రమే చెప్పబడలేదు.

---

1. శ్రీ గుండవరపు లక్ష్మీనారాయణ - నారాయణదర్శనం పుట : 43
2. వాయుపురాణం - 59 - 142

ఏరకమైన విషయ ప్రతిపాదన చేయదలచిననూ ప్రతి వ్యక్తి పై నియమాలను పాటించి తీరాలి. అలాంటిది సర్వతోముఖ ప్రయోజనకారి యగు హరికథా ప్రక్రియను నిర్వచించడం అంత సులభసాధ్యమా? ఏ విషయాన్నైనా సూత్రీకరించడం అంత కష్టం కనుకనే వ్యాకర్తలు సూత్రరచనలో అర్థమాత్ర తగ్గినా పుత్రుడు కలిగినంత సంతోషాన్ని పొందే వారని పెద్దలు చెబుతారు.

హరికథా ప్రక్రియ – నిర్వచనములు

హరికథా ప్రక్రియ అతివిచిత్రమైన భగవత్సేవా సంబంధమగు పరమోత్కృష్టమైన ప్రక్రియ. సుమధుర సాహితీ కళాసృష్టి. అట్టి ఈ ప్రక్రియను హరికథా పితామహులుగా ప్రసిద్ధి వహించిన శ్రీ ఆదిభట్ల నారాయణ దాసుగారు ఈ క్రింది విధంగా నిర్వచించారు.

"ఆస్తిక్యమును ధర్మాధర్మములను సర్వజన మనోరంజకముగా నృత్య గీత, వాద్యములతో ఉపన్యసించుట హరికథ అనబడును." [1]

"దేవకథా కథనము లోకమున హరికథా నామముగా ప్రసిద్ధమైనది. [2]

"హరికథలు నృత్య సంగీత సాహిత్యాత్మకములైనవి. హరికథను తౌర్యత్రిక కళయని కూడా వ్యవహరింతురు." [3]

"హరిని కీర్తించుటయే హరికథ. 'కథ' అనగా 'క' బ్రహ్మము 'థ' అనగా ఉండునది. అనగా దేనియందు బ్రహ్మమును పొందుదుమో దానినే 'కథ' యందురు."[4] అని హరికథకు వైదిక సంబంధమును జోడించి శ్రీ తంగిరాల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు నిర్వచించారు.

"భక్తి రస ప్రధాన పురాణ గాథలలో ఏదైనా ఒకటి ఎత్తుకొని దానిని శ్రోతల మనసుల నాకర్షించునట్లు గద్యములు, పద్యములు, గానములతో సమ్మోహనము చేసి ప్రవచించుట హరికథా కాలక్షేపమందురు." [5]

---

1. ఆ.నా.సా.సి. – శ్రీ యస్వీ జోగారావు ముద్రణ జూపిటర్ ప్రింటింగ్ ప్రెస్ 15 లైన్ అరండల్ పేట, గుంటూరు
2. ఆదిభట్ల నారాయణదాస్ ప్రత్యేక సంచిక – పు : 25 జమ్మలమడుగు మాధవరాయశర్మ
3. నా.క.–ఆ.నా.దా. ప్రత్యేక సంచిక – 1965 పి. పాతూరి ప్రసన్నంగారు
4. శ్రీ నాట్యకథ – ఆ.నా.దా. ప్రత్యేక సంచిక – శ్రీ తంగిరాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు
5. శ్రీ జయంతి రామయ్య పంతులుగారు – ఆధునికాంధ్ర వాఙ్మయ వికాసవైఖరి – పుట : 112

"హృద్య పద్య గేయాత్మకమై అనవద్య వచన రచనాభాసురమై సంగీత నృత్య కళా సమ్మిళితమై, ఉపకథావ్యాఖ్యానాదికభృంహితమై పండిత పామర జనరంజకమైన విశిష్ట కళారూపమే హరికథ" [1]

"హరికథా గానం యుగయుగాల నుండి తరతరాలుగా ప్రజానీకానికి భక్తి భావ ప్రబోధకంగా ప్రచారిత మౌతున్న ఆధ్యాత్మిక లలిత కళాదీప్తి. అది ఒక వైజ్ఞానిక విక్షేపం. సార్వ్యత సర్వస్వం. బహుముఖ శిల్పము ఇందు ద్యోతకమగుచుండును. హావభావ ప్రదర్శనానుగుణ్యంగా ఆడి, పాడుటకిది ఒక నాట్యకళాధర్మ సునిశ్చిత సంగీత, సాహిత్య సమ్మేళన మనవచ్చును." [2]

"ఈ పాత మధురమైన సంగీతము - ఆలోచనామృతమైన సాహిత్యముల త్రైరాజ్య భావమును అధ్యక్షించు ఒక అపూర్వమైన ప్రక్రియ హరికథ. ఏక కాలమున కర్ణరసాయనము, హృదయ రసానందము కలిగించు ప్రదర్శనా విశేషము" [3]

"గద్య, పద్య, గేయాత్మక సంగీత నృత్య కళావిశిష్టమగు ఒక రూపక ప్రక్రియ హరికథా కాలక్షేపం" [4]

"సంగీతము, నాటకము, సందర్భోచిత హావభావ ప్రకటనాత్మకమైన అభినయము, కవిత్వము మొదలుకొన్న కళాస్వరూపమే, హరికథ. శ్రావ్యమైన సంగీతము, లయానుగుణ్యమైన నృత్యము, సందర్భోచితాభినయము, వాకోవాక్య విన్యాసమున గోచరించు నాటకీయత, ప్రసక్తాను ప్రసక్తముగా దొరలు చాటూక్తులు, హాస్య ప్రసంగములు పిట్ట కథలు, విమర్శలు, విసుర్లు, చెణుకులతో హరికథ శ్రోతల నానందపరవశుల గావించును" [5]

"కథకుని కళాత్మకమైన కథనము భారతదేశమున బహుకాలముగా భద్రాయతమైన ఇది. దేవతా కథనము లోకమున 'హరికథ' నామమున ప్రసిద్ధముగా నున్నది". [6] "నృత్య గీత వాద్యాభినయములే చక్రములు. శ్రోతవాహిని పెట్రోలు. మొబైలాయిలు వాఙ్మయము. కథకుడు డ్రైవరు. గోవింద నామము శ్రుతిహారను. లయ బ్రేకులు,

1. తి.వా.వి శ్రీ తూమాటి దొణప్ప - పుట 73-74 2. శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితులు, సప్తగిరి 1981 డిసెంబరు - పుట 30-32 3. శ్రీ కొర్లపాటి శ్రీరామమూర్తి గారు - ఆ.వా.సా.వి. - పుట : 450 4. శ్రీ [illegible] 1965 ఫిబ్రవరి - నాట్య కళ - సంపాదకీయం 5. పి.యస్.ఆర్. ఆంజనేయులు - ఆ.వా.సా.వి. పు : 213 6. "కథకథన కళ" [illegible] - [illegible] - 1968 ఫిబ్రవరి - పుట - 25

ప్రేకులే పిట్టకథలు. గమ్యస్థానము మనశ్శాంతి నిలయము. సభ్యులే ప్రయాణికులు. హరికథ మోటారు బండి. "[1]

పైన చెప్పబడిన నిర్వచనములన్నీ వారి వారి దృక్కోణములననుసరించి పరిశీలించి చూచినచో సర్వసమగ్రతను సంపాదించుకున్నవిగా భావింపవచ్చును. అందుకే శ్రీ గుండవరపు లక్ష్మీనారాయణగారు తన పరిశీలననుసరించి హరికథ యందలి ప్రధానాంశములను కలిపి పెనవేసి అల్లినచో హరికథకు సూత్రమిట్లుండునని తమ పరిశోధనా గ్రంథంలో పేర్కొన్నారు.

"సంగీత సాహిత్య నృత్యాభినయవేత్తయగు కథకుడొకడే ఆహార్య శూన్యుడై, బహుపాత్ర పరిపోషకుడై దృశ్యాంతర రహిత రంగస్థలముపై నైకవిధ చమత్కార ధోరణీయుత ఉపన్యాసైక మాత్ర సాధనముతో కల్గించు రసనూత్రికి ఆకరముగు ప్రబంధ సదృశ్య ఆఖ్యాన గేయాత్మక దృశ్యరీతి హరికథ" [2] అని నిర్వచించారు.

హరికథ తౌర్యత్రిక కళగా అందరూ ఒకట్లే అంగీకరించిన వాస్తవం. తౌర్యత్రిక మనగా సంగీత, సాహిత్య, నాట్య సమ్మేళనం. సాధారణంగా గాయకుడు గానంలోనూ, సాహిత్యకారుడు సాహిత్యంలోనూ, నాట్యకారుడు తన నాట్యకళలోనూ పారమ్యం అందుకోగలడు. కాని తౌర్యత్రిక కళగా చెప్పబడుతున్న కథను కథా కథన రూపంగా చెప్పు హరికథకుడు సంగీత, సాహిత్య నాట్యాలు మూడింటిలోనూ పారమ్యాన్ని అందుకొని తీరాలి. అతడే నిజమైన కథకుడు. గానం చేసేటప్పుడు సుప్రసిద్ధ గాయకుడుగా, సాహిత్యాన్ని ప్రవచించేటప్పుడు సుమధుర పాండితీ ప్రయోక్తగా, నాట్యాన్ని ప్రదర్శిస్తున్నపుడు నటరాజు పదవిన్యాసాలను తలపుకు తెమ్తూ విస్పష్టమైన తన ఉనికిని చాటుకుంటున్నాడు, కథకుడు.

నాటికాలంలో హరికథకు ఇతివృత్తంగా సాధారణంగా భగవత్సంబంధిత గాథలే స్వీకరించి ప్రవచించేవారు కథకులు. దీనివల్ల ఆధ్యాత్మిక ప్రబోధం కూడా జరిగేది. కాని రానురాను కాలానుగుణ్యంగా కేవలం భగవత్సంబంధిత గాథలేకాక భగవద్భక్తులు, దేశనాయకులు మొదలగువారి కథలు కూడా హరికథా కథన విధానానికి ఇతివృత్తాలుగా మారాయి. ప్రజలనుంచి విశేషమైన ఆదరణ కూడా ఆ కథలకు లభించింది.

1. ఒక ప్రసిద్ధ భాగవతులు-భారతీయ సంస్కృతి-హరికథ అనువాదం శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు.

2. శ్రీ గుండవరపు లక్ష్మీనారాయణ "నారాయణదర్శనము" పుట : 49

లభిస్తుంది. దీని బట్టి ప్రజోపయోగకరమైన ఇతివృత్తాలను కథారూపంగా ప్రచారం చెయ్యడం ద్వారా హరికథకుడు సామాజిక ప్రయోజనాన్ని కూడా సాధిస్తున్నాడు.

హరికథకుడు ఉత్తమ శీల సంపన్నుడు కావలెను. కాని నిగమశర్మ జీవనుడు కారాదు. కథాకథన మొనరించు కథకుడు తనను తాను మరచి పాత్రౌచిత్యాన్ని భంగ పరచరాదు. పామర జనరంజనకోసం ప్రాకులాడి భాగవతుడు నీమాన్ని అతిక్రమిస్తే పతితుడై నిందాభాజనుడై, నిజచరిత్ర నిశ్చయంగా కలుషితం చేసుకుంటాడు. ప్రగతి పథంలో పల్లేరు కాయలు పరుచుకుంటాడు. ప్రేక్షకులలో ఎందరో కథకుని మించిన పాండితీ ప్రకర్ష, సంగీత జ్ఞానం కలవారుంటారు. వారు కథకునకు ఒక ప్రత్యేకత నాపాదించి, భాగవత శిరోమణిగా అర్ఘ్యాసనమిచ్చి గౌరవిస్తారు. తమకు తెలిసిన దానికంటే అతని నుంచి నూతనాంశములు గ్రహిద్దామని కుతూహలం పడతారు. కనుకనే కథకుడు చెప్పేవాడు మాత్రమే కారాదు. తాను పోషించే ఉదాత్తపాత్రల ఉత్తమ గుణగణాలను తనలో నింపుకొని, తాను చెప్పే ఎన్నో నీతులను తాను ఆచరిస్తూ, ప్రేక్షకులను తన వాగ్ధోరణితో, సరస సంభాషణలతో అభ్యుదయ పథంవైపు నడిపిస్తాడు కథకుడు.

పైన పేర్కొన్న లక్షణాలను దృష్టియందుంచుకొని పరిశీలించి హరికథను వర్గీకరించ బూనుకొన్నచో హరికథకు నిర్వచనం ఈ విధంగా చెప్పవచ్చును.

"సంగీత సాహిత్య నాట్య సమ్మేళనంతో హరిగుణగాన మొనర్చుటయేగాక సామాజిక మానవత్వం యొక్క ఆధ్యాత్మిక నైతిక విలువలను సరస సంభాషణలతో తెలియజేస్తూ, సూక్తులతో వారిని అభ్యుదయ పథానువర్తులను గావించి సామాజిక ప్రయోజనాన్ని కలిగించేది హరికథ".

ఉదాత్తత

'కళ' అనే పదం అతి విపులార్థమైంది. కళలు అరువది నాలుగని ఆలంకారికులు పేర్కొన్నారు. ఈ అరువది నాలుగు కళలలోనూ మానవుని నిత్య జీవితంలో ఆచరించే ప్రతి పనీ చేర్చబడింది. సంగీతం, సాహిత్యం, నాట్యం, చిత్రలేఖనం, శిల్పం అను లలిత కళలే కాక నిజ జీవితంలో మానవుని ఆట, పాట, మాట, నడక, నడవడిక ఒకటనికాక ప్రతీది కళాత్మకమైనదే. కనుక "కళ" అంటే ఇలా ఉంటుంది అని నిర్వచనం చెప్పడంకంటె ప్రకృతిలోని ప్రతిదృశ్యమూ కళాత్మకమైంది భావించవచ్చు. ఆ రకమైన భావాన్ని కలిగి ఉన్ననాడు కళా శబ్దానికి విస్తృతమైన, విపులమైన అర్థాన్ని చెప్పవచ్చును.

"కళా సమన్వితమైన జగత్తు సుందరమైంది. సుందరమైన జగత్తు విశాలమైనది విశాలమైన జగత్తు అనంత చైతన్యముతో విలసిల్లినది. ఈ బహుముఖ ప్రజ్ఞాతేజస్సు కళ వల్లనే ఆవిర్భవించుచున్నది."[1] అని కళాశబ్దం ప్రస్తుతింపబడినది.

కళాశబ్దాన్ని గూర్చి టాల్‌స్టాయ్ చెప్పిన కొన్ని విషయాలు ఇక్కడ ప్రస్తావించడ సమంజసము. టాల్‌స్టాయ్ భావనలో కళాశబ్దం ఎంతటి ఉన్నత రూపాన్ని దిద్దుకున్నదో దీనిని బట్టి మనం గ్రహించవచ్చు.

"మానవజాతి సంక్షేమానికి ఉపయోగించేది కళ. మానవ జాతికంతటికు ఉపయోగ పడేదే అత్యుత్తమమైన కళ. విశ్వానుభూతి కలిగినప్పుడే విశ్వక ఉద్భవిస్తుంది. చిన్న ఉదాహరణ :- ఆనందం అంటే ఎరుగని వ్యక్తి ఉన్నాడనుకొం. అతడు చిత్రలేఖనం ద్వారానో, శిల్పం ద్వారానో ఇతరుల విషాదమో, ఆనందమో పొందునట్లు చేస్తే అది కళ. అలాగే సంగీతం ద్వారా భావాలు వ్యక్తపరిస్తే అదీ క అవుతుంది. అయితే ఆభావ ప్రకటనలోని పటుత్వం ఆయా కళాకారుల శక్తిమీ ఆధారపడి ఉంటుంది"2 అని పేర్కొన్నారు.

---

1. సంపాదకీయం - నాట్య కళ 61967 అక్టోబరు
2. లక్ష్మీకాంత మోహన్ "టాల్‌స్టాయ్" పుట: 43 నాట్య కళ - జూలై 1967.

కథను గురించి ఇంత నిశితంగా, విస్పష్టంగా టాల్‌స్టాయ్ చెప్పినట్లు మరెవరూ చెప్పి ఉండకపోవచ్చు. కళ అనే పదం అంత ఉత్కృష్టమైంది. ఉదాత్తమైంది. పై కళలలో జీవితమునందు సర్వకాలాలలోనూ తమ జీవిత నిర్వహణ వలన మాధుర్యాన్ని చిలికి మానవ హృదయాలను వీర్యవంతమొనర్చి మానవుని మనుగడకు దోహదకారులుగా చెప్పదగిన కళలు కొన్ని మాత్రమే ఉంటాయి. అట్టి వానిలో ప్రథమ గణ్యమైనదీ పరమోదాత్తమైనదీ, సర్వకాల సర్వావస్థలయందు మానవుని మనుగడతో పెనవేసుకొన్న అపూర్వ కళాసృష్టి, సర్వకళల సమాహార స్వరూపంగా చెప్పబడే హరికథా ప్రక్రియ.

హరికథా వైశిష్ట్యాన్ని గూర్చి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ గారు ఒక సందర్భంలో "హరికథలంటూ ఈ దృశ్యమానమైన జగత్తు కాదు. హరికథలో భగవత్తత్వమున్నది. ఈ కళకు తగినంత ప్రోత్సాహమివ్వడం ,చాలా విశేషం. అని పేర్కొంటూ హరికథలో లోకాతీతమైన భగవత్తత్వమున్నదని చెబుతూ మానవ కోటిని పరమపద సోపాన పథమువైపు పయనింపచేసేది హరికథేనని దాని వైశిష్ట్యాన్ని వేనోళ్ల పొగిడారు. రాధాకృష్ణ పండితుడు పేర్కొన్న భగవత్తత్వము మాత్రమేకాక మానవ మానసికానందానికి కారణమైన సంగీతము, మానవకోటి విజ్ఞాన సముపార్జనకు మూలమైన సాహిత్యము, మానవుని మనుగడలోని ప్రత్యంశాన్నీ నటన ద్వారా అభినయించి, కళ్లకు కట్టినట్లు చూపించగలిగే నాట్యము ఇందు అంతర్భాగాలుగా ఉన్నవి. అందువల్లనే ఇది సర్వకళల సమాహార రూపమని ప్రస్తుతింపబడింది.

మానవునికి కళలెంత అవసరమో తెలియజేస్తూ -

"For the building of Nation. we need not only sciences and Technology. but Arts as well as. Arts enrich the human spirit and enlarge our capacity for the enjoyment of beauty" [1]

అని పేర్కొన్నారు శ్రీ రాధాకృష్ణ పండితులు.

జాతి నిర్మాణానికి శాస్త్రములు, సాంకేతిక విద్యలేకాదు. కళలు కూడా ముఖ్యములే. కళలు మానవుని యొందలి ఆధ్యాత్మిక చింతనను - సారవంతమొనర్చి సౌందర్యానుభవమునందు శక్తిని వృద్ధి చేయును. అని దాని భావం చెప్పవచ్చును.. ఈ సందర్భంలో రాధాకృష్ణ పండితుడు పేర్కొన్న కళల పరమావధి హరికథల ద్వారా సాధింపబడుతుందని చెప్పడం అక్షరాలా నిజం.

---

1. సంపాదకీయం - నాట్య కళ - 1966 జనవరి పుట - 2

ఏకళైనా సామాజికాభిమానాన్ని పొందగలిగినపుడు అది రాణిస్తుంది. అట్టి సామాజికాభిమానం పొందాలంటే ఆ కళలో నిజమైన ప్రయోజనం ఉండాలి. అట్టి ప్రయోజనాన్ని ప్రయోగాత్మకంగా చూపినపుడే సామాజికులు దాని యందు ఆసక్తులౌతారు. వారిచేత అప్పుడే అది పరిపోషింపబడి పరమోత్కృష్టమైన కళగా శాశ్వతంగా నిలిచిపోతుంది.

హరికథల్లో పైన చెప్పబడిన ప్రయోజనాలను సిద్ధింపజేసే అవకాశాలు ఎన్నో ఉన్నాయి. పండిత పామరులను సమంగా ఆకర్షించి, సర్వ జనానంద సంధాయిగా నిలిచి, వారిని ఆనంద డోలికల్లో ఓలలాడించగల సమర్థత హరికథకు ఉంది.

భక్తితత్వమే ప్రాణంగా మొదట హరికథ ఆవిర్భవించింది. ఇక్కడ భక్తి అద్వైత సిద్ధి మొదలు ఆటవిక విశ్వాసం వరకు ఏ రకంగా ప్రదర్శింపబడినా అది భక్తిగానే చెప్పబడింది. అట్టి భక్తి ప్రధానమైన హరికథలు చెప్పునపుడు కథకుడు మోక్షసాధనకొరకు భక్తితోపాటు సంగీత సాహిత్యాలను కూడా ఆలంబనగా చేసికొని తరించిన మీరాబాయి గాథమొదలు మూఢభక్తితో మాంసాన్ని నైవేద్యంగా పెట్టి కంటికి కన్నేమందని నమ్మి శివుని కొరకు ప్రాణత్యాగానికైనా సిద్ధపడి కన్నప్పగామారిన తిన్నని కథ వరకు స్వీకరించి, అటు వైష్ణవాన్ని, ఇటు శైవాన్ని సమానంగా భావించి, సామాజికులచే భావింపజేసి, సర్వమత సామరస్యాన్ని సాధించారు, ఆనాటి హరికథకులు. ఈ రకమైన కథల ద్వారా సాధింపబడే మత సామరస్యం ద్వారా హరికథకులు సామాజిక, మత, జాతీయ ప్రయోజనాలను సిద్ధింప చేశారని చెప్పడం అక్షరాలా నిజం.

సంగీతం సమ్మోహన విద్య. సూర్య కిరణం ఏడురంగులై కంటిని ఏ విధంగా ఆకర్షిస్తుందో నాదకిరణమైన శ్రుతి కూడా సప్తస్వరాలై చెవినాకర్షించి, ఆనందింపజేస్తుంది. సాహిత్యం ఆలోచనామృతం, నారికేళపాకం, పండిత సదస్సును మాత్రమే అది రంజింప జేస్తుంది. కాని సంగీతాన్ని చేరిన సాహిత్యం పామర జనులను కూడా ఆకర్షించగలుగుతుంది.

సంగీత సహిత్యాలు అన్యోన్యాశ్రయాలు. ఒకేరకమైన ప్రయోజనాన్ని కలుగజేసే ఉత్తమోత్తమ కళారూపాలు. మోక్షసామ్రాజ్యాన్ని అనుభవించాలంటే భక్తిసాహిత్యంతో కూడిన సంగీతమే నిజమైన సాధనం. సాహిత్యావలంబనం లేని సంగీతానుభవం ప్రాణం లేని చిత్రమే అనిపిస్తుంది. సంగీత సాహిత్యాలు రెండూ ఒకదానితో ఒకటి చేరి, అనేక రకాలైన రసభావాదులను కలిగించి శ్రోతుజనములకు తన్మయత్వాన్ని కలిగించి, బ్రహ్మానంద సబ్రహ్మచారియైన మహానందాన్ని కలిగిస్తాయి. ఏ చిన్న

రాగాన్ని సాహిత్యంతో చేర్చి పాడినా అది సహృదయ రంజకమౌతుంది.

ఈ పరమ సత్యాన్ని గుర్తించారు కనుకనే హరికథా పితామహులుగా చెప్పబడిన శ్రీ ఆదిభట్ల నారాయణ దాసుగారు ఒక సందర్భంలో హరికథలు గాన ప్రబంధములు కనుక ఇందులో ఉన్న గద్యములూ, పద్యములూ, చూర్ణికలు, వచనములూ, మొదలైనవి అన్నీకూడా గానము చేయవలసినవే కాని కేవలం పాఠ్యములు కావు"[1] అని చెప్పారు. కనుకనే సంగీతం సహృదయ రంజకమైనది గాన సాహిత్యానికి సంగీతంతో కలయిక అత్యావశ్యకమని తెలియుచున్నది.

దీనిబట్టి హరికథల్లో గానం అనగా సంగీతం ప్రధానమైనదని తేటతెల్లమౌతుంది. అట్టి సంగీతంతో పెనవేసుకొని, కథావిధానాన్ని పరిపూర్ణం చేసే సాహిత్యమూ, ఈ రెంటిని సహకారంతో నిరక్షరాస్యులను కూడా ఆకర్షించి, రంజింప చేయగలిగిన అభినయ ప్రధానమైన నాట్యం - ఈ మూడూ హరికథకు ప్రాణం. ఈ మూడింటితోనే కథకుడు, హరికథా ప్రయోజనాన్ని మూడు వంతులు సాధించగలుగుతున్నాడు.

హరికథా వైశిష్ట్యాన్ని అతి సమున్నతంగా చెప్తుంటూ శ్రీ పంతుల లక్ష్మీనారాయణ శాస్త్రిగారు "హరికథ అనేది కేవలం పద్య కావ్యము కాదు, కేవలం గద్య కావ్యమూ కాదు. క్షేత్రయ్య పదాల వంటి కేవల శృంగార పద యుక్త కావ్యమూ కాదు, త్యాగరాజ, ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రుల కీర్తనల వంటి కేవల భక్తిగేయములు కల కృతి కూడా కాదు. అధ్యాత్మిక రామాయణం వంటి ఏక కథా సూత్ర నిబద్ధ కీర్తనల గల గేయకావ్యమూ కాదు, కేవలం మనుచరిత్రాదుల వంటి శ్రవ్యకావ్యమూ కాదు. కేవలదృశ్యకావ్యమైన నాటకమూ కాదు. జయదేవుని గీత గోవిందం వంటి సంగీత నృత్య ప్రబంధము కూడా కాదు. తాళ్లపాక అన్నమాచార్యుల కీర్తనలు వంటి గేయప్రబంధమూ కాదు"[2] అని [illegible].

పైన వివరింపబడిన విశిష్ట గుణగణాలను ఒక్కటిగా చేసి చూసినచో అది విలక్షణమైన కళారూపంగా చెప్పబడుతుంది. అట్టి ఏకైక కళాస్వరూపమే హరికథ.

ఈ హరికథా లక్షణాన్ని శ్రీ నారాయణదాసుగారి మాటల్లో చెప్పాలంటే

---

1. అ.వా.ప్ర.సం. - శ్రీ పంతుల లక్ష్మీనారాయణ శాస్త్రి "శ్రీ వారి హరికథా వ్యాఖ్యాన ప్రబంధములు" పుట : 153
2. ఇదే

"యక్షగాన ప్రబంధములు అనబడే హరికథలు శ్రవ్య కావ్య లక్షణములైన పద్యములు, గద్యములు కలిగి యుండవలెను. వాటిలో ఉండే నగరార్ణవ, శైలాది వర్ణనలవంటి వర్ణనములు కూడా కలిగి ఉండవలెను. అభిజ్ఞాన శాకుంతలము మొదలైన మార్గ రూపకాలలో ఉండే చతుర్విధాభినయ రూప నాట్యమూ, దేశ సంగీత రూపకాల్లో, ఉండే పదార్థాభినయ రూప నృత్యమూ, ప్రధానమైన ఒక కథ ఉండవలెను. గీత ప్రబంధములలో ఉండే కీర్తనలవంటి కీర్తనలు ఉండవలెను. ప్రధాన కథా పోషకములైనవి, నీతిధర్మ ప్రబోధకములైనవి, మనోరంజకము కలిగించేవి అయిన చిన్న కథలు కూడా ఉండవలెను. వీటి అర్థములు చెబుతూ, వీటి యందు హరిభక్తిని ఉపన్యసింపవలెను. భగవత్ కథలే వీటి యందు ప్రధానముగా ఉండవలెను. లేదా భగవద్భక్తులైన ధర్మాత్ముల చరిత్రలుండవలెను. ఇవి దృశ్యకావ్య శ్రవ్య కావ్య లక్షణములు రెండింటివి కలిగియున్న యక్షగాన ప్రబంధములే అయినప్పటికి వీటి యందు హరిభక్తి ఉపన్యసింప బడ్డడం వల్ల వీటికి 'హరి కథలు' అనే పేరు వాడుకగా వచ్చినది."

తెలుగులో హరికథలకు పితామహుడుగా చెప్పబడిన శ్రీ నారాయణదాసుగారి భావనలో హరికథ ఎంతటి ఉదాత్త స్థానాన్ని పొందగలిగిందో పై వివరణ సాక్ష్యమిస్తున్నది. అయితే, "భగవత్కథలే దీని యందు ప్రధానంగా ఉండవలెను" అని చెప్పిన శ్రీ దాసుగారి మాటలు ఆనాటి సమాజానికి సరిపోయినవి. కాని ఈనాటి హరికథలకు విపుల వ్యాప్తి లభించింది. బహుముఖ ప్రజ్ఞ ఇందు ద్యోతకమౌతున్నది. కేవలం పురాణాల వలె భగవత్సంబంధిత గాథలే కాక భగవద్భక్తుల చరిత్రలు, శ్రీ దాసుగారి తరువాత కాలంలో బహుళ వ్యాప్తిలోనికి వచ్చాయి. దానికి కారణం భగవంతుని చరిత్ర వినడం కంటే ఆ భగవంతుని సేవించి తరించిన భగవద్భక్తుల చరిత్రలు వింటే మోక్షసాధనకు వారి వలెనే సులభ మార్గాన్ని ఏర్పరచుకోడానికి తగిన జ్ఞానాన్ని సముపార్జించుకోవాలనే తపన ప్రజల్లో ప్రకటితం కావడమే కావచ్చు.

అదీగాక భగవద్భక్తులందరూ మోక్ష సాధన కొరకే ప్రయత్నించి కృతకృత్యులయ్యారు. మీరాబాయి, సక్కుబాయి వంటి స్త్రీలు వివాహితులయి ఉండి, శ్రీకృష్ణపరమాత్మను ఆరాధించి, తుచ్ఛమైన శారీరక సుఖం కంటే అపురూపమైన ఆధ్యాత్మిక శక్తి చాలా ఉన్నతమని భావించి, పరమాత్మను సేవించి తరించారు.

అదేవిధంగా మూఢభక్తిని ప్రదర్శించిన తిన్నడు, అమాయక భక్తిని అభివ్యక్తీకరించిన శబరి మున్నగువారు భగవంతుని చేరడానికి ఏ ఏ మార్గాలననుసరించారో కథకుడు

వారి వారి ఇతివృత్తాల ద్వారా ప్రజలకు తెలియజేస్తాడు. భక్తుల చరిత్రలు వెదువుతుంటే హృదయాలకు హత్తుకున్నంతగా భగవంతుని చరిత్రలు హత్తుకోలేవనేది ఇలాంటి హరికథకుడు గ్రహించగలిగాడు. కనుక ఆ విధమైన ఇతివృత్తాలను ఎంచుకొని ఉంటాడు. భగవంతుని చేరడానికి భగవద్భక్తులు ఒక మార్గాన్ని ఏర్పరిచారు. ఆ మార్గం ప్రతివారికీ అనుసరణ యోగ్యమైనది. కనుక ఈ పై కారణాలవల్లనే కాబట్టి దాసులగారి తరువాత భగవంతుని చరిత్రలతో బాటు భగవద్భక్తుల చరిత్రలు, ఇంకా అనేక రకాల ఇతివృత్తాలు పరివ్యాప్తమయినవి.

ఆ తరువాత కాలంలో పరలోక ప్రగతికి సంబంధించిన రామాయణం, మహాభారతం మున్నగు చరిత్రలు, భగవద్భక్తుల చరిత్రలతో బాటు ఇహలోకంలో సుసంస్కారాన్నీ, సద్భావాన్నీ, పెంపొందించుకోవడం కోసం సంఘసంస్కర్తలుగా, మతప్రవక్తలుగా, ఆధ్యాత్మిక ప్రతినిధులుగా చెప్పబడిన శ్రీ శంకర భగవత్పాదులు, శ్రీ రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, మధ్వాచార్య మున్నగు ప్రముఖుల ప్రవచనాలను, వారి జీవిత చరిత్రలను హరికథా రూపంగా తీసికొని ప్రజల్లో ఆధ్యాత్మిక బోధలతో బాటు మానవత్వం యొక్క పరమావధినీ, నిజమైన మానవ లక్ష్యాలనూ ప్రజలకు బోధించి, వారిని సన్మార్గవర్తనులుగా చేసి, పరిపూర్ణవ్యక్తులుగా తీర్చిదిద్దడానికి తనవంతు బాధ్యతను నెరవేర్చుకుంటున్నాడు హరికథకుడు. ఈ విధంగా కాలంగడిచేకొద్దీ మహాత్ముల చరిత్రలు ప్రజల దృష్టిని ఆకర్షించి, ఆ కథలపట్ల మక్కువను ప్రదర్శిస్తుండడంతో హరికథా రచయితలుగా చెప్పబడుతున్న అనేకులు భగవత్సంబంధిత గాథలకంటే ఇట్టి మహాత్ముల చరిత్రలకే ప్రాధాన్యతనిచ్చి కథలు వ్రాయడం మనకు తెలిసిన విషయమే.

అట్టి హరికథలు కొంతకాలం కేవలం హిందువులకు మాత్రమే పరిమితమై హైందవసంప్రదాయాన్ని ప్రదర్శించడంతో బాటు హైందవ మతప్రచారానికే ఎక్కువగా దోహదం చేస్తూ వచ్చాయి. రానురాను ఈ హరికథా ప్రక్రియ ఇతర మతస్థులైన క్రైస్తవులను, మహమ్మదీయులను కూడా విశేషంగా ఆకర్షించింది. ప్రజల్లో వారి విషయాన్ని ప్రచారం చేయడానికి విష్ణుదేవుని చేతిలోని చక్రాయుధానికీ, మహేంద్రుని చేతిలోని వజ్రాయుధానికి కూడా లేని శక్తి ఒక్క హరికథా ప్రక్రియకుందని వారు స్పష్టంగా గుర్తించారు. అందుకే వారి మత ప్రచారానికి ఆలంబనగా కేవలం 'హరి' శబ్దాన్ని అడ్డుగా భావించకుండా కాలక్షేపంగా వారు ఏసు ప్రభువు జీవిత చరిత్రను, మహమ్మద్ చరిత్రలను కథారూపాలుగా తీసికొని వానిని హరికథలుగా ప్రచార యోగ్యంగా కూర్చుకున్నారంటే హరికథా వైశిష్ట్యం చాటడానికి ఇంతకన్నా

నిదర్శన మేమున్నది?

“మానవునిలో అంతర్నిహిత ప్రవృత్తిని ప్రదీప్తం చేసి అతడిని దైవసాన్నిధ్యానికి చేర్చగలిగేది హరికథా గాన కళ”[1] అని ఇది కొనియాడబడింది. అంతేగాక రమణీయ కళా మార్గాల ద్వారా సామాన్య మానవుడు దివ్య మానవుడుగా మారడానికి నిజమైన మార్గదర్శి అత్యుత్తమ కళారూపమైన హరికథే నని పేర్కొనవచ్చును.

ఆట, పాట, మాటల సమన్వయ స్వరూపమైన ఈ హరికథ క్రమక్రమంగా నూతన తేజాన్ని, ఉత్తేజాన్ని, ఉత్కంఠతను, ఉన్నతస్థానాన్ని, పొంది, నిత్యజీవితంలో మానవునికి ఎదురయ్యే అనేక సమస్యలకు పురాణాలనుండి, చరిత్రల నుండి ఉదాహరణలిచ్చి పరిష్కారమార్గాలను సూచిస్తున్నది. మానవుని మనుగడకు ఆలంబనగా ఇది నిలుస్తుంది.

“కథాగానం పవిత్రమైన కళగా విఖ్యాతి చెందింది. అది ఆమ్నాయ ప్రబోధితం. సర్వజన హృదయాహ్లాదకరంగా అన్ని దేశాల్లో ధర్మ సందేశాలనిస్తున్నది. కథాగానాలే భిన్న భిన్న రూపాలతో కళోపాసకులు యథేష్టంగా ఆరాధిస్తున్నారు. కొందరు వేషధారణముతో సంభాషణములు కల్పించుకొని, అభినయించుతూ, కథాగానమే చేస్తున్నారు. నృత్య నాటకములలో కథాగానమే ముఖ్యంగా జరుగుచున్నవి. గానసభల్లో గాయకుడు గానంచేయు గేయములలో కథలే యున్నవి. కథలేని కళలు వేరుగా లేవనడం అతిశయోక్తికాదు.”[2] అని చెప్పిన శ్రీ పాతూరి వారి పలుకులను పరిశీలించినచో అన్ని కళలలోనూ ‘కథ’ అన్నది అంతర్లీనంగా ఉన్నదను విషయము స్పష్టపడుతున్నది. అట్టి కళలన్నీ, రసిక జనానంద కారణములే. అట్టిచో ‘కథే’ ప్రధానంగా గల హరికథ మరింత ఉత్కృష్టమని వేరుగా పేర్కొన నవసరం లేదు.

కళలన్నింటినీ పరిశీలించి చూస్తే నాటకము నందలి పాత్రధారుడు తాను ధరించిన పాత్రోచితమైన పలుకులే తప్ప తనకు తానుగా ఒక్కమాట మాట్లాడినా నాటకం రసాభాసమై పోతుంది. గాయకుడు గానము చేసి శ్రోతలను ఆనందడోలికల్లో ఓలలాడించగలడే తప్ప సభనుద్దేశించి ప్రవచింపను వీలు లేదు. నాట్యకళా కోవిదుడు తాను అభినయించదలచిన విషయమును తప్ప మరొక విధంగా శ్రోతలతో

---

1. డా॥ ఏ.యస్.ఆర్. అప్పారావుగారి ప్రసంగం. తాడేపల్లి గూడెం శివాలయం చెంత 1965 జనవరి.

2. కథాగానము-శ్రేయోవిధానము- శ్రీ పాతూరి మధుసూదనరావు ఆ.నా.జ.సం.పుట 25

సంబంధాన్ని కలిగి ఉండదు.

కాని సర్వతోముఖమైన స్వతంత్ర ప్రతిపత్తులు కలిగిన హరికథకునకు మాత్రం ఇట్టి నియమనిబంధనలు లేవు. హరికథ ఏకపాత్రాశ్రయము. అన్ని పాత్రలూ అంతర్దర్శనమిస్తూనే ఉంటాయి. అవసరమనిపించినపుడు శ్రోతలను మంత్రముగ్ధులను చేయునట్లు కమ్మని సంగీతాన్ని వినిపించగలడు కథకుడు. సామాజికుల్లో పండితులున్నారని పసిగడితే ప్రతిభాశాలియైన హరికథకుడు పరవశించిపోతాడు. పరిణత ప్రజ్ఞుడు పరేంగితజ్ఞుడు అయిన కథకుడు మధుర మంజుల వాగ్విలాసంతో మనోరంజనం కావిస్తూ, సామాజికులను దివ్యలోకాల్లో, విహరింపచేయగలడు. సభనుబట్టి తన నాట్యకళావైభవాన్ని ప్రదర్శించనూగలడు.

పిట్టకథలతో బాటు ఒక వ్యాఖ్యాతను సమర్థవంతముగా ప్రవచిస్తూ, సామాజికుల హృదయాంతరాలలోనికి చిక్కరి చొరవగా ప్రవేశించి, జీవితపు విలువలను, ఒడిదుడుకులను, కష్టసుఖాలను, వాటిని పరిష్కరించుకొనే మార్గాలను ఒక్కొక్కటిగా ప్రతి చిన్న విషయాన్నీ కూలంకషంగా చర్చించి పురాణాల నుండో, ఉపనిషత్తుల నుండో ఉదాహరణలను కోకొల్లలుగా గుప్పిస్తూ, సామాజికుల హృదయ సీమల్లో నాటుకొనేలాచేయగల సమర్థత ఒక్క హరికథకునికే కలదని చెప్పడం అతిశయోక్తి కాదు. సత్యదూరమూ కాదు. ఇదిజగమెరిగిన సత్యం.

కథాగానానికి లక్ష్యం సామాజిక ప్రయోజనమూ, లోకసంస్కరణలే. ఏ కథలో మానవ శ్రేయోమార్గం సూచింపబడుతుందో, ఏ కథలో ధర్మబోధ చేయబడుతుందో, ఏ కథ ద్వారా సామాజిక ప్రయోజనము, జాతీయ సమైక్యత సాధింపబడుతుందో అట్టి ఆ కథ ఆ గానమే కలిసి కథాగానంగా పేర్కొనబడతాయి.

ఆధునిక యుగంలో సాంస్కృతికమైన సమైక్యం కళ లమూలంగానే జరగాలని నిర్ణయం అయిపోయింది. ఒకప్పుడు కాశ్మీరం నుండి కన్యాకుమారి వరకు గల యావద్భారతావనిలోనూ ప్రామాణికమైన భక్తి సంప్రదాయం జాతీయ సమైక్యతను సాధించింది. కాని ఈనాటి శాస్త్రీయ సంప్రదాయ పద్ధతులు ఎంతో కఠోరంగా ఉన్నాయి. కనుకనే ప్రాచీన కళా సంప్రదాయాలు పునరుజ్జీవింపచేయవలసిన అవసరం ఎంతో ఉంది. నవీన యుగానికి అనుకూలంగా, నవ్యయుగానికి కావలసిన విధానాలను పరిశీలించి భారతదేశంలో భిన్న ప్రాంతాల్లో కల భిన్న సంప్రదాయాలను సమన్వయం కావించి, ఒక మహోన్నత సమ్మేళన పథకాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ప్రస్తుతకాలంలో ఎంతైనా ఉంది.

అట్టి భావసమ్మేళనా పద్ధతిని ఆలోచించి ఆచరణలో పెట్టడానికి అత్యున్నతమైన భావనా సంపద, అతివిశితమైన కేంద్రీకరణశక్తి కలిగియున్న కళాకారులు మాత్రమే అర్హులౌతారు. ప్రాచీన కాలంలో ఒక్క మతమే యావద్భారత దేశంలో ఏకైక జాతీయ సమైక్యతా సూత్రంగా భాసించింది. కాని ఈనాటి కాలంలో ఆ మతానికి అతీతమైన భక్తి శ్రద్ధలు, మానవునికి తనయందు తనకుగల విశ్వాసము, దేశభక్తి దేశపురోభివృద్ధి మానవుని మనుగడకు కావలసిన ఎన్నో విషయాల్లో జాతీయ సమైక్యం సాధింపబడవలసి యున్నది. పైన చెప్పబడిన అన్ని అంశాలలోనూ ప్రజలందరిని ఒకే తాటిపై నిలబెట్టగల ఒకే బాటపై నడిపించగల శక్తి సర్వకళల సమాహార రూపంగా చెప్పబడుతున్న హరికథా ప్రక్రియకు కలదని చెప్పడం అక్షరాలానిజం.

ఇట్టి విశిష్ట గుణగణాలతో విలసిల్లుతున్న హరికథా ప్రక్రియ సర్వోత్కృష్టమూ, మహోదాత్తము అని చెప్పడంలో ఎట్టి విప్రతిపత్తి లేదనేది వాస్తవం.

తృతీయ ప్రకరణము

హరికథకు సాహిత్యంతో గల సాన్నిహిత్యం

కళలు ఒక్కొక్కటి ఒక్కొక్క ప్రయోజనాన్ని చేకూరుస్తుందన్న విషయం జగద్విదితం. పరస్పరానురాగంతో కలకలలాడుతున్న క్రౌంచమిధునములలో ఒకదానిని బోయవాడు కూల్చిన సందర్భంలో ఆదృశ్యం చూచిన వాల్మీకి యొక్క హృదయకుహరం ఉద్వేగభరితమై ఆ ఉద్వేగం నుంచి ఒక శ్లోకం వెలువడింది.

శ్లో॥ మానిషాద ప్రతిష్ఠాంత్వ మగమ శ్శాశ్వతీస్సమా
యత్క్రౌంచ మిధునాదేకమ్ అవధీఃకామమోహితమ్

మహత్తరమైన కవిత్వాభ్యుదయానికి మహోదాత్తమైన కారణం పై శ్లోకం. ఆ ఒక్క శ్లోకం వాల్మీకి మహర్షిచే రామాయణ మహాకావ్యాన్ని వ్రాయించి, అతణ్ణి కృతార్థుణ్ణి చేయగలిగింది.

ఒకే ఒక్క సన్నివేశం కవి హృదయాన్ని స్పందింపజేయగలిగితే స్పందన పొందిన ఆ మహాకవి హృదయపు లోతుల నుండి వెలువడే ప్రత్యక్షరం సామాజికుల గుండె లోతులను తట్టుతుంది. తద్వారా ఆ కావ్యం సామాజిక ప్రయోజనాన్ని సాధిస్తుంది. ఇది ఎవరూ కాదనలేని పచ్చి నిజం.

ఒక చిన్న సన్నివేశం వాల్మీకి హృదయాన్ని కదిలించింది. ఆ కదలిక నుండి హైందవ మతానికి పట్టుకొమ్మగా చెప్పబడిన రామాయణ మహాకావ్యం వెలువడింది. రామాయణ గాథలోని ప్రత్యంశమూ, ప్రతి పాత్రా మానవ జీవితంతో పెనవేసుకున్న ఆదర్శాలన్నీ పితృవాక్య పాలన, ఏకపత్నీవ్రతం, భ్రాతృ ప్రేమ, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, దయ, కరుణ, వాత్సల్యం – ఇవన్నీ సామాజికుల సున్నిత హృదయాలను బలంగా తట్టి లేపుతాయి. వారిని శ్రీరామ పథానువర్తనులుగా మార్చడానికి రామాయణ కావ్యం ఎంతగానో ఉపకరిస్తుంది. అలనాటి రామరాజ్యంలోని నైతిక విలువలను సమాజంలో ప్రవేశపెట్టి, తద్వారా మానవుని మాధవుడుగా మార్చే ప్రయత్నంలో కృతకృత్యుడై అమరుడైనవాడు వాల్మీకి. అట్టి నిరుపమానమైన మహాకావ్య సృష్టి ద్వారా వాల్మీకి నాటికి, నేటికి, ఏనాటికీ సామాజిక ప్రయోజనాన్ని సాధిస్తున్నాడని చెప్పడం అతిశయోక్తి కాదు.

కవితా కళలో కావ్య నిర్మాణం విశిష్ట స్థానమలంకరించినది. విశ్వశ్రేయము కావ్యము. కావ్యకల్పనలో భాషాజ్ఞానంతో బాటు వ్యాకరణం, ఛందస్సు, అలంకార

ప్రతిభ ఉండాలి. ఇట్టి విశిష్ట గుణముల నలవరచుకొన్న కవి చాలా ప్రతిభావంతుడు. అనుచితములు, అజ్ఞాకరము, జుగుప్సావహములు మున్నగు ఏ కార్యములను కవి కావ్యంలో దృశ్యమానములగునట్లు చేయకూడదు. తన కావ్య నిర్మాణ చాతుర్యం చేత తన కథా పుష్టికి ఒప్పు ప్రతి సంఘటనా పరస్పరం ఒకదానికొకటి రసోత్పత్తిని కలిగించుకుంటూ సహజోత్పత్తిని నిరూపించేవిగా ప్రతిపాదించాలి.

లోకజ్ఞుడైన కవి రసపోషణానుగుణంగా నాటకీయ దృక్పథంతో ప్రదర్శనానుకూలంగా కొన్ని సన్నివేశాలను కల్పన చేస్తాడు. ఇతి వృత్తంలోను, ప్రాసంగికేతి వృత్తంలోనూ కూడా ఈ మార్పులు కానవస్తాయి. ప్రధానమైన ఫలము సాధించుట కోసం ప్రౌఢతతో సమర్థుడైన కవి తన నిరంతర వ్యవసాయి లబ్ధమైన అనుభవాన్ని ఉచితజ్ఞతతో, లోక కళ్యాణార్థం తన కావ్యాన్ని కొనసాగిస్తాడు.

"విశ్వ శ్రేయః కావ్యం" అని కావ్య ప్రయోజనం జగత్కల్యాణంగా పేర్కొనబడింది. భాగవతం లాంటి ఉద్గ్రంథమైతే "దీనిని తెనిగించి నాజననంబున్ సఫలంబు చేసెద పునర్జన్మంబు లేకుండగన్" అని కావ్య ఫలం జన్మరాహిత్యంగా పోతనామాత్యునిచే పొగడబడింది. విశ్వ శ్రేయస్సును కోరినా, సామాజిక ప్రయోజనాన్ని సాధించినా, జన్మరాహిత్యాన్ని ప్రసాదించినా కావ్యానికే ఆ సత్తా ఉంది. కనుకనే జాతి సంస్కృతికి ప్రతిబింబాలుగా చెప్పబడిన లలితకళల్లో ప్రథమ గణ్యములైన సంగీత సాహిత్యాల్లో ఒకటిగా సాహిత్యం జగత్ప్రసిద్ధమైంది.

మన పూర్వ వాగ్గేయకారులను పరిశీలిస్తే వారు సంగీత, సాహిత్య, నాట్యాది లలితకళల అభివృద్ధికి ఎనలేని కృషి, సేవ చేశారనేది స్పష్టపడుతున్నది. వారు ధార్మిక ప్రబోధం ద్వారా భక్తి ప్రచారం ద్వారా, ఆదర్శప్రాయమైన తమ నడవడి ద్వారా మన భారతీయ సంస్కృతిని పరిపోషించి, సంరక్షించారు. అనగా ఏ దేశ సంస్కృతైనా ఆ దేశంలో రెబ్బటిల్లిన లలిత కళలపైనే ఆధారపడి ఉంటుందనేది ఇక్కడ బుజువౌతున్నది.

కవిత్వానికి గల ఆధిక్యతను మరింత విపులంగా వివరించవచ్చు. మానవ స్వభావ ప్రదర్శనం కవిత్వంలోనే అత్యధికంగా ఒకరకంగా దర్పణంలో వలె స్పష్టంగా కనిపిస్తుంది. సమాజంలోని వ్యక్తులు చూచినవి, అనుభవించినవి, తలచినవి, యోచన చేసినవి ఒకటని మాత్రమేగాక ప్రతీ అంశము కవిత్వంలో పేర్కొనే అవకాశం ఉన్నది. కనుక ఒక్క మాటలో కవిత్వమనేది భాషాచిత్రిత జీవితమని పేర్కొనవచ్చును.

కావ్యమునకు, మానవ మనుగడకు అవినాభావ సంబంధము కలదని చెప్పడం అతిశయోక్తి కాదు. మానవ జీవితమెంత అగాధమో, ఎంత గంభీరమో ఎంత సారమో, కావ్యమందలి విషయం కూడా అంతటి గంభీరతను సంతరించుకుంటుంది. శ్రేష్ఠమైన కవితాసృష్టి ఆత్మవ్యక్తిత్వానికి దోహదం చేస్తుంది. తద్వారా మోక్ష సాధనకు కూడ అది కారణం కాగలదు. ఉత్తమ కవిత వలన దాపించు రసోత్పత్తి ఆత్మ సంస్కారాన్ని ఆనందానుభవాన్ని, దైవగుణ ప్రభావాన్ని ఆధ్మాతిక సంపన్న సామర్థ్యాన్ని మొలకెత్తించి ప్రజ్వలింప చేస్తుంది.

సమాజంలోని చైతన్యాన్ని, చాపల్యాన్ని అనిశ్చిత స్థితిని ప్రతిబింబింప చేసేది సాహిత్యం. సమాజంలోని వ్యక్తుల యొక్క ప్రవర్తన తీర్చి దిద్దేది సాహిత్యం. కలంలో అత్యుత్తమంగా చెప్పబడిన సంగీత సాహిత్యాలు రెండూ సామాజికుల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పడతాయని చెప్పడం అతిశయం కాదు.

ఈ రెండింటిలో మొదటిది విన్నంత మాత్రం చేతనే సామాజికుని సంస్కారంతో నిమిత్తం లేకుండా సద్యః ఫలితాన్ని సాధిస్తుంది. ద్వితీయమైన సాహిత్యం వ్యక్తిని ఆలోచింపజేసి, వ్యక్తిలోని సంస్కారాన్ననుసరించి అతనికి మానసికానందాన్ని కలుగజేస్తుంది. చక్కని సాహిత్యంతో పరిచయమున్న ఏ వ్యక్తయినా ఉన్నత విలువలు కలిగి ఉంటాడని పెద్దల వాక్కు. వ్యక్తి యొక్క నైతిక విలువలను తీర్చిదిద్దేది నిజమైన సాహిత్యమే. అట్టి పరమోత్కృష్టమైన సాహిత్యం ఒక చక్కని ప్రచార సాధనంగా చెప్పబడుతున్న హరికథా ప్రక్రియలో ఏ రకమైన అనుబంధాన్ని కలిగి ఉన్నదో పరిశీలించవలసి యున్నది.

సాహిత్యం - హరికథతో దానికి గల సంబంధం

నేడు మానవజాతి యొక్క మనుగడ జాతి నైతిక శక్తి పై ఆధారపడి ఉంది. శాంతికాముడైన మానవుడు ఆత్మోన్నతికి సాధనాలైన కళలను తనకు కావలసిన మానసిక శాంతికై ఆలంబనగా ఎన్నుకున్నాడు. అట్టి కళ ద్వారానే తన ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకొని, సౌందర్యానుభవమునందు తన శక్తిని అభివృద్ధి చేసుకుంటున్నాడు. ఒక సందర్భంలో కళాప్రయోజనం ఈ క్రింది విధంగా చెప్పబడింది.

"కళా ప్రయోజనం ఆత్మానందము, సాంస్కృతిక విస్తృతి, ఆధ్యాత్మిక సౌందర్య [illegible]

అనుభూతులను కలుగజేయుటకో?[1]

కళల ప్రయోజనం ఆధ్యాత్మికానందాన్ని కలుగజేసేదిగా ప్రముఖులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఆధ్యాత్మికానందాన్ని అందించడం కోసమే మొదట సృష్టించబడిన ఈ హరికథా ప్రక్రియతో కలిసిన సాహిత్యం కూడా ఆధ్యాత్మికానందాన్ని అందిస్తున్నదని చెప్పడం సత్యదూరం కాదు.

సాహిత్యం నిజంగా సర్వసమృద్ధం. సర్వసంపన్నం. ఒక విషయాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దగలిగేది సాహిత్యం మాత్రమే. అలాంటి సాహిత్యాన్ని ఆధారం చేసికొని కథకుడు తాను ప్రతిపాదించ దలుచుకున్న విషయాన్ని సామాజికుల ముందుంచుతాడు. తాను చెప్పబోవు విషయాన్ని సామాజికులు మెచ్చేలా వారికి నచ్చేలా కథకుడు అందించగలగాలంటే తనకూ, శ్రోతలకూ మధ్య వారధిగా నిలిచిన సాహిత్యాన్ని సంస్కారవంతంగా తీర్చిదిద్ది నిరక్షరాస్యులకు సైతము అర్థమయ్యేలా ఆ సాహిత్యాన్ని ఉపయోగించగలిగినవాడే అది సత్ఫలితాన్నివ్వ గలుగుతుంది.

"హరికథకులు ఉపనిషత్తులు, ఆధ్యాత్మిక విషయములు, వేదాంతములు, స్మృతులు, చరిత్రలు, పురాణాలు, నాటకములు, మున్నగువానివి విషయ పరిగ్రహణము కొఱకు చదువుట ఎంతైనా అవసరం."[2] అని చెప్పిన శ్రీ కడలి వీరదాసుగారి పలుకుల్ని ఇక్కడ ప్రస్తావించుట ఉచితము.

కళాశీలి సంస్కర్త కావాలి. ఇతరులను సంస్కరించుటకే కాదు. ముందుగా తనను తాను సంస్కరించుకోవాలి. తాను తరించి, ఇతరులను తరింపచేయాలి.

"సంస్కరింపవేల సంఘమంతటు నీవు
సజ్జనుండవగుము స్వార్థముడిగి
ఒక్క నీచుడవుడు ఉర్విలో తగ్గును
రమ్యహాసలోల రామకృష్ణ".

అని చెప్పిన శ్రీ నందూరిరామకృష్ణమాచార్యుల వారి అభిప్రాయం కూడా పై విషయాన్ని సమర్థిస్తున్నది.

కథకుడు దివ్య లక్షణ సంపన్నుడై, కళాతపస్వియై విశ్వశ్రేయము కొఱకు తన జీవితాన్ని అంకితం చేసి భారతీయ సంస్కృతినీ, ఆధ్యాత్మిక నాగరికతా జ్యోతిని

---

1. సంపాదకీయం – అనన్య కళ – 1966, జనవరి–పుట : 7
2. హరికథా గానవిధానము – కడలి వీరదాసు – హ.మ.ప్ర.సం పుట : 41

వ్యక్తిత్వాన్ని సాధించి, తాను తరించాలి. దాని మొత్తం వ్యక్తిత్వ సాధించాలంటే కళా సందేశం ద్వారానే అది సార్థకమౌతుందనే ప్రగాఢ విశ్వాసం అతనిలో పేరుకొనిపోవాలి. అట్టి కళా సందేశం దేశవ్యాప్తమైనప్పుడు విశ్వమానవ ప్రేమ, భావన ప్రద్యోతకమై లోక కళ్యాణాన్ని సాధించగలదు. కళాకారుడు కళ ద్వారా ఆత్మ సంస్కర్తగా మారాలి. అప్పుడే పరసంస్కర్తలు కావడానికి అర్హత సంపాదించుకొని నిలుగుతాడు. ఆత్మ సంస్కారం వలన అహంకారదూరులై, ప్రేమ మూర్తులై బ్రహ్మానందోత్సాహ మయులైన సంస్కర్తలై హృదయాలకే ప్రేరణాత్మక బోధనల ద్వారా ఈ సువిశాల ప్రపంచానికి నూతన సౌందర్యాన్ని కళాకారుడు ప్రసాదించగలడు.

ఒకనాటి హరికథ జీవనోపాధికి ఆధారం మాత్రం కాదు. అది ఒక ఆధ్యాత్మిక సర్వస్వం. వివేకానందుని సింహగర్జన, రామతీర్థుని శంఖారావమువలె ఇది కూడా భారతీయ దివ్య సంస్కృతికి పట్టుకొమ్మ. అట్టి హరికథ మనసంస్కారవంతమై మానవుని మనుగడను తీర్చిదిద్దేదిగా పేర్కొనబడింది. కనుక హరికథకునకు పురాణాలు, వేదాలు, ఇతిహాసాలు మున్నగు మన ప్రాచీన సాహిత్యంలో అవినాభావ సంబంధం ఎంతైనా అవసరం. తాను చదివి, పరిశీలించి, అవగాహన చేసికొని, ఆచరించాలనివారికి ఇతరులకు బోధించి వారికి విషయాన్ని సులభతరం గావించి వారిని సన్మార్గ వర్తులుగా తీర్చిదిద్దడానికి అర్హతను కలిగి ఉంటాడు కథకుడు.

"మానవుని హృదయ సంస్కారానికి సంబంధించిందే సంస్కృతి. ఇది వ్యక్తిగతమైన సంస్కృతి. వ్యక్తిగతమైన ఈ సంస్కృతి, సంఘం, లేదా సమాజం మీద ప్రతిఫలిస్తుంది. అప్పుడది ఆ సమాజానికి సంబంధించిన సంస్కృతి అవుతుంది. అట్లే ఇది ఒక జాతికి లేదా ఒక దేశానికి సంబంధించిన సంస్కృతి అని పేర్కొనడం కూడా సంభావ్యమౌతుంది."[1]

ఇక్కడ ఒక ఉత్తమ మానవ హృదయానికి సంబంధించిన సంస్కారం జాతి సంస్కారానికీ, దేశ సంస్కారానికీ పునాదిగా చెప్పబడింది. అట్టి ఆ ఉత్తమ మానవుడు ఒక కళాకారుడయినప్పుడు అతడు తన ప్రచారం ద్వారా, తన ఆదర్శ ప్రవర్తన ద్వారా జాతి ప్రయోజనాన్నీ, దేశ ప్రయోజనాన్నీ సాధించగలడని చెప్పడం సాహసం కాదు.

విజ్ఞానమూర్తులై, ప్రజలు విద్యావంతులు, సంస్కారవంతులు కావడానికి ప్రబోధాలు ప్రచారంలో ఉన్న సాంస్కృతిక కార్యక్రమాలే అని చెప్పడంలో

1. సంపాదకీయం - ఆ.ప. - 1966 ఏ. పుట 4

సందేహించనవసరం లేదు. అవి సాధించే సామాజిక ప్రయోజనాలను విస్మరించడం సాధ్యమూ కాదు. [illegible] [illegible] ప్రముఖులైన వారు ఈ క్రింది విధంగా పేర్కొన్నారు.

'హరికథా కాలక్షేపం, బొమ్మలాటలు, తోలుబొమ్మలాటలు, వీధి [illegible] మొదలైనవన్నీ [illegible] రంగానికి చెందినవి. ఇవన్నీ [illegible] [illegible] [illegible] ఇవన్నీ [illegible] [illegible] [illegible] శక్తిని [illegible] [illegible] స్థానం, చేకూర్చుటకు [illegible] [illegible] పరిశీలించినప్పుడు హరికథా కాలక్షేపం యొక్క [illegible] [illegible] [illegible]. ఈ విధంగా ప్రబల ప్రచార సాధనమైన హరికథలో [illegible] [illegible] సాహిత్యం ఏ విధంగా ఉండాలనే ప్రశ్న ఉదయించినప్పుడు ఈ క్రింది విధంగా దానికి సమాధానం చెప్పవచ్చును

నవ సమాజ నిర్మాణానికి అనగా కుల, మత, వర్ణ, వర్గ రహిత సామ్యవాద సమాజ నిర్మాణం లక్ష్యంగా చేసుకొని దానికి సంబంధించిన ఇతివృత్తాలను ప్రచారపరచాలో ఒప్పించి సామాజికులలో కులమతాలకు అతీతమైన ఏకతాభావాన్ని ప్రవేశపెట్టే విధంగా సాహిత్యాన్ని మలచుకొని, కథకుడు మంచి వక్త కనుక అసమానమైన వాగ్ధోరణితో సామాజికులను సమ్మోహితులను చేసి ఆ రకమైన సాహిత్యం ద్వారా సామాజిక ప్రయోజనాన్ని సాధించగలుగుతాడు.

హృదయ వికాసానికీ, భావపరివర్తనకూ ఆనుషంగికమైన మనోల్లాసానికి సాహిత్యం తోడ్పడినంతగా మరేదీ తోడ్పడదని చెప్పవచ్చును. కనుక కథకుడు తాను ప్రతిపాదించ దలచుకున్న విషయానికి తగిన సాహిత్యాన్ని నిర్ణయించుకొని, ఉపన్యాసాన్ని శ్రోతల మనసుల్లో నాటుకొనేటట్లుచేసి సత్ఫలితాన్ని, సద్యః ఫలితాన్ని సాధించగలుగుతాడు. అల్పమైన మాటల్లో అనల్పార్థాన్ని కూర్చి, వినేవారికి విసుగు జనించకుండా హాస్యంతో మరిపి [illegible] చేసి తనకు వశులుగా మార్చుకుంటాడు హరికథకుడు. సాహిత్యం యొక్క విలువ దిగజారకుండా, తనదైన వ్యక్తిత్వానికి భంగం కలుగకుండా కథకుడు సాహిత్యాన్ని ఉపయోగించుకోవాలి. అంతేకాని శ్రీ దీక్షిత దాసుగారు చెప్పినట్లు "పామర జనరంజనం కోసం ప్రాకులాడి భాగవతుడు సీమాన్ని అతిక్రమిస్తే నీతిబాహ్యుడై, నిందాభాజనుడై నిజచరిత్ర నిశ్చయంగా కలుషితం చేసుకుంటాడు. ప్రగతి పథంలో వల్లేరుకాయలు పరచుకుంటాడు" [1]

1. శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసు, రేడియో ప్రసంగం హరికథా పద్ధతి 1966 ఏప్రిల్ 28

[illegible] ప్రతి కళకూ సంప్రదాయ పూతమైన ఒక పద్ధతి, కట్టుబాటూ ఉంటాయని [illegible] గుర్తించి స్వతంత్ర జీవియై సదస్యులకు తాను లొంగక సదస్యులను [illegible] ఆకర్షించుకోగలగాలి. హరికథకు అంగం జీవద్భాషా ప్రసంగమే కనుక ఆ భాషను భ్రష్టం చేయకుండా హరికథకుడు తన భాషాబలంతో ప్రదర్శించి కథను శ్రోతల మనసుకు హత్తుకొనేటట్లు చెప్పగలుగుతాడు.

తాను సృష్టించని కావ్యశిల్పంలో కవి గోచరిస్తాడు. ఆ కావ్యానికి భాష్యకారుడై, వ్యాఖ్యాతయై కవి హృదయాన్ని రసవత్తరంగా విప్పి చూపే వ్యాఖ్యాతలోనే [illegible] ప్రయత్నిస్తాడు. అట్టి మహోత్కృష్టమైన బాధ్యతను తన భుజస్కంధాలపై మోస్తాడు హరికథకుడు కనుక కవికీ, అతని కావ్యానికీ నిజమైన ప్రాతినిధ్యం వహించి [illegible] ఈ విధంగా హరికథతో సాహిత్యం విడదీయరాని అనుబంధాన్ని పెంచుకున్నదన్న విషయం విస్మరించరానిది.

ఈ విధంగా సాహిత్యం హరికథకు ప్రాణం వంటిది. "సాహిత్య సౌరభము [illegible] హరికథ [illegible]"[1] అని హరికథలో సాహిత్యానికి గల స్థానం [illegible].

[illegible] తెలియజెప్పటానికీ వ్యక్తీకరించడానికీ నిజమైన ఆలంబన భాష [illegible]. అట్టి విశిష్టమైన భాషాసంస్కారం హరికథకునికి అత్యావశ్యకం. సరస్వతీ [illegible] సంబంధించిన వాఙ్మయ ప్రవాహమంతా సారస్వతమే. ఈ సాహిత్యమొక [illegible]. కవి గాయకులు, సాహితీపరులు ఒకరని చెప్ప [illegible] ఈ మహాసముద్రంలో మునకలు వేసి లబ్ధప్రతిష్ఠులైన విషయం [illegible].

[illegible] కవి పేరుడు కూడా అనంత సాహితీ [illegible] రామచరిత మానసరచనారంభంలో [illegible], [illegible], రచించుకున్నాడు. వెయ్యి మాటలెందుకు సరస్వతీ [illegible] పొందిన హృదయకుహరం నుండి తన్ను [illegible] ప్రవహించదు, ప్రవహించదు.

కవి కులగురువైన కాళిదాసాదులు, [illegible] శ్రీనాథులు ఇంకనూ [illegible] సాహితీ [illegible] కావ్యవాఙ్మయ సృష్టియంతా సరస్వతీ

1. శ్రీ [illegible] 1972 పే. 8

మాతృ కృపాకటాక్ష వీక్షణాలబ్దమే. కనుక అట్టి సాహిత్యానికి హరికథలో అగ్రస్థానమిచ్చి గౌరవించడం ఎంతైనా సమంజసం. హర్షదాయకం.

రంగంలో కాలుపెట్టి నోరువిప్పగానే కథకుడు వక్తా? భోక్తా? అనే విషయం ఇట్టే గమనించవచ్చు. కథకుడు ఎంతటి మధురభావుకుడైనా, పాండిత్యప్రకర్ష కలిగినవాడైనా శ్రోతృజనాహ్లాదకరంగా ప్రవచించే నేర్పు, ఓర్పు అతనికున్నపుడే కార్యక్రమం రక్తికడుతుంది, జయప్రదమౌతుంది. తాను గురువు దగ్గర నేర్చుకున్న ప్రతి విషయాన్ని అవగాహన చేసికొని ఆచార్యుని ఆరాధ్య దైవంగా ఆత్మలో నిలుపుకొని తాను అతని సమక్షంలో భయభక్తులతో నేర్చుకున్న విద్యను సభాముఖంగా, వినయవిధేయతలతో ప్రదర్శిస్తాడు, కథకుడు.

ఆర్ష సిద్ధాంతంలో గురువును మించిన దైవం లేదు. గురువు వల్ల సర్వకామనలూ సిద్ధిస్తాయి. విద్యావిధానంలో గురువుకున్న ప్రాముఖ్యం వర్ణనాతీతం. ఒక విద్యార్థి మహాపండితుడు కావాలంటే గుర్వనుగ్రహం చాలా అవసరం. అందుకే

"గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః
గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్పర బ్రహ్మ
తస్మై శ్రీ గురవే నమః"

గురువు త్రిమూర్తులతో సమానమని పై శ్లోకానికి భావం చెప్పబడింది. ఇంతటి ప్రాముఖ్యాన్ని పొందిన గురువు యొక్క అనుగ్రహమే కథకునికి విద్వత్సభలో గౌరవ ప్రతిపత్తిని సంపాదించిపెడ్తుంది. ఎవడు భగవంతుని కంటె మిన్నగా గురువును ధ్యానిస్తాడో వానికి శాస్త్రార్థాలు స్ఫురిస్తాయని విజ్ఞవాక్కు. అట్టి అనుగ్రహంతో స్ఫురించిన శాస్త్రార్థాలను ఆమూలాగ్రంగా సభలో ప్రదర్శించి సభను రంజింప చేసి సామాజికుల ప్రశంసకూ, ఆదరణకూ పాత్రమౌతాడు హరికథకుడు.

తాను గానంచేసే కథలోని వివిధ పాత్రలనూ సంపూర్ణావగాహన చేసుకోవడం కథకునికి దాటరాని విధి. పాత్రౌచిత్యానికి భంగం కాని, ప్రజలకందుబాటులో ఉండే సరళ మధుర భాషలోనే కథా ప్రవచన ముండి తీరాలి.

సభ యొక్క ఔన్నత్యాన్ని బట్టి తన భావశబలతను కథకుడు సభకు సరిపడువిధంగా ప్రదర్శించాలి. పండితుల ఎదుట పాండిత్యప్రకర్ష చూపించడంలో తప్పు లేదు. కాని పామరుల ఎదుట భాషాపాండిత్యం పేరుతో బండరాళ్లు కుమ్మరిస్తే వారివింకా

పామరులుగా మార్చడమే తప్ప దానివల్ల ఎట్టి ప్రయోజనమూ ఉండదు. సరికదా, ఒక్కొక్కప్పుడు రసభంగమయ్యే ప్రమాదం కూడా ఉంది.

"అరణ్య మధ్యమున నడచు పథికునకు వ్యాఘ్రాది క్రూరమృగముల వలె ఆధ్యాత్మిక పథమున ప్రవేశించిన వ్యక్తికి కామక్రోధాదులు, ఉపద్రవ కారకము. అట్టివానిని నిగ్రహింప గలిగిన భక్తిచేతనే భగవంతుని తెలిసికొనుట జరుగును"[1] అని చెప్పబడినట్లు భక్తి ద్వారా భగవంతుని ఏ విధంగా చేరగలమో వివరిస్తూ, దానికి భక్తుల చరిత్రలను ఉదాహరణగా పేర్కొంటూ శ్రోతలకు కథకుడు ఆధ్యాత్మిక సంస్కారాన్ని అందిస్తాడు. ఆ విధంగా అటు పండితులనూ, ఇటు పామరులనూ రంజింపచేసి తాననుకున్న సామాజిక ప్రయోజనాన్ని సాధించడానికి, మతపరమైన, జాతిపరమైన సమైక్యతను పెంపొందింప చేయడానికి కథకుడు తనవంతు పాత్రను అత్యంత భక్తిశ్రద్ధలతో, బాధ్యతాయుతంగా నెరవేర్చడానికి ప్రయత్నిస్తాడు.

"దీపానికి ఎంత దగ్గరగా చేరితే అంత వెలుగును చూడగలుగుతాం. అట్లే ఆధ్యాత్మికమైన మన మనస్సు వెలుగు చూడాలంటే కొద్దో గొప్పో పురాణ గ్రంథ పఠనాసక్తత ఎంతైనా ఉంది. జీవితం ఒక నిర్దుష్ట పథంలో ఉండాలంటే భక్తి మార్గం కూడా ఒకటి"[2]

మానవ హృదయ ప్రక్షాళనానికి భక్తి మార్గం ఎంతైనా దోహదం చేస్తుందన్న విషయాన్ని కథకుడు తాను తెలిసికొని, సామాజికులకు తెలియజేయాలి. తద్వారా వారిని ఆధ్యాత్మిక చింతనాపరులుగా మార్చడమే గాక, మన వేదాల్లోనూ, ఉపనిషత్తుల్లోనూ, పురాణాల్లోనూ ప్రాచీన కావ్యాల్లోనూ చెప్పబడిన అనేక విషయాలను వారు తెలిసికొనేలా చేయడం ద్వారా వారిలో విజ్ఞాన దృష్టిని కలిగించడానికి కథకుడు ఒక సాధనం కాగలడు.

విద్య విషయంలో తృప్తి అనేది ఉండకూడదని పెద్దలు చెప్పారు. జ్ఞానం సాగరం లాంటిది. దానిని అంతటినీ [illegible] అసంభవం. తెలిసికున్న కొద్దీ తెలుసుకోవాలనే జిజ్ఞాస, కుతూహలం ప్రతి కళాకారుడికీ ఉండాలి. అది ఎంత ఎక్కువగా ఉంటే అంత గొప్పవ్యక్తిగా సమాజం అతనిని గుర్తిస్తుంది.

"ఒక ప్రఖ్యాత [illegible] ప్రతిభా ప్రాభవాలను ప్రశంసిస్తున్నపుడు "నాదేముంది నేను నేర్చినది ఎంత? జ్ఞానమనే సముద్రపు ఒడ్డున పడియున్న ఓ రెండు మూడు

1. [illegible] - శ్రీమతి [illegible] - వేదాంత భేరి - ఏ 1972 పు 18
2. గ్రంథ సమీక్ష - సప్తగిరి - జూలై 1982 - పు : 29

సులకరాళ్లను ఏరుకోగలిగాను" [1]అని చెబుతాడు.

పైన కానవచ్చే విషయం కథకునిలో కనిపించాలి. తాను నేర్చినది అతిస్వల్పమని, నేర్వవలసినది అనంతమని అతడు గుర్తించాలి. అప్పుడే అతడు సాహితీ సాగరాన్ని మధిస్తాడు. దాని నుంచి అమృత సదృశ్యమైన సాహిత్యాన్ని స్వీకరించి తానారగించి, ఇతరులకు పంచి, వారిని మహోన్నతులుగా తీర్చిదిద్దగలుగుతాడు. ఇవన్నీ సాధించాలంటే కథకునికి మంచి సాహిత్యంతో పరిచయం ఉండితీరాలి. ఆ సాహిత్యాన్ని తన మృదుమధుర భాషాపాటవం ద్వారా కథలో చొప్పించి సామాజికులకు అందించగలిగినపుడే అది సాధ్యమౌతుంది.

నవరసభరితంగా కథలోని అంశాలకు పోషకములుగా తాను గడించిన శాస్త్రానుభవమూ, పురాణ సారమూ, వివిధ విషయ పరిగ్రహణ సారాంశమును మధుర పదజాలంతో కూర్చి నేర్పుగా జనమనస్సీమలందు నిలుచునట్లు ప్రవచించే భావనా బలమూ, భాషా పటిమగల సాహితీ సంపద హరికథకునకత్యం తావశ్యకమనుట - అతిశయోక్తి కాదు.

నాటకరంగంలో వివిధ పాత్రధారులూ భిన్న వేషాలు ధరించి రంగ స్థలియందు తమ తమ పాత్రలను నిర్వహించి, విజయులౌతారు. కాని హరికథలో కథకుడొక్కడే అన్ని పాత్రలూ తానే అయి ఏ ఆహార్యమూ లేకనే సజీవ సాహిత్య వైభవంతో సుమధుర సంగీతంతో సభను రంజింపచేసి, అలనాటి సవ్యసాచిని మరపిస్తాడు.

సంగీత సాహిత్యాలు అన్యోన్యాశ్రయాలు, పరస్పర పరిపోషకాలు. సాహిత్యం లేనిదే సంగీతనానికాధారంలేదు. సంగీతం లేని సాహిత్యం సామాన్యంగా అనిపిస్తుంది. "సంగీతానికీ సాహిత్యానికి స్నేహమెంత ప్రాచీనమో స్పర్థకూడా అంతే ప్రాచీనం. ఈ రెండూ మొదట నుంచీ ఒకదానికొకటి ఎంతో సహాయంగానే సంసారం చేస్తూ ఉండినా ఒకదాన్ని మరొకటి అణగదొక్కావలెననే పోటీ ఎప్పుడూ మరచినట్లు కానరాదు" [2] అట్టి విశిష్ట గుణగుణములు కలిగిన సంగీత సాహిత్యాలు ఒక్కచోట కూడినచో సువర్ణానికి సువాసన అబ్బినట్లే. సకల రసికజన సమారాధనం సాగినట్లే. సంగీత సాహితీ సుధలతో రాణించు హరికథ శ్రోతేంద్రియ పర్వమై మరపురాని

---

1. 'స్వామి అభేదానంద' - వేదాంతోపన్యాసం - రోస్‌మిల్లర్స్ బిల్డింగ్, తాడేపల్లిగూడెం 1978 జూన్ 18.

2. "సంగీత-సాహిత్యాలు అక్షర రమ్యతో" శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ (19-10-87 కుముదవల్లి గ్రంథాలయము) 1945 భారతి అక్టోబరు పుట 22

మధుర స్మృతియై కుసుమ కాశ్యతముద్రను నిలుపుకుంటుంది. సరస్వతీ హృద్యమయ కీర్తనల వలె అటువి కథ నిజంగా మధగానే పరిగణింపబడుతుంది. కాబట్టి హరికథకు సంగీతానికీ, సాహిత్యానికీ సముచిత స్థానమిచ్చితీరాలి. కథా గమనానికి ఈ సంగీత సాహిత్యాలు సృష్ట్యాధార స్తంభాలు. ఈ రెండూ విహంగానికి పక్షములం వంటివి. ఈ సంగీత సాహిత్యాలతో హరికథకు విడదీయరాని అనుబంధం పెనవేసుకొనిపోయిందని చెప్పడం ఎంతైనా సమంజసం.

హరికథ ఒక సాహితీ ప్రక్రియ

హరికథను సాహితీ ప్రక్రియగా పలువురు పండితులు పేర్కొన్నారు. దీనియందు సాహిత్యానికి అగ్రస్థాన మీయాలనే అభిప్రాయంతో కొందరు ఏకీభవించారు. మరికొందరు వ్యతిరేకించారు. వ్యతిరేకించిన వారిలో శ్రీ వాజపేయాజుల భాస్కర కామేశ్వర శాస్త్రిగారు, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీలో తెలుగు భాషయందు రీడరుగా పనిచేయుచున్న ఔత్సాహిక కళాకారులు శ్రీ డా॥ బ్రహ్మానంద గారు, సుప్రసిద్ధ కథకులు శ్రీ అల్లిక కేశవరావు భాగవతార్, మొ॥ వారు ముఖ్యంగా కానవస్తున్నారు. శ్రీ బ్రహ్మానందగారు సుప్రసిద్ధ హరికథా కుటుంబంలో పుట్టిన సహజమైన కళాకారులు. వారు దీనిని "జానపద కళారూపం" గా పేర్కొన్నారు.

ఇక హరికథలో సాహిత్యానికి అగ్రస్థానమీయాలని, అది ఒక సాహితీ ప్రక్రియ అని అంగీకరించిన వారిలో పలువురు పండితులున్నారు. వారిలో ముఖ్యులు ఆచార్య శ్రీ యస్వీ. జోగారావుగారు (ఆంధ్రా యూనివర్సిటీ తెలుగు శాఖలో ఆచార్యులు) ఆచార్య శ్రీ చల్లా రాధాకృష్ణ శర్మగారు (మధుర కామరాజు విశ్వవిద్యాలయములో తెలుగు శాఖ అధ్యక్షులు) మున్నగువారు. వారి అభిప్రాయాంతో ఏకీభవించినచో సామాజికునికీ, కథకునికీ మధ్య నిజమైన ఆలంబన సాహిత్యం. తాను చెప్పదలచుకున్న ధర్మసూత్రాలను లేదా నైతిక విలువలను శ్రోతలకు అర్థం అయ్యేలా కథకుడు చెప్పవలెనంటే సాహిత్యానికి భాషతోడుగా చేసికొని చెప్పడం కంటే మరో మార్గం లేదు. కనుక సామాజికునకు కథకునకు పరస్పరావగాహన కలిగించేది సాహిత్యం మాత్రమే. కనుక హరికథలో సాహిత్యానికి అగ్రస్థానం ఇచ్చి తీరవలెను.

హరికథను సాహితీ ప్రక్రియగానే పేర్కొంటూ శ్రీ గుండవరపు లక్ష్మీ నారాయణగారు, "హరికథ అను ఏక పదము ఆంధ్ర సాహిత్యము నందు ప్రబంధాదుల వలె నేడు ఒక సాహితీ ప్రక్రియకు సంజ్ఞ. సాహిత్యము నందు ఏ ప్రక్రియయైనను సంపూర్ణ లక్షణములతో హఠాత్సంభవము కానేరదు. కొన్ని అంశములతో ప్రారంభమై క్రమముగా మరికొన్ని అంశములను సంతరించుకొని వికాసము చెంది స్థిరపడును"[1] అని వ్రాకుచ్చారు. వీరి అభిప్రాయం కూడా 'హరికథ'ను ఒక సాహితీ ప్రక్రియగానే నిరూపించి చూపుతున్నది. కాలక్రమంలో ఈ ప్రక్రియ బహుళ ప్రచారమును పొంది నారాయణదాసుగారి కాలంలో గజారోహణ

---

1. శ్రీ గుండవరపు లక్ష్మీనారాయణ 'నారాయణీయము' - పరిశోధన గ్రంథము పుట : 41

గౌరవాలను, రాజసమ్మానాలను, పండిత ప్రశంసలను పొంది వాటి ముందు ఒక సాహితీ ప్రక్రియగానే స్థిరపడి ఉన్నదని చెప్పడం సమంజసం.

ఇక హరికథలో ఛందోబద్ధమైన కవిత్వమే కాక భావకవిత్వమూ జానపద సొబగులూ కూడా చోటుచేసుకుంటాయనే విషయంలో ప్రశ్నావళికి[1] సమాధాన రూపంగా నేను సేకరించిన వాటిలో ప్రముఖుల వివిధాభిప్రాయాలు కనపడుతున్నవి.

హరికథకుడు చెప్పే ఇతివృత్తాన్ని బట్టి కథలో వచ్చే పాత్రలను బట్టి అక్కడక్కడా భావకవిత్వపు సొబగులూ, జానపద సాహిత్యపు వాసనలూ కథలో చోటు చేసుకోవడంలో తప్పులేదు. 1969లో తాడేపల్లి గూడెంలో జరిగిన పవిత్ర సప్తాహంలో శ్రీ పతి పండితారాధ్యుల సాంబమూర్తి, గారి హరికథ వినడం జరిగింది. ఆ రోజు వారు 'కాళిదాసు' చెప్పారు. కాళిదాసు చెట్టుకొమ్మ నరికే సందర్భంలో వారు పాడినదంతా జానపద సాహిత్యమే. సుమారు అరగంట సేపు శ్రోతలకు విసుగులేకుండా, కడుపార నవ్విస్తూ, కళ్లు మూసుకుంటే నిజంగా అలాంటి అనాగరికుడే మాట్లాడుతున్న భావాన్ని సామాజికుల హృదయాల్లో కలిగిస్తూ వారు చేసిన పాత్ర పోషణ అద్వితీయము, అత్యద్భుతము. ఏనాడో నా చిన్న వయసులో విన్న ఆ కథ ఈ నాటికీ నా గుండె లోతుల్లో పదిలంగా ఉండిపోయింది. ఆనాటికి "హరికథ ఇలా ఉండాలి." అనే ఆలోచనే లేని నా మనస్సులో "ఇలా చెబితే హరికథ చాలా బాగుంటుంది." అనే ముద్ర మాత్రం చాలా బలంగా నాటుకుంది. నాటి సభలో ఉన్నవారు సామాన్యులే కాదు. ధీమాన్యులూ ఉన్నారు. సుప్రసిద్ధ కథకులున్నారు. పండితులున్నారు. భాషాపరిజ్ఞానం కలిగిన ఇతరులు ఎందరో ఉన్నారు. అందరికీ సమపాళ్లలో ఆనందాన్ని విందుగా చేసిన ఆనాటి హరికథ నా కెన్నటికీ మరపు రాదు.

కనుక పాత్రౌచితి చెడకుండ హరికథలో భావ కవిత్వం, జానపద కవిత్వాల వినియోగం సందర్భానుసారంగా తగుమోతాదులో ఉండడం అవసరమని నా అభిప్రాయం. ఈ విషయంలో పలువురు పండితుల అభిప్రాయాలను కూడా పరిశీలించడం ఎంతైనా అవసరం.

ఆచార్య శ్రీ యస్వీ. జోగారావుగారు తమ భావాన్ని వ్యక్తం చేస్తూ "హరి కథలో జానపద సాహిత్యం ఉండడం వరకూ సమంజసమే కాని భావకవిత్వం అక్కరలేదని" అభిప్రాయపడ్డారు.

---

1 ఆచార్య శ్రీ యస్వీ జోగారావుగారు ప్రశ్నావళికి సమాధానం

ఆచార్య శ్రీ చల్లా రాధాకృష్ణశర్మగారు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ, "హరికథల్లో భావకవిత్వమూ, జానపద కవిత్వమూ - ఈ రెండూ అనవసరమే. ఛందోబద్ధమైన కవిత్వమే హరికథలో సముచిత స్థానాన్ని కలిగి ఉండాలి." అని పేర్కొన్నారు. వీరి అభిప్రాయంలో ఛందోబద్ధమైన కవిత్వమే హరికథకు సంప్రదాయం కాని, భావ కవిత్వం, జానపద సాహిత్యాలు హరికథకు సంబంధించినవి కావను విషయం స్పష్టమౌతుంది.[1]

శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్సిటీలో రీడరు శ్రీ డా॥ బ్రహ్మానందగారు, "హరికథలో జానపద సాహిత్యం ఉండడం మంచిదే కాని భావకవిత్వము అనవసరమని చెబుతూ పాత్రోచితమైన విధంగా ఏరకమైన కవిత్వాన్ని వాడుకున్నా పర్వాలేదు కాని హరికథను కాలక్షేపంగా మార్చి, డబ్బుకోసం దాన్ని కొందరు మరీ దిగజార్చడం మాత్రం క్షమించరాని నేరము" అని తమలో అంతర్గతంగా ఉన్న బాధను కళాకారుడుగానూ, కళాభిమానిగాను వారు వ్యక్తం చేశారు.[2]

ప్రొద్దుటూరు వాస్తవ్యులు, సంగీత సాహిత్యాల్లో ఆచార్య పీఠాన్ని అధిష్ఠించిన వారు, ప్రొద్దుటూరు మండల రెవెన్యూ అధికారులూ అయిన శ్రీ యస్. రాజన్నకవిగారు తమ అభిప్రాయాన్ని తెల్పుతూ "హరికథలో పాత్రలనుబట్టి సందర్భాన్నిబట్టి భావకవిత్వం ఉండవచ్చును. అలాగే రామాయణంలో గుహుడు మున్నగు పాత్రల యొక్క ఔచితికి తగినట్లుగా జానపద సాహిత్యాన్ని కూడా హరికథలో ఉపయోగించడం వల్ల తప్పులేదు." అని పేర్కొన్నారు. వీరి అభిప్రాయం ప్రకారం పాత్రౌచితికి భంగం రాకుండా, ఛందోబద్ధమైన కవిత్వంతో బాటు భావకవిత్వమూ జానపద సాహిత్యమూ కూడా హరికథలో ఉండవచ్చునని ప్రస్ఫుటమౌతున్నది.[3]

సుప్రసిద్ధ హరికథకులూ, బహుముఖ పాండితీ సంపన్నులూ, శ్రీ బుల్లా శివరామకృష్ణ శర్మ భాగవతార్ తమ అభిప్రాయాన్ని పంపిస్తూ, "హరికథలో భావ కవిత్వం అనవసరం. కాని కథలోని పాత్రలను బట్టి, ఔచిత్యానికి భంగం కలుగకుండా జానపద సాహిత్యాన్ని వినియోగించడంలో తప్పులేదు" అని వ్యక్తం చేశారు.[4]

---

1. ఆచార్య శ్రీ చల్లా రాధాకృష్ణశర్మగారు ప్రశ్నావళికి సమాధానం
2. ప్రశ్నావళి - డా॥ బ్రహ్మానంద -పర్సనల్ కమ్యూనికేషన్ 4.12.87
3. ప్రశ్నావళి - శ్రీ యస్. రాజన్న కవి - 28.11.87 - పర్సనల్ కమ్యూనికేషన్
4. బుల్లా శివరామకృష్ణ శర్మ 626.11.87 - పర్సనల్ కమ్యూనికేషన్

హరికథలో భావకవిత్వ ప్రవేశం కంటే జానపద సాహిత్య వినియోగానికే ఎక్కువ అవకాశాలు ఉంటాయి. కనుక జానపద సాహిత్యాన్ని వినియోగించడం సమంజసమేనని శ్రీ [illegible]వారి అభిప్రాయము.

ఇదే విషయంలో బహుముఖ ప్రజ్ఞాశాలి, అటు తమిళ రాష్ట్రంలోను, ఇటు ఆంధ్రదేశంలోనూ సుప్రసిద్ధ కథకులుగా గుర్తింపబడి ప్రస్తుతం తిరుపతి శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాలలో హరికథాచార్యులుగా పనిచేస్తున్న శ్రీ సంగం పట్నాల భాగవతార్ తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ "హరికథలో భాష ప్రవాహంలా ఉండవలెను. ఏకపాత్రాశ్రితమైన హరికథలో బహుపాత్రాభినయాలు ప్రదర్శించాలి. కనుక సామాజికులకు విసుగు జనించనీయక, కథలోని పాత్రలకు ఔచితీ భంగం కలుగకుండా అక్కడక్కడా సందర్భాన్ననుసరించి భావకవిత్వమూ, జానపద సాహిత్యమూ ఉపయోగించడం ఎంతైనా అవసరం. అట్టి వైవిధ్యం చూపించ గలిగిన నాడే హరికథ రసిక జనమనోరంజకమై భాసిల్లుతుంది."[1]

కథకుడు పండిత పామర జనరంజకంగా తన కథను జయప్రదం గావించాలంటే అతడు ముందు మంచి వక్త అయ్యుండాలనియు, అటు పిమ్మట అన్ని రకాల ప్రజలను ఆకట్టుకొను విధంగా ఛందోబద్ధమైన కవిత్వంతోబాటు భావకవిత్వం జానపద సాహిత్యం కూడా వినియోగించాలనియు చెప్పిన శ్రీ సంగంవారి భావం ఇక్కడ స్పష్టమౌతుంది.

ఈ సందర్భంలోనే పెద్దలు శ్రీ ఆదిభట్ల నారాయణ దాసుగారి ప్రియశిష్యులు, సంగీత సాహిత్యాల్లో నిష్ణాతులు, సుప్రసిద్ధ హరికథకులునైన హరికథా సార్వభౌమ శ్రీ పెమ్మరాజు రామహరిరావు భాగవతార్ కూడా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ "హరికథలో భావకవిత్వం అంతగా ప్రాధాన్యతను వహించక పోవచ్చును. కాని ఛందోబద్ధమైన కవిత్వం చాలా అవసరం. సభ 'పండిత సభ'గా గుర్తింపబడినపుడు తనను తాను మరచిన హరికథకుడు తన పాండిత్యాన్ని తనువు మరిచి ప్రకటించి, పండిత ప్రశంసకు పాత్రుడౌతాడు. అలాగే సభ పామరజనులతోనే నిండినదని గ్రహించినపుడు తన ఉనికికి భంగం కలుగకుండా, తన స్థాయిని దిగజారనీయక, కథలోని పాత్రల యొక్క ఔచిత్యానికి భంగం కలుగ కుండా జానపద సాహిత్యాన్ని ఎంతగా ఉపయోగించ గలిగితే అట్టి సభలో అంతగానూ రాణిస్తాడు, హరికథకుడు" అని చెప్పారు.

---

1. ప్రశ్నావళి - శ్రీ సంగం పట్నాల భాగవతార్ - పర్సనల్ కమ్యూనికేషన్

పైన పేర్కొనబడిన అభిప్రాయాలను పరిశీలిస్తే హరికథలో ఛందోబద్ధమై పద్య కవిత్వంతోబాటు గేయ, జానపద సాహిత్యాలను వాడుకున్నప్పుడు ఆ హరికథ అన్ని రకాల హంగులూ కలిగి పండిత పామర జనరంజకమై శోభిల్లుతుందని చెప్పడం సమంజసం. ఈ సందర్భంలో "హరికథ పండితుల కొఱకు మాత్రమే కాదు పామరులకు కూడా బోధపడేలా ఉండాలి" అని చెప్పిన శ్రీ నారాయణ దాసుగారి పలుకులు అక్షరాలా నిజమనిపిస్తుంది.

కథకుడు సంగీత సాహిత్యాల్లో ఎంతగా పారంముట్టినా వాటిని సమపాళ్లలో సభానురంజకంగా హరికథలో ఉపయోగించిన నాడే ఆ కథ రక్తి కడుతుంది. అప్పుడే ఆబాలగోపాలం ఆ హరికథా సుధా రసాన్ని గ్రోలి పరవశించి పోతారు.

శ్రీ నారాయణ దాసుగారి సాహితీ విధానాన్ని పేర్కొంటూ ఒక సందర్భంలో శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసుగారు, "శ్రీ నారాయణ దాసుగారి శైలి కథా సందర్భమున కన్పట్టు పాత్రలకు ప్రాణ ప్రతిష్ఠ చేసి, సభాసదుల సన్నిధిలో సాక్షాత్కరింప జేస్తుంది. వారి కవిత్వం వైదర్భీరీతి. సుగమంగా ప్రవాహభరితమై పండిత పామర రంజకంగా ఉంటుంది."[1] అని పేర్కొన్నారు. ఏ కథ అయినా పండిత పామరులను సమంగా ఆకర్షించగలిగిన నాడే అది రాణిస్తుంది.

ఇలా తరచుకుంటూ పోతే రాముడు జటాయువును గౌరవించెను. కోతిని కులదేవత వనెను, గుహుడు, శబరి వంటి ఆటవికుల నాదరించెను. కనుక మనం కూడా రామరాజ్యంలో వలె సంతోష సంరంభాలతో జీవన యాత్ర సాగించాలంటే రాముని వంటి సహనం మనకూ కావాలి. అని సంఘానికి ఒక విధమైన సందేశాన్ని యిస్తాడు కథకుడు. ఆ రామాయణంలోని పాత్రల ద్వారా సామాజికుల్లో నైతిక విలువలను, పెంచి తద్వారా సామాజిక ప్రయోజనాన్ని హరికథకుడు సాధించగలుగుతున్నాడు.

ఇక భారత గాథల్లో ధర్మరాజు అజాతశత్రుత్వం, పాండవుల నీతినియమాలు, మున్నగు వాటి ద్వారా ప్రజల్లో ఉన్నతమైన విలువలను పెంపొందిస్తాడు. ధర్మరాజు కుక్కను కూడా స్వర్గానికి రానివ్వాలని అన్నాడు. కనుక మనం కూడా సాటివారిని ప్రేమించి, సంఘాన్ని స్వర్గంగా మార్చుకోవాలన్న తలంపు విన్నవారికి కలిగిన నాడు కథకుడు తన హరికథ ద్వారా సామాజిక స్పృహను కలిగించాడనేది స్పష్టం అవుతుంది.

---

1. హరికథా పరిణామం - రేడియో ప్రసంగం - ఏప్రిల్, 26 1965

సంగీతంతో హరికథకుగల సంబంధం

"వ్యాసోనైగమ చర్చయా మృదుగిరా వాల్మీక జన్మాముని:
వైరాగ్యే శుక ఏవ భక్తి విషయే ప్రహ్లాద ఏవ స్వయం
బ్రహ్మానారద ఏవచా ప్రతిమయో సాహిత్య సంగీతయో:
యోరామామృతపాన నిర్జిత శివస్తం త్యాగరాజంభజే"

ఎవరు వేదచర్చ చేయుటచేత వ్యాసులో, మృదువుగా పలుకుటచేత వాల్మీకియో, వైరాగ్యమునందు శుకమహర్షియో, భక్తి విషయమున స్వయం ప్రహ్లాదుడో, సాటిలేని సాహిత్య సంగీత జ్ఞానము బట్టి బ్రహ్మనారదులో రామనామామృత పానము చేయుట చేత శివుని పై తము నిర్జితుని చేసినాడో అట్టి త్యాగరాజును భజింతును.[1]

వేదము భక్తాగ్రేసరుడగు త్యాగరాజస్వామిని గూర్చి వెలువరించిన అమృతోక్తులు పై నుదహరింపబడిన శ్లోకం. సంగీతం, సాహిత్యం, భక్తి ఈ మూడింటితోను విశిష్టమైనది రామనామామృత పానమొనర్చి తరించిన వాడు శ్రీ త్యాగరాజు.

'అహిత మధురం' గా అనేకుంచే ప్రస్తుతింపబడిన వాక్స్వరూపమైన సంగీతం దేశకాల భాషాపరిధులు అతిక్రమించి నిత్యనూతనంగా తేజస్స్వరూపమై అజరామరంగా ఉంటున్నది నిర్వివాదాంశం.

ఒక వ్యక్తి జీవిత పరమార్థాన్ని గ్రహించి, తన లక్ష్యాన్ని చేరుకోవడానికి మార్గాలు అనంతం. అలాంటి మార్గాలలో సంగీతంతో భక్తిని చేర్చి భగవన్నామస్మరణ చేయడం ద్వారా తరించిన దివ్యపురుషులు ఎందరో. భక్తిసహితమైన సంగీతం న్యాయాన్యాయ విచక్షణ కలిగిస్తుందని నమ్మినవారూ అనేకులున్నారు. ఇదే విషయాన్ని శ్రీ త్యాగరాజ స్వామి ఒక కీర్తనలో కూడా స్పష్టపరిచారు.

"భృంగి శివుడు, హనుమంతుడు, అగస్త్యుడు, మతంగుడు భక్తి సంగీతం వల్ల పునీతులయ్యారు. భక్తి సహితమైన సంగీతం న్యాయాన్యాయ విచక్షణా జ్ఞానాన్ని కలిగిస్తుంది. జన్మరాహిత్యం తెలియపరుస్తుంది. కామక్రోధాదుల వంటి శత్రువులను జయించే సాధన మార్గాన్ని నిర్దేశిస్తుంది. భక్తిలేని సంగీతం దుర్మార్గం. కాబట్టి జాగ్రత్తగా వ్యవహరించు ఓ మనసా!"[2] అని తనను తానే శ్రీ త్యాగరాజ స్వామి

1. [illegible] - [illegible] 1967 పుట - 8 నారాయణపేట వెంకటరమణ భాగవతార్
2. త్యాగరాజ సంగీత కృతి [illegible] - సంగీత జ్ఞానం

ఆచార్య శ్రీ చల్లా రాధాకృష్ణశర్మగారు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ "హరికథలో భావకవిత్వమూ, జానపద కవిత్వమూ - ఈ రెండూ అనవసరమే.

ఛందోబద్ధమైన కవిత్వమే హరికథలో సముచిత స్థానాన్ని కలిగి ఉండాలి." అని పేర్కొన్నారు. వీరి అభిప్రాయంలో ఛందోబద్ధమైన కవిత్వమే హరికథకు సంప్రదాయం కాని, భావ కవిత్వం, జానపద సాహిత్యాలు హరికథకు సంబంధించినవి కావను విషయం స్పష్టమౌతుంది.

శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్సిటీలో రీడరు శ్రీ డా॥ బ్రహ్మానందగారు, "హరికథలో జానపద సాహిత్యం ఉండడం మంచిదే కాని భావకవిత్వము అనవసరమని చెబుతూ పాత్రోచితమైన విధంగా ఏరకమైన కవిత్వాన్ని వాడుకున్నా పర్వాలేదు కాని హరికథను కాలక్షేపంగా మార్చి, డబ్బుకోసం దాన్ని కొందరు మరీ దిగజార్చడం మాత్రం క్షమించరాని నేరము" అని తమలో అంతర్గతంగా ఉన్న బాధను కళాకారుడుగానూ, కళాభిమానిగాను వారు వ్యక్తం చేశారు.

ప్రొద్దుటూరు వాస్తవ్యులు, సంగీత సాహిత్యాల్లో ఆచార్య పీఠాన్ని అధిష్ఠించిన వారు, ప్రొద్దుటూరు మండలి రెవెన్యూ అధికారులూ అయిన శ్రీ యస్. రాజన్నకవిగారు తమ అభిప్రాయాన్ని తెల్పుతూ "హరికథలో పాత్రలనుబట్టి సందర్భాన్నిబట్టి భావకవిత్వం ఉండవచ్చును. అలాగే రామాయణంలో గుహుడు మున్నగు పాత్రల యొక్క ఔచితికి తగినట్లుగా జానపద సాహిత్యాన్ని కూడా హరికథలో ఉపయోగించడం వల్ల తప్పులేదు." అని పేర్కొన్నారు. వీరి అభిప్రాయం ప్రకారం పాత్రౌచితికి భంగం రాకుండా, ఛందోబద్ధమైన కవిత్వంతో బాటు భావకవిత్వమూ జానపద సాహిత్యమూ కూడా హరికథలో ఉండవచ్చునని ప్రస్ఫుటమౌతున్నది.

సుప్రసిద్ధ హరికథకులూ, బహుముఖ పాండితీ సంపన్నులూ, శ్రీ బుఱ్ఱా శివరామకృష్ణ శర్మ భాగవతార్ తమ అభిప్రాయాన్ని పంపిస్తూ, "హరికథలో భావ కవిత్వం అనవసరం. కాని కథలోని పాత్రలను బట్టి, ఔచిత్యానికి భంగం కలుగకుండా జానపద సాహిత్యాన్ని వినియోగించడంలో తప్పులేదు" అని వ్యక్తం చేశారు.

---

1. ఆచార్య శ్రీ చల్లా రాధాకృష్ణశర్మగారు ప్రశ్నావళికి సమాధానం
2. ప్రశ్నావళి - డా॥ బ్రహ్మానంద -పర్సనల్ కమ్యూనికేషన్ 4.12.87
3. ప్రశ్నావళి - శ్రీ యస్. రాజన్న కవి - 28.11.87 - పర్సనల్ కమ్యూనికేషన్.
4. బుఱ్ఱా శివరామకృష్ణ శర్మ 626.11.87 - పర్సనల్ కమ్యూనికేషన్

హరికథలో భావకవిత్వ ప్రవేశం కంటే జానపద సాహిత్య వినియోగానికే ఎక్కువ అవకాశాలు ఉంటాయి. కనుక జానపద సాహిత్యాన్ని వినియోగించడం సమంజసమేనని శ్రీ బుఱ్ఱావారి అభిప్రాయము.

ఇదే విషయంలో బహుముఖ ప్రజ్ఞాశాలి, అటు తమిళ రాష్ట్రంలోను, ఇటు ఆంధ్రదేశంలోనూ సుప్రసిద్ధ కథకులుగా గుర్తింపబడి ప్రస్తుతం తిరుపతి శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాలలో హరికథాచార్యులుగా పనిచేస్తున్న శ్రీ సంగం పట్టాభి భాగవతార్ తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ, "హరికథలో భాష ప్రవాహంలా ఉండవలెను. ఏకపాత్రాశ్రితమైన హరికథలో బహుపాత్రాభినయాలు ప్రదర్శించాలి. కనుక సామాజికులకు విసుగు జనించనీయక, కథలోని పాత్రలకు ఔచితీ భంగం కలుగకుండా అక్కడక్కడా సందర్భాన్ననుసరించి భావకవిత్వమూ, జానపద సాహిత్యమూ ఉపయోగించడం ఎంతైనా అవసరం. అట్టి వైవిధ్యం చూపించ గలిగిన నాడే హరికథ రసిక జనమనోరంజనమై భాసిల్లుతుంది."[1]

కథకుడు పండిత పామర జనరంజకంగా తన కథను జయప్రదం గావించాలంటే అతడు ముందు మంచి వక్త అయ్యుండాలనియు, అటు పిమ్మట అన్ని రకాల ప్రజలను ఆకట్టుకొను విధంగా ఛందోబద్ధమైన కవిత్వంతోబాటు భావకవిత్వం జానపద సాహిత్యం కూడా వినియోగించాలనియు చెప్పిన శ్రీ సంగంవారి భావం ఇక్కడ స్పష్టమౌతుంది.

ఈ సందర్భంలోనే పెద్దలు శ్రీ ఆదిభట్ల నారాయణ దాసుగారి ప్రియశిష్యులు, సంగీత సాహిత్యాల్లో నిష్ణాతులు, సుప్రసిద్ధ హరికథకులునైన హరికథా సార్వభౌమ శ్రీ పెమ్మరాజు రాజగోపాలరావు భాగవతార్ కూడా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ "హరికథలో భావకవిత్వం అంతగా ప్రాధాన్యతను వహించక పోవచ్చును. కాని ఛందోబద్ధమైన కవిత్వం చాలా అవసరం. సభ పండిత సభగా గుర్తింపబడినపుడు తనను తాను మరచిన హరికథకుడు తన పాండిత్యాన్ని తనువు మరిచి ప్రకటించి, పండిత ప్రశంసకు పాత్రుడౌతాడు. అలాగే సభ పామరజనులతోనే నిండినదని భావించినపుడు తన ఉనికికి భంగం కలుగకుండా, తన స్థాయిని దిగజారనీయక, కథలోని పాత్రల యొక్క ఔచిత్యానికి భంగం కలుగ కుండా జానపద సాహిత్యాన్ని ఎంతో ఉపయోగించ గలిగితే అట్టి సభలో అంతగానూ రాణిస్తాడు, హరికథకుడు" అని చెప్పారు.

---

1. ప్రశ్నావళి - శ్రీ సంగం పట్టాభి భాగవతార్ - పర్సనల్ కమ్యూనికేషన్

పైన పేర్కొనబడిన అభిప్రాయాలను పరిశీలిస్తే హరికథలో ఛందోబద్ధమైన పద్య కవిత్వంతోబాటు గేయ, జానపద సాహిత్యాలను వాడుకున్నప్పుడు ఆ హరికథ అన్ని రకాల హంగులూ కలిగి పండిత పామర జనరంజకమై శోభిల్లుతుందని చెప్పడం సమంజసం. ఈ సందర్భంలో "హరికథ పండితుల కొఱకు మాత్రమే కాదు పామరులకు కూడా బోధపడేలా ఉండాలి" అని చెప్పిన శ్రీ నారాయణ దాసుగారి పలుకులు అక్షరాలా నిజమనిపిస్తుంది.

కథకుడు సంగీత సాహిత్యాల్లో ఎంతగా పారంముట్టినా వాటిని సమపాళ్లలో సభానురంజకంగా హరికథలో ఉపయోగించిన నాడే ఆ కథ రక్తి కడుతుంది. అప్పుడే ఆబాలగోపాలం ఆ హరికథా సుధా రసాన్ని గ్రోలి పరవశించి పోతారు.

శ్రీ నారాయణ దాసుగారి సాహితీ విధానాన్ని పేర్కొంటూ ఒక సందర్భంలో శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసుగారు, "శ్రీ నారాయణ దాసుగారి శైలి కథా సందర్భమున కన్నట్టు పాత్రలకు ప్రాణ ప్రతిష్ఠ చేసి, సభాసదుల సన్నిధిలో సాక్షాత్కరింప జేస్తుంది. వారి కవిత్వం వైదర్భీరీతి. సుగమంగా ప్రవహించేదై పండిత పామర రంజకంగా ఉంటుంది."[1] అనిపేర్కొన్నారు. ఏ కథ అయినా పండిత పామరులను సమంగా ఆకర్షించగలిగిన నాడే అది రాణిస్తుంది.

ఇలా తరచుకుంటూ పోతే రాముడు జటాయువును గౌరవించెను. కోతిని కులదేవత వలెను, గుహుడు, శబరి వంటి ఆటవికుల నాదరించెను. కనుక మనం కూడా రామరాజ్యంలో వలె సంతోష సంరంభాలతో జీవన యాత్ర సాగించాలంటే రాముని వంటి సహనం మనకూ కావాలి. అని సంఘానికి ఒక విధమైన సందేశాన్ని యిస్తాడు కథకుడు. ఆ రామాయణంలోని పాత్రల ద్వారా సామాజికుల్లో నైతిక విలువలను, పెంచి తద్వారా సామాజిక ప్రయోజనాన్ని హరికథకుడు సాధించగలుగుతున్నాడు.

ఇక భారత గాథల్లో ధర్మరాజు అజాతశత్రుత్వం, పాండవుల పతివిధేయతలు, మున్నగు వాటి ద్వారా ప్రజల్లో ఉన్నతమైన విలువలను పెంపొందిస్తాడు. ధర్మరాజు కుక్కను కూడా స్వర్గానికి రానివ్వాలని అన్నాడు. కనుక మనం కూడా సాటివారిని ప్రేమించి, సంఘాన్ని స్వర్గంగా మార్చుకోవాలన్న తలంపు విన్నవారికి కలిగిన నాడు కథకుడు తన హరికథ ద్వారా సామాజిక స్పృహను కలిగించాడనేది స్పష్టం అవుతుంది.

---

1. హరికథా పరిణామం - రేడియో ప్రసంగం - ఏప్రిల్, 26 1965

సంగీతంతో హరికథకుగల సంబంధం

"వ్యాసో నైగమ చర్యయా మృదుగిరా వాల్మీక జన్మా మునిః
వైరాగ్యే శుక ఏవ భక్తి విషయే ప్రహ్లాద ఏవ స్వయం
బ్రహ్మా నారద ఏవచా ప్రతిమయోః సాహిత్య సంగీతయోః
యో రామామృతపాన నిర్జిత శివస్తం త్యాగరాజం భజే"

ఎవరు వేదచర్య చేయుటచేత వ్యాసులో, మృదువుగా పలుకుటచేత వాల్మీకియో, వైరాగ్యమునందు శుకమహర్షియో, భక్తి విషయమున స్వయం ప్రహ్లాదుడో, సాటిలేని సాహిత్య సంగీత జ్ఞానము బట్టి బ్రహ్మనారదులో రామనామామృత పానము చేయుట చేత శివుని సైతము నిర్జితుని చేసినాడో అట్టి త్యాగరాజును భజింతును."[1]

పరమ భక్తాగ్రేసరుడగు త్యాగరాజస్వామిని గూర్చి వెలువరించిన అమృతోక్తులు పైనుదహరింపబడిన శ్లోకం. సంగీతం, సాహిత్యం, భక్తి ఈ మూడింటిలోను నిష్ణాతుడై రామనామామృత పానమొనర్చి తరించిన వాడు శ్రీ త్యాగరాజు.

'అహిత మధురం' గా అనేకులచే ప్రస్తుతింపబడిన వాక్యస్వరూపమైన సంగీతం దేశ కాల పరిధుల అతిక్రమించి నిత్యనూతనంగా తేజస్వరూపమై అజరామరంగా ఉంటున్నది నిర్వివాదాంశం.

ఒక వ్యక్తి జీవిత పరమార్థాన్ని గ్రహించి, తన లక్ష్యాన్ని చేరుకోవడానికి మార్గాలు అనంతం. అలాంటి మార్గాంలో సంగీతంతో భక్తిని చేర్చి భగవన్నామస్మరణ చేయడం ద్వారా తరించిన దివ్యపురుషులు ఎందరో. భక్తిసహితమైన సంగీతం న్యాయాన్యాయ విచక్షణ కలిగిస్తుందని నమ్మినవారూ అనేకులున్నారు. ఇదే విషయాన్ని శ్రీ త్యాగరాజ స్వామి ఒక కీర్తనలో కూడా స్పష్టపరిచారు.

"భృంగి శివుడు, హనుమంతుడు, అగస్త్యుడు, మతంగుడు భక్తి సంగీతం వల్ల పునీతులయ్యారు. భక్తి సహితమైన సంగీతం న్యాయాన్యాయ విచక్షణా జ్ఞానాన్ని కలిగిస్తుంది. ఆత్మ తత్త్వం తెలియపరుస్తుంది. కామక్రోధాదుల వంటి శత్రువులను జయించే సాధన మార్గాన్ని నిర్దేశిస్తుంది. భక్తిలేని సంగీతం దుర్మార్గం. కాబట్టి [illegible] వ్యవహరించు ఓ మనసా!"[2] అని తమను తానే శ్రీ త్యాగరాజ స్వామి

1. [illegible] - [illegible] 1987 పుట - 8 [illegible] వెంకటరమణ భాగవతార్
2. త్యాగరాజ [illegible] కీర్తన ధన్యాసిరాగం - సంగీత జ్ఞానం

హెచ్చరించుకున్నారు. కనుక భగవంతుని చేరడానికి సంగీతం ఒక మార్గం కాగా భక్తితో కూడిన సంగీతం భగవన్మార్గాన్ని మరింత సుగమం చేస్తుందని చెప్పడానికి గతించిన కాలం నుండి ఎన్నో ఉదాహరణలు మనకు లభిస్తాయి.

"శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణిః" అను ప్రమాణంచే మానవులనే కాక శిశు పశుపక్ష్యాదులను పైతం ఆనంద సాగరంలో ఓలలాడించగల మహత్తర శక్తి ఒక్క సంగీతానికుందని చెప్పడం అతిశయం కాదు. కనుకనే ఈ సంగీత రసాస్వాదన చేత కొందరు ఈ ప్రపంచాన్నే మరచి అమందానంద కందళిత హృదయారవిందులై సంగీతామృత సరస్సులలో ఓలలాడడం జరుగుతుంది. ఉత్తమ సంస్కార విశిష్టులైన కొందరికి ఈ సంగీత కళోపాసన యోగ సాధనంగా పరిణమించి, తరణోపాయాన్ని చూపించడం కూడా జరిగింది. భక్తితో సంగీతాన్ని ఆలపించి, సంగీత లోకాన్ని పాలించి, లాలించి, స్వర రాగ సుమహారాలతో సంగీత భారతిని సేవించి, అలరించిన మహానుభావులెందరో మనకుదాహరణలై మిగిలారు. మానవ హృదయాన్ని స్పృశించి, బుద్ధి సునిశితం చేసి, జీవితమున సంస్కృతిని విలువరింప జాలిన లలిత కళలలో సంగీతానికొక విశిష్ట స్థానమున్నది. భాషల ఎల్లలన్నింటిని దాటి, ఒక విలక్షణమైన భావ శబలతను సంతరించు కున్నది సంగీతం.

ఈ విధంగా మానవుని మానసికారోగ్యానికి కారణమైన సంగీతం అనేక మంది పండిత ప్రకాండులచేత ప్రశంసింపబడింది. మానవునికి బుద్ధి వికాసాన్ని, జ్ఞానాన్ని అందించేవి కళలని పేర్కొంటూ శ్రీ యల్లాప్రగడ వేంకట నారాయణ శర్మగారు, "సంగీత శాస్త్రమనునది తక్కిన వాటన్నిటికంటెను సర్వసంపూర్ణమైనదిగా అంగీకరింపబడియుండినది. ఇతరములగునట్టి శాస్త్రములన్నియు మానవుని యొక్క బుద్ధిని వికసింప జేయుచున్నవి. సంగీత నృత్యములనునవి మానవుని యొక్క మానసిక ఆనందమును చేకూర్చుచున్నవి. ఇవి రెండును మానవునికి ఆత్మానందమును కలుగజేసి, భక్తి ప్రపత్తులను, ఆధ్యాత్మిక జ్ఞానాభివృద్ధిని పొందజేసి, మానవుని భగవంతుని లోనికి తిరిగి పొందించి ముక్తిని కలుగజేయుచున్నవి."[1] అని జీవన్ముక్తికి సంగీతం ప్రబల సాధనంగా వారు పేర్కొన్నారు.

సృష్టి చైతన్యంతో పెనవేసుకొని, కాలగమనంతో కలిసిపోయి, గంభీరంగా అనంతంగా, విస్తృతమై సాగేది సంగీతం. సంస్కృతమైన ఒక కళాప్రపష్ట ఆత్మ నుండిజాలువారి, వేరొక సహృదయుడైన శ్రోతవలన అనుభవింపబడి, అందరి

1. యల్లాప్రగడ వెంకట నారాయణ శర్మ–నాట్యకళ – భారతీయ సంగీత నృత్య కళలు –పు.

[illegible] భావ కల్పిత ద్వారా రసానందాన్ని పొందజేస్తుంది సంగీతం. జీవితాంతర్నిహిత మైక్య కళాభావ సముద్దీపనమే భావుకుడగు సంగీత సాహిత్య కళావేత్త యొక్క పరమ లక్ష్యం.

"సృష్టికి పూర్వం చైతన్యరహితమై, అంధకారబంధురమై యున్న ప్రకృతి నుండి [illegible] కాలవాహిని కికురింపు వలన ఉద్భూతములైన భూతముల ప్రేరణ వలన [illegible] క్రమంగా చైతన్యము, నాదము, వర్ణము, రూపము సంతరించుకొన్న [illegible] భావ, రాగ, తాళ, నిలిపితమై సంగీతమైనదని ప్రాజ్ఞుల అభిప్రాయం."1

[illegible] మా సంగీతం మానవుని హృదయపు లోతుల్లోనికి శీఘ్రంగా [illegible] వెళ్లి, అతని అంతరాంతరాలలో నిద్రాణమై యున్న ఆనంద రసాన్ని [illegible] దివ్యానుభూతికి తెస్తుంది ఈ రకమైన సంగీత రసానుభూతిని పొందిన [illegible] తనలో [illegible] మాటే అహంకారాన్ని పూర్తిగా త్యజిస్తాడు. అతనిలో [illegible] ప్రేమ భావం వెల్లుబికి విశ్వవ్యాప్తమై, అనంతమై, ఆత్మకల్యాణంతో [illegible] లోకకల్యాణానికి కూడా ఆలంబనగా నిలిపిల్లుతుందని చెప్పడం అత్యుక్తి కాదు.

ఈ సంగీత కళ ఈనాటిది కాదని చెప్పడానికి ఉదాహరణగా "సంగీతమును [illegible] చేసికొని ధన్యజీవులైన వారిలో ప్రథములు నారదుడు, తుంబురుడు, [illegible], రావణుడు మున్నగువారు. ద్వాపరంలో భగవానుడే స్వయంగా [illegible] ద్రష్టా, స్రష్టా అధ్యాపకుడుగా, సంగీత కళాప్రాశస్త్యాన్ని నిరూపించాడు."2 [illegible] వాక్యాలను మనం గమనించవచ్చు.

[illegible] సంగీత కళాస్రవంతి అనాదిగా తనలో వినూత్న సంప్రదాయాలను [illegible] ఆకళింపు చేసికుంటూ, సర్వాంగ సుందరంగా ప్రవహిస్తోంది. [illegible] కళాప్రపంచం వృక్షవాత్మక కళ అందాల్ని తనలో ఆకళించుకుంటూ వాటిచే కూర్చబడిన సుగంధయుత పుష్పహారాన్ని తన కంఠ సీమలో [illegible] సంగీత కళాధిదేవత నిత్యనూతనంగా ప్రకాశిస్తుంది. కర్ణాటక సంగీత సంప్రదాయం మొత్తంగా భక్తి, ఆధ్యాత్మిక తత్త్వాలమీద ఆధారపడి ఉంది. ఇది మహోదాత్తమైంది. వేదాంతమూ, భక్తి శృంగారమూ, దీనిలో అవినాభావంగా [illegible] ఉన్నాయి. సంగీతం మనకు ప్రసాదించేది క్షణికానందాన్ని కాదు. శాశ్వతమైన అలౌకికానందాన్ని. ఇది భోగలాలసతకు వస్తువు కావు. సన్మార్గయుతభక్తి

---

1. [illegible] – సంపాదకీయం – 1963 – అక్టోబరు, 2. సంపాదకీయం – 1964 అక్టోబరు

తన్మయత్వాలను కలిగిస్తుంది. కనుకనే సంగీతానికి గల శక్తి కళలలో మరొక దానికి లేదని విజ్ఞులు విన్నవించారు. సంగీతంతో సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు.

ఇదే విషయాన్ని సంగీత స్వభావము అను శీర్షిక క్రింద 'వసంత' గారు అతివిపులంగా చక్కని ఆధారాలతో మనకందించారు.

"Music hath charms to soothe a savage breast
To Soften rocks or bend a knowtted oak"

అని కాంగ్రెవ్ (Congreve) అను కవి "The Mourning birde" (Con) లో వ్రాశాడు. అంతేగాక షేక్స్పియర్ తన నాటకంలో ఇలా వర్ణించాడు.

"Orphons with his lute made trees
And the mountain tops that freeze,
Bow themselves when he did sing;
To his music plants and flowers.
Ever sprung as sun and showers;
There had made a lasting spring"

దీనిని బట్టి ప్రకృతి గానములకు గల సన్నిహిత సంబంధము వ్యక్తమౌతున్నది. రాగ లయ, భావ, రక్తి, భక్తియుతమైన గానము ప్రకృతిని నయితము చలింప చేసినది. అరటిపండ్లను వృద్ధి పొందించినది.

(Musically treated Bananas at Kuttlam Tanjore Dt., Reported on December 24, 1962) భైరవి రాగాలాపనమున తీవ్ర జ్వరము నివారణమైనట్లును, మార్క్రోన్ రాగమున సంతోషము కలిగినట్లును, జమ్మూ నుండి ఆయుర్వేద కళాశాల ప్రధానాచార్యులు 8.9.1962 తేదీన ప్రకటించినారు. చారుకేశి గానమున వరిపంట అధికమైనట్లు శ్రీ కుంభకోణం రాజమాణిక్యం పిళ్లైగారు వీరి పరిశోధన ఫలితములను ప్రకటించారు. పక్షుల కూతలలో, జంతువుల అరుపులలో సప్తస్వర ధ్వనులు తాము వినినట్లు శ్రీ ఓంకార నాథ్, ఠాకూర్, ఆచార్య కెనడె, శరగోవ్ గారలు గత సంవత్సరము మద్రాసు మ్యూజిక్ అకాడమీ విద్వద్గోష్ఠిలో ధ్రువపరిచారు." [1] అని అతివివరంగా సంగీతం యొక్క అధికృత అనేక ఉదాహరణలు, ఆధారాలతో సహా అందించబడి, దాని ఔన్నత్యం చాట బడింది.

పై వానిని పరిశీలించినచో ప్రకృతికి, గానానికి ఎంతో సన్నిహితత్వము కలదని చెప్పడం నిర్వివాదాంశం. ఇదే విషయాన్ని శ్రీ రాధాకృష్ణ పండితుని మాటల్లో చెప్పాలంటే, "ఎచ్చట సుస్వర గానము లోపించునో, అచ్చట దేహము, మనసు

1. "వసంతగారు" - 'సంగీత స్వభావము' - నా.క. 1964 ఏప్రిల్ పుట 4

ఆత్మలో స్పందనముండదు. ఎచ్చట సంస్కృతి, ఆధ్యాత్మికతలు మృగ్యమో అచ్చట నాగరికత మనజాలదు." ఒక్కమాటలో చెప్పాలంటే నియమబద్ధమై నిర్మలమై నిశ్చలమై, భక్తియుతమైన గాంధర్వ గానం లోకకల్యాణాన్ని చేకూరుస్తుంది.

సంగీత ప్రభావం మానవుల మీదే కాకుండ జంతువుల మీద, చివరకు చెట్లమీద మొక్కలమీద కూడా ఉంటుందని శాస్త్రజ్ఞులు ఋజువు చేశారు. ఒక్కోరకపు సంగీతానికి ఆవులు మొదలగు జంతువులు ఎక్కువ పాలిస్తాయని, పంటలు ఎక్కువగా పండుతాయని అనేక పరిశోధనలు వెల్లడి చేశాయి. సంగీతమనేది ధ్వనిజనితం. ధ్వని అనేది ప్రకృతి సిద్ధం కాబట్టి దాని ప్రభావం హెచ్చుగానో, తగ్గుగానో అనేక జీవరాసుల మీద ఉండడం సహజమే.

గానమనేది రాళ్లను కరిగించడం, మోళ్లను చిగురింపజేయడం అనే విషయాలను అట్లుంచినప్పటికీ, ప్రత్యక్షంలో మన మనసులను ఉద్రూతలూగిస్తుంది. ఎట్టి పాషాణము వంటి హృదయమైనను కమ్మని గానం వింటే పులకించి ద్రవించక తప్పదు. ఎట్టివారినైనా సహృదయులుగా చేయగలశక్తి సంగీతానికున్నది. అట్టి సంగీతానికి చక్కని సాహిత్యం తోడైతే చెఱకునకు పండుపండినట్లే భావించవచ్చును. సంగీతంలో సాహిత్యాన్ని జోడించడంలో గల తాత్పర్యాన్ని తరతరాలకు మరువరాదు. గానకళ సాహిత్యంతో కలిసి సంఘంలో ఎట్టి పరిణామాన్నైనా సాధిస్తుంది. నైతిక విలువల్ని సమాజంలో తీర్చిదిద్దుతుంది. ఎంతటి కఠిన శాసనాలు కూడా దీనితో సమానము కాలేవు. మానసిక పరిణామం వల్లగాని వ్యక్తి కార్యోన్ముఖుడు కాలేడు. అట్టి మానసిక పరివర్తన సంగీతం వల్ల తప్పక సిద్ధిస్తుంది.

కళ అనేది నిత్య చైతన్యవంతము. ఎదుగూ బొదుగూ లేకుండా ఒకేమాదిరిగా అది నిలిచి ఉండదు. ఈ నిజమైన చైతన్యంతో అలరారుతూ, ఎప్పటికప్పుడు మారుతూ తన రీతులను తనలో ఇముడ్చుకుంటూ, నిత్య పరిపుష్టిని పొందినపుడే ఏ కళయినా రాణిస్తుంది. అలా కాని ఎడల కొంత కాలమునకది నశించిపోయే ప్రమాదముంది. దేశకాల పరిస్థితులు కళలపై తప్పక తమ ప్రభావాన్ని చూపిస్తాయి. వాటిని తనలో ఇముడ్చుకొని మానవుని హృదయపు లోతులను స్పృశించ గలిగినదే నిజమైన కళనిపించుకుంటుంది.

అట్టి విశిష్టమైన సంపత్తి కలిగిన ఈ సంగీతానికి ఆధ్యాత్మిక కళాసంపదగా విజ్ఞులచే పేర్కొనబడిన హరికథా ప్రక్రియలో ఎట్టి స్థానమున్నదో పరిశీలిద్దాం.

హరికథ తౌర్యత్రిక సమ్మేళనము. అనగా నృత్యగానవాద్యాల

ముఖ్యముగా సంగీత సాహిత్య సమ్మేళనం. హరికథకుడు తన కథలోని సన్నివేశాలను శ్రోతల హృదయాలకు హత్తుకొనేలా చెప్పడానికి ఈ సంగీతం ఒక మహత్తర సాధనం. శృంగార, భీభత్స, కరుణ, హాస్యరసాలను కథకుడు కేవలం తన సంగీతం ద్వారా శ్రోతల మనసుకు సూటిగా నాటుకొనేలా చేయగలడు. కథకుడు తాను హరికథ ద్వారా సాధించదల్చుకున్న ప్రయోజనంలో సగ భాగాన్ని సంగీతం ద్వారానే సాధించగలడని చెప్పడంలో ఎంతైనా వాస్తవముంది. పాలుత్రాగే అమాయకపు పాప, గడ్డి తినే పశువు, గాలిమేసి విషం గ్రక్కే పాము కూడా సంగీత సుధాశక్తికి లొంగిపోవడం అందరికీ తెలిసిన నగ్న సత్యం. సంగీత మాధురి సర్వజన మనోరంజకము, దేహారోగ్య దాయకము. అది నవీన శాస్త్రజ్ఞుల అనుభవ నిర్ణయ సిద్ధాంతం. మానసిక రుగ్మతలకిది మత్తు మందు.

"శైలి ఏదైనా శ్రుతిపక్వంగా, లయబద్ధంగా, రాగభావయుతంగా మనసునకు ఆహ్లాదంగా ఉండేదే సంగీతం."[1] అని చెప్పిన శ్రీ నూలిక చిన సత్యనారాయణగారి పలుకులు సంగీతం యొక్క వైశిష్ట్యాన్ని స్పష్టం చేస్తున్నాయి.

హరికథా ప్రక్రియ యందు సంగీతమొక సహాయాంగం. ఇది కథకు తుష్టి పుష్టులనందించుబలవత్తర సహకారి. జనరంజకత్వగుణ సంపన్నమైనది. కథాప్రవచన సామర్థ్యమెంత ఉన్ననూ కంఠమాధుర్యయుక్తమగు గానము లేకున్న ఎడల కథాగాన శబ్దమునకే తలవంపు. సంగీతం విషయంలో ఒక్కొక్క కథకుని గానం మధురంగానూ, ఆకర్షణీయంగానూ ఉంటుంది. మరొక విద్వాంసుని గానం మందంగానూ, ఉదాత్తంగానూ కనబడుతుంది. మరియొక కళాకారుని శైలి గమక ప్రధానంగా ఉంటూ సందర్భాన్ననుసరించి సభను గుర్తించి, భావానికి, రాగస్వరూపానికి ప్రాధాన్యం ఈయబడుతుంది. వేరొక విద్వాంసుని ప్రతిభా విశేషాలు లయవిన్యాసంలో కనిపిస్తుంది. ఏది ఏమైనా వశీకరణైక సాధనమైన సరస సంగీతం జనమనః కుహరాల్ని నిండి, అనిర్వచనీయ ఆనందానుభూతిని కలిగిస్తుంది. హరికథా శ్రవణ కుతూహలాన్ని రేకెత్తిస్తుంది. సర్వేశ్వరాంకితమైన సంగీతం పరమార్థదాయి. నిరంతరహరికథా గానలోలుడగు నారదుడు అఖండ సంగీత తపస్వి. రామదాసు, త్యాగరాజాదులు తమ అమరగాన సుధను భగవద్గుణ గానమున కంకితమొనర్చి, మోక్ష పథాధిరోహణ మొనర్చిరనుట నిత్య సత్యం.

---

1. నూకల చిన సత్యనారాయణగారు "కర్ణాటక సంగీతంలోని సంప్రదాయం" శైలి - వ్యాఖ్యానం - 1964 పే - పు : 46

సంగీతం వలన కలిగే సుఖం కేవలం విషయానందంకాదని, సంగీతమొక బ్రహ్మానంద సంధాయి అని మీరా, కబీరు మున్నగు వారి జీవితాలు మనకు సాక్ష్యమిస్తున్నాయి. సంగీతం యొక్క విశిష్టత అట్టిది కనుకనే, "రహిపుట్ట జంత్రగాత్రముల రాల్ గరిగించు విమల గాంధర్వంబు విద్య మాకు" [1] అని ఆంధ్ర కవితా పితామహుడు శ్రీ అల్లసాని పెద్దన వరూధిని చేత సంగీతాన్ని గూర్చి అత్యున్నతంగా చెప్పించాడు.

సరస దివ్య గానమునకు పాషాణములు ద్రవించు శక్తి, ఎండిన మ్రోడుల కిసలయింపజేయు సామర్థ్యమున్నట్లు పురాణ కథా సారోక్తి. సామవేద సారమగు సంగీతం మధురాహారమనుట నిస్సంశయాంశము. ఈ సందర్భంలో సంగీతం యొక్క ప్రభావం "ఇట్టి" దని పూర్వాచార్యులచే చెప్పబడిన శ్లోకం ఇక్కడ ప్రస్తావించడం సమంజసం.

శ్లో॥ గీత గానేన యోగస్స్యాత్ యోగాదేవ శివైక్యతా
గీతజ్ఞోయది యోగానా నయాతి పరమేశ్వరం" [2]

ఇంతటి విశిష్ట గుణ సంపత్తి కలిగిన సంగీత వినియోగం హరికథలో తగు మాత్రంగానే కనిపిస్తుంది. లయబద్ధమైన కీర్తన గానమందుగాని, తెలుగు జాతీయస్వరమైన పద్యము పాడునపుడు గాని హరికథ యందు సంగీతం గానవర్ధకము చేరువగా పోక, కథాప్రవచనము దూరం కానీక, ప్రస్తుత నాటక సంగీతానుకరణముకాక సభ్యసంతతి ఆనందాధిక్యతరాయం కలుగనీక ఉపయుక్తమగుట యుక్తము. లోకంలో పాకమునందు ఉప్పులేనిదే రుచిపుట్టదు. రుచియని పాకమంతటను ఉప్పులోపింపనచో నోటబెట్టుయోగమే ఉండదు. అదేవిధంగా సంగీత మెంత మాధుర్యపూర్ణమైనను హరికథాగాన ప్రధానాశయ భంగకారి కారాదు. అసలు సంగీతమే లేనిచో పురాణ ప్రవచనమగును, సంగీత మెక్కువైనచో గానసభగామారు ప్రమాదమున్నది.

మనశ్శరీరములు పరవశత్వ వశ పొందగలిగేరసానుభూతిని కలిగించే శక్తి సంగీతానికుందని చెప్పడం అందరూ అంగీకరించిన విషయం. అలాంటి వశీకరణ శక్తి కలిగిన సంగీతంలో సాహిత్యం పొందు పరచి రాగభావాన్ని, సాహిత్య భావాన్ని

---

1. మను చరిత్ర - పెద్దన
2. ఆధ్యాత్మికోపన్యాసం - మాతాజీ - గోష్పాదక్షేత్రం - కొవ్వూరు.

పోషిస్తూ దానికి భక్తి రసాన్ని రంగరించి, తనలోని కళాప్రవంతిని మహాభక్తి ప్రవాహంగా సౌందర్య సమన్వితంగా, భావగర్భితంగా, రసపూరితంగా, వెలుగొందింప జేస్తూ ప్రాపంచకములైన కోర్కెలనన్నింటినీ త్యజించి, పరమ పావనుడుగను, విశ్వజీవనుల యందలి ఆనందాంశయే తన నిజస్వరూపమని నిరూపించుకున్న పరమాత్మను తాను చెప్పే కథలో ఒక పాత్రగానో లేక కథను నడిపే సూత్రధారుడుగానో తాను భావించి ఇతరులచే భావింపజేసి తరించే కథకుడు నిజంగా ధన్యుడు.

కనుక భక్తి సాహిత్యాలతోబాటు సంగీతాన్ని కూడా పటిష్ఠబృంద చిత్తరంజనమున కవసరమగు ముఖ్యాంగంగా భావించి, అర్థమైన విధానంలో దానిని వినియోగించి కథను నడిపించినవాడు విబుధజన ప్రశంసార్హుడై నిజమైన సామాజిక ప్రయోజనాన్ని పొందగులుగుతాడు.

సంగీతాన్ని హరికథలో శ్రీ నారాయణదాసుగారు ఏ విధంగా పొందుపరిచారో పేర్కొంటూ శ్రీ దీక్షిత దాసుగారు, "చక్కని కర్ణాటక సంగీత సంప్రదాయం స్ఫురించేటట్లు శ్రీ దాసుగారు వ్రాసిన కీర్తనలు వివిధ తాళగతులతో వినిపిల్లుతూ, జీవద్భాషతో, రసానుగుణ రాగ నిర్ణయంతో శ్రోతలకు హృదయాహ్లాదం కలిగిస్తాయి."[1] అని ప్రస్తుతించారు. కనుక హరికథలో సంగీతానికి తగుమాత్రపు స్థానమిచ్చి కథా విధానము, సాహిత్యపు విలువలు పడిపోకుండా, తరిగిపోకుండా శ్రీ దీక్షితదాసుగారి మాటల్లో "జీవద్భాషతో రసానుగుణ రాగనిర్ణయంతో శ్రోతలకు హృదయానందాన్ని కలిగించాలి."

హరికథకుడు ప్రతిపదానికీ రాగాలాపన చేస్తూ, పద్యం చదవడం పనిగా పెట్టుకుంటూ పల్లవి పాడినంత హంగామా చేసి, కీర్తన సాహిత్యాన్ని కేకకేకలుగా విరిచి అర్థతాత్పర్యాలు కందకుండా ఆమడదూరాన విసిరి పారేయడం అనర్థదాయకం, అభాసం అని గ్రహించుకోవాలి. అరటిపండు వలిచి చేతికందించినట్లు అందరికి సుబోధకంగా పద్యం చదివి, చివరన కాస్త రాగం కమ్మగా పాడితే సరిపోతుంది. అలా చదివిన నాడు ప్రస్ఫుటంగా పద్యంలోని ప్రత్యక్షరం సాక్షరమూర్తియై సాక్షాత్కరించి భావవిక్షేపాన్ని భావుక హృదయాలకు పంచిపెడుతుంది.

ఇక కీర్తన విషయంలో కూడా సాహితీ రసానుభూతి సభాస్తులకు అవలీలగా అలవడేటట్లు సంగతుల కోసం సతమతం కాకుండా సాఫీగా స్వచ్ఛ్వుతి, లయిబద్ధంగా

1. హరికథా పరిణామం - రేడియో ప్రసంగం - పెద్దింటి సూర్యనారాయణ దీక్షితులు ఏప్రిల్ 28, 1985 రాత్రి గం. 9.30

పాడితే [illegible] కీర్తన సహజ సౌష్టవంతో సంతోషం కలిగిస్తుంది. సామాజికులంచే [illegible]ంచుకుంటుంది. హరికథా విధానం గాన ప్రధానమా, ఉపన్యాస ప్రధానమా అన్న ప్రశ్న ఉదయించినప్పుడు ఒక్క వంతు మాత్రమే గానానికి ప్రాధాన్యమునీయాలి. మిగిలిన భాగమంతా ప్రవచనరూపంగా సాగితేనే అది 'హరికథ' అనిపించుకుంటుంది. లేకుంటే హరిగానమౌతుంది తప్ప అది హరికథగా గుర్తింపబడడానికి అవకాశం లేదు.

"భక్తి భావములు సులభముగా చెప్పుటకు సంకీర్తనము అక్కరకు వచ్చుటచే [illegible] ప్రజలకు రాగకళాభిమానము హెచ్చెను. రాగములట్లంతకంతకు మెరుగులుదిద్దబడి తీర్పబడుటయు కందుము"[1] అని సంగీతము భక్తితో కూడుట వలన ఎంతటి ఉన్నత స్థానాన్ని పొందియున్నదో వివరింపబడింది.

హరినామగానమొనర్చు హరికథ భక్తి ప్రధానమైంది. అట్టి భక్తి సంగీత సహకారంతో సామాజికుల శ్రవణేంద్రియముల ద్వారా మనః కుహరములలోనికి ప్రవేశించి, వారిలోని జన్మాంతర సంస్కారాన్ని వెలికితీసి, జన్మ రాహిత్య కుతూహలాన్ని కలిగించి, సద్వర్తనులుగా మార్చి ముక్తి మార్గాన్ని అన్వేషించు అవసరాన్ని కలిగిస్తుంది ఈ ఉదాత్తమైన హరికథా ప్రక్రియ.

సంగీతానికి భగవంతుని అలరించే శక్తి ఉంది. కనుకనే గతకాలంలోని ఏ భక్తుని చరిత్రను మనం పరిశీలించి చూచినా వారు భక్తికి సంగీతాన్ని జోడించి తమ సహజ సంస్కారంతో, ప్రాక్తన జన్మసుకృతంతో భగవంతుని చేరగలిగారు. ఈ విషయాన్నే సమర్థిస్తూ "తాళ్ళపాకవారి సంకీర్తన పద్ధతి తమ ఆంతరంగికానుభవములను, రోమ-హర్షణమందుచూ అనుభవించిన భక్తిభావములను, భగవద్గుణానుసంధానమును వ్యక్తపరచుచున్నవి, భగవంతుని కీర్తించుటకవి అనువగుచుండుటచే రామదాసాదులు వీని అనుసరించి అట్లు పాడుచుండుట తెలియగలము"[2] అని చెప్పిన వింజమూరి వారి పలుకులు కూడా భక్తికి సంగీతం చాలా అవసరమని నిరూపించుచున్నవి.

ధ్యాయన్ కృతే యజన్ యజ్ఞైస్త్రేతాయాం ద్వాపరేర్చయన్
యదాప్నోతి తదాప్నోతి కలౌ సంకీర్త్య కేశవం"

అని చెప్పబడినట్లు ఈ కలియుగ ధర్మాన్ని అనుసరించి, కేశవకీర్తనము యొక్క వైశిష్ట్యాన్ని గుర్తించి భగవంతుని తమ భక్తి సంగీతంచే అలరిస్తూ, ఆనందింపచేసే

1 ఆంధ్రులు - సంకీర్తనము శ్రీ వింజమూరి వరాహ నరసింహాచార్యులు, ఆంధ్ర పత్రిక ఉగాది సంచిక - 1945 పు -45

2 [illegible]

వారందరూ మహనీయమూర్తులే. హరికథలోని కీర్తనలు భావము, రాగము, తాళముం చేరికతో ఉండును. గనుక ప్రతివారికీ సులభగ్రాహ్యములై సభ్యసమాజానికి రసానందాన్ని కలిగించడానికి అవకాశం ఎక్కువ.

భగవధనురక్తికి సంగీతం ప్రబల సాధనమని చెప్పడానికి "శిక్షాస్మృతులలో కొందరు దేవతల నారాధించేటప్పుడు గృహస్థు పురోహితుడితోను, భార్యతోను కలిసి కొన్ని గేయాలు పాడవలెననియు, కొన్ని నాట్యాలు చేయవలెననియు నియమాలు కనిపిస్తున్నవి. గృహస్థు, పురోహితుడూ పాడుతుండగా యజమానురాలు వీణాతంత్రులు మేళవిస్తూ శృతికలుపవలెనట"[1] అని చెప్పిన శ్రీ వావిలాల వారి పలుకులు ప్రబల సాక్ష్యాలు. పై విషయాన్ని మాత్రమే గాక వీరు అదే సంచికలో సంగీతం యొక్క ప్రాదుర్భావాన్ని ప్రస్తావిస్తూ "సామవేదంలోని "కృష్ట" లలోనే సంగీత శాస్త్రంలోని స్వరాలను మనం గుర్తించవచ్చును. నేటి శాస్త్రానికంతటికీ మూలరూపాలని అనిపించుకోదగిన శుద్ధ, భిన్న, గౌడ, వేసర, సాధారణాలు అనె అయిదు గీతాలు సామవేదంలోని ప్రస్వర, ఉద్గీత, ప్రతిహార, ఉపద్రవ, విధానాలలోనించి వచ్చినవేనని సంగీత శాస్త్ర పరిశోధకుల అభిప్రాయం. ప్రస్తారం చేసి చూస్తే తరువాత వ్యాప్తిలోనున్న సమస్త రాగాలు ఈ అయిదింటిలో దేనికో ఒకదానికి చెందుతవి. సామలను స్తోభలంటారు. వాటిని ఉదాత్త, అనుదాత్త స్వరితాది విభేధాలతో గానం చెయ్యడం మనకందరికీ తెలిసిన విషయమే" అని వివరించారు.

ఇంతటి ప్రాచీనమైన చరిత్ర కలిగిన సంగీతం ఆదినుండీ భగవంతునికి ప్రీతి పాత్రమైనదిగానే భావించి మహనీయులనేకులు భక్తి సాహిత్యాలతో దీనిని మేళవించి భగవత్కృపకు పాత్రులయ్యారు. అట్టి ఈ సంగీతం భక్తినే ప్రధానాంశంగా కలిగిన హరికథలో గణనీయమైన స్థానాన్ని పొంది ఉన్నదని చెప్పడం అత్యుక్తి కాదు.

హరికథలో సంగీత ప్రయోజనం కొన్ని సందర్భాల్లో అత్యధికంగా ఉంటుంది. ఒక సన్నివేశాన్ని సామాజికుల నేత్రాలకుసాక్షాత్కారింప చేయాలనే ప్రయత్నం కథకుడు చేయదలచినపుడు తప్పక ఆ సందర్భంలో అతడు సంగీతాన్ని ఆశ్రయించే తీరాలి.

ఉదాహరణకు శ్రీ నారాయణదాస విరచిత సీతాకల్యాణం హరికథలో ఒక ఘట్టాన్ని పరిశీలించి చూద్దాం.

---

1. ఆంధ్రుల-సంగీతనాట్యాలు - శ్రీ వావిలాల సోమయాజులు - భారతి, 19‌‌‌‌‌‌4‌9 వ - పు : 24

శ్రీ రామచంద్రుడు దశరథునకు లేకలేక వృద్ధాప్యంలో కలిగిన సంతానం. అట్టి రామునిపైన ప్రాణాలు నిలుపుకొని వృద్ధుడైన దశరథుడు ఆనందాతిశయంతో కాలాన్ని గడిపేస్తున్నాడు. అలాంటి సందర్భంలో ఒక రోజున కొలువుదీరి యున్న ఆ రాజేంద్రుని సభకు, "ముడి వేసిన గడ్డం మోకాళ్ల వరకూ వేలాడుతూ ఉండగా మొలకు నారచీరలు కట్టుకొని, ముంజేత జపమాల పట్టుకొని బ్రహ్మ తేజస్సుతో చూచేవాళ్లకు భయము, భక్తి ఒకేసారికలుగునట్లుగా గంభీరమూర్తియై గాధిసుతుడు ప్రవేశిస్తాడు. అగ్రహోమ్యగ్రహ సమర్థుడైన మహర్షికి అర్ఘ్యపాద్యములు, అర్హాసనము యిచ్చి గౌరవించి, "తమ దర్శనభాగ్యం చేత నా దేహము గేహమూ కూడా పావనమైనవి" వినయపూర్వకంగా మనవి చేస్తూ, వచ్చిన పనిని వాక్రుచ్చుమనియు అవిచార్యమైతే తన సర్వస్వాన్నీ మహర్షికి ధారాదత్తం చేయగలననియు దశరథ రాజచంద్రుడు దృఢంగా పలుకుతాడు.

అతని పలుకులకు పరమానందభరితుడై విశ్వామిత్రుడు తాను వచ్చిన పనిని వివరిస్తాడు. దశరథుడు విభ్రాంతిపోతాడు. రాముడెంత పసివాడో, ఎంత సుకుమారుడో కొన్ని పద్యాలలో వివరిస్తాడు. కమలములవంటి కన్నులు కల రామచంద్రునికి పదునారు వత్సరాలు కూడా నిండలేదని ప్రాధేయపడతాడు.

ఈ సందర్భంలో కీర్తన పాడవలసి వచ్చినా, పద్యం పాడవలసి వచ్చినా ముల్తాన్, సింధుభైరవి, శివరంజని, ముఖారి మొదలైన రాగాలను కథకుడు తప్పక ఆశ్రయించి తీరాలి. అలా సందర్భానుసారంగా అతడు ఆయారాగాలలో కథను నడిపించగలిగిన నాడు రాముని ఎడబాటు తట్టుకోలేని దశరథుని పితృవాత్సల్యం సామాజికుల హృదయ కుహరాల్లో నిలిచిపోతుంది. అలాగే విశ్వామిత్రుని విపరీతమైన కోరికను కూడా వారు ఆలోచించి అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు.

ఆటుపిమ్మట ఏది ఏమైనా రాముని రాక్షస సంహారం నిమిత్తం పంపించ లేనని నిష్కర్షగా చెప్పిన దశరథుని కోపోద్రిక్తుడైన విశ్వామిత్రుడు మందలిస్తూ, "ఏ రయింత పక్కి వినయ మేలచూపినావు" అని విరుచుకుపడతాడు. ఆ కీర్తన ఆఠాణా రాగంలో అతి గంభీరంగా పాడవలసిన పరిస్థితి అది. ఆ సన్నివేశానికి అక్కడ ఆఠాణా రాగమే సరిపోతుంది. ఎందువల్లననగా తన కొడుకును అందునా లేక లేక కలిగిన తన సంతానాన్ని భయంకరులైన రాక్షసుల మీదికి యుద్ధానికి పంపించలేనన్నాడు దశరథుడు. అక్కడ అతని పరంగా అతని నిర్ణయం సరైనదే. అలాంటి పితృహృదయాన్ని ఆవేశంగా శిక్షించే పిలుకాని, అనునయంగాని విశ్వామిత్రునికి లేవు. దానికి కారణం తాను

లోక కల్యాణం కోసం యాగాన్ని నిర్వహిస్తున్నాడు. దానికి ఆటంకం కలిగించే రాక్షసులను సంహరించడానికి రామునికి ప్రత్యామ్నాయం తన వద్ద తపశ్శక్తి ఉంది. అయినా జగత్కల్యాణమే శ్రీరామచంద్రుని అవతార లక్ష్యం గనుక, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ చేయవలసిన బాధ్యత దాశరథిది కనుక రాక్షస సంహారం చేసి యాగాన్ని రక్షించవలసినవాడు కేవలం శ్రీరామచంద్రుడే. ఆ సత్యంలోకానికి తెలియడానికి ముందు కన్నతండ్రికి తెలయజెప్పాలి. దశరథునికి రాముడు సామాన్యుడు కాడనే విషయం బోధపరచాలి.

ఇన్ని ప్రయోజనాలు సిద్ధించాలంటే ఆ సందర్భంలో విశ్వామిత్రుడు మరీ తారస్థాయికి వెళ్లకుండా, అలాగని మరీ మంద్రస్థాయిలో బ్రతిమాలకుండా పరిస్థితిని తనకనుకూలంగా మార్చుకోగలగాలంటే అక్కడ ఆ అఠాణారాగమే సరిపోతుంది. కనుకనే శ్రీ దాసుగారుహరికథా సార్వభౌములయ్యారు. రాగనిర్దేశంలో వారికి వారే సాటనే విషయాన్ని కొన్ని సందర్భాలలో తప్ప వారి ప్రతీ కీర్తనా ప్రబల సాక్ష్యంగా నిరూపిస్తుంది.

రామాయణంలోని ఈ చిన్న ఘట్టం కేవలం ఒక మచ్చుతునక మాత్రమే. ఇలాంటివి మూడు గంటల పాటు తాను చెప్పే కథలో కథకుడు ఎన్నో ఘట్టాలు పాటించవలసి ఉంటుంది. అలాంటి సందర్భాల్లో సరైన రాగ నిర్ణయం చేసుకోలేక పోతే రసాభాసమై కథకుడు అపహాస్యం పాలవడానికి ఎక్కువ అవకాశాలున్నాయి. కనుక హరికథలో సన్నివేశ కల్పనకు ఎంత శ్రద్ధవహించవలసి ఉంటుందో, దానిని శ్రోతల హృదయాలకు బలంగా నాటుకొనేలా చేసే రాగ నిర్ణయం విషయంలో రెట్టింపు శ్రద్ధ చూపిననాడే కథకు రక్తి, కథకునికి భుక్తి లభిస్తాయనడంలో అతిశయం ఎంత మాత్రం లేదు.

హరికథ ద్వారా ఏ ఏ ప్రయోజనాలు సాధింపబడుతున్నా,సామాజిక ప్రయోజనం మాత్రం దాని ముఖ్య లక్ష్యం కావాలి. అది సాధించాలంటే కథకునిలో నీతి, నియమం, ఆత్మవిశ్వాసం, ఎంతైనా అవసరం. తన కథ ద్వారా ఒక సమాజాన్ని చైతన్యవంతం చేయాలంటే ముందు కళాకారుడు మారాలి. అతని ఆలోచనలకు, ఆచరణకూ తేడా లేకుండా చూసుకోవాలి. తాను సంచరించే సమాజంలో గానన్నా తన సిద్ధాంతాలన్నా విశ్వాసం కలిగించాలి అట్టి కళాకారుడు తప్పక సామాజిక ప్రయోజనాన్ని సాధించగలుగుతాడు.

తన నైతిక ప్రవర్తనే కాకుండా కథాకథన విధానంలో కూడా ప్రస్తుతా ప్రస్తుతాలను

గ్రహించి సమయోచితంగా పాత్రపోషణ, రసపోషణ గావిస్తూ సామాజికులను ఆనందార్ద్రిలో ఓలలాడుస్తూ తన ప్రయోజనాన్ని సాధించుకోవాలి. కనుక హరికథలో సంగీత వినియోగం కథకుని బట్టి, అతని సామర్థ్యాన్ని బట్టి ఆధారపడి ఉంటుందని చెప్పడం ఎంతైనా సమంజసం.

కళ కేవలం కళ కోసమే కాదు, కాకూడదు. అన్నం తినడం ఆనందానుభూతిని అనుభవించడానికే కాదు. ఒక ప్రయోజనాన్ని ఆశించి ఆహారం తీసుకుంటున్నట్లే కళ కూడా కేవలం కళ కోసమే కాక ఒక సత్ప్రయోజనాన్ని సాధించేదిగా ఉండాలన్న విషయం ప్రతి కళాకారుడూ తెలుసుకోవలసిన విషయం. పొరుగువారిని ప్రేమించడం, ఆత్మత్యాగం, నీతిని ప్రబోధించడం - ఇవన్నీ కళలో అంతర్లీనంగా ఉండితీరాలి. వానిని సమయోచితంగా ప్రేక్షకులకు అందించినవాడు సామాజిక ప్రయోజనం కళాకారుని ప్రమేయం లేకుండా దానంతటదే సాధింపబడుతుంది. మానవ జాతి సంక్షేమానికి వినియోగపడేది కళ.

సంగీతము, సాహిత్యము, భక్తి - ఈమూడూ అన్యోన్య సంభావితాలు. వేదోపనిషత్పురాణాలలో నిక్షిప్తమై ప్రేమతో ఆదరభక్తి భావములతో కాపాడుకోబడుతున్న సిద్ధాంతాలను అకుంఠిత దీక్షతో అసాధారణ ప్రజ్ఞతో పునః వీర్యవంతముగు రీతుల్లో తన కథా కథన విధానం ద్వారా సమాజానికి అందించగలిగిన వాడే నిజమైన భాగవతోత్తముడు.

సంపన్నమైన కావ్యకల్పనా పాటవము, అవితర శారీర శ్రావ్యతతో కూడిన చక్కని సుమధుర సంగీతము, కథకునికి సహజకుండలాలవలె శోభించాలి. అతడు ప్రయోగించే సాహిత్యంలోని అమిశ్రములైన పదముల లాలిత్యం ద్వారా ఉపనిషత్సూత్రములు సామాన్య మానవునకు కూడా సుబోధకాలు కావాలి. శ్రావ్యమై, మధుర ప్రవాహ సదృశ్యమైన భాష, శైలి, హాయిగొల్పు వాక్సరణి సహజరీతిని ఒకదానికొకటి పెంపొందించు తరుణ నృత్యం మధుర ధ్వనుల నీను పాటల సొంపు - ఇవన్నీ కథకునిలో అంతర్లీనంగా ఉన్నవాడు తాను చెప్పే కథ తన ప్రమేయం లేకుండానే సామాజికులను [illegible] లాక్కు వస్తుంది. కాలంతో నిమిత్తం లేకుండా వారిని కూర్చుండ బెడుతుంది. వారందరి ఆదరాభిమానాలను చూరగొంటుంది. తమలో లేని ఒక ప్రత్యేకతను కథకునిలో మాత్రమే చూడగలిగిన నాడు అతనికి వారు బ్రహ్మరథంపట్టి గురుతుల్యునిగా భావిస్తారని చెప్పడం అత్యుక్తి కాదు. అలాంటి ఉన్నత శిఖరాలను అధిరోహించగలిగిన వాడే కథకుడు తన కళ ద్వారా నిజమైన

ప్రయోజనాన్ని సాధిస్తాడు. కనుక కథకుడు తన కథకు ఇతి వృత్తాన్ని నిర్ణయించుకోవడం దగ్గర్నుండి తన కథలో తాను అనుసరించవలసిన సంగీత, సాహిత్య భక్తి యితరములైన అనేక అంశాలను సమపాళ్లలో రంగరించి ప్రేక్షకులకందించి వారి చిత్త రంజనము గావించాలి. అప్పుడే అతడు నిజమైన కథకుడుగా గుర్తింపబడతాడు.

కాలం స్థాణువు కాదు. మారుతూ ఉంటుంది. అది దాని సహజ లక్షణం. అలామారక పోతే మనం దాన్ని భరించనే లేము. "దుఃఖం భరించడం ఎంత కష్టమో సుఖం బరించడం కూడా అంతే కష్టం." కాలం త్వరత్వరగా మారిపోతూనే ఉంటుంది. దాని కనుగుణంగా మనుషులు, వారి మనస్తత్వాలు, వారి రుచులు, అబిరుచులు ఒకటేమిటి పరిశీలించి చూడగలిగితే సృష్టిలోని ప్రత్యణువులోనూ మార్పే కనిపిస్తుంది.

అలాంటి మార్పు కళారంగంలో కూడా స్పష్టంగానే గోచరిస్తుంది. అంత మాత్రాన కథకుడు తన స్థితిని మరచి యుక్తాయుక్త విచక్షణను విస్మరించి కథకు ఇతి వృత్తాలను నిర్ణయించుకోవడంలో ఔచిత్యం లేదు ఈ సందర్భంలో శ్రీ దీక్షిత దాసుగారి పలుకులు సంస్మరించుకోవడం సమంజసంగా ఉంటుంది.

"కథాగాన కళ హరి గుణగాన మొనర్చుటకే గాక దేశాభ్యుదయమునకు, సంఘసంస్కృతికి సహాయపడుటకు కూడా ఉపయోగ్యమైనది. దేశభక్తుల జీవిత చరిత్రలు, యోధ పుంగవుల వీరగాథలు, రచింపబడి ప్రచారంలో ఉన్నవి. ఛత్రపతి శివాజీ కాలంలో తానాజీ ప్రభృతులు హరికథా రూపమున మహావీర పురుషుల జీవితోదంతములు రసోల్బణంగా పాడి ఆడి సామాన్య ప్రజానీకాన్ని కూడా ఉత్తేజ పరుస్తూ రణోత్సాహం కలిగించే వారని చరిత్ర ప్రసిద్ధము. అందుచే ఈ కళ ఎంత ఉత్కృష్టమైనదో ధిషణా సంపన్నులు గ్రహింపగలరు."1

ఒకప్పుడు హరిగుణగానానికే అమిత ప్రాధాన్యతను ఇచ్చిన సామాజికులు రానురాను వాటిపై అంతగా ఆసక్తిని కనబరచకపోయినంత మాత్రాన కల్పిత గాథలతో కథరక్తి కట్టడమే ధ్యేయంగా పెట్టుకొని కుప్పిగంతులు వేసి తన బాధ్యతను తీర్చుకోనక్కరలేదు కథకుడు. భగవంతుని చరిత్రలు కాకుంటే భగవద్భక్తుల చరిత్రలు కోకొల్లలు. అవీ కాకుంటే దేశభక్తిని ప్రకటించే కథలు అనేకం.

ఏరకమైన కథను నిర్ణయించుకున్నా అందులో తగినంత సంగీత సాహిత్యాలను

1. హరికథ పరిణామం – రేడియో ప్రసంగం – శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితదాసు – ఏప్రిల్ 26, 1965.

మేళవించి బాధ్యతను తెలియజెప్పే విధంగా కథను నడిపించగలగాలి. కొన్ని కథలలో కేవలం కర్ణాటక సంగీతమే ప్రాధాన్యత వహిస్తే మరికొన్ని కథలలో హిందుస్థానీ సంగీతానికి అమిత ప్రాధాన్యం ఇవ్వవలసి వస్తుంది. దేశభక్తి గాథలను ఇతివృత్తాలుగా తీసికున్న వాడు లలితంగా ఉండే రాగాలలో దేశభక్తి గేయాలను పాడుతూ కథను రక్తి కట్టించుమూ వచ్చు. ప్రేక్షకుంచే శహభాషని అనిపించుకోనూవచ్చు. హరికథలో సంగీతానికి నిర్దుష్టమైన పద్ధతులు పేర్కొనబడలేదు. అంత మాత్రాన పామర జన రంజన కోసం ప్రాకులాడ్డం పతన హేతువే అవుతుంది. కనుక హరికథలో సంగీతాన్ని ఏ ఏ సందర్భాల్లో ఏ ఏ రకాలుగా వినియోగించాలనేది కథకుని విచక్షణపై ఆధారపడి ఉంటుంది.

హరికథలో లలిత సంగీత ప్రాధాన్యము

సంగీతము జగన్మోహనమైన విద్య. మిదుమిక్కిలి కళ. కళ అనగానే చేతనములనే గాక, అచేతనములను పైత మాకర్షించు సత్తా కలది. శ్రీ కృష్ణ పరమాత్మ మురళీ గాన మొనర్చినపుడు మోడులు సయితము చిగిర్చినవే యని వినలేదా! భక్త హనుమాన్ గుండ క్రియ రాగమాలపించినపుడు కొండ బండరాయి కరిగి నీరై ప్రవహించినది విననే. అక్బరాస్థాన గాయకుడు తాన్‌సేన్ దీపక్ రాగమాలపింప ప్రమిదలో తడిపియుంచిన వత్తి తానంతటది వెలిగి జ్యోతియై ప్రకాశించలేదా! అలాగే అందరను ఆకర్షించు స్వభావము నపరసబరితమైన ఈ సంగీత కళకు కలదనుట నిర్వివాదాంశము.[1] అని సంగీతము యొక్క ప్రాశస్త్యము వేనోళ్ల కొనియాడ బడినది.

"ఆత్మమధ్య గతః ప్రాణః ప్రాణమధ్యగతో ధ్వనిః
ధ్వని మధ్య గతోనాదః నాదమధ్యే సదాశివః"

నాద తనుడైన పరమేశ్వరుదు గానలోలుడు. గానము సర్వాభీష్ట సిద్ధినిడి నమాధికి గొనిపోవు సులభమార్గము. కళలన్నింటిలోను పరమోత్కృష్టమైన సంగీతము ప్రతి వ్యక్తియు అవశ్యముగా అనుసరించి ఆచరించవలసినదే"[2] అని నాదలోలుడు పరమేశ్వరుడని వాక్కి వక్కాణించారు, శ్రీ వోరి నాగభూషణంగారు.

---

1. సంగీతోపాసన ప్రాప్తి – వోరి నాగభూషణం గారు – నాట్యకళ – 1966 జూలై – పుట : 4
2. సంగీతోపాసన ప్రాప్తి – ఖలీల్ – 1964 ఏ – పుట : 54

కళాకారుని హృదయమాధుర్యం సర్వులకూ ఆస్వాదనం కావాలి. అతని మధుర స్వరం తనకు తానుగా శ్రోత యొక్క హృదయాన్ని ఆకర్షించగలగాలి. అనగా శ్రోత తాను అప్రయత్నంగా సంగీతానికి ఉన్ముఖుడు కావాలి. రసానుభూతితో రాసిక పరిపక్వం అంతో యింతో అతనిలో కలగాలి. గానం వల్ల శ్రోత యొక్క హృదయం కరిగి సాహిత్యం యొక్క భావం అతనిలో పూర్తిగా నాటుకుపోవాలి. కథకునిలో ఆ రకమైన శక్తి ఉన్ననాడు తన కథలో వచ్చే ప్రతిపాత్రకు, ప్రతి సన్నివేశానికి అతడు న్యాయం చేకూర్చగలగుతాడు.

సంగీత కచేరీలలో కేవలం శాస్త్రీయ సంగీతానికి మాత్రమే అత్యధిక ప్రాధాన్యమీయబడింది. ఆయా కీర్తనలు ఆయారాగాలలో ముందుగానే నిర్దేశింపబడి ఎవరు పాడినా పాడే విధానం, స్వరమాధుర్యాన్ని బట్టి ప్రేక్షకులను ఆకర్షించే తీరు వేరువేరుగా ఉన్నా ఆయా రాగాలలో మాత్రమే పాడవలసి ఉంటుంది. అక్కడ ఆ విధానం తప్పనిసరిగా పాటించి తీరాలి.

గాన సంభాంతంలో మీరా భజన్, అష్టపదులు పురందరదాసు కీర్తనలు – ఈ రకమైనవి మాత్రం ఎవరి యిష్టాన్ననుసరించి, వారు ఆయా రాగాలను నిర్ణయించి సామాజికులను రంజింపచేయడం జరుగుతుంది. ఈ పద్ధతిలో వారు లైట్-క్లాసికల్ మ్యూజిక్ అనే బాణీలను అనుసరించడం కూడా కద్దు.

హరికథలో ఈ రకమైన నియమాలు కానరావు. శ్రీ నారాయణ దాస విరచితమైన రామాయణం, రుక్మిణీ కల్యాణం, సావిత్రి మున్నగు కథలను చెప్పునపుడు కథకులందరూ వారి అన్ని కీర్తనల్నూ శ్రీ దాసుగారి నిర్దేశానుసారం పాడడం లేదు. ఈ రకమైన పద్ధతి అన్ని కీర్తనల విషయంలో గాని, భాగవతారులు అందరి విషయంలో గాని నిజంకాక పోవచ్చుగాని, కొన్ని సందర్భాలలో శ్రీ దాసుగారి రాగనిర్ణయం కంటె మెరుగైన రాగాలను కథకులు వ్యక్తిగతమైన శక్తి సామర్థ్యంతో నిర్ణయించి పాడి, కథను మరింత ఆసక్తిగా ముందుకు నడుపగలుగుతున్నారు. ఈ సందర్భంలో శ్రీ దాసుగారిని కించపరుస్తున్నానన్న భావాన్ని మనసులో చేరనీయక పోతే మనం సహృదయంతో ఆలోచించవలసినది ఒకటున్నది.

సందర్భాన్ని అనుసరించడమే గాక కథ యొక్క రక్తి చెడిపోకుండా సామాజికులను పట్టి నిలుపవలసిన నైతిక బాధ్యత కథకునికి ఎంతైనా ఉంది. శ్రీ దాసుగారి కీర్తనలు అనేక సందర్భాల్లో సమయోచితమైన రాగనిర్ణయం కలిగి ఉన్నా, కొన్ని సందర్భాలలో అవిసందర్భానికి అనువుగా లేవనే విషయం; అనేకమంది కథకులు అంగీకరించిన

[illegible]కురాలిగా గుర్తించి ప్రోత్సహించిన ఆంధ్రవిశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.వి. రమణ, డా.యం గోపాల కృష్ణారెడ్డి గారలకు, మరియు డా కె.పి. రెడ్డి గారికి ధన్యవాదాలు.

పరిశోధకు పర్యవేక్షకులుగా వ్యవహరించి, నన్ను తీర్చిదిద్దిన నా సాహితీ గురుదేవులు డా కె. వెంకట రామరాజుగార్కి, జన్మనిచ్చి, ప్రాధమిక హరికదా చైతన్యాన్ని కలిగించిన నా పితృపాదులు శ్రీ యాళ్లబండి తాతారావ్ భాగవతార్ గార్కి.

హరికథను వృత్తిగా స్వీకరించిన వ్యక్తిగా 15 సం లు అనుభవమున్న నన్ను హరికథా పరిశోధకురాలిగా మార్చి, పరిశోదనకు ప్రోత్సహించి, సహకరించిన నా మామగారు శ్రీ డి. ఆర్ పట్నాయక్, శ్రీవారు శ్రీ డి. విరజానంద్ గారలకు కృతజ్ఞతాభివందనాలు

నేను పంపిన ప్రశ్నావళికి సకాలంలో సమాధానాలనిచ్చి నా పరిశోధనకు ఎన్నో సలహాలు ఇచ్చి ప్రోత్సహించిన ప్రాజ్ఞులకు, విషయ సేకరణకు నాకు కావలసిన సౌకర్యాలను కల్పించిన వివిధ గ్రంధాలయాల ప్రముఖులకు ఈ విషయంలో నాకు స్ఫూర్తి నిచ్చిన శ్రీమాన్ దీక్షిత దాసుగారు, ఆచార్య తూమాటి దొణప్ప గారలకు నా ధన్యవాదాలు.

విషయ సేకరణకు సహకరించిన సత్యారాయ హరికథా పాఠశాల సిబ్బందికి ముఖ్యంగా శ్రీ నారాయణదాసకృతితో కనుల పండువుగా తీర్చి దిద్దిన [illegible] నర్సింహమూర్తి గారికి కృతజ్ఞతలు.

అత్యంత సాహసంతో చేసిన నా ఈ ప్రయత్నం ఏ కొందరిని అలరించినా [illegible] దొడ్డ మనసుతో మన్నించమని [illegible]

గ్రంథ ప్రచురణకు సహకరించిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతి వారికి, నా రచనపై తమ అమూల్యమైన అభిప్రాయాలను తెలియజేస్తూ ఆశీర్వదించిన పెద్దలందరికీ నా కృతజ్ఞతలు.

[illegible]
తేది : 18-6-95

ఇట్లు

(డి. శారద)

ఆకర్షణీయము, సుకుమారము, మనోజ్ఞము – అని యర్థములు. లలిత కళలు మొదలగు ప్రయోగాలలో కానవచ్చే లలిత, శబ్దము ఈ యర్థములనే యిచ్చును."[1]

ఉదాహరణకు కర్ణ చరిత్ర హరికథగా చెప్పే సందర్భంలో కుంతి ఏకాంతంగా కర్ణుణ్ణి కలుసుకొని అతనికి అతని జన్మ రహస్యాన్ని వివరిస్తుంది. అలా చెప్పిన పిదప అతి జాలిగా, దీనంగా ఒక మాతృమూర్తిగ తనకు పుత్రభిక్ష పెట్టమని వేడుకుంటుంది. పై సందర్భంలో కుంతి కర్ణుడితో జరిపిన సంభాషణలో కీర్తన పాడవలసి వచ్చినా, పద్యం పాడవలసి వచ్చినా అది అతిసుకుమారంగా, కోమలంగా, లలితంగా ఉండినట్లైతే ప్రేక్షకులు ఆ సన్నివేశాన్ని అర్థం చేసికొని దానిలో పూర్తిగా లీనమై పోవడానికి ప్రయత్నిస్తారు.

తల్లికిసమాధానమిస్తూ కర్ణుడు తన స్వామి ముందు మాతృభక్తి, భాతృప్రేమ అతిసూక్ష్మంగా కనిపిస్తున్నాయని, అనగా వారిని రక్షించవలసిన తన బాధ్యత వారిని శిక్షించడానికి మాత్రమే ప్రోత్సహిస్తున్నదని, కన్నతల్లిగా నీవు స్వయంగా వచ్చి అర్థిస్తున్నావు కనుక నాకు నిజమైన ప్రత్యర్థి అర్జునుడే కనుక అతడొక్కడు చేజిక్కిన ఎడల అతనిని మాత్రం ప్రాణాలతో వదిలేది లేదని, తక్కిన సల్గురినీ తానేమీ చేయనని చెబుతూ, యుద్ధంలో అర్జునుడో, నేనో హతమై తీరాలి కనుక అతడు మరణిస్తే నాతో కలిపి నీకు పంచపాండవులు, అతనిచేతిలో నేనే అసువులు విడిస్తే ఇప్పటి నీ బిడ్డలు అలాగే ఉంటారు" అని నిర్భయంగా, నిర్దయగా పలుకుతాడు, కర్ణుడు.

పైన వివరించబడిన ఈ సన్నివేశాన్ని పరిపోషించేటప్పుడు సామాజికుని హృదయం ద్రవించి పోయేలా కథలో లీనమై తనను తాను మరచి పోతాడు కథకుడు. ప్రేక్షకులలో ప్రతి ఒక్కరూ కంటతడిపెట్టే ఉదాత్త సన్నివేశమిది. అక్కడ కవి నిర్ణయించిన రాగం సన్నివేశానికి సరిగ్గా సరిపోతుందనుకుంటే ఇబ్బంది లేదు. కాని సన్నివేశానికి ఆ రాగం ఏ మాత్రం అతకదనుకున్నపుడు కథకుడు స్వతంత్రించి రాగ నిర్ణయం తీసికోవడంలో తప్పు లేదు. అవి చంద్రకోస్, రేవతి, ముల్తాన్, శుభపంతువరాళి మున్నగు రాగాలైతే కథా సన్నివేశానికి రెట్టింపు రక్తిని తెచ్చిపెట్టగలుగుతాయి. అలాగ చెప్పగలిగిన వాడు, "ఫలానా కథ ఫలానా కథకుడే చెప్పాలి" అనే అభిమానంతో కూడిన ప్రేక్షకుల అభిప్రాయాన్ని చవిచూడగలుగుతాడు.

తాను చెప్పే కథలోని సున్నితమైన ఏ సన్నివేశమైనా సరే కథకుడు తాను

---

1. లలిత సంగీతం – నేటి పోకడలు ; కుమారి వింజమూరి లక్ష్మి – నా.క 1963 ఆ॥ పుట 27

అనుభవిస్తూ ప్రేక్షకులను అందులో లీనమయ్యేలా చేయాలి. అప్పుడే కథకునికి ప్రేక్షకునికి మధ్య సంబంధ మేర్పడుతుంది. అది సత్సంబంధంగా మారి కథను రక్తి కట్టించడానికి మార్గాంతరమౌతుంది. కనుక హరికథలో లలిత సంగీత వినియోగం కథా సన్నివేశాన్ని బట్టి, కథకుని సమయస్ఫూర్తి విచక్షణా జ్ఞానాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. ఈ లలిత సంగీతాన్ని కథకులందరూ తమ కథలలో ఉపయోగించకపోవచ్చును. కాని ఉపయోగించినంత మాత్రాన అతడు శక్తి సామర్థ్యాలు లేని కథకుడని నిర్ణయించడం పొరపాటే అవుతుంది. సామాజిక రసానుభూతే హరికథా లక్ష్యమని మనం అంగీకరించిన నాడు, కొన్ని సందర్భాల్లో అలాంటి రసానుభూతిని సాధించడానికి లలిత సంగీతం కూడా ప్రాధాన్యం వహిస్తుందని చెప్పడం సాహసం కాదు. కనుక హరికథలో కర్ణాటక సంగీతంతోబాటు లలిత సంగీతానికి కూడా ప్రాధాన్యము నిస్తేనే బాగుంటుందని నా అభిప్రాయము.

హరికథలో హిందుస్థానీ సంగీతం

లలిత కళల్లో సంగీత సాహిత్యాలకు అగ్రతాంబూలమిచ్చి గౌరవించడం అనాదిగా వస్తూ వచ్చిన సంప్రదాయ విశేషం. ఈ రెంటిలో సంగీతం యొక్క వైశిష్ట్యం చెప్పుకోదగినది. ఇది నిరక్షరాస్యులను కూడా ఆనందింపజేసి దివ్యానుభూతిని పంచిపెడుతుంది. అందుకే భారతీయ మహర్షులు సంగీత విద్యను వేద స్వరూపంగా భావించి పరమార్థసాధనంగా దానిని ఉపాసించారు. సంగీతం భగవత్ప్రీతిని కలిగించి, భవసముద్రాన్ని సమకూర్చే ఏకైక సాధనం. దాని కుదాహరణలు కోకొల్లలు.

సంగీతాన్ని గూర్చి శ్రీ ఉప్పులపాటి అంకయ్యగారు తమ అమూల్యమైన అభిప్రాయాన్ని తెలియజేస్తూ "సకల జీవకోటికి ఆనందానుభూతిని పంచే నాద్యమందే మార్గ సంగీతమని, దేశ్య సంగీతమని రెండు రకములైన సంగీత మార్గములు చెప్పబడినవి. మార్గ సంగీతం దేవతాగానమునకు సంబంధించినది. దేశ్య సంగీతం ఆయా దేశములందు వివిధ రీతులలో కొనియాడబడుచు భూలోకమందున్న సంగీత గానము"[1]

పైన పేర్కొనబడిన దేశ్య సంగీతమే ప్రస్తుతం జనబాహుళ్యంలో వివిధ సంప్రదాయాలలో కనిపించే సంగీతం. దీనిని రాగ సంప్రదాయ పద్ధతిగా పేర్కొనవచ్చును. దీనిలో కర్ణాటక సంగీతం నారద సంప్రదాయంగా, హిందుస్థానీ

1. శ్రీ ఉప్పులపాటి అంకయ్య - సంగీతము - దాని పద్ధతులు - అను శీర్షికపై ఉపన్యాసము - [illegible] - విజయవాడ - 1963 అక్టోబరు 2 సాయంత్రం గం. 6.00కు

సంగీతం హనుమత్సంప్రదాయంగా ప్రసిద్ధి చెందినవి.

ఉత్తర హిందూస్థానంలో మిక్కిలి ప్రచారంలో ఉన్నది హిందుస్థానీ పద్ధతి. దక్షిణ దేశంలో వేళ్లూని విలసిల్లినది కర్ణాటక సంప్రదాయ పద్ధతి. ఈ రెంటికీ సంగీతంలో ఒకే రకమైన ప్రాముఖ్యం ఉన్నదని చెప్పడం సాహసం కాదు.

"హిందూస్థానీ సంగీత రచనల యందు సాహిత్యం ఎక్కువగా దీర్ఘాక్షరములలో నుండి శ్రుతి లీనత్వము బాగుగా నుండును. కర్ణాటక సంగీతమందలి దురితకాలపు రచనలు పాడునపుడు రక్తిగానే యుండును కాని చౌకకాల కీర్తనల రక్తి, గంభీరత ఆర్తి వాటికి రాదు" అని శ్రీ అంకయ్యగారు తమ ఉపన్యాసంలో హిందుస్థానీ సంగీతంలో ఆర్తి ప్రధాన స్థానం వహిస్తుందని పేర్కొన్నారు. దీనిలో సాహిత్యానికంతగా గుర్తింపు ఉండదు. కాని శ్రుతి, లయ, గాత్ర మాధుర్యం మున్నగునవి అత్యంత ముఖ్యమైనవి. వీనితో గాయకుడు శ్రోతల హృదయాలను ఆర్తితో నింపి సభను ప్రశాంత వాతావరణంలో కొనసాగించగలుగుతాడు.

అట్టి శ్రుతి ప్రధానమైన హిందుస్థానీ సంగీతం హరికథలో ఎంతవరకూ అవసరమున్నది పరిశీలిస్తే కథకుడు నిర్ణయించుకున్న కొన్ని ఇతివృత్తాలకు ఒక్కొక్కసారి కర్ణాటక సంగీతంకంటే హిందూస్థానీ సంగీతమే అమిత ప్రాధాన్యం వహిస్తుంది. ఉదాహరణకు భక్త మీరా, కబీరు, జ్ఞానదేవ్ తులసీదాసు మున్నగు హరికథలలో కేవలం హిందూస్థానీ సంగీత ప్రాధాన్యం ఎక్కువగా కనిపిస్తుంది. మీరా గేయాలన్నీ వ్రజభాషలో వ్రాయబడి ఉన్నాయి. ఆమె గేయాలు ప్రముఖ గాయని లతామంగేష్కర్ పాడినా మరెవరు పాడినా హిందుస్థానీ రాగాలలోనే. బహుళ ప్రచారాన్ని పొందాయి. కనుక కథకుడు మీరా చరిత్రను హరికథగా చెప్పదలచినప్పుడు ఆమె జీవిత చరిత్రకు సంబంధించిన ఘట్టాలలో కర్ణాటక సంగీతాన్ని, అవసరాన్ని బట్టి లలిత సంగీతాన్ని ఆశ్రయించినా మీరా తన సంగీత సాహిత్యాలతో వేణుమాధవుని ఆరాధించి, సేవించి తరించిన ప్రతి ఘట్టంలోనూ హిందుస్థానీ సంగీతాన్ని ఆశ్రయించ గలిగిన నాడే కథకు నిజమైన న్యాయాన్ని చేకూర్చ గలుగుతాడు. ఆమె వ్రాసిన లిపి ఆ సంగీతానికి మాత్రమే పరిపోతుందనే విషయాన్ని ఎన్నటికీ విస్మరించరాదు. అలాగే ఆ గేయాలు పాడేటప్పుడు ఆ సంగీత సంప్రదాయమైన శ్రుతిని, ఆర్తిని దృష్టియందుంచుకొని ముందుకు సాగాలి కాని సాహిత్యాన్ని విరిచి విన్యాసాలు చేయడానికి ప్రయత్నిస్తే కథ రసాభాసమౌతుంది.

కర్ణాటక సంగీతం ద్వారా ప్రజల్ని ఆకట్టుకోవాలంటే ప్రజల్లో కూడా ఆ రకమైన

సంస్కారం ఉన్నవాడు అది సాధ్యమౌతుంది. కాని హిందుస్థానీ సంగీతానికి అలాంటి నియమం లేదు. శ్రుతిని, ఆర్తిని ఆలంబనగా చేసికొని పాడితే ఏ వ్యక్తిగానీ, ఏ శక్తిగానీ ప్రేమించి పోవలసిందే. గాయకునికి దాసోహమనవలసినదే. కనుక హిందుస్థానీ సంగీతం యొక్క ఔన్నత్యాన్ని గుర్తించిన కథకుడు మామూలు కథలలో కూడా హిందుస్థానీ రాగాలను అక్కడక్కడా చేర్చి తన కథను కొనసాగించ గలిగితే మరింత ఉన్నత స్థానాలను నిలుపుకోగలుగుతాడు.

నేటి హరికథకులు కేవలం ఆంధ్రదేశంలోనే కాక అటు కలకత్తా నుండి బొంబాయి ఢిల్లీ మున్నగు ఉత్తర హిందూ ప్రాంతాలకు కూడా ప్రవాసాంధ్రులచే ఆహ్వానింపబడే సంప్రదాయం ఈనాటికీ కొనసాగుతూనే ఉన్నది. అలాంటి చోట్ల అక్కడి ప్రజలకు అనుకూలంగా ఉండే అర్థమయ్యే మీరాబాయి లాంటి చరిత్రలను ఎన్నుకోవడమే కాకుండా కర్ణాటక సంగీతం కంటే హిందుస్థానీ సంగీతానికే అమిత ప్రాధాన్యం ఇవ్వగలిగిన వాడు అక్కడి ఆంధ్రులను మాత్రమే కాక ఆంధ్రేతరులను కూడా అలరించి, ఆకర్షించి హరికథా ప్రక్రియ యొక్క గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని వారిలో చాటి చెప్పడానికి ఎంతైనా అవకాశముంది. హరికథకుడు తన వృత్తిద్వారా ధనార్జన మాత్రమే ప్రధానాశయంగా భావించక ఈ ప్రక్రియను పదికాలాలపాటు పదిలంగా ఉంచాలనే సదాశయం కలిగియున్నవాడు అన్ని రకాల సంగీత సంప్రదాయాలను తాను అనుసరిస్తూ ఎక్కడ ఏది అవసరమని భావిస్తే దానిని ప్రయోగిస్తే తన కథకు రక్తిని, పుష్టిని తెచ్చిపెట్టుకోవడమే గాక తాను ఆరాధించే కళకు న్యాయం చేకూర్చిన వాడౌతాడు. కనుక హరికథలో హిందుస్థానీ సంగీత ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.

హరికథలో జానపద సంగీతం.

కళకు సమాజ శ్రేయస్సే పరమార్థం. కళ ఏ రూపంగానున్నా అది సమాజానికి ఎంతో కొంత మేలు చేసి తీరాలి. దీనిని సుప్రసిద్ధ సినీనటులు, ప్రస్తుతం మన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన శ్రీ నందమూరి తారక రామారావుగారు ఒక చోట ఈ క్రింది విధంగా వివరించారు.

"సామాజిక పరమైన ప్రేరణ కలిగించేది కళ. కులమత వర్ణవర్గ విభేదాలకు అతీతంగా మానవాభ్యుదయాన్ని చాటి చెప్పడమే కళ పరమార్థం. నృత్యం సంగీతం మున్నగు కళల యొక్క పరమార్థం సమాజానికి మంచి చేయాలన్న సందేశం

ఇవ్వడానికే. శ్రీ రామచంద్రుడు, శ్రీకృష్ణుడు ప్రవర్తించిన ధర్మాంశం పురాణేతిహాసాల్లో పేర్కొనబడినవి. వానిని సంగీత, నృత్య రూపకాల్లో ప్రదర్శించడం వల్ల చదువురాని వారు కూడా వానిని గ్రహించి, తమ జీవన విధానాన్ని మార్చుకోవడానికి వీలు కలుగుతుంది. కులమతాలకు అతీతంగా ఉండే సమసమాజాన్ని సృష్టించడమే కళ పరమార్థం కావాలి. అనేకతలో ఏకత సాధించడమే కళకు లక్ష్యం కావాలి." [1]

'కళ' అనే పదం అతి ఉత్కృష్టమైంది. దానికి హద్దులు లేవు. అది ఎంతటి విపులార్థ ప్రదాయినో మాటలలో చెప్పడం చాలా కష్టం. అట్టి కళలలో సంగీత, నృత్య రూపకాలతోబాటు వీటన్నింటిని తనలో అంతర్లీనమొనర్చుకొన్న హరికథా ప్రక్రియ అపురూపమైంది, అసమాన్యమైంది. దీనిని ఒక జానపద కళగా కూడా అనేకులు అభివర్ణించారు. "ఆంధ్రదేశంలో అన్ని జానపద రూపాలతోబాటు వర్ధిల్లి ప్రజాభిమానాన్ని చూరగొన్న కళారూపాల్లో ముఖ్యమైనది హరికథా గానం"[2] అని శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి హరికథను జానపద కళారూపాల్లో ఒకటిగా పేర్కొన్నారు.

"పురాణ ప్రవచన సంస్థ జానపద మాధ్యమాలైన అనేక కళారూపాలకు జన్మభూమి. దీనికి ప్రక్క వాద్యాలు తోడైతే హరికథగా అవతరిస్తుంది".[3] అని ఆచార్య దోణప్పగారు కూడా హరికథను జానపద కళారూపంగానే పేర్కొనడం జరిగింది.

వీరేగాక ప్రముఖులైన మరెందరో హరికథను జానపద కళారూపంగా ప్రవచించడం అనేక సందర్భాల్లో జరిగింది. హరికథ జానపద కళారూపమే అని అంగీకరించినపుడు దీనిలో వినియోగించే సంగీతంలో ఎక్కడైనా అవసరాన్ననుసరించి జానపద సంగీతాన్ని ఉపయోగించడం సమర్థనీయమేనని నా అభిప్రాయము.

హరికథా ప్రక్రియ పండిత పామరజనరంజకమైన ఒక అపూర్వ కళాఖండం. అట్టి ఈ ప్రక్రియ ద్వారా పండితులను అలరించడం ఎంత ముఖ్యమో, పామరులను మెప్పించడం కూడా అంతటి బాధ్యతాయుతమైన పనే. కర్ణాటక, హిందుస్థానీ బాణీలు సంగీత జ్ఞాన సంపన్నులను, సంగీతమంటే అంతగా తెలియని వారిని కూడా రంజింపచేయగలవు. కాని కథాకథన విధానాన్ని కూడా సరిగా అర్థం చేసికోలేని

1. ఈనాడు - డైలీ న్యూస్ పేపరు - మార్చి 14, 1988 - "సమాజసేవే కళాపరమార్థం" శ్రీ యన్.టి.రామారావు.
2. ఆంధ్ర నాటక చరిత్ర - శ్రీ మిక్కిలినేనిరాధాకృష్ణమూర్తిగారు పుట : 308
3. తె.హ.స. శ్రీ తూమాటి దోణప్పగారు పుట 16

పామరజనులకు కూడా అర్థం అయ్యేలా, వారి నాకర్షించుకొనేలా హరికథ కొనసాగించాలంటే కథకుడు ఎక్కడెక్కడెప్పుడు జానపద సంగీత సాహిత్యాలను ఆశ్రయించిక తప్పదు. దానివల్లఅతను దిగజారిపోతున్నాడనే ఊహ కొందరికి కలగడం సహజం కాని ఆ అభిప్రాయం సరియైనది కాదని నా భావం. "జానపద గేయాలకు యతులూ, ప్రాసలూ, హద్దులూ, పద్దులూ అంటూ ఏమీ లేవు. ఆకాశానికంతమెక్కడ? లేళ్లలాగ సెలయేళ్లలాగ అవి సహజ సౌందర్య సంశోభితాలు"[1] అని కొనియాడ బడింది.

అయితే ఈ రకమైన జానపద సంగీత సాహిత్యాలను ఏ ఏ సందర్భాలలో ఉపయోగించాలన్నది కథకుని యొక్క సునిశితమైన ఆలోచనా సరళిపై ఆధారపడి ఉంటుంది. సమయోచితంగా ఈ సంగీతాన్ని తన కథలో ఇముడ్చుకున్న నాడు తాను చెప్పే కథను ద్విగుణీకృతమైన శక్తితో ముందుకు నడిపించగలడు.

ఉదాహరణకు రామాయణ గాథనే తీసుకున్ననాడు సీతారాములు అరణ్యవాసానికి వెళ్లే సందర్భంలో గుహుడు వీరిని నదిని దాటించిన ఘట్టముంది. గుహుడు అమాయకుడు, మహాభక్తుడు. శ్రీరాముడంతటివాడు తన పడవనెక్కి తన జన్మను ధన్యత నొందించబోతున్నాడనే విషయం తెలుసు. కాని అతని మనసు అంతటితో తృప్తి చెందనంటున్నది. ఏదో ఒక నెపంతో శ్రీ రామ ప్రభువు యొక్క పాదపద్మాలను అంటి తన ముచ్చట తీర్చుకోవాలన్నది అతని ప్రగాఢవాంఛ. సూటిగా ఆ విషయం చెబితే శ్రీరామచంద్రుడు అంగీకరిస్తాడో లేదో నన్నది అనుమానం. అందుకే లౌక్యంగా ఈ సందర్భంలో కవులూ, కవయిత్రులూ ఈ క్రింది శ్లోకాలను, పద్యాలను గుహుని నోట ప్రకటించారు.

"క్షాళయామితవ పాదపంకజం - నాథదారుదృషదో: కి మంతరం
మానుషీకరణ చూర్ణమస్తితే - పాదయో రితి కథా ప్రథీయసీ
పాదాంబుజం తేవిమలం హికృత్వా - పశ్చాత్పరం తీరమహంనయామి
నోచేత్తరీ సద్యువతీ మలేన - స్యాచ్చేద్విభోవిద్ధి కుటుంబహాని :" 2

ఇదే విషయాన్ని తెలుగులో రామాయణం వ్రాసిన కవయిత్రుల్లో ప్రథమురాలుగా చెప్పబడుతున్న మొల్ల తన రామాయణంలో ఈ క్రింది విధంగా వ్యక్త చేసింది. మొల్లది స్వతంత్ర రచన. తెలుగులో వ్రాయబడిన మిగిలిన రామాయణములవలె

1 తెలుగు జానపద వెలుగులు- లక్ష్మీ కాంతమోహన్ - నాట్యకళ - 1964 పే-పుట: 28
2. అధ్యాత్మ రామాయణంలోని శ్లోకం

కమెది వాల్మీకి రామాయణానికి అనువాదం మాత్రం కాదు. కొన్ని సందర్భాల్లో వాల్మీకినే గాక ఆధ్యాత్మ రామాయణాన్ని కూడా అనుసరించడం జరిగింది.

"సుడిగొని రామపాదములు సోకిన ధూళివహించి రాయియే
ర్పడ నొక కాంతయయ్యెనట పన్నుగనాతని పాదరేణువి
య్యెడ వడి నోడ! సోకినది యేమగునో యని సంశయాత్ముడై
కడిగె గుహుండు రామపదకంజ యుగంబు్భయము పెంపునన్" 1

పైన పేర్కొనబడిన శ్లోకము, పద్యము లేక ఈ సందర్భంలో శ్రీ నారాయణదాసుగారు విరచించిన కీర్తన - ఇవన్నీ నాటి సభ పండిత ప్రకాండులతో నిండినదైతే అట్టి సభను రంజింపచేయగలవని చెప్పడం అత్యుక్తి కాదు. కాని అదే సభ అక్షర జ్ఞానం లేని పామర జన పరివేష్టితమైన నాడు మాత్రం ఈ సన్నివేశంలో కథకుడు ఇదే భావాన్ని

సులభతరమైన శైలిలో కూర్చుకొనో, లేక కూర్పించుకొనో జానపద సంగీతం ద్వారా శ్రోతల కందించిన నాడు సభలోనున్న ప్రతివ్యక్తీ గుహునిగా మారితానే ఆ పాత్రలో లీనమైపోతాడనడంలో సందేహం లేదు. కథకుడు ఆ సన్నివేశాన్ని ఎంత సేపు పోషించినా విసుగుపుట్టని రీతిలో కొనసాగించ గలుగుతాడు. ఆ విధంగా ప్రేక్షకుల ఆదరాభిమానాలను అందుకుంటాడు కూడా. కనుక హరికథలో సన్నివేశ ఔచిత్యాన్ని పాటిస్తూ జానపద సంగీతం వినియోగించడం ఎంతైనా అవసరం.

అదే విధంగా వాల్మీకి, భక్త కన్నప్ప, శబరి, మున్నగు కథలలో కూడా కథకుడు సమయోచితంగా జానపద సంగీతసాహిత్యాలను వినియోగించుకొని కథకు రెట్టింపు శక్తిని చేకూర్చుకొనవచ్చు. హరికథలో పాత్రపోషణ పరిపూర్ణంగా జరగాలని కథకుడు ఆశించినపుడు పాత్రోచితమైన పలుకులను, రాగాలను ఉపయోగించడం సమర్ధనీయమే అవుతుంది. జానపద కళారూపంగా పలువురిచే పేర్కొనబడిన ఈ హరికథా ప్రక్రియలో జానపద సంగీత సాహిత్యాలకు కొంతైనా అవకాశాన్ని కలిగించడం అత్యావసరం కూడా. సన్నివేశం యొక్క ప్రాధాన్యతను గుర్తించడంలోనే కథకుని అవగాహనాశక్తి ప్రస్ఫుట మౌతుందని చెప్పడంలో అతిశయం ఎంత మాత్రమూ లేదు. హరికథలో సందర్భాన్నను సరించి జానపద సంగీత సాహిత్యాలు అవసరమే.

1. మొల్ల రామాయణం - అయోధ్య - 32

హరికథలో సినీ సంగీతం

తెలుగులో హరికథా ప్రక్రియకు ఆద్యులుగా చెప్పబడుతున్న శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారు హరికథకు, కథకునికీ కొన్ని లక్షణాలను ఏర్పరిచారు. అవి నిలిచినవాడే అవి నిజమైన కథలుగాను,వారే నిజమైన కథకులుగాను పేర్కొనబడ్డారు. "హరికథకుడు" అను మహాబిరుదానికి కళాకారుడు మకుటధారి కావాలని హెచ్చరిస్తూ శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారు, "సంగీత సాహిత్యాలు, నృత్య నాట్యాలు, ఉపాఖ్యానాలు విభిన్న భాషానేతృత్వం, ప్రతిభా ప్రాభవము, కవితా పాండితి - ఇవన్నీ కథకునిలో మూర్తీభవించాలి." 1 అని హరికథకుని గుణగణవర్ణన చేశారు. కథకుడు సకల విద్యాప్రవీణుడై, పుంరూప సరస్వతిగా కనిపించిన నాడే ప్రేక్షకులతనిని గౌరవించి, ఆరాధిస్తారు కాని అతనిలో ఏరకమైన బలహీనత కనిపించినా ప్రేక్షకుల భక్తి ప్రపత్తులు, ఆదరాభిమానాలు అతని ఎడల కొంత సన్నగిల్లడం మాత్రం యథార్థం.

హరికథ ఉత్కృష్టమైన కళాఖండం, దానిలో సంగీతం, సాహిత్యం, నటనం, నాట్యం, అన్నీ సమపాళ్లలో పరిపోషింపబడిన నాడే అది నిజమైన హరికథగా రాణిస్తుంది. అటు భగవత్కృపకు, ఇటు ప్రేక్షకాభిమానమునకు పాత్రమౌతుంది.

పరతత్వ ప్రబోధానికి ఆకరమైన గురుపీఠాన్ని అధిష్టించిన హరికథకుడు హేమాహేమరుడై తన హరికథలో సంగీత సాహిత్యాలను దిగజార్చడం కూడా కొన్ని చోట్ల జరుగుతున్న వింత పోకడ. ఇదే విషయాన్ని శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితదాసుగారు ఒక సందర్భంలో నిశితంగా విమర్శిస్తూ

"సినిమా పాటలు పాడవుర్వాల్లా, హరికథా రంగంలో అగ్రస్థానాన్ని ఆక్రమించుకొని, వశీకరణ మంత్రాలై 'వహ్వా'! అనిపించుకోవడం వర్తమాన కాలంలో వాస్తవంగా దుఃఖకారణమైన దురదృష్ట చిహ్నం" 2 అని హరికథలో సినీ సంగీతం చాలా అసహ్యకర పరిణామంగా వారు భావించి ఈసడించారు. ఈ విషయాన్ని సావధానంగా పరిశీలించి చూద్దాం.

నేటి సినీ సంగీతాన్ని మనం భరించలేక పోవడానికి ప్రబల కారణం ఆ పరిశ్రమలో

---

1. కథాగాన వాఙ్మ్వృతి - శ్రీ బందా కనకలింగేశ్వరరావు - ఆ.నా.దా.జ.సం - పుట : 19, 20
2. హరికథా పద్ధతి - శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితదాసు - రేడియో ప్రసంగం - 1965 ఏప్రిల్, 26.

కళాదృష్టికంటే వ్యాపార దృష్టి పెచ్చు పెరిగి పోవడం. ఈనాటి కొందరి అభిరుచులను ఆలంబనగా చేసికొని, అనవసరమైన సన్నివేశాలను సృష్టించి, అశ్లీలము, అసభ్యకరమునైన సాహిత్యాన్ని, దానికి తగిన సంగీతాన్ని మాత్రమే వారు మనకందిస్తున్నారు.

నిజానికి సినీ పరిశ్రమ కేవలం వినోద ప్రదమైంది, వినోద ప్రధానమైందీను. ఆ వినోదాన్ని ఆస్వాదించే ప్రజలు తమను ఆదరించినంత కాలమూ ఎట్టి అశ్లీల సాహిత్యాన్నైనా అందించడానికి వారు వెనుకాడరనే విషయాన్ని ఈనాటి పరిస్థితుల దృష్ట్యా మనమంగీకరించి తీరాలి. సాక్షాత్తు భగవంతుడు ప్రత్యక్షమైనా పట్టించుకోరేమో కాని అదే వేషం వేసిన సినీ కళాకారుడు వెళ్తుంటే మాత్రం వెఱ్ఱెత్తిపోయిన జనం అతని వెనుక పరుగులు తీస్తారనేది యదార్థం.

ఇది ఈనాటి పరిశ్రమ మాట. కాని గతకాలంలో పౌరాణిక గాథలను ఆధారం చేసికొని తీసిన సినిమాలలో చక్కని సాహిత్యముంది. అంతకు మించిన కమ్మని సంగీతమూ ఉంది. ఉదాహరణకు నర్తనశాల సినిమాలో శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణగారు, లతగారు కలిసి పాడిన "సలలితరాగ సుధారస సారం" భక్త ప్రహ్లాదలోని మంగళంపల్లివారి "అది అనాదియు నీవే దేవా, పరమొసగే వనమాలి" అనే పాటలు, లవకుశ చిత్రంలోని లీల సుశీల గారలు పాడిన అనేక పాటలు పరిశీలించి చూస్తే సంగీత సాహిత్యాలలో పారాన్ని తాకేమని చెప్పుకొనే విజ్ఞానవేత్తలు కూడా శిరః కంపన మొనర్చి అనందానుభూతిని పొందవలసినదే. ఆ పాటలలోని సంస్కారవంతమైన సాహిత్యాన్ని వీనులవిందుచేసే కమ్మని సంగీతాన్నీ కాదనగలమా? అట్టి చక్కని పాటలను సినిమా పాటలే అయినా వాటిని హరికథల్లో ఉపయోగిస్తే తప్పేమున్నది అన్న ప్రశ్న తలెత్తిన నాడు సమాధానంగా సుప్రసిద్ధ హరికథకులు శ్రీ బుఱ్ఱా శివరామకృష్ణ శర్మగారు ఈ క్రింది విధంగా వారి అభిప్రాయాన్ని వెల్లడించారు.

1. సినీ సంగీతం అనేక వాద్యాల సమ్మేళనంతో రక్తిగా ఉంటుంది. అవేవీ లేకుండా ఆ పాటను వేదికపై కథకుడు పాడితే బోసి పోతుంది.

2. దైవ పరమైనది కాని, సంగీత సాహిత్యాలతో నిండియున్నదే కాని ఒక్క సినిమా పాటను కథకుడు సందర్భానుసారంగా హరికథలో ప్రయోగిస్తే ప్రజలు తమసహజమైన అభిరుచితో అశ్లీలార్థస్ఫోరకములగు పాటల అడిగే అవకాశముంది.

3. చక్కని కర్ణాటక సంగీతం వినిపిస్తూ ఒక్కసారిగా సినీ సంగీతం వినిపిస్తే అంతకు ముందు కథకుని పట్ల శ్రోతలకు ఏర్పడిన ఉన్నతమైన మనోభావం ఒక్కసారిగా పతనమైపోయే ప్రమాదముంది. ఇన్ని కారణాలవల్ల హరికథలో సినీ

సంగీతం అవసరం లేదు. హర్షించ దగినది కూడా కాదు." 1 అని హరికథలో సినీ సంగీతం అవసరం లేదనే విషయాన్ని అతినున్నితంగా మనవి చేశారు శ్రీ బుఱ్ఱావారు.

శ్రీ యస్. రాజన్నకవిగారు కూడా హరికథలో సినీ సంగీతాన్ని గూర్చి వివరిస్తూ-

"సినీ సంగీత కర్ణాటక సంగీతానికి దగ్గరలో ఉంటే కొంతవరకూ అభ్యంతరం లేకపోవచ్చు. అయినప్పటికీ సినీ సంగీతాన్ని హరికథలో పరిపోషించడం ద్వారా ప్రేక్షకులను కథకుడు తప్పుదారి పట్టించడానికి ఎంతో అవకాశముంది."2 అని తమ అభిప్రాయాన్ని శ్రీ రాజన్న కవిగారు ప్రకటించారు. వీరి అభిప్రాయంతో మనం ఏకీభవించ గలిగితే ఇంతకు ముందు ఉదహరించిన పాటల వంటివి సందర్భానుసారంగా కథలో ఉపయోగించ వచ్చును. అనే విషయాన్ని సమర్థించుకోవచ్చు. కాని అలా పాడిన వాడు శ్రోతల మనోభావం ఏ విధంగా మారుతుందో అనే విషయంలో శ్రీ బుఱ్ఱావారు ప్రకటించిన అభిప్రాయాన్ని పరిశీలిస్తే మాత్రం కర్ణాటక సంగీతానికి దగ్గరలోనే ఉన్నా, త్యాగరాజ కీర్తనలంతటి భక్తిప్రపూరిత సాహిత్యంతో ఉన్నా సాధ్యమైనంత వరకు సినీ సంగీతం జోలికి వెళ్లకుండా సభ మరీ పండిత సభకాదనుకున్నపుడు లలిత సంగీతానికీ, దేశభక్తి గేయాలకు సందర్భానుసారంగా ప్రాధాన్యత నిస్తూ ప్రజలనుత్తేజ పరుస్తూ ఇతర కవులు వ్రాసిన కొన్ని గేయాలను, పద్యాలను మధ్యమధ్యలో వాడుకుంటూ కథను రక్తికట్టించుకొనే పద్ధతిని అనుసరించవచ్చు.

"హరికథ సామాజిక స్పృహను కలిగిస్తుంది" అనే విషయాన్ని మనం అంగీకరించిన వాడు సామాజిక స్పృహ కలిగించే కొన్ని గేయాలు సినీ సాహిత్యంలో కూడా ఉన్నాయంటారు శ్రీ పలాది భాస్కరరావుగారు. వీరు పౌరాణిక గాథలను ఇతివృత్తాలుగా తీసికొని దానికి రాజకీయ పరమైన అనేక విషయాలను జోడించి ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని కలిగిస్తూ ప్రజానురంజకముగా హరికథలు చెప్పగలిగిన ప్రసిద్ధ హరికథకులు. పండిత పామర రంజకంగా కథను చెప్పి ఇరువర్గాల నుండి సమానమైన అభిమానాన్ని పొందగలిగే వీరి కథలలో ఒక ప్రత్యేకత ఉంటుందంటారు అనేకులు.

---

1. ప్రశ్నావళికి సమాధానంగా శ్రీ బుఱ్ఱా శివరామకృష్ణ శర్మగారి అభిప్రాయం
2. ప్రశ్నావళికి సమాధానంగా శ్రీ యస్. రాజన్నకవిగారి అభిప్రాయం.

శ్రీ భాస్కరరావుగారి అభిప్రాయం ప్రకారం, "హరికథలో బూతు వేసే సాహిత్యం వాడితేక్షమించరే, అలాగే సామాజిక స్పృహను కలిగించే "కారులో షికారు "శ్లో" వంటి పాటలు పాడడం ఎంతైనా అవసరం కూడా. సినీ సంగీతంతో మనకు పరిచయమైనంత మాత్రాన శ్రీ శ్రీ గేయాలలోని సామాజిక స్పృహను మనము కాదనగలమా? సినీ సంగీతంగానే వినిపిస్తున్న కొన్ని అష్టపదులు, అన్నమాచార్య, త్యాగరాజ, పురందర దాసకీర్తనలను అసలు సంగీత సాహిత్యాలకోవలోనికే రావని మనం విమర్శించగలమా?"[1] అంటారు శ్రీ భాస్కర రావుగారు.

ఒక్కసారి విశితంగా ఆలోచించి చూస్తే వీరు చెప్పిన దానిలో కూడా మనకు వాస్తవం కనిపిస్తుంది. ప్రజానురంజకంగా కథ చెప్పడం ఎంత అవసరమో, తన కథ ద్వారా ప్రేక్షకులను వైజ్ఞానిక రంగంలో మరొకమెట్టు పైకి తీసికొని వెళ్లవలసిన నైతిక బాధ్యత కథకునికుంది. చిన్నపిల్లల చేత చేదు మాత్ర మింగించాలని ప్రయత్నించినపుడు దానికి పంచదార అద్దడం తప్పనిసరి అయినట్లే పామరజనులకు వేదోపనిషత్తుల సారాన్ని మనసుకు హత్తుకుపోయేటట్లు నాటగలగాలంటే ముందుగా వారిని ఉన్ముఖుల్ని చేయడం కథకుని బాధ్యత. అలాంటి పరిస్థితుల్లో ప్రేక్షకుల్లో ముందుగా హరికథ పట్ల ఆసక్తి కలిగించాలి. అయితే అలా కలిగించడానికి వారికి తెలిసిన సినిమా పాటలతోనే ఉన్ముఖీకరణ ప్రారంభించాలనుకోవడం ఒక్కొక్కసారి ప్రమాదహేతువౌతుంది. 'హరికథంటే సినిమా పాటలే' అనే ప్రమాదకరమైన అభిప్రాయం వారిలో స్థిరపడిపోయే అవకాశం ఎంతైనా ఉంది. తరువాత కూడా పంచదార ఉన్నంత వరకూ తిని అసలు మందును అవలికి విసిరివేసినట్లు సినిమా పాటల వరకూ హరికథను విని అసలు విషయాన్ని కథకుడు ప్రారంభించే సమయానికి వారు లేచి చక్కాపోవడం జరుగవచ్చు. అటువంటి స్థితిలో కథకుడు సాధించినదీ, సాధించదలచినదీ వ్యర్థమై పోతుంది. కనుక హరికథలో సినీసంగీతాన్ని సాధ్యమైనంత వరకూ అతిదూరంగా ఉంచడం ఎంతైనా శ్రేయస్కరం. త్యాగరాజ కీర్తనలు, అన్నమాచార్య కీర్తనలు, జయదేవుని అష్టపదులు అంతకు ముందే నిర్ణయించిన రాగాలలోనేపాడుకోవచ్చు. అలాగే సామాజిక స్పృహను కలిగిస్తాయనుకున్న శ్రీ శ్రీ వంటి మహాకవుల గేయాలకు తాను స్వంతంగా రాగతాళాలను నిర్ణయించుకొని పాడుకోవడంలో తప్పులేదు. ఏది ఏమైనా హరికథలో సినీ సంగీతాన్ని పరిపోషించడం కథకుడు తన ఉనికిని దిగజార్చుకోవడమే అవుతుంది. "హరికథ కళా ధ్వంటుంది"

---

1. ప్రశ్నావళి సమాధానంగా శ్రీ మాది భాస్కర రావుగారి అభిప్రాయం.

అని కథకుడు ప్రేక్షకులకు చెప్పగలిగాలి కాని, 'హరికథ ఇలా ఉంటేనే బాగుంటుంది" అని ప్రేక్షకుల చేత చెప్పించుకొనే స్థితికి కథకుడు దిగజారకూడదు. కనుక హరికథలో ఏపీ సంగీతం అక్కరలేదు.

పద్యం రాగ యుక్తంగా ఎందుకు చదవాలి.

ప్రపంచంలో ఎన్నెన్నో భాషలున్నవి. ఒక్కొక్క భాషలో మరెన్నెన్నో మాటలు. కాని ఒక ప్రాంతం వారి భాష మరొక ప్రాంతం వారికి అర్థం కాదు. అయితే మనుషులందర్నీ ఏకంచేసి అందరికీ సమానమైన ఆనందాన్ని పంచిపెట్టి, 'గానమేకైక భాష' అని హృదయాలను తట్టి స్పందింపజేసే శక్తి ఒక్క సంగీతానికే ఉందేమో.

అలసిన మనసుకు ఊరట కలిగించి, బాహ్యపరిసరాల బరువుల్లోంచి మనసును తేలక చేసి, ఒక్క క్షణం అన్నింటినీ మరిపింపజేసే శక్తి ఒక్క సంగీతానికే ఉన్నదనడం అతిశయమూ కాదు, అసంబద్ధమూ కాదు, సంగీతానికి అంతటి ప్రభావం ఉందని తెలుసుకున్న మానవ జన్మ నిజంగా చరితార్థమైంది. నిజానికి శబ్దానికి మించిన శక్తి నాదానికుందని చెప్పడంలో అతిశయం ఎంత మాత్రమూ లేదు.

పరమోత్కృష్టమైన ఈ సంగీతోత్పత్తిని గూర్చిన నిర్వచనాలు చాలా కలవు. వానిలో మచ్చునకు ఒకటి.

"ఓంకారంచ పరబ్రహ్మ యావదోంకార సంభవః
అకారోకార మకార ఏతే సంగీత సంభవాః"1

ఓంకారము పరబ్రహ్మ స్వరూపము. ఓంకారము నందే యావజ్జగత్తూ పుట్టింది. అందులో అకార, ఉకార మకారములనే మూడక్షరముల వలన సంగీతం పుట్టింది. అని సంగీతోత్పత్తిని పేర్కొన్నారు శ్రీ పాలగుమ్మి విశ్వనాథం గారు.

సంగీతం సామవేదం నుండి పుట్టిందనే వాదం మనకు సుపరిచితం. ఏది ఏమైనా సంగీతం ఎలా పుట్టినా ఎలా ప్రచారంలోనికి వచ్చినా సమస్త ప్రాణికోటిని అలరించి ఆనందింప జేసే శక్తి ఒక్క సంగీతానికే ఉన్నదను విషయాన్ని సగర్వంగా పేర్కొనవచ్చు.

సంగీత ప్రతిభ గల గాన కళాకారుడి పాత్రే అయినప్పటికీ కంఠ మాధుర్యాన్ని బట్టి ఆకర్షణ పెరుగుతుంది. కళాకారునిలో దాగియున్న సంగీతాభిరుచి, ప్రతిభా

1. నాదసుందరి - శ్రీ పాలగుమ్మి విశ్వనాథంగారు - నాట్యకళ - 1967 అ - పుట : 3

విశేషాలు చైతన్యవంతమైన ఒక కీర్తన, పద్యం, గేయం వీటిలో దేని ద్వారానైనా ప్రకటితం కావచ్చు. ముఖ్యంగా సామాన్య ప్రజానీకంలో విజ్ఞాన వికాసాలు, సంగీత సాహిత్యాభిరుచి ఆధ్యాత్మిక చింతన కలుగజేసే ప్రబల సాధనం హరికథ. ప్రేక్షకుల హృదయాలను స్పందింప జేసి, మనసులో ఆలోచనలను రేకెత్తించగల ఇతివృత్తాన్ని ఎన్నుకోవడం కథకునికి ఒక ఎత్తయితే సన్నివేశ కల్పనలు, ఆ సన్నివేశాల కనుగుణమైన నటన, ఆయా సందర్భాల్లో పాడే కీర్తనలు, పద్యాలకు సరైన రాగనిర్ణయం – ఇవన్నీ మరొక ఎత్తు. సాధారణంగా హరికథల్లో కీర్తనలకు రాగాలు ముందుగానే నిర్ణయింపబడి ఉంటాయి కనుక దానికి పెద్దగా ఆలోచన, ప్రయత్నమూ అక్కర లేదు. కాని పద్యాలకు సందర్భానుసారంగా రాగాన్ని నిర్ణయించడంలోనే వస్తుంది అసలు చిక్కంతా.

'పద్యంలో రాగమున్నదా?' అనే విషయంలో శ్రీ శ్రీపాద గోపాల కృష్ణమూర్తి గారు భారతి పత్రికలో ఒక చక్కని వ్యాసం వ్రాశారు. అందులో ఒకచోట. "ఈ పద్యాన్ని ఈ రాగంలో పాడాలి, అనిగాని, ఈ రాగంలో కూడదు అనిగాని నియమం లేదు. అంటే పద్యం పాడే ఆచారం నియమబద్ధ ప్రపంచంలోనిది కాదన్నమాట"1 అని పేర్కొన్నారు.

వారు చెప్పినట్లు పద్యాలకు ప్రాచీన కాలంలోనూ, ఆధునిక యుగంలోనూ కూడా రాగ నిర్ణయం ఎక్కడా లేదు. అయినా నూటికి తొంభై మంది పద్యం చదువవలసి వచ్చినపుడు, దాన్ని రాగయుక్తంగానే చదువుతారు. ఇన్ని మాటలెందుకు వేద మంత్రాలన్నీ రాగయుక్తంగానే పఠింప బడడం ఈనాటికీ మనం చూస్తున్న సత్యం. "పద్యానికి రాగనిర్ణయం కేవలం కృతకమే కాని సహజంగా ఏర్పడ్డది కాదు" అని శ్రీ గోపాలకృష్ణమూర్తి గారి వంటి ప్రముఖులు కొందరు వాదించినా పద్యాన్ని రాగయుక్తంగా చదవడం వల్ల ఆ సన్నివేశానికి జీవం పోస్తున్నామనే సూక్ష్మ విషయాన్ని మనం గ్రహించాలి.

రౌద్రాన్ని పోషించవలసి వచ్చినపుడు గాని, శోకాన్ని శ్రోతలకు కన్నులకు కట్టినట్లు చూపించవలసిన సందర్భంలో కాని, శృంగారాన్ని ప్రేక్షకులకు తెలియ చెప్పవలసిన సన్నివేశాలలో గాని పద్యాన్ని ఏ రాగమూ లేక చదువుతున్నట్లో, అప్పగిస్తున్నట్లో వినిపిస్తే సరైన రసపోషణ సాధ్యమే కాదు.

1. పద్యంలో రాగమున్నదా? – శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి – భారతి మార్చి పుట 233

సాహితీ సభలలోనే పద్యాన్ని రాగయుక్తంగా చదవాలా వద్దా? అనేది ప్రశ్నగా ఉదయిస్తే సందర్భానుసారంగా రాగాన్ని ఛాయా మాత్రంగా సాహిత్యానికి జోడిస్తే బాగుంటుందన్నది నా అభిప్రాయం. ఈ విషయాన్నే ఉభయ భాషా ప్రవీణ శ్రీ పంతుల లక్ష్మీనారాయణ శాస్త్రిగారు ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికలో చక్కగా వివరించారు. "సాహిత్యంతో కూడని కేవల నాదము వలన సుస్పష్టమగు అర్థము లభింపనట్లే సంగీతముతో కూడని సాహిత్యము వలన కూడా సుస్పష్టమగు అర్థము ప్రకటింపబడజాలదు. సభ్యుల మనములయందాయా రసములను, భావములను కలిగించుటకు సాహిత్య యుక్తమగు సంగీతమే సమర్థమగును."[1]

శ్రీ పంతులవారి వాదములో ఎంతైనా వాస్తవమున్నది. సభారంజకం కలిగించే శక్తి సంగీత సాహిత్యాలు రెండూ కలిపిన నాడే కలుగుతుందనడం ఎవ్వరూ కాదనలేని విషయం. సాహితీ సభలో పద్యాన్ని రాగయుక్తంగా చదవడానికి అంతగా సంగీత జ్ఞానం అవసరం లేదు. సామాన్యమైన సంగీత పరిజ్ఞానం ఉంటే చాలనిపించుకుంటుంది.

సంగీత సాహిత్యాలు అన్యోన్యాశ్రితాలు. ముఖ్యంగా పండిత పామర జనరంజన గావిస్తూ మూడు గంటలసేపు ఒక కథను రక్తిచెడకుండా ముక్తి మార్గాన్ని తెలియజేస్తూ కథను ముందుకు నడిపించగల సమర్థత కథకునిలో ఉండితీరాలి. అటువంటి శక్తి యుక్తులు అతనికి అమిత భాగం సంగీత సాహిత్యాల వల్లనే లభిస్తాయి. ముఖ్యంగా సంగీతం ద్వారా కథకుడు ప్రేక్షకుల్ని ఆమందానంద భరితుల్ని గావిస్తాడు. తాను చెబుతున్న కథకు అనువైన ఘట్టాలకు అనువైన రాగాలను నిర్ణయించుకొని సన్నివేశానికి మరింత పుష్టిని కలిగించుకుంటాడు. సందర్భానికి తగిన రాగాలను పద్యాలకు నిర్ణయించుకొని రసపోషణ గావించుకుంటాడు కళాకారుడు.

సాధారణంగా హరికథలో కీర్తనలు, గేయాల సంఖ్యకంటే పద్యాల సంఖ్య చాలా ఎక్కువ. ఒక్కొక్క సన్నివేశం అసలు కీర్తనే లేకుండా వరుసగా పద్యాలే ఉపయోగించే సందర్భాలు చాలా ఉంటాయి. అటువంటి సందర్భంలో రౌద్రరసాన్ని పోషించవలసివస్తే శ్రీ రాగం, కేదారగౌళ వంటి గంభీరమైన రాగాలను, కరుణరసం పోషించవలసి వస్తే శుభపంతువరాళి, సావేరి, ముఖారి శివరంజని, మాయామాళవగౌళ మొదలగు రాగాలను, శృంగార రసం పోషించవలసిన సందర్భంలో మోహన, మాండు, యమునా కల్యాణి మొదలగు సుకుమారమైన రాగాలను కథకుడు నిర్ణయించుకొని

1 సంగీత సాహిత్య సమ్మేళనం - శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రిగారు, ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక - ఆగస్టు - సెప్టెంబరు, 193[illegible] - పుట : 120

సాహిత్యాన్ని అల్లుకొని మాత్రమే రాగముండేలా చక్కగా రసపోషణ చేసుకోగలగాలి కాని సన్నివేశాన్ని మరిచిపోయేలా రాగాలాపన చేయడం మంచి పద్ధతికాదు.

ఇదే విషయంలో ప్రముఖులైన మరికొంతమంది హరికథకుల నుండి అభిప్రాయసేకరణ చేయగా నూటికి నూరు శాతం పద్యానికి రాగం ఉండాలనే వారి అభిప్రాయాలను తెలియజేశారు. ఈ విషయాన్ని పరిశీలిస్తే అనుభవపూర్వకంగా తెలిపిన వారి అభిప్రాయాలను మించిన వాస్తవం మరొకటి లేదు. కనుక హరికథలో పద్యానికి రాగముండి తీరాలి. అది కథకు నిజమైన అందాన్నీ, ప్రేక్షకులకు ఆనందాన్నీ కలిగిస్తుంది.

హరికథలో వచనం కూడా కొన్ని సందర్భాల్లో రాగయుక్తంగా చదివే ఆచారముంది. ముఖ్యంగా శ్రీ నారాయణ దాసుగారి శిష్య ప్రశిష్యులందరూ ఇంచుమించుగా ఈ సత్సంప్రదాయాన్ని అనుసరిస్తూ వచనం రాగయుక్తంగా చదువుతున్నవారే. దానికి ప్రధానంగా ఒక కారణం చెప్పవచ్చు. కవి ప్రకృతి వర్ణనలను మరీ విస్తరించి చేసినపుడు, ఆ వర్ణనలను కథనుండి తొలగించుటకు వీలు లేనపుడు అట్టి వచనాన్ని రాగయుక్తంగా పాడడం వలన రాగం యొక్క సౌందర్యం ఆ వచనం పట్ల ప్రేక్షకుల[illegible] విసుగు జనింపనీయదు. లయబద్ధమైన వచనమును గద్యము అంటారు. ప్రతిభాసంపన్నుడైన హరికథా రచయిత కూర్చిన సందర్భానుగుణ వచనము కూడ లయబద్ధమైన గద్యమై గానయోగ్యమైనది. ఇట్టి గద్యము పద్యముతో పాటు మొదట నుండి సాహిత్యంలో చోటు చేసుకుంటుంది. శివకవుల గద్యము, తాళ్ళపాకవారి గద్యములు మొదలగు వానికి మన సాహిత్యంలో విశిష్ట స్థానమున్నది. అట్టి విశిష్ట గుణసంపన్నమైన గద్యము ప్రతిభా సమన్విత కవితా విన్యాసాలతో మాత్రమే సముచిత సన్నివేశాలలో చోటు చేసుకుంటుంది. సమర్థులైన హరికథకులు సమయస్ఫూర్తితో సరసగాన ఫణితులతో వెలయించే వచనం అట్టి గద్యము అని చెప్పవచ్చును.

ఈ విషయాన్ని గూర్చి ప్రముఖుల అభిప్రాయాలు కూడా సేకరించగా ఈ క్రింది విధంగా తెలుపబడినవి.

"దేనికైనా శ్రుతి ప్రధానం. శ్రుతి రాగానికి అనుగుణ్యంగా పలుకుతుంది. అపుడు వచనమైనా, పద్యమైనా, గేయమైనా రాణిస్తుంది"1

---

1. శ్రీ రాజన్న కవి - ప్రశ్నావళికి సమాధానంగా

"వర్ణనలో దృశ్యం రాగంలో ప్రవహిస్తుంది" 1

"కొన్ని సందర్భాల్లో ఒక నిర్దుష్టవిషయ వర్ణన చేసినపుడు రాగయుక్త వచన పఠనము తదితర బాణీలకన్న సన్నివేశ సాన్నిహిత్యాన్ని శ్రోతకు కలుగజేస్తుంది" 2

"వచనమును భావయుక్తమైన నడక నడిపించడానికి రాగమవసరమౌతుంది" 3

"సహజంగా ప్రకృతి వర్ణనలు గద్యాలు చదివేటప్పుడు రాగయుక్తంగా చదివితే రక్తిపుడుతుంది. ఒక్కొక్కప్పుడు గద్య యొక్క అర్థం కంటే అందలి పదగుంభనకు ప్రేక్షకులు ముగ్ధులౌతారు ఆధారకు కారణం దానికి తొడిగిన రాగం. కొంచెంగా రాగధోరణి చూపవలెనే కాని రాగమునే ప్రధానంగా చేసినచో రసభంగమౌతుంది." 4

"వస్తువును నాటకీకృతం చేయడం కోసం." 5 అంటారు అనంతపురం విశ్వవిద్యాలయంలో తెలుగు రీడరుగా పనిచేస్తున్న డా॥ శ్రీ బ్రహ్మానంద.

"పద్యమైనా వచనమైనా మామూలుగా చదివేదానికి రాగయుక్తంగా చదివేదానికి చాలా తేడా ఉంది. రాగం రసపోషణ చేస్తుంది. భావాన్ని పలికిస్తుంది. సందర్భ శుద్ధిగా వచనానికి రాగాన్ని జోడిస్తే రసోచితి, భావసంపూర్ణత వస్తాయి" 6

ఇలా తరచుకుంటూపోతే కొన్ని సందర్భాల్లో వచనానికి కూడా రాగమవసరమేయన్న అంశాన్ని ప్రతిపాదించవచ్చు, దానిని సమర్థించనూ వచ్చు. హరికథ అనేది ఒక మహత్తర కళ. అనేక కళల యొక్క సమాహార స్వరూపం. హరికథకుని యొక్క ముఖ్య ఆశయం తన కథ ద్వారా ప్రజలను ఆకట్టుకొని వారిని ఆనందింప చేయడమేగాక ఆధ్యాత్మిక పథానువర్తులను చేయడం. నిత్యజీవితంలోని అనేక విషయాలను ఉపకథలుగానో, సూక్తులుగానో వారికి ప్రబోధించి, మానవుని మనుగడలోని పరమార్థాన్ని వారికి తెలియజెప్పడంలో కథకుడు కృతకృత్యుడు కావాలి అప్పుడే అతడు ఆశించిన సామాజిక ప్రయోజనాన్ని పొందడానికి వీలౌతుంది.

హరికథకుని యొక్క లక్షణాన్ని, హరికథా స్వరూపాన్ని వివరిస్తూ, కవులూ, కళాకారులు అయిన శ్రీ పాతూరి మధుసూధన శాస్త్రిగారు ఈ క్రింది విధంగా వర్ణిస్తారు. "జాతీయ విషయసామాగ్రి యొకచోట, సరిగమపదని ప్రస్తారమొకచోట, మర్దలధ్వని

---

1. సాహితీ [illegible] - ఇబిడ్, 2. శ్రీ దోః పినబాబు - ఇబిడ్

3 శ్రీ వాజపేయయాజుల భావ్యుల కామేశ్వరశాస్త్రి 4. శ్రీ బుర్రా శివరామకృష్ణ శర్మ

5. డా॥ శ్రీ బ్రహ్మానంద, 6. శ్రీ అల్లిక కేశవరావు - ప్రశ్నావళికి సమాధానంగా.

స్వార్ణ మాధుర్యమొకచోట, తంత్రీవిదాన విధాన మొకచోట. తాళలయగాను నృత్య విలాస మొకచోట, భావాభినయ విధబంధమొకచోట. హరికథకులలో గోచరిస్తాయి" అని వివరించారు. కథ చెబుతున్నపుడు కథకుడు ఏకాగ్రచిత్తుడు కావాలి. శ్రోతల అభిరుచిని అర్థం చేసుకుంటూ వారికి మాత్రం తాను లొంగక తనవైపూ తన లక్ష్య సాధనవైపూ వారిని మరల్చుకొని తాను చెప్పగలుచుకున్నది రసవత్తరం. ప్రజ్ఞచేత, వారి ఆదరాభిమానాలను పొందడమే గాక వారికి హితుడుగా, మార్గదర్శకుడుగా, గురుతుల్యుడుగా ఉన్నత సంస్కారాన్ని కలిగి ఉండాలి. తన హరికథనే ప్రబల సాధనంగా తనవంతు సామాజిక ప్రయోజనాన్ని సాధించడంలో హరికథకుడు అవిధారావ్రతాన్ని సాగించగలిగిన నాడు హరికథ తప్పక సామాజిక ప్రయోజనాన్ని సాధిస్తుందని చెప్పడం అత్యుక్తి కాజాలదు.

చతుర్థ ప్రకరణము

హరికథలో నాట్యము - నాటకీయత

సమాజ పునరుజ్జీవనంలో నేమి, సాంఘిక సంక్షేమ సాధనలోనేమి, వికాసోల్లాస సహవాస సమీకరణంలోనేమి లలిత కళలకొక ప్రముఖ స్థానమున్నదను విషయం జగద్విదితం. అనాదిగా ఈ లలిత కళల ప్రాశస్త్యము, ప్రాముఖ్యము, అడుగడుగునా చరిత్రలో మనకు దృగ్గోచరమౌతూనే ఉంది. అందునా అత్యంత రమణీయమై, జనగణ మనోరంజకమై, సంగీత సాహిత్య నృత్యాభినయ సమ్మేళనంతో సంపూర్ణమై సర్వాంగ సుందరమైన హరికథా ప్రక్రియ యొక్క ఔన్నత్యము అనిర్వచనీయమైనది, అసాధారణమైనది కూడా.

హరికథ అనునది కేవలం వినోదాత్మకమైన కళ మాత్రమే కాదు. జ్ఞాన ప్రబోధ విధానంతో బాటు ఆధ్యాత్మిక గమ్య పరిశోధనము మేళవించి సర్వతోముఖ సౌఖ్య ప్రదంగా పరిణతి చెందిన ఒక అపూర్వ సృష్టి ఈ కళా సంపద.

"కళ విశ్వానికంతకూ ఏకైక భాష. ఈ భాషకు ఎల్లలు లేవు. కళ అనే భాషతో మనం ఈ జగత్తు నంతటినీ చుట్టి రావచ్చు" 1 అని ఒక సందర్భంలో శ్రీ వేలూరి రాధాకృష్ణ గారు కళను గురించి ఒక అమూల్యాభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

పరిశీలించి చూస్తే, ఒక్కొక్క కళకు ఒక్కొక్క వైశిష్ట్యం కనిపిస్తుంది. సంగీతం, సాహిత్యం, నాటకం, నాట్యం, శిల్పం, చిత్ర లేఖనం - ఇవన్నీ వేరువేరుగా ఒక్కొక్కటి ఒక్కొక్క ప్రత్యేకతను సంతరించుకొని దర్శనమిస్తాయి. అయితే హరికథ అనునది ఒక సమాహార కళ.

పైన చెప్పబడిన అంశాలన్నీ హరికథలో అంతర్లీనంగా పెనవేసుకుపోయి ఉన్నాయి. ఇంతకు ముందు హరికథలో సంగీత సాహిత్యాలకు గల ప్రాముఖ్యమును చర్చించడం జరిగింది. అవిగాక నాట్యము, నాటకీయత హరికథలో ఏ విధమైన ప్రాముఖ్యము వహించి ఉన్నాయో పరిశీలించి చూద్దాం.

హరికథ - నాట్యము

హరికథా ప్రక్రియకు ఒక వినూత్న సంస్కారాన్ని కలిగించి, హరికథా పితామహులుగా

---

1. శ్రీ కళారత్న, ద్వైమాస పత్రిక, 'కళంటే ఏమిటి?' శ్రీ వేలూరి రాధాకృష్ణ

వాసికెక్కిన శ్రీ ఆదిభట్ల నారాయణ దాసుగారు కాలికి గజ్జెకట్టని హరిదాసును తీవ్రంగా నిరసించేవారు. ఇదే విషయాన్ని శ్రీమాన్ పెద్దింటి దీక్షితదాసుగారు కూడా ఒక సందర్భంలో పేర్కొంటూ "నృత్యం సూరేండ్ల ఆయుష్షు విచ్చునని వారి అనుభూతితో కూడిన విశ్వాసం. కాలక్షేప మధ్యమున వారు నృత్యమును గూర్చి "Havoloc-Hill" అనే ఆంగ్లకవి పలికిన సుభాషితము నిట్లు వాకొనెడివారు.
"Dancing is the leftiest, the most moving the most beautiful of the arts. Because it is no more translation of abstraction from life. It is life itself." 1

కళలన్నింటిలో నాట్యం చాలా ఉత్కృష్టమైనది, చైతన్యవంతమైనదీ, బహు సుందరమైనది. అది జీవిత సారానికి అనువాదము మాత్రమే కాదు. అదే జీవితం. ఇది పైదాని సారాంశం.

ఇంతటి అపూరూపమైన నాట్యం హరికథలో అవసరమేనని శ్రీ నారాయణ దాసుగారు అనేక సందర్భాల్లో పేర్కొన్నట్లు కానవస్తుంది.

"శ్రీ దాసుగారు ఈ హరికథను బహుపాత్రాభినయ నృత్య నాటకముగా తీర్చిదిద్ది తెలుగునాడులో ఆబాల గోపాలమును ఆనంద తరంగాలలో ఊయ్యాలలూగించారు."2 అని శ్రీ దాసుగారు హరికథలో నాట్యానికిచ్చిన ప్రాముఖ్యమును గూర్చి ఒక సందర్భములో కీ.శే. శ్రీ కడలి వీరదాసుగారు ఉటంకించారు. నాట్యం అభినయ ప్రధానం. అట్టి నాట్యాన్ని ఆధారంగా చేసికొని కథకుడు భక్తి, శృంగార, రౌద్ర, భీభత్స, కరుణాది రసములను చక్కగా అభినయించి తాను చెప్పే కథను ప్రేక్షకులకు మరింత సులభంగా అర్థమయ్యే రీతిలో చెప్పగలడు.

గాన కచేరీలలో రాగాలు ఒకటే అయినా వ్యక్తిగత ప్రతిభ ప్రదర్శించునట్లు నాట్యంలో కూడా ఇంచుమించు ఇదే పరిస్థితిని మనం గమనించవచ్చు. కాని ఈ రెంటినీ తన కథలో ఇమిడ్చి ప్రదర్శించు కథకునిలో నిత్యనూతనత్వం కనిపించాలి. సన్నివేశానికీ, సందర్భానికీ తగిన విధంగా తన సంగీత నాట్యాలను మలచుకోవాలి. కథకుని యొక్క సమర్థతను బట్టి అప్పటి అవసరాలను బట్టి కూడా కథా కథనంలో విధానం మారుతూంటుంది. ఇన్నింటిని ప్రదర్శిస్తూ కొన్ని గంటల కాలం

---

1. హరికథా పరిణామం - శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసు. రేడియో ప్రసంగం. 1965 - ఏ.26

2. హరికథా గాన విధానము, శ్రీ కడలి వీరదాసు. హ.న. ప్ర. సం. సంచిక పు.41

కథకుడొక్కడే వేదికపై కథ చెప్పడమన్నది సామాన్య ప్రజ్ఞ కాదు.

"చక్కని నృత్యమ్ము సర్వాంగయాను కూలముగ అభినయమున్నర్పి" అను శ్రీ దాసుగారి అభిప్రాయాన్ని ప్రతి ఒక్కరూ ఆమోదించి, అనుసరిస్తూనే ఉన్నారు. "నాట్య ధర్మ సునిష్ఠితి సంగీత సాహిత్య సమ్మేళనా స్వరూపము హరికథా గాన విధానము" శ్రీ అమ్ముల విశ్వనాథ భాగవతులు ఒక సభలో తమ ప్రసంగంలో పేర్కొనడం జరిగింది.

కనుక హరికథలో సంగీత సాహిత్యాలకు ఎంతటి అగ్రతాంబూలమిచ్చి గౌరవిస్తామో నాట్యానికి కూడా అంతటి ప్రాధాన్యత ఇవ్వవలెననెడి విషయం ఇక్కడ వ్యక్తమౌతున్నది.

" శ్రీ నారాయణ దాసుగారు కథాగానమును నృత్యగాన కథనములతో మథనముచేసి, మథను తీసి, మధుర తరాకృతి కల్పించి, ఆంధ్ర దేశాన్ని పునీతం చేశారు"1 అని చెప్పిన శ్రీ పాటూరి మధుసూదన శాస్త్రిగారి పలుకులు కూడా కథాగాన సరణిలో నాట్య ప్రాధాన్యతను తెలియజేస్తున్నది.

హరికథకుడు సంగీత సాహిత్యాలను పరిపోషించుటలో మిక్కిలి జాగరూకత వహించవలెను. తాను చెప్పే కథలోని ఏ అంశాన్నీ సంకరము కానీయక అనేక గ్రంథ పరిచయాన్ని కలిగియుండి, పండిత ప్రశంస పొందవలెను. అట్లే సంగీతంలో కూడా రాగ సంకరము కానీక సందర్భోచితమైన రాగాలను కమ్మగా పాడుతూ, పండిత, పామర జనాకర్షణ కలిగించి తన బాధ్యతను నెరవేర్చుకొనవలెను. ఇవి గాక రసపోషణ కొఱకు అతడు మధ్యమధ్యలో నాట్యాన్ని ఆశ్రయించి శృంగారాది రసములను మిక్కిలి సమర్థవంతగా పోషించి కథకు మరిన్ని మెరుగులు దిద్దవచ్చును. "హరికథకుడు సాహిత్యము, సంగీతము, నాట్యము, కవిత్వము మున్నగు కళలయందారితేరి, యుండుటయే గాక ఉత్తముడైన హరికథకుడు బహుపురాణ విజ్ఞాన విధియు, వాఙ్మయి, హాస్య చమత్కార నిపుణుడు, ధారణా శక్తి సంపన్నుడును కూడా అయ్యుండవలెను"2 అని చెప్పిన శ్రీ దివాకర్ల వెంకటావధానిగారి పలుకులు ఈ సందర్భములో పేర్కొనదగినవి.

---

1. కథాగానము - శ్రేయోవిధానము, శ్రీ పాటూరి మధుసూదన శాస్త్రి నారాయణ దాసు సన్మాన సంచిక పు.36.

శ్రీ దివాకర్ల వెంకటావధాని, "హరికథా పితామహుడు" పు. 76

హరికథ యొక్క ముఖ్య లక్షణము సామాజిక ప్రయోజనం అట్టి ప్రయోజనాన్ని సాధించడం కోసం కథకుడు తాను చెప్పబోయే కథ. [illegible] వృత్తాన్ని నిర్ణయించుకొనే విషయం దగ్గర్నించే తన కథాగాన [illegible] పరిసమాప్తమయ్యేంత వరకు మిక్కిలి జాగరూకత వహించాలి.

సంసారం మహాసాగరమన్నారు పెద్దలు. నానాటికీ దు[illegible] సాంసారిక జీవుడు శ్లేష్మంలో పడ్డ ఈగలా కొట్టుకుంటున్నాడు. [illegible] కార్యక్రమాలకే మానవునికి కాలం చాలడం లేదు. ఇక దైవ చింతన... [illegible] సమయాన్ని వెచ్చించడం సాధ్యమా?

గతకాలంలో మానవుని సాంఘిక పరిస్థితులు వేరు. ఆనాటి ఆధ్యాత్మిక చింతన అపురూపమైంది. నాటి ప్రజలు సుఖ జీవనాన్ని సాగిస్తూ సత్యం, ధర్మం, నీతి, న్యాయం ప్రాతిపదికపై జీవించేవారు. కనుక ఆనాటి మానవునకు పని గట్టుకొని ధర్మభోధ చేయవలసిన అవసరం లేకపోయింది.

కాని కలియుగం ప్రారంభం మొదలు మానవునిలో భక్తి భావం నశించి స్వార్థం, మోసం, దగా, కుట్ర మున్నగు ప్రమాదకర గుణాలు చోటు చేసుకున్నాయి. నాగరికత వెర్రి తలలు వేసి నాస్తికతా భావం ప్రజల్లో బలంగా నాటుకు పోయింది. అట్టి మానవ సమాజాన్ని మాధవ గుణములవైపు మళ్ళించాలంటే చాలా కష్ట సాధ్యమైన పని. హరికథకుడు అట్టి వ్రతాన్నే నిష్కాపట్యంగా ఆచరించగలగాలి. ఈ ప్రయత్నంలో అతడు ఒక్కసారిగా సత్ఫలితాన్ని పొందలేక పోవచ్చు. సముద్ర గర్భంలోని ముత్యాలను పొందడానికి చేసే ప్రయత్నంలో మొదటి సారి ఫలితాన్ని పొందలేక పోవచ్చు. కాని తరువాత ఏదో ఒకసారి ముత్యములు లభించేతీరును. అదే విధంగా తన ప్రయత్నం ద్వారా మానవ సమాజ శ్రేయస్సును కాంక్షించే కథకుడు మానవ మానసిక పరిణామాన్ని మొదటి సారి తేలేక పోయినా అనేక రకాలుగా అనగా సాహిత్య సంగీత, నాట్య నటనల ద్వారా ఏనాటికైనా ఆ మార్పు [illegible] ఆరకంగా సామాజిక ప్రయోజనాన్ని సాధించనూ గలడు.

మహా పురుషుల జీవితాల్లో కొన్ని ఘటనలు కథలౌతాయి. [illegible] ఇతిహాసాలలో అడుగడుగునా మానవధర్మములైన కథలున్నాయి. [illegible] తన జీవితాన్ని కథగా పరిణమింప చేసుకుంటాడో అతడు [illegible] కథలో సమాజ శ్రేయో మార్గం సూచింపబడుతుందో, ఏ కథలో ధర్మ బోధ ఉంటుందో ఆ కథే గానంగా పరిణతి చెందుతుంది. కథా గానం [illegible]

పరిణమించి మానవ శ్రేయోనిధానమైందని విజ్ఞవాక్కు.

విభిన్నమైన అభిరుచులు గల జనులకు శృంగార, హాస్య, భీభత్స, శాంతాది రసభావ ప్రదర్శనకు యోగ్యమైన నాట్యం విభిన్న రూపంగా కనిపించినా ఏక రూపమైన ప్రీతినే కలిగిస్తుంది. నాట్యమన్నది ముల్లోకాల్లోని సమస్త వస్తువుల స్వభావాలను నిరూపించడమేయని చెబుతూ శ్రీ చిలుకూరి పాపయ్య శాస్త్రిగారు "ఇది ధర్మ పురుషార్థ ప్రవృత్తి కలవారికి ధర్మమును, కామ పురుషార్థమును సేవించువారికి కామమును, అర్థ పురుషార్థము నర్థించు వారికి అర్థమును, వ్యాకుల చిత్తులైన వారికి ధైర్యమును ఉపదేశించును. వివిధ భావములతో కూడి, వివిధావస్థామయమైయున్న లోకము పోకడ ననుకరించుటయే నాట్యము"1 అని పేర్కొన్నారు. రసభావాల్లో అన్నింటిలోనూ అందరికీ ఉపదేశాన్ని ఇచ్చేది నాట్యం. దీని ద్వారా తెలియరాని జ్ఞానం గాని, విద్యగాని, కళగాని ఏదీ ఉండదు. సామాజికులకు సద సన్మార్గాన్ని చూపిస్తుంది, నాట్యం అని చెప్పడం ఎంతైనా వాస్తవం.

అట్టి నాట్యాన్ని తనలో అంతర్లీన మొనర్చుకొని, రసభావములను ప్రదర్శించుటకు దీనిని ఆలంబనగా చేసికొన్నది హరికథ. సమాజ శ్రేయస్సు కోసం తాను ప్రతిపాదించ దలచిన ప్రతి విషయాన్ని నాట్యం ద్వారా ప్రేక్షకులకు మంచి శైలిలో అందించ గలుగుతాడు కథకుడు.

ఇక్కడ మనం కొంత ఆలోచించి నిర్ణయించవలసిన విషయం ఒకటున్నది. హరికథ పర్వకళల సమాహార రూపమని అందరూ అంగీకరించిన విషయం. అందు భక్తి ప్రధానంగా చేసికొని, ప్రేక్షకులకు కర్తవ్య నిర్వహణాన్ని గూర్చి చెబుతూ దానికి ఆలంబనగా సంగీత సాహిత్యాలను ఉపయోగిస్తూ తాను సాధించ దలచుకున్న ప్రయోజనాన్ని సాధించడంలో కృతకృత్యుడౌతున్నాడు కథకుడు. నిజానికి హరికథలో సంగీత సాహిత్యాలు అంతర్ముఖంగానే ఉంటాయి. వాటిని వేరుచేసి ప్రదర్శించ నవసరం లేదు.

తాను చెప్పదలచుకొన్న విషయాన్ని చక్కని సాహిత్య రూపంలో సామాజికులకు చెబుతాడు. ఆ చెప్పడంలో జనాకర్షణ కొఱకు, సన్నివేశ పటిష్టత కొఱకు, సంగీతాన్ని మధ్యలో జతపరచి కీర్తనలు, పద్యాలు, కొన్ని సందర్భాల్లో

---

1. నాట్యము - నాట్యవ్యక్తుత్వు - శ్రీ చిలుకూరి పాపయ్య శాస్త్రిగారు - నాట్యకళ

వచనాన్ని కూడా సంగీతంతో కూర్చి ప్రజలను ఆనందాబ్ధిలో ముంచెత్తుతాడు హరికథకుడు.

ఈ సందర్భంలో కథకుడు తన కథలో నాట్యాన్ని ఏ విధంగా ఉపయోగిస్తాడనే ప్రశ్న చాలా మందిలో కలుగుతుంది. అయితే ఈ ప్రశ్నకు ఈనాటి కథకుల నుండి సరైన సమాధానం రాబట్టడం చాలా కష్టం. నాటి హరికథా పితామహుల కథ విధానము, హరికథలో నాట్యానికి గల ప్రాధాన్యమును వివరిస్తూ, శ్రీ పిప్పికంటి గురునాథ శర్మగారు ఒక సందర్భంలో ఈ క్రింది విధంగా వివరించారు.

"ఆయన ఎచ్చటనైనను ఇంతే. చలి వెలుంగునకై నిప్పు మ్రింగు పులుగుల వలె ఎప్పుడు వత్తురాయని రచ్చలోని వారెదురు సూచునట్లు తడసిగాని కథ జెప్ప నరుగు పైకి రారు. నాట్యమును సట్లే చేయుదురు. ముందు కాలి గజ్జెలు ఘల్లుమనిపింతురు. ఆ సవ్వడికే వినువారి డెందములు ఝల్లుమనును. అవల నాకటి రెండు, మూడు దాటులు వేసి చప్పున నాపుదురు. అప్పుడందరు నింక కొంచెము నేపాడిన లెస్సగా నుండునే యని యువ్విళ్లూరుదురు. అటుల చదురు వారి మదుల సంబరముగుదురు కొలిపి, కొంతవడి గడిపి, పిదప నడుగుల నరువలు, కుప్పి లాగులు, ప్రక్కదాటులు, వెనుక తిరుపులు, మడమ కదల్పులు, మెయి మెఱుపులు, తీరుకులు మెఱయ, గొంతసేపు నట్టువపు గోపు సూపి, అంతులేని సంతసము గల్గింతురు."[1]

శ్రీ నారాయణ దాసుగారి కాలంలో ప్రజలు హరికథ కొఱకు ఎంతగా ఆసక్తిని ప్రదర్శిస్తూ ఎదురు చూసే వారో పై వివరణ మనకు తెలియ పరుస్తున్నది. అట్టి ప్రాజ్ఞాలను సంతోష పరచుటకు శ్రీ దాసుగారు చక్కటి విన్యాసాలను ప్రదర్శించేవారని హరికథలను చూచిన ప్రతి ఒక్కరూ ప్రశంసించారు. కాని నాటికీ నేటికీ హరికథా విధానంలో ఎంతో కొంత మార్పు వచ్చిందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ అంగీకరించి తీరవలసినదే. పుంభావ సరస్వతిగా లోకంలూ ఒక ప్రత్యేకతను నిలువుకున్న శ్రీ దాసుగారి వంటి కథకులు నభూతో నభవిష్యతి.

" శ్రీ దాసు గారి కథాగానం ఆసేతుశీతనగ పర్యంతం ఆబాలవృద్ధంగా అందరినీ ముగ్ధుల గావించింది. వారి పాండితీ పటిమ 'విశ్వకవి' బిరుదమందిన రవీంద్రనాథ్ ఠాగూరు చేత కూడా శిరఃకంపనం చేయించింది. వారిప్పుడులేరు. వారి

1. శ్రీ పిప్పికంటి గురునాథ శర్మగారు "నిరిదోయిని" పు.53 ఆ.వా.జ.సం.

స్థానాన్ని పూరించగల పుంభావ భారతి నాలుగు వందల సంవత్సరాలకు కూడా పుట్టడన్న శ్రీ బిపిడిపాటి కామేశ్వర రావుగారి మాట శత శాతం యదార్థమనక తీరదు"1 అని చెప్పిన శ్రీ దీక్షిత దాసుగారి పలుకులు పరిశీలిస్తే కాళిదాసు తరువాత అంతటి మహా కవి జన్మించనట్లే శ్రీ నారాయణ దాస వరేణ్యుల పిదప అలా కథ చెప్పే సత్తాగాని, సాహసంగాని మరొకరికి లేదనేది అక్షరసత్యం.

దీనికి ప్రబల కారణం నేటి ప్రజల అభిరుచులలో వచ్చిన మార్పు కావచ్చు, రెండవది శ్రీ నారాయణ దాసుగారి వంటి గుండె నిబ్బరం, పాండితీ ప్రకర్ష, సమయ స్ఫూర్తి, దేనికైనా సిద్ధపడే మొండి ధైర్యం నేటి కథకుల్లో లోపించడమని చెబితే అది అసత్యం మాత్రం కాదు. ఇలాంటి మార్పుని దృష్టిలో ఉంచుకొని ఆలోచిస్తే శ్రీ నారాయణ దాసుగారి లాగ కథ మధ్యలో ప్రత్యేకంగా నాట్యానికి ప్రాముఖ్యమునిస్తే ఈ నాటి కథకుడు ఎంతవరకూ దాన్ని పరిపోషించగలడనేది ఆలోచించవలసిన విషయం.

నేటి కథకుల్లో స్త్రీ పురుషులిరువురూ నాట్యానికి సమ ప్రాధాన్యమునిస్తున్నా స్త్రీలలో మరింత ఎక్కువగా దీని పట్ల ఆసక్తి కనిపిస్తున్నది. అట్టి వారు కథ మధ్యలో ఆపి, సమయం సందర్భం లేకుండానే, పళ్లెం డాన్సులని, నాగినీ డాన్సులనీ ప్రారంభించి, సామాన్య ప్రజల్ని ఆకర్షించడానికి మిక్కిలి తాపత్రయ పడుతూ, హరి కథకీ, ఔన్నత్యాన్ని మరిచి పోతున్నారు.

కొన్ని సందర్భాల్లో వారు చేసేది సంప్రదాయ నృత్యమే కావచ్చు. కాని వారు ప్రదర్శించే నాట్యం తాము చెప్పే కథలో అంతర్లీనంగా ఉండాలే తప్ప దానినొక ప్రత్యేక ప్రదర్శనగా కథ మధ్యలో ప్రదర్శించడం కథా విధానాన్ని దెబ్బతీసేది మాత్రమే గాక, కథకుని హుందాతనాన్ని దిగజార్చేదిగా కూడా కనిపిస్తుంది.

సాధారణంగా హరికథలో ఉపయోగించే కీర్తనలన్నీ నాట్యానికి పనికి వచ్చేవిగా ఉండవు. కాని కొన్ని సందర్భాల్లో అడుగు కదిపితే రెట్టింపు అందాలను సంతరించుకొనే కీర్తనలు అన్ని కథల్లోనూ ఉంటాయి. అట్టి అనుకూలమైన కీర్తనలకు కథనానికి అవసరం లేకుండా నాట్యాన్ని ప్రదర్శిస్తూ, రసపోషణచేస్తూ ప్రేక్షకుల చిత్తాన్ని అలరించడం ఉత్తమ కథకుల లక్షణమనిపించుకుంటుంది.

శ్రీ నారాయణ దాసుగారి రుక్మిణీ కల్యాణంలో "లేజవ్వనంపు పసందు"

1 [illegible] ప్రసంగం. రేడియో ప్రసంగం, శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసు.

అనే తోడి రాగంలోని కీర్తన పాడడానికే మహా వయ్యారంగా కుదురుతుంది. అలాంటి కీర్తనను సమర్థవంతంగా పాడడమే కాకుండా భావానికనుగుణంగా పాదాలను కూడా విన్యసింపజేసి, ఆ కీర్తనకు మరిన్ని అందాలను తెచ్చి పెట్టవచ్చు. అలాగే "సీతా కళ్యాణం"లో "వెదకి రావే వేవేగ పోవే" అనే బేహాగ్ రాగంలోని కీర్తన అద్భుతమైనది. ఆ కీర్తనలో సీతకు రాముని పట్లగల నిజమైన ఆసక్తి ప్రతి పదంలోను కనిపిస్తుంది. ఏది ఏమైనా శ్రీరాముని భర్తగా పొందాలనే తాపత్రయం సీతలో కనిపిస్తున్నా మనకు దర్శనమిస్తుంది. అలాంటి కీర్తనకు కూడా అతి సున్నితంగా అడుగు కదుపుతూ వచ్చును, సామాజికుల మనసులలో జానకీమాతను ప్రతిష్ఠించవచ్చును. ఇదే సందర్భంలో శ్రీ దాసుగారు వ్రాసిన మరో కీర్తన "క్రొక్కారు మెరుగులాగున తళుక్కున మెఱసి ఇక్కడ మరగుపడదదే మొకో తమ్ముడా" అనే కీర్తన.

ఇలా కనిపించి మెరుపుతీగలా మాయమైన జానకీదేవిని గూర్చి తన వెంటనున్న లక్ష్మణునితో రాముడు పలికిన సందర్భమిది. "ఆమె వనలక్ష్మియో ఆ రాజా కూతురో" అనే చరణంలో కథకుడు ఎంత వయ్యారంగా అడుగులు వేయగలిగితే అంత అందంగా రాముని మనోభావాన్ని, సీతమ్మ రూప లావణ్యాన్ని వర్ణించి ప్రదర్శించగలుగుతాడు కథకుడు.

"మళ్ళీ రాదేమి నామన సామెయెడ జొక్కి
చెల్లరే నెచ్చెలిన్ చేకొనక తప్పదిక"

అనే చరణంలో రాముని విరహాన్ని, అతని దృఢమైన సంకల్పాన్ని సున్నితంగా ప్రదర్శింప వచ్చు. అలాగే ఏ కథలోనైనా కొన్ని మంజరులు, మరికొన్ని కీర్తనలు సందర్భాన్ననుసరించి నాట్యాని కనుకూలంగానే ఉంటాయి. అలాంటి సమయాల్లో మరీ ఉపన్యాస ధోరణిలో కాక, అలాగని మరీ నాట్య ప్రదర్శనమే మన భావన సామాజికులలో కలుగనీయక సరిపడునంత వరకూ అడుగులు విన్యాసము చేయుచు కదిపి తన బాధ్యతను నెరవేర్చుకోవాలి కథకుడు. అంతకు మించిన నాట్యం హరికథలో అనవసరం.

నృత్య కళారీతులను గూర్చి శ్రీ నటరాజ రామకృష్ణ గారు వివరిస్తూ "ఆంధ్ర దేశంలోని నృత్య కళలను ఐదు విధాలుగా విభజింప వచ్చును. అవి

1. ఆరాధనా నృత్యములు
2. శాస్త్రీయ నృత్యములు

3. సంప్రదాయ నర్తనములు

4. జానపద నృత్యములు

5. గిరిజన నృత్యములు " 1

అని పేర్కొన్నారు. పైన చెప్పబడిన 5 అంశములలోను అన్ని ప్రక్రియలూ హరికథకు అన్వయింపబూనుకోవడం అవివేకమే అవుతుంది. ఇందలి శాస్త్రీయ నృత్యం ఏకపాత్ర నర్తన రీతిని కలిగియున్నది కనుక ఒకే నర్తకి ప్రదర్శనలో పాల్గొని నృత్త, నృత్య అభినయములందు తనకున్న పాండితీ ప్రతిభను ప్రదర్శించును కాబట్టి ఈ రకమైన శాస్త్రీయ నృత్యం హరికథలో కొన్ని సందర్భాల్లో ప్రదర్శించడంలో ఔచిత్యం ఉన్నదని నా అభిప్రాయం.

ఇందు నాల్గవ అంశంగా చెప్పబడిన జానపద నర్తనంలో గరగలు, కర్రసాము, కత్తిసాము మొదలైన ఏకపాత్రనర్తనరీతులను కొందరు హరికథకులు ప్రధానంగా తీసుకొని, తమ కథలో ఎక్కడో ఒకచోట కథకు సంబంధమే లేని ఒక జాతర ఘట్టాన్ని సృష్టించి ఈ గరగ నృత్యం, కత్తిసాములు, కర్రసాములు ప్రదర్శించడం, శివమెత్తిన ఏ విధంగా పరుషు త్రొక్కడం, సభామర్యాదను కూడా పాటించకుండా తొడలు చరిచి ఎగిరెగిరిపడం వంటి వక్రసంప్రదాయం నేటి కథకుల్లో కొందరనుసరిస్తున్న దురదృష్టకర సన్నివేశం. ఒక్కొక్కప్పుడు ఆ ఒక్క ఘట్టాన్నే ఒకటి, రెండు గంటలు కూడా పోషించి అసలు కథకు అప్రాధాన్యమును కలిగించడం కద్దు. అంతే కాదు ఆ సమయంలో పూనకమొచ్చినట్లుగా నటించి, వేపమండలు చేతబూని వికటాట్టహాసంతో విలయతాండవం చేస్తూ, ప్రేక్షకులను భయకంపితులను చేస్తూ నవ్వులపాలయ్యే కథకులు కూడా నేటి కళాకారులలో కొందరున్నారని చెప్పవలసి రావడం బాధాకరమైన విషయం.

సామాన్య ప్రజలను ఆకర్షించడానికి కొన్ని నూతన పద్ధతులను అనుసరించడం అవసరమేకాని, కథను తప్పుత్రోవ పట్టించే పై సంఘటన వంటివి మాత్రం బుధజనుల బుద్ధికి చికాకును కలిగించడం ఖాయం. కనుక హరికథకుడు తన పాండిత్యాన్ని పోషించుకుంటూ సకల జనరంజకంగా కథ చెప్పగలిగిన నాడే తాను చెప్పేవాడుగా, ప్రేక్షకులు వినేవారుగా సంప్రదాయాన్ని పాటించిన వాడౌతాడు. అంతేకాని అత్యున్నతమైన వేదికపై నిలబడ్డ అతడు ప్రేక్షకుల నుండి చెప్పించుకొనే

---

1. తెలుగు వారి నృత్య రీతులు" - శ్రీ నటరాజ రామకృష్ణ - పుట. 57

స్థితికి దిగజారడమంతటి దురదృష్టం మరొకటి ఉండబోదు.

"భావాన్ని వ్యక్తపరిచేది మాత్రమే అభినయం. ప్రేక్షకుని యందు రసోత్పత్తిని రేకెత్తించునది అభినయం" అని చెప్పిన పెద్దల మాటను అనుసరించి, కథలోని సన్నివేశానికి అనుగుణంగా మధ్యలో నాట్యాన్ని ఆశ్రయించి, తద్వారా భావ ప్రకటన చేయిడమే సముచితమైన పద్ధతి. అంతకు మించిన నాట్యం హరికథలో అనవసరం.

ఈ సందర్భంలో నృత్య నృత్త నాట్య లక్షణ భేధాలను శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషించి చెప్పి కథకు డాయా సన్నివేశాలకు తగినట్లు ఆయా పాత్రల స్థితిగతులకు తగినట్లును ఈ నృత్య నృత్త, నాట్యానుగుణ శారీరక భంగిమలతో భావ ప్రకటన చేయవలెనని యుక్తియుక్తంగా సమర్థించవచ్చును.

నటీనటులు గుర్తించి, పాత్రల ఔచిత్యాన్ని దృష్టియందుంచుకొని [illegible] ప్రేక్షకుల ముందు ప్రదర్శించిన ఎడల నాటక ప్రయోజనం [illegible]

పాత్రలో తాదాత్మ్యం చెందే లక్షణం నటునికి ఉండ [illegible] రసము కనుక గన్పాశ్రయమ్మందని నటుని కృతకము [illegible] తగదు. తానను భవించి, ఇతరులచే అనుభవింపజేయు [illegible] వలన రాశీభూతమైన అభినయ విశేషము వలననే సాఫల్యము. [illegible] సామాజికుని, నటుని కూడా ఆశ్రయించి ఉండునటు [illegible]

నాటకం బహుపాత్రలతో కూడిన ప్రక్రియ [illegible] పాత్రలను అవగాహన చేసికొని ఆ పాత్రలో తాదాత్మ్యము పొందిన [illegible] నాటక ప్రదర్శన బాగున్నదని అనిపించును. ఇందు ఏ ఒక్క [illegible] వైఖరినవలంభించినను, మొత్తము నాటకమునకే ముప్పు [illegible] యొప్పి రాగాలాపన చేయుచు, శ్రుతి యందు లీనమై [illegible] నాకర్షించు శక్తి ఉన్నప్పటికి పదముల అర్థములు తెలియ [illegible] యున్నది."1 అని నటుని యొక్క అన్యో లక్షణాలు పేర్కొ [illegible] నటుడు నటనలో మాత్రమే గాక సంగీత సాహిత్యాలను సంపూర్ణముగా ఆకళింపు చేసుకొని వేదికనలంకరించి ప్రేక్షకుల హృదయాలలో శాశ్వతుడై చిరస్మరణీయుడు ఔతాడు.

సకల కళా స్వరూపమైన నాటకానికి, సమస్త కళల [illegible] బోధ ప్రధానమై మానవునకు ఇహపర జ్ఞాన ప్రబోధ [illegible] అనేక విషయాలలో సామరస్యం కలదని పలువురు భావిస్తారు.

ఈ హరికథ యక్షగానానికి పరిణామ రూపమే యని పలువురు [illegible] సత్యం. యక్షగానంలోని పాత్రధారి ఆటాడుతూ, పాటపాడుతూ, [illegible] అభినయం చేస్తూ, శరీరంలోను, శారీరంలోను ఒక సొంపు, [illegible] తాళగతులు మారుస్తూ అడుగులు వేస్తూ, నృత్యం చేస్తూ [illegible] అనుగుణమైన అడుగుతో ముగిస్తాడు. ఇదే కథన పద్ధతి హరికథలో కూడా కొద్ది మార్పులతో మనకు కనిపిస్తుంది.

ప్రసిద్ధములైన రామాయణ, భారత, భాగవత పురాణాలలోని మహాపురుష [illegible]

---

1. నాట్యకళ - 19[illegible]3 మార్చి, పుట : 43 - "అజ్ఞాత నాటకం"
శ్రీ. పిడపర్తి పెదసూర్యనారాయణ

దివ్యగాథలను కథలుగా అల్లి నృత్య సంగీతాల సహాయంతో ప్రదర్శించి, ఆ పవిత్రమూర్తుల జీవితాలను ప్రజల్లో ప్రచారం చేసే కళారాధకుడే హరికథకుడు. సామాన్య ప్రజల్లో హరికథద్వారా మతసంస్కృతుల ప్రచారం ఎంతైనా చేయవచ్చని చెప్పడం సత్యదూరం కాదు. దేశకాల పరిస్థితులననుసరించి, హరికథలో కొన్ని మార్పులు వచ్చినప్పటికీ మొత్తం మీద హరికథ సామాజిక ప్రయోజనాన్ని సాధించడంలో మాత్రం అప్పటికీ యిప్పటికీ ఏకైక కళారూపమని చెప్పవచ్చును.

బహుపాత్రాశ్రితమైన నాటక కళకు, ఏకపాత్రాశ్రితమైన హరికథా ప్రక్రియకు గల సామ్యము ఎట్టిదో పరిశీలించవలసి యున్నది.

"హరికథా గానం చేయు కథకుడు కథా సందర్భమున వచ్చు పాత్రల పరస్పర సంభాషణా స్థాయీ భేదంతో సాగిస్తూ సంధివచనములతో కథను కలుపుకుంటూ కథలోని భూమికలన్నీ తానొక్కడే అయి నటిస్తున్నాడు. కనుక యక్షగానమునకు హరికథాగానమునకు వ్యత్యాసం లేదని బుజావు చేయవచ్చును. దీనిలో నాటకీయత అవినాభావ సంబంధంగా కనిపిస్తుంది"1 అని పేర్కొన్న శ్రీ దీక్షితదాసుగారి అభిప్రాయం హరికథలో నాటకీయత ఉన్నది అను విషయాన్ని నొక్కి వక్కాణిస్తుంది. ఇదే విషయాన్ని వారు ఒక పద్యంలో కూడా తెలుపుతూ బహుపాత్రదారి హరికథకుడని పేర్కొన్నారు.

"భావండొప్పవలెన్ ముఖాన - వివలౌ పాండిత్య మేతత్కళా
జీవంబై దనర్చి బొందవలె వైచిత్యంబుపన్యాసవా
జీవ్యానముమన్ ఘటిల్లవలెన్ 'దానేసర్వపాత్రంబులై
ప్రావీణ్యంబులన్ నటించవలె విద్వాంసుండు సమ్యగ్గతిన్" 2

ఈ పద్యం కూడా కథకుడు బహుపాత్రలను తానే పోషించి, కథకు రక్తిని, తుష్టినీ చేకూర్చాలన్నది తెలియజేస్తుంది.

లాక్షణికుల నిర్దేశం ప్రకారం సాధారణంగా నాటకం దేవతాప్రార్థన (నాంది) కవిమిత్రులంటూమా (ప్రస్తావన) ప్రారంభమగును. స్థాపన తరువాత కథోద్ఘాతము, ప్రవేశికము, ప్రయోగాతిశయము మున్నగు వానిలో ఏదో ఒకదానిననుసరించి పాత్రప్రవేశం జరుగును.

---

1. హరికథాపరిణామం - శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసు గారు - రేడియో ప్రసంగం.
2 ఇదే

హరికథలో నాందిగా చెప్పబడే దైవ ప్రార్థన, ప్రస్తావనలో ప్రస్తావనకు వచ్చే కవి పరిచయం, రసవిషయము, ఇతివృత్తాదికములన్నియు కథకుడొక్కడే ఉపోద్ఘాత రూపంలో చెప్పుకోవడం జరుగుతుంది.

“రూపక ప్రదర్శనలో మధ్య మధ్య విడిచిన సన్నివేశములను, కథావిషయములను మేళనకర్త తన మాటలతో అతుకుతూ, పాత్రాంతర ప్రవేశమునకును, కథాగమనమునకును తోడుపడుచుండను. కథాతంతువు తెగకుండా ప్రదర్శనము తుదిముట్టుటకై మేళనకర్తయే తగిన సూచనలు చేయుచుండును. మధ్యలో విదూషకుని వంటి పాత్ర ప్రవేశించి, వినోదమును ప్రదర్శించుచు కథను రక్తి కట్టించును” 1. అని రూపక ప్రదర్శనను గూర్చి చెప్పిన ప్రతి సన్నివేశాన్ని కథకుడొక్కడే ఏకాగ్రచిత్తుడై ప్రతి పాత్రలోనూ తానే ప్రవేశించి, పాత్ర పోషణ చేస్తూ, రసపుష్టిని కలుగజేస్తూ పాత్రౌచిత్యానికి భంగంవాటిల్లకుండా మధ్యమధ్యలో పిట్టకథల రూపంగా విదూషకుని పాత్రను కూడా తానే పరిపోషించి ప్రతి పాత్రను ప్రేక్షకుల కనులకూ, మనస్సుకూ కట్టినట్లుగా ప్రదర్శించి కృతకత్యుడౌతాడు హరికథకుడు.

సాధారణంగా హరికథలు ఎక్కువగా పురాణప్రసిద్ధములే. తరువాత చారిత్రక ప్రధానములు. సాంఘికేతివృత్తములు, వ్యక్తి సంబంధిత గాథలు హరికథలుగా రూపొందించబడినవి. పురాణ ప్రసిద్ధములైన గాథలను ఆనాడు ప్రచారం చేయడానికి ముఖ్యకారణాలు రెండు కానవస్తున్నవి. అందు మొదటిది పురాణ ప్రసిద్ధమైన పాత్రలయొక్క పవిత్రాశయాలను వాటి వెనుకనున్న త్యాగ నిరతిని సామాన్య మానవునికి తెలియజెప్పి, మానవుని వర్తనమును నియమబద్ధం గావించుట. సమాజంలోని వ్యక్తుల భావాలను, చర్యలను ఒకే ప్రామాణిక మార్గంలో పయనింపచేయడానికి పురాణగాథ తప్పక దోహదకారి కాగలదు.

ఇక రెండవది ఆనాటి ఆచార సంప్రదాయములు రూపొందిన విధానమును వివరించి, దాని ప్రాముఖ్యమును పేర్కొనుటవలన సామాజికులకు వానిపైన గౌరవం పెరుగుతుంది. భూతకాలపు వ్యవస్థను వివరించి వర్తమాన భవిష్యత్తుల సామాజిక వ్యవస్థలను తీర్చిదిద్దడానికి అవకాశం కలుగుతుంది. రాముని పాత్ర ద్వారా శ్రీరాముని ఏకపత్నీ వ్రతము, సచ్ఛీలము, త్యాగనిరతీ, మున్నగు వాని ప్రజల్లో ప్రచారం చేయడం ద్వారా కనీసం కొందరైనా ఆ ఒరవడిలో పయనించగలగడానికి అవకాశం ఉంటుంది.

---

1. శ్రీ కొమ్మనమంచి జోగయ్య శర్మ, “యక్షగానములు’ - భారతి 1954 [illegible] 353

అంగా దాతృత్వంలో కర్ణుడు, శిబి, దధీచి, మున్నగు పాత్రల ద్వారా వారి వారి త్యాగనిరతిని ప్రజల్లో ప్రచారం చేసినవాడు స్వార్థాన్ని త్యజించి, పరుల కోసం ఎంతో కొంత సహకారాన్ని అందించడమే. పరమోత్కృష్టమైన మానవజన్మకు నిజమైన సార్థకత నిస్తుందని సంస్కారవంతుడైన సభ్యమానవుడు తప్పక ఆలోచిస్తాడు. ఆ మార్గాన్నే అనుసరించకుంటాడు కూడా అదేవిధంగా భర్త ఆజ్ఞను శిరసావహించి, ఎన్నికష్టాలనైనా ఎదుర్కోవడానికి సిద్ధపడిన సీతలోని పాతివ్రత్యం, అన్నకోసం సర్వసుఖాన్ని త్యాగం చేసిన భరత లక్ష్మణుల సోదర ప్రేమ, ఇవన్నీ ఈనాటి ప్రజల్లో తమ ప్రభావాన్ని తప్పక చూపించి తీరతాయి.

అట్టి ఉదాత్తమైన పాత్రలతో కూడిన కథలను చెప్పునపుడు కథకుడు ఆ పాత్రలో తాను లీనమై ఏ పాత్రకా పాత్రను మన కనులముందు సాక్షాత్కరింప చేయగలిగిన నాడు తాను చెప్పే హరికథను ద్విగుణీకృతమైన శక్తితో నడిపించగలగడంతో బాటు పాత్ర యొక్క ఔన్నత్యాన్ని తాననుభవిస్తూ ఇతరులకు చెప్పిన వాడౌతాడు. కనుక హరికథలో నాటకీయత ఎంత అవసరమన్నది మాటలలో చెప్పడం కంటే కథకుని యొక్క కథలోని పాత్రల యొక్క ఔచిత్యము, అవసరాల మీద ఆధారపడి ఉంటుంది.

గతకాలపు చరిత్ర ఇతిహాసికాధార భూతములైన ఘట్టములు ప్రేక్షకులెదుట హితముగా బోధించునట్లు తన కథావస్తువును సంభాషణ రూపంగా మలచుకొని, పాత్రోచితమైన నటనను ప్రదర్శిస్తూ, సంభాషణా చాతుర్యంతో ప్రతిమాటను భావస్ఫోరకంగా పలుక గలిగి, నాడు హరికథలో నాటకీయత ఎంత వరకూ అవసరమో స్పష్టంగా తెలుస్తుంది.

హరికథకు కావలసినది సంగీత సాహిత్యాలతోబాటు ముఖభావ ప్రదర్శన. ఎలాంటి అనుభవాలను కాని, అనుభూతులను కాని, తన నటనా సామర్థ్యం వల్లనే నటుడు ఇతరులకు తెలియచెప్పగలుగుతాడు. ఏ రసపోషణకైనా కావలసినది కేవలం నటన. దానికి తోడు భాషాశుద్ధి కలిగి, పద్యములు, కీర్తనలు, చక్కని గానాలతో అయా సన్నివేశాలకు సరిపోవునట్లు కూర్చుకొని, హరికథకుడు తన కథను అప్పి హాయిగా వ్యాయం చేకూర్చగలుగుతాడు.

ఇదే విషయాన్ని మరింత నాటకీయంగా చెబుతూ శ్రీ యస్. రామానుజాచార్యులుగారు "శాస్త్రోక్త విధానంగా నిర్వహించు రసానుగుణమైన వాచికాభినయం, భావానుగుణ [illegible] సంగీతము, పాత్రోచిత నటన, ఆహార్యాంగికాభినయము,

చక్కని వేషధారణ వలన సామాజికులను రంజింప చేయగలుగును"[1]

పై వివరణ నాటకమందలి నటులను మాత్రమే ఉద్దేశించి ఇచ్చినప్పటికీ హరికథకునికి కూడా ఇది చక్కగా అన్వయిస్తుంది. కథకుడు వేదికపై నిలబడినంత సేపూ ప్రేక్షకులకు హితబోధ చేసే విధంగా మాత్రమే తన హరికథను కొనసాగించాలి. అతడు పలికే ప్రతిమాటా ప్రజల్లో నైతిక విలువల పట్ల గౌరవాన్ని పెంచేదిగా ఉండితీరవలెను. తను చెప్పే కథలలోని పాత్రలైన సీత, సావిత్రి, చంద్రమతి మున్నగు వాని ద్వారా ప్రేక్షకులలో ఉండే స్త్రీలలో చక్కని భావ సంచలనాన్ని సృష్టించగలడు కథకుడు. అలాగే వీరపురుషుల అమర గాథలను రసవత్తరంగా చెప్పి, ప్రేక్షకుల్లో పౌరుషాగ్నిని రగిలింపనూ వచ్చు. కేవలం పైన చెప్పబడినవన్నీ అతని ప్రదర్శన మీద మాత్రమే ఆధారపడి ఉంటాయి.

ఏ కళాకారుడుకానీయండి సమాజ పరిశీలనలో, ప్రకృత్యారాధనలో లీనమై హృదయవైశాల్యాన్ని పెంచుకోవాలి. సమాజ, సంక్లిష్ట నాగరిక జీవితమందు తాను కూడా భాగస్వామిఅయినప్పటికీ తదంతర్గత, మానసిక, ప్రకోపాలకు దూరమై పరిశీలకుడుగా తన భావసంతృప్తిని నిత్యమూ మననం చేస్తూ తన జీవితానికి మెఱుగులు దిద్దుకోవాలి.

సమాజంలోని కామప్రవృత్తి భావాలకు దాసుడైన కళాకారుడు సామాన్యమానవుని గానే గోచరించును. అతడు ఎన్నటికీ కళాచైతన్య స్రష్టగా రాణించలేడు. నిమ్నతరగతులందు నిబిడీకృతమైన ఔన్నత్యాన్నీ, ఉన్నత తరగతుల వారిలోని క్షుద్ర ప్రవర్తనలను ప్రేక్షకుల ముందుంచవలసిన నైతిక బాధ్యత కళాకారునిదే. ఇవన్నీ అతడు పోషించాలంటే ఆయా పాత్రలందు అతడు జీవించగలగాలి. ఆ సన్నివేశాలను అతడు అవగతం చేసుకోవాలి. వాటిని నాటకీయంగా వేదికపై మలచి ప్రదర్శించగలగాలి. పురాణ కథలకు సమాజపరమైన సన్నివేశాలను జోడించి ప్రేక్షకులకు హితబోధ చేయగలిగినప్పుడే నిజమైన కథకుడుగా రాణించగలుగుతాడు. అలాంటి స్థితిలోనే తన కథ ద్వారా స్వచ్ఛమైన సామాజిక ప్రయోజనాన్ని పొందగలుగుతాడు హరికథకుడు.

---

1. నటుడు - నమయస్ఫూర్తి - శ్రీ యస్. రామానుజాచార్యులు - నాట్యకళ - 1967 ఫిబ్రవరి - పుట : 28

హరికథలో హాస్యం

ప్రపంచ పరిణామమునకు, కళాపరిణామమునకును అవినాభావ సంబంధము కలదు. నిజానికి కళాప్రయోజనం విషయ-వాంఛాతృప్తియా? లేక సద్వస్తు సందర్శన ప్రాప్తికి సాధనమా? అనే ప్రశ్న ఉదయించిన నాడు "మానవార్జిత విజ్ఞానం కర్మేంద్రియముల యొక్కయు, జ్ఞానేంద్రియముల యొక్కయు అనుభవముల రూపమున కళారూపమును పొందుచున్నది" అని సమాధానం చెప్పవచ్చును.

ఉత్తమ కళలవలన దీపించు రసోత్పత్తి, ఆత్మ సంస్కారాన్ని నైజగుణ ప్రభావాన్ని, ఆధ్యాత్మిక సంపన్న సామర్థ్యాన్ని మొలకలెత్తించి, ప్రజ్వలింపజేస్తుంది. ఎంతటి కళాస్రష్ట అయినను చిత్తము నాకర్షించగలిగాలి, తద్వారా ఆత్మకేంద్రీకరణను పొందించాలి. నిజానికి రసోద్దీపితమైన ఆత్మకేంద్రీకరణమును సాధించగలిగిన కళావిలాసమే సత్యమైనది, నిత్యమైనది.

కళలన్నవి మానవాభ్యుదయోన్నతులకు చాలావరకు ప్రయోజనకారులని చెప్పడం అత్యుక్తి కాదు. ముఖ్యంగా చతుష్షష్టి కళలలో కవిత్వము, సంగీతము, అభినయము, శిల్పము చిత్రలేఖనము అనునవి అత్యంత ప్రధానమైనవి. ప్రధానములైన ఇట్టి కళల సమిష్టి రూపమే కొందరు జానపద మాధ్యమంగా, మరి కొందరు యక్షగానానికి రూపాంతరంగా, ఇంకా కొందరు సర్వకళల సమాహార స్వరూపంగా పేర్కొన్న హరికథాప్రక్రియ.

హరికథకునకు భాషాజ్ఞానంతోపాటు వ్యాకరణం, ఛందస్సు, అలంకార ప్రతిభ ఉన్ననాడు సాహిత్యంలో మరింత రాణించగలుగుతాడు. తాను చెప్పబోయే ఇతివృత్తాలలోని పాత్రీకరణంలో కుశలత, రసపోషణా విహారమునందు ప్రత్యేక సామర్థ్యము సంభాషణా సృష్టియందు చమత్కారము, చాతుర్యము మున్నగునవి విధిగా పాటించవలసి ఉంటుంది. అంతేగాక సార్వజనీన, సాంఘిక, ఆధ్యాత్మిక, రాజకీయ పృష్ఠభూమి, సమాజమందలి వేషభాషలయందు పరిపూర్ణమైన అవగాహన ఉండాలి.

హరికథ అనునది ఒకప్పుడు కేవలం భగవద్గాథలతోనే సంబంధం కలిగి ఉండేది. కాని, కాలక్రమంలో సామాజికమైన మార్పులను సావధానంగా పరిశీలించిన కొందరు కథకులు పురాణ గాథలనే ఇతివృత్తంగా ఎంచుకున్నప్పటికీ సహజత్వము, సామాజిక సమస్యలు దృష్టియందుంచుకొని, సామాన్య ప్రజానీకం యొక్క కష్టసుఖాలు ప్రతిబింబించే విధంగా ఆ కథలను మలచుకోవడం జరిగింది. కనుకనే నేటి హరికథ

జనబాహుళ్యంలో విశేషాదరణ పొంది, ప్రచార యోగ్యంగా మారింది.

ఇటీవల ఆంధ్రప్రభ దినపత్రిలో "మన బుఱ్ఱ కథపై ఫ్రెంచి బుఱ్ఱ "పరిశోధన" అను వ్యాసంలో ఫ్రెంచి పరిశోధకులు శ్రీ డేనియల్ రెనెనేగర్స్ పలికిన పలుకులను వివరిస్తూ, శ్రీ వై. రామచంద్రరావుగారు "హరికథ, బుఱ్ఱకథ, నాటకం తెలుగు ప్రజల మహత్తర సంప్రదాయానికి సముజ్జ్వల ప్రతిబింబాలు. సంప్రదాయ సిద్ధములైన ఈ అభినయ కళలను పరిరక్షించడం, ప్రోత్సహించడం అందరి కర్తవ్యం"1 అని తెలుగు సంప్రదాయ సిద్ధములైన మహత్తర కళలలో హరికథ కూడా ఒక చక్కని కళారూపమని వారు పేర్కొన్నారు. ఇదే సందర్భంలో వారు "హరికథలోను, పౌరాణిక నాటకాలలోను శ్లోకాలు పద్యాలు పాడతారు. వాటి అర్థం ప్రజలకు తెలియదు. కాని బుఱ్ఱకథలో ఎంతో అర్థం ఇమిడియున్న చిన్నచిన్న మాటలు వాడతారు. పదాలు మళ్ళీమళ్ళీ వినిపిస్తారు. ప్రేక్షకుల హృదయాలలో బలమైన ముద్ర పడే విధంగా ఇలా బుఱ్ఱ కథ ద్వారా ప్రజలకు మహత్తర సందేశాల నందిస్తారు." అని బుఱ్ఱ కథ యొక్క ప్రయోజనాన్ని పేర్కొంటూనే మరొక ప్రక్క సమాహార కళగా పేర్కొనబడిన హరికథ యొక్క ద్వంద్వ ప్రయోజనాలను వారు అతి చక్కగా పేర్కొన్నారు.

హరికథలో పైన బుఱ్ఱకథ గురించి చెప్పిన పామరజన రంజకమైన అన్ని హంగులతోపాటు, "శ్లోకాలు-పద్యాలు ఉంటాయి." అని చెప్పడం ద్వారా ఈ మహత్తర కళ ఇటు పండితులను కూడా సమపాళ్లలో ఆకర్షించగల సామర్థ్యం కలిగియున్నదని స్పష్టపడుతున్నది. హరికథకుడు సంగీత, సాహిత్యాలతోను, వేదవాఙ్మయంతోను కూడా పరిచయం కలవాడై ఉండాలనేది ఇక్కడ వివరించబడింది. అంతేగాక సంగీత సాహిత్యాలతోపాటు హాస్యరస పరిపోషణ, చక్కని లోకజ్ఞత, ప్రస్తుత రాజకీయ సంబంధమైన తగు మాత్రపు పరిజ్ఞానం - ఇవన్నీ హరికథకున కుండవలసిన కనీసపు లక్షణాలు.

భారతీయ సంస్కృతి కేవలమూహాపరంకాదు. అనుభవ సాధ్యమైనది. ఇది అన్నిదృష్టి బిందువులను ఆత్మసాత్కృత మొనరించుకున్నది. నిజానికి భావతత్త్వాన్ని సామాజికంగా అన్వయింపజేసేవాడు హరికథకుడు. సామాజికమైన ప్రయోజనాన్ని ఆశించే సమర్థుడైన కథకుడు తాను చెప్పదలచుకొన్న విషయాన్ని మాటగాను,

1. ఆంధ్రప్రభ దినపత్రిక 2.3.89 శ్రీ వై. రామచంద్రరావు పు. 6

ఘాటుగాను కాక ఒక్కొక్క సమయంలో సుకుమారంగాను, లలితంగాను చిన్నపిల్ల వానికి చేతిలో తీపి పెట్టిన విధంగా తన మధురమైన వాక్కులలో వివరించగలగాలి. అలాంటి సందర్భంలో అతనికి తనలోని సాహిత్య సంపదకన్నా ఒక్కొక్కప్పుడు వచనంలో చమత్కారం, హాస్యరస పరిపోషణము అత్యంతావశ్యకాలు.

పదకవితాపితామహుడు అన్నమయ్య ఒక చోట తనమనసును ఆర్తితో హెచ్చరిస్తాడు.

“అప్పుడు చూచెదవో అధికుల నధముల

తప్పక మెచ్చిరి యిదే తలచవో మనసా!”

ఓ మనసా! లోకంలో అధికులెవరో, అధములెవరో ఆసందర్భము వచ్చినపుడే గ్రహింపదగునుసుమా! ఇదే నీకు హెచ్చరిక. దీనిని చక్కగ భావించుకొనుము” అని దీని తాత్పర్యము.

మానవుని మనుగడకు సంబంధించి, భౌతికమైన జీవితం కన్నా, ఆధ్యాత్మిక సంపద అతి ప్రధానమైనదని బోధించిన మహాత్ములు మనకెందరో గలరు. “మనసు స్వాధీనమైన మనకు మంత్రతంత్రములతో పనిలేదని నచ్చజెప్పాడు త్యాగయ్య. కనుక ఒకరికి చెప్పే ముందు ఏ విషయమైనా కథకుడు తాను ముందుగా దానిని గురించి కూలంకషంగా తెలుసుకోవాలి. అందరి కష్టనష్టాలను అవగాహన చేసికోవాలి. జీవితంలో ఏది ప్రధానమో మరేది అప్రధానమో ఆలోచించాలి. అప్పుడు తాను వినిపించ దలచిన విషయం ఎదుటి వారికి ఏ విధంగా చెప్పవచ్చునో, చెప్పి మెప్పించవచ్చునో మెప్పించి వారిని చెడు మార్గం నుండి తప్పించవచ్చునో, తప్పించి దివ్యమార్గ పథానువర్తిగా మారడానికి అతనిని ఒప్పించవచ్చునో ఇవన్నీ అతడు ముందుగా యోచన చేయాలి. ఇలాంటి విషయాలను నాటి మహానుభావులు మనకు సూచనప్రాయంగా సూత్రీకరించి ఇచ్చినవే. హరికథకుడు అట్టివారి జీవితాలనుండి పరమోత్కృష్టమైనసన్నివేశాలను పరిగ్రహించి, తాను ప్రవచించే విషయాలలో వాటిని రంగరించి, బోధించగలగాలి.

హరికథ పండిత పామరజన రంజకమైన, దివ్య కళారూపమని పలువురు ప్రముఖులు ప్రశంసించిన విషయం ప్రపంచ ప్రసిద్ధమైనదే కనుక హరికథకుడు నిశ్చల చిత్తుడై, నిరహంకారుడై యోగిగాతన జీవితాన్ని సాగించుకోవాలి. మనో నిగ్రహం కొరవడిన అధముడు చిన్న పని చేయవలసి వచ్చినా అదేదో తన తలకుమించిన బరువుగా భావించి కలత చెందుతాడు. కాని నిగ్రహమున కలవాటుపడిన యోగీంద్రుడు సనకాదులవలె సంగరహితుడై యుండును. కనుక ఎంతటి ఒడుదుడుకులనులెక్క

చేయక నిశ్చలచిత్తుడై మనోవికారములకు తావీయక పరిపూర్ణుడుగా పరిపక్వతచెందుతాడు.

హరికథకుడు ముందుగా తనను తాను సంస్కరించుకొని, పిదప వ్యక్తి సంస్కరణకు, సంఘ సంస్కరణకు, తద్వారా దేశ సంస్కరణకు పాటు పడవలసియున్నది.

కాకః కృష్ణః పికః కృష్ణః

కోభేదః పిక కాకయోః ?

వసన్తకాలే సంప్రాప్తే

కాకః కాకః పికః పికః" 1.

అని చెప్పినట్లు కాకి, కోకిల చూచేందుకు ఒకేవిధముగా పైకి కనిపించినప్పటికి వసంత కాలం రాగానే వాటి భేదం ప్రకృతే నిర్ణయించినట్లు మానవులంతా పైకి ఒకేవిధంగా కనిపించినప్పటికి సరియైన సందర్భము కలిగినప్పుడు విజ్ఞులు, అజ్ఞులు అని వేర్వేరుగానే ప్రకటింపబడతారు. కథాకథన మొనరించే కథకుడు తాను సంఘంలో ఒకడే అయినప్పటికీ, ఆ సంఘంలో ఉండే అనేక లోపాలను ఎత్తిచూపి, సామాజికులను అంధకారం నుండి వెలుతురులోనికి, అజ్ఞానం నుండి సుజ్ఞానంలోనికి మలచగలిగే సంస్కారం అతనిలో ఉండితీరాలి. ఈ సందర్భంలోనే కళాకారుడు తక్కిన మానవులకంటె వైవిధ్యాన్ని కలిగి ఉంటాడు. మానవమనుగడను తీర్చిదిద్దే నైతిక బాధ్యతను కలిగి ఉన్నాడు కనుకనే అతని జీవితం ఒకరకంగా అసిధారావ్రతం.

కథకుడు ఏ పని చేయాలన్నా దానిని గూర్చి పలుమార్లు ఆలోచించాలి. ఏ పలుకు పలకాలన్నా ఆచి, తూచి పలకాలి. తన పలుకులు సామాజికుల స్వాంతములను కదలించి, కరగించి ఉన్నత పథంవైపు వారిని పయనింపజేయాలి. కనుక హరికథకునిగా జీవితాన్ని సమర్థవంతంగా కొనసాగించడం అందరికీ సాధ్యంకాదు. వేదికపై నిలిచిన కథకుడు పురాణాలను పుక్కిటపడతాడు. వేదాలలోని సారాన్ని మథనం చేసి సామాజికులకు అమృతోపమానంగా అందిస్తాడు. తన సంగీత మాధుర్యంతో వారిని ఏవేవో లోకాల్లో విహరింపజేస్తాడు. సమాజంలో ఉండే అనేకలోపాలను ఎత్తిచూపి వాటికి పరిష్కార మార్గాలను కూడా సూచిస్తాడు. వీటన్నిటితో పాటు సామాజికులకు విసుగు కలుగనీయకుండా ఉపగాథలుగానో, అప్పటి సన్నివేశానికి సరిపడునట్లు ఇతరత్రానో చక్కని హాస్యాన్ని కథాకథన

---

2. శ్రీ సముద్రాల లక్ష్మణయ్య, అన్నమాచార్య సంకీర్తనామృతం సప్తగిరి 1986 సె. పు. 25

...భావానికి భంగం కలగకుండా వ్యాపించి ప్రజలలో నవ్వుపువ్వులను వికసింపజేస్తాడు.

హరికథలో నాటకీయత ఉండాలనే అంశంపై ఇంతకు ముందే కొంత నా అభిప్రాయాన్ని ప్రముఖుల అభిప్రాయాలను కూడా వ్యక్తీకరించి యున్నాను. నాటకంలో అనేక మంది వ్యక్తులు అనేక రకాల పాత్రలను పరిపోషిస్తూ, వారి వారి పాత్రలకు న్యాయం చేకూరేలా నటిస్తూ, సమిష్టిగా నాటక విజయానికి వారందరూ కృషి చేస్తారు.

నాటకంలో నటించే పాత్రధారులకు కొన్ని సూచనలిస్తూ శ్రీ శ్రీనివాస చక్రవర్తిగారు వ్యక్తం చేసిన అభిప్రాయం ఇక్కడ పేర్కొనడం అవసరం. "పాత్రకు అనుగుణంగా, సవ్యంగా, హేతుబద్ధంగా, ఆలోచనా పూర్వకంగా శ్రమించి, అనుభూతి చెందడమనే అంతర్విధానాలను పాత్ర భౌతిక, ఆధ్యాత్మిక, జీవితానికి అనుసంధించడమే పాత్రగా జీవించడం. నటుడు తనలోని మానవ స్వభావాలను పాత్ర జీవితంలో పొందుపరచాలి. తన ఆత్మను పాత్రలో ప్రతిష్ఠించాలి. మానవుల అంతర్జీవితాన్ని సృష్టించి కళాత్మకంగా వ్యక్తీకరించాలి. అయితే ఈ విధమైన కళాసృష్టికి సృజనాత్మక చిత్తవృత్తి అంటే ఆవేశం ఎంతైనా అవసరం. ఆవేశానికి ఉత్పత్తి స్థానం ప్రత్యేక చైతన్యావస్థ. చైతన్యం ద్వారా ప్రత్యేక చైతన్యావస్థను చేరుకొని ఆవేశంతో నటించే ఈ శాస్త్రీయ విధానాన్ని "స్టానిస్లావస్కీ" (1863-1938) విధానం అంటున్నారు. ఈ విధానానికి మొదటి మెట్టు ఏకాగ్రత. ఏకాగ్రతతో ప్రారంభించి, భావనాశక్తి, ప్రక్రియ, కండర సారళ్యం, విశ్వాసం, ఉద్వేగస్మృతి, సంసర్గం, అనువర్తనల ద్వారా ప్రత్యేక చైతన్యావస్థను చేరుకోగలుగుతాము. అపుడు ఆవేశం అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తుంది. సజీవ కళాసృష్టి జరిగి, ప్రేక్షకులకు విశ్వాసం కలిగి, రసానందం పొందగలుగుతారు"1 అని వారు తెలియజేశారు. నాటకంలోని పాత్రధారులందరు పైన చెప్పబడిన సూత్రాలను పాటించినపుడే ఆ నాటకం రక్తికడుతుంది. కాని హరికథలో మాత్రం కథకుడొక్కడే అన్ని పాత్రలనూ పరిపోషిస్తూ, నవరసాలను తానే నిర్వహిస్తూ సామాజికులకు రసానందాన్ని కలిగిస్తూ వారిచేత "సెభాష్" అనిపించుకోవాలి. ఇది ఒక రకంగా కథకుడు చేసే అష్టావధానమే అని చెప్పాలి. హరికథలో శృంగారం, బీభత్సం, రౌద్రం మున్నగు నవరసాల పోషణ కథా విధానంలో అంతర్లీనంగా వచ్చే సన్నివేశాల ద్వారా అభివ్యక్తీకరించవచ్చును. కాని నవరసాలలో ఒకటిగా చెప్పబడిన హాస్యరసం హరికథలో ఏ మార్గంలో ప్రవేశ పెట్టాలన్నది

1. అభినయం వివిధ రీతులు, శ్రీ శ్రీనివాస చక్రవర్తి, నాట్యకళ 1968 డిసెంబరు పు.22

ఆలోచించదగిన విషయం.

శ్లో॥ శృంగార హాస్య కరుణా రౌద్ర వీర భయానకాః

బీభత్సాద్భుత శాంతాశ్చ నవ - నాట్యే రసాః స్మృతాః

అని పూర్వాలంకారికులు హాస్యానికి నవరసాలలో సముచిత స్థానమిచ్చి సత్కరించారు. అట్టి హాస్యం ప్రాచీన సాహిత్యం నుండీ నేటి వరకు ఏదో ఒక రూపంలో మనకు దర్శనమిస్తూనే ఉన్నది. మహాభారత మందలి ఉత్తరకుమారుని పాత్ర మొదలుకొని, మృచ్ఛ కటికమందలి శకారుడు, గురజాడవారి గిరీశము, చిలకమర్తి వారి గణపతి, పానుగంటివారి జంఘాలశాస్త్రి మున్నగు హాస్య పాత్రలు సృష్టించబడిన తీరుతెన్నులు పరిశీలిస్తే నాటి నుండి నేటి వరకూ గల కవులకు హాస్యంపై ఎంతటి ఆదరాభిమానాలు గలవో అభివ్యక్తమౌతున్నది. మన నాటకాలలో విదూషక పాత్ర కొన్ని ప్రబంధాలలో కానవచ్చే నర్మన చివపాత్ర మున్నగునవి కేవలం హాస్య రసపరిపోషణముకొరకు సృజింపబడినవి. ఈ సందర్భంలో హాస్యానికి గల చరిత్రను చమత్కారంగా పేర్కొన్న శ్రీ రావూరి వెంకటసత్యనారాయణరావుగారి పలుకులు పరిశీలిద్దాం : "హాస్యానికి చరిత్ర ఎంతని ఆలోచిస్తే నవ్వుకు ఉన్నంత చరిత్ర ఉంది. నరుడికి ఉన్నంత చరిత్ర ఉంది. ఆది మానవుడు కూడా నవ్వును తన అనుభూతిని అందిన విధంగా అనుభవించి ఉంటాడు. అతనికి అందులోగల అంతరార్థం, పరమార్థం అర్థం కాకపోవచ్చు. మానవుని యోచనా శక్తి అధికమైన కొద్దీ హాస్యం మీద అభిలాష పెరిగి ఉంటుంది. దాని కోసం అన్వేషణ ప్రారంభించి ఉంటాడు. నవ్వించగల వాడెవరా? అనే ప్రశ్నలోంచే హాస్య కళాకారులు బయలుదేరి ఉంటారు".1

రుచులలో ఉప్పునకు ఎంత ప్రాధాన్యం ఉందో రసములో హాస్యానికి అంత విలువ ఉన్నది. అందుకే సంస్కృత నాటకాలు మొదలు దేశ రచనల వరకు ఈ హాస్యానికి గౌరవం, విలువ ఇస్తూనే వచ్చాయి. అటు పామరులు, ఇటు పండితులూ ఇరువురినీ అలరిస్తూ వస్తున్న ఈ హాస్యం కొంత మోటుగాను, వెగటుగాను ఉంటుందని ఈనాడు మనకనిపించినా ఒకనాడు ప్రతి ప్రక్రియలోను ఇది అత్యంత ఆవశ్యకమైనదిగా భావించబడింది. నాటి కాలంలో రాజాంతఃపురాలలో రాజుకీ

---

1. తెలుగువారి 'వెలుగులో హాస్యం' శ్రీ రావూరి వెంకట సత్యనారాయణ రావు, పుట - 291.

రాజులకీ పల్లెలో సామాన్య జనులకీ కూడా సరిసమానమైన వినోదాన్నిచ్చి వారందరి గౌరవాన్ని పొందగలిగేవి ఆనాటి హాస్య పాత్రలు.

నిజానికి ఈ హాస్య పాత్రలు విజ్ఞాన యుతమైనవి కాకపోయినా అవిలేకుంటే ప్రజలను ఆకర్షించలేమన్న విషయాన్ని ఆనాటి నాటక కర్తలు బాగా అవగాహన చేసికొని ఈ పాత్రలను పోషించేవారు. అట్టివే విధూషకుడు, తోలుబొమ్మలతో బంగారక్క, జుట్టు పోలిగాడు మున్నగునవి.

నాటి యక్షగానాలలో కూడా చాలా హాస్య ప్రధానమైన సంప్రదాయక పాత్రలు ఉన్నట్లు కొందరి రచనలు సాక్ష్యమిస్తున్నాయి. ప్రతి యక్షగానంలోను అందలి ఇతి వృత్తం వేరైనా హాస్య పాత్రలు ప్రతి దానిలోను ఉంటూ వచ్చాయి. ఈ పాత్రలన్నీ కేవలం హాస్యం కోసం ఉద్దేశింప బడ్డవే.

హాస్యాన్ని గూర్చి శ్రీ ఎల్లోరాగారి అభిప్రాయాన్ని పరిశీలిస్తే "అన్ని కాలాలలోనూ, అన్ని తరహాల ప్రజలను ఫక్కున నవ్వించ గలిగింది హాస్యం. నవ్వని, నవ్వలేని, నవ్వురాని మానవుడుంటాడనుకోను. హాస్యం లేనిదే శృంగారమే లేదేమో. అందుకే మన లాక్షణికులు హాస్యం శృంగారానికి మైత్రీ రసమన్నారు. ముఖ్యంగా హాస్య రసం నాటకంలో ముఖ్యం. అందుకే హాస్య పాత్రలను ప్రతి నాటకంలోనూ ప్రవేశ పెట్టారు. ప్రేక్షకులకు అవి వినోదాన్ని కలిగించే ఉద్దేశంతోనే సంస్కృత నాటకాలలో విదూషకుని పాత్రలను సృష్టించినది"1 అని స్పష్టపరిచారు.

పైన పేర్కొనబడిన విదూషకులు రాజునకు మంచి మిత్రులు. అంతేగాక అతనికి ఆప్తులుగా, ఆత్మీయులుగా ఉంటూ క్లిష్ట సమయాలలో రాజుకు చక్కని సూచనలిస్తూ అవసరమైతే ఒక్కొక్కప్పుడు మందలిస్తూ కూడా ఉండేవారు. కొన్ని పౌరాణిక నాటకాలలో ఈ రకమైన పాత్రలు ఈ నాటికీ మనకు దర్శనమిస్తున్నవి.

తెలుగులో అనేక ప్రక్రియలలో హాస్యం కోసం ఒక పాత్రని ప్రత్యేకంగా సృష్టించేవారు. అందుకు కారణం ప్రక్రియ ఎంతటి విశిష్టమైనదైనప్పటికీ హాస్య పాత్రలేకుంటే అది రక్తి కట్టదనే భయం వారిలో చోటు చేసుకోవడమే.

"తెలుగు హాస్యంలో మన్నితత్వమూ, చురుకుదనము, గిలిగింతలు ఎక్కువ. హాస్యానికి కూడా చక్కని ప్రమాణాలున్నవి. హాస్య రచనలు తెలుగు జాతికి వెన్నెల

---

1. యక్షగాన ప్రబంధాలు - వీధినాటక లక్షణాలు. 'ఎల్లోరా' 1964 నాట్య కళ అక్టోబరు.

తోరణాలు. తెలుగు హాస్యం కెరటాలుగా బయలుదేరి, ఇంకి పోకుండా ఇంతవరకూ ప్రవహించింది. సజీవ స్రవంతిగా చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది"[1] అని శ్రీ సత్యనారాయణ గారు హాస్యానికున్న ప్రాధాన్యతలను, దానిని కాపాడ, కొన సాగించవలసిన బాధ్యతను నొక్కి వక్కాణించారు.

తెలుగు హాస్యానికి చరిత్ర చాలా కలదను విషయం మాత్రం కాదనలేనిది. మనసారా నవ్వడం ప్రతి వ్యక్తికీ భగవంతుడిచ్చిన వరం. రోజులో ఎక్కువగా నవ్వగలిగితే అంత ఎక్కువ మనశ్శాంతిని పొందవచ్చునని కూడా కొందరి విశ్వాసం. నవ్వుతూ అనేక బాధలను మరిచి పోగలమనేది ప్రతి వ్యక్తికీ స్వానుభవమే కనుక మన దేశపు ప్రదర్శనలలోని హాస్య పాత్రలు చాలా ప్రాధాన్యమును వహించి ఉన్నాయనే విషయం అందరంగీకరించిన సత్యం.

కళలు ప్రథమంగా వినోదం కొఱకు సృష్టింప బడ్డవే. ఆ వినోదం ద్వారా విజ్ఞానాన్ని అందిస్తూ సామాజిక స్పృహను కలిగిస్తున్నాడు కళాకారుడు. అతడు వేదికపై ఉన్నంత వరకూ ఒక తపస్వి కావాలి. బాహ్యవతార పరిస్థితుల ప్రభావమాతనిపై పడకూడదు. వీర, శృంగార, భీభత్స, రౌద్రములందు చిత్త చాంచల్యమెచ్చటనూ కనిపించకూడదు. ఇవేగాక అతనికి అజ్ఞాత ప్రజ్ఞ చాలా అవసరం".

చక్కని వాక్చాతుర్యము, ప్రసక్తాను ప్రసక్తంగా ఛలోక్తులు విసరుట, వినువెైదు సభికుల నవ్వించుట, అతని ప్రతిభకు తార్కాణమని"2 తన నటనలోని బాధ్యతను గూర్చి నటుడు హెచ్చరింప బడినాడు. నటుడన్నవాడు తాను ధరించు పాత్రలో తాదాత్మ్యం పొంది, వాని ద్వారా పలురకముల మనస్తత్వములను నటన రూపమున వ్యక్త పరచి, తద్వారా సామాజికులలో మార్పును తీసికొని వచ్చే ప్రయత్నం చేయాలి. కళల యొక్క విజమైన పరమావధి ఇదే.

నటుడన్న పదానికి నాటకమందలి నటుడను అర్థమునే చెప్పుకొనవలసిన అవసరం లేదు. నాటకమందలి పాత్రలను అనేక మంది పరిపోషింపగా హరికథను ప్రవచించే కథకుడు ఆ పాత్రలన్నింటిని తానొక్కడే పోషిస్తూ నందర్భానుసారంగా శృంగార, వీర, రౌద్ర, కరుణ రసాలను మాత్రమేగాక నాటకమునందలి విదూషకుని పాత్రకూడా తానే పోషిస్తూ హాస్య రసాన్ని కూడా సమర్థవంతంగా నిర్వహించవలసి

---

1. తెలుగు వాణి, "తెలుగులో హాస్యం" శ్రీ రావూరి వెంక సత్యనారాయణ గారు, పు.291.
2. శ్రీ యస్. రామానుజాచార్యులు "నటుడు - సమయస్ఫూర్తి" నాట్య కళ 1967 ఫి. పు.27.

ఉంటుంది. ఈ పై సందర్భాలలో కథకుడు ఏ రసాన్ని నిర్లక్ష్యం చేసినా తాను చెప్పే విషయం రసాభాసమై పోతుందన్న విషయం అడుగడుగునా మననం చేసికుంటూ ముమ్ముందుకు సాగిపోవాలి.

ఈనాటి హరికథ యక్షగాన - రూపాంతరమే అని పలువురు ప్రముఖులచేత అంగీకరింపబడిన ప్రక్రియ. అందువలన యక్షగానములకు అనువర్తించే అనేక విషయాలు హరికథకు కూడా తప్పక అన్వయింపబడతాయి.

ప్రబంధములవలె యక్షగానములు కూడా ప్రాయికముగా - శృంగార ప్రధానములే. కొన్నింటిలో మాత్రము ఆటవికులు, గొల్లలు, ఎఱుకత, కేతినాయుడు, మొదలగు ప్రాకృత పాత్రలను ప్రవేశపెట్టి, వారిచే వినోద ప్రసంగములు చేయించుచు, హాస్యమును కూడా చవిచూపినవి లేక పోలేదు. వారి భాషకూడా పాత్రోచితముగా వాడుట గమనింపదగిన విషయము"1 అని యక్షగానములను గూర్చి చెబుతూ శ్రీ జోగయ్య శర్మగారు అందలి హాస్య పాత్ర ప్రస్తావన చేసియున్నారు. వారి ఈ రకమైన హాస్య పాత్రలయొక్క. సంభాషణా సరళికి ఉదాహరణలుగా కొన్ని అంశాలను పేర్కొనడం చూడవచ్చు.

1. చెంచుల మాటలు : ఒరే ఒరే పిన్నా వొరె వొరే అక్కా ! ఒరే ఒరే కుళ్ల ఈ మొగసాల వాకిట ఎంత పాడవురా
2. ఎఱుకత : సీరాజ గోపాల చదలంగార ! దక్షిణ దొరకా వాన ! నక్కాని సామి! నీవే నేనై వావాక్కున నిలిపి, నా తలపున సిసిసి నల్లని హెక్కిచ్చి, నక్కాని వాక్కిచ్చి, ఈయమ్మ తలపిన తలపు తార్కాటగా పలకవయ్యా సామీ !"
3. గొల్లల బాష : ఒరే ఒరే సిన్నెంక ఒరే ఒరే పెద్దెంక మన కిచ్చమ్మకు వచ్చిన గాచారం తీరెనే మనకాయిశార మొద్దురా ఒరి.
4. విద్యాంసుల వివాదము : ఈ మాటలు మధ్యస్థులు వింటిరా

   రెండవవాడు : నీవు విన్నదికాక మధ్యస్థులూ వినవలెనా?

మొదటివాడు : అదిగాదయ్యా నేను సమానాధికరణంగా ప్రసంగిస్తే వీడు వ్యధికరణంగా కూతలు పెట్టుచున్నాడు. ఒరే నీవే విద్యాంసుని కొడుకువిరా :

---

1. యక్షగానములు - శ్రీ కమ్మనమంచి జోగయ్య శర్మగారు - భారతి 1954 - అక్టోబరు, పుట 353.

ఆలోచించదగిన విషయం.

శ్లో॥ శృంగార హాస్య కరుణా రౌద్ర వీర భయానకాః
బీభత్సాద్భుత శాంతాశ్చ నవ - నాట్యే రసాః స్మృతాః

అని పూర్వాలంకారికులు హాస్యానికి నవరసాలలో సముచిత స్థానమిచ్చి సత్కరించారు. అట్టి హాస్యం ప్రాచీన సాహిత్యం నుండి నేటి వరకు ఏదో ఒక రూపంలో మనకు దర్శనమిస్తూనే ఉన్నది. మహాభారత మందలి ఉత్తరకుమారుని పాత్ర మొదలుకొని, మృచ్ఛ కటికమందలి శకారుడు, గురజాడవారి గిరీశము, చిలకమర్తి వారి గణపతి, పానుగంటివారి జంఘాలశాస్త్రి మున్నగు హాస్య పాత్రలు సృష్టించబడిన తీరుతెన్నులు పరిశీలిస్తే వాటి నుండి నేటి వరకూ గల కవులకు హాస్యంపై ఎంతటి ఆదరాభిమానాలు గలవో అభివ్యక్తమౌతున్నది. మన నాటకాలలో విదూషక పాత్ర కొన్ని ప్రబంధాలలో కానవచ్చే నర్మస చివపాత్ర మున్నగునవి కేవలం హాస్య రసపరిపోషణముకొరకు సృజింపబడినవి. ఈ సందర్భంలో హాస్యానికి గల చరిత్రను చమత్కారంగా పేర్కొన్న శ్రీ రావూరి వెంకటసత్యనారాయణరావుగారి పలుకులు పరిశీలిద్దాం : "హాస్యానికి చరిత్ర ఎంతని ఆలోచిస్తే నవ్వుకు ఉన్నంత చరిత్ర ఉంది. నరుడికి ఉన్నంత చరిత్ర ఉంది. ఆది మానవుడు కూడా నవ్వును తన అనుభూతిని అందిన విధంగా అనుభవించి ఉంటాడు. అతనికి అందులోగల అంతరార్థం, పరమార్థం అర్థం కాకపోవచ్చు. మానవుని యోచనా శక్తి అధికమైన కొద్దీ హాస్యం మీద అభిలాష పెరిగి ఉంటుంది. దాని కోసం అన్వేషణ ప్రారంభించి ఉంటాడు. నవ్వించగల వాడెవరా? అనే ప్రశ్నలోంచే హాస్య కళాకారులు బయలుదేరి ఉంటారు".1

రుచులలో ఉప్పునకు ఎంత ప్రాధాన్యం ఉందో రసములో హాస్యానికి అంత విలువ ఉన్నది. అందుకే సంస్కృత నాటకాలు మొదలు దేశ రచనల వరకు ఈ హాస్యానికి గౌరవం, విలువ ఇస్తూనే వచ్చాయి. అటు పామరులు, ఇటు పండితులూ ఇరువురినీ అలరిస్తూ వస్తున్న ఈ హాస్యం కొంత మోటుగాను, వెగటుగాను ఉంటుందని ఈనాడు మనకనిపించినా ఒకనాడు ప్రతి ప్రక్రియలోను ఇది అత్యంత ఆవశ్యకమైనదిగా భావించబడింది. నాటి కాలంలో రాజాంతఃపురాలలో రాజుకీ,

---

4. తెలుగువారి 'వెలుగులో హాస్యం' శ్రీ రావూరి వెంకట సత్యనారాయణ రావు, పుట - 291.

రాణులకే పల్లెలో సామాన్య జనులకే కూడా సరిసమానమైన వినోదాన్నిచ్చి వారందరి గౌరవాన్ని పొందగలిగేవి ఆనాటి హాస్య పాత్రలు.

నిజానికి ఈ హాస్య పాత్రలు విజ్ఞాన యుతమైనవి కాకపోయినా అవిలేకుంటే ప్రజలను ఆకర్షించలేమన్న విషయాన్ని ఆనాటి నాటక కర్తలు బాగా అవగాహన చేసికొని ఈ పాత్రలను పోషించేవారు. అట్టివే విదూషకుడు, తోలుబొమ్మలలో బంగారక్క, జుట్టు పోలిగాడు మున్నగునవి.

నాటి యక్షగానాలలో కూడా చాలా హాస్య ప్రధానమైన సంప్రదాయక పాత్రలు ఉన్నట్లు కొందరి రచనలు సాక్ష్యమిస్తున్నాయి ప్రతి యక్షగానంలోను అందలి ఇతి వృత్తం వేరైనా హాస్య పాత్రలు ప్రతి దానిలోను ఉంటూ వచ్చాయి. ఈ పాత్రలన్నీ కేవలం హాస్యం కోసం ఉద్దేశింప బడ్డవే.

హాస్యాన్ని గూర్చి శ్రీ ఎల్లోరాగారి అభిప్రాయాన్ని పరిశీలిస్తే "అన్ని కాలాలలోనూ, అన్ని తరహాల ప్రజలను ఫక్కున నవ్వించ గలిగింది హాస్యం. నవ్వని, నవ్వలేని, నవ్వురాని మానవుడుంటాడనుకోను. హాస్యం లేనిదే శృంగారమే లేదేమో. అందుకే మన లాక్షణికులు హాస్యం శృంగారానికి మైత్రీ రసమన్నారు. ముఖ్యంగా హాస్య రసం నాటకంలో ముఖ్యం. అందుకే హాస్య పాత్రను ప్రతి నాటకంలోనూ ప్రవేశ పెట్టారు. ప్రేక్షకులకు అవి వినోదాన్ని కలిగించే ఉద్దేశంతోనే సంస్కృత నాటకాలలో విదూషకుని పాత్రలను సృష్టించినది"1 అని స్పష్టపరిచారు.

పైన పేర్కొనబడిన విదూషకులు రాజునకు మంచి మిత్రులు. అంతేగాక ఆతనికి ఆప్తులుగా, ఆత్మీయులుగా ఉంటూ క్లిష్ట సమయాలలో రాజుకు చక్కని సూచనలిస్తూ, అవసరమైతే ఒక్కొక్కప్పుడు మందలిస్తూ కూడా ఉండేవారు. కొన్ని పౌరాణిక నాటకాలలో ఈ రకమైన పాత్రలు ఈ నాటికీ మనకు దర్శనమిస్తున్నవి.

తెలుగులో అనేక ప్రక్రియలలో హాస్యం కోసం ఒక పాత్రని ప్రత్యేకంగా సృష్టించేవారు. అందుకు కారణం ప్రక్రియ ఎంతటి విశిష్టమైనదైనప్పటికీ హాస్య పాత్రలేకుంటే అది రక్తి కట్టదనే భయం వారిలో చోటు చేసుకోవడమే.

"తెలుగు హాస్యంలో నుప్పితత్వమూ, చురుకుదనము, గిలిగింతలు ఎక్కువ. హాస్యానికి కూడా చక్కని ప్రమాణాలున్నవి. హాస్య రచనలు తెలుగు జాతికి వెన్నెల

---

1. యక్షగాన ప్రబంధాలు - వీధినాటక లక్షణాలు. 'ఎల్లోరా' 1964 నాట్య కళ అక్టోబరు.

తోరణాలు. తెలుగు హాస్యం కెరటాలుగా బయలుదేరి, ఇంకి పోకుండా ఇంతవరకూ ప్రవహించింది. సజీవ స్రవంతిగా చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది"[1] అని శ్రీ సత్యనారాయణ గారు హాస్యానికున్న ప్రాధాన్యతలను, దానిని కాపాడి, కొనసాగించవలసిన బాధ్యతను నొక్కి వక్కాణించారు.

తెలుగు హాస్యానికి చరిత్ర చాలా కలదను విషయం మాత్రం ఎవరూ కాదనలేనిది. మనసారా నవ్వడం ప్రతి వ్యక్తికీ భగవంతుడిచ్చిన వరం. రోజులో ఎంత ఎక్కువగా నవ్వగలిగితే అంత ఎక్కువ మనశ్శాంతిని పొందవచ్చునని కూడా కొందరి విశ్వాసం.నవ్వుతూ అనేక బాధలను మరిచి పోగలమనేది ప్రతి వ్యక్తికీ స్వానుభవమే. కనుక మన దేశపు ప్రదర్శనలలోని హాస్య పాత్రలు చాలా ప్రాధాన్యమును వహించి ఉన్నాయనే విషయం అందరంగీకరించిన సత్యం.

కళలు ప్రథమంగా వినోదం కొరకు సృష్టింప బడ్డవే. ఆ వినోదం ద్వారా విజ్ఞానాన్ని అందిస్తూ సామాజిక స్పృహను కలిగిస్తున్నాడు కళాకారుడు. అతడు వేదికపై ఉన్నంత వరకూ ఒక తపస్వి కావాలి. బాహ్యావతార పరిస్థితుల ప్రభావమతనిపై పడకూడదు. వీర, శృంగార, భీభత్స, రౌద్రములందు చిత్త చాంచల్యమెచ్చుటను కనిపించకూడదు. ఇవేగాక అతనికి అజ్ఞాత ప్రజ్ఞ చాలా అవసరం".

చక్కని వాక్చాతుర్యము, ప్రసక్తాను ప్రసక్తంగా ఛలోక్తులు విసరుట, విసుగెత్తిన సభికుల నవ్వించుట, అతని ప్రతిభకు తార్కాణమని"[2] తన నటనలోని బాధ్యతను గూర్చి నటుడు హెచ్చరింప బడినాడు. నటుడన్నవాడు తాను ధరించు పాత్రలో తాదాత్మ్యం పొంది, దాని ద్వారా పలురకముల మనస్తత్వములను నటన రూపమున వ్యక్త పరచి, తద్వారా సామాజికులలో మార్పును తీసికొని వచ్చే ప్రయత్నం చేయాలి. కళల యొక్క నిజమైన పరమావధి ఇదే.

నటుడన్న పదానికి నాటకమందలి నటుడను అర్థమునే చెప్పుకొనవలసిన అవసరం లేదు. నాటకమందలి పాత్రలను అనేక మంది పరిపోషింపగా హరికథను ప్రవచించే కథకుడు ఆ పాత్రలన్నింటిని తానొక్కడే పోషిస్తూ సందర్భానుసారంగా శృంగార, వీర, రౌద్ర, కరుణ రసాలను మాత్రమేగాక నాటకమునందలి విదూషకుని పాత్రకూడా తానే పోషిస్తూ హాస్య రసాన్ని కూడా సమర్థవంతంగా నిర్వహించవలసి

1. తెలుగు వాణి, "తెలుగులో హాస్యం" శ్రీ రావూరి వెంకట సత్యనారాయణ గారు, పు.291.
2. శ్రీ యస్. రామానుజాచార్యులు "నటుడు - సమయస్ఫూర్తి" నాట్యకళ 1967 ఏ. పు.27.

ఉంటుంది. ఈ పై సందర్భాలలో కథకుడు ఏ రసాన్ని నిర్లక్ష్యం చేసినా తాను చెప్పే విషయం రసాభాసమై పోతుందన్న విషయం అడుగడుగునా మననం చేసికుంటూ ముమ్ముందుకు సాగిపోవాలి.

ఈనాటి హరికథ యక్షగాన - రూపాంతరమే అని పలువురు ప్రముఖులచేత అంగీకరింపబడిన ప్రక్రియ. అందువలన యక్షగానములకు అనువర్తించే అనేక విషయాలు హరికథకు కూడా తప్పక అన్వయింపబడతాయి.

ప్రబంధములవలె యక్షగానములు కూడా ప్రాయికముగా - శృంగార ప్రధానములే. కొన్నింటిలో మాత్రము ఆటవికులు, గొల్లలు, ఎఱుకత, కేతినాయుడు, మొదలగు ప్రాకృత పాత్రలను ప్రవేశపెట్టి, వారిచే వినోద ప్రసంగములు చేయించుచు, హాస్యమును కూడా చవిచూపినవి లేక పోలేదు. వారి భాషకూడా పాత్రోచితముగా నాడుట గమనింపదగిన విషయము"1 అని యక్షగానములను గూర్చి చెబుతూ శ్రీ జోగయ్య శర్మగారు అందలి హాస్య పాత్ర ప్రస్తావన చేసియున్నారు. వారి ఈ రకమైన హాస్య పాత్రలయొక్క సంభాషణా సరళికి ఉదాహరణలుగా కొన్ని అంశాలను పేర్కొనడం చూడవచ్చు.

1. చెంచుల మాటలు : ఒరే ఒరే పిన్నా వారె వారే లక్కా ! ఒరే ఒరే కుళ్ల ఈ మొగపాల వాకిట ఎంత పాడవురా

2. ఎఱుకత : పిరాజ గోపాల చడలంనార ! దక్షిణ దొరకా వాప ! సక్కని సామి! నీవే నేనై నావాక్కున నిలిసి, నా తలపున సిసిసి సల్లని వాక్కిచ్చి, సక్కని వాక్కిచ్చి ఈయమ్మ తలసిన తలపు తార్కాటగా పలకవయ్యా సామీ !"

3. గొల్లల బాష : ఒరే ఒరే సిన్నెంక ఒరే ఒరే పెద్దెంక మన కిచ్చమ్మకు వచ్చిన గాచారం తీరెనే మనకాయిశార మొద్దురా ఒరి.

4. విద్యాంసుల వివాదము : ఈ మాటలు మధ్యస్తులు వింటిరా

రెండవవాడు : నీవు విన్నదికాక మధ్యస్థులూ వినవలెనా?

మొదటివాడు : ఆదిగాదయ్యా నేను సమానాధికరణంగా ప్రసంగిస్తే వీడు వ్యధికరణంగా కూతలు పెట్టుచున్నాడు. ఒరే నీవే విద్యాంసుని కొడుకువిరా :

---

1. యక్షగానములు - శ్రీ కొమ్మనమంచి జోగయ్య శర్మగారు - భారతి 1954 - అక్టోబరు, పుట 353.

ఈ రకమైన హాస్యం యక్షగానాలలో కలదని శ్రీ జోగయ్య శర్మగారు ఉదహరించారు. నాటి కాలంలో హాస్యం ఇంత సున్నితంగాను, సుకుమారంగాను ఉండేదన్న విషయాన్ని పై ఉదాహరణలు సాక్ష్యమిస్తూ బలపరుస్తున్నవి.

అయితే ఈ హాస్య రస పరిపోషణ హరికథలో ఏవిధంగా జరుగుతున్నదను విషయం పరిశీలనకు వస్తే సమాధానం చెప్పడం కష్టతరమైన విషయం.

సాధారణంగా పూర్వపు నాటకాలలో విదూషకులు, ప్రస్తుత సాంఘిక నాటక ప్రదర్శనల్లో కేవలం హాస్యం కోసమే సృష్టించబడిన ఒక పాత్ర, జానపద కళారూపంగా పేర్కొనబడిన బుఱ్ఱకథలో హాస్యరస పోషణార్థమే వేదిక నలంకరించిన మరొక వ్యక్తి - వీరందరూ తమ తమ పాత్రలను బాధ్యతతో నిర్వహించడానికి అవకాశాలు చాలా ఎక్కువ.

నిజం చెప్పాలంటే హాస్యరస పరిపోషణ అత్యంత కష్టతరమైనది. కథకుడు కరుణ రసాన్ని పోషించవలసివస్తే తాను కన్నీరు పెట్టి సామాజికుల కంటనీరు రప్పిస్తాడు. అదే రౌద్ర రసాన్ని ప్రదర్శించవలసి వచ్చినపుడు తాను కన్నెఱ్ఱజేస్తే ప్రేక్షకుడు పళ్ళుపటపట లాడిస్తాడు. కాని హాస్య పాత్రను ప్రదర్శించవలసి వచ్చినపుడు తాను నవ్వకుండా ప్రేక్షకుని కడుపుబ్బ నవ్వించాలి. ఈ విషయంలో ప్రముఖ చలన చిత్రనటుడు కీర్తిశేషులు శ్రీ రాజబాబుగారి అభిప్రాయాన్ని తెలియచేస్తూ శ్రీ కాంతాల శ్రీనివాస రెడ్డిగారు "మనం నవ్వి ఎదుటివారిని నవ్వించడం గొప్పకాదు. మనం నవ్వకనే ఎదుటివారిని నవ్వించడం గొప్పకళ"[1] అని పేర్కొన్నారు.

హాస్యనటుడుగా అందరినీ అలరించిన శ్రీ రాజబాబుగారు స్వానుభవంతో చెప్పిన ఈ మాటలు అక్షర సత్యాలు. హాస్య రసపోషణలో కథకుడు ఏ మాత్రం ఏమఱుపాటుగా ఉన్నా ఆ పాత్ర రసాభాసమై సామాజికుల గౌరవాభిమానాలకు దూరమైపోతుంది. ఈనాటికీ చింతామణి మున్నగు నాటకాలలోని హాస్యపాత్రధారులు సామాజికుల హృదయకుహరాల్లో శాశ్వతంగా నిలిచిపోవడానికి వారివారి పాత్రపోషణలో వారు నిష్ణాతులు కావడమే కారణమని నిస్సందేహంగా చెప్పవచ్చును.

సర్వకళల సమాహార స్వరూపమైన హరికథలో నవరసాలూ పరిపోషింపబడాలి. అన్ని రసాలను కథకుడు ఏకాగ్రచిత్తుడై ఒకరకంగా పరకాయ ప్రవేశం చేస్తూ సమర్థవంతంగా నిర్వహిస్తాడు. సుమారు మూడు గంటల కాలం కథాప్రవచనం

---

10. ఆంధ్ర జ్యోతి - వారపత్రిక - 17.3.89 పు. 39.

సాగుతున్న సందర్భంలో కథకుడు ఏవో కొన్ని సన్నివేశాలలో మధ్య మధ్య హాస్య రసాన్ని పోషిస్తూనే ఉండాలి. అయితే ఈ హాస్యమన్నది హద్దులు దాటకుండా, పాత్రౌచితికి భంగం వాటిల్లకుండా కథాకథన విధానం కుంటువడకుండా నిర్వహించడంలోనే కథకుని యొక్క సమర్థత ఆధారపడి ఉంటుందని చెప్పడం సమంజసంగా ఉంటుంది.

పౌరాణిక గాథలను ఇతివృత్తాలుగా తీసికున్నపుడు సాధారణంగా పురాణ పాత్రలు ఏదో ఒకరకమైన హోదాను కలిగిఉంటాయి. అట్టి పాత్రల యొక్క మనః ప్రవృత్తులలో కొన్ని కొన్ని సందర్భాల్లో కొన్ని కొన్ని దోషాలు కానవచ్చినప్పటికి కథకుడా పాత్రలను చులకనగా చూస్తూ, వెకిలిగా మాట్లాడుతూ, వారికి తన ఇష్టమొచ్చిన పేర్లు పెట్టి నిందించడం ద్వారా చవకబారు హాస్యాన్ని సృష్టించడానికి ప్రయత్నించరాదు.

ఈ సందర్భంలో శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితదాసుగారు కథకుని వ్యక్తిత్వాన్ని గుర్తుకు తెస్తూ "పరతత్వ ప్రబోధానికి ఆకరమైన గురుపీఠాన్ని అధిష్ఠించిన హరికథకుడు పామరాతి పామరుడై జానపద సంతుష్టికై మానమర్యాదలు మరిచి, ఆకతాయియై, అశ్లీలాలతో, అసభ్యవర్తనలతో, అసహ్యకర వికటాట్టహాసాలతో, పాడు వేషాలతో, పచ్చిమోసాలతో, సారకాయ కోతలతో, తరహాకుమించిన మోతాదులతో, తప్పుడు కూతలతో వింత పశువై విజయ ధ్వజమెగుర వేద్దామనుకోవడం నేక మన్నించుకోదు"1 అని తమ వ్యాసంలో విమర్శించారు.

కథకుడు మొదట గుర్తించవలసినది సభను. ఆ సభలో పరివేష్టితులైన వారిలో తనకన్నా అధికమైన జ్ఞాన సంపన్నులు ఉంటారను విషయం అతడెన్నటికీ మరువరాదు. హరికథ పామర జనులకు సంబంధించిన జానపద మాధ్యమమే కాదు, సాహిత్య, సమర రంగాలలో సమానమైన ప్రతిభ కనపర్చిన రఘునాథ భూపాలుని వంటి వారిని విశేషంగా ఆకర్షించిన యక్షగాన ప్రక్రియ యొక్క రూపాంతరం. అట్టి ఈ కథ పండిత ప్రకాండులను విశేషంగా ఆకర్షించగల ఔన్నత్యాన్ని కలిగి ఉన్నదను విషయం అతడు మరువరాదు. ఇది భక్తి భావ ప్రబోధితమైన ఆధ్యాత్మిక దీప్తి వైజ్ఞానిక విన్యాసం. విజ్ఞులైనవారెందరో హరికథ యొక్క ఉత్కృష్టతను ప్రశంసించారనే విషయం ముందుగా కథకుడు గ్రహించాలి.

---

1. హరికథా పద్ధతి – శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసుగారు – రేడియో ప్రసంగం.

నేటి హరికథలలో హాస్య రస పోషణకు కొందరు కథకులు ఆలంబనగా తీసికుంటున్న కొన్ని సంఘటనలను కీ॥శే॥ శ్రీ జమ్ముల మడక మాధవ రాయశర్మగారు. ఈ క్రింది విధంగా తెలిపి, వాటిని నిరసించారు.

"1. కథాకథనమొనరించు దాసులు పిట్టకథలు చెప్పుదురు. అందఱూ చెప్పరు. కొందఱే చెప్పుదురు. కాని దానివలననే కథ రక్తి కట్టునని భావించుట తప్పు.

2. కొందఱు కథకులు వినుటకు వచ్చిన ప్రేక్షకులలోనున్న వనితలకు అనువర్తించునట్లు నిందా పరిహాస వచనములు విసురుదురు.

3. కొందఱు కొన్ని వర్ణములవారి కంఠ స్వరములను వికృతముగ, వికటముగా పరిహసింతురు.

4. మఱికొందఱు ద్రవ్యదాతలను, ఉభయమిచ్చిన వారిని, కానుకల నిచ్చు వారిని స్తుతించుదురు".1

పైన పేర్కొనబడిన అంశములన్నీ కథకులు ప్రేక్షకులను నవ్వించు ప్రయత్నములే. పామర జనులు వాటికి విరగబడి నవ్వి సెబాసని మెచ్చుకొనవచ్చును. కాని కథకుడు మాత్రం పామరుడు కారాదు. అతడు ఎన్నటికీ పండితుడే. కనుక కొందరిని మాత్రమే సంతుష్టులను చేయు చవకబారు హాస్యాన్ని అందించడానికి కథకుడెన్నడూ ప్రయత్నించరాదు.

హాస్య లక్షణాలను ఆచార్య కాకర్ల వెంకటరామ నరసింహంగారు తమ సాహిత్య దర్శనంలో ఈ క్రింది విధంగా పేర్కొన్నారు.

"వికృతములైన ఆకారము, వాక్కు, వేషము, చేష్టలు ఇత్యాదుల యొక్క వేడుక వలన హాస్యము కలుగును. దానికి హాస్యము స్థాయీ భావము - వికృతాకార వాక్చేష్టాదులు కల దేనిని చూసి జనులు హసించుదురో అది దీనికి ఆలంబనమని వచింతురు".2

పూర్వం నాటకాలలో పై లక్షణాలన్నీ కలబోసి, విదూషకుని పాత్రను సృష్టించి, హాస్య రసాన్ని సమర్థవంతంగా నాటి నాటక రచయితలు నిర్వహించారు.

---

1. జమ్ముల మడక మాధవరాయశర్మగారు - నాట్యకళ - 1965ఫి. పు-31
2. సాహిత్య దర్శనం పు.222

అప్పటి ప్రేక్షకుల అభిరుచులను బట్టి విదూషకుని మాటలలోని వినోదం వారిని బాగా ఆకట్టుకొన్నది.

తరువాత కాలంలో నవలా సాహిత్యంలో కూడా హాస్య రసం అతి చక్కని పాత్రలో రంగరించబడి సామాజికులకు గిలిగింతలు పెట్టింది. ఒక రకంగా ఆధునిక సాహిత్యంలో హాస్య పాత్రలు వేళ్లమీద లెక్క పెట్టేవిగా మాత్రమే ఉన్నప్పటికీ అవి ఎన్నటికీ మరువలేనివి, మరపురానివిగా చిత్రింపబడినవి. "శ్రీ గురజాడ అప్పారావుగారి కన్యాశుల్కంలో హాస్యం కదను త్రొక్కింది. నిత్య జీవితంలో ఎక్కడ పడితే అక్కడ ఎదురయ్యే పాత్రల్ని ఏరుకొని వాటి చిత్రణలో హాస్య రసాన్ని గుప్పించి మెప్పు పొందారు. ఇందలి గిరీశం ఒక అద్భుత సృష్టి" 1 అని అభినందించబడినదీ గిరీశం పాత్ర. అయితే గిరీశం ఆధునిక నాగరికతా సంపర్కం, ఆంగ్లభాషా పరిచయం, కలిగిన వారిని మాత్రమే ఆకర్షించగలిగాడు. పట్టణ ప్రాంతాల్లో గిరీశానికున్న గుర్తింపు పల్లె ప్రాంతాలలో అంతగా కనిపించదు. గిరీశం హాస్యం కొంత వరకు ఆంగ్ల భాషాపదాలపైన ఆధారపడి ఉంటుంది.

అదే విధంగా మొక్కపాటి వారి 'పిలక' తరువాత వచ్చిన బ్యారిష్టరు పార్వతీశం కూడా కొంతవరకు గిరీశం లాగా కనబడతాడు. లండన్లో పార్వతీశం 'హ్యాటు' సంఘటనలోని హాస్యం అర్థంచేసికోవడానికి కొంత సమయం అవసరమౌతుంది. ఆ పైన హాయిగా నవ్వు వస్తుంది. ఈ పాత్రకూడా హాస్య రస పరిపోషణలో గుర్తింపు పొందినదనే విషయం అందరూ అంగీకరించినదే.

ఇక చిలకమర్తి వారి 'గణపతి' తెలుగు పాఠకలోకం ఏనాటికీ మరువలేనిది. ఈ పాత్రలక్షణాలను పరిచయం చేసే సందర్భంలో కవి పలుకులు పాఠకులను మనసారా నవ్విస్తాయి. "భగవంతుడు నిర్హేతుక జాయమాన కటాక్షముచేత గొందఱకు బాల్యము నందేయాడునకు తగిన ప్రజ్ఞలిచ్చుచుండును. ఈశ్వరానుగ్రహముచేత భగవానుడగు శంకరాచార్యుడేడవయేటనే సాంగ వేదాధ్యయన సంపన్నుడయ్యెనట. ఒక తొమ్మిదవ యేటనే కవిత్వము చెప్పును పూర్వ జన్మ సుకృతము చేతనో ఏమో గంగాధరునకు కూడా నట్టి అద్భుత ప్రజ్ఞ చిన్ననాటనె కలిగెను. అది భోజన విషయమైన ప్రజ్ఞ.

ఆంధ్రవచన వాఙ్మయ చరిత్రలో చిలకమర్తి లక్ష్మీనరసింహం కవిగారిది

---

1. తెలుగు వాణి - శ్రీ రావూరి వెంకట సత్యనారాయణగారు - పుట 291

సమున్నతస్థానం. "తెలుగు వచన రచనకు మెరుగు పెట్టి వచన వాఙ్మయ వీధులన్నింటి యందును స్వైర విహారము గావించినది చిలకమర్తి కవికోకిలము"[1] అని ప్రశంసింపబడిన లలిత కవితా వతంసులు వీరు. వీరేశలింగం పంతులుగారి వలె హాస్యాన్ని బహుళంగా ఉపయోగించిన కవి చిలకమర్తి. వీరి హాస్యం అతిసున్నితమైనది, సుకుమారమైనది. సర్వజనాహ్లాద భరితంగా హాస్యరసాన్ని పరిపోషించడంలో చిలకమర్తి వారు వారికి వారే సాటని నిరూపించుకున్నారు.

మునిమాణిక్యంగారి 'కాంతం' కూడా హాస్య పాత్రలలో ఒకటిగానే పరిగణింపబడుతున్నది. అయితే ఈమె హాస్యం అతి సున్నితమైనది. కాంతం జగదేకసుందరి కాదు. సామాన్యమైన అందంలో, తెల్లచీర మీద ప్రేమ, మల్లెపూలపై మక్కువ పెంచుకున్న అత్యంత అమాయకురాలు. కాంతం అమాయకత్వం నుంచే హాస్యం పుట్టిస్తుంది. ఇందుకొక చక్కని ఉదాహరణ : తనకొడుకును మాస్టారు కొట్టారనే విషయాన్ని సరిపెట్టుకోలేని కాంతం భర్తతో "చూడండీ! ఆ మాస్టారికి చేతులెలా వచ్చాయో అనవసరంగా పిల్లవాణ్ణి కొట్టాడు. చైనా ఎక్కడున్నదో చెప్పమన్నాడట. వీడు చిన్నవాడాయె. ఎక్కడ పెట్టాడో మర్చిపోయి ఉంటాడు" అంటుంది. ఈ మాటల్లోని అమాయకత్వాన్ని అర్థం చేసుకున్న ఎలాంటి వారైనా ఈ సందర్భంలో నవ్వకుండా ఉండలేరు.

ముని మాణిక్యంగారి కాంతం మంచి మాటకారి. ఆమె మాటల్లో సున్నితమైన హాస్యం అంతర్లీనంగా ఉంటుంది. ఎంత కోపంలో ఉన్నా నవ్వించగల మాట పొందిక కాంతానికి పెట్టని సొమ్ము. ఎదుటి వారు మారు పలుకకుండ హాస్యం ఆడడంలో కాంతానికి పెట్టింది పేరు. ఒకరోజు ఆమె భర్త "మీ చెల్లెలు ఒకకోతి, మీ అక్కయ్య మరోకోతి, తోకలు మాత్రం లేవు" అని ఎగతాళిచేస్తే, ఆమె ఏ మాత్రం తడుముకోకుండా "మీ చెల్లెళ్లకు ఆలోటూలేదు" అని జవాబు చెబుతుంది. అలాగే ప్రణయ కలహం తరువాత మేడమెట్ల మీద భార్యా భర్తలు ఒకరికొకరు ఎదురైన సన్నివేశంలో "దారివ్వండి" అని భర్తను ఆమె అడిగినపుడు "నేను ఫూల్స్‌కు దారివ్వను" అని అతడనగానే మరక్షణం "నేనిస్తాను" అని తప్పుకోవడం చూస్తే ఎలాంటి వారైనా మందస్మిత వదనార విందాలతో కాంతాన్ని అభినందవించకుండా ఉండలేరు.

---

1. శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు – 'సారస్వత నవనీతము' పుట. 189.

ఇలా తరచుకుంటూ పోతే తెలుగు సాహిత్యంలో ఎక్కడ చూసినా మనకు హాస్యం కనిపిస్తూనే ఉంటుంది. పానుగంటి వారి సాక్షులు హాస్య రస ప్రతిభకు సాక్షీభూతాలు. వీరి హాస్యం కొన్నింట మెండుగాను, మరికొన్నింట నిండుగానూ కనిపిస్తుంది. వీరి 'సాక్షి' వ్యాసాలలో జంఘాల శాస్త్రి సృష్టి అనుపమానము, అపూర్వము. అతని సృష్టే సాక్షి వ్యాసాలకంత విజయాన్ని సముపార్జించి పెట్టింది. స్వస్థాన వేషభాషాభిమానం పునరుద్ధరణ కోసం వీరు వ్రాసిన పాశ్చాత్య నాగరికతా మహాత్మ్యంలోని జంఘాల శాస్త్రిగారి ఉపన్యాసం సభలోని ప్రతివారినీ కడుపుబ్బ నవ్విస్తుంది. "ద్విజుల కుండదగిన శిఖాయజ్ఞోపవీతములలో శిఖ ఎగిరిపోయినది. ఎగిరి ఎక్కడ పడిపోయినదో ఎరుగ వీలు లేదు. కాని పునర్వివాహ మాడదలంచిన విగత కేశలగు యువతుల తలలపై పడినదని చెప్పుదురు" అని చెప్పిన నవ్వివేయము. "బట్ట తడుపు జల్లునకైన చెమ్మగిల్లని యీ చుట్టు గుడిసెల వింక నెన్నాళ్ళు తల కట్టుకొని, మోయుదురు" అని చెప్పి ప్రశ్నించిన సందర్భము కొందరిని చురుకుమనిపించినా మరెందరినో మనసారా నవ్విస్తాయనడంలో ఎలాంటి సందేహమూ అక్కరలేదు.

అటు పిమ్మట భమిడిపాటి వారు, ముళ్ళపూడి వారు మున్నగు వారంతా హాస్యాన్ని అతి చక్కని పడికట్టులో పరిపోషించిన వారే. ఇంత మంది ఇన్ని హాస్య రచనలు చేయడానికి కారణం తెలుగులో హాస్యానికి అత్యంత ఆదరణ, గుర్తింపు ఉన్నాయన్న విషయాన్ని వీరు అవగాహన చేసికొనడమే. అయితే వీరి హాస్యం ఏ పరిస్థితిలోనూ శృతిమించలేదు. కొన్ని తరహాల ప్రజలు అభిమాన పడవలసినంత మోటుగాను రచింపలేదు. కనుకనే హాస్యమంటే చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఇష్టపడుతూ ఉంటారు.

ఇంతటి చరిత్ర కలిగిన హాస్యం పరమోత్కృష్టమైన హరికథలో ఏ విధమైన స్థానాన్ని కలిగి ఉన్నదని పరిశీలిస్తే శ్రీ నారాయణ దాసుగారి కాలంలో చిన్న చిన్న చెణుకులే నీతి దాయకమైన హాస్య రసాన్ని అందించేవని విన్నవారి అభిప్రాయం. ఆతరువాత కాలంలో కూడా చిన్న చిన్న ఉపగాథలను హాస్య రసంతో జోడించి నీతిని ప్రబోధిస్తూండేవారు. ఆరూపంగా వారు హాస్యాన్ని కథాకథన విధానంలో పొందు పరచుకొని, కథలో ఒక భాగంగా నిర్వహించారే తప్ప దానికొక ప్రత్యేకతను కల్పించలేదు. కనుకనే నాటి కథకు ఏ విధమైన ఆక్షేపణలకూ గురికాలేదు.

హరికథకునకు అభ్యుదయ దృక్పథం ఉండాలి. అతడు దానిని ఏవిధమైన

సంశయాలకు అవకాశం ఇవ్వక ఆచరణలో పెట్టవలసి ఉంది. తన ఆశయ సాధన కొరకు తను పోషించే పాత్రలోని బహిర్గత, అంతర్గత మనః స్థితులను దృష్టిలో ఉంచుకొని, ఉత్తమస్థాయి పాత్ర నిర్వహణకు అవసరమైన ప్రయోగ పద్ధతులను, పాత్ర స్వభావ ప్రకృతులను పటిష్టంగా చేసేందుకు వలసిన అన్నింటిని ప్రయత్నించి సాధించవలసిందే.

కథకుడు ప్రేక్షకుల అభిరుచులను అవగాహన చేసికోవడానికి చాలా కృషి చేయవలసి ఉన్నది. ఒక్కొక్కపుడు తన ప్రవచనం మీద కంటే ప్రేక్షకాభిరుచిపై ఎక్కువ ఏకాగ్రతను ప్రదర్శించ వలసి వస్తుంది. సామాజిక సమూహాలు విభిన్నమైన అభిరుచులు కలిగి ఉంటాయన్నది అందరికీ తెలిసిన సత్యం. కొందరు అపరిపక్వ శైశవావస్థలో ఉండవచ్చు, మరికొందరు పరిపక్వ స్థాయిలోనూ ఉండవచ్చు. కొందరికి హాస్యం అవసరం కావచ్చు. మరి కొందరికి కన్నీళ్లే తప్ప తృప్తినీయక పోవచ్చు. మెదడుకు మేతవేసే సమస్యలతో కూడిన ఇతివృత్తాలు మాత్రమే అభిలషించే కొందరు ఉండనూ వచ్చు. ఇలా విభిన్న అభిరుచులు కలిగి ఉన్నప్పటికీ వీరందరూ సమిష్టిగా తనను గౌరవించి, ఆదరించి, అందలమెక్కించే సహృదయులన్న విషయం కథకుడు ఎన్నటికీ విస్మరించరాదు.

కథకునకు కొన్ని తరహాల ప్రేక్షకులునచ్చి, వారి ముందు తన కళను ప్రదర్శించేటపుడు తనకు ఉత్సాహంగా ఉన్నంత మాత్రాన తతిమ్మా వారిని తేలిక చేయడంగాని, ఇతర తరహాల ప్రేక్షకులముందు కళను ప్రదర్శించక పోవడం వల్లగాని తన కళా జీవితాన్ని, ప్రతిభను పరిమితం చేసికొని, తన ప్రగతిని నిరోధించుకున్నవాడౌతాడు. తన అభిరుచులకు భిన్నంగా ప్రతిస్పందించే సామాజికుల ముందు తాను ప్రదర్శనను ఇవ్వవలసి వచ్చినపుడు కూడా వారి పట్ల తాను నిర్వర్తించవలసిన విద్యుక్తధర్మం "వారిని ఆనందపరచడం" అనేది ఇతడు ఎన్నడూ మరువరాదు.

కళాకారునకు ముఖ్యంగా అవసరమైనది వైవిధ్యం. ప్రేక్షకాభిరుచులకు, శ్రేయస్సుకు, ఆనంద సాధనకు సమన్వయము లేని కళ రాణించదు. అట్టి కళాకారుడు ప్రజాదరణ పొందలేక తెరమరుగైపోయే ప్రమాదం ఉన్నది. కాబట్టి ప్రతి కళాకారుని కృషి కేవలం ప్రేక్షకానందం కోసమే అనే విషయం ముందు కళాకారుడు గుర్తించాలి. ఆ విధంగా వారికి ఆనందపుటంచులు చూపిస్తూ క్రమంగా తన కళానైపుణ్యము, అశేష ప్రజ్ఞాపాటవముల నాధారంగా వారిని విజ్ఞానపు వసిం

జగత్తులో విహరింపజేసి, సంస్కారవంతులుగా మార్చి, తద్వారా సమాజ శ్రేయస్సుకు కృషి సల్పాలి కళాకారుడు, ముఖ్యంగా హరికథకుడు.

కథకునికి ప్రేక్షకులే ధృవతారలు. వారి ఆదరాభిమానాలు లేకుంటే కథకుడు ఉన్నత శిఖరాలనందుకొనే అవకాశమే లేదు. తన మనోభిరుచులకు అనుగుణమైన సామాజికుల ముందు మాత్రమే ప్రదర్శన ఇవ్వాలనే కోరిక ప్రతి కళాకారునికీ ఉండటం అతి సహజం. కాని ఔత్సాహిక కళాకారునకు మాత్రమే అది సాధ్యపడుతుంది. కళను వృత్తిగా స్వీకరించిన వాడు ప్రేక్షకాభిరుచికి విలువనిచ్చి తీరాలి. వారి ఇష్టాన్ని తన ప్రాభవానికి జోడించి, వారి అభిరుచిని గౌరవిస్తున్నట్లుగా మొదట ప్రారంభించి క్రమక్రమంగ తన సహజ పాండితీ ప్రకర్షణలో, తనలోని నిజమైన సంస్కారంతో, సమర్థతతో వారిని తనవైపు ఆకర్షించుకొన గలిగిన వాడే ఉత్తమ కథకుడు.

కథకునకు ఉదాత్తమైన భావాలు, ఉత్తమమైన అభిరుచులు ఉండడం ఎంతైనా అవసరమేగాని, తన ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన ప్రేక్షకులను నిర్లక్ష్యం చేయడం, కొన్ని తరహా వారిని మాత్రమే దృష్టిలో పెట్టుకోవడం మాత్రం విజ్ఞతనిపించుకోదు. పై విషయాలను ఎల్లప్పుడూ దృష్టిలో ఉంచుకొని, మనసారా కృషి చేసి, అన్ని తరహాల ప్రజలను అలరించగలిగే ఉత్తమమైన ప్రదర్శన ఇవ్వగలిగిన వాడే నిజమైన కళాకారుడు. అయితే ఉత్తమ ప్రదర్శన అన్నంత మాత్రాన సామాజికుల తలకుమించి వారికి అర్థంకాని విధంగా ప్రదర్శన ఉండకూడదు. కళయొక్క పరమ ప్రయోజనం సామాజిక ప్రయోజనము కనుక ఆవిషయనాన్ని ఏ సందర్భములోనూ కళాకారుడు మరచిపోరాదు.

పైన పేర్కొనబడిన విషయాలన్నీ పరిశీలించి చూస్తే కళను ఆరాధిస్తూ, కళాకారుడుగా గుర్తింపబడడం ఎంత కష్టసాధ్యమో అర్థమౌతుంది. అందునా నవరసాలు ఒకే వ్యక్తి ద్వారా పరిపోషింపబడే ఈ మహత్తరమైన ప్రక్రియ హరికథలను వృత్తిగా స్వీకరించిన కథకుడు తన బాధ్యతా నిర్వహణలో ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా అతడు సామాజికుల దృష్టిలో ఎంతగా దిగజారిపోతాడో మనం ఊహించవచ్చు.

నవరసాలలో ఒకటిగా, విశిష్టమైనదిగా పేర్కొనబడిన హాస్యం హరికథా ప్రక్రియలో సాధారణంగా ఉపకథల రూపంగానే ఉపయోగింపబడుతుంది. సందర్భానుసారంగా, కథాకథన విధానానికి భంగం వాటిల్లకుండా అది కథలో చోటుచేసుకోవాలి. సాధారణంగా హరికథకుపకరించే ఇతివృత్తాలు పరిశీలించి

సమున్నతస్థానం. "తెలుఁగు వచన రచనకు మెరుగు పెట్టి వచన వాఙ్మయ వీధులన్నింటి యందును స్వైర విహారము గావించినది చిలకమర్తి కవికోకిలము"[1] అని ప్రశంసింపబడిన లలిత కవితా వలంసులు వీరు. వీరేశలింగం పంతులుగారి వలె హాస్యాన్ని బహుళంగా ఉపయోగించిన కవి చిలకమర్తి. వీరి హాస్యం అతిసున్నితమైనది, సుకుమారమైనది. సర్వజనాహ్లాద భరితంగా హాస్యరసాన్ని పరిపోషించడంలో చిలకమర్తి వారు వారికి వారే సాటని నిరూపించుకున్నారు.

మునిమాణిక్యంగారి 'కాంతం' కూడా హాస్య పాత్రలలో ఒకటిగానే పరిగణింపబడుతున్నది. అయితే ఈమె హాస్యం అతి సున్నితమైనది. కాంతం జగదేకసుంధరి కాదు. సామాన్యమైన అందంలో, తెల్లచీర మీద ప్రేమ, మల్లెపూలంపై మక్కువ పెంచుకున్న అత్యంత అమాయకురాలు. కాంతం అమాయకత్వం నుంచే హాస్యం పుట్టిస్తుంది. ఇందుకొక చక్కని ఉదాహరణ : తనకొడుకును మాస్టారు కొట్టారనే విషయాన్ని సరిపెట్టుకోలేని కాంతం భర్తతో "చూడండీ! ఆ మాస్టారికి చేతులెలా వచ్చాయో అనవసరంగా పిల్లవాణ్ణి కొట్టాడు. చైనా ఎక్కడున్నదో చెప్పమన్నాడట. వీడు చిన్నవాడాయె. ఎక్కడ పెట్టాడో మర్చిపోయి ఉంటాడు" అంటుంది. ఈ మాటల్లోని అమాయకత్వాన్ని అర్థం చేసుకున్న ఎలాంటి వారైనా ఈ సందర్భంలో నవ్వకుండా ఉండలేరు.

ముని మాణిక్యంగారి కాంతం మంచి మాటకారి. ఆమె మాటల్లో సున్నితమైన హాస్యం అంతర్లీనంగా ఉంటుంది. ఎంత కోపంలో ఉన్నా నవ్వించగల మాట పొందిక కాంతానికి పెట్టని సొమ్ము. ఎదుటి వారు మారు పలుకకుండ హాస్యం ఆడడంలో కాంతానికి పెట్టింది పేరు. ఒకరోజు ఆమె భర్త "మీ చెల్లెలు ఒకకోతి, మీ అక్కయ్య మరోకోతి, తోకలు మాత్రం లేవు" అని ఎగతాళిచేస్తే ఆమె ఏ మాత్రం తడుముకోకుండా "మీ చెల్లెళ్లకు ఆలోటూలేదు" అని జవాబు చెబుతుంది. అలాగే ప్రణయ కలహం తరువాత మేడమెట్ల మీద భార్యా భర్తలు ఒకరికొకరు ఎదురైన సన్నివేశంలో "దారివ్వండి" అని భర్తను ఆమె అడిగినపుడు "నేను ఫూల్స్‌కు దారివ్వను" అని అతడనగానే మరక్షణం "నేనిస్తాను" అని తప్పుకోవడం చూస్తే ఎలాంటి వారైనా మందస్మిత వదనార విందాలతో కాంతాన్ని అభినందవించకుండా ఉండలేరు.

---

1. శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు - 'సారస్వత నవనీతము' పుట. 189.

ఇలా తరచుకుంటూ పోతే తెలుగు సాహిత్యంలో ఎక్కడ చూసినా మనకు హాస్యం కనిపిస్తూనే ఉంటుంది. పానుగంటి వారి సాక్షులు హాస్య రస ప్రతిభకు సాక్షీభూతాలు. వీరి హాస్యం కొన్నింట మెండుగాను, మరికొన్నింట నిండుగానూ కనిపిస్తుంది. వీరి 'సాక్షి' వ్యాసాలలో జంఘాల శాస్త్రి సృష్టి అనుపమానము, అపూర్వము. అతని సృష్టే సాక్షి వ్యాసాలకంత విజయాన్ని సముపార్జించి పెట్టింది. స్వస్థాన వేషభాషాభిమానం పునరుద్ధరణ కోసం వీరు వ్రాసిన పాశ్చాత్య నాగరికతా మహాత్మ్యంలోని జంఘాల శాస్త్రిగారి ఉపన్యాసం సభలోని ప్రతివారినీ కడుపుబ్బ నవ్విస్తుంది. "ద్విజాల కుండదగిన శిఖాయజ్ఞోపవీతములలో శిఖ ఎగిరిపోయినది. ఎగిరి ఎక్కడ పడిపోయినదో ఎరుగ వీలు లేదు. కాని పూర్వస్త్రీవాసనా మాడదలచిన విగతకేశలగు యువతుల తలలపై పడినదని చెప్పుదురు" అని చెప్పిన నవ్వినేటమ్ము, "ఇట్టి తడుపు జల్లునకైన చెమ్మగిల్లని యీ చుట్టు గుడిసెల వింక నెన్నాళ్ళు తల కట్టుకొని, మోయుదురు" అని దెప్పి ప్రశ్నించిన సందర్భము కొందరిని చురుకుమనిపించినా మరెందరినో మనసారా నవ్విస్తాయనడంలో ఎలాంటి సందేహమూ అక్కరలేదు.

అటు పిమ్మట భమిడిపాటి వారు, ముళ్ళపూడి వారు మున్నగు వారంతా హాస్యాన్ని అతి చక్కని పడికట్టులో పరిపోషించిన వారే. ఇంత మంది ఇన్ని హాస్య రచనలు చేయడానికి కారణం తెలుగులో హాస్యానికి అత్యంత ఆదరణ, గుర్తింపు ఉన్నాయన్న విషయాన్ని వీరు అవగాహన చేసికొనడమే. అయితే వీరి హాస్యం ఏ పరిస్థితిలోనూ శృతిమించలేదు. కొన్ని తరహాల ప్రజలు అభిమాన పడవలసినంత మోటుగాను రచింపలేదు. కనుకనే హాస్యమంటే చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఇష్టపడుతూ ఉంటారు.

ఇంతటి చరిత్ర కలిగిన హాస్యం పరమోత్కృష్టమైన హరికథలో ఏ విధమైన స్థానాన్ని కలిగి ఉన్నదని పరిశీలిస్తే శ్రీ నారాయణ దాసుగారి కాలంలో చిన్న చిన్న చెణుకులే ప్రీతి దాయకమైన హాస్య రసాన్ని అందించేవని విన్నవారి అభిప్రాయం. ఆతరువాత కాలంలో కూడా చిన్న చిన్న ఉపగాథలను హాస్య రసంతో జోడించి నీతిని ప్రబోధిస్తూండేవారు. ఆరూపంగా వారు హాస్యాన్ని కథాకథన విధానంలో పొందు పరచుకొని, కథలో ఒక భాగంగా నిర్వహించారే తప్ప దానికొక ప్రత్యేకతను కల్పించలేదు. కనుకనే వాటి కథను ఏ విధమైన ఆక్షేపణలకూ గురికాలేదు.

హరికథకునకు అభ్యుదయ దృక్పథం ఉండాలి. అతడు దానిని ఏవిధమైన

సంశయాలకు అవకాశం ఇవ్వక ఆచరణలో పెట్టవలసి ఉంది. తన ఆశయ సాధన కొరకు తను పోషించే పాత్రలోని బహిర్గత, అంతర్గత మనః స్థితులను దృష్టిలో ఉంచుకొని, ఉత్తమస్థాయి పాత్ర నిర్వహణకు అవసరమైన ప్రయోగ పద్ధతులను, పాత్ర స్వభావ ప్రకృతులను పటిష్టంగా చేసేందుకు వలసిన అన్నింటిని ప్రయత్నించి సాధించవలసిందే.

కథకుడు ప్రేక్షకుల అభిరుచులను అవగాహన చేసికోవడానికి చాలా కృషి చేయవలసి ఉన్నది. ఒక్కొక్కప్పుడు తన ప్రవచనం మీద కంటే ప్రేక్షకాభిరుచిపై ఎక్కువ ఏకాగ్రతను ప్రదర్శించ వలసి వస్తుంది. సామాజిక సమూహాలు విభిన్నమైన అభిరుచులు కలిగి ఉంటాయన్నది అందరికీ తెలిసిన సత్యం. కొందరు అపరిపక్వ శైశవావస్థలో ఉండవచ్చు, మరికొందరు పరిపక్వ స్థాయిలోనూ ఉండవచ్చు. కొందరికి హాస్యం అవసరం కావచ్చు. మరి కొందరికి కన్నీళ్లే తప్ప తృప్తినీయక పోవచ్చు. మెదడుకు మేతవేసే సమన్యంతో కూడిన ఇతివృత్తాలు మాత్రమే అభిలషించే కొందరు ఉండనూ వచ్చు. ఇలా విభిన్న అభిరుచులు కలిగ ఉన్నప్పటికీ వీరందరూ సమిష్టిగా తనను గౌరవించి, ఆదరించి, అందలమెక్కించే సహృదయులన్న విషయం కథకుడు ఎన్నటికీ విస్మరించరాదు.

కథకునకు కొన్ని తరహాల ప్రేక్షకులునచ్చి, వారి ముందు తన కళను ప్రదర్శించేటపుడు తనకు ఉత్సాహంగా ఉన్నంత మాత్రాన తతిమ్మా వారిని తేలిక చేయడంగాని, ఇతర తరహాల ప్రేక్షకులముందు కళను ప్రదర్శించక పోవడం వల్లగాని తన కళా జీవితాన్ని, ప్రతిభను పరిమితం చేసికొని, తన ప్రగతిని నిరోధించుకున్నవాడౌతాడు. తన అభిరుచులకు భిన్నంగా ప్రతిస్పందించే సామాజికుల ముందు తాను ప్రదర్శనను ఇవ్వవలసి వచ్చినపుడు కూడా వారి పట్ల తాను నిర్వర్తించవలసిన విద్యుక్తధర్మం "వారిని ఆనందపరచడం" అనేది ఇతడు ఎన్నడూ మరువరాదు.

కళాకారునకు ముఖ్యంగా అవసరమైనది వైవిధ్యం. ప్రేక్షకాభిరుచులకు, శ్రేయస్సుకు, ఆనంద సాధనకు సమన్వయము లేని కళ రాణించదు. అట్టి కళాకారుడు ప్రజాదరణ పొందలేక తెరమరుగైపోయే ప్రమాదం ఉన్నది. కాబట్టి ప్రతి కళాకారుని కృషి కేవలం ప్రేక్షకానందం కోసమే అనే విషయం ముందు కళాకారుడు గుర్తించాలి. ఆ విధంగా వారికి ఆనందపుటంచులు చూపిస్తూ క్రమంగా తన కళానైపుణ్యము, అశేష ప్రజ్ఞాపాటవముల వాదారంగా వారిని విజ్ఞానపు విసిల

జగత్తులో విహరింపజేసి, సంస్కారవంతులుగా మార్చి, తద్వారా సమాజ శ్రేయస్సుకు కృషి సల్పాలి కళాకారుడు, ముఖ్యంగా హరికథకుడు.

కథకునికి ప్రేక్షకులే ధృవతారలు. వారి ఆదరాభిమానాలు లేకుంటే కథకుడు ఉన్నత శిఖరాలనందుకొనే అవకాశమే లేదు. తన మనోభిరుచులకు అనుగుణమైన సామాజికుల ముందు మాత్రమే ప్రదర్శన ఇవ్వాలనే కోరిక ప్రతి కళాకారునికి ఉండటం అతి సహజం. కాని ఔత్సాహిక కళాకారునకు మాత్రమే అది సాధ్యపడుతుంది. కళను వృత్తిగా స్వీకరించిన వాడు ప్రేక్షకాభిరుచికి విలువనిచ్చి తీరాలి. వారి ఇష్టాన్ని తన ప్రాభవానికి జోడించి, వారి అభిరుచిని గౌరవిస్తున్నట్లుగా మొదలు ప్రారంభించి క్రమక్రమంగ తన సహజ వాండితీ ప్రకర్షణతో, తనలోని నిజమైన సంస్కారంతో, సమర్థతతో వారిని తనవైపు ఆకర్షించుకొన గలిగిన వాడే ఉత్తమ కథకుడు.

కథకునకు ఉదాత్తమైన భావాలు, ఉత్తమమైన అభిరుచులు ఉండడం ఎంతైనా అవసరమేగాని, తన ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన ప్రేక్షకులను నిర్లక్ష్యం చేయడం, కొన్ని తరహా వారిని మాత్రమే దృష్టిలో పెట్టుకోవడం మాత్రం విజ్ఞతనిపించుకోదు. పై విషయాలను ఎల్లపుడూ దృష్టిలో ఉంచుకొని, మనసారా కృషి చేసి, అన్ని తరహాల ప్రజలను అలరించగలిగే ఉత్తమమైన ప్రదర్శన ఇవ్వగలిగిన వాడే నిజమైన కళాకారుడు. అయితే ఉత్తమ ప్రదర్శన అన్నంత మాత్రాన సామాజికుల తలకుమించి వారికి అర్థంకాని విధంగా ప్రదర్శన ఉండకూడదు. కళయొక్క పరమ ప్రయోజనం సామాజిక ప్రయోజనము కనుక ఆ విషయనాన్ని ఏ సందర్భములోనూ కళాకారుడు మరచిపోరాదు.

పైన పేర్కొనబడిన విషయాలన్నీ పరిశీలించి చూస్తే కళను ఆరాధిస్తూ కళాకారుడుగా గుర్తింపబడడం ఎంత కష్టసాధ్యమో అర్థమౌతుంది. అందునా నవరసాలు ఒకే వ్యక్తి ద్వారా పరిపోషింపబడే ఈ మహత్తరమైన ప్రక్రియ హరికథలను వృత్తిగా స్వీకరించిన కథకుడు తన బాధ్యతా నిర్వహణలో ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా అతడు సామాజికుల దృష్టిలో ఎంతగా దిగజారిపోతాడో మనం ఊహించవచ్చు.

నవరసాలలో ఒకటిగా, విశిష్టమైనదిగా పేర్కొనబడిన హాస్యం హరికథా ప్రక్రియలో సాధారణంగా ఉపకథల రూపంగానే ఉపయోగింపబడుతుంది. సందర్భానుసారంగా, కథాకథన విధానానికి భంగం వాటిల్లకుండా అది కథలో చోటుచేసుకోవాలి. సాధారణంగా హరికథకుపకరించే ఇతివృత్తాలు పరిశీలించి

మూస్తే నాటి పురాణేతి వృత్తాలు నేటి దేశనాయకుల చరిత్రలు, సాంఘిక పరమైన గాధలు - ఇవన్నీ ఉదాత్తమైన పాత్రలే. అట్టి పాత్రల యొక్క ఔన్నత్యానికి ఏ మాత్రం భంగం కలుగకుండా కథకుడు హాస్యం కథలో చొప్పించగలగాలి. అక్కడే కథకుని యొక్క సామర్థ్యం , సన్నివేశ అవగాహన అభివ్యక్తమవడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ నారాయణ దాసుగారు, వారి శిష్య ప్రశిష్యులు కూడా హరికథలో హాస్యాన్ని సమర్థవంతంగా నిర్వహించారని చెప్పడానికి ఎన్నో ఉదాహరణలు మనకు పెద్దల ద్వారా లభిస్తున్నాయి. కాని ఈనాటి కొందరు హరికథకులు తమ కథలలో హాస్యాన్ని ప్రదర్శించే తీరు తెన్నులు అతి పేలవంగానూ, ఒక్కొక్కప్పుడు హరికథ యొక్క ఔన్నత్యాన్ని దిగజార్చే విధంగానూ, ప్రమాద భరితంగానూ కావస్తున్నది. అందుకు ప్రబల కారణం నేటి సామాజికుల అభిరుచులలోని మార్పని కొందరు నచ్చజెప్ప ప్రయత్నించినప్పటికీ అది హర్షించదగిన, సంతృప్తికరమైన సమాధానంకానే కాదు. సామాజికులలో విభిన్న మన స్తత్వాలు కలవారుండడం అతి సహజం. కథకుడు వారందరి అభిరుచులను అవగాహన చేసికొని, తన ఉనికిని భంగపరచుకోని విధంగా వారిని మెప్పించి, ఒప్పించడానికి ప్రయత్నించాలి. కథకుని యొక్క నిజమైన సామర్థ్యాన్ని అభివ్యక్తీకరించే ముఖ్యమైన సన్నివేశమిది.

హరికథకుడు సర్వశాస్త్ర పరిపూర్ణుడు, వేదవేదాంగ పారంగతుడు కానప్పటికీ కనీసం వాటిల్లో కొంత అభినివేశమైనా కలవాడై ఉండాలి. అట్టి కథకుడు తనదైన వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూనే హరికథలో అనువైన విధంగా వివిధ రసాలనూ సమర్థవంతంగా, రమణీయంగా నిర్వహించగలగాలి. ఆ విధమైన ప్రతిభా విశేషం కలిగిన కథకుడు తప్పకుండా అన్నితరహాల ప్రజలను ఆకర్షించగలుగుతాడు. అప్పుడే ఈ మహత్తర ప్రక్రియ సర్వకాల సర్వావస్థలయందూ జనమనోరంజన కారణమై సామాజిక ప్రయోజనాన్ని సాధించగలుగుతుంది.

అందరినీ తాను అనుసరించడమన్నది ఎంతటి వారికైనా సాధ్యమయ్యేది కాదు కాని. తన వ్యక్తిత్వం ద్వారా, తనలో సహజంగా ఉన్న కళావైదుష్యం వలన, సామాజికుల యొక్క సమస్యలను పరిష్కరించగలిగేలా తాను చెప్పే అమూల్యమైన సన్నివేశాల ద్వారా, వారందరినీ తనవైపు ఆకర్షించుకొని, తన సంస్కారంతో వారందరినీ సంస్కరించడానికి ప్రయత్నించాలి కాని కొందరి కోసం తాను పామరాతి పామరుడుగా మారడం సమర్థనీయమైన విషయం కాదు.

హరికథలో హాస్యం ఎంతవరకూ అవసరమన్న ప్రశ్నకు ఎందరో మహానుభావులు తమ వ్యక్తిగతమైన అభిప్రాయాలను, అనేక మంది ప్రసిద్ధ కథకులు తమ తమ అనుభవాలను అతివిపులంగా తెలియజేశారు. వీనిని పరిశీలించి చూడగలిగితే హరికథలో హాస్యం యొక్క ఆవశ్యకత అవగతం కాగలదు. ఈనాటి హరికథలలో హాస్యం సాధారణంగా పిట్టకథల రూపంగానే ఉపయోగింపబడుతున్నది. ఆరకమైన పిట్టకథలు హరికథకు ఎంతవరకూ ఉపయోగకరమనే నా ప్రశ్నావళికి సమాధానంగా ఆచార్య శ్రీ యస్వీ జోగారావుగారు -

"ఇడ్లీకి, చట్నీలాగ, పూరీకి కూరలాగ హరికథలో పిట్టకథలు ఉండాలి. ఆ చట్నీ, ఆ కూరా లేకుంటే ఆ ఇడ్లీ, ఆ పూరీ ఎలా ఉంటాయో, మీకు తెలుసునుకుంటాను"1 అని వారు చమత్కరించారు. ఒక్కొక్కప్పుడు చట్నీబాగుంటే ఇడ్లీకి, కూరబాగుంటే పూరీకి విలువ పెరిగినట్లే హరికథలో హాస్యం వల్ల కథలోని విషయం పట్ల కూడా ఆసక్తి పెరిగి సభ్యజన మనఃకుహరాలలో కథకుడు ప్రత్యేకతను పొందగలుగుతాడను విషయాన్ని వీరి సమాధానం స్పష్టపరుస్తున్నది.

"హాస్యమన్నది మానవుని ప్రాణ స్థానములను స్పృశిస్తుంది. ఇంత ప్రపంచం లోనూ మానవుడొక్కడే నవ్వగలడు. నవ్వగలిగిన వాణ్ణి నవ్వించగలవాడు సహజంగా గొప్పవాడు" అంటారు శ్రీ ఆచార్యుల వారు. దీనిని బట్టి కంటిని మించిన కాటుకగా అవసరాన్ని మించిన హాస్యం హరికథలో అంతగా ఆమోదయోగ్యం కానప్పటికీ సాధ్యమైనంత వరకూ సభను బట్టి కాస్త ఎక్కువ మోతాదులో హాస్యాన్ని ప్రదర్శించినా అది సభ్యజనుల చేత సమర్థింప బడేదిగాను, సామాన్య జనులను పంస్కరించేదిగాను ఉండాలనే వీరి అభిప్రాయం అభివ్యక్తమౌతోంది.

హరికథలోని హాస్యం విషయమై ఆచార్య చల్లా రాధాకృష్ణ శర్మగారి అభిప్రాయం ఈ క్రింది విధంగా ఉన్నది.

"పిట్ట కథలను పిట్టకథలుగానే వాడుకోవాలి. అవి పరిమితంగా ఉండాలి. అసలు కథకు అంతరాయం కలుగ కూడదు. కథకు మించిన హాస్యం అనవసరం. హాస్యం అసలు కథను మింగి వేయకూడదు"2.

వీరి అభిప్రాయం ప్రకారం హరికథలో హాస్యం పరిమితంగా మాత్రమే

1. ఆచార్య యస్వీ జోగారావు గారు - ప్రశ్నావళికి సమాధానం.
2. ఆచార్య చల్లా రాధాకృష్ణ శర్మ - ప్రశ్నావళికి సమాధానం.

ఉండాలి. అసలు కథలోని సన్నివేశాలు గాని, పాత్రల ఔచిత్యంగాని ఈ పిట్టకథల కారణంగా భంగపడకూడదు. ఇది ఆచార్య జోగారావుగారి అభిప్రాయం కన్నా వై విధ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ వీరి అభిప్రాయంలో కూడా హరికథలో హాస్యం తగుపాళ్ళలో ఉండడం అవసరమే అన్న విషయం అవగతమౌతుంది.

"హరికథ మధ్యలో వాడవలసినది పిట్టకథకాదు. ఉపకథ - ఉపాఖ్యానం లాంటిది"1 అంటారు డా॥ బ్రహ్మానంద. ఈ విషయంలో వీరికి కొన్ని విశిష్టమైన అభిప్రాయాలున్నట్లు వారి సమాధానంలో ప్రకటితమౌతున్నది. ఈనాటి హరికథలలో హాస్యరసాన్ని పరిపోషించే విధానం వీరికంతగా రుచించినట్లు కనిపించదు. అందువల్లనే వీరు హరికథలో హాస్యాన్ని తీవ్రంగా విమర్శించారు.

డా॥ బ్రహ్మానందగారు ఔత్సాహిక హరికథకులు. ప్రఖ్యాతి వహించిన 'హెబ్బణి' వారి కుటుంబంలో జన్మించిన కులీనులు. ఆధ్యాత్మిక విజ్ఞానంతోబాటు ఆధునిక విద్యను కూడా అతి శ్రద్ధతో అభ్యసించి తెలుగు బాషలో పరిశోధనలు సల్పి, వీరు ప్రస్తుతం అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖ యందు రీడరుగా పనిచేస్తున్న విద్యాధికులు. సహజంగా పండిత వంశంలో జన్మించి, ఔత్సాహిక కళాకారుడుగా హరికథ విద్యనుచేబట్టి ఆకళలో అనేక మంది కళాకారుల కంటే ఆధిక్యమును సముపార్జించుకొన్న శ్రీ బ్రహ్మానందగారు తమ అభిప్రాయాన్ని ఆరకంగా అభివ్యక్తం చేయడానికి కళాకారునిగా వారి అనుభవాలే అందుకు కారణమని నా ఊహ.

ఏది ఏమైనప్పటికీ, హరికథ మహోదాత్తమైన ప్రక్రియా విశేషం. ప్రస్తుత కథకుల్లో హరికథ పట్ల సరియైన అవగాహన లేని వారు దీనిని వృత్తిగా స్వీకరించి, కేవలం ధన సంపాదనే లక్ష్యంగా చేసికొని, పామర జనాకర్షణ కోసం ప్రాకులాడే సన్నివేశాలు అక్కడక్కడా చోటుచేసికొని ఉండవచ్చు. కాని మహత్తరమైన ఈ కళను ఆరాధించే మహానుభావులు ఎందరో ఉన్నారు.

సంగీత సాహిత్యాల్లో ప్రత్యేకమైన ప్రతిభా విశేషాలు కలిగిన శ్రీ యస్. రాజన్న కవిగారు ఈ సందర్భంలో తమ యొక్క అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ,

"అసలు కథకు పిట్టకథ రమణీయతను ఆపాదించేదిగా ఉండాలి. పాత్రౌ చిత్యాన్ని దెబ్బతీయకుండా ఉండాలి. ... చెదరకుంటే అది నేయార్థ దోషంగా పరిగణింపబడుతుంది. హాస్యమే కాదు,

1. డా॥ శ్రీ బ్రహ్మానంద - ప్రశ్నావళికి సమాధానం.

పరసమైనా మోతాదు మించకూడదు"1 అని అతి సున్నితంగా హాస్యానికి హద్దులేర్పరిచారు.

శ్రీ నారాయణ దాసాదుల కథలలో కథావిధానానికి రెట్టింపు రక్తినీ, అందాన్నీ, ఆనందాన్నీ, హాయినీ, కలిగించే విధంగా హాస్యం చోటు చేసికున్నదని వారి కథలు విన్న అనేక మంది ప్రాజ్ఞులు ప్రశంసించారు. వారి కథలలో సామాజికుల పెదవులపై ఎప్పుడూ హాస్యానికి స్పందించిన లాస్యం దోబూచులాడేదని శ్రీ మాన్ పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసుగారి వంటి వృద్ధ కళాకారులు ప్రశంసాపూర్వకంగా ప్రస్తావించడం గమనిస్తే పూర్వపు హరికథలలో కూడా సంస్కారవంతమైన, సన్నివేశమున కనువైన, పరసంభాషణలు కొనసాగుతూ ఉండేవని విశ్వసింపవచ్చును. ఆ రకమైన హాస్యమే నేటి హరికథలలో కూడా సరిపోతుంది కాని, అంతకు మించిన హాస్యం అనవసరమని అభిప్రాయ పడ్డారు శ్రీ రాజన్న కవిగారు.

భక్తి ప్రచారకులు, సంప్రదాయ బద్ధమైన హరికథకులలో ఎన్నదగిన వారు శ్రీ ఋజ్జా శివరామ కృష్ణ శర్మగారు ఈవిషయంలో తమ స్వానుభవాలతో కూడిన సమాధానమిస్తూ,

" పిట్టకథ అంటే చిన్న కథ. ఇది మందుకు అను పానం వలె ఉపయోగ పడుతుంది. చేదుమందు తినే సమయంలో పంచదార సంజాకున్నట్లు ఒక సత్యం. చెప్పేటపుడు దానిని సుబోధకం చేయడానికి ఒక చిన్న ఉదాహరణ చెప్పడం తప్పుకాదు. 'అన్నదమ్ముల సఖ్యత'ను గూర్చి చెప్పే కథ ఇతి వృత్తమైనపుడు సఖ్యత లేక పాడైన అన్నదమ్ముల చిన్న కథలను చెప్పవచ్చును. భార్యా భర్తల అన్యోన్యతను చాటి చెప్పే సమయంలో అన్యోన్యతలేని దంపతుల ఉదంతం చెప్పి, నీతిని, హాస్యాన్ని ఏక సమయంలో కలిగించవచ్చు. ఇది కథకు రక్తిని తీసికొని వచ్చే పద్ధతి. కాని పిట్ట కథ చెప్పేటపుడు అయిదునిముషములకు మించి కాలాన్ని వినియోగించరాదు. తాను చెప్పే మూడు గంటల కథలోను రెండు, మూడు కంటె ఎక్కువగా ఇవి చోటు చేసుకోకూడదు. పిట్ట కథలు ప్రధాన కథాప్రవాహానికి అడ్డ కట్టవేసే రాళ్ళు కారాదు. హాస్యం నవరసాలలో ఒకటిగా చెప్పబడింది. హాస్యం లేకుంటే హరికథగాని, నిత్య జీవనం గాని, నిర్జీవంగా, రసహీనంగా తయారౌతాయి. మూడు గంటల సేపు హరికథా శ్రవణం చేసేవారికి శ్రాంతి కలుగ కుండ హాస్యం ఉపకరిస్తుంది. కాని ఎన్ని

1 శ్రీ యస్. రాజన్న కవి

చెప్పినా హాస్యం పరిమితంగానే ఉండాలి. ఉదాత్తమైన కళ యొక్క గౌరవం, కళాకారుని యొక్క ఔన్నత్యం, అతడుపయోగించే హాస్యం అధికమైతే దిగజారిపోతాయి. అతినిపట్ల, అతని కళపట్ల సామాజికులకు తేలిక భావం ఏర్పడే ప్రమాదం కూడా ఉంది"1 అని పేర్కొన్నారు.

సుదీర్ఘమైన వీరి యొక్క అభిప్రాయ వ్యక్తీకరణలో హరికథలో హాస్యం చాలా పరిమితంగా ఉండాలన్నదే స్పష్టమౌతున్నది. వీరు సహజంగా కథకులు కనుక అనుభవ పూర్వకంగా చెప్పే ఈ పలుకులు ప్రత్యక్షర సత్యాలు.

. నిజానికి హరికథను అభ్యసించడానికి నిర్దుష్టమైన కొన్ని అర్హతలను, నియమ నిబంధనలను ఏర్పాటు చేయక పోవడమే ఈనాడు కొన్ని విషయాలలో ఈ ప్రక్రియ అనేక విమర్శలకు గురి కావలసిన దురదృష్టం కలిగిందని నా అభిప్రాయం.

"నటనకు రూపముండాలి. కులీనత ఉండాలి. శాస్త్ర జ్ఞత, గీత వాద్యాది నృత్యజ్ఞత ఉండాలి. నటుడు మధుర భాషి కావాలి. వాగ్మి లోకజ్ఞాని కావాల"2 అని భరత శాస్త్రం నటనకు చాలా కఠినమైన అర్హతల్ని నిర్ణయించింది.

అట్టి నియమాలు, నిబంధనలు, ప్రత్యేకంగా హరికథకంటూ ఏమీ లేవు. అది ఈ కళకు కొంత లోపాన్ని ఆపాదిస్తున్నదని చెప్పడం సాహసం కాదు. ఏ ప్రక్రియకైనా దాని నాచరించే కళాకారులు ఆ ప్రక్రియా విధానాన్ని కూలంకషంగా అవగాహన మొనర్చుకొని, దాని ఔన్నత్యాన్ని చాటగలిగిన నాడే నిజమైన న్యాయం సమకూరుతుంది. కనుక ఒక కళావిశేషం జనబాహుళ్యంలోనికి నొచ్చుకొని వెళ్ళి వారి వారి మనసుల లోతులను స్పృశించ గలగాలంటే దానిని ప్రదర్శించే తీరు తెన్నులకు ప్రవచించే కళాకారులే బాధ్యత వహించవలసి ఉంటుంది. కనుక కథకుడు కనీసపు పరిజ్ఞానాన్నైనా కలిగి ఉండాలి.

ప్రసిద్ధ హరికథకులు శ్రీ దోరబినబాబు గారు ఈ విషయంపై తమ అమూల్యాభిప్రాయాన్ని తెల్పుతూ,

"భావోద్వేగ భారంతో విసిగిన శ్రోతకు పిట్టకథ ఒక ఉపాహారం. దీనితో శ్రోత కథపట్ల ఆసక్తిని పెంచుకుంటాడు. కాని పదార్థంలో ఉప్పుమాదిరిగా హరికథలో హాస్యం తగు మాత్రంగానే వాడుకోవాలి. తలకు మించిన నూనె. కంటికి

---

1. శ్రీ బుఱ్ఱా శివరామకృష్ణ శర్మగారు.
2. 'మధుర శ్రీ' నటులు - వేమగాళ్లు, నాట్యకళ 1964 ఫి. పెట 21

మించిన కాటుక ఎంత మనోహరంగా ఉంటాయో అపరిమితమైన హాస్యరసపోషణ నీరసానికే దారితీస్తుంది"1 అని వ్యాఖ్యానించారు.

కథలోని ఇతివృత్తం భారమైనదై శ్రోతమనసు ఆభారంతో బరువెక్కిపోతున్న తరుణంలో కథకుడు సందర్భాన్ని పరిశీలించి ఎక్కడైనా చిన్న చెణకు విసిరి శ్రోతయొక్క మనోభారాన్ని తొలగించవచ్చును. కాని, అది మరీ శృతి మించితే మాత్రం పదార్థంలోని ఉప్పువలే పోట బెట్టు యోగ్యత ఉండదని వీరు అతి చమత్కారంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంలో శ్రోతకు, లేక పాఠకునికి ఇతి వృత్తానికి గల అవినాభావ సంబంధాన్ని వివరిస్తూ శ్రీ గురజాడ అప్పారావు గారి రచనా శైలిని ప్రస్తుతిస్తూ శ్రీ ఆవసరాల సూర్యారావుగారు పలికిన పలుకులు ఉదహరించడం ఉచితంగా ఉంటుంది.

"ఒక ప్రకృతి దృశ్యమో, అద్భుత సన్నివేశమో, మానవ ప్రవర్తనో మనల్ని రసార్ద్ర హృదయుల్ని చేస్తాయి. ఆహ్లాదం, ఆనందం, విచారం, కలిగి మనసుకు ఆరోగ్య స్నానం చేసినట్లవుతుంది. మనం జీవించే ప్రపంచం ఇంత క్రూరంగా, పరుషంగా ఉన్నదా అని అనిపించి పౌరుషం ముంచుకొస్తుంది. పఠిత అంతర్ముఖుడై తనలో తాను తర్కించుకుంటాడు. పఠితలను అంతర్ముఖులను కావించే రచన శ్రీ అప్పారావుగారిది " 2 అని పేర్కొన్నారు.

అదేవిధంగా కథలోని ఇతివృత్తానికి సంబంధించిన రసానందంలో మునిగియున్న సామాజికునికి కొంచెం విశ్రాంతిని కలుగజేసి, ఆనందాన్ని పంచిపెట్టేది పిట్టకథ కావాలి.

సత్ప్రవర్తన, సత్యవిరతి, కార్యదక్షత, కష్ట సహిష్ణత మొదలగు సద్గుణాలు విజయాన్ని సాధిస్తాయి. ఇవన్నీ హరికథా కథన విధానంలో ప్రతిపాదించినపుడు కథకుడు సామాజికులకు మంచిశైలిలో అర్థం అయ్యేలా చెప్పడం కోసం సందర్భానుసారంగా వీనికి సంబంధించిన ఉపకథలను హాస్యరస పరిపోషణతో ప్రదర్శించవచ్చు.

ప్రముఖ రాజకీయ హరికథకులు శ్రీ సలాది భాస్కరరావుగారు హరికథలో హాస్యం చాల అవసరమంటారు. పురాణ కథలుగాని, చారిత్రక గాథలుగాని,

---

1. శ్రీ దోరవు బాబుగారు.

2. ఆణిముత్యాలు, గురజాడ రచనలు, అవసరాల సూర్యారావు (ప్రవేశికలో)

సాంఘికేతి వృత్తాలుగాని వీనిలో ఏ కథ చెప్పినా దానికి హాస్యం తోడై నిలవకపోతే ఆగాథలు ప్రేక్షకుల మనః కుహరాలలోనికి వెళ్లలేవనేది వీరి అభిప్రాయము. అయితే అట్టి హాస్యానికి వీరు కూడా హద్దులేర్పరుస్తూ "హాస్యం ఎక్కువైతే అసలు కథ మరుగున పడిపోతుంది. హాస్యం కథకుని అపహాస్యం పాలుచేయకూడదు. సామాజిక ప్రయోజనాన్ని హరికథలోని హాస్యం కూడా సాధించగలగాలి. తాత్కాలికంగా నవ్వించేది, కథకు పొంతన లేనిది హాస్యమనిపించుకోదు. దానివల్ల కథకుడు తన వ్యక్తిత్వాన్ని తానే దిగజార్చుకున్న వాడౌతాడు"1 అంటారు శ్రీ భాస్కర రావుగారు.

హరికథకులుగా, రాజకీయ చతురులుగా ప్రస్తుత దేశకాలానుగుణంగా అన్ని రకాల ప్రజలనూ ఆకర్షించే విధంగా వైవిధ్యంలో కూడిన కథకులు శ్రీ భాస్కర రావుగారు. అంతులేని అనుభవాన్ని గడించిన వీరి పలుకులు కూడా పరిమిత హాస్యమే కథాగాన విధానంలో సమర్థనీయమైనదని స్పష్టపరుస్తున్నది.

ఈ విషయంలో శ్రీ సామవేదం కోటేశ్వరరావు గారు కూడా సుప్రసిద్ధ హరికథకులుగా తమ అభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు "హరికథకుడు భక్తి ప్రపత్తులతో దీక్షబూని, పుణ్యకథా ప్రవచనం చేస్తూ ఉంటాడు. అట్టి పుణ్యకథా శ్రవణం ద్వారా సామాజికులు సమాధ్యవస్థలోనికి వెళ్లే ప్రమాదమున్నది. అందువల్లనే వారిని ఒక్కసారి బాహ్య ప్రపంచంలోనికి తీసికొని రావడానికి హాస్య రసపోషణ ఒక మార్గం కావాలి. దీని నంతవరకే వినియోగించాలి తప్ప అధికమైన స్థానాన్ని కల్పించకూడదు"2 అంటారు శ్రీ కోటేశ్వర రావుగారు.

కథకు అనువర్తించే విధంగా తాను చెప్పే బహుమున్నితమైన చెణుకులు వింటూ, చిరుదరహాస వదనార విందులై సామాజికులు తన ఎదురుగా కానవస్తున్నప్పటి కథకుని ఆనందం అనుభవైక వేద్యమేకాని అల్పాక్షరాల్లో చెప్పనలవికాదు. అందువల్లనే హద్దులు దాటకుండా ఒకటి రెండు మార్లకంటే ఎక్కువగా ఈ రసపోషణకు అవకాశమివ్వకుండా కథను ముందుకు నడిపించగలిగితేనే కథకుని వ్యక్తిత్వానికిగాని, కథాకథన విధానానికిగాని భంగం వాటిల్లదు" అని హాస్య రస పరిపోషణ హరికథలో ఎంతవరకూ అవసరమో తెలియజేశారు శ్రీ సామవేదం వారు.

---

1. శ్రీ పలాది భాస్కరరావుగారు - ప్రశ్నావళికి ప్రత్యుత్తరం
2. శ్రీ సామవేదం కోటేశ్వరరావుగారు - ప్రశ్నావళికి ప్రత్యుత్తరం

ఈ విషయంలో ధీమాన్యులైన కళాపోషకులు, కళాకారులు విమర్శకులు, పరిశీలకులు వారివారి అభిప్రాయాలను విభిన్నమైన దృక్పథంలో పేర్కొన్నప్పటికీ అందరి సారాంశము మాత్రం ఒక్కటిగానే ప్రస్ఫుటీకరించారు. హరికథలో హాస్యం చాలా తక్కువగా ఉండాలని కొందరు, ఎక్కువగా ఉన్నా, హద్దులు దాటకూడదని మరికొందరు పేర్కొన్నారు. పిట్టకథలు లేకుంటే అది ఒక లోపంగా పరిగణించే ఈ నాటి కొంత మంది సామాజికుల కోసం హరికథలో హాస్యం అవసరమే అన్నది అందరి యొక్క ఏకాభిప్రాయం. వీరందరి అభిప్రాయాలు వాస్తవానికి అతిచేరువలో ఉన్నవే ఈనాటి పురాణ కాలక్షేపమైనా, ఆధ్యాత్మికోపన్యాసమైనా మధ్యలో కొంత హాస్యాన్ని అందించేలా చెణుకులు విసరకపోతే రక్తికట్టకపోవడం సహజం కనుక హాస్య రసం హరికథలో ఉండాలి. అయితే దీనిని నేటి కథకులు, ఏవిధంగా వినియోగిస్తున్నారు అనే ప్రశ్న ఉదయించినపుడు ఒక్కటీ సంతృప్తికరమైన సమాధానం లభించదు. నేటి హరికథకుల్లో కొందరు 'హరికథ'కు నిర్వచనం కూడా తెలియని వారున్నారంటే అది అత్యుక్తి కాదు.

ఆధునికులలో అనేకులు తాము చెప్పే హరికథలలో హాస్యరసపోషణ హద్దులు దాటించి చాలా ముందుకు వెళ్లిపోవడం దురదృష్ట చిహ్నం. ఈ విషయంలో డా॥ బ్రహ్మానందగారి ఆవేదనకు ఈ రకమైన హరికథలే ప్రధాన కారణమని సులువుగా ఊహించవచ్చును. ఈనాటి హరికథకులలో పురుషుల, సంఖ్యకంటే స్త్రీల సంఖ్యే అత్యధికం. వీరిలో అధిక శాతం ఈ ప్రక్రియ పట్ల సరియైన అవగాహన లేనివారుగానే కనిపిస్తారు. ఈ విషయాన్నే ఆచార్య దోణప్పగారు కూడా ఒక సందర్భంలో పేర్కొంటూ -

"మన ఇప్పటి కథకుల్లో సంగీత, సాహిత్య సరణి తెలిసిన కళాకారులు మరీ తక్కువ "ధర్మోస్మిన్నృత్యే కుశలోస్మిగీతే, నిపుణోస్మివాద్యే" అని గుండెపై చేయివేసుకొని చెప్పుకోగల ధీమా చాలా కొద్ది మందికి మాత్రమే పరిమితం"[1]. ఇందువల్లనే చెవికోయు మేకలాగున వినువారికిన్ వెగటుగొల్పు రాగము పాడి సాహితీ ఘనులను హత్యచేయు.. కేవల కథోపజీవులగు కు కథకులను శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితదాసుగారు ఈసడించారు. మన హరికథా కథయితలలో చాలామందికి ఒక మోస్తరు ప్రవేశమో, అభినివేశమో తప్ప కథాగాన నిర్వహణానికి వలసినంత వ్యుత్పత్తి అసలు ఉన్నట్లు కనిపించదు" అని తెలిపారు.

---

1. తె.వా.వ. శ్రీ తూమాటి దోణప్పగారు పు. 178

శ్రీ ఆచార్యులవారు చెప్పినట్లు కేవలం సంగీత, సాహిత్య, నృత్యాది విషయాంలో కథకులు పరిణతిని సాధించలేరను విషయాన్ని పరిశీలించి చూస్తే అట్టివారు అధిక శాతమే కానవస్తారు. కాని అసలు తాముపలంబిస్తున్న హంకథయొక్క స్వరూప స్వభావాలను కనీసం అర్థం చేసికోవడానికి ప్రయత్నించేవారు కూడా వారిలో లేక పోవడం బాధాకరమైన విషయం.

"తూర్యత్రితయ చాతుర్యం హృద్య శారీర శాలితా

లయతాళ కళా జ్ఞానం వివేకోనేక కాకు యు"

వాగ్గేయ కారునికి నృత్యగీతవాద్యముం మూడింట నేర్పు, హృద్యమైన గాత్రం ఉండాలి"1 అని వాగ్గేయకారుని గూర్చి విజ్ఞులు చెప్పిన లక్షణాలు హరికథకునకు చక్కగా అన్వయింపబడతాయి. అంతటి వివేక పంపన్నుడు, విజ్ఞాని అని హరికథకుడు కాగలిగినప్పుడే ఈ ప్రక్రియ సర్వకాల సర్వావస్థలలోనూ సామాజికుల హృదయ క్షేత్రాలలో సంస్కారాన్ని పండించి, ప్రయోజన కారి కాగలదు.

నేడు కొందరు హరికథకులు హరికథకు ఇస్తున్న నిర్వచనాన్ని పరిశీలిస్తే ఇతి వృత్తానికి సంబంధించిన రెండు కీర్తనలు, నాలుగు పద్యాలు, డజను సినిమా పాటలు, నాట్యము అని చెప్పబడే కుప్పిగంతులు, అభినయము అని పేర్కొనబడిన ఒంటివిరుపులు, హాస్యము అని పిలువబడుతున్న అనుచిత సంభాషణలు కలిగినది హరికథ అని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ సందర్భంలో హరికథా పితామహులు కీ.శే. సర్వశ్రీ కడలి వీరదాసుగారు హరికథకులకు కావలసిన కనీసపు అర్హతలను పేర్కొంటూ చెప్పిన విషయాలు సూచించదగియున్నవి.

"ఈ కథాగానము నభ్యసించుటకు పట్టభద్రులైన వారు సంగీత పరిచయము:ండినచో సంపూర్ణార్హులు. రెండవ పక్షం, ఇంటర్మీడియెట్ గాని పదవ తరగతి గాని చదివి, సంగీత సాహిత్య పరిచయమున్నచో వారును అర్హులే, తరువాత మట్టిలో మాణిక్యాల లాగా సంగీతము, సంస్కృత పరిచయముండిన ఎలిమెంటరీ విద్య చదివిన మరికొందరు కూడా అభ్యసింపవచ్చును. ఎందుకంటె కథకులు మంచి చదువరులైతే సాహిత్యమును, కవిత్వము, నాట్యము, అభినయములు అలవర్చుకొని, హావభావములందు శక్తిని, [illegible]ద్రమును, శృంగార విహారాది రసములను అవగాహన చేసికొని, తాము చెప్పే

1. సంపాదకీయము – నా.క. 1966 మార్చి

హరికథలలో సన్నివేశాలలో ప్రదర్శింపగలుగుదురు. కథలో కథకులు అప్రస్తుతములైన విషయములుగాని, రాజకీయాలుగాని, చౌకబారు పాటలుగాని వినిపించి, భక్తితో వచ్చే శ్రోతల సున్నిత హృదయాలను నొప్పించరాదు. కథలో సన్నివేశాల కుచితములైన చోట జావళీలు, పదములు, పాడుచు, అభినయించుచు, నైతిక కథలను చెప్పుచు ప్రేక్షకులకు ఆనందము కలిగించవచ్చును. పాత్రను బట్టి జానపద వరుసలో పాడుకొనవచ్చును"[1] అని వివరించారు.

దురదృష్టమేమంటే ఈనాటి కథకుల్లో కొందరు పురాణపాత్రల యొక్క వ్యక్తిత్వాన్ని, వారి అవతార విశేషాలనూ సరిగా అర్థం చేసికోకుండా ఆ పాత్రలను హాస్యరస పరిపోషణకు ఆలంబన చేసికోవడం చూస్తే సభలోని కొందరు సిగ్గుపడే పరిస్థితులేర్పడతాయని పేర్కొనడం సత్యదూరంకాదు. బ్రహ్మమానసపుత్రుడు నారద మహర్షి లోక కళ్యాణార్థమై చేసే కొన్ని పనులను, అవలంబించే తీరు తెన్నులను వివరించే సందర్భంలో కథకులు ఆయనకు ముద్దుగా పెట్టుకొనే పేరు "కలహాల రాయుడు", ఎదుటివారు సుఖంగా ఉంటే చూసి ఓర్వలేని అసూయా పరుని, తాను లోక సంచారి గనుక దంపతుల అన్యోన్యతను భరించలేని ఈర్ష్యాపరుడు. నారదుని వ్యక్తిత్వం పురాణ గాథలలో ఎక్కడా న్యూనపర్చబడలేదు. అట్టి నారదుని ఎందుకూ పనికిరాని వానిగా చిత్రించి "అట్టివారే ఫలానా వార"ని అక్కడ ఒక పిట్టకథను అల్లుకోవడం, తద్వారా సామాజికులను కడుపుబ్బ నవ్వించడం ఈనాటి కథకులలో కొందరు అవలంబిస్తున్న సంప్రదాయ విశేషం.

శంకరుడు భోళాశంకరుడని చెబుతూ ముందు వెనుకలు ఆలోచించలేని ఒక అమాయకునికి శంకరునితో పోలిక చెప్పి దాని నాధారంగా ఒక ఉపగాథనో, పిట్ట కథనో కల్పించి, తమ కథను రక్తి కట్టించుకుంటున్నామని భావించే కథకులూ ఈనాడు ఎందరో ఉన్నారు.

హరికథలో హాస్యం ఉండాలన్నది అందరూ అంగీకరించిన విషయం. కాని ఆ హాస్యం హద్దుమీరకుండా తగిన సందర్భంలో ఉపయోగింపబడాలి. కథౌచిత్యానికీ, పాత్రౌచిత్యానికి కథలోని హాస్యం భంగకారికారాదు. పిట్టకథను పొట్టికథగా వాడుతూ ఎవరినీ నొప్పించని విధంగా సామాజికులకు రసానందాన్ని కలుగజేయడం ఉత్తమ కథకుని లక్షణం.

---

1. శ్రీ కడలి వీరదాసుగారు: సం.ప్రచు. "హరికథాగాన విధానం" పు. 41

కడుపునొప్పితో తన వద్దకు వచ్చిన రోగికి డాక్టరు మందు బిళ్లనిస్తూ "ఇప్పుడు రెండు, రాత్రికి రెండు వేసుకో, తెల్లవారి బ్రతికుంటే మరో రెండు బిళ్లలు వేసుకో" అని చెబుతాడు. ఇందులో హాస్యం అతి సున్నితంగా ఉంది. సభలో ఏ డాక్టరుగారు ఉన్నా తన సంస్కారంతో దానిని సుకుమారంగా స్వీకరిస్తారే తప్ప మొహం మాడ్చుకొని సభను విడిచే ప్రమాదభరితమైనది కాదు. ఈ రకమైన పొట్టి కథలను పిట్ట కథలుగా వినిపించి, ఇటు రసజ్ఞులను, అటు సామాన్యులను కూడా మెప్పించి, నవ్వించగల సమర్థత హరికథకునికి ఆభరణం కావాలి.

ఈ సందర్భంలో శ్రీ శ్రీ గారి హాస్యాన్ని గూర్చి శ్రీ శంకరమంచి పార్థసారథిగారు చెప్పిన విషయాలు మననం చేసికోవడం సముచితంగా ఉంటుంది. మాటలతో గారడీచేసి, హాస్యం సృష్టించడం శ్రీ శ్రీ కే చేతనవుతుందని చెబుతూ వారు కొన్ని ఉదాహరణలిచ్చారు. అవి -

"ఒకసారి మద్రాసులో ఒక హోటల్ రూమ్‌లో కూర్చొని గట్టిగా సిగరెట్ దమ్ములాగుతూ వ్రాయబోయే సినిమా పాటను గూర్చి ఆలోచిస్తూ ఉండగా ప్రక్కనున్న ఆసామి "ఏమండి మీరు చైను స్మోకరా' అని అడగ్గా ఆయన తాపీగా "లేదండీ నేను సిగరెట్ స్మోకర్ని మాత్రమే" అని సమాధానమిచ్చారు.

అలాగే ఒక సందర్భంలో శ్రీ శ్రీ ని ఒక పెద్దమనిషి "ఏమండీ! మీరు బట్టతలం మీద ఎప్పుడైనా వ్యాసం రాశారా?" అని ప్రశ్నిస్తే "అబ్బేలేదండీ నేనెప్పుడూ కాగితాల పైనే వ్రాస్తాను" అని వీరి సమాధానం." 1

హాస్యం ఇతరులపై చనువు వాత్సల్యంతో చెప్పిన మాటల్లో ప్రతిఫలించాలి. అది అతిసాధారణంగా ఉండాలి. అదే అసలైన ఆరోగ్యకరమైన హాస్యం. హాస్యం పేరిట సంప్రదాయాన్ని అతిక్రమిస్తే అది కథకుని అజ్ఞానానికి హేతువౌతుంది. అతని సంస్కార రాహిత్యానికి అద్దం పడుతుంది.

హాస్యం అంటే ఏమిటో శ్రీ దాసు వామనరావుగారు చేసిన నిర్వచనం ఈ సందర్భంలో పై విషయాన్ని బలపరుస్తుంది. వారి దృష్టిలో "హాస్యరసం అనేది సరసంగా, సగౌరవంగా ఉండవలెనంటే అది కేవలం వేళాకోళం వెక్కిరింతగా అర్థంలేని కుంటిహాళనగా ఉండకూడదు. అది పేలవంగా హద్దుమీరిన మూఁకక

---

1. శ్రీ శంకరమంచి పార్థసారధి - "శ్రీ శ్రీ హాస్య ప్రపంచం" - రంజని ఏ.జి ఆఫీసు తెలుగు సాహితీ సమితి హైదరాబాద్ పు. 97

హాస్యం మూలంగా తయారు కాకూడదు. అది సాటివారి మనస్సును నొప్పించే అవమానకర వ్యంగ్య రూపంగా పరిణమించరాదు. అది లోకం పోకడపై రోత చూపి రోసి వేయటం, "ఛీ" యని త్యజీకరించడంగా కాకూడదు. అది వింధ్యమైన అపథ్యమైన ద్వంద్వార్థ వచ్చి శృంగార సంభాషణగా ఉండరాదు. కాని ఉత్తమ అభిరుచిలో వేదరగిన హాస్యరచన వినోద ఉల్లాస కరమైనదై చిత్తరంజకమై ఉత్తేజ కరమైనదిగా ఉండాలి అంతేకాదు అట్టిది విజ్ఞానదాయకమై ఉన్నతాదర్శ ప్రబోధకామై ఉండాలి" 1

కొందరు హరికథకులు హరికథలో పిట్టకథలను ఉపయోగించే సమయంలో ఒక్కొక్కొ దానికి కనీసం అరగంట కాలాన్ని వృధాచేయడం మనం చూస్తున్న విషయాం. ఆ పిట్టకథలో బహుపాత్రలుంటాయి. ఆధునికమైన ఆటలూ, వెత్త సాహిత్యపు పాటలూ కూడా చోటుచేసుకుంటాయి. ఒకరకంగా కళ్లుమూసుకొని వింటే పరిపక్వత లేని కళాకారులు ప్రదర్శించే ఒక హాస్య నాటికలా భ్రమగొల్పుతూ ఉంటుంది. ప్రతి పాత్రా సంపూర్ణంగా పరిపోషింపబడుతూ ఉంటుంది? పిట్టకథ - ఇంతటి ఆర్భాటంగా ప్రదర్శింపబడితే ఆలోచించలేని కొందరు ప్రేక్షకులు కడుపుబ్బ నవ్వగలరు. కాని, అది అయిన వెంటనే కథకుని అసంబద్ధ ప్రేలాపన కారణంగా అతను వారి దృష్టిలో కూడా హీనంగానే చిత్రింపబడతాడు. పిట్టకథ వెణుకులాగ ఉండాలి కాని, ఎవరినీ నొప్పించే విధంగా ఉండడం సభ్యత కాదు.

ఒక్కొక్క కథకుడు తన మాటల చమత్కారంతో సామాజికులను నవ్వించడం సహజాలే. కాని అది సమయాసమయాలను గుర్తించకుండా నిర్వహింపబడితే కథకుడు కొంతమందికి తలవంచుకొని సమాధానం చెప్పవలసి ఉంటుంది.

కొన్ని సభలలో కథకులకు ప్రేక్షకుల నుండి ఆనందోత్సాహాలతో కానుకలు రావడం సంప్రదాయం. అలాంటి సన్నివేశంలోని సంఘటన ఇక్కడ ఉదహరించడం ఉచితం. "ఒక వ్యాపారి కథకునకు పది రూపాయలు కానుకగా పంపించగా కథకుడు అతనికి ధన్యవాదాలు తెల్పుకుంటూ, "ఫలానా వారు నన్నాశీర్వదిస్తూ పదిరూపాయలు సమర్పించారు. భగవంతుడు వారినాశీర్వదిస్తూ, వారి వ్యాపారాన్ని వృద్ధి చేస్తూ ధరలు ఆకాశాన్నంటే విధంగా పెంచి వారి వ్యాపారాభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నాను" అని చెప్పగానే సభలోని చాలా మంది అందులో ఉన్న

---

1. శ్రీ దాసు వామనరావు - ఇష్టగోష్ఠి పుట : 6

అప్రస్తుతిని గమనించకుండా తాత్కాలికంగా నవ్విస్తూ, సభలోని సంస్కారవంతుడైన ఒక డాక్టరు సమయోచితంగా వ్యవహరిస్తూ బయట కూడా కోటుపై కాస్త కరతాళం చేస్తూ దానికి ఒక చిన్న ఉత్తరం కలిపి ఇచ్చాడు. "నేనిచ్చిన ఈ కానుక స్వీకరించి, నా ప్రాక్టీసు బాగా వృద్ధి చెందేలా భగవంతుని ప్రార్థిస్తూ, ఈ చుట్టు ప్రక్కల గ్రామాలలో అంటురోగాలు ప్రబలిపోయి, నా హాస్పిటలు పేషెంట్లతో, సచ్ఛకామెర్లతో దినదినాభివృద్ధి నొందేలాగ ఆశీర్వదించ" మని ఆ పుత్తరంలోని సారాంశం. వేదికపై ఉన్న ఆ కథకుడు ఆ డాక్టరుగారికి ఏ రకమైన సమాధానం చెప్పుకోగలుగుతాడో మనం ఊహించలేని విషయం.

వేల సంఖ్యలో ఉన్న ప్రేక్షకులు తనకు సమున్నత స్థానమిచ్చి తాను చెప్పే విషయాన్ని వినాలనే కుతూహలంతో వస్తున్నారనే విషయం కథకుడు ఎట్టి పరిస్థితులలోనూ విస్మరింపరానిది. ప్రేక్షకులలో తనను మించిన విజ్ఞులు, ప్రాజ్ఞులు, రసజ్ఞులు ఉంటారని, వారందరిని మెప్పించి, ఒప్పించగల సామర్థ్యం తనలో ఉన్నదనే విశ్వాసంతోనే వారు తనకుగౌరవ మర్యాదల నాపాదించి, ఉన్నతాసీనునిగా చేశారనే సత్యాన్నికథకుడు గుర్తించగలిగిన నాడు హరికథకుడుగా తాను గాని, కళలన్నింటిలో అగ్రగామిగ గుర్తింపబడిన హరికథా ప్రక్రియ గాని ఆక్షేపణకు గురికావలసిన దుస్థితి రాకుండా కాపాడుకోగలడు.

నేటి కథకులలో కొందరు కొన్ని ప్రాంతీయ భాషలను హాస్యం కొరకు వినియోగించడం పరిశీలించదగిన విషయం. ఉదాహరణకు శ్రీకాకుళం, రాయలసీమ, తెలంగాణా ప్రాంతం వారిని కథకుడు తమ కథలలోని హాస్య పాత్రలకు అన్వయించు కోనుకోవడం శోచనీయం. హరికథ సామాజిక ప్రయోజనాన్ని, దేశ సమైక్యాన్ని పెంపొందించగలిగే పరమ ప్రయోజనకారిగా చెప్పబడుతున్న సందర్భంలో పై విషయాలు దేశ సమైక్యానికి గొడ్డలి పెట్టుకాగలవు. తన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతీయ భాషలనే అతడు తూలనాడే పరిస్థితుల్లో హరికథ ద్వారా కథకుడు జాతీయ సమైక్యాన్ని సాధించగలడని చెప్పడం హాస్యాస్పదం కాగలదు. గనుక వేదికనలంకరించిన కథకుని ప్రవర్తన, ప్రవచనమూ సర్వజనామోదాన్ని పొంది, రసహృదయాలను రంజింపచేయాలి తప్ప పలువురి విమర్శకులకు గురికారాదు.

మరి కొందరు సహకార వాద్యముల వారిని ఉద్దేశించి, చెణుకులు విసరడం, వారి వారి వ్యక్తిగత అలవాట్లను పరోక్షంగా తూలనాడడం వంటివి చేస్తూ ఉంటారు. ఈ విధంగా తరచుగుతుంటూ పోతే సామాజికుల నాకర్షించడానికి, వారిని నవ్వించడానికి

కొందరు కథకులు చేసే అతి వికృతపు పనులు సంస్కారమున్న ఏ ఒక్కరూ హర్షించలేనివి.

నవరసాలలోనూ అతి ముఖ్యమైనది హాస్యం. ఇది ఆరేళ్ల బాలుని నుండి అరవయ్యేళ్ల వృద్ధుల వరకూ సమానమైన రసానందాన్ని పంచుతుంది. అట్టి ఈ రసపోషణ ఒక రకంగా అసిధారావ్రతం, అనన్య సామాన్యం. ఏ మాత్రం ప్రమత్తతతో వ్యవహరించినా ఈ సందర్భంలో కథకుడు అధః పాతాళానికి దిగజారడమన్నది నిత్య సత్యం.

సంగీత, సాహిత్య, నృత్య నాటకాది కళలలో వివిధ రకాల రసోత్పత్తి ప్రభావం ప్రేక్షకుని మీద అధికంగా పడినప్పుడే అతని హృదయం ఉద్విగ్నమౌతుంది. అయితే ఆయారసాలు ఎంత వరకు ప్రేక్షకుని కదపగలవు అనే విషయం ప్రేక్షకుని మనస్తత్వం, వాతావరణం, సన్నివేశం మొదలైన వాటిపై ఆధారపడి ఉంటుందని చెప్పడం సమంజసం. ఎంత ఉత్తమంగా ప్రదర్శించినా ప్రతీ ప్రక్రియకూ, ప్రతి సమయంలోనూ రాణింపు రాకపోవచ్చు. దానికికారణం దానిని ఆస్వాదించే సామాజికుని సంస్కారమై ఉంటుంది. అంత మాత్రాన కళాకారుడు ఆ రకమైన సామాజికులను ఆకర్షించడానికి వెర్రి మొర్రి వేషాలు వేసి తన ఉనికిని భంగపరచుకోనవసరం లేదు.

నిజానికి నవరసాలలోనూ ఏది ప్రదర్శించడం కష్టతరం అన్న ప్రశ్న ఉదయించినపుడు దేనికదే ఒక్కొక్క ప్రత్యేకతను కలిగి ఉన్నది. కను క కళాకారుడు తన నటన ద్వారా, అభినయం ద్వారా కేవలం ముఖకవళికలు, వాక్చాతుర్యం మీదనే ఆధారపడి ప్రతి విషయాన్నీ విస్పష్ట పరచి ప్రభావితం చేయడం ప్రశంసనీయం. ఇటువంటి సన్నివేశంలో హావభావ చేష్టల సహకారంతో కూడా వ్యక్తి ఏ రసాన్ని చిలికించడం కష్టం అని ప్రశ్నిస్తే పరిశీలకుని దృష్టి కరుణ, శాంత రసాల మీదకే పోతుంది. తన కంట నీరొలికించి, ప్రేక్షకులలో ఆ రసానందాన్ని ప్రతిష్ఠించవచ్చు. ఒక్క కంటి చూపులోనే ఆ రసాన్ని సంపూర్ణంగా చిలకరించి ప్రేక్షకుణ్ణి ఆనంద-పరవశుణ్ణి చేయడం సులభమే. ఇదే విధంగా మిగిలిన రసముల పోషణ కూడా సాధ్యం కావచ్చుకాని, హాస్య రసం మాత్రం కళాకారుడు ఎంత నిశ్చలంగా ఉంటే అంత చక్కగా పరిపోషింపబడుతుంది. ప్రముఖ హాస్యనటులు "చార్లీ చాప్లిన్" వంటి వారు మహానటులుగా ఆ బాలగోపాలాన్నీ అలరిస్తూ రసహృదయాలలో శాశ్వత స్థానాన్ని సంపాదించుకోగలగడానికి వారి అవగాహనా శక్తి కారణమన్నది ఎవరూ కాదనలేని నిజం.

కళ అన్నది తమాషా చేసి చూపించడం కాదు. జీవిత మంతా వెచ్చించి, మనస్సును సంపూర్ణంగా లగ్నం చేయనిదే కళలో పరిణతిరాదు. నేటి ప్రజాస్వామ్య యుగంలో ప్రచారం, సంఘంలో పరపతి కొంత మంది కళాకారులను సృష్టిస్తున్నది. నిజమైన కళాకారులు ఎక్కడో మారుమూల తమ తమ కళా సంపత్తిని మననం చేసుకుంటూ మరుగున పడిపోతున్నారు. అట్టివారు తిరిగి సమాజ పునరుద్ధరణకు పూనుకొని, హరికథకు సరియైన నిర్వచనం చెప్పినపుడు హరికథ ఎల్లప్పుడూ సజీవమై ప్రబల ప్రచార సాధనమే కాగలదు.

కళ యొక్క ప్రయోజనం సకల జీవనాన్ని, సర్వ చేతనను ఆనంద సాగరమందు ఓలలాడించి విజ్ఞాన - వీధులలో విహరింప జేయటమే. ఒక రకంగా ఆనందము, ప్రేమ, అనురాగము, సత్యము, ధర్మము మున్నగునవన్నీ పరమాత్మకు పర్యాయ పదములే. ఆత్మ చైతన్యస్థితి ఈ ఆనందంలో అనుసంధింపబడి ఏకత్వాన్ని ప్రతిష్ఠించడమే జీవిత పరమార్థం. అప్పుడే జీవితము, కళలు ఒక దానితో ఒకటి లయించి, తాదాత్మ్యమును పొంది ప్రగతి పథంలో పయనించగలుగుతాయి.

ఏ కళా సాధకుడు తానారాధించే కళను సాధనంగా చేపట్టి, పరిపూర్ణ విశ్వాసంతో తన అమూల్యమైన జీవితాన్ని అంకితం చేసి సామాజిక ప్రయోజనాన్ని, జాతీయ సమైక్యాన్ని సాధించగలుగుతాడో అతడే నిజమైన కళాకారుడు, జాతి సక్రమమైన మనుగడ ఆవేశముల నడుమలో పెట్టగల సాత్త్విక, తాత్త్విక చింతనలపై ఆధారపడి ఉంటుంది. మానవుని అంతర్యము నిత్యనూతనత్వాన్ని, ప్రగతిని కాంక్షిస్తూ ఉంటుంది. కనుక వారాశించే ప్రగతి, నూతనత్వములను క్రమబద్ధంగా, వికాసవంతంగా, సౌందర్యవంతంగా మలచి, కళాకారుడు సామాజికుల కందించిన నాడు కళ అందునా హరికథ నిజమైన జాతీయ ప్రయోజనాన్ని సాధించి తీరుతుంది. ఇక్కడ గమనించ దగిన విషయం. ఒకటున్నది. కథకునకు కళాసాధనవల్ల లభ్యమైన లాలిత్యం జాతి సంస్కృతిని లాలించి ఉన్నతంగా తీర్చిదిద్దగలగాలి కాని దిగజార్చరాదు. కనుక హరికథకుడు అనుక్షణమూ తన ఔన్నత్యాన్ని చాటుకుంటూ. వ్యక్తిత్వాన్ని నిలుపుకుంటూ. తాను చేపట్టిన కళనాధారంగా చేసికొని మానవ ప్రగతిని సాధించాలి తప్ప 'కళ' అనే శబ్దాన్ని కళంకితమొనర్చరాదు.

హరికథా ప్రక్రియ - భక్తి ప్రబోధము

అద్భుతసంకీర్తన, సంగీతమై, ఆయుధమైన మానవ భావనా బోధకుడు పవిత్రమైనది. నాటి నుండి [illegible] మహత్తర వ్యక్తిత్వ సంపద అనాదిగా సిద్ధమై కాలానుగుణ్యంగా [illegible] మానవుని వ్యక్తిత్వవర్ధన, సంపన్నమైన సృష్టి ఉపయోజనితము, నిరాధారమూ కానే కాదు.

సృష్టి పరిణామ క్రమ విశేయగు మానవత్వము పశుత్వ, మానవత్వ, మానవాతీతత్వములను కూడు లక్షణాలచేత కూడుకొనియున్నదని విజ్ఞ వాక్యం. తన పశుత్వ ప్రవృత్తి నుండి మానవుని సంపూర్ణ మానవునిగా చేసే కార్యక్రమములో మేధావులెందరో ఎడతెగని అంతులేని శ్రమకు గురి అవుతూనే ఉన్నారు. మానవుడు మానవునిగా నైనా ప్రకాశించగలిగిన స్థితికి వచ్చిననాడు ఆ మానవుడు తనంత తానుగానే మానవాతీతునిగా రూపొందడానికి మన ఆర్ష సంప్రదాయపు మహత్తరమైన ఆశయం సంపూర్ణంగా సహకరిస్తూనే ఉంది. నిజానికి మానవుని సభ్యమానవునిగా మార్చవచ్చు. శిష్టమానవునిగా మార్చవచ్చు. ఉత్తమ మానవునిగా కూడా మార్చవచ్చు కాని మానవాతీతునిగా మార్చడం మాత్రం అంత తేలికగా సాధ్యమయ్యే పని కాదు.

ఈ ప్రక్రియలో మన మహర్షులెంతగానో శ్రమించి, తాత్త్విక చింతనను సర్వాంగ సుందరంగా చిత్రించగలిగారు. ఒక రకంగా మానవుని సాధువునిగా మార్చే ప్రబల సాధనాలలో సంస్కృతిపోషకములైన కళలు ప్రముఖ స్థానాన్ని వహిస్తాయని చెప్పడంలో సందేహమక్కరలేదు. సర్వాంగ సుందరమైన ఈ కళల ద్వారా అనేకమైన అద్భుత సృష్టి క్రియలు జరిగి మానవునిలో మనమూహించని మార్పు తీసుకొని వచ్చిన సంఘటనలెన్నో గతంలో మనకు కలవు.

సంగీత సాహిత్యాలు, నృత్య శిల్పాలు మున్నగునవన్నీ మానవుని అమర్త్యునిగా, జిజ్ఞాసువుగా, శక్తిమంతునిగా చేయగలిగే ప్రబల సాధనాలు. సర్వశక్తి, సమన్వితమై, సర్వవిషయ విలక్షితమై, విశ్వవిఖ్యాతమైన విషయసేకరణలో విరాజమానమై హైందవ సంస్కృతిని ప్రపంచం నలుమూలలా చాటరాగల శక్తియుక్తులు లలిత కళలకు మాత్రమే ఉన్నవి. మానవ నైజాన్ని పరిపూర్ణమైన స్థితిలోనికి తీసుకొని రాగల అవకాశం కళలకున్నంతగా మరిదేనికీ లేదని చెప్పడం అతిశయం కాదు.

మానవ హృదయాన్ని స్నిగ్ధ పరచి, బుద్ధిని సునిశితం చేసి, మానవ జీవితంలో

తనదైన సంస్కృతిని నిలుపెంప జాలిన లలితకళలలో శాస్త్రోక్తములుగా చెప్పబడే సంగీత సాహిత్యాలు, నృత్యాభినయాలు, శిల్ప చాతుర్యము సమపాళ్ళ రంగరంచబడిన వినూత్న ప్రక్రియ హరికథ. పరమోత్కృష్టమైన ఈ ప్రక్రియ ద్వారా మానవునిలో ఏ రకమైన పరివర్తననైనా అతినేర్పుగా, తీసుకొనిరాగలదని చెప్పడం సాహసం కాదు.

సంగీతం సమ్మోహన కరమైన కళ. అలౌలికమైన ఆనందాన్ని కలిగించగల దివ్యశక్తి సమన్వితమైనది. మాటల్లో చెప్పలేనంత మహత్తరమైనది. మానవుని మనసుపైన సంగీతానికి గల ప్రభావాన్ని గూర్చి సందేహానికి తావేలేదు. తీయని సంగీతం వల్ల చలించని మానవుడు సంఘానికి అతి ప్రమాదకరమైనవాడు. కుట్రదారుడు. ఇటువంటి సంగీతాన్ని ఆలంబనగా చేసికొని ఈ హరికథా ప్రక్రియ ముఖ్యంగా కొనసాగుతుంది. అట్టి సంగీతానికి కూడా సాధ్యంకాని పరమమూఢులైన వారిని సాహిత్యం బుజ్జగిస్తూ లాలించి విషయాన్ని ప్రకటిస్తుంది. అప్పుడు కూడా అతని హృదయాన్ని రంజింప చేయలేని వాడు నాట్యవిన్యాసాలతోనో, నటనా చమత్కృతితోనో లేక సులభశైలిలో చెప్పే ఉపకథ అరూపంలోనో భక్తిని రంగరించి శ్రోత యొక్క మనః కుహరంలోనికి తాను చెప్పదలచుకున్న విషయాన్ని అతిసుకుమారంగా చొప్పించడానికి ప్రయత్నించి సఫలీకృతమౌతుంది ఈ ప్రక్రియ.

"సమస్త కళలందును ఒకే విధమగు ప్రయోజనము, తత్త్వము ఇమిడియున్నదని కొందరభిప్రాయపడుచున్నారు. కాని కొంత కళారహస్య విచారణ జరిపినచో అందుకొన్ని శారీరక సంబంధములు, కొన్ని మానసిక సంబంధములు, కొన్ని ప్రాపంచిక సంబంధములు కలిగి యుండుననిగా కానిపించును"1

పైన పేర్కొనబడిన అభిప్రాయంతో మనమూ ఏకీభవించినచో కళలన్నీ కలిసి యిచ్చే ప్రయోజనమును మించిన ప్రయోజనము ఈ హరికథా ప్రక్రియ సాధించగలదు. మానవుని యొక్క నైతిక విలువల నుండి అతనిని సంస్కరించడానికి ప్రయత్నం ప్రారంభించి, అతనిలో భక్తితత్వాన్ని పెంపొందించి, భగవంతునివైపు దృష్టి మళ్లించి, అతని జన్మకు సార్థకతను కలిగిస్తుంది ఈ ప్రక్రియ.

హరికథలో సంగీతం, సాహిత్యం, మున్నగు కళలు ఏ విధంగా అంతర్లీనమై ముడివడియున్నవో అంతగానూ భక్తితత్త్వం కూడా పొందుపరచబడి ఉంది. "హరికథ"

---

1. సంపాదకీయం - నాట్య కళ - 1960 జూన్ - పుట : 4

తను ఏకమే ఇది భగవత్సంబంధిత గాథను మాటను స్పష్టపరుస్తున్నది. భక్తియన్నది విడిచి విడిచి ఉండుటకు అవకాశం లేదు ప్రస్తుతకాలంలో చారిత్రక గాథలు, సాంఘికేతివృత్తాలు కూడా హరికథగా పిలవడుతున్నప్పటికీ పూలలో దారంవలె ఈ భక్తి ప్రస్తావన ఆ కథలలో కూడా అంతర్లీనంగా ఉండేతీరాలి. అప్పుడే హరికథ అను పదం సార్థకత చెందుతుంది.

సంగీత సాహిత్యాలతోపాటు హరికథకునకు భక్తిభావ నిష్ఠవిధిగా ఉండనగును. భక్తి, రహిత సంగీతము, భక్తి రహిత సాహిత్యమునందలి అలంకారాన్నీ కథకు శవాలంకారాలే. సంగీత సాహిత్య సమ్మేళనాత్మకమైన కథ కళేబరం మాత్రమే. "భక్తి ప్రాణ చైతన్యం, మీరా, తులసీదాస్, వంటి పవిత్రమూర్తులు ఈ విషయాన్ని స్పష్టపరిచారు. భక్తి ముక్తికి మార్గాన్ని ఏ విధంగా సుగమం చేస్తుందో వారు తెల్పారు. ఆ మార్గంలోనే వారు పయనించి మనకు మార్గనిర్దేశకులైనారు. సంగీతం వలెనే భక్తికి కూడా వశీకరణ శక్తి ఉన్నదని వారు తమ జీవితాల ద్వారా నిరూపించారు"

శ్లో॥ గాయంశ్చరిత్రాణి రథాంగ పాణే
నృత్యన్నిర స్థాలిం కర్మబంధః
విరంకుశ స్సర్వ సమోవిరాగీ
కైవల్య మభ్యేతి ముకుంద భక్తః

అను నారద స్మృతి ప్రకారం సర్వ వస్తువుల యందువాసుదేవ భావనచే మనోవాక్కాయ కర్మలచే దేవుని భజించుచు సర్వజనులకు దైవ భక్తిని బోధింపదగు మోక్షసాధనము సంగీతముకన్నా వేరులేదు రూఢిగా తెలిసిన పురందర విఠలాది వాగ్గేయకారులిక్కలియుగమున గీత ప్రబంధములు విరచించి ఆడుచు పాడుచు పరుల తరింప చేసి తాము తరించిరి." 1 అని హరికథయను తన వ్యాసంలో శ్రీ నారాయణదాసుగారు తెలిపిన విషయము కూడా మోక్షానికి మార్గం భక్తి మాత్రమే అనునది స్పష్టపరుస్తున్నది.

నాటికాలంలో భగవద్భక్తుడు మాత్రమే హరిదాసుగా పిలువబడేవాడు. అట్టివారు భక్తితత్త్వాన్ని ప్రజలకు ప్రబోధించి, ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనను ప్రేరేపించి,

---

1. 1911 సంవత్సరం - ఆంధ్రపత్రిక - 'హరికథ' శ్రీ ఆదిభట్ల నారాయణదాసు, ఏప్రియల్ నెల - పుట : 77

వారిని కూడా భా... ...గా మార్చేవారు. ఈ విషయాన్నే శ్రీ నారాయణ దాసుగారు కూడా ఆ వ్యాసంలోనే పేర్కొంటూ -

"శ్లోతస్య గీతస్య మహాత్మ్యం-కేప్రశంసితు మీశతే
ధర్మార్థ కామమోక్షాణామిదమేవైక సాధనమ్"

అను శాస్త్రముల బట్టి కవి సత్తముడగు వాల్మీకి మహర్షి శ్రీ మద్రామాయణము గీత ప్రబంధ మొనరించి, కుశలవులచే జగదాహ్లాదకరంబుగా త్రేతాయుగంబున పాడించెను. భరతముని ప్రముఖులు ఆదికాలమున "శివస్తుతే ప్రయోజ్యాని! మోక్షేయ విదధేవిధి" అని బ్రహ్మరచితములగు మంద్రకాది గీతములను శివసన్నిధిం బాడిరి. కలియుగము నందు ప్రాచీనులలో సుప్రసిద్ధులగు వాగ్గేయకారులు జయదేవుడు గీతగోవిందమును, నారాయణతీర్థులు శ్రీ కృష్ణలీలాతరంగములను, దీక్షితులు కృతులను విరచించిరి. ఆంధ్ర భాషయందు కూడా క్షేత్రయుడు, రామదాసు, త్యాగరాజు,సుబ్రహ్మణ్యకవి, గోగులపాటి కూర్మన్న మొదలగు మహానుభావులు భవతారకముగా గీత బంధములుగావించి ప్రఖ్యాతి వడసిరి. కొద్దికాలము నుండి మహారాష్ట్రము మొదలగు పెక్కుదేశములలో సంగీత సాహిత్య విశారదులు కొందరు జీవనార్థమై కథకవృత్తి నవలంభించి హరిభక్త వేషంబులు ధరించి, దైవభక్తిని ధర్మాధర్మములను జనులకు బోధించుచు పౌరాణికులు, కథకులు, భాగవతులు, దాసులు మొదలగు సంజ్ఞలంబరగుచున్నారు" అని వారు స్పష్టపరిచిరి.

ఆనాటి వాల్మీకి మొదలు ఈనాటి హరికథకుని వరకు వారిలోని లక్ష్యం మాత్రం ప్రజల్లో భక్తిని ప్రబోధించి, వారిని ఆధ్యాత్మిక పథానువర్తనులుగా మార్చి భగవంతుని దిశగా ప్రయాణింపజేసి, మోక్షమార్గాన్ని చూపించడమే యన్నది రూఢిగా తెలుస్తున్నది. కనుక హరికథలో భక్తికి గల స్థానం అతిప్రధానమైనది.

శ్రీ నారాయణ దాసుగారి కాలంలో హరికథకులకు ఇతివృత్తాలుగా కేవలం పురాణ గాథలను మాత్రమే ఎన్నుకొనేడివారు. భగవత్సంబంధిత గాథలను వినిపంచడం ద్వారా ప్రేక్షకుల్లో భక్తిని ప్రబోధించడమేగాక, చెప్పడం ద్వారా తాము, వినడం ద్వారా ప్రేక్షకులు మోక్షప్రాప్తికి అర్హులు కాగలరన్న నమ్మకంతో వారట్లు చేసేవారు. నాటి ప్రజల్లో గల వేదాంత సంస్కారము, ఆధ్యాత్మిక నిష్ఠ అట్టివి కనుక నాటికథకులు వారి కృషిలో విజయం సాధించగలిగేవారు.

ఇట్టి పురాణ కథలన్నింటి యందును ప్రసక్తాను ప్రసక్తంగా వర్ణ ధర్మములు,

ఆశ్రమ ధర్మములు, రాజధర్మములు, మోక్షధర్మములు, పతివ్రతా ధర్మములు, సీతాదులు మున్నగునవెన్నో తమ కథల ద్వారా ప్రజలకు బోధించేవారు. వీటితోబాటు దైవస్వరూప నిరూపణము, కూడా వారు చేసేవారు. కొన్ని విష్ణుపారమ్యమును, మరికొన్ని శివతత్త్వమును నిరూపించేవిగా ఉండేవి. ఇంకా కొన్ని శక్తిస్వరూప సంబంధిత గాథలు కూడా హరికథల ద్వారా వ్యాప్తిలోనికి వచ్చినవి. ఇవేకాకుండా ఈ కథల ద్వారా ప్రజల యొక్క నైతిక బాధ్యతలు కూడా నాటి కథకులు కథలోనే మిళితం చేసి బోధించేవారు. దానధర్మములు వ్రతకల్పములు, శుభాశుభములు, ప్రాయశ్చిత్తములు, స్వర్గనరకాది ప్రస్తావనలు యుగధర్మములు-ఇవన్నీ నాటి కథల్లో ఏదో ఒక సందర్భంలో ప్రస్తావించబడుతూ ఉండేవి.

ఆనాటి ప్రజలు తమ తీరిక సమయములందు ఈ పురాణములను హరికథలుగా విని, అందలి విశేషమును గ్రహించెడివారు. ఆస్తికతాబుద్ధి కలిగిన యావద్భారతీయులు వీని శ్రద్ధగా ఆలకించడమేగాకపుణ్యాపాపములను వింగడించుకొని, స్వధర్మానుసారంగా సంచరిస్తూండేవారు. వారికభీష్టములైన దేవతలను వారు భక్తితో ఆరాధించెడివారు. ఒక రకంగా ప్రజల్లో భావచైతన్యం, భక్త్యావేశం కలగడానికి ఆనాటి హరికథలే కారణం కాగా, ప్రజలు నైతికాభివృద్ధిని, ధార్మికదృష్టిని, పెంపొందించుకొని, ఉత్తమోత్తమ గుణములను అలవర్చుకొనెడివారని చెప్పవచ్చును.

"నారద నారాయణ నందాసాదుల మతానుసారం హరికథావస్తువు-పురాణప్రశస్తమగు భక్తిభావ గర్భితమైన ఇతివృత్తముగా నుండవలెననుట నిర్వివాదాంశము." మోక్షసాధన సామగ్ర్యాం భక్తిరేవగరీయసి" అను ఆర్షసూక్తిననుసరించి భక్తి నవరసములయందు చేరకున్నమా పారలౌకిక దృష్టిని ప్రసాదించగల శక్తి దానియందిమిడి యుండుటచే భక్తి ఎరిహిత్యమైన కథలు జీవరహితములని వానిని పెద్దలు గర్హించారు. అందువలన హరికథా వస్తువు భక్తి రసప్రధానమై పండిత పామర రంజకము కావలెననుట బహుజనాంగీకారము."[1]

హరికథ భక్తి ప్రధానమై, భక్తి ప్రబోధాత్మకమై ఉండి తీరవలెననుట అందరూ ఆమోదించిన విషయం. ఈ భక్తి ప్రాధాన్యత పురాణ కథల్లో సానంతట అదే అంతర్లీనంగా ఉంటుంది కనుక భక్తిని గూర్చి గాని, భక్తి ప్రాధాన్యాన్ని గూర్చిగాని

---

1 [illegible] - "హరికథా వస్తువు - భిన్నరీతుల ప్రయోగము" - [illegible] - హరికథా మహోత్సవ ప్రత్యేక సంచిక - పుట : 54

కథకుడు ప్రత్యేకంగా సమయం తీసికొని చెప్పవలసిన అవసరంలేదు. అలాగే భగవద్భక్తుల చరిత్రలను ఇతివృత్తాలుగా తీసికొని చెప్పునపుడు కూడా వారందరూ భక్తినే భగవత్సందర్శన మార్గంగా ఎన్నుకొని దైవాన్ని దర్శించారు కనుక మోక్షాన్ని పొందడానికి భక్తి మినహా మరో మార్గం లేదన్న విషయం వారి జీవిత చరిత్రలే నిరూపిస్తాయి. కనుక ఇక్కడ కూడా హరికథకుడు లనంతట తాను. భక్తి యొక్క ప్రాధాన్యమును ప్రతిపాదించనవసరం లేదు. కాని చారిత్రక గాథలుగాని, సాంఘికమైన ఇతివృత్తాలుగాని కథలుగా చెప్పవలసి వచ్చినపుడు కథకుడు భక్తిని ఏ విధంగా ప్రతిపాదిస్తాడన్న విషయం ఆలోచించవలసినదే.

హరికథలో దేశభక్తి :– ప్రాక్తన జన్మ సుకృతం ఉన్న ఏ వ్యక్తికైనా పరమాత్మ తత్త్వాన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాస తీవ్రంగా పెరుగుతుంది. అసలు ఈ సృష్టి ఏమిటి? ఎక్కడ నుండి పుట్టింది? ఎక్కడనురలయమై పోతుంది? మానవుడు పుట్టకముందు ఎక్కడున్నాడు? మరణించిన పిదప ఎక్కడికి పోతున్నాడు? కనీసపు జ్ఞానం కలిగిన ఏ వ్యక్తికైనా ఏదో ఒక సందర్భంలో ఈ పైన పేర్కొనబడిన ప్రశ్నలు ఉదయించడం అతి సహజం.

హరికథ అనేక ధర్మసందేహాలను తీర్చగలగాలి. అందుకు కథకుడు మిక్కిలిగా శ్రమించాలి. తాను చెప్పబోయే కథలో ఏ కోణం నుండి ఏ రకమైన ప్రశ్న ఉదయించినా వానిని అప్పటికప్పుడు తీర్చగలిగే విషయ పరిజ్ఞానం అతనికి కావాలి. "కథకుడు యోగి. వాని యోగి జీవనము లోకమునకు యోగము" 1 అని చెప్పిన శ్రీ జమ్మలమడక మాధవరాయశర్మగారి మాటలు కథకుడు సార్థకతను పరించాలి. హరికథకుని అర్హత అనన్యసామాన్యం. అతడు బహువిధ ప్రజ్ఞాప్రాభవ సంపన్నుడై ఉండాలి. అంగాంగి రసభావ భంగిమలు వెరిగి ఔచితీ నిర్వహణాదర్శంగా అన్ని పాత్రలూ తానే అయి హరికథమురసవత్తరంగా పోషించాలి. అతడు అవధానివలె అనేక రీతుల ప్రవర్తించి, తాను తరించి ఇతరులను తరింపచేయాలి.

కేవలం పురాణ గాథలే కాకుండా చారిత్రక గాథలైన శివాజీ చరిత్ర, అల్లూరి సీతారామరాజు, గాంధీ మహాత్ముడు మున్నగు గాథలను హరికథలుగా చెప్పునపుడు భగవద్భక్తితో పాటు దేశభక్తిని హరికథకుడు ప్రతిపాదించగలిగిన వాడే ఆ కథలకు సరైన న్యాయం చేకూర్చినవాడౌతాడు.

---

1. జమ్మలమడక మాధవరాయశర్మ – వ్యాఖ్యాతి – 1965 ఫిబ్రవరి – పుట : 25

కథాకథన క్రమంలో తమకథలోని నాయకులయొక్క ధీరోదాత్తతను వారిలో నిండియున్న దేశభక్తిని ముందుగా శ్రోతలకు మాటలద్వారా స్పష్టపరచాలి. అతని స్థిరసంకల్పాన్ని ప్రజల చేత గౌరవింపచేసి జోనిపించుకోవాలి. అతని లక్ష్యసాధనాసక్తిని వేనోళ్ల కొనియాడాలి. "duty is god" మనం చేసే ప్రతిపనిలోనూ భగవంతుని సందర్శించగలమనే నిజాన్ని ప్రేక్షకులకు ప్రబోధించాలి. అప్పుడే మానవప్రయత్నానికి దైవశక్తి తోడుగా నిలిచి, లక్ష్యసాధనకు దోహదం చేస్తుందని నిరూపించాలి.

లక్ష్యాన్ని గౌరవించే ప్రతివ్యక్తీ పరోక్షంగా ఏదో ఒక శక్తిని అనగా పురుషశక్తినో, దైవశక్తినో నమ్ముకొనే ముందుకు సాగిపోతాడు. ఆ శక్తి భగవత్స్వరూపమే. నిశ్చలమైన మనసుతో లక్ష్యసాధనవైపు పరుగులు తీసే ఏ వ్యక్తీ తన శక్తిని శంకించడు. ప్రతి వ్యక్తికీ తనపై తనకు విశ్వాసం చాలా అవసరం. తరువాత తన లక్ష్యం ఏమిటో అతనికి స్పష్టంగా తెలియాలి. దేనిని సాధించాలన్నా లక్ష్యం చాలా అవసరం. దానివైపు తనను నడిపించేదే శక్తి. అది దైవశక్తి కావచ్చు. దేశభక్తి కావచ్చు. మరింకేదైనా కావచ్చు. ఈ విధంగా హరికథకుడు సామాజికుల మనసులలోనికి ఆధ్యాత్మిక విషయాసక్తితో బాటు దేశభక్తినీ, సామాజిక శక్తినీ ప్రచారం చేస్తూ కథను ముందుకు నడపగలిగిన నాడు హరికథ సామాజిక ప్రయోజనాన్ని మాత్రమే కాదు జాతీయ సమైక్యాన్ని కూడ సాధిస్తుందని చెప్పవచ్చును.

నిజానికి మనకు మన వేద శాస్త్రాలే అమూల్యాభరణాలు. మనకున్న బంగారం, రత్నాలు, మనదేశం యొక్క ఘనతను చాటలేవు. నిజమైన ధర్మాచరణమే మన సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడి దేశపురోగతికి దోహదం చేస్తుంది. మనలో కామక్రోధాది అరిషడ్వర్గాలను జయించిన నాడు దేశంలోని ప్రతి ఒక్కరూ మనకు ఆత్మీయులుగా అత్యంత ఆప్తులుగా కనిపిస్తారు. సత్యం-శాంతి-ధర్మం ప్రేమ అని చెప్పబడే నాలుగు స్తంభాలనాధారంగా మన సమాజ సౌధాన్ని పటిష్టంచేసుకొంటే ఒక్క జాతీయసమైక్యమే కాదు అంతర్జాతీయ సౌభ్రాతృత్వాన్ని కూడా సాధించగలుగులాం.

ప్రతి వ్యక్తికీ భగవద్భక్తి ఎంత ముఖ్యమైనదో దేశభక్తి కూడా అంతే ప్రధానమైనదను సత్యం హరికథకుడు తన కథ ద్వారా ప్రజల్లో ప్రచారం చేయాలి. దేశకాల పరిస్థితులనుబట్టి నాటికాలంలో కేవలం భగవచ్చింతనలోనే కాలం గడిపే ప్రజలు సుఖసంతోషాలతో జీవనాన్ని కొనసాగించేవారు. కాని ఈ నాటి పరిస్థితులు వేరు. ఒక ప్రక్క అస్తవ్యస్తంగా ఉన్న దేశీయ పరిస్థితులు, మరొక వైపున ఊహించలేనంతగా

దిగజారిపోతున్న ఆర్థికపరిస్థితులు, వేరొకవంక అతిభయంకరమైన సాంఘిక దురాచారాలు కుళ్ళురాజకీయాలు, నానాటికీ అడుగంటిపోతున్న నైతిక విలువలు-ఇలాంటివెన్నో ఈనాటి మానవుని మండించివేస్తున్న భయంకర సమస్యలు. వ్యక్తి ఇన్ని సమస్యల మధ్య జీవనాన్ని సాగిస్తూ చేతులు ముడుచుకొని భగవత్సంకీర్తన చేసినంత మాత్రాన సమస్యలు పరిష్కరింపబడతాయని అతడు విశ్వసించడు, ఎవరైనా చెప్పినా నమ్మే స్థితిలోనూ ఉండడు. కనుక ఈ కాలంలో మానవునికి ప్రబోధించవలసినది కేవలం కర్తవ్యోపదేశమే కాని భగవద్భక్తి మాత్రమే కాదు. కనుకనే నారాయణదాసుగారి కాలంలోని హరికథలకూ ఈనాటి సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని చెప్పే హరికథలకు వ్యత్యాసం అతి విస్తృతమైనది.

"శ్రీ దాసుగారు తమ హరికథోపదేశము మూలమున సకల హృదయక్షేత్రములందును భక్తిబీజములను నాటిరి. అయ్యవి క్రమముగా లతాప్రతానములై పుష్పించి, ఫలించి, తమనువాసనలను నలుగడల వ్యాపింపచేసినవి."1 అని నాటి శ్రీ దాసుగారి హరికథలోని భక్తి ప్రబోధ ప్రాధాన్యమును గూర్చి శ్రీ నీలకంఠశాస్త్రిగారు పేర్కొని యున్నారు. ఆదే వ్యాసంలో వారు శ్రీ దాసుగారి కథలో భక్తిని ప్రబోధించిన విషయాన్ని వివరిస్తూ-

"హరిభక్తి యనెడి నావయే సంసార సముద్రమును తరింపజేయును. కర్మయనునది ఆజ్యము వంటిది. అట్టి ఆజ్యము సంసారమను అగ్నిని పెంపొందింపజేయునుగాని చల్లార్పదు. మట్టికంటె కుండవేరుకానట్లు ఈ ప్రపంచము హరికంట వేరు కాదు. అనగా కుండ మట్టి రూపమే అయినట్లు జగత్తు శ్రీ హరిరూపమే అని భావము. దీనినే శాస్త్రీయముగా చెప్పినచో ఘటమునకు మృత్తు ఉపాదానకారణమైనట్లు జగమునకు శ్రీ హరి ఉపాదాన కారణమగుచున్నాడు". 2 అని తెల్పియున్నారు. ఈ రకమైన భక్తి ప్రబోధమునాటి కాలంలో హరికథల ద్వారా చేయగలిగినారంటే నాటి సామాజిక పరిస్థితులు వేరు. ఆనాటి సమాజంలో ఒడిదుడుకులు లేవు. మానసికమైన ఆందోళనలు లేవు. ఏ క్షణంలో ఏమి జరుగుతుందో అనే భయభ్రాంతులు లేవు. కనుకనే గంటల తరబడి ఆనాడు ఈ రకమైన హరిభక్తిని శ్రీ నారాయణదాసాదులు ప్రబోధించగలిగారు. వారి బోధనలకు ప్రజలు పరవశించి, ధర్మమార్గంలో పయనించి. జీవితాలను సఫలీకృతం చేసికున్నారనడంలో ఆశ్చర్యం లేదు.

---

1. "ఆదిభట్ల నారాయణదాస హృదయము" - శ్రీ ఎరుగంటి నీలకంఠశాస్త్రి - నారాయణదాస శతజయంత్యుత్సవ సంచిక - పుట: 124 8. ఇబిడ్ పుట : 107

2. "ఇబిడ్" - పుట 107

సాధారణంగా కథకుడు హరికథకు ఇతివృత్తాన్ని ఎన్నుకొనే సమయంలోనే నేటి సామాజిక పరిస్థితులను దృష్టియందుంచుకొని, ప్రజలకు అతిసున్నితమైన నిత్య జీవితంలో వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అవగాహన చేసికొని పురాణ గాథలనుండి కొన్ని సంఘటనలను, సన్నివేశాలను తీసికొని, ప్రస్తుత ఇతివృత్తానికి దానిని జోడించి పరిష్కార మార్గాన్ని సూచిస్తూనే తన కథను కొనసాగించాలి.

రాజ్యాల కొరకు పోరాటాలు కొనసాగుతూ దేశంలో అశాంతి, అనిశ్చింత, పేరుకుపోయిన తరుణంలో కథకుడు ఏ భారత గాథనుండో ఒక ఇతివృత్తాన్ని ఎన్నుకొని, కేవలం రాజ్యకాంక్షతో అన్నదమ్ముల మధ్య జరిగిన కురుక్షేత్రసంగ్రామాన్ని ప్రస్తావిస్తూ, పాండవుల విజయాన్నీ, కౌరవుల అపజయాన్నీ వాక్కానిస్తూ అందు పాండవుల విజయానికి కారణం ధర్మవర్తనమనియు, కౌరవుల ఓటమికి కారణం వారి వారి కుటిల రాజనీతి యని తెలియజేస్తూ, ప్రజల్లో తన కథ ద్వారా ధర్మప్రతిష్టచేయగలడు హరికథకుడు.

అలాగే, "మన స్వాతంత్ర్యోద్యమంలో శివాజీ చరిత్ర, ఝాన్సీలక్ష్మీబాయి మొదలగుభారతవీరుల, వీరనారీమణుల గాథలను కథాగాన రూపంలోచెప్పి, ప్రజాశక్తిని, జాతీయోద్యమం దెనకు మళ్ళించిన హరికథకులు ఆంధ్రదేశంలోఉన్నారు. వందేమాతరం వంటి జాతీయ నినాదాలతో తమ కథాకార్యక్రమాలతో శ్రోతలను ఉద్రూతలూగించిన వారున్నారు. ఈనాటి జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలనే హరికథారూపంలో ప్రజలపై జ్ఞానిక ప్రయోజనముల కొరకై చెప్పవచ్చును."[1] అని చెప్పిన శ్రీ పాతూరి ప్రసన్నంగారి మాటలు ఇక్కడ పేర్కొనదగినవి.

కొడాలి సాస్త్రుల్యాలు కే.శే. శ్రీ ముట్నూరి శర్మగారు వ్రాసిన శివాజీ చరిత్రలో దేవభక్తి ప్రబోధం అమితంగా కనిపిస్తుంది. ఏ జాతివాడైనా, ఏ కులానికి సంబంధించిన వ్యక్తయినా దేశ సౌభాగ్యం కోసం ఎటువంటి త్యాగానికైనా వెనుదీయరాదనే బాధ్యతాయుతమైన నినాదాలు యువశక్తిని ఉత్సూతలూగించే విధంగా అడుగడుగునా ఈ కథలో కనిపిస్తాయి. తుకారాం పాత్ర ద్వారా అనేకమైన ఆధ్యాత్మిక ధర్మాలు, భగవంతుని తత్త్వమూ, నిరూపించబడతాయి. కర్తవ్య నిర్వహణా తత్పరాత్వతం లాంటిదను విషయం అడుగడుగునా నిరూపింపబడుతుంది. ఈ రకమైన ఇతివృత్తం సెజానురంజకమై, దేశభక్తి ప్రబోధితమై కర్తవ్యనిర్వహణానురక్తిని కలిగిస్తుందని,

---

1 కథాగానము - జాతీయ ప్రయోజనములు - పాతూరి ప్రసన్నంగారు వ్యాసం - 1965 ఫిబ్రవరి - పుట : 21

తద్వారా దేశసమైక్యానికి కూడా [illegible] ప్రేరణ కలిగిస్తాయి.

నర్సాపురం వాస్తవ్యులు కపికేతన్ ఇచ్చిన శ్రీ [illegible]
దీక్షితదాసుగారు వ్రాసిన అల్లూరి సీతారామరాజు చరిత్ర ద్వారా కూడా
ఆనాడు బ్రిటిషువారి ఇనుప పాదాల క్రింద నలిగిపోయిన ప్రతిభారతీయునిలో
పౌరుషజ్వాలలు రేకెత్తించారని వారి కథాకథనం ద్వారా మనకు తెలుస్తుంది. భారతమాత
యొక్క బానిసత్వపు సంకెళ్లను తుంచడానికి ప్రతి భారతీయుని కర్తవ్యమూ ఇందు
బోధించబడింది. ఈ కథలో దేశభక్తి ప్రబోధము మాత్రమే గాక దేశమాతదాస్య
విముక్తికొరకు ప్రజలందరూ ఒకేబాటపై నడవాలనే వినాదముంది. సీతారామరాజు
త్యాగం ద్వారా ఉన్నతమైన త్యాగం ప్రజల్లో నాటుకొనేలా చెప్పబడింది. ఒకనాయకుని
కాపాడుకోవడానికి అతని అనుచరులు అవలంబించిన కఠోరదీక్ష ప్రతి భారతీయుని
హృదయాన్ని కలచివేసే కరుణ రసం ద్వారా పరిపోషింపబడింది. బ్రిటిష్ వారి తుపాకీ
గుండ్లకు బలైపోయే రామరాజా చివరిక్షణాల్లో చేసిన నినాదాలు వాటి! [illegible]
భారతీయుని గుండెల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడినట్లున్నాయి. భారతదేశం
బంగారు భూమియని, రత్నగర్భయంటి ఈ పవిత్ర దేశాన్ని కాపాడుకోవడానికి
తనవంటి సీతారామరాజులు వేలకు వేలు నేలకొరిగినా మరొకడు పుడుతూనే
ఉంటాడనీ, పలుకుతూ, అట్టి భారతమాత బంగారు భవిష్యత్తు కొరకు అంతిమ
శ్వాస విడిచే వరకూ పోరాటం సలుపగలిగిన తన జన్మ సార్థకత పొందినదని పలికిన
రాజా మాటలలో మాతృదేశ రక్షణ కొరకు ప్రతి భారతీయుని యొక్క కర్తవ్య
నిర్వహణ పొందుపర్చబడి దేశభక్తిని చాటిచెప్పుచున్నది.

స్వాతంత్ర్యోద్యమ సమయంలో బొట్ల వాస్తవ్యులు శ్రీ శ్రీ అద్దేపల్లి
లక్ష్మణశాస్త్రిగారు కృష్ణరాయబార ఘట్టాన్ని ఇతివృత్తంగా తీసికొని, క్రిప్సు రాయబారం
దానికి జతచేసి, ప్రజల్లో, రాజకీయ చైతన్యాన్ని కలిగించే వారని తెలియుచున్నది
అట్లే నేటి [illegible]భాస్కరరావుగారు పౌరాణికేతివృత్తాన్ని సంగ్రహించి, వీటిని
ప్రస్తుత రాజకీయాలతో కలిపి కథాప్రవచనం సాగిస్తూ ప్రజల్లో దేశరాజకీయాలపట్ల
ఒక అవగాహన గలిగిస్తున్నారని ప్రతీతి. ఒక్కొక్కప్పుడు వీరి ప్రవచనంలో అనేక
క్లిష్టమైన రాజకీయ సమస్యలకు చక్కని పరిష్కారాలను కూడా సూచించడం
జరుగుతుందని వీరి కథలు విన్న పెద్దలు అభిప్రాయపడ్తూ ఉంటారు. ఈ విధమైన,
కథలు కూడా ప్రజాచైతన్యాన్ని కలిగించి, ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు హక్కులను
ఏవిధంగా కాపాడుకోవాలో తెలియజెప్పి ప్రజల్లో ఒకరకమైన విజ్ఞానాన్ని కలిగించడానికి

ఆ హరికథలు దోహదం చేస్తున్నాయని చెప్పడంలో అతిశయం లేదు. ప్రస్తుత కాలానికి సరిపోయే ఇతివృత్తాలు గల హరికథల ద్వారా దేశభక్తిని, త్యాగనిరతిని స్వార్థరాహిత్యాన్ని ప్రజల్లో ప్రచారం చేయడానికి హరికథా ప్రక్రియ ఒక అత్యుత్తమ సాధనమని పేర్కొనవచ్చును.

హరికథలో వాద్యసహకారము

దివ్యలక్షణ సంపన్నులగు కళాతపస్వులెందరో విశ్వశ్రేయస్సు కొఱకు తమ తమ జీవితములను అంకితమొనర్చి, భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మిక నాగరకతా జ్యోతిని విశ్వవ్యాప్తి నొందించి, తామొనగిన నిర్మాణాత్మక సందేశం ద్వారా సత్య ధర్మ విధానములను మానవ జీవితంలో సుప్రతిష్ఠిత మొనర్చినారు. ఒక్కమాటలో సర్వజాత్యైక్యము ఒకే ఒక్క కళా సందేశం ద్వారా సుసంఘటిత మౌతుందను సత్యాన్ని వారు చాటారు. ఈ రకమైన కళాయజ్ఞ నిర్వహణా కౌశలము విశ్వశాంతిని కాంక్షించే కళాకారునికి అత్యంతావశ్యము.

కళాశీలి సంస్కర్త కావాలి. ఇతరులను సంస్కరించడానికే కాదు. ముందుగా తనను తాను సంస్కరించుకోవాలి. "స్వయం తీర్త్వాపరాంస్తారయేత్" అని చెప్పబడినట్లు తాను తరించి, ఇతరులను తరింప చేయాలి. అప్పుడే కళయన్నది దేశ వ్యాప్తమై, విశ్వమానవ ప్రేమ భావన ప్రద్యోతకమై, లోక కళ్యాణకారి కాగలదు తమ కళ ద్వారా ఆత్మ సంస్కర్తలగువారు మాత్రమే పరసంస్కర్తలు కాగలరనునది ఎవరూ కాదనలేని సత్యం. ఈ విధమైన ఆత్మ సంస్కారం వలన కళాకారులు అహంకార దూరులై, ప్రేమమూర్తులై బ్రహ్మానందోత్సాహ సదరాస సంపన్నులై హృద్వాణీ ప్రేరిత ఆధ్యాత్మిక బోధనం ద్వారా ఈ విశాల విశ్వానికి సమున్నతమైన సొగసును ప్రసాదించగలుగుతారు.

ఉత్తమమైన కళా సంసర్గము వలన సామాజికునకు సద్వృత్త, ఉత్తేజము, ఉత్సాహము, స్థిరత్వము, ధీశక్తి, ఆనందము, ఆత్మ విశ్వాసము, అద్వితీయ అఖండ బ్రహ్మానుభూతి కలుగుతుంది. సామాజికునకు ఈ రకమైన స్థితిగతులను కల్పించగలకళాకారుడు నిజంగానే చరితార్థుడు. లోకశాంతికతడు ఆటపట్టు. కళాకారులందరు ఇట్టి ఉన్నతోన్నతులు కావాలి. ఇట్టి ఆశయ సిద్ధికి కళాకారులందరూ ఏకమై ప్రయత్నించిన నాడు విశ్వమానవ సౌభ్రాతృత్వం దానంతటదే సాధింపబడుతుందని చెప్పడానికి సందేహమక్కరలేదు.

సంగీత సాహిత్యాది కళలు లలిత కళలుగా ఉత్తమోత్తమమైనవిగా ప్రాచ్యుల వలననేగాక పాశ్చాత్యుల వలన కూడా ప్రశంసింప బడినవి. ఇట్టివి కేవలం పూర్వ జన్మ సంస్కార వశము చేతనే అబ్బును. అట్టి సంస్కారాన్ని పొందిన సంస్కృతీపరులగు కళాకారులు, కళాతపస్వులు కళయొక్క ఆవశ్యకతను

పదార్థాన్ని సాధించడంలో అగ్రస్థానం కళాకారునిదే. ఈ విధంగా సాధించగలిగిన నాడే సిసలైన కళాకారుడౌతాడు.

సంగీత సాహిత్య నృత్యాది లలిత కళలలో సాంకేతిక పరిధిలను పరిశీలించి చూస్తే ఆయా కళాభిరుచిగాని సంస్కృతిగాని, ఏదీ తరచి చూసినా ఒకదాన్నొకటి మించిన గుణాలే కానవస్తాయి. ఏ విషయంలోనూ ఒకదాని కొకటి తీసిపోవు.

అయితే ప్రస్తుతంలో హరికథకునకు ముఖ్యంగా కావలసినది సంగీత, సాహిత్యాలలో అభినివేశం. ఈ రెంటికీ ధ్వనియే ప్రధానం. సాహిత్యంలేని సంగీతం గాని, సంగీతంలేని సాహిత్యంగాని ఉండజాలదు. ఒకవేళ ఉన్నప్పటికీ అది రాణించదు. సంగీత సాహిత్యాలు కలిసినచో అనేక భావములతో నవరసాలూ లొప్పునట్లుగా పాడి, సామాజికుని మాత్రమే కాదు, భగవంతుని కూడా వశపరచుకొన వచ్చును.

సంగీతం మానవునికి తరణోపాయం చూపిస్తుంది. చతుర్విధపురుషార్థాలూ సంగీతం వల్ల సాధింపబడడం అసత్యం కాదు. నాదాన్ని భక్తితో ఆరాధించి ఎందరో మహానుభావులు తరించారను విషయం జగద్విదితం.

సంగీతాన్ని గురించి తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ, శ్రీ బుజ్జా వెంకట సుబ్రహ్మణ్యంగారు,

"సంగీతం రెండు విధాలుగా వేర్కొనవచ్చు. ఒకటి సాహిత్యంతో కూడుకున్నది. రెండవది సాహిత్యానికి అతీతమైనది. ఈ రెంటిలో సాహిత్యంతో ప్రమేయంలేని సంగీతం ఉత్తమమైనదని నాభావన. సాహిత్య సహిత సంగీతం వల్ల కలిగే భావోద్రేకం అంతా సంగీతానిది కాదు. అట్టి ఉత్సాహం కేవలం సంగీతం వలన మాత్రమే కలుగ జేయ గలిగితే అట్టి సంగీతం ఉత్తమమైనదిగా పరిగణింపబడుతుంది. భాషతో కూడిన సంగీతం ఒక్కొక్కప్పుడు ప్రాంతీయతను ప్రోత్సహించే అవకాశం ఎంతైనా ఉంది. కాని భాషతో నిమిత్తంలేని సంగీతం ఏ ఒక్కరికీ సంబంధించింది కాదు"1

వీరి వివరణను పరిశీలించి చూడగా సాహిత్యంతో కూడి ఉన్న సంగీతంకంటే సాహిత్య రహితమైన సంగీతమే ఉత్తమోత్తమమని స్పష్టమవుతున్నది. కర్ణాటక

---

1. సంగీతోపన్యాసం 1967 మార్చి 22 తేదీన విశాఖపట్నంలో జరిగిన మూడవ రాష్ట్ర సంగీతోత్సవములు. శ్రీ బుజ్జా వెంకట సుబ్రహ్మణ్యం గారు (రాష్ట్ర అధ్యక్షులు జనరల్).

సంగీతం సాహిత్య సహిత సంగీతమే. ఇందులో సంగీతానికి ఎంత ప్రాధాన్యత ఉన్నదో సాహిత్యానికి కూడా అంతే ప్రాధాన్యమున్నదను విషయం ఎవరూ కాదనలేని సత్యం. ఒక్కొక్క సందర్భంలో సాహిత్యానికున్న ఘనతను, ప్రాచుర్యాన్ని అనుసరించి, కీర్తన యొక్క ప్రతిభ ద్విగుణీకృతం కావడం మనకు తెలిసినదే. "నగుమోము, సంగీత జ్ఞానము" మున్నగు కీర్తనలు ఇందుకు ప్రబలోదాహరణాలు.

ఇక సాహిత్యంతో సంబంధంలేకుండానే శ్రోతలను దివ్యలోకాలలో విహరింప చేసేది హిందుస్థానీ సంగీతం. ఇందు సాహిత్యం కంటే సంగీతానికి మాత్రమే గుర్తింపు ఎక్కువ. సంగీతంతోనే శ్రోతలను ఎన్ని గంటలైనా కూర్చునేటట్లు చేయగల సత్తా ఈ సంగీతానికి ఉంది.

అందువల్లనే కర్ణాటక సంగీతంలో కూడా మీరాభజన్లు తులసీదాసు రచనలు చోటుచేసుకొనగలిగినవి. అదే విధంగా జయదేవుని అష్టపదులు సంస్కృతం తెలియని వారిని కూడా కేవలం సంగీతాధారంతో మాత్రమే ఆకర్షించుకొన గలిగినవి.

ఇదే విధంగా సాహిత్యం పైకి వినిపించక పోయినా, సాహిత్యంతో అల్లుకొని, కేవలం నాదాన్ని మాత్రమే మనకందించేదివాద్య సంగీతం. ఇందు కొన్ని కేవలం వాద్య సంగీతాన్ని తమకుతాముగా ప్రదర్శించుటకు యోగ్యమైనవి కాగా, కొన్ని కేవలం సహకార వాద్యాలుగానే ప్రదర్శనకు పనికి వచ్చేవి. అదే విధంగా రెండు రకాలుగానూ పనికి వచ్చేవి మరికొన్ని.

"శ్రుతిర్మాతా లయపితా" అన్న ఆర్యోక్తి ననుసరించి, సంగీతానికి శ్రుతి లయలు మాతాపితలను సత్యమును మనం గ్రహించవచ్చును. మనోధర్మం, సంస్కృతీ సంపత్తి ఉన్నపుడే మధుర గాత్రం రాణిస్తుంది. ఏ రాగంలోనైనా, ఎటువంటి జటిలమైన రాగభావ సంగతులైనా మనోజ్ఞంగా తనగాత్రంలోంచి సృష్టిగా మలచ గలిగితేనే శాస్త్ర లక్షణాలు కూడా తెలియని పసిపిల్లల దగ్గరనుండి నోరెరుగని పశుపక్ష్యాదులు, సర్వజ్ఞులమని చెప్పుకొనే పండిత ప్రకాండులు, ఒకరేమి సర్వజగత్తూ స్పందించి సోలుతుందని చెప్పడం అత్యుక్తికాదు.

ప్రాపంచిక లౌకిక విషయంగా తన ప్రజ్ఞా విశేషాలు ఎలాంటివైనా సృష్టైనే దీ సాధారణ వ్యక్తిలో తన పాట పోషకులనేగాక సమస్త జీవరాసులను రంజింప చేస్తున్న కళాకారుని జీవితం ధన్యాతి ధన్యమైనది. దానిని ఆశయంగా, ధ్యేయంగా సమాశీయచేస్తున్న కళాకారుడు సర్వోన్నతుడై తానారాధించే కళకు తన జీవితాన్నంకిత

మొనర్చ గలిగితే ఆ కళాకారుడు అనేక సమస్యల కాలవాలమైన మానవుని మానసము ప్రశాంత వాతావరణంలో తీర్చి దిద్దగలుగుతాడు.

"దేహి బ్రతుకలేడు ఆహార మాత్రాన
లలిత. కళలు కూర్చు వెలుగులేక".

అనిచెప్పిన శ్రీ నండూరి రామకృష్ణమాచార్యుల వారి పలుకులు లలిత కళలయొక్క గొప్పతనాన్ని ఈ సందర్భంలో చాటి చెప్పుచున్నది. కళావైభవ ప్రముఖులైన మరికొందరి చేతకూడా ఇంకా ఈ క్రింది విధంగా ప్రస్తావింపబడింది.

"సుప్త హృదయాలకొక జాగృతిని కలిగిస్తూ, అనిర్వచనీయమగు అనుభూతులను అందిస్తూ, అహంకారాన్ని అణగద్రొక్కి, అణిగి వుండియున్న ప్రేమ స్వభావాన్ని బాహిర పరచి, తన్మయులుగా చేసి, వివేకోదయాన్ని ప్రసాదించి, ప్రబోధాత్మకంగా నేర్పగల శక్తి కళలకు కలదు".1

విశ్వకళాత్మ జన్యములైన సంగీత, సాహిత్య, నాట్యాది కళాప్రవంతులను చక్కగా తీర్చి, మానవ మానస క్షేత్రాల్లో ప్రవహింపజేసి, పునీత మొనర్చి, పావనులుగా మార్చి, తద్వారా లోక కళ్యాణం చేకూర్చడమే కళాకారుని నిజమైన బాధ్యత.

అయితే ఇక్కడ సంగీత సాహిత్యాలను గూర్చి కొంత పరిశీలించవలసియున్నది. ఒక్క మాటలో చెప్పవలెనంటే సంగీతానికి శ్రుతిలయలు అత్యావశ్యకములు. అట్లే సాహిత్యానికి లయ అత్యంతావశ్యకము. ఏ ప్రక్రియకైనా సమిష్టి కృషి చాలా అవసరం. ఒక నాటకం రక్తి కట్టడానికి అందలి నటీనటులేకాక, సాంకేతిక సిబ్బంది, అప్పటి వాతావరణం, రసజ్ఞ శేఖరులైన సామాజికులు - వీరందరి కృషి అందు అంతర్లీనంగా ఉంటుంది. అదే విధంగా ఒక సంగీత కచేరి రక్తి కట్టడానికి గాయకుని ప్రతిభా విశేషాలు మాత్రమే గాక వాద్య సహకారాన్ని అందించే విద్వాంసుల కృషి కూడా అందు ప్రధాన పాత్రను వహిస్తుంది.

ఈవిషయాన్ని శ్రీ నూకల చిన సత్యనారాయణగారు తమ ఉపన్యాసంలో పేర్కొంటూ "సంగీత సభాప్రదర్శనములలో గాయకులు, సహకార వాయులీన వాదకులు, మార్దంగికులు కలిసి అనుసరణా స్పర్ధారూపమున ప్రదర్శించు స్వరకల్పనా చమత్కారములలో, లయ విన్యాసములలో, ఉ[illegible] [illegible]

---

1. నంజా [illegible], నాట్యకళ 1964. అక్టోబర్ పు.1

ఉన్నత స్థితికి వెళ్ళి శ్రోతలు ముగ్ధులయ్యెదరు. అప్పుడే కరతాళ ధ్వనులు మిన్నంటేను".1

పై విషయాన్ని శ్రీ నూకల చిన సత్యనారాయణ గారు కేవలం సంగీత పరకు మాత్రమే వర్తించునట్లు పేర్కొన్నప్పటికీ, ఇది హరికథా ప్రక్రియకు కూడా అనువర్తిస్తుందని చెప్పడం సత్య దూరం కాదు. హరికథా ప్రక్రియలో కథకుడెక్కడే సిద్ధహస్తుడై కథా కథనం సాగించినంత మాత్రాన ఆ కథ సకల జన మనోరంజన కారికాలేదు. హరికథలో కథాకథన విధానమెంతటి సమున్నత స్థానాన్నలంకరించినప్పటికీ సంగీతంతో మేళవించలేని హరికథ రసహీనంగా ఉంటుంది. సంగీత ప్రాధాన్యమున్న ఏ ప్రక్రియకైనా వాద్య సహకారం అత్యంతావసరం. కనుక ఒక ప్రక్రియా విశేషం జన మనోరంజనం కావించాలని భావిస్తే దానికి సంగీతానికి ఆధార భూతములైన శ్రుతి లయలు వాద్య సహకార రూపంగా బాధ్యతను కలిగి ఉంటాయన్నది నిర్వివాదాంశం.

అయితే హరికథలో వినియోగించ దగిన వాద్య విశేషాలు ఏవన్నది పరిశీలించి చూడగా ఇతర దేశం నుండి మనకు సంక్రమించి, ఈనాడు కర్ణాటక సంగీతంలో ప్రముఖమైన స్థానాన్ని పొందిన వాయులీనము, మన ప్రాచీన కాలం నుండి ఒక ఉత్కృష్టమైన చరిత్ర కలిగి యున్న మృదంగము అని ప్రముఖుల చేత నిర్ణయించబడినది.

మన సంగీత వాద్యాల గురించి ఇక్కడ కొంత సూక్ష్మ పరిశీలన జరుపుట ఆవసరం. ఈ విషయంలో శ్రీ అరిపిరాల సత్యనారాయణగారు సంగీత వాద్యాల యొక్క ప్రాచీనతలను పేర్కొంటూ " సంగీత రత్నాకరం, సంగీత మకరందం వంటి ప్రామాణిక లక్షణ గ్రంథాలలో సామవేదం నుండే బ్రహ్మ సంగీతాన్ని సృజించినట్లును, మహేశ్వరుడు ఢమరుకమును, మహావిష్ణువు శంఖమును, శ్రీ కృష్ణుడు వేణువును, బ్రహ్మపత్నియగు సరస్వతి వీణను వాయించినట్లును వర్ణించి యుండుట వలన మన భారతీయ సంగీతము, సంగీత వాద్యముల యొక్క విశిష్టత, ప్రాచీనత స్పష్టమగుచున్నవి".2

శ్రీ అరిపిరాల సత్యనారాయణగారి అభిప్రాయాన్ని బలపరుస్తూ, శ్రీ వింజమూరి శ్రీనివాసాచారి గారు కూడా ఒక సన్నివేశంలో,

---

1. శ్రీ నూకల చి. సత్యనారాయణ "సంగీతోపన్యాసము" మహాత్మా గాంధీ మునిసిపల్ ఆడిటోరియం, 1976 జనవరి 21 తేది. తాడేపల్లిగూడెం.

2. శ్రీ అరిపిరాల సత్యనారాయణగారు, "మహత్తర భారతీయ సంగీత వాద్యముల విశిష్టత" వాఙ్మ 1964 పు.1

"ఎక్కువగా మన దేవుళ్ళు దేవతలు జంత్ర గానములు చేసినట్లు మాత్రమే మన భారత, భాగవత, రామాయణేతి హాసముల వలన తెలియుచున్నది. వీరు కంఠములతో గానము చేసినట్లు కనబడదు. ఒక్క గంధర్వులు మాత్రము తమ సుస్వర కంఠములతో పాడినట్లు చెప్పబడుచున్నది. సరస్వతీదేవి వీణాధారిణియై వీణాగానము చేసి యుండుట చేతను, శ్రీకృష్ణుడు మురళీధరుడై వేణు గానము చేయుట వల్లను, గణేశ్వరుడు మృదంగమును వాయించి యుండుట చేతను వీణ, వేణు, మృదంగ వాద్యములు మన భారత దేశమున అత్యంత పవిత్ర జంత్రములుగా పరిగణింప బడుటచే వీనికి వాద్య త్రయమను పేరు సార్థకమైనది."1 అని పేర్కొన్నారు.

వీణ, వేణువు, మృదంగము అనాది నుండీ మధురమైన సంగీత వాద్యాలుగా మన దేశంలో పరిగణింపబడుతూ వస్తున్నవనునది అందరూ అంగీకరించిన సత్యం. నిజానికి మన సంస్కృతిలో ఈ మూడు వాద్యాలు ఎంత సరకా పెనవేసుకు పోయాయంటే ఏ శాస్త్ర గ్రంథంలోనైనా ఎక్కడో అక్కడ ఈ సంగీత వాద్యాలను గురించిన ప్రస్తావన లేకుండా ఉండదని చెప్పడం అతిశయోక్తికాదు.

సాధారణంగా సంగీతానికి ఉపయోగించే జంత్రవాద్యాలను మూడు భాగాలుగా విభజింపవచ్చును. అవి.

1. గాలి వాద్యములు
2. తంత్రీ వాద్యములు
3. చర్మ వాద్యములు

వీనిలో గాలి వాద్యాలుగా వేణువు నాదస్వరము, షెహనాయి, మున్నగు వానిని పేర్కొనవచ్చును

తంత్రీ వాద్యములుగా వీణ, వాయులీనము, సితార, సారంగి మున్నగునవి ప్రాముఖ్యమును వహించును.

ఇక చర్మ వాద్యములుగా మృదంగము, ఢోలు, తబలా మున్నగు వానిని చెప్పవచ్చును. ఇవి కేవలం తాళ ప్రధాన వాద్యములు.

శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మగారు వీనికి మరికొంత వివరణ నిస్తూ

---

1. శ్రీ వింజమూరి శ్రీనివాసాచారి "కర్ణాటక సంగీతం-వాద్యస్వరవాద్యము" నాట్యకళ 1964.

"సంగీతానికి పనికి వచ్చే వాద్యాలను మన ప్రాచీనులు నాలుగు విధాలుగా వింగడించినారు.

1. తతం, 2. సుషిరం, 3. అవనద్ధం, 4. ఘనం అని.

తంతు పరిచి కట్టిన వాద్యాలు తత జాతివి. ఉదాహరణకు వీణ, కిన్నెర మొదలైనవి.

నాళానికి పై భాగంలో రంధ్రాలు వేసి, వాటిలో వాయు సంచారం మూలంగా నాదం సృజించేవి సుషిర జాతికి సంబంధించినవి. ఉదాహరణకు పిల్లంగ్రోవి, సన్నాయి మొదలైనవి.

చర్మంతో నోరు మూసి, కట్టి వాయించవలసినవి అవనద్ధ తరగతివి. అవి మృదంగం, తబలా, కంజీరా ఇత్యాదులు".

పై మూడును గాక వారు 'ఘనం' గుంపులో చేరేవిగా తాళాలు, చిటికెలు, ఘంట మున్నగు వానిని పేర్కొన్నారు. అయితే ఎన్ని వాద్య విశేషాలున్నప్పటికి మనుష్య గాత్రంలో లీనమై పలుకబడే వాద్యం మొదట మనకు లేదని వీరు తెలిపారు. వీణ కొందరికి సహకార వాద్యంగా కొంతకాలం మురిపించినా ఇది వ్రేళ్లతో మీటే వాద్యం గనుక మనిషి స్వరంలో కలిసే విధంగా అఖండ నాదం సాధ్యం కాలేదు. వీణ తరువాత పిల్లంగ్రోవిని కూడా పాటకు ప్రక్క వాద్యంగా కొందరు విద్వాంసులు వినియోగించారని శ్రీ రాళ్లపల్లి వారి వ్రాతలు సాక్ష్యమిస్తున్నాయి. అయితే దీనిలో ఉండే లోపాన్ని కూడా వారు పేర్కొంటూ "పిల్లన గ్రోవి శ్వాస వాద్యం గనుక దీర్ఘ స్వరాలు దీనిలో సాధ్యమైనా 'పిప్పు' నాదం కాబట్టి మనుష్యుల అందులోను మగవారిగాత్రంతో సరిగా మేళవిస్తూ ఉండలేదు. పాడే వారందరూ వేరు వేరు పిల్లంగ్రోవులను సిద్ధంగా ఉంచుకోవలసి ఉండెను" అని ఈ పిల్లంగ్రోవి ప్రక్క వాద్యంగా ఆనాడు అంత సంతృప్తి కరంగా ఉండేది కాదను విషయాన్ని వీరు స్పష్టపరిచారు.

పై కారణాలను పరిశీలించి చూస్తే చిరకాలంగా సంగీత కచేరీలలో ప్రక్క వాద్యంగా ఉపయోగింప దగిన శక్తిగల వాద్యం కొఱకు నాటి విద్వాంసులు అన్వేషణ సాగించిరను విషయం సుబోధకమౌతున్నది. అట్టి తరుణంలో ఆ లోపాన్ని పాశ్చాత్యుల ఫిడేలు వాద్యం సుమారు 150 సంవత్సరాలకు పూర్వం వచ్చి చేరి తీర్చిందని శ్రీ రాళ్ళ పల్లి వారు చెప్పగా దానిని బలపరుస్తూ శ్రీ అరిపిరాల సత్యనారాయణ గారు ఇది యూరపు నుండి మన దేశమునకు వచ్చి గుర్తింప బడినది" అని మాటగా పేర్కొన్నారు.

దీనికి కర్ణాటక సంగీతంలో మంచి భవిష్యత్తు గలదని గ్రహించడం చేత దానిపై కర్ణాటక సంగీతాన్ని ప్రదర్శించడానికి అనర్గళమైన కృషి జరిగింది. ఇది కొన్ని విషయాలలో తన ప్రత్యేకతను నిలుపుకున్నది కూడా. కనుకనే ఈ నూట ఏభై సంవత్సరాలలో కర్ణాటక గాయకుల్లో దీనికి వచ్చిన వ్యాప్తి అసాధారణమైనది, ఆశ్చర్య కరమైనది, అర్థమైనది కూడా. ఇది పరదేశ వాద్యమనే ఉపహ్యం మనవారిలో కనిపించక పోవడం జాతి అదృష్టంగానే చెప్పవచ్చు. ఈ వాద్య విధానంలో వేలకొలదీ కళాకారులు తమ జీవిత కాలమంతా శ్రమించారు ఇప్పటికీ కొందరు శ్రమిస్తూనే ఉన్నారు. ఒక రకంగా దీనిని కనిపెట్టిన పాశ్చాత్యులకు కూడా తెలీని ఎన్నో క్రొత్త విషయాలను మనవారు కనుక్కొన్నారని చెప్పడం అత్యుక్తి కాదు.

ఈ వాద్యంలో ఉండే ప్రత్యేకతలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చును.

1. దీని ఆకృతి :- ఇది చక్కని ఆకృతి కలిగి, చేతి యందు అతి సులువుగా అమరుటకు తగియున్నది.

2. దీని గంభీరమైన ధ్వని :- అతి గంభీరంగా ఉండే దీని ధ్వని స్త్రీ పురుష గాత్రముల ధ్వనులను అనుకరించ గలదు. మానవ గాత్రమున కన్ని విధముల సరితూగ గల త్రిస్థాయిలూ దీనిలో పలికించడానికి వీలున్నది.

3. కర్ణాటక సంగీతానికి అనువైనది :- కర్ణాటక సంగీతంలో గల గమకములన్నీ చక్కగా పలికించుటకు దీనిపై అవకాశమెక్కువ.

4. ప్రక్కవాద్యముగను, ముఖ్య వాద్యముగను ఉపయోగపడును :- ఈ వాద్యంలో ఉండే అతి ముఖ్యమైన విశిష్ట గుణం ఇది అటు ప్రక్క వాద్యంగాను, తనంత తానుగా ప్రదర్శనకు యోగ్యమైన ముఖ్య వాద్యంగాను ఇది పనికివస్తుంది. ప్రపంచంలోనే ముఖ్యమైనవిగా చెప్పదగిన కర్ణాటక, హిందుస్థానీ, పాశ్చాత్య సంగీతములు మూడింటికీ ఇది ఉపయోగపడుతుంది. అంతకు ముందు సహకార వాద్యం కోసం తహతహలాడుతున్న భారతదేశ కళాకారులకు సకాలంలో దీని రాక వారి అదృష్టమని చెప్పవచ్చును. దీనికి కమాను (బెంటూ) తోడై చేసే నాదం అఖండ స్వరాన్ని అందిస్తుంది. కనుకనే మానవ గాత్రంలో అతి సులువుగా ఇమిడిపోతుంది.

అట్టి ఈ వయోలిన్ విద్యలో పరిణతిని పొంది యావద్భారత దేశానికీ గర్వకారణంగా నిలిచిన విద్వన్మణులెందరో ఉన్నారు. వీరిలో మొదటివారుగా శ్రీ బాలస్వామి దీక్షితార్ గారిని పేర్కొనవచ్చును. వీరి తరువాత కీ.శే. శ్రీ వడివేలు, పొన్నుస్వామి,

శ్రీ మహాదేవ భాగవతార్ మున్నగు ఆంధ్రేతరులతో బాటు ఆంధ్రదేశం సగర్వంగా చెప్పుకొనదగిన కీ.శే. ద్వారం వెంకటస్వామినాయుడుగారు, నరసింగరావు నాయుడు గారు ఈవాదనలో మహనీయ వ్యక్తులుగా ప్రస్తుతింపబడినారు.

వీరుగాక ఈనాటి వారిలో శ్రీ లాల్‌గుడి జి. జయరామన్, శ్రీ యం.యస్. గోపాలకృష్ణన్, మున్నగు ప్రతిభావంతుల యొక్క అపార కృషి ఫలితంగా నేడు ఈ వయోలిన్ వాద్యం మహోన్నత స్థానాన్ని అధివసించిందని చెప్పడం అతిశయం కాదు. వీరు గాక శ్రీ చౌడయ్యగారు ఈ వాద్యానికి నాలుగు తంత్రుల నాదం చాలదని మరి మూడు తంత్రులు చేర్చి, ఎంత తక్కువ శ్రుతికైనా ప్రక్కవాద్యంగా దానికి పనికి వచ్చేట్లు చేయడం సంగీత కళాభిమానులకు సువిదితమైన విషయమే.

ఇక సంగీత గాన సభలలో తాళలయాన్వితమైనదిగా పేర్కొనదగినది మృదంగము. "మృత్-అంగము" అని దీనిని మట్టితో చేయబడిన వాద్య విశేషంగా కొందరు దీని ప్రాచీన స్వరూపాన్ని నిర్ధారించి యున్నప్పటికీ మృదువైన అంగమని కూడా ఈనాటి కొందరు దీనిని పేర్కొనడం పరిశీలించ దగిన విషయం. కర్ణాటక సంగీతానికి శాస్త్రయుక్తమైన ప్రక్కవాద్యంగా ఉపయోగింపదగు చర్మవాద్యములలో మృదంగాన్ని మించినది లేదని చెప్పవచ్చును. ఇది లయ వాద్యాలలో ముఖ్యమైనదేగాక అతి పురాతనమైన వాద్య విశేషంగా కూడా అనేక మంది చేత అభివ్యక్తీకరింపబడినది.

"ఓంకారము నుండి నాదముద్భవించి, అట్టి ప్రణవ నాదముతో కూడుకొని దక్షిణ హిందూ దేశంలోగల తాళ వాద్యములలో అగ్ర స్థానము వహించిన మృదంగము చాలా పురాతనమైనది. మృదంగమును మొదట దేవతాపురుషుడు వాయించెనుటలో సందేహమేమియును లేదు. త్రిపురాసుర సంహారమైన పిదప మహాదేవుడు జయసూచకముగా నొనర్చిన నాట్యమునందు వాంగు చేయుటకొఱకు మృదంగమును బ్రహ్మ సృష్టించెననియు, మొదట గణేశుడు వాయించెననియు పెద్దలు చెప్పియే యున్నారు" 1 అని ఈ మృదంగము యొక్క ప్రాచీనతను, ఔన్నత్యాన్ని తెలిపియున్నారు.

సంగీతానికి లయ తండ్రిగా ధీమాన్యులైన వారెందరో పేర్కొన్నారు. సంగీతం [illegible]గానం కాదు. శ్రుతి, లయల చేత నిబద్ధమైన ఒక మహోత్తర కళ. శ్రుతికి తంబుర, లయకు మృదంగం ఉపయోగిస్తూ వాయులీన సహకారంతో స్వాధీనమైన

---

1 శ్రీ ముష్ణూరి లక్ష్మణరావు "మృదంగ విద్యాయము" నాట్యకళ '67 మే, పు 1

గాత్రంతో అమరగానం చేసి భగవంతుని కూడా వశపరచుకొన వచ్చును... సత్యదూరం కాదు.

ఈవాద్య విశేషాన్ని సర్వదేవతా స్వరూపంగా పేర్కొంటూ కీ.శే. శ్రీ పాతూరి మధుసూధన శాస్త్రిగారు "మృదంగ దక్షిణ రూపము విష్ణువు, మధ్యభాగము శంకరుడు. వామ భాగము బ్రహ్మగా ఆగమములు కీర్తించినవి. దీని కుడివైపు కరి సూర్యతత్వముగను ఎడమవైపున బోనము చంద్ర తత్వముగను, శబ్దము అగ్ని తత్వముగను ... శేష వాసుకి ప్రముఖ నాగదేవతలు గాను అభివర్ణింపబడుటచే మృదంగము సర్వదేవతా స్వరూపమని చెప్పవచ్చును"1

అట్టి ఈ మృదంగ వాద్య విశేషం లయ వాద్యాలలో ముఖ్యమైనదే గాక, అతి పురాతనమైన వాద్యంగా చెప్పడానికి ఇంకనూ అనేక చారిత్రకాధారాలు కూడా కనిపిస్తున్నది. సుప్రసిద్ధ గాయకుడు తన సంగీత కళానైపుణ్యమును మనోధర్మ సంగీతమైన రాగం, తానం, పల్లవి, నిరవల్, కల్పన స్వరం మున్నగువానిలో ప్రదర్శించగా ప్రసిద్ధ మృదంగ వాదకుడు తన నైపుణ్యాన్ని వివిధ గాగములందు ప్రదరించుట మనకు విదితమే. లయ సంగీతానికి ఒకస్థిరత్వాన్ని ఆకారాన్ని యిస్తుంది. గానంలోని ఒడిదుడుకులను సవరించి, క్రమబద్ధమైన రీతిలో నడిపించగల శక్తి లయకున్నది. తాళమన్నది సంగీత క్షీరసాగరానికి వారధి వంటిది. తాళబద్ధమైన గానం నల్లేరు మీద బండిలాగ అతి సునాయాసంగా సాగిపోతుంది.

లయ తాళములకు గల సంబంధం సూర్యునికి, కిరణములకు గల అనుబంధం వంటిది. అవి రెండూ ఒక దాని కొకటి పెనవేసుకొని, విడవడని బంధంతో ప్రక్రియ యొక్క రక్తికి ఆధారభూములై యున్నవి. వ్యాకరణం తెలిసి సాహిత్య జ్ఞానం లేకపోయినా, సాహిత్యముండి వ్యాకరణ జ్ఞానం లేకపోయినా కవిత్వం రాణించనట్లు లయ ఉండి తాళ జ్ఞానం లేకపోయినా, తాళ జ్ఞానముండి లయ లేక పోయినా అట్టి సంగీత జ్ఞానం నిరర్థకం. త్యాగరాజ స్వామి వంటి సద్గురువు కూడ

'సొగసుగా మృదంగ తాళము జత గూర్చి

నిన్ను చొక్క జేయు ధీరుడెవ్వడో"

అని తాళ జ్ఞానానికి ప్రథమ పీఠమిచ్చి గౌరవించడం జగద్విదిగిన సత్యం.

---

12. శ్రీ పాతూరి మధుసూదన శాస్త్రిగారు "మృదంగమునందు వైదిక దైవభావనం వ్యాసకర - 1964 ఆగస్టు : పు 3

మృదంగ వాదకులుగా శ్రీ పాల్ఘాట్ మణి అయ్యర్, కోలంక వెంకటరాజు వంటి మహానుభావులు ఒకప్పుడు ప్రఖ్యాతి వహించిన వారిలో ముఖ్యులు. ప్రస్తుత పీ వారులో తెలుగు జాతి ముద్దు బిడ్డలుగా పేర్కొన దగిన కళాకారులు శ్రీ ఎల్లా వెంకటేశ్వరరావుగారు, శ్రీ దండమూడి రామమోహనరావుగారు మున్నగు మహా విద్వాంసులెందరో కలరు. వయోలిన్ స్వతంత్ర వాద్య ప్రతిపత్తిని కలిగి ఉన్నట్లే మృదంగానికి కూడా అట్టి గౌరవాన్ని ఆపాదించి, కృషి చేస్తున్నవారు శ్రీ ఎల్లా వెంకటేశ్వరరావుగారు. ఇట్టి మహత్తర కర్ణాటక సంగీత వాద్య విశేషాలైన వయోలిన్, మృదంగాలు, సంగీత సాహిత్యాలను తనలో నిక్షిప్త మొనర్చుకొని, ఇంకా అనేక కళావిశేషాలను తనతో పాటు విశేషంగా పరిపోషిస్తూ ఉదాత్తమైనదిగా పేర్కొన బడిన హరికథా ప్రక్రియలో ఏ రకమైన స్థానాన్ని పొందియున్నవను విషయం పరిశీలించవలసి యున్నది.

హరికథలోని కీర్తనలు సాధారణంగా కర్ణాటక సంగీతానికి దగ్గరగానే ఉంటాయి. అట్టి కీర్తనలకు రక్తిని, కథకు, పుష్టిని కలుగజేసేవి వాద్య సహకారాలు మాత్రమే. అట్టి సహకార వాద్యాలుగా కేవలం వాయులీనము, మృదంగం మాత్రమే ఉండాలన్నది హరికథలలో అనుసరింపబడుతున్న సత్సంప్రదాయం.

శ్రీ నారాయణదాస వర్యుల కాలంలో హరికథలకు హార్మోనియం కూడా సహకార వాద్యంగా సముచిత స్థానాన్ని పొంది యున్నదని పెద్దల మాట. అటు పిమ్మట గాయకరత్నగా బిరుదు వహించి, దానిని సార్థక పరుచుకొన్న శ్రీ ముసునూరి సూర్యనారాయణగారి వంటి మహాగాయకోత్తములు కూడా ఒక్కొక్క సందర్భంలో హార్మోనియంను సహకార వాద్యంగా అంగీకరించే వారని వారి శిష్యులైన శ్రీ యీడ్పుగంటి తాతారావుగారు, కీ.శే. శ్రీ ఖండవల్లి భానుమూర్తిగారు, శ్రీ అక్కపెద్ది శ్రీరామశర్మగారు అనేక సందర్భాల్లో పేర్కొన్నారు. శ్రీ వఠ్రాయని సీతారామశాస్త్రిగారు హార్మోనియం కూడా శ్రుతి పక్కవాద్య విశేషమని నిరూపించారు. ఇప్పటికీ హరికథలో హార్మోనియం, తబలాలను వాయులీన మృదంగాలకు బదులుగా ఆంధ్రేతర ప్రాంతాలలో వినియోగించడం మనం చూస్తున్న విషయం.

కాని రానురాను దక్షిణ దేశ ప్రాంతాలలో హరికథకు వాయులీన, మృదంగాలను మాత్రమే సహకార వాద్యాలుగా ఉపయోగించడం జరుగుతున్నది. నిజానికి లలిత కళలన్నింటిలోను మానవుని మనసును మాధవుని సన్నిధిలో నిలుప గలిగేది సంగీతము మాత్రమే. హరికథకులలో కూడా శాస్త్రీయంగా పాడగలిగిన మహానుభావులెందరో

ఉన్నారు. కీర్తన మధ్యలో కల్పన స్వరాలను వినిపించేవారు, తాన్ని వినిపి మార్దంగికునికి అవకాశమిచ్చి లయ బ్రహ్మగా గుర్తింపబడి కళావతంసులు హరిక కధన ప్రక్రియలో కలరని చెప్పడం అసత్యము, అతిశయము కాదు. ఈ విషయంలో హరికథా పితామహులుగా పేరందిన శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారు ఒక సన్నివేశంలో ఈ క్రింది విధంగా ప్రస్తుతింపబడినారు.

" శ్రీ ఆదిభట్ట నారాయణ దాసుగారు సంగీతము నందు నిధియై, హరికథలు ప్రప్రథమున వారు వ్రాసి, మన ఆంధ్రదేశమునకు ప్రసాదించిరి. వారు హరికథలో ఒక కీర్తన పాడి, సప్తతాళములు ఆ కీర్తనలో వేసి చూపించేవారు. అందుచేతనే వారికి "లయబ్రహ్మ" అను కీర్తి వచ్చినది. వీరి శిష్యులు కీ.శే. పెంటపాటి సుబ్బయ్య గురువుగారితో సమానమైనటువంటి హరికథలు చెప్పుచు ప్రఖ్యాతి వహించిరి"1 "రాగతాళాలు రెండూ సంగీతానికి బొమ్మ బొరుసు వంటివి" అని చెప్పిన శ్రీ శిష్ట్లా సత్యనారాయణ రాజశేఖరంగారి పలుకుల్లో ఎంతైనా వాస్తవముంది.

సంగీతాన్ని ఆశ్రయించిన ఏ ప్రక్రియా విశేషమైనా రాగతాళాలను ఆశ్రయించి తీరవలసినదే. కనుకనే హరికథా ప్రక్రియలో శ్రుతి లయలుగా వయులీన మృదంగాలు ఉపయోగించడం అత్యంతావశ్యకం. శ్రుతి నాదాన్ని సామాజికుల హృదయాలలోనికి-అతి సుకుమారంగా తీసికొని పోగలిగితే, లయ సామాజికుల మనసులకు గానం యొక్క సమకాలికానుభూతిని కలిగిస్తుంది.

వాద్య కళాకారులు సహకార వాద్యకులుగా చెప్పబడుతున్నప్పటికీ కథలో సగం శక్తి వీరి కారణంగానే సాధ్యమౌతుంది. కథకుడు ఎంతటి సమర్థుడైనా సహకార వాద్య కళాకారులు సరియైన ప్రతిభలేని వారైతే ఆ కథ పరిపూర్ణమైన సంతృప్తిని సామాజికుల కందించలేదు. అందువల్లనే ఈ సహకార వాద్యకులయొక్క ప్రాధాన్యమును గుర్తుచేస్తూ శ్రీ శిష్ట్లా సత్యనారాయణ రాజశేఖరం గారు ఒక చోట "సహకార వాద్యాలు కేవలం సహకారం కోసమేనని చెప్పబడుతున్నప్పటికీ ఆయా ప్రక్రియా సమిష్టి సౌందర్యానికి, విజయానికి అపరిహార్యాంశాలు గనుక వీనికి సర్వతోముఖ ప్రోత్సాహన్నివ్వవలసిన బాధ్యత కథకునిపైన, సామాజికుని పైన కూడా కలదు"2 అని పేర్కొన్నారు.

---

1. శ్రీ మేడూరి రామమూర్తి "సంగీతవీణ" - నాట్యకళ, 1968 అక్టోబరు పు. 17
2. శ్రీ శిష్ట్లా సత్యనారాయణ రాజశేఖరం, "ఆంధ్రప్రదేశ్ తాళ వాద్య సంప్రదాయాలు" నాట్యకళ 1968 మ. పు 15

ను ప్రసిద్ధైన సంగీతశాస్త్ర ఆచరించే విద్వాంసులెంతటి మహానుభావులైనా గానసభ. హరికథ. నృత్య ప్రదర్శనాదులలో కేవలం సహకార స్థానాన్ని మాత్రమే పొందుతూ ఉంటారు. కనుక ఆయా సభలలోని ప్రధాన కళాకారుల మనోభీష్టానికి వీరి ప్రాబల్యం చాలా ఉంటుంది. అవకాశాలు కూడా తదనుగుణంగా ఉంటాయి.

ఏదిఏమైనా ఒక ప్రక్రియా విశేషం సంతృప్తి కరంగా, సర్వతోముఖ ప్రజ్ఞాపాటవాదులతో ప్రదర్శింపబడాలంటే అసలు కథకునికి ఎంతటి బాధ్యత ఉన్నదో, వాద్యకళాకారులు కూడా అంతటి బాధ్యతను స్వీకరించ గలిగిన నాడు నాటి సభ తప్పక రక్తి కట్టి హరికథా ప్రక్రియ యొక్క పరమ ప్రయోజనం సాధింపబడుతుంది.

హరికథలలో వాద్య సహకారాలుగా వేనిని ఉపయోగించాలనే ప్రశ్నకు ప్రముఖుల అభిప్రాయాలివి.

ఆచార్య శ్రీ కోగారావుగారు హరికథలో శ్రుతికి గల ప్రాధాన్యతను పేర్కొంటూ 'రాగం వల్ల రచన శ్రవణ పేయమౌతుంది. శ్రావ్యమైనది చప్పున హృద్యం అవుతుంది. రాగం లేకపోతే రచన ఆయోగం కోల్పోతుంది. తాళ గంధి అనే వచన ప్రక్రియ ప్రాచీన కాలంలోనే ఉంది. ఆదిభట్ల నారాయణదాసుగారు తమ వచనాలను అలాగే చదువుతూఉండేవారు. ఆయన పదం పద్యం చదివి నప్పటికంటే ఎక్కువ స్ఫూర్తిని కలిగించేది నేను విన్నాను, ఆ అనుభూతిని పొందాను." 1 అని చెప్పారు. హరికథలో కీర్తనలకే కాదు పద్యాలకు, అంతకు మించి వచనానికి కూడా కొన్ని సందర్భాల్లో రాగం యొక్క ఆవశ్యకతను వీరి అభిప్రాయం ఋజువు చేస్తున్నది. అట్టి రాగానికి సహకారాన్ని అందించే వాద్య విశేషంగా వీరు హార్మోనియంను పేర్కొనడం మరొక విశేషం. పూర్వపు సంప్రదాయాన్ననుసరించి, నారాయణ దాసాదుల కాలంలో చాలా మంది చేత వినియోగించబడిన వాద్య విశేషంగా వారు దానిని నేను కూడా ఉపయోగించవచ్చని భావించారు. దానితోపాటు మృదంగం, చిటితలు వినియోగించవచ్చని తెలిపారు.

ఆయితే వాద్యసహకారం లేకపోయినప్పటికీ హరికథకొనసాగించవచ్చునా అనే సందేహానికి వారు కొనసాగించరాదని ఖచ్చితమైన సమాధానమిచ్చారు. బహుశా అది సంప్రదాయ విరుద్ధమనివారి భావన కావచ్చు.

ఈ ప్రశ్నకు శ్రీ ఆచార్య చల్లా రాధాకృష్ణశర్మగారి అభిప్రాయాన్ని పరిశీలిద్దాం.

---

1. ఆచార్య కోగారావుగారు - ప్రశ్నావళికి ప్రత్యుత్తరం.

"రాగయుక్తంగా పద్యము వచనము చదివితే శ్రోత ఆనందిస్తాడు. రాగయుక్తమైన లేదా లయాన్వితమైన వచనం శ్రోతను ఆకట్టుకుంటుంది." 1 వీరి అభిప్రాయంలో శ్రోతనాకర్షింపకోగలగాలంటే హరికథలో శ్రుతి లయలు అవసరం అనగా వాద్య సహకారాలు అత్యావశ్యకమైనవను భావన పరోక్షంగా వ్యక్తీకరింపబడుతుంది.

వాద్య సహకారాలుగా వేనిని ఉపయోగించాలన్న సందేహానికి వీరు తాయులీసం, మృదంగం, హార్మోనియంను పేర్కొన్నారు. హార్మోనియంను నేట కథకులందరూ శ్రుతి కొఱకు ఉపయోగిస్తూనే ఉన్నారు. అయితే వీరి భావనలో కీర్తనలకు పద్యాలకు కూడా దీని సహకారం అవసరమని ఉద్దేశ్యం కావచ్చు. ఇవేవీ లేకపోయినా హరికథ కొనసాగించ వచ్చునుకాని రక్తికట్టదని వీరు అభిప్రాయ పడ్డారు.

వీరి అభిప్రాయంలో కూడా హరికథకు వాద్య సహకారంగా తాయులీసము, మృదంగము ఉండాలన్నది స్పష్టము.

శ్రీ రాజన్నకవిగారి అభిప్రాయంలో హరికథకు కేవలం పిడేలు, మృదంగం ఉండాలి. సంగీత జ్ఞానం లేని వారికి హార్మోనియం అవసరం. అని చెబుతూ, ఇవేవీ లేకుండా హరికథను కొనసాగించడం సంప్రదాయం కాదన్న విషయాన్ని వీరు సూటిగానే పేర్కొన్నారు. ఇదే అభిప్రాయాన్ని శ్రీ బుర్రా శివరామకృష్ణ శర్మగారు వ్యక్తం చేశారు.

ఈ విషయంలో డా॥ శ్రీ బ్రహ్మానందగారు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ "హరికథకు వాద్య సహకారం చాలా అవసరమని" చెప్పారు. అయితే వేటిని వాద్య సహకారంగా గ్రహించాలనే ప్రశ్నకు వీరు తంబుర, వయోలిన్, హార్మోనియం, మృదంగం, తబల అని సమాధానమిస్తూ తక్కినవి ఉపయోగపడవన్నారు..

ఒక రకంగా ఆంధ్రదేశంలో కొన్ని చోట్ల వయోలిన్, మృదంగం, శ్రుతికోసం హార్మోనియం తప్ప మరేదీ వినియోగించడం లేదు. కాని, రాయలసీమలో కొన్ని ప్రాంతాలలోను, ఆంధ్రేతర ప్రాంతాలైన ఒరిస్సా, బెంగాల్, బొంబాయి, ఢిల్లీ మున్నగు ప్రదేశాలలోనూ హార్మోనియం, తబల నేటికీ హరికథలలో ప్రముఖ పాత్ర వహించడం చూస్తున్న విషయమే.

ప్రముఖ రాజకీయ హరికథకులు శ్రీ సలాది భాస్కరరావుగారి అభిప్రాయంలో హరికథకు హార్మోనియం, తబల ఉంటే మంచిదంటారు. డోలక్ కూడా కొన్ని

1. ఆచార్య పల్లా రాధాకృష్ణ శర్మగారు - ప్రశ్నావళికి సమాధానం

సందర్భాల్లో కొందరు కథకులు ఉపయోగిస్తున్నారనే విషయాన్ని వీరు వ్యక్తం చేస్తూ -"డోలక్‌కు ప్రతి ఉండదు. కనుక లయ మాత్రమే ఉండేడోలక్ కథకు రక్తి నివ్వదు. హార్మోనియం తబల, వైలెన్, మృదంగం వీటిలో రెండిని హరికథకు ఎంచుకోవడం మంచిది."1 అంటూ, సహకార వాద్యాలంటూ ఏదో ఒకటి లేకుండా హరికథ చెప్పడం రసభంగానికే దోహదకారి కాగలదంటారు. శ్రీ భాస్కరరావుగారు.

ఈ ప్రశ్నకు తిరుపతి సంగీత కళాశాలలో హరికథా బోధకునిగా పనిచేస్తున్న శ్రీ వంగల పట్టాభిగారు సమాధానం ఇస్తూ, "కథకు అడ్డుపడని సునిశిత వాద్యాలు బాగుంటాయి. వాద్యాలు లేని కథ చక్రాలు లేని బండిలాగుంటుంది" అని అభివర్ణించారు. ఏ రకమైన వాద్యాలుండాలన్నది వీరు సూటిగా చెప్పకపోయినా, దక్షిణాదిన ఎక్కువగా ఉప యోగించేవి వాయొలిన్, మృదంగాలే కనుక వీరి సమాధానంలోని సారాంశమదేనని భావించి వచ్చును.

వీరుగాక ఇంకా శ్రీ వాజపేయాజుల భాస్కర కామేశ్వర శాస్త్రిగారు, శ్రీ కోనూరి పున్నయ్యే భాగవతార్‌గారు, శ్రీ పెమ్మరాజు రాగబోపాలరావు భాగవతార్ మున్నగు అనుభవజ్ఞులైన హరికథకులు అందరూ హరికథలకు అనుకూలమైన వాద్య సహకారం కేవలం వాయొలిన్, మృదంగాల వలననే సమకూరుతుందని, సప్తస్వరాలనూ తమలో నిక్షిప్తంచేసికొని, అతి సున్నితమూ, సుకుమారమూ అయిన సునాదం ద్వారా వినోదాన్ని కలిగించే మహత్తర శక్తి వీటికి మాత్రమే ఉన్నదని చెబుతూ, అవి లేని కథ రసహీనంగా ఉంటుందని ఏకగ్రీవంగా అంగీకరించారు.

యువకథకులు, విద్యావంతులు, యం.ఏ. పట్టభద్రులైన శ్రీ అల్లిక కేశవరావుగారు ఈ విషయంలో తమ అభిప్రాయాన్ని తెలుపుతూ "కీర్తనకు, పద్యానికి, రాగయుక్తంగా చదివే వచనానికి అనుసరణ వాద్యం ఒకటి, లయకు సంబంధించిన వాద్యమొకటి ఉండడం చాలా అవసరం. వీటికి సాధారణంగా వైలెన్, మృదంగాలను మాత్రం ఉపయోగిస్తున్నారు. నిజానికి అవే బాగుంటున్నవి కూడా. అవకాశం లేని చోట వైలెన్ బదులు హార్మోనియం, మృదంగానికి బదులు తబలా, డోలక్‌లను ఉపయోగించడం కూడా జరుగుచున్నది. ఒక రకంగా హార్మోనియం ఒకింత వరకూ అంగీకారమేగాని, తబలా డోలక్ మాత్రం శిష్టమైన సంగీతానికి ఎక్కువ అవకాశమున్న హరికథకు అంత మంచి సహకారాన్ని అందించలేవని నా అభిప్రాయం" 2 అంటారు.

---

1. శ్రీ పెలాది భాస్కరరావు
2. శ్రీ అల్లిక కేశవరావు

అతి విపులమైన వీరి అభిప్రాయ వ్యక్తీకరణలో వాస్తవం ఉంది. తబలా డోంక్‌లు లలిత సంగీతానికి, హిందూస్థానీ సంగీతానికి బాగా ఉపయోగించే మహత్తర వాద్య విశేషాలు. కనుక ఏ సందర్భంలో ఏది నిజమైన అందాన్ని ఆనందాన్ని కలిగిస్తుందో దానిని వినియోగించుకోవడమే నిజమైన కళాకారుని బాధ్యత. కనుకనే హరికథలో సహకార వాద్యాలుగా వైలెన్ మృదంగాలు మాత్రమే పరిపూర్ణమైన శక్తిని, ప్రేక్షకులకు ఆసక్తిని ప్రసాదించగలవను విషయం అందరికీ తెలిసినదే. కొన్ని కొన్ని ప్రాంతాలలో సహకార వాదకులకు హరికథకుని కంటె ఎక్కువ గుర్తింపు ఉండడం పరిశీలించదగిన విశేషం. కేవలం వారి కారణంగానే కథకుడు ఆయా ప్రాంతాలలో ప్రజాభిమానాన్ని పొందగలగడం కూడా మనంచూస్తూనే ఉన్నాం.

పై విషయాలను పరిశీలించినవాడు హరికథలో సహకార వాదకుల ప్రాధాన్యం ఎంతగా ఉన్నదో మనకవగతం కాగలదు. కనుక మరీ తప్పించుకోలేని పరిస్థితిలో తప్ప హరికథకులు వైలెన్, మృదంగాలను తప్ప హరికథలో సహకార వాద్యాలకు మరి దేనినీ ఉపయోగించకపోవుట శ్రేయస్కరం.

హరికథలో వైలెన్‌కుగాని, మృదంగానికి గాని, సంగీత గాన సభలలో లభించినంత ప్రాధాన్యత లభించదు. దానికి కారణం హరికథలో సంగీత మొక్కటే మాత్రమేగాక, సాహిత్యాది ఇతర కళా విశేషాలు కూడా సమ ప్రాధాన్యతను కలిగి ఉంటాయి. కనుక ఈ ప్రక్రియలో ఈ వాద్యాలు కేవలం అనుసరిస్తూ, కథకు శక్తిని చేకూర్చవలసినవి మాత్రమే. అంత మాత్రాన వీరు కథకుల కంటె తక్కువ వారని భావించుట సంస్కారహీనతకు ప్రబల హేతువే అవుతుంది.

కథకుడు తాను విశ్రాంతి కావాలని తలచినప్పుడు కొన్ని నిముషాలపాటు ఒక కీర్తనలో వీరికి అవకాశమిచ్చినపుడు తమ సంపూర్ణమైన సహకారాన్ని అందించే విధంగా ఆ కొద్దిసేపూ తమ ప్రతిభను ప్రదర్శించుకొని, సామాజికుల అదరాభిమానాలను సమపాళ్లలో సంపాదించుకోగలిగినవారు ఎందరో కలరు. అట్టి సహృదయులైన వాద్యకళాకారుల సహాయ సంపత్తులతో కథకుడు తన ప్రక్రియా విశేషాన్ని ప్రదర్శించి సామాజికులను ఆకర్షించి, తాను ప్రవచిస్తున్న ఉత్తమ కథాదానం ద్వారా సామాజిక ప్రయోజనాన్ని తప్పక సాధించగలడని విశ్వసించవచ్చు.

పంచమ ప్రకరణము

హరికథా ప్రక్రియ – సామాజిక ప్రయోజనాలు

"Change roaring through society, widens the gap between what we believe and what really is between the existing images and the really they are supposed to reflect" అని ఆల్విన్ టఫ్లర్ ఉదహరించిన వ్యాకంతో నా అభిప్రాయాలను పొందుపరచబడానికి ప్రయత్నిస్తాను.

సమాజం స్తబ్దంగా, నిలకడగా ఉండడం అసాధ్యం. సాంఘికమైన మార్పు ఆవశ్యకం, అనివార్యం. బాహ్య ప్రపంచంలో సాంకేతిక, యాంత్రిక ఉత్పత్తుల్లో వచ్చిన మార్పు మానసిక ప్రవృత్తిపై కూడా ప్రతిఫలించి తీరుతుందన్నది ఎవరూ కాదనలేని నిజం. మానవుని మనుగడ నూతన పంథాలోనే ముందుకు సాగాలి. అప్పుడే సామాజిక మార్పు సాధ్యపడుతుంది.

సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని పరిశీలించే తత్త్వం ఎప్పుడు అలవడుతుందో అప్పుడే ప్రతి పూర్వపు విలువనూ ప్రశ్నించడం తప్పని సరి అవుతుంది. దేవుడు, కులం, మతం, మూఢవిశ్వాసాలు, పాపపుణ్యాలు మొదలగు అనేక పూర్వ జీవిత బంధాలను ఛేదించుకొని విశాల ప్రపంచం వైపు దృష్టి సారించి, సామాజికంగా వచ్చే మార్పుల్ని గమనిస్తూ వానిని శుభపరిమాణాలుగా భావించి హృదయపూర్వకంగా స్వీకరించ గలిగినపుడు సమసమాజ నిర్మాణం సాధ్యపడుతుంది. సంభవిస్తుంది.

దేశాన్ని పారిశ్రామికంగా వృద్ధి చేస్తే ప్రతివ్యక్తి సంపన్నుడౌతాడని తద్వారా దేశం సుసంపన్నం కాగలదని సమాజంలోని సకల విధ సమస్యలకు ఇదొక్కటే పరిష్కార మార్గమని ఒక భావం ప్రబలంగా నేటి కాలంలో స్పష్టపడుతూంది. నిజమే, దీని వల్ల భౌతికమైన అర్థ సంపద లభిస్తుంది. కాని అంత మాత్రం చేత అతనికి కావలసినవన్నీ లభించాయని అనుకోలేము. సంపద కలిగినంత మాత్రాన సంపూర్ణ మానవుడు కాగండని చెప్పగలమా? అంతని నైతిక ప్రవృత్తి మాటేమిటి? వీటి ముందు సంపద విలువ అతి చిన్నది కాదా? అతి సూక్ష్మాతి సూక్ష్మమైనది కాదా?

---

1. Future Shok, alvin Toffler, Page 168

తనదైన ధర్మాన్నీ, సంస్కృతినీ విస్మరించి కేవలం భౌతిక సుఖాల మోజులోపడి, మానవ జీవన గమ్యాన్ని చేరుకోలేక కొట్టుమిట్టాడుతున్న నేటి సమాజానికి మార్గ నిర్దేశాన్ని సూచించాలి. ప్రస్తుత దేశకాల పరిస్థితుల్లో వ్యక్తి తన మనుగడను స్థిరపరచుకోగలగాలి. ఒకప్పటి సామాజిక పరిస్థితులు వేరు. నేటి కాలంలో వ్యక్తి అనేక సమస్యల మధ్య సతమత మౌతున్నాడు. అతని సమస్యలకు సత్వర పరిష్కారాన్ని కోరుకుంటున్నాడు. ఆ పరిష్కారం ఏరకంగా లభించినా అతడు ఆచరించడానికి సంసిద్ధుడై యున్నాడు.

ఒక వ్యక్తినిగాని, సమాజాన్నిగాని ప్రభావితం చేయగలిగే శక్తి సాహిత్యానికి ఉంది. అట్టి సాహిత్యం సంకుచితమైనదిగాకాక దేశకాల పరిస్థితుల్ని దర్పణంలో ఎలె చూపగలిగితే ఆ సాహిత్యం పదికాలాలపాటు ప్రజల నాలుకలపై కదలాడుతుంది. ఆ కవి ప్రజలగుండెల్లో గూడుకట్టుకొని కాపురముంటాడు. కవియన్నవాడు అతి సహజంగా వచ్చే సామాజిక మార్పుల్ని హృదయపూర్వకంగా స్వాగతించగలగాలి. అప్పుడే అతని హృదయపు లోతుల నుండి సామాజిక ప్రయోజనాన్ని కలిగించే మంచి కవిత్వం ఉద్భవిస్తుంది.

కళాజగత్తులో తౌర్యత్రికంగా తన ప్రతిభను చాటుకుంటూ, తనకంటూ ఒక ప్రత్యేకతను సాధించుకున్న హరికథా ప్రక్రియను కొందరు సాహితీ ప్రక్రియగా పేర్కొనడం జరిగింది. అట్టి ఈ ప్రక్రియా రచనలోను, ప్రవచనంలోను కాలానుగుణంగా వచ్చిన మార్పులు ఈ ప్రక్రియ యొక్క ఔన్నత్యానికి ప్రతీకలు.

హరికథకు వ్యుత్పత్త్యర్థం చెప్పవలసి వచ్చినపుడు "హరిని గూర్చి చెప్పు కథ" అని మాత్రమే చెబితే దాని పరిధి చాలా సంకుచితమై పోతుంది. కాని ఒకనాటి హరికథలు నిజంగా హరికథలే. అవి కేవలం భగవత్సంబంధిత గాథలకే పరిమితం. కాని కాలక్రమంలో భక్త మీరా, సిరియాళ, భక్తధ్రువ మొ॥ భగవద్భక్తుల గాథలు, స్వామి వివేకానంద, రామానందుడు, రామానుజుడు, ఏసు చరిత్ర, మహమ్మద్, బుద్ధ చరిత్ర మున్నగు మత ప్రవక్తల జీవిత చరిత్రలు కూడా హరికథల పేరులోనే ప్రవచించబడుచున్నవి. వీనిని సామాజికులు అత్యంత ఆదరంతో స్వీకరిస్తున్నారు కూడా.

"అంబేద్కర్, గాంధీ, రాజారామ్మోహన్ రాయ్, సుభాష్ చంద్రబోస్, మొ॥ రాజకీయ నాయకుల కథలు, క్రిప్స్ రాయబారం, క్విట్ ఇండియా, సర్వోదయ లక్ష్యం మొ॥ రాజకీయ సంఘటనలకు సంబంధించిన కథలు పరిగణించదగిన

సంఖ్యలో వెలువడ్డాయి" అని చెప్పిన శ్రీ డా॥ తూమాటి దొణప్పగారి పలుకులు ఈ ప్రక్రియా విశేషాన్ని మరింత విశాలంగా నిరూపించాయి. ఇవేకాకుండా వరకట్న సమస్య, నిరక్షరాస్యత మున్నగు అనేక అంశాలను స్వీకరించి, హరికథద్వారా వ్యక్తిగత సమస్యలను పరిష్కరించి, సామాజిక చైతన్యాన్ని కలిగించి, తద్వారా సామాజిక ప్రయోజనాన్ని సాధించవచ్చని ప్రశ్నావళికి సమాధానాలు పంపిన విజ్ఞులు నిరూపించారు.

1. ఆచార్య శ్రీ యస్.వి. జోగారావుగారు ఈ ప్రశ్నకు సమాధానంగా "హరికథ ద్వారా అందించే సందేశం ద్వారా" వ్యక్తిగత సమస్యలు పరిష్కరింపబడతాయని అభిప్రాయపడ్డారు.

2. ఆచార్య శ్రీ చల్లా రాధాకృష్ణ శర్మగారు ఈ విషయంలో తమ అభిప్రాయాన్ని తెలియచేస్తూ, హరికథలో ప్రవచనం "ఉపదేశాత్మకంగా ఉంటుంది కాబట్టి శ్రోతలు తమ మనోభావాలను మార్చుకొనగలరు" అని తెలియజేశారు. ఇంచుమించు ఆచార్య దేవులిరువురు ఒకేరకమైన అభిప్రాయాన్ని అందిస్తూ హరికథా ప్రక్రియ నేటి సమాజంలోని మానవుని యొక్క వ్యక్తిగతమైన సమస్యలను కూడా పరిష్కరిస్తుందని భావించారు.

3. శ్రీ యస్. రాజన్నకవిగారు ఈ సందర్భంలో తమ అభిప్రాయాన్ని ఈ క్రింది విధంగా తెలియజేశారు.

"హరికథల ద్వారా సామాజిక స్పృహ కలిగించవచ్చు. ఏ విషయానికైనా బహుళ ప్రచారం రావాలంటే హరికథ ప్రధాన సాధనం. దీనివల్ల వ్యక్తిగత సమస్యలను సమరించుకొనవచ్చును."

4. సుప్రసిద్ధ హరికథకులు శ్రీ దోర చినబాబుగారి అభిప్రాయం ప్రకారం "సగటు మనిషి తనదైనందిన జీవిత పోరాటంలో విసిగి, హరికథా శ్రవణం చేస్తే పారలౌకిక సాధకము, దైవచింతన ప్రాధాన్యముగల ఈ ప్రక్రియ అతనికి మనో నిగ్రహాన్ని ఉదాత్తమైన ఆలోచనలను ప్రేరేపించి, ఆత్మశాంతిని చేకూర్చి, కార్యోన్ముఖుణ్ణి చేయగల అవకాశం ఈ హరికథా ప్రక్రియలో అమితంగా కనిపిస్తుంది."

సమస్యా పరిష్కారం బహుళ ప్రచారం వల్ల జరిగినా, పవిత్ర సందేశం ద్వారా జరిగినా మొత్తం మీద హరికథా శ్రవణం వలన సమాజంలోని వ్యక్తియొక్క వ్యక్తిగత సమస్యలు పరిష్కరింపబడతాయనేది పైన చెప్పబడిన అందరి అభిప్రాయాలూ స్పష్టపరుస్తున్నవి.

5. సుప్రసిద్ధ భాగవతులు శ్రీ బుఱ్ఱా శివరామకృష్ణ శర్మగారు హరికథ వ్యక్తిగత సమస్యలను ఏ విధంగా పరిష్కరింపగలదో ఉదాహరణ పూర్వకంగా తెలియజేశారు.

"హరికథ ద్వారా వ్యక్తిగత సమస్యలు పరిష్కారమౌతాయి. ఉదాహరణకు రామాయణ కథాగానం వింటూంటే శ్రీ రామచంద్రుని జీవితంలో ప్రత్యణువు మానవ జీవిత వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతుంది.

1. భార్యాభర్తల సమస్యలకు సీతారాముల జీవితం పరిష్కార మార్గం.

2. ఆస్థి తగాదా సమస్యగా మారినపుడు శ్రీ రామభరతలక్ష్మణుల త్యాగ భావం అలవరచుకుంటే సమస్య దానంతటదే పరిష్కారమౌతుంది.

3. మందరవృత్తాంతాన్ని మనసుకు పట్టించుకుంటే. సహజంగా కొంపలు తీసేవారి పద్ధతి గమనించి అట్టి సమస్య మనకు కలిగిన నాడు చెప్పుడు మాటలు వినడమనే తప్పుడు పనిచేయకుండా మనల్ని మనం రక్షించుకోవచ్చును.

4. వాల్మీకి చరిత్రను మననం చేసుకుంటే ఒక దుశ్శీలి భగవన్నామంతో తన దురలవాట్లు పోగొట్టుకొనవచ్చునని తెలుసుకొని, అట్టి మార్పుకు ప్రయత్నించి కృతకృత్యుడు కావచ్చును.

5. ప్రతి ఇతివృత్తానికి కథానాయకుడు, నాయికా సహజంగానే ఉంటారు. కథాకథన క్రమంలో వారికి సమస్యలు కలిగిన విధానము, అవి పరిష్కరింపబడిన సన్నివేశము మున్నగునవి పరిశీలిస్తూ, కథా శ్రవణం చేయగలిగితే వ్యక్తిగత సమస్యా నిర్మూలనకు హరికథ దివ్యౌషధమని గర్వంగా చెప్పవచ్చును.

6. డా॥ శ్రీ బ్రహ్మానంద గారు తమ అభిప్రాయాన్ని అల్పాక్షరాల్లో అనల్పార్థాన్నిచ్చే విధంగా సంక్షిప్తంగా పేర్కొంటూ "సంస్కరణ"ద్వారా వ్యక్తిగత సమస్యలు పరిష్కరించవచ్చని చెబుతూ, 'వివాహం, మరణం – ఈ సందర్భాల్లో ఇవి ఇలాగే ప్రవేశించాయి" అని తెలిపారు.

నిజానికి హిందూ సంప్రదాయంలో ఏదైనా ఒక శుభ కార్యం జరుపుకొనే ముందు భగవత్సంబంధితమైన ఏదో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సనాతనంగా వస్తున్న ఆచారం. ఉదాహరణకు వివాహ సందర్భం, నూతన గృహ ప్రవేశం ఇత్యాదులు. వివాహసందర్భంలో ఏర్పాటు చేసే కార్యక్రమం హరికథ అయినట్లయితే సహజంగా ఏదో ఒక కళ్యాణ గాథను మాత్రమే కథారూపంగా చెప్పడం జరుగుతుంది. అలా చెప్పబడే హరికథలో స్త్రీపురుషుల పరస్పరాకర్షణ దగ్గర నుండి వివాహ వ్యవస్థ

యొక్క ప్రాధాన్యతనూ వివాహానంతరం భర్తపట్ల భార్య, భార్యపట్ల భర్త ప్రవర్తించాల్సిన తీరుతెన్నులను వివరిస్తూ,

శ్లో॥ కార్యేషు దాసీ కరణేషు మంత్రీ
భోజ్యేషు మాతా శయనేషు రంభా
రూపేచ లక్ష్మీ క్షమయా ధరిత్రీ
షట్కర్మయుక్తా : కులధర్మ పత్నీ”

అనే లక్షణాలు ఉండాలని అమ్మాయికి, భార్యను తన వంశం నిలిపే పవిత్రమూర్తిగా భావించి, ఆమె ఎడల జీవితమంతా కృతజ్ఞతా భావంతో ఉండాలనే విషయాన్ని అబ్బాయికీ విడమరచి చెప్పి, వారి అన్యోన్య దాంపత్యం అందరికీ ఆదర్శం కావాలని ఒక కథకునిగా మాత్రమే గాక శ్రేయోభిలాషిగా వారిని ఆశీర్వదిస్తూనే జ్ఞానబోధ చేస్తాడు. అందుకనే బహుశా ఈ సందర్భంలో ఎక్కువగా హరికథనే ఏర్పాటు చేస్తారు. ఈ రకంగా కథకుడు వధూవరుల వ్యక్తిగత జీవితంలోనికి ప్రవేశించి, కర్తవ్య బోధ చేయడం ద్వారా వారి వ్యక్తిగత బాధ్యతల్ని తెలియజేస్తాడు.

ఇక మనదేశంలో కొన్ని కొన్ని ప్రాంతాలలో మరణించిన పిదప జరిగే కార్యాలలో కూడా ఈ హరికథలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అప్పుడు కూడా కథకుడు సందర్భాన్ని బట్టి భారత గాథనో, మరింకేదైనా చక్కని ఇతివృత్తాన్నో తీసికొని, సందర్భానుసారంగా దివంగత వ్యక్తి యొక్క గుణగణాలను ప్రస్తావిస్తూ “జాతస్య మరణం ధృవం” అనే సత్యాన్ని అతని బంధుకోటికి వివరిస్తూ, చనిపోయిన వ్యక్తి ఆత్మశాంతికై ప్రార్థనలు జరుపుతాడు.

బహుశా డా॥ బ్రహ్మానంద గారి సమాధానంలో ఇంత వివరణ ఉన్నదని నా అభిప్రాయం.

ప్రముఖులు, విద్యావంతులు శ్రీ అల్లిక కేశవరావుగారు కూడా ఈ సందర్భంలో తమ అభిప్రాయాన్ని తెలయజేస్తూ – “భారత రామాయణ గాథలు, భక్తుల గాథలు, హరికథలుగా ప్రచారంలో ఉన్నవి. అందులో అనేక పాత్రలు, వాటి జీవితాలు విపులంగా, సవ్యాఖ్యానంగా కథాకథనంలో వివరించబడతాయి. వాటిని అర్థం చేసుకోగలిగితే ఈ నాటి వ్యక్తులకు ఎదురౌతున్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు సులువుగానే దొరుకుతాయి” అని పేర్కొన్నారు. వీరి అభిప్రాయం ప్రకారం కథల్లో వచ్చే పాత్రలు దుర్మార్గమైనవైనా నీతి నియమాలు కలవైనా ఆయా

గాథలో ఎదురయ్యే సమస్యలను లేని సమన్వయంగా సమన్వయించుకొని వ్యక్తిత్వానికి కావలసిన పరిష్కారాన్ని స్వీకరించగలుగుతాడు.

ఇలాంటి అభిప్రాయాలనే యింకా అనేక మంది తెలియజేశారు. సకల కళా సమాహార రూపంగా పేర్కొనబడుతున్న ఈ హరికథా ప్రక్రియ నేటి మానవునికి అనేక విషయాలను బోధించేదిగా ఉన్నపుడే ప్రేక్షకుడు ఈ ప్రక్రియ వైపు ఆకర్షితుడౌతాడు. అప్పుడే ఈ ప్రక్రియ నిజమైన సామాజిక ప్రయోజనాన్ని సాధించగలుగుతుంది.

పైన పేర్కొనబడిన సమస్యలకు పరిష్కారం చూపించాలన్నా సామాజిక ప్రయోజనాన్ని సాధించాలన్నా హరికథా ప్రక్రియలో కేవలం హరిభక్తిని మాత్రమే ప్రబోధించడం కంటే మానవుని కర్తవ్యోన్ముఖునిగా చేయడమే ఉత్తమమైన మార్గం. ఈనాడు హరికథా కళలో పరిణతి సాధించిన కళాకారులు ఆంధ్ర దేశంలో ఎందరో ఉన్నారు. వీరందరూ పూర్వకాలం నుంచి అనుస్యూతంగా వస్తున్న భారత రామాయణ గాథలను మాత్రమే కాకుండా ప్రజల్లో దేశభక్తిని కలుగజేసే అల్లూరి సీతారామరాజు, శివాజీ చరిత్ర, ఝాన్సీరాణి మున్నగు ఇతివృత్తాలను కథల రూపంగా చెబుతూనే ఉన్నారు. కాని అలా చెప్పేవారి సంఖ్య చాలా తక్కువగా ఉన్నది. కొన్ని కొన్ని ప్రదేశాల్లో అలాంటి కథలు చెబుతామన్నా వద్దనే వారు కొందరు కనిపిస్తారు. కాని యువతరాన్ని కదిలించగల శక్తి కేవలం దేశభక్తికి, రాజకీయ శక్తికీ మాత్రమే ఉన్నదన్న విషయాన్ని కథకుడు విస్మరించరాదు. ప్రస్తుతం దేశంలో సమస్యలు కోకొల్లలు. ఒక ప్రక్క అణ్వస్త్రాల భయం. మరొక ప్రక్క నిరక్షరాస్యత, వేరొక ప్రక్క సామాజికమైన అలజడులు, రాజకీయ కక్షలు, కులాల కుమ్ములాటలు. కథకుడన్నవాడు పైన పేర్కొనబడిన వాటన్నిటికీ సామాజికులు హర్షించి, ఆనందించే విధంగా పరిష్కారాలను సూచిస్తున్నాడు. అలాగే పురాణ గాథల నుండి సన్నివేశాలను తీసికొని, ప్రస్తుత పరిస్థితులకు సమన్వయించి, ప్రజల్లో ప్రచారం చేయగలుగుతున్నాడు.

అలాగే స్త్రీలకు జరుగుతున్న అనేక అన్యాయాలకు, అక్రమాలకు అనువైన గాథలను వినిపిస్తూ –

శ్లో॥ " యత్ర నార్యస్తు పూజ్యంతే
రమంతే తత్ర దేవతా ।"

అను శ్లోకార్థాన్ని విడమరిచి చెబుతూ స్త్రీలను పరాభవించడం ద్వారా ఏలాంటి

ఫలితాలను ఎదుర్కొన్నారో, రావణ, కీచక, దుర్యోధనాదుల జీవితాలను ఉదాహరణగా చూపిస్తూ ప్రజల్లో నైతిక విలువలను, ఆధ్యాత్మిక సంపత్తిని పెంపొందింప చేయగలుగుతున్నాడు.

హరికథలో భక్తి ప్రబోధం కేవలం భగవద్భక్తిగా మాత్రమే గాక దేశ భక్తిగానూ, సాంఘిక దురాచారాలపై ధ్వజమెత్తే సామూహిక శక్తిగానూ ఉన్ననాడు హరికథ ఏ కాలంలోనైనా సామాజిక ప్రయోజనాన్ని సాధిస్తుందని చెప్పడానికి సందేహించనక్కరలేదు.

"మానవుడు తన జన్మను సార్థకం చేసుకోవాలంటే ఇతరులకు తాను సహాయం చేయగలగాలి. అందుకతడు స్వార్థ చింతనను మాని, పరోపకారత్వాన్ని అలవరచుకోవాలి. ప్రతివిషయాన్ని బాగా ఆలోచించి అడుగు ముందుకు వేయాలి. అప్పుడే సామాజిక విలువలు కాపాడబడతాయి."

"[illegible]క్ష్యతం లేనిదే నవ సమాజ నిర్మాణం జరుగదు. దురాచారాలు మారాలి. సంప్రదాయాలు మారాలి. విశ్వాసాలు మారాలి. పూర్వ చింతన స్థితిలోనే మార్పు రావాలి. అప్పుడే నవసమాజ నిర్మాణం సాధ్యం, సంభవం."[1]

[illegible] చెప్పదలచిన సమత్వాన్ని సమాజంలోని ప్రతివ్యక్తి అలవర్చుకున్ననాడు సహజంగా కులాంతర, మతాంతర వివాహాలు ముందుకు సాగుతాయి. సతీసహగమనం వంటి పీడకలలు ఎక్కడెక్కడా కూడా జరగడానికి అవకాశముండదు. [illegible] మానవుడు అంతర్ముఖుడైనప్పుడే అవుతాడు. బహిర్ముఖుడైనప్పుడే ఉన్నతుడు. [illegible] సందర్భాల్లో అతడు ఒక పరిపక్వ ప్రవృత్తికి చేరువగానే ఉంటాడన్నది సత్యం [illegible].

ఒక రకంగా ఆలోచిస్తే మానవుని జీవితంపై అశేష ప్రభావం గల నిర్ణయాలు రెండు. వాటిలో మొదటిది వృత్తిని గురించినది. రెండవది వివాహాన్ని గురించినది. అయినా ఈ రెండింటి విషయంలోను మన సంఘంలో స్వయం నిర్ణయం పూజ్యం. మన వృత్తిని నిర్ణయించేది కులం. వివాహాన్ని నిర్ణయించేది తల్లిదండ్రులు. స్వతంత్రంగా వృత్తిని ఎన్నుకొనేవారు, స్వయంవరం చేసుకొనేవారు అసలే లేక పోలేదు. కాని అట్టివారు నూటికి ఏ ఒక్కరో మందిని మించరేమో. వ్యక్తిగత జీవితముపై గంభీర ప్రభావం గల రెండు ముఖ్య నిర్ణయాలు కూడా వ్యక్తిగతంగా

---

1. అభిప్రాయాలు - అనుభవాలు అను వ్యాసం - శ్రీ వార్ల వెంకటేశ్వరరావు.

జరగనంతవరకే మన సమాజం. కేవలం ఒక గ్రాత్తం మంద - అని చెప్పిన శ్రీ వార్షారి మాటను పరిశీలిస్తే నేటి సమాజంలోని మానవుని వ్యక్తిత్వం సరియైన పాళ్ళలో అభివృద్ధి చెందడం లేదనేది స్పష్టం. అట్టి మానవుని అజ్ఞానం నుండి సుజ్ఞానం లోనికి, పశుత్వం నుండి మానవత్వం వైపునకు తీసుకొని రావడానికి, అతని జీవితం పట్ల నైతిక విలువల మీద సరియైన అవగాహన అతనికి ఏర్పడడానికి ఒక స్థిరమైన, సంస్కారవంతమైన, సంస్కృతీపరమైన ఆలంబన కావాలి. సంస్కృతికి కుల మత వర్ణాది భేదాలుండవు. అట్టి విభేదాలకు తావిచ్చేది నిజానికి సంస్కృతి కానే కాదు. సాంఘిక జీవనం నుంచి, సమిష్టి అనుభూతులనుంచి, సదవగాహన నుంచి, సహృదయతనుంచి ఆవిర్భవించేది సంస్కృతి. అందువల్ల అది మా[illegible]లను వేరు చేయదు. వారిని దగ్గరకు తెస్తుంది. వారి మధ్య ప్రేమానుబంధాలను పెంపొందింపచేస్తుంది. వారిని సౌమ్యులను చేస్తుంది. [illegible]

అట్టి సంస్కృతీ పరమైనది, సంస్కారవంతమైనది [illegible] కళారూపం హరికథ. కనుక 'హరికథ' అనే ఈ ప్రాచీన [illegible] సమాజంలోని వ్యక్తులకు కర్తవ్యాన్ని నిర్దేశించి, కార్యోన్ముఖులను [illegible] సంపూర్ణ మానవులుగా తీర్చిదిద్దడం ద్వారా ఇది సామాజిక ప్రయోజనా[illegible] చెప్పవచ్చును.

ఇది వైజ్ఞానిక యుగమని మనకు చాలా గర్వంగా [illegible]. మా[illegible] ప్రకృతి శక్తులపై ఆధిపత్యాన్ని సాధించుకోగలిగాడని చాలా పొంగిపోతున్నా[illegible] [illegible]న్ని జయించామని, గ్రహాంతర యానాన్ని కొనసాగించామని మనం ఎం[illegible] ఈనాడు చెప్పుకుంటున్నాము. నిజమే దేశాల మధ్య దూరం నిజంగానే [illegible]. గ్రహాల మధ్య దూరం కూడా తగ్గిందనడంలో సందేహంలేదు. కాని జాతుల మధ్య దూరం మాత్రం తగ్గనేలేదు. హృదయాల మధ్య దూరం మరీ పెరిగిపోతున్న[illegible]. అందుకే జాతీయత ఈనాడు వెల్లువలాయి వేస్తోంది. అందుకే మనిషికీ మనిషికీ మధ్య ఇనుప తెరలు అడ్డుగా నిలిచాయి. నిజానికి మానవుడు ఎంత ప్రగతి సాధించినా, అభివృద్ధి పథంలో ప్రయాణించినా, ఎంతగా ప్రకృతి శక్తులపై ఆధిపత్యాన్ని సంపాదించినా, అతని ప్రతి క్రియ వెనుక ఒక అద్భుత శక్తి ఉంటుంది. ఆ శక్తిని ఒక నాడు దైవంగా పేర్కొంటే ఈనాడు దానిని "సైన్సు" అని కొత్తపేరుతో పిలుస్తున్నాం. మానవ మేధస్సు ఎంతగా పురోగతిలోనికి పయనిస్తున్నా దైవబలం కూడా తోడుగా ఉండ వలెనన్నది అతని అనుభవాలు చెబుతున్నాయి. రెండు చేతుల కలయిక

మంచి చిత్రం ఉత్పన్నమైనట్లు పురుషప్రయత్నమూ, భగవత్సంకల్పము కలిసినపుడే సృష్టి క్రమం వ్యక్రమంగా ఉంటుందన్నది ప్రతివ్యక్తికీ అర్థమయ్యేలా చెప్పగలిగేది, వివృతి చెప్పేది కేవలం హరికథ మాత్రమే అనడంలో సందేహానికి తావులేదు. ఇవి మాత్రమే గాక సామాజిక పరమైన ఇంకా అనేక సమస్యలను హరికథలో పొందుపరచవచ్చు. ముఖ్యంగా వయోజనవిద్య, కుటుంబ సంక్షేమం, స్త్రీ విద్య, సతీసహగమనము, మున్నగు అనేక అంశాలు నేటి కాలంలో ప్రతివారూ ప్రతిపాదించి పరిష్కరించవలసిన తక్షణ కర్తవ్యాలు. హరికథలో వీటన్నిటినీ ప్రస్తావించి ప్రజలలో జ్ఞానబోధ చేసి వారిని చైతన్యవంతుల్ని చేయడానికి ఎంతైనా అవకాశం ఉంది.

ఉదాహరణకు కుటుంబ సంక్షేమాన్ని గూర్చి బోధించ దలచుకున్నపుడు 'భక్తకుచేల' (స్వామి కేశవతీర్థ విరచితము) కథను స్వీకరించి, కథాగమనంలో అనేక పర్యాయాలు అధిక సంతానం ఏవిధంగా అనర్థదాయకమో తెలియజేస్తాడు కథకుడు. అంతటితో ఆగక పరిమిత సంతానం వల్ల కలిగే లాభాలను, సుఖ సంతోషాలను ఎంతో విపులంగా ప్రవచించి, శ్రోతలలో ఆలోచనను రేకెత్తించి, తద్వారా సామాజిక ప్రయోజనాన్ని సాధిస్తాడు.

అలాగే వయోజన విద్య, స్త్రీవిద్య మున్నగు వాటిని ప్రచారం చేయదలచినపుడు సుప్రసిద్ధ హరికథకులు శ్రీ రాజశేఖరుని లక్ష్మీపతిరావు గారిచే రచింపబడిన 'కరుణామయి' అనే హరికథను స్వీకరించి, పై విషయాలకు సంబంధించిన అనేక అంశాలను సామాజికుల మనసున కెక్కేటట్లు సున్నితంగా బోధిస్తూ, తన వంతు కృషిని సాగిస్తున్నాడు కథకుడు.

'కరుణామయి' అనే కథను గూర్చి శ్రీ లక్ష్మీపతి రావుగారిని ప్రశ్నించినపుడు ఈ కథ వయోజన విద్యా కార్యక్రమంలో ఈ మధ్య ఆల్ ఇండియా రేడియో విశాఖపట్నం వారు ప్రసారం చేశారని చెప్పారు. ఇందలి ఇతివృత్తం నిరక్షరాస్యులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రస్తావిస్తూ, వాటికి పరిష్కార మార్గాలను సూచించడమనియు, అక్షరాస్యత ద్వారా మానవ మనుగడను ఎంతటి సుఖప్రదంగా, శుభప్రదంగా మార్చుకొనవచ్చునో ఈ కథలో సుస్పష్టంగా తెలియ చేయబడుతుందనియు చెప్తూ, ఈ కథ కేవలం రేడియో కథగానే మిగిలిపోకుండా ప్రజా సమూహంలో కూడా ప్రదర్శనలివ్వడం జరిగి, జన సామాన్యం లోనికి బాగా చొచ్చుకొని పోయి, మంచి ఫలితాలను సాధించినది శ్రీ లక్ష్మీపతి రావు గారు సంతృప్తికరంగా సమాధానమిచ్చారు.

"నరకాసుర వధ", "మహిషాసుర మర్దని" మున్నగు పురాణ ప్రసిద్ధ గాథలను హరికథా రూపంగానే చెబుతున్నపుడు, సత్యభామ, ఆదిశక్తి మున్నగు స్త్రీ పాత్రల ద్వారా స్త్రీ యొక్క ఔన్నత్యాన్ని చాటుతూ, పురుషునికంటే స్త్రీ ఏ విషయంలోనూ తక్కువ కాదని చెబుతూ ఆ విషయంలో సమాజంలో పాతుకుపోయిన న్యూనతా భావాన్ని తొలగించడానికి పురాణ ప్రసిద్ధమైన, చరిత్ర ప్రసిద్ధమైన అనేక పాత్రలను ఉదహరిస్తూ, స్త్రీలలో నవచైతన్యాన్ని కలిగిస్తాడు కథకుడు. తద్వారా స్త్రీ స్వేచ్ఛ, స్త్రీ విద్య మున్నగు అనేక అభ్యుదయ భావాలను సామాజికులలో రేకెత్తించి, సామాజిక ప్రయోజనాన్ని సాధిస్తాడు.

ప్రస్తుత కాలంలో హరికథలలో ఇన్ని మార్పులు వచ్చినా ఈ ప్రక్రియా రచనలో ఇంకా నవ్యతను ఆశించిన కొందరు శిష్టసాహిత్యంలోని గుడుగుడు గుంచపు కథావస్తువుల మూసపాత్ర తత్త్వాన్ని వ్యాఖ్యానించడం ప్రారంభించారు. ఇట్టి వారిలో శ్రీ జాషువా ఒకరు. సాహితీ రంగంలో జాషువా ఎంత ముఖ్యులో సామాజిక విప్లవంలో కూడా ఆయన అంత ముఖ్యులు కనుకనే హరికథల విషయంలో ఆయన యిలా ప్రశ్నించారు.

సీతారాముల పెండ్లి పేరంటములున్ శ్రీ కృష్ణురాధా రతుల్
త్రేతా ద్వాపర యజ్ఞకర్మల వినాలేవో కథా వస్తువుల్
చేతన్ ఘంటము బట్టి వెట్టె కవియున్ చింతింపడేవాడు నీ
భ్రాతృక్లేశము లీక్షుధార్తి భరతాంబా దీర్ఘ దారిద్ర్యముల్

అని నవయుగ కవి చక్రవర్తులు వాపోవడం సహజమే. "ఇతిహాసపు చీకటి కోణం అట్టడుగున పడి కాన్పించని కథలన్నీ కావాలిపుడు..." అని నిగ్గదీసి అడిగిన శ్రీ శ్రీ వాదన సబబే అనిపిస్తుంది. అందుకే ఈ పలుకుల్లో ఉ[illegible]యితీని, వాస్తవాన్ని గుర్తించిన హరికథా రచయితలు వస్తు స్వీకారం విషయంలో విశేషమైన మార్పును ప్రదర్శించారు. తత్ఫలితంగా హరికథా వస్తువులలో సామాన్య ప్రజా జీవిత రేఖలు అనేకం గోచరిస్తున్నాయి. ప్రస్తుతం హరికథా వాఙ్మయ శాఖ తడవని అంశమంటూ కనిపించదు.

ఈనాటి కథకులలో చాలామంది తమ కథాకథనం ద్వారా సామాజిక ప్రయోజనం సాధించడానికి విశేష కృషి సల్పుతుండడం మనకు తెలిసిన విషయం. ఇందుకుగాను ఈ ప్రక్రియకు ప్రభుత్వం సహకరించడం మరొక విశేషం. ఈ ప్రయత్నంలో కథకులు పైన పేర్కొన్న సమస్యలే కాకుండా దళిత జనాభ్యుదయానికి సంబంధించిన

అనేక అంశాలను కూడా తమ కథలలో చొప్పించి, సామ్యవాద సిద్ధాంతాలను బలపరుస్తూ, సమసమాజ స్థాపనకై కృషి చేస్తున్నారని చెప్పక తప్పదు.

దేవుడు పేరుతో, మతం పేరుతో, కులం పేరుతో జరుగుతున్న దోపిడీని, బట్టబయలు చేస్తూ, "సమాజంలోని నిమ్నజాతి ప్రజలు పెట్టి పుట్టినవారు కాదు" అనే మూఢ విశ్వాసాలను పటాపంచలు చేసి వారి హీన స్థితికి కారణ భూతమైన పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థ మీద తిరుగుబాటు చేసే అనేక అంశాలు కల కథలను స్వీకరించి, సామాజిక, అసమానతలను రూపుమాపడానికి ప్రయత్నిస్తున్నారు ఈనాటి హరికథకులు.

పురాణేతి హాస కథల్లో నిమ్న జాతులపట్ల భారత జాతి ప్రదర్శించిన పరమోన్నత గౌరవం, నాయక పాత్రలుగా నిమ్నజాతులను చిత్రించడం ద్వారా ఈనాటి కవులు, రచయితలు వారిపట్ల కనపరచిన ఆదరణ, ఆప్యాయతలు, హరికథా వాఙ్మయంలో విశేషంగా కనిపిస్తాయి. శ్రీ కేశవతీర్థస్వామిగారు రచించిన "భక్తకన్నప్ప", ఆదికవి వాల్మీకి, శ్రీ కన్నయదాసుగారి "శ్రీ రోహి కబీరు దాసుల సంవాదం", శ్రీ కొమ్మూరి బాలబ్రహ్మానంద దాసుగారి "భక్త నందనార్", వీరేశలింగంగారి "సిద్ధయ చరిత", శ్రీ మాదిరెడ్డి వారి " శబరి చరిత్ర", శ్రీ తుమ్మల వారి "నామదేవ గోరాకుంబార్" మున్నగు ఇతివృత్తాలన్నీ, దళిత జనాభ్యుదయానికి బాటలు తీస్తూ వ్రాసినవి. అట్టి అంశాలకు మరింత స్ఫూర్తిని కలిగించడం కోసం కథకులు అభ్యుదయ కవులు వ్రాసిన అనేక పద్యాలను, గేయాలను తమ కథలలోనికి ఎంచుకొని సర్వస్వతంత్రంగా వ్యవహరిస్తూ దళిత జన అభ్యుదయమే లక్ష్యంగా కథను కొనసాగిస్తున్నారు. ఈ విధంగా ఈనాటి హరికథా వాఙ్మయంలో దళిత జనాభ్యుదయాంశమే చోటు చేసుకుంటుందని చెప్పడానికి మరికొన్ని ఉదాహరణలు:

శ్రీ పరిమి సుబ్రహ్మణ్యంగారిచే రచింపబడిన "కర్ణచరిత్ర"లో కురుపాండవుల అస్త్ర విద్యా ప్రదర్శన సందర్భంలో కర్ణునుద్దేశించి కృపాచార్యులు " మాఅర్జునునితో పోరు సల్పు నీది ఏ కులము? - వివాహశ్చ - వివాదశ్చ సమమోరేవ శోభతే" అన్నట్లు ఇతనితో పోరాడే ముందు నీ కుల గోత్రాలు వివరించు " అని ప్రశ్నించినపుడు కర్ణుడు చిన్నబోయి, మనసులో కుమిలిపోతూ తనలోతాను "అతులిత వీరము అత్యద్భుతాలకు అంటరాదు ఇదిలోకనైజమ్ము, చంద్రుని యొక్క చల్లని వెన్నెల కంటే దానిలోని కళంకాన్ని ముందుగా గుర్తించడం సహజం" అనుకుంటూ ఉండగా సుయోధనుడు లేచి -

కులము గలాడు శౌర్యము నకుంఠితనేల గలవారు ముప్వురీ

యిలపయి రాజనామము వహింపగ నర్హులు వన యేని పీ

రలుగన నంగరాజ్యమిడి రాజుగ జేసెద నేడె చూడుఁడి

య్యలఘు పరాక్రమమ్మును నటంచు సుయోధనుడిట్లొనర్చినన్

అంటూ ఆనాడు అంత్యకులజుల పట్ల సమాజంలోని హీనభావాన్ని ఎదిరించి అంగరాజ్యాభిషిక్తుని చేయడం ద్వారా కర్ణుని నాయకుని చేశాడు.

కబీరు కథలో కుల భేదాలను, మూఢ మతాచారాలను అత్యంత తీవ్రంగా ఖండిస్తూ కబీరు చేతనే అనేక గేయాల రూపంగాను, కీర్తనం రూపంగాను కవులు పలికించారు.

"మనిషిని తాకితేనే మైలపడ్డానని
నువ్వు స్నానం చేస్తున్నావు
తాకితేనే మైలపడే నువ్వు
తాకిన వాడికన్నా తక్కువ స్థాయికి చెందుతావా?
అని సూటిగా ప్రశ్నిస్తాడు.

వాల్మీకి కథలో వాల్మీకి పూర్వభాగమంతా మహాభయంకరమైన వ్యక్తిగా జాలి, దయ మున్నగు అంశాలకు తావీయని నీచునిగా చిత్రిస్తూ –

"బాటసారుల పాలిటి – ప్రాణ గొడ్డ
మాకిరాతుడు వానికి – ట్లనుదినంబు
హత్యలును నేరములు చేయు – టన్న మంచి
నీళ్ల చెల్లాటమే యెట్టి నీచ నరుడో"

అని పలికిన కవి ఉత్తర భాగమంతా అతని వ్యక్తిత్వాన్ని తీర్చి దిద్ది, మనిషి మనుగడకు ఆధారం అతని పుట్టుక కాదని, పెరిగిన వాతావరణమేనని నిరూపిస్తూ అతని నొక మహనీయ వ్యక్తిగా రూపొందింప చేశారు కవి.

అదే విధంగా ఏకలవ్య కథ చెప్పినపుడు కథలోని అంశాలతోబాటు ఇతర కవుల పద్యాలను కూడా కథకులు చేర్చి, కూర్చుకొనే స్వాతంత్ర్యం కలిగిన వారు కనుక

శిష్య బొటన వ్రేలు ఛేదించినపుడే
గురుని శిరముదొరలె ధరణి మీద

ఎట్టిఘనుడు ద్రోణుడేకలవ్యుని కంటె
గొప్పవాడు కాడు కుటిలుడెపుడు"1

ఆ సందర్భోచిత పద్యంతో సామాన్య అసమానతలను తొలగించడానికి [illegible]డు.

"కులతత్వాన్ని నిరసించి, కుల ధర్మాన్ని దుయ్యబట్టి, కులంపునాదుల్ని కదిలించి, కులం దోపిడిని ఎదిరించి, కులం కుళ్ళను కెళ్ళగించి, కులం రొంపిని [illegible]డుగట్టి సమకట్టిన మొదటి విప్లవ ప్రజాకవి వేమన. సమాజ గర్భంలోకి చొచ్చుకు పోయి, సమకాలీన సామాజిక హృదయానికి అద్దం పట్టిన గుండెగల కవి వేమన. మానవ ధర్మానికి, మానవతోద్యమానికి గుండెలర్పించిన గండర గండుడు వేమన"! అని ప్రస్తుతించబడిన "యోగివేమన" చరిత్రద్వారా

"పుట్టువారికెల్ల నొక్కకంచము పెట్టి
పొత్తుగుడిపి కులము పొలియ జేసి
తలను చెయ్యిపెట్టి తగనమ్మజెప్పరా"

ఆనాడు బోధించిన చాపకూటి సిద్ధాంతాన్ని సామాజికుల హృదయాల్లో సూటిగా నాటుకొనేలా చెప్పి సామాజికులలో సాంఘిక చైతన్యం తీసుకొని రావడానికి ఎంతగానో కృషి చేస్తున్నారు నేటి కథకులు.

[illegible] సందర్భోచితంగా అతడు చెప్పే విషయాలలో నిమ్న జాతులను గూర్చి వ్రాసిన జాషువా వంటి చక్కటి కవుల నుండి అనేక పద్యాలను ప్రజలకు నచ్చేలా వారు మెచ్చేలా తన కథకు పుష్టిని కూర్చుకోవడంతో పాటు సమసమాజ నిర్మాణానికి సమాయాత్తమౌతూ వివరిస్తాడు. ఇందుకొక ఉదాహరణ !

"పంచమవర్ణ యంబు ప్రభవించిన వ్యాసుని దివ్యవాణిలో
మాదిగలెందురా? రుధిర మాంసములుంగల అంటరానివా
రేదియు వాసులక్కట కటా తలపోసిన నల్లగుండెలో
సోదరులు మోసులెత్తును గృకోదరి యెట్లు సహించుకొందువో"2

ఈ సందర్భంలో అంబేద్కర్ సమసమాజ నిర్మాణం కోసం సామ్యవాద సిద్ధాంతాలను ప్రతిపాదిస్తూ ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొని రావడాన్ని జాషువా

---

1. [illegible] గీత - శ్రీమాన్ నందూరి రామకృష్ణమాచార్య - పుట 71.
2. పంచముడు - జాషువా ఖండకావ్యం - 2వ భాగం, పుట 35

[illegible]రచన తీరు

భీమాభిఖ్యుడు న్యాయ శాస్త్రంబూని అంబేద్కరు డస్పృశ్యతా
ధూమజ్వాలలి గ్రాగు సోదర జన స్తోమార్థమై శాంతి సం
గ్రామోద్దండులతో నెదిర్చి జయశంఖంబెత్తి యావజ్జగం
బామోదింపగ నిద్రమేల్కొలిపె నాడాత్మీయ జాతీయులన్
"శిలలు కరిగి భాష్పజలములు జిమ్మగా
పలికినాడు విమ్నజాలి చరిత్ర
అనుభవించె దుర్భరాస్పృశ్యతా క్రూర
కఠిన సింహదంష్ట్రికల శ్రమంబు"

ఇట్టివే స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఆంధ్రులు ముక్త కంఠంలో పాడిన "మాలలు మాత్రం మనుజులు కారా, మాలల కోసిన రక్తము [illegible]" మున్నగు పాటలు. కనుక ఒక ప్రక్క కథాకథనాన్ని కొనసాగిస్తూనే [illegible] కథకుడు ఆయా సందర్భాలననుసరించి పరకట్ల [illegible] అభ్యున్నతికి అవసరమయ్యే అనేక అంశాలను [illegible]. [illegible] హరికథా వాఙ్మయం సమాజంలోని అనేక సమస్యలను [illegible] పరిష్కారమార్గాలను సూచిస్తూ ప్రజలకు జ్ఞానబోధను, కర్తవ్యబోధ [illegible] నిస్సందేహంగా సామాజిక ప్రయోజనాన్ని సాధిస్తున్నాయి.

కథకుని ప్రవచనం సామాజికునికి ఆకర్షణీయమై, [illegible] యోగ్యంగానే ఉంటుంది కనుక, తాను చెప్పదలచుకున్న [illegible] కొండంతలుగా చెప్పేనేర్పుకూడా అతనికి సహజంగానే [illegible] సాంఘిక సంక్షేమం కోసం కోట్లాది రూపాయలను [illegible] చేస్తున్న నేటి ప్రభుత్వానికి వ్యయ భారాన్ని తగ్గిస్తూ తానొక్కడే అనేక ప్రచార [illegible] మిన్నగా పైన సూచించిన సమస్యలను తన మాటల [illegible]. [illegible] వైదుష్యంతో విద్వత్ప్రకర్షను ప్రదర్శిస్తూ, పరిష్కారాలను సూచిస్తూ [illegible] ప్రచారాన్ని నేటి కథకుడు సాగిస్తూ హరికథ ద్వారా సామాజిక ప్రయోజనాన్ని సాధిస్తున్నాడు. ఇక్కడ ఇంకొక్క విశేషమేమంటే కథకుడు ఒక సినిమాలాగానో, దూరదర్శన్ లాగానో, రేడియోలాగానో కాక సామాజికులతో ప్రత్యక్ష సంబంధాలను కలిగి ఉంటాడు కనుక అప్పటికప్పుడు వారికి కలిగే సందేహాలను నివృత్తి చేసే అవకాశం ఉంటుంది. ఇంతకు ముందు ప్రస్తావించిన భయంకరమైన సమస్యలు [illegible]

రాష్ట్రానికో సంబంధించినవి కావు. ఇవి ఒకరకంగా యావద్భారతావనికి పీడకలలు ఎంటివి. వీటి నివారణకు పూనుకోవడం భారతీయునిగా జన్మించిన ప్రతి ఒక్కరి బాధ్యత. ఈ బాధ్యతను తెలియజేసే అవకాశం హరికథలో ఎక్కువగా ఉంటుంది. అట్టి ఈ ప్రక్రియ ద్వారా కేవలం సామాజిక ప్రయోజనాలను మాత్రమేగాక జాతీయ ప్రయోజనాన్ని దేశీయ సమైక్యాన్నీ సాధించగలమని చెప్పడం సాహసం కాదనుకుంటాను. కనుక విశిష్టమైన ఈ ప్రక్రియా విశేషం ద్వారా జాతీయ సమైక్యాన్ని కూడా సాధించవచ్చు.

హరికథా ప్రక్రియ – జాతీయ సమైక్యము

మానవ హృదయం సరళమై నిర్మలత నందినపుడే సమాజం ఉత్తేజితమై ఉన్నత స్థితినందుకుంటుంది. ఒకరకంగా చెప్పాలంటే సమాజానికి విజ్ఞాన సంస్కృతి ప్రదాతలు కళాకారులు మాత్రమే. మానవ హృదయ పరివర్తనం క్రమ కళారాధనము వలన కలుగుతుంది. " **One good mother is worth a hundred school masters**" విదూషీమణియైన ఒక్క తల్లి పాఠశాలలోని నూర్గురు ఉపాధ్యాయులకంటే శ్రేష్టము అని చెప్పబడినట్లుగా ఒక్క కళాకారుడు సంస్కారవంతుడైతే అతని ద్వారా సమాజమంతా సంస్కారపూరితం కాగలదని చెప్పడంలో ఎంతో నిజమున్నది. నిజమైన ఆనందాన్ననుభవించే హృదయం రాగద్వేషాలకతీతమై, ప్రేమాన్వితమై, సర్వులను సమభావంతో స్వీకరించగలుగుతుంది. మానవుని నిర్మల జీవిత నిర్వహణకు ఇంతకన్నా కావలసినదేముంది.

కళాకారుని చిత్త శుద్ధిపైనా, చిత్తప్రవృత్తిపైనా సామాజికులకు నమ్మకము, విశ్వాసము కలిగితేనే కాని రసానుభూతి యథాతథంగా కలుగదు. ప్రేక్షకాసక్తిని పురస్కరించుకొని, ప్రక్రియను నడువగలిగిననాడే సామాజికుల మనసులను దోచగలుగుతాడు. వారి మన్ననలనూ పొందగలుగుతాడు.

ఏ కళాకారుడైనా తన ప్రక్రియను ప్రదర్శించే ముందు తాను అనుసరించు కళకు సంబంధించిన సమస్త విషయాలను సంపూర్ణంగా అర్థం చేసుకొని, తన కృషి వలన ఉపలబ్ధమైన అనుభవం ద్వారా ప్రావీణ్యం సంతరించుకొని, సాధ్యమైన సార్థ విజ్ఞానమును తనలో సృజించుకొని, తన్మూలమున భావ శబలతను పెంపొందించుకొన్న పిదప వానిలో అంతః స్థితి పక్వతనొందుతుంది. దానిని సామాజికులు మనస్ఫూర్తిగా కోరుకుంటారు.

ఇతర ప్రక్రియలలో కానరానివి, సామాజికునితో ప్రత్యక్షంగా మాట్లాడగలిగే అవకాశాలు ఎక్కువగా హరికథలో మాత్రమే కానవస్తాయి. ఉదాహరణకు సంగీత సభలో త్యాగరాజ స్వామి కీర్తనను తన్మయత్వంతో గానం చేస్తుంటాడు గాయకుడు. "నిధి చాలా సుఖమా రాముని సన్నిధి సేవ సుఖమా" అని పాడుతూ అమర నాదాన్ని సామాజికులకు కర్ణపేయంగా వినిపిస్తాడు. ఒక రకంగా ఈ సన్నివేశంలో పాడేవారు, వినేవారు కూడా కేవలం సంగీతానికి మాత్రమే ప్రాధాన్యతనిచ్చి ముగించి పోతుంటారు తప్ప, ఆ కీర్తన వ్రాసిన త్యాగరాజ స్వామి హృదయగత భావన వారిలో ఏ ఒక్కరికీ

అవసరం కాదు. ఆలోచనీయమూ కాదు. విధి, రాముని సన్నిధి - ఈ రెంటిలో దేనికి ప్రాధాన్యత ఇయ్యాలనే విషయం వివరించి చెప్పే అవకాశం అక్కడ గాయకుని కుండదు.

కాని హరికథలో ఈ రకమైన అవకాశాలు కోకొల్లలు. తాను ప్రతిపాదించే ప్రతి అంశాన్నీ సమర్థవంతంగా శ్రోతల ముందుంచుతాడు కథకుడు. దానికి శ్రోత నుంచి ఎలాంటి సందేహాన్ని ఎదుర్కొన్నా సూటిగా ఘాటుగా ఎదుటి వారి హృదయానికి నాటుకొనేలా సమాధానం చెప్పి, సెబాసనిపించుకుంటాడు. కనుకనే కొన్ని ప్రక్రియలు సాధించలేని వెన్నో హరికథ ద్వారా సాధించవచ్చును. అందువల్లనే ఇది సర్వకళల సమాహార రూపంగాను ప్రముఖ ప్రచార సాధనంగానూ, ఉన్నతోన్నతమైన ప్రక్రియా రూపంగానూ చెప్పబడినది.

ఈ విశాల సృష్టి విచారాలకు, కలతలకు, అప్రశుతులకు ఆలవాలమైనది. సమాజంలోని అనేక మంది వ్యక్తులు ఏదో ఒక రకమైన సమస్యతో బాధపడుతున్న వారే మనకు కనిపిస్తారు. అలాంటి సామాజిక వ్యక్తుల సమస్యలను సామూహికంగా పరిష్కరించగల ఏకైక రూపం హరికథా ప్రక్రియ మాత్రమే. అందుకే హరికథ అటు పండితులకు, ఇటు పామరులకు కూడా ఆమోద యోగ్యమైన ప్రక్రియగా రూపు దాల్చింది. ఈ విషయం ప్రముఖులైన వారెందరిచేతనో ప్రశంసింపబడింది కూడా.

"ఆంధ్ర దేశమున హరికథ సర్వాంగ సుందరమైన ఒక కళారూపంగా పరిణామమొంది ప్రామాణికతను సంతరించుకొన్నది. ఇయ్యది సంగీత, సాహిత్య నృత్యములను సమన్వయపరచి, పరివర్తింపబడుటలో, పండిత పామరామోదమునందుట నిర్వివాద విషయమైనది"1

సమాజంలో ఇంతగా సాన్నిహిత్యాన్ని ఏర్పరచుకున్న ఈ కళ ద్వారా కొన్ని జాతీయ ప్రయోజనాలు కూడా కలుగుతాయని చెప్పడం అతిశయం కాదు. జాతీయ సమస్యా పరిష్కారానికి ఈనాడు ప్రభుత్వం అనేక కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్న ఈ తరుణంలో హరికథ ద్వారా అతిసులువుగా ఆ సమస్యలు పరిష్కరింపబడతాయని చెప్పడం సత్యదూరం కాదు

ఈవిషయాన్నే శ్రీ పాటూరి ప్రసన్నంగారు కూడా వివరిస్తూ, "మన దేశపు జన సంఖ్యలో నిరక్షరాస్యత శాతం ఇంకా ఎంతో హెచ్చుగా ఉంది. అక్షరాస్యులలోనూ

---

1. వాఙ్మయి - సంపాదకీయం - 1957 - 58 విశేష సంచిక - పుట 4

వివిధ వార్తాపత్రికల ద్వారా వర్తమాన సమాచారములను తెలుసుకుంటున్న వారి సంఖ్య కూడా చాలా తక్కువ. వయోజన విద్యా ప్రణాళిక వల్ల నిరక్షరాస్యులకు కూడా రేడియోల ద్వారా, సినిమా ప్రదర్శనల ద్వారా, ఇతర సాధనములతోనూ, ఎన్నో వైజ్ఞానిక విషయాలు తెలియ జేస్తున్నది ప్రభుత్వం. ఇవన్నీ, అధిక ధన వ్యయంతో కూడుకున్న పథకాలు. మారుమూల గ్రామాలలోని ప్రజలకు వీటి సంపూర్ణ లాభాలు అందించడంలో ఇంకా వ్యవధి పట్టవచ్చు"1 అని చెబుతూ ఈ సందర్భంలో ఈ హరికథా ప్రక్రియ ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలను పొందగలము అనే తమ ఉద్దేశ్యాన్ని స్పష్టంగా తెలియజేశారు.

ఇదే సందర్భంలో శ్రీ మోహన్‌లాల్ సక్సేనా (The Former Union Rehabilitation Minister) తమయొక్క "కథ - కీర్తనము అనే వ్యాసంలో తెలిపిన విషయాలు ఇక్కడ ప్రస్తావించడం ఎంతైనా అవసరం.

"Katha and keerthana still remain the cheapest and swiftest media for dissemination of information and mass education. I have no doubt that with proper and thoughtful guidance and with necessary additions suited to the changed conditions Katha and keerthana could become more effective media for mass education"

పైన చెప్పబడిన విషయాలను పరిశీలించి చూస్తే, ఈనాటి ప్రభుత్వం ప్రజల్లో ప్రచార రూపంగా పరిష్కరించే సమస్యలు అనేకమున్నవి. వాటిలో అత్యంత ప్రధానమైనవి వయోజన విద్య (Adult Education), కుటుంబ సంక్షేమము (Family Welfare), అంటరానితనం(Untouchability) మొదలగునవి.

ఇట్టి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కోట్ల సంఖ్యలో ధనం వ్యయం చేస్తూనే ఉంది. ఆలోచించి చూడగా ప్రభుత్వ ప్రచార సాధనాలుగా వినియోగించబడే ఎన్నో ప్రక్రియలకంటే అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాన్ని సాధించగలిగేది హరికథా ప్రక్రియ మాత్రమేనని చెప్పడం సత్య దూరం కాదు.

చైనా దండయాత్ర సమయంలో "చైనా దండయాత్ర" అనే పై పుస్తకం విధాలు ఇతివృత్తాన్ని సంసిద్ధంచేసుకొని, ఆనాటి ప్రజల్లో ఉత్తేజాన్ని, ఉద్రేకాన్ని,

---

1. కథాగానము - జాతీయ ప్రయోజనములు - శ్రీ పాతూరి ప్రసన్నంగారు - 1965 నాట్య కళ - ఫిబ్రవరి పు. 21-24.

దేశంపట్ల ఒక ఉన్నతమైన అభిప్రాయాన్ని కలిగించి, పరోక్షంగా భారత దేశం విజయానికి వారు తోడ్పడ్డారు. ఈనాటికీ రాజకీయ ప్రచార సాధనాలుగా బుఱ్ఱకథలు విరివిగా వినియోగింపబడుతూనే ఉన్నవి. అదే విధంగా ఈ హరికథా ప్రక్రియను కూడా ఈనాడు అనేక సందర్భాలలో ప్రచార సాధనంగా వినియోగించే విషయంలో ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తున్నది. నేటి కళాకారులు కేవలం భక్తి ప్రధానమైన గాథలనే గాక సామాజిక ప్రయోజనాన్ని, జాతీయ సమైక్యాన్ని చేకూర్చే ఇతివృత్తాలపైనా ఆసక్తిని కనబరచడం దేశపురోభివృద్ధికి శుభసూచకం.

వరకట్న సమస్యలను, కుటుంబ సంక్షేమ విషయాలను, వయోజన విద్యా సంబంధమైనవన్నీ హరికథల్లోని ఇతి వృత్తాలకు జోడించి, సందేశాలివ్వడానికి ఎంతో అవకాశం ఉంది. కుటుంబ సంక్షేమ ప్రచారం కోసం ప్రభుత్వం హరికథకులనేక మందిని నియమించిన సంగతి మనకు తెలిసినదే. ఈ సందర్భంలో ప్రచారకులుగా నియమింపబడిన అనేక మంది ప్రముఖ భాగవతోత్తములను ఇంటర్వ్యూలు చేయగా వారు చెప్పిన కథల ద్వారా చక్కని ఫలితాలు సాధించ గలిగామని సంతృప్తికరమైన సమాధానాలు ఇచ్చారు.

ముఖ్యంగా పైన పేర్కొన్న సమస్యలన్నీ భారత దేశంలో అన్ని రాష్ట్రాలలోను అలజడులను సృష్టిస్తున్న వికృత రూప విన్యాసాలే. భాష వేరైనా భావం ఒక్కటే అదే విధంగా ఈ ప్రచారం అన్ని రాష్ట్రాలలోనూ ఇంచుమించు కొనసాగుతోంది. ఇవి కేవలం సామాజిక సమస్యలుగా మాత్రమే పైకి కనిపించినా నిజానికివి ఏ ఒక్క రాష్ట్రానికో పరిమితమైనవి కావు. యావద్భారత దేశ సమస్యలు. ఇలాంటి సమస్యలను హరికథా ప్రక్రియ పరిష్కరించిన నాడు దానిని సామాజిక ప్రయోజనంగా పేర్కొనడం కంటే జాతీయ ప్రయోజనంగా పేర్కొనడమే సమంజసంగా ఉంటుంది.

ఇంతటి వైశిష్ట్యాన్ని కలిగియున్న ఈ హరికథా ప్రక్రియ యొక్క ఉదాత్తతను గూర్చి ప్రశంసిస్తూ శ్రీ పాతూరి ప్రసన్నంగారు "విశిష్టమైన ఈ కళా ప్రక్రియ భారతదేశమునందన్ని భాషలలోనూ ప్రజారంజకంగా, ప్రబోధాత్మకంగా, అనుపమానమైన ప్రయోజనాలను సాధిస్తూ వచ్చింది. శ్రీ హరి అవతార కథనం చేసేది హరికథ. దివ్య జీవన తత్వాన్నీ మానవ జీవిత పరమార్థాన్నీ ప్రవచనం చేస్తున్న ఈ హరికథా గానాలు కొన్ని సహస్రాబ్దాలుగా మన దేశంలో వ్యాప్తిలో ఉన్నాయి"1

---

1. నాట్యకళ - ఫిబ్రవరి, 1965.

అని పేర్కొన్నారు. వీరి అభిప్రాయాన్ని పరిశీలించి చూస్తే హరికథలు మానవుని ఇహపరలోకాలలో తరింపజేసే ఉపదేశాత్మకాలని స్పష్టమౌతుంది. పండితులు, పామరులు, స్త్రీలు, పురుషులు, పిన్నలు, పెద్దలు అను తారతమ్యంలేకుండా వాడవాడల్లో, పల్లెపల్లెల్లో, తరచుగా జరిగే ఈ హరికథా గానాలవల్ల కేవలం భారత, భాగవత, రామాయణ, పౌరాణిక వాఙ్మయాన్ని విని భక్తి భావాన్ని పెంచుకోవడమే గాక, సామాజికమైన ఇతివృత్తాలతో పాటు దేశ సమైక్యాన్ని సాధించే అనేక విషయాలతో కూడిన, ప్రయోజనాత్మకమైన, ఈ కళ ద్వారా ప్రతి ఒక్కరూ మన సంస్కృతీ సంప్రదాయాలను అర్థం చేసుకోవడమే గాక వేటి పౌరుడిగాలవ కర్తవ్య నిర్వహణనుసక్రమంగా నిర్వర్తించడానికి కూడా ఇది ఒక ప్రబల సాధనం కాగలదు.

కర్తవ్య పాలనలో కుటుంబ సామాజిక ధర్మ నిర్వహణలో వ్యష్టి సమిష్టి బాధ్యతల్లో ప్రజలకు కర్తవ్య బోధ చేయడమే కాక జాతీయ సమైక్యాన్నీ, జాతీయ ధర్మాన్నీ మానవ ఆదర్శాలను వినిపించి, తెలియజెప్ప గలిగేవి ఈ కథాగానాలు మాత్రమే.

కథకులు వ్యక్తిగత పవిత్రత వల్ల భాగవతోత్తములుగా ప్రజల చేత పూజింప బడుచున్నారు. ఒకప్పటి నారాయణ దాసుగారి కాలంలో హరికథా ప్రవచనమే పరమావధిగా స్వీకరించిన హరికథకులు రాజపోషణకై వ్యామోహపడలేదు. తమను గాని, తమ కళనుగాని హీనపరిచే ఏ సన్నివేశాన్నీ వారు సహించి ఊరుకోలేదు. ఒకప్పటి పోతనామాత్యుడు శ్రీ నాథుని ద్వారా సర్వజ్ఞ భూపాలుని కోరికను విన్నప్పటి అంతస్సంఘర్షణ నాటి హరికథకుడు అనేక సందర్భాల్లో అనుభవించే వాడు. కాటుక కంటి నీరు చనుకట్టు పయింబడ కళామతల్లి నాటి పోతనను ప్రశ్నించినట్లే ఆనాటి భాగవతోత్తములనూ సూటిగా ప్రశ్నించిన భావాన్ని పొందేవారు. అందువల్లనే కేవలం తమను గౌరవించి, ఆరాధించే ప్రజల మీద, కళల పట్ల వారికి గల భక్తి విశ్వాసాలమీదను వారు ఆధారపడి బ్రతికేవారు. కనుకనే రాజులూ, రాచరికాలు మారిపోయినా, కాలక్రమంలో పరప్రభుత్వంలో దేశం మగ్గిపోయినా, ఈ హరికథా గానాలవల్ల ఎప్పటికప్పుడు సాంస్కృతిక పునరుజ్జీవనం జరుగుతూనే వస్తున్నది.

"హరికథ జాతీయ సమైక్యాన్ని సాధిస్తుంది, అనడంలో వాస్తవమున్నదా లేదా అనే నా ప్రశ్నావళికి సమాధానంగా ప్రముఖులు వ్రాసి పంపించిన అభిప్రాయాలను ఈ క్రింద పొందుపరచడం జరిగింది.

ఆచార్య యస్.వి. జోగారావు గారు ఈ విషయంలో తమ అభిప్రాయాన్ని

వివరిస్తూ, "హరికథా ప్రక్రియ అందించే సందేశం ద్వారా సామాజిక, జాతీయ ప్రయోజనాలను, సమైక్యాన్ని సాధించవచ్చును"1 అని పేర్కొన్నారు.

ఆచార్య శ్రీ చల్లా రాధాకృష్ణ శర్మ గారు ఈవిషయంలో తమ అభిప్రాయాన్ని అందిస్తూ, "మూఢ విశ్వాసాలను, సహేతుకంగా, సోదాహరణంగా వివరిస్తే సామాజిక ప్రయోజనాలను, హరికథ సమాహార కళ గనుక హరికథ ద్వారా చెప్పే అంశం నలుగురినీ సునాయసంగా ఆకట్టుకుంటుంది గనుక, దీని వలన జాతీయ సమైక్యాన్ని కూడా సులువుగా సాధించవచ్చు"2 అని పేర్కొన్నారు.

సుప్రసిద్ధ హరికథకులు శ్రీ దోరచినబాబుగారు తమ అభిప్రాయాన్ని ప్రకటిస్తూ, "జాతి కుల మత ప్రాంత వైవిధ్యాల కతీతమైన మహాపురుషులే మన పురాణ పురుషులు. అట్టి వారి జీవిత సంగ్రహాలే పురాణాలు. మరి వారి జీవిత కథా శ్రవణం సకల వైవిధ్యాలకూ అతీతమూ, ఆదర్శమూ అవుతుంది. సమాజం బహురూపమూ, బహువైవిధ్యమూ కలది. సమాజ శ్రేయస్సుకు శాంతి ముఖ్య ఇంధనం. అది హరికథలో పుష్కలం. కాబట్టి ఈ హరికథా ప్రక్రియ సమాజ శ్రేయస్సుకూ, జాతీయ ప్రయోజనానికీ ముఖ్య సాధనం"3

వీరి అభిప్రాయాల్ని పరిశీలిస్తే నేటి సమాజంలో తలయెత్తుతున్న అనేక సమస్యలను శాంతి యుతంగా సమర్థవంతంగా పరిష్కరించడానికి హరికథ ప్రబల సాధనమను విషయం స్పష్టమౌతుంది. అలాగే కులమత వర్ణ వర్గ విభేదాలకు తావియకుండా దేశంలో శాంతి సౌభాగ్యాలు వెల్లి విరియడం కోసం, ఆ విధంగా జాతీయ సమైక్యాన్ని సాధించడం కోసం హరికథలలో ఎన్నుకోనే ఇతివృత్తాలు అందలి పాత్రల వ్యక్తిత్వ నిరూపణమూ ఎంతైనా దోహదం చేస్తాయనే విషయం శ్రీ చినబాబుగారు సూచిగా వ్యక్తం చేశారు.

భక్తి ప్రచారకులు, సుప్రసిద్ధ భాగవతులు శ్రీ బుఱ్ఱా శివరామకృష్ణ శర్మగారు తమ అభిప్రాయాన్ని అభివ్యక్తం చేస్తూ హరికథ ఇటు సామాజిక ప్రయోజనాన్ని, తద్వారా జాతీయ సమైక్యాన్నీ కలిగిస్తుందని నొక్కి వక్కాణించారు. మరింత వివరంగా తమభావాన్ని వివరీకరిస్తూ వారు, "హరికథ సామాజిక ప్రయోజనాన్ని బాగా సాధిస్తుంది. ఎందుచల్లనంటే సమాజానికి ముఖ్యంగా మూడు దీర్ఘవ్యాధులు కలవు. అవి 1. స్వార్థం, 2. అంటరానితనం, 3. వరకట్నం. అట్టి ఈ వ్యాధుల్ని నివారించడానికి

---

1. ప్రశ్నావళికి సమాధానాం 2. ఇబిడ్ 3. ప్రశ్నావళికి సమాధానాం.

హరికథ అతి చక్కని ఆలంబనం కాగలదు. ఏవిధంగా నంటే,

1. భరతుని త్యాగం ద్వారా స్వార్థానికి మందు వేయవచ్చు

2. నందనార్, భక్తకన్నప్ప, శబరి వంటి భక్తుల చరిత్రల ద్వారా అంటరాని తనాన్ని అంటకుండానే రూపుమాపవచ్చు.

3. తాము చెప్పే ఇతివృత్తం ఏదైనా, అందులో వివాహ ప్రసక్తి వచ్చినపుడు మాత్రం కథకులు వరకట్న దురాచారం, అందలి లోపాలు ప్రస్తావించి, వరకట్న వ్యతిరేకతలను ప్రజల్లో కలిగించవచ్చు. ఇదే విధంగా వయోజన విద్య, కుటుంబ సంక్షేమం మున్నగు విషయాలను కూడా తాము చెప్పే కథల్లో అనుబంధంగా చేర్చి, ప్రచారం చేయవచ్చు. ఈ విధంగా అనేక సామాజిక ప్రయోజనాలను, తద్వారా, జాతీయ ప్రయోజనాలను ఈ ప్రక్రియ సాధించగలదు.

మానవ జాతి అంతా ఒక్కటే అనే సత్యం హరికథలో బోధించడానికి ఎన్నో అవకాశాలు ఉన్నవి . ఒక్కటైన భారత జాతి, మతం, భాష, ప్రాంతం భేదాలతో భిన్నాభిన్నమైన తరుణంలో ఒక్క సిక్కు గురువు కథ మిగిలిన ప్రాంతాలలోను, మహమ్మద్, క్రీస్తు, శంకరాచార్యుల వారి వంటి కథలు దేశంలోని అన్ని ప్రాంతాలలోను హరికథలుగా గానం చేస్తూ, వారి వారి బోధనలలోని ఏకత్వాన్ని ప్రజలలో ప్రచారం చేయడానికి దోహద పడేది హరికథా ప్రక్రియ ఒక్కటి మాత్రమే. పుట్టుకతో ఏ దేశంవాడైనా, మానవులంతా ఒక్కటేనన్న సత్యాన్ని హరికథ ద్వారా చాటి జాతీయ సమగ్రతను సాధించవచ్చు.1

హరికథ జాతీయ సమైక్యాన్ని సాధించగలదనే అంశంపై శ్రీ బుజ్జా వారి విపులమైన వివరణ అందరూ [illegible]ంతంతో ఏకీభవించేదిగా ఉన్నదని నా అభిప్రాయం. వీరి సమగ్రమైన వివరణ హరికథలు జాతీయ సమైక్యాన్ని సాధించడానికి ఎంతటి ముఖ్యమైన ఆలంబనమో చాటి చెప్పుచున్నది.

ప్రముఖ రాజకీయ హరికథకులుగా ప్రఖ్యాతి వహించిన శ్రీ సలాది భాస్కరరావుగారి అభిప్రాయం ప్రకారం–

"హరికథ ద్వారా సంఘంలో తరతరాలుగా వేళ్ళు పాతుకుపోయిన మతమౌఢ్యాన్నీ, కులతత్వాన్నీ, ఛాందస స్వభావాన్నీ, మూఢనమ్మకాలను ఖండిస్తూ, సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని ప్రజల్లో ప్రబోధిస్తూ వసుదైక కుటుంబంగా మానవాళిని అభివర్ణిస్తూ

---

1. శ్రీ బుజ్జా శివరామకృష్ణ శర్మ – ప్రశ్నావళికి సమాధానంగా.

"హరికథలో సంగీత సాహిత్యాలకు సముచిత స్థానం ఉన్నది. కథకుడు సమన్వితమైన తన సంగీత సాహిత్యాలకు సామాజిక పరమైన అనేక విషయాలను తన [illegible] జోడించి, ఇతివృత్తంతో పాటు నాటి పరిస్థితులను కూడా వివరించి చెప్పగలుగుతాడు. నాటి సమాజానికి నేటి సమాజానికి గల తారతమ్యాలను పరిశీలిస్తూ చెడును నిరసించి, మంచిని ప్రోత్సహిస్తాడు. ఆ మంచినే తన కథలో ప్రతిపాదించి ప్రజల్లో ప్రచారం చేస్తాడు. ఇది నిజమైన సామాజిక ప్రయోజనాన్ని కలిగిస్తుందనడంలో సందేహంలేదు. అలాగే రామదాసు కథలో కబీరు పాత్ర, సక్కుబాయిని భగవంతునివైపు మళ్లించిన మరొక పాత్ర, శివాజీ చరిత్రలో సమర్థరామదాసు పాత్ర మున్నగునవన్నీ ఆయా కథలలో ఎంతటి ప్రాధాన్యతను కలిగి ఉన్నాయో చెప్పి, వారి వ్యక్తిత్వ నిరూపణ ద్వారా మత మౌఢ్యాన్ని కూకటి వేళ్లతో పెకిలించి వేయగలగాలి. దేశంలో ఏ కులం, ఏమతం, ఏ ప్రాంతం వారైనా -"మృత్పిండమేకో బహు భాండరూపం

సువర్ణమేకం బహుభూషణాని

గోక్షీర మేకం బహుధేను జాతం

ఏకః పరాత్మా బహుదేహవర్తీ"

అనే భావాన్ని అర్థం చేసుకొని, సర్వమానవ కళ్యాణానికి పాటు పడేవారు హరికథకులు, ఆరకమైన పరివర్తన ప్రజల్లో తీసికొని రాగలిగిననాడు హరికథ జాతీయ ప్రయోజనాన్ని సాధిస్తుందనడంలో ఎట్టి సందేహానికి తావుండదు.1

శ్రీ కేశవరావుగారి అభిప్రాయం ప్రకారం రామదాసు, సక్కుబాయి, [illegible] మున్నగువారి జీవిత చరిత్రల ద్వారా వారు ఏమతానికి [illegible] సర్వమానవ కళ్యాణాన్నే వారు ప్రతిపాదించారు. [illegible] మానవ మనుగడ సాగిననాడు జాతీయ సమైక్యం దానికదే [illegible]

ఈ రకమైన అభిప్రాయాలను వ్యక్తం చేసిన వారిలో ఇంకా అనేక మంది విజ్ఞులున్నారు. మొత్తం మీద వీరందరి అభిప్రాయాలను పరిశీలించి చూడగా జాతిమత వివక్షత లేకుండా ప్రజలందరూ ఏక కుటుంబీకులుగా మెలిగే విషయాలను హరికథలోని ఇతివృత్తంలో చొప్పించడంగాని లేక ప్రత్యక్షంగా వాటికి సంబంధించిన గాథలను వినిపించడంగాని చేస్తూ ప్రజల్లో భారతీయతను పెంపొందించవచ్చు.

---

1. ప్రశ్నావళికి సమాధానం

అవసరమైన సందర్భాల్లో ప్రయోజన విద్య కుటుంబ సంక్షేమం, అంటరానితనం నిర్మూలనము మున్నగు ఎన్నో విషయాలను కథల్లో చొప్పించి చెప్పడంవల్ల జాతీయ ప్రయోజనాన్ని సాధించడానికి ఎక్కువ అవకాశం హరికథల్లో ఉంటుందన్నది అందరూ అంగీకరించే విషయము.

ఈ సందర్భంలో ఒక్క విషయం మనం గ్రహించవలసి ఉన్నది. మత ప్రవక్తలలో ఒకడుగా చెప్పబడుతున్న స్వామి వివేకానందుని జీవిత చరిత్రను మనం పరిశీలించి చూచినట్లయితే వివేకానందుడు అతివాదులలో మితవాది. మితవాదులలో అతివాది. అతడు మానవ మనస్తత్వాన్ని క్షుణ్ణంగా గ్రహించాడు. ఎంతటి స్వచ్ఛమైన సత్యమైనా, ఎంతటి ఉత్కృష్ట ధర్మమైనా, జన బాహుళ్యం గ్రహించి, ఆప్యాయతతో ఆదరించి, ఆచరించడం వల్లనే వాటికి సంఘంలో స్థానం లభిస్తుందనేది ఆయన నమ్మకం. వివేకానందుని ఉద్యమ పద్ధతి ప్రగతిశీలమైన సంస్కరణోద్యమానికి పూరకమే కాని మారకం కాదు. భారత జాతి అంతశ్శక్తిని మేల్కొల్పడంలోనూ ఆత్మ విశ్వాసం కలిగించడంలోనూ , భారత జాతి ఘనతను లోకంలో నిరూపించడంలోనూ, మానవజాతికి సభ్య జాతుల మధ్య అగ్రస్థానం లభింపచేయడంలోనూ, అతడు సాగించిన కృషి, సాధించిన విజయాలు అనన్య సామాన్యాలు. అతడు చేసిన జాతీయ ప్రబోధం పరోక్షంగా రాజకీయ చైతన్యాన్ని ప్రేరేపించి, అవ్యక్తంగా అన్యాపదేశంగా వందేమాతరం ఉద్యమానికి నాంది అయినదనడం క్లిష్టమైన అన్వయం కాదు.

వివేకానందుని ప్రబోధసారాన్ని పేర్కొంటూ శ్రీ పునావజ్ఝల సీతారామబ్రహ్మం గారు "దివ్యత్వం ప్రతిజీవుని యందు గర్భితమై ఉంది. దానిని సువ్యక్తం చేయడమే జీవిత గమ్యం. దీనిని కర్మ చేతగాని, భక్తిచేతగాని, చిత్తవృత్తి చేతగానీ నిరోధంచేతగాని, వివేకం చేతగాని, ఏ ఉపాయం చేతనైనా. ఎన్ని ఉపాయాల చేతనైనా సాధించు. ఇదే మతం. సిద్ధాంత రాద్ధాంతాలు, నమ్మకాలు, నియమనిబంధనలు, ఆలయాలు, గ్రంథాలు, సంకేతాలు, అప్రధానములు" అని వివరించారు.1

ఒక మత ప్రవక్తగా స్వామి వివేకానంద జీవిత చరిత్రను హరికథగా వ్రాసి, ఆంధ్ర జాతికి అందించారు, శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసుగారు. ఈ చరిత్రను హరికథారూపంగా చెబుతూ ప్రజల్లో మతమౌఢ్యాన్నీ, మూఢనమ్మకాలను, కూకటి వేళ్లతో పెకలించడానికి అనేక మంది భాగవతోత్తములు కృషి చేస్తున్నారు. వారిలో

---

1. శ్రీ రామకృష్ణ ప్రభ "నవభారత నిర్మాణంలో వివేకానందుని పాత్ర" పుట 149.

శ్రీ యాళ్లబండి తాతారావు భాగవతార్, శ్రీ అమ్ముల విశ్వనాథం భాగవతార్, శ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి భాగవతార్, శ్రీ అక్కపెద్ది శ్రీరామశర్మ భాగవతార్ ముఖ్యులు. ఈ కథలు చెప్పునపుడు యువకుల నుంచి చక్కని ప్రతి స్పందన కలిగిందని తమ అనుభవాలను పైన వివరించిన కథకులు ప్రత్యేక ఇంటర్వ్యూలో స్పష్టంచేశారు. ప్రతి భారతీయుడు, తనతోటివారిని అతడెవరైనా, ఎక్కడి వాడైనా, కేవలం సోదరునిగా భావించి ఆదరించాలనేది స్వామీజీ ఆశయం. అట్టి మహోదాత్తమైన ఆశయాన్ని సంగీత సాహిత్య సమ్మేళనాత్మకమైన సర్వజనామోదదాయకమైన హరికథా ప్రక్రియ ద్వారా ప్రచారం చేయగలిగితే జాతీయ సమైక్యం తప్పక సిద్ధిస్తుందని చెప్పడం ఎంతైనా సమంజసం.

ఒకప్పుటి హరికథ కేవలం భక్తి ప్రబోధాత్మకం. కాని నేటి హరికథకు విస్తృతమైన అర్థం చెప్పుకుంటున్నాము. నేటి హరికథ సామాజిక ప్రయోజనాన్ని, రాజకీయ చైతన్యాన్ని, జాతీయ సమైక్యాన్ని కూడా సాధించేదిగా ఉండితీరాలి. అప్పుడే హరికథ కేవలం కొన్ని వయసులవారికి కొన్ని మతాలవారికి మాత్రమే పరిమితం కాకుండా అన్ని వయసులవారు, అన్ని మతాల వారు దీని వలన ప్రయోజనం పొందగలుగుతారు.

మత ప్రవక్తలలో స్వామీజీ ఎట్టివాడో సాంఘిక దురాచారాలను అరికట్టి సంఘసంస్కర్తగా, ప్రసిద్ధి గాంచినవారిలో రాజారామమోహనరాయలట్టివాడు. విదేశీయులు భారతదేశంలో ప్రవేశించి, తమ ప్రభుత్వంతోపాటు మతాన్ని కూడా వ్యాపింపజేసి, హిందువులను తమ మతంలో కలుపుకొని, హిందూ మతాన్ని కూకటివేళ్లతో కూల్రదోసే ప్రయత్నం చేస్తుండగా అదే సమయంలో శ్రీ రాజారామమోహనరాయలవతరించి అన్ని మతాల తత్వాలను పరిశీలించి, మతాంతర ప్రవిష్టమగు హిందూజన ప్రవాహానికి అడ్డుకట్టవేసి ఆకాలంలో హిందూ మతానికి మహోపకారం చేసిన మహనీయుడతడు.

అంతటి సంఘసంస్కర్త శ్రీ రామ్మోహనరాయల జీవిత గాథను హరికథా రూపంగా వ్రాసి, ప్రజల్లో పేరుకుపోయిన మతమౌఢ్యాన్ని, సాంఘిక దురాచారంగా పరిణమించిన సతీసహగమనాన్ని రూపుమాపడానికి తనవంతు బాధ్యతను నిర్వహించి, దేశానికి ఎనలేని మహోపకారం చేశారు శ్రీ ద్రోణంరాజు రామమూర్తిగారు. వీరి ఈ హరికథా రచనలో పొందుపరచబడిన సాంఘిక పరమైన, మతపరమైన సంస్కరణలోని అంశాలు సంక్షిప్తంగా ఈ క్రిందపేర్కొనబడినవి.

"శ్రీ రామమోహనరాయలు జన్మించునరికి భారతదేశము అన్ని విధముల చాలా

దీనావస్థలో నున్నది. హిందువులలోనే పెక్కు అంతర్మతములు ప్రబలినవి. వీరశైవులు శివుని, వీరవైష్ణవులు కేశవుని, శాక్తేయులు శక్తిని కొలుచుచుండిరి. వీరికి పరస్పరము మతవైషమ్యాలు, పెచ్చుపెరుగుచుండెడివి. అవైషమ్యాలనేకములగు ఘోరకృత్యములను జరిపించెడివి. భర్త మరణించినచో హిందూ స్త్రీ సహగమనము చేయవలయునని నియమముండెడిది. నరబలి ప్రబలముగా నుండెడిది. స్త్రీలకు గౌరవము లేకుండెడిది. జాతులలో ఎక్కువ, తక్కువ భేదములంబట్టి వైషమ్యములేర్పడినవి. ఇట్టి స్థితిలో పాశ్చాత్యులు, మహమ్మదీయులు, హిందూమతమునందలి పై లోపములను పేర్కొని తమ మతములలోని మంచిని తేటపరచి, అనేకులగు హిందువుల చేత తమ మతము స్వీకరింప చేసిరి.

అట్టి పరిస్థితిలో వచ్చిన రామమోహనుడు హిందూ మతమునకు అనేక సౌకర్యములు కలుగజేసి, మతాంతరముల కంటే హిందూమతమునకు గల గొప్పతనమును, బాగుగా వ్యక్తపరచి, హిందూమతమును నిలువబెట్టెను. అతడు నరబలిని, జంతుబలిని మాన్పెను. సహగమనము కూడదని ప్రభుత్వముచే శాసనము చేయించెను. వైషమ్యాలకు లోనైన విగ్రహారాధనము పనికి రాదని బోధించెను. జాతి విభేదము పనికిరాదని తెల్పెను. స్త్రీలు కూడా పురుషుల వలెనే గౌరవార్హులని ఉద్బోధించెను. భగవంతునికన్ని రూపములు లేవనియు, అతడు నిర్గుణ పరబ్రహ్మ స్వరూపుడనియు ఈ అన్ని రూపములు మానవ కల్పితములనియు అతడు ప్రబోధించెను. తన ఆశయములననుసరించి, బ్రహ్మ సమాజమును స్థాపించి, జాతి భేదములను లెక్కచేయక, అందరినీ సామాజికులుగా చేర్చుకొనెను.

శ్రీ రామ మోహనుడు ఖండాంతరములకును పోయి హిందూమత ప్రాశస్త్యము నచట చాటెను. అతని యత్నము ఫలించి, మతాంతర స్వీకరణకు కుతూహల పడిన పెక్కు భారతీయులు బ్రహ్మ సమాజమున చేరిరి".1

రామమోహనరాయలు హరికథలోని ముఖ్య సన్నివేశాలను పైన సంక్షిప్తంగా పేర్కొనడం జరిగినది. ఇంకనూ ఈ కథలో బ్రహ్మసమాజ ముఖ్యోద్దేశములు, రామమోహను జీవిత సంగ్రహము ఇంకా వివరంగా తెలుపబడినవి. ఇందలి రచనా శైలి సరళంగా నిర్దుష్టంగా కనిపిస్తుంది.

సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి రామమోహనరాయలు ప్రయత్నాన్ని

1. శ్రీ రాజారామమోహనరాయలు 'హరికథ' శ్రీ ద్రోణంరాజు రామమూర్తిగారు.

ఇంత సమగ్రంగా చిత్రించగలిగిన శ్రీ రామమూర్తిగారు నిజంగా అభినందనీయులు. ఇటీవల రాజస్థాన్ లో జరిగిన సతీసహగమను దుర్ఘటన, ప్రతిరోజూ ఏదో ఒక చోట జరుగుతున్న నరబలుల దారుణ కాండలు దేశ వ్యాప్తంగా పెచ్చు పెరగకుండా అరికట్టే ప్రయత్నంలో ప్రభుత్వ చట్టాలతోబాటు ఇట్టి ఇతివృత్తాలు గలిగిన హరికథల ద్వారా కూడా ప్రజల్లో ప్రచారం చేసి వారిని చైతన్యవంతుల్ని చేయగలిగితే సత్ఫలితాలు సాధించగలమని చెప్పవచ్చును.

హరికథ ద్వారా జాతీయ సమైక్యాన్ని కలిగించే ప్రయత్నం నేటి కాలంలో అనేకుల ద్వారా జరుగుతూనే ఉన్నా హరికథకు ఒక వినూత్న మైన రూపకల్పన చేసి, దీని ద్వారా ఈ కళకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు కలిగించడమేగాక జాతీయ సమైక్యానికి కంకణం కట్టుకొని అపురూపమైన పద్ధతిలో అవతరించిన సంస్థ కలిపేశ్వరపురంలోని హరికథా పాఠశాల. ఈ సంస్థ ఒక మహోత్కృష్టమైన ఆశయంతో కేవలం విద్యార్థినుల కొరకు 10.6.1973 సం.లో స్థాపించబడింది. దీని సంస్థాపకులు శ్రీ యస్.బి.పి.బి.కె. సత్యనారాయణ రావుగారు.

ఈ సంస్థ స్థాపించబడిన సంవత్సరములో దీనికి ప్రధానాచార్యులుగా శ్రీ ఆదిభట్ల నారాయణ దాస శిష్య వర్గంలో ఒకరుగా పేరుగాంచిన కథకులు, కథా రచయితలునగు శ్రీ కడలి వీరదాసుగారు నియమించబడ్డారు. వయోలిన్ ఆచార్యులుగా శ్రీ అల్లుపోతయ్యగారు, మృదంగ ఆచార్యులుగా శ్రీ వక్కలగడ్డ నాగేశ్వరరావుగారు నియమితులయ్యారు.

ప్రారంభంలో ఇక్కడ హరికథా పాఠశాల స్థాపనంటూ జరిగినదే కాని కాలక్రమంలో దీనికి తిరిగి క్రొత్త రూపకల్పన చేయవలసి వచ్చినది. హరికథా శిక్షణకు ప్రత్యేకంగా పాఠశాల స్థాపించడం మన దేశంలో ఇదే ప్రథమం. కనుక అసలు పాఠశాలలో ప్రత్యేకంగా హరికథకు మాత్రమే శిక్షణ ఇవ్వవలెనా? అలాంటి శిక్షణే ఇవ్వవలసినచో అది ఏ విధంగా జరుగవలెను? అనునది ఒక సమస్యగా తలఎత్తింది.

అసలు హరికథా పితామహులుగా ప్రసిద్ధిగాంచిన శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారి భావనలో హరికథా కథనంలో సమస్త కళలు లీనమైపోవాలి. దీనినే శ్రీ దువ్వూరి వేంకట రమణ శాస్త్రిగారు వివరిస్తూ " ఆయన హరికథా కాలక్షేపము చేయుచుండ అది భక్తిరసపూరితమగు హరికథా కథనమా? మైమరపు గావించు గానసభయా? కమనీయమగు కవితా గోష్ఠియా? సరసమగు శాస్త్ర విచారమా? లలితమగు నుపన్యాసమా? అనిపించెడిది? ఇన్నింటిరుచులను అందు మిళితములై యుండెడివి.

కథామధ్యమున తన్మయుడై నృత్యము చేయుచు పద్యములో, పాటలో అప్పటికప్పుడు అశువుగా కల్పించు జాడ కూడా కానవచ్చెడిది.

అసమాన ప్రతిభ, అనేక భాషల పాండిత్యము, అనేక శాస్త్ర పరిచయము కవితారచనా చాతుర్యము, లలితగాన ప్రావీణ్యము, సముచిత వక్తృత్వ కౌశలము, అసాధారణ కల్పనా నైపుణ్యము, అఖిల జనాకర్షణ సామర్థ్యము మున్నగు అనేక విశిష్ట శక్తుల సమ్మేళన హరికథా రూపం"1 అని వారు పేర్కొన్నారు.

శ్రీ నారాయణదాసుగారు హరికథలో కావలసిన సామర్థ్యాలను నిర్దేశిస్తూ, "సంగీత, సాహిత్య నృత్యాభినయములు మున్నగు సహాయకథలు హరికథలో ఉండవలెనని" పేర్కొన్నారు. అందువల్ల ఈ పాఠశాలలో కూడా హరికథతో పాటు దానికి ఉపాంగాలుగా సంప్రదాయ సంగీతము, గీర్వాణాంధ్ర సాహిత్యములు, నాట్యాభినయము, లయజ్ఞానము మున్నగు అంశములను బోధించుటకు ప్రత్యేకముగా ఆయా శాఖలకు వేరువేరు ఉపాధ్యాయులను నియమించడం కూడా జరిగింది. ఇక్కడ ఇంకొక విశేషమేమనగా అటు ఉపాధ్యాలయులకు, ఇటు విద్యార్థినులకు కూడా ఉచిత భోజన వసతులతో గురుకుల పద్ధతిని ఈ పాఠశాల నడుస్తున్నది. ఇందలి విద్యార్థినులు క్రమశిక్షణను పాటిస్తూ, ఉదయం నుండి రాత్రి వరకు ఈ సంస్థ నిర్దేశించిన ప్రకారమే సమయాన్ని పాటిస్తుంటారు.

కపిలేశ్వర పురం కేవలం ఈ హరికథా పాఠశాల వల్లనే కాక పూర్వం నుండే కళా సంబంధమైన విశిష్టతను సంతరించుకున్న చక్కని ప్రదేశం. ఈ విషయాన్ని శ్రీ గుమ్మలూరి సత్యనారాయణగారు వివరిస్తూ, "ఇక్కడ ఇంకొక విశషమున్నది. యక్షగాన రచనలో కొంత నాటకీయతను ప్రవేశపెట్టి, వీధినాటక ప్రదర్శనలకు దారి చూపి సుగ్రీవ విజయమను ఒక విశిష్ట యక్షగాన ప్రబంధమును క్రీ. శ. 1568లో కందుకూరి రుద్రకవి రచించి మనకందించెను. ఏ రచనగాని అచ్చయినపుడే కదా దానికి విశేష ప్రాచుర్యము రాగలదు. ఆ ఘనకీర్తి కూడా కపిలేశ్వర పురానికే దక్కినది. క్రీ. శ. 1939లో కపిలేశ్వర పురము జమిందారుగా నుండిన శ్రీ బలుసు బుచ్చి సర్వారాయుడుగారు సుగ్రీవ విజయమను యక్షగానమును అచ్చు వేయించి, ప్రకటించినారు"2.

---

1. దువ్వూరి వేంకట రమణ శాస్త్రి " శ్రీ నారాయణ దాసు -స్వరూపరేఖ"
   శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణదాస జయంత్యుత్సవ సంచిక - పుట : 166
2. శ్రీ గుమ్మలూరి సత్యనారాయణ - సర్వారాయ హరికథా పాఠశాల - పుట్టుపూర్వోత్తరాలు
   పుట . 7

పై సన్నివేశమును పరిశీలించినచో ఈ గ్రామం పూర్వం నుండియు ఒక చక్కని చరిత్ర కలిగి, యక్షగాన, హరికథా ప్రక్రియలకు నిజమైన ప్రోత్సాహాన్నిచ్చి ఆదరించినదని భావించవచ్చును. అట్టే ఈ హరికథా పాఠశాలలో కథలు అభ్యసించడానికి వచ్చిన బాలికలు ఏ కులం వారైనా కావచ్చు. ఏమతం వారైనా అభ్యంతరం లేదు. కులాతీత మతాతీతమైన ఆదరణ ఇక్కడ వీరికి లభిస్తుంది. అందరూ సహపంక్తిలో భుజించి, ఒకే వరుసలో శయనిస్తారు. వీరిలో జాతిభేదం కానరాదు. ఈ పాఠశాలకు వచ్చే బాలికలు కేవలం ఆంధ్రప్రదేశ్ నుండే [illegible] గాక కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రం నుండి కూడా వచ్చి ఆసక్తిని ప్రకటిస్తూ [illegible] నేర్చుకొనగలుగుతున్నారు. ఏ ప్రాంతం వారైనా ఒకే కుటుంబంగా కలిసి [illegible] వీరు జీవిస్తున్నారని పాఠశాల ప్రస్తుత ప్రధానాచార్యులు శ్రీ అక్కా[illegible] శ్రీ రామశర్మగారు ప్రకటించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

కర్ణాటక నుంచి వచ్చి చేరిన విద్యార్థినులు :

1. వై. శాంత, 2. జి.భాగమ్మ, 3. ఎ.స్. సుధ, 4. బి. [illegible]

ఒరిస్సా నుండి వచ్చి చేరిన విద్యార్థిని :

1. సి. వెంకట లక్ష్మి

ఇక్కడి విద్యార్థినులలో బి.సి.కి చెందిన విద్యా[illegible] కూడా ఉం[illegible]గా మరొక విశేషమేమంటే ఒక క్రైస్తవ బాలిక ఈ పాఠశా[illegible] హరికథ[illegible] [illegible] ఆసక్తిని ప్రదర్శించినది. ఇవన్నీ పరిశీలించగా ఇక్కడ కుల, మత, జాతి, వర్ణ, వర్గ విభేదాలకు అతీతమైన వాతావరణమేర్పడినదని స్పష్టంగా తెలుస్తున్[illegible]

ఈ పాఠశాలలోని విద్యార్థినులకు హరికథ[illegible] 5 సంవత్సరముల [illegible] సంగీతం, సాహిత్యం, నృత్యము, అభినయము, మున్నగు వాటిలో [illegible] ఇవ్వబడుతుంది.

ఈ పైన పేర్కొనబడిన ప్రతీ శాఖలోనూ సంబంధిత [illegible] నియమించబడినారు. 5 సంవత్సరముల శిక్షణా కాలం పూర్తి అయిన [illegible] ఈ సంస్థ "హరికథా ప్రవీణ" అను సర్టిఫికేటును ఇచ్చి విద్యార్థినులను [illegible] యోగ్యులుగా నిర్ణయిస్తుంది. అలా నిర్ణయింపబడిన విద్యార్థినులు [illegible] ప్రదర్శన పాఠశాల తరఫున మాత్రమే యిస్తారు. వీరి శిక్షణా కాలంలో పాఠశాలలో [illegible]బడే అంశాలేగాక సుప్రసిద్ధులైన హరికథకులను వేరు వేరు ప్రాంతాలనుండి [illegible]

వారిచేత వీరి సముఖంలో ప్రదర్శనలిప్పించి, ఆయా కథకులలో కానవచ్చే వివిధమైన సూతనాంశాలను ఇక్కడి విద్యార్థిని అలవర్చుకొనేలా ఏర్పాటు చేస్తారు. అలాంటి కథకులను కూడా గౌరవించి నూట పదహార్లు పారితోషికంగా ఇచ్చి వేదికపై సన్మానిస్తారు.

ఈ సంస్థలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లనిచ్చి, సుమారు రెండు సంవత్సరాలుగా వీరిని ప్రోత్సహిస్తున్నది. ఒక్కొక్క విద్యార్థికి రూ.600/- చొప్పున నెలనెలా అందిస్తున్నది. ఈ విధంగా స్కాలర్ షిప్పుల ద్వారా సహాయాన్ని ప్రభుత్వం నుండి పొందుతున్న విద్యార్థినుల సంఖ్య 6.

1. పి. ఈశ్వరి, 2. ఎ. అనురాధ, 3. జి. భాగ్యమ్మ, 4. యం. మునిలక్ష్మి, 5. యం శారద, 6. జి. భాషామణి

సర్వారాయ ఎడ్యుకేషన్ ట్రస్టు ద్వారా ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ నెలనెలా జీతాలే కాక, వారికి ఉచిత భోజన వసతి సదుపాయాలు కూడా అందుతున్నవి. వీరందరూ ఒకే కుటుంబీకులుగా అన్యోన్యంగా, ఆత్మీయంగా ఉంటారు. ఎక్కడెక్కడి వారో ఇక్కడి వారితో కలిసి ఒకటిగా జీవిస్తున్న ఆ దృశ్యం కన్నుల పండువుగా ఉంటుంది.

ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సంఖ్య 9. వీరిలో ఇంతకు ముందు సంస్కృత పాఠశాలలో, ఓరియంటల్ కాలేజీలలోను పండితులుగా పనిచేసి, ఉద్యోగ విరమణ చేసిన వారు కొందరు కలరు. చక్కని అనుభవం కలిగి, ఆయా శాఖలలో పరిణతి పొందిన అట్టి గురువుల వద్ద శిక్షణ పొందుతున్న విద్యార్థినులు అంతటి శ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తూ వారు చెప్పే ఏ అంశాన్నైనా అవలీలగా గ్రహించి, ప్రదర్శించగల సునిశితమైన జ్ఞానాన్ని సముపార్జించుకుంటున్నారని చెప్పడం సత్య దూరం కాదు.

పాఠశాలలోని ఉపాధ్యాయులు - వారు నిర్వహించే శాఖలు :

1. శ్రీ అక్క పెద్ది శ్రీరామశర్మ భాగవతార్ - ప్రిన్సిపాల్
   (వీరు హరికథా శాఖను నిర్వహిస్తున్నారు) (ప్రధానాచార్యులు)
2. కుమారి జి . రాజ్య లక్ష్మి - సంగీత ఉపాధ్యాయిని
3. శ్రీ యం. కామేశ్వర రావు గారు - వాయులీన సహకారం

4. శ్రీ ఏ. పోతయ్య గారు - వాయులీన సహకారం

5. శ్రీ పి. నాగేశ్వర రావు గారు - మృదంగ సహకారం

6. శ్రీ డి. కృష్ణమూర్తి శర్మ గారు - సంస్కృత ఉపాధ్యాయులు

వీరు కొవ్వూరు సంస్కృత కళాశాలలో కొంతకాలం పనిచేసి పదవీ విరమణానంతరం ఇక్కడ పాఠశాలలో ఉపాధ్యాయులుగా చేరిరి.

7. శ్రీ కె. రామకృష్ణ శాస్త్రి గారు - తెలుగు ఉపాధ్యాయులు

వీరు సుప్రసిద్ధ హరికథకులు. కొంత కాలం విజయవాడలో తెలుగు పండితులుగా పనిచేసి, ఉద్యోగ విరమణానంతరం ఈ పాఠశాలలో ఉపాధ్యాయులుగా నియమితులైరి.

8. శ్రీ ఎం. సత్యనారాయణ గారు - తెలుగు ఉపాధ్యాయులు

వీరు మురమండ గ్రామంలో తెలుగు పండితులుగా పనిచేసి, ఉద్యోగ విరమణానంతరం ఈ పాఠశాలలో నియమించబడిరి.

9. కుమారి జి. కళ్యాణి - స్వీపరు - అటెండరు

పైన పేర్కొనబడిన వారే గాక ఒక వాచ్ మెన్ కూడా కలరు.

హరికథ పాఠశాలగా పేర్కొని పైన వివరించిన అనుబంధ శాఖలను నిర్వహిస్తూ, వానిలో విద్యార్థినులకు శిక్షణ నిస్తున్న పద్ధతిని పరిశీలిస్తే, హరికథ ఒక శాస్త్రంగా అందరూ అంగీకరించకున్నా శాస్త్ర గౌరవాన్ని కలిగించడానికి ఈ సంస్థ బహుముఖంగా కృషి చేస్తున్న సత్యాన్ని మనం అంగీకరించక తప్పదు.

"హరికథ ఒక శాస్త్రము" అని పేర్కొన్న నా ప్రశ్నావళికి సమాధానంగా బహుముఖ ప్రజ్ఞావంతులు తెల్పిన అభిప్రాయం 'కాదు' అని మాత్రమే. ఈ విధంగా తెలియజేసిన వారిలో అనేక మంది కథకులే గాక వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన ఆచార్యులు కూడా కలరు. దేనికైనా శాస్త్ర గౌరవం కలిగించాలంటే ఆ కళకు ముఖ్యంగా ఒక పద్ధతి, కట్టుబాటు, పాఠ్య ప్రణాళిక ఇత్యాదులు చాలా అవసరం. ఈనాడు సంగీతం ఒక శాస్త్రంగా పరిగణించబడడానికి కారణం దానికి ఒక పాఠ్య ప్రణాళిక ఉన్నది. త్యాగరాజ స్వామి కీర్తనలు ఎవరు పాడినా నిర్దేశించబడిన రాగంలో మాత్రమే పాడాలి. రాగంలోను, స్వరంలోను, ఆరోహణ, అవరోహణాలు ఏ పరిస్థితులలోనూ సంకరం కారాదు. సంగీత శాస్త్రానికి ఇవన్నీ చాలా ముఖ్యమైన విషయాలు. ఏ గురువు వద్ద సంగీత విద్య నభ్యసించినా, సంప్రదాయంలో

మార్పుండ వచ్చుగాని, శాస్త్ర పద్ధతి మాత్రం ఒక్క విధంగానే ఉండి తీరాలి.

ఈ సందర్భంలో ఒక విషయాన్ని మనం పరిశీలించవలసి యున్నది. కపిలేశ్వర పురంలో వెలసిన ఈ హరికథా పాఠశాల సంస్థాపకులు హరికథకు కూడా ఒక శాస్త్ర గౌరవాన్ని కల్పించడానికి అవిరళ కృషి సాగిస్తున్నారని భావించడానికి వీరు పాఠశాలలో ఏర్పరచుకున్న పాఠ్య ప్రణాళిక మనకు సాక్షమిస్తుంది. ఈ పాఠ్య ప్రణాళిక విషయంలో వీరు అన్ని కోణాలనుండి పరిశీలించి, దీనిని ఏర్పరచారనేది స్పష్టంగా తెలుస్తుంది.

ఇక్కడ అనుసరిస్తున్న పాఠ్య ప్రణాళిక ఏర్పరచిన వారు సామాన్యులు కారు ధీమాన్యులే. దీనిని గురించి ప్రస్తుతం అక్కడ ప్రధానాచార్యులుగా పనిచేస్తున్న శ్రీ అక్కపెద్ది శ్రీ రామశర్మ గారిని ప్రశ్నించగా వారిచ్చిన వివరణ ఈ క్రింది విధంగా ఉన్నది.

"శ్రీ నటరాజ రామకృష్ణగారు మున్నగు ప్రముఖుల సలహాలను పాటిస్తూ, ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని పెద్దలందరినీ సంప్రదించి, ప్రస్తుతం మేమనుసరిస్తున్న ఈ హరికథా పాఠ్య ప్రనాళిక సంసిద్ధం చేయబడినది. ఈ సంస్థ స్థాపకులైన శ్రీ సత్యనారాయణ గారు ఆంధ్ర విశ్వ విద్యాలయ సలహా సంఘమునందు సభ్యులు కనుక వారి కృషికి నిదర్శనంగా ఈ పాఠ్య ప్రణాళికను ఏర్పరచడం జరిగింది."

ప్రస్తుతం ఈ పాఠశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులంతా ఈ పాఠ్య ప్రణాళికనే అనుసరిస్తున్నారు. వీరి ఈ ప్రణాళికలో సంగీత, సాహిత్యాలకు, నృత్యాభినయాలకు తుల్య ప్రాధాన్యం ఉన్నది. "హరికథ సమాహార కళ" అన్నది అందరూ అంగీకరించిన సత్యం. అట్టి సమాహార రూపాన్ని సంపూర్ణంగా అందించగలుగుతున్న ఏకైక సంస్థ కపిలేశ్వర పురంలో వెలసిన హరికథా పాఠశాల.

ఈ పాఠశాలలో సంగీతం, అభినయం, తాళ, లయశబ్దములు, సంస్కృతము, తెలుగు విభాగములు పరస్పర సహాయముగా నుండి, ప్రధాన హరికథా-కథనమును పోషించునట్లు బోధించగల ఉపాధ్యాయులున్నారు. ప్రతి ఏటా ఇక్కడ పరీక్షలు జరిపి, నాలుగు సంవత్సరములలో తొమ్మిది హరికథలు నేర్పుటకు మొదట ఉద్దేశించిరి. కాని కొంత కాలం గడచిన పిదప 1980 సంవత్సరములో వీనిలో కొన్ని మార్పులను చేసి, తెలుగు సంస్కృతములందు కొన్ని భాగములను తగ్గించి సంగీతము హెచ్చించి, హరికథల సంఖ్యను పదికి పెంచుట జరిగినది. ఆ విధంగా 1980వ సంవత్సరములో ఈ పాఠ్య ప్రణాళికను చక్కని పద్ధతిలో సవరించి,

ప్రస్తుతం అనుసరిస్తున్నారు.

ఈ విధంగా సవరించబడిన పాఠ్య ప్రణాళిక నాధారంగా చేసికొని ఈ సంస్థ కళామతల్లి ముద్దు బిడ్డలుగా పేర్కొన దగిన చక్కని భాగవత రిణులను ఆంధ్ర దేశానికి మాత్రమే గాక, యావద్భారత దేశానికే గర్వకారణంగా చెప్పుకోన దగిన వారిని అందించింది. ఈ సంస్థ నుండి తయారైన బాలికలు కేవలం తెలుగులో మాత్రమే గాక సంస్కృతంలో కూడా హరికథలు చెబుతూ భారతావనిలో అన్ని ముఖ్య ప్రదేశాలలోనూ ప్రదర్శనలిచ్చి వారివంతు జాతీయ సమైక్యానికి కృషి సల్పుచున్నారని చెప్పడం ఎంతో గర్వ కారణం.

గతంలో కీ.శే. శ్రీ ...తూరి మధుసూదన శాస్త్రిగారు, శ్రీ ఎల్లా చక్రవర్తుల కృష్ణమాచార్యులుగారు మున్నగు పండిత కథకులు సంస్కృతములో కూడా ప్రదర్శనలివ్వడం సర్వ విదితమే. వీరుగాక ప్రస్తుత కాలంలో సంగీత శాస్త్ర వేత్తయైన, సంస్కృతాంధ్ర భాషాకోవిదులైన శ్రీ కొమ్మ సుబ్రహ్మణ్య వరప్రసాద్ (ఆకివీడు గ్రామం ప.గో.జిల్లా వాస్తవ్యులు) గారు సంస్కృతాంధ్ర భాషలలో తుల్య ప్రతిభతో హరికథలు చెప్పు ఆధునికులలో పేర్కొన గగిన వారు. అయితే ఈ సందర్భంలో గమనించ వలసిన ముఖ్య విషయం ఒకటున్నది.

ఈసంస్థ నుండి తయారైన బాలికలను భారత దేశంలో గల అనేక పట్టణాలకు ఆహ్వానించి, వారిచేత సంస్కృతంలో హరికథా ప్రదర్శనలిప్పి భారతీయ సంస్కృతిని దేశం నలువైపులా ప్రచారం చేయడానికి ప్రభుత్వం వారు వీరిని ప్రత్యేకంగా నియమించడం గమనిస్తే జాతీయ సమైక్యాన్ని సాధించడానికి ప్రభుత్వం హరికథా ప్రక్రియను కూడా ఒక ప్రబల సాధనంగా పరిగణించిందని చెప్పడానికి ఇదొక చక్కని నిదర్శన.

ప్రస్తుతం దేశ వ్యాప్తంగా పర్యటిస్తూ, అనేక ముఖ్య పట్టణాలలో ప్రదర్శనలిస్తూ విరామంలేకుండా సేవచేస్తున్న వారిలో ఈ సంస్థ పూర్వ విద్యార్థిని కుమారి దాలిపర్తి ఉమామహేశ్వరి పేర్కొనదగిన వ్యక్తి. ఈమె ఈ సంస్థకు గుర్తింపు తెచ్చిన వారిలో మొదటి విద్యార్థిని. ఈ సంస్థలో శిక్షణ పొంది ఒక పరిపూర్ణ వ్యక్తిగా రూపుదిద్దుకొని, హైదరాబాదులో 1978 సంవత్సరములో అప్పటి భారత రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డి గారి సమక్షంలో కథాగానం చేసి, వారిచేత సన్మానమందుకొన్న భాగ్యశాలి.

1976లో సికింద్రాబాదు రామకృష్ణ మఠాధిపతి శ్రీ రంగనాథానంద స్వామి ఆధ్వర్యంలో ఈమె కథాగానం జరుగగా వారు చాలా సంతోషించడమే గాక కొన్ని సూచనలను కూడా యిచ్చి యున్నారు. "స్త్రీలు భక్తి ప్రధానమయిన హరికథా గానము నృత్యములో చేయుచున్నపుడు దానికి తగిన వేషధారణ కూడా అవసరము కనుక అది ఆలోచించియమే అని శ్రీ రంగనాథానంద స్వామి అన్నారు" అని శ్రీ గుమ్మలూరి సత్యనారాయణ గారు పేర్కొన్నారు. వారి సూచన ననుసరించి, ప్రబంధ కాలపు బక్కుం పురంధ్రి వర్ణను ప్రాతిపదికగా, యక్షకన్యకు రూపాంతరముగా ఒకవిధమైన రూపకల్పన చేసి తగిన దుస్తులు కుట్టించి ఈమె చేత ప్రదర్శన లివ్వించడం జరిగింది. అటు పిమ్మట ఈమె అనేక ప్రాంతాల్లో కథాగాన ప్రదర్శనలిస్తూ సంస్కృతంలో కూడా కథాకథనాన్ని అలవర్చుకొని ప్రదర్శనలివ్వడం సాగించినది. కాలక్రమంలో ఈమె ప్రతిభ కేంద్ర ప్రభుత్వం చేతకూడా గుర్తింపబడి, ఆంధ్రేతర ప్రాంతాలలో ప్రభుత్వం తరుపున ప్రదర్శన లిస్తూ, భారతీయ సంస్కృతిని చక్కని పద్ధతిలో ప్రచారం చేస్తూ, ఏకత్వాన్ని సాధిస్తున్నది.

కుమారి ఉమామహేశ్వరి సంస్కృతంలో చెప్పే హరికథలు :

1. కుమార సంభవం, 2. అభిజ్ఞాన శాకుంతలం, 3. మాళవికాగ్ని మిత్రము, 4. జగద్గురు శంకరాచార్య

శ్రీ రాంపల్లి శ్రీ రామచంద్ర మూర్తిగారు "కుమార సంభవము" హరికథా రూపంగా రచించగా, దానికి అవసరమైన కీర్తనలను శ్రీ వల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులుగారు రచించారు. 1985 వ సంవత్సరములో ఉజ్జయినిలో కాళిదాస అకాడమీ తరుపున జరిగిన అంతర్జాతీయ సెమినార్‌లో కుమారి డి. ఉమామహేశ్వరి ఈ కుమార సంభవాన్ని హరికథా రూపంగా ప్రదర్శనలిచ్చి హరికథా ప్రక్రియకు ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగించారు.

కవి కథక రత్న శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితదాసవర్యులు 1986 వ సంవత్సరంలో "అభిజ్ఞాన శాకుంతలం" హరికథగా రూపొందించారు. శ్రీ సీతా రామ స్వామ్యార్య పట్టాభిషేక మహోత్సవ సందర్భంగా ఈమె బెంగుళూరులో "అభిజ్ఞాన శాకుంతలం" హరికథను చెప్పి అశేషమైన ప్రజా మన్ననలను పొందడమే గాక ఆ సంస్థవారు ఈమెకు "చిత్రకథా సరస్వతి" అనే బిరుదును ప్రదానం చేసి, సన్మానించడం కూడా జరిగింది.

ఇదే విధంగా 1987 వ సంవత్సరంలో "మాళవికాగ్ని మిత్రము" ను హరికథను శ్రీ

సన్మాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులుగారు, 1988 సంవత్సరములో "ఆచార్య" హరికథను శ్రీ పెద్దింటి సూర్య నారాయణ భాగవతులు రచించగా కుమారి ఉమామహేశ్వరి దేశంలోని పలు ప్రసిద్ధ పట్టణాలలో ప్రదర్శనలిచ్చి ప్రజల మన్ననలను పొందడమేగాక తద్వారా మన సంస్కృతి సంప్రదాయాలను అన్ని రాష్ట్రాల ప్రజలకు తెలియపరుస్తూ జాతీయ సమైక్యానికి కృషి చేస్తున్నది అన్నదం ఎంతైనా సమంజసం.

ఆమె ప్రదర్శనలిచ్చిన కొన్ని ముఖ్య కేంద్రాలు.

1. తులసీదాసు జయంతి సందర్భంగా పాట్నా రాజభవన్
2. మాలవీయ జయంతుత్సవంలో బెనారస్ యూనివర్శిటీ, వారణాసి
3. మద్రాసు సంగీత అకాడమీ - మద్రాసు
4. సంస్కృత అకాడమీ (మధ్యప్రదేశ్) - భూపాల్
5. **OISCA International Japan** వారి అధ్వర్యంలో సెంట్రల్ కోర్ట్ హాల్, హైదరాబాదు.
6. సంగీత నాటక అకాడమీ వారి ఆధ్వర్యంలో జరిగిన అన్ని రాష్ట్రాల సమ్మేళనం లోకోత్సవం, ఢిల్లీ
7. అరవింద్ హాస్పిటల్ హాల్, బరోడా
8. భారతీయ విద్యా మండల్, సూరత్
9. రాష్ట్రపతి భవన్, ఢిల్లీ (3.1.1989)
10. రెండవ ప్రపంచ తెలుగు మహాసభలు మలేషియా

ఇంకా ఆంధ్రలో ముఖ్య ప్రదేశాలు, ఆంధ్రా విశ్వ విద్యాలయం, వాల్తేరు మొ., అనేక ఇతర ముఖ్య పట్టణాలలోను ఆమె ప్రదర్శనలిచ్చినది.

పైన పేర్కొనబడిన రాష్ట్రేతర ప్రాంతాల్లో ఉమామహేశ్వరి కేవలం సంస్కృతంలో మాత్రమే హరికథా ప్రదర్శన లివ్వడం జరిగింది. ఈ సందర్భంలో ఆమె కథలను ఇతర రాష్ట్రాలవారు ఏవిధంగా స్వీకరించి, ఆదరించి, ఆనందించగలుగుతున్నారన్న ప్రశ్నకు సమాధానంగా ఆమెతోబాటు వాయులీన సహకారాన్ని అందిస్తూ పై ప్రాంతాలను సందర్శించిన సుప్రసిద్ధ వాయులీన విద్వాంసులు శ్రీ మహేంద్రవాడ కామేశ్వర రావుగారు "ఈ కథాగానం కేవలం ఆంధ్ర ప్రదేశ్ లో మాత్రమే చేస్తున్నపుడు తెలుగులో ఎక్కువగా పొంతన ఉన్న సంస్కృత పదాలను వచనంలో చేర్చి చెప్పడం వల్ల సభలోని పండిత ప్రకాండులే గాక, సామాన్య ప్రజానీకము కూడా ఆమె కథను

అనుసరిస్తూ, అర్థం చేసుకొని, ఆనందించ గలుగుతున్నారు. సంస్కృతంలో మాత్రమే జరుగుతున్న ఈ కథలు ఆంధ్రలో కన్నా, ఆంధ్రేతర ప్రాంతాలలో ఎక్కువగా ఆదరాభిమానాలను సంపాదిస్తున్నవి. ఇతర రాష్ట్రాలలోను, దేశాలలో, ముఖ్యంగా పండితులను, బాగా చదువుకున్న వారిని ఆకర్షించి, వారికి ఈ ప్రక్రియ పట్ల ఒక ఉదాత్తమైన అవగాహన కలగడానికి ఎంతగానో దోహదం చేస్తున్నది" అని వీరు సంతృప్తికరంగా వివరించారు.

ఇతర రాష్ట్రాలలో ప్రదర్శనలిచ్చి వారికి హరికథల పట్ల సదవగాహన కలిగించిన కథకులు ఎందరో ఉన్నారు. పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, తమిళనాడు, మహారాష్ట్ర, కర్నాటక, మధ్య ప్రదేశ్, ఢిల్లీ మున్నగు ప్రాంతాలలో ప్రవాసాంధ్రులుగా అక్కడ స్థిరపడిన అనేక మంది తెలుగు వారు అనేక సందర్భాలలో ఆంధ్ర ప్రాంతం నుండి కథకులను రప్పించి, వారిచేత ప్రదర్శనలిప్పించి, ఆయా రాష్ట్రాల ప్రజలకు భాషవేరైనా భావం ఒక్కటే అనే సత్యాన్ని నిరూపిస్తూ, జాతీయ సమైక్యానికి కృషి చేయడం చాలా కాలం నుంచీ వస్తున్న చక్కటి సంప్రదాయం. అది నేటికీ అనుసరించబడడం ముదావహం కూడా.

సుప్రసిద్ధ హరికథకులు శ్రీ అమ్ముల విశ్వనాథంగారు మలేషియాలో హరికథా ప్రదర్శన ఇచ్చి అక్కడ ప్రజలకు మన సంస్కృతిని చాటి చెప్పారు. అదే విధంగా, శ్రీ వీరగంథం వెంకట సుబ్బారావు భాగవతార్ అమెరికా దేశంలో తన కథాగానాన్ని వినిపించి, విదేశీయులు ఆశ్చర్యపోయేలా తన ప్రతిభను ప్రకటిస్తూ, మన దేశ తరతరాల సంస్కృతీ సంప్రదాయాలను వారిలో నాటుకుపోయేలా, మన సంస్కృతి పట్ల వారికి మహోన్నతమైన గౌరవం కలిగేలా ప్రదర్శనలిచ్చి వచ్చారు.

వీరివలెనే శ్రీ బోడావుల సీతారామయ్య భాగవతార్ గారు జర్మనీ, పారిస్, లండన్ వంటి దేశాలలో పర్యటించి, పలు ప్రదర్శనలిచ్చి వారిలో భారతీయ సంస్కృతీ సంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పరచి వారు అక్కడి ప్రజల మన్ననలందుకోవడమే గాక భారతీయ కళలపట్ల వారికి ఉన్నతమైన అభిప్రాయాన్ని కలిగించారు. ఇలా విదేశాలలో కూడా ఈ హరికథా ప్రదర్శనలిచ్చిన వారిలో మరికొందరు కళాకారులు ఉండేది స్పష్టమౌతుంది.

హరికథా ప్రక్రియ భక్తి ప్రబోధాత్మకమైనదనేది పైకి చెప్పబడే విషయం. కానీ ఈ కళ కేవలం భక్తిని ప్రబోధించడమే గాక సామాజికుల అనేక సమస్యలకు

పరిష్కారాన్ని సూచించడం వల్ల సామాజిక ప్రయోజనాన్ని, దేశ విదేశాల్లో భారతీయుల ఔన్నత్యాన్ని ప్రకటించి, ప్రచారం చేయడం ద్వారా జాతీయ అంతర్జాతీయ సమైక్యాన్ని కూడా సాధిస్తున్నరని చెప్పడం ఎంతైనా సమంజసం.

హరికథలకు శిక్షణ — ఉపాధి

ప్రభుత్వ కర్తవ్యం

అనంతమైన కాలగమనాన్ని నిరోధించగల శక్తి ఒక్క కళా తపస్వియైన కళామయునకే సుసాధ్యమైనది. నిజమైన కళాకారుడు కాలానికి కళ్ళెం వేయగలడు. దానిని నిరంతరాయంగా సాగనీయనూ గలడు. ఒక్క మాటలో కళాయుక్తత చైతన్య — విహీనతకు దర్పణమని చెప్పవచ్చును. కళా విహీనుడు మృత ప్రాయుడు. కళాన్వితుడు అమరుడు.

ప్రతిభా శాలియగు కళా కేళి భావబంధంతో సత్యాన్వేషిగా మారగలిగిన నాడు అంతర్ముఖుడై, ఆత్మానందానుభూతుడై, తన ధర్మ వర్తనము, సత్య సంధత వలన లభ్యమగు నిర్లిప్తతలో ప్రాదుర్భవించిన అనన్య సామాన్య ప్రజ్ఞా విశేషము ప్రకృతి వలన సంభూతమై నిసర్గ మధుర ప్రేమ స్వభావ జన్య భావాతీతీయమగు రసోద్దీపనమున విశ్వజనీన సంబంధ రసానంద సాగరమున మునకలిడునా అందలి జల జాసక్త మకరంద పానమత్తుడై, సానందుడై, చైతన్యుడై, శాశ్వతుడై లోక కళ్యాణమునకు ధ్రువతారయై మనగలడు.

తన కళా విన్యాసములో ప్రాక్తన జన్మల ఫలంగా సంవర్ధమానమైన తనయొక్క సువర్తనము, సత్య దృక్పథము, మధురాతి మధుర స్వభావ సరళి, మంజుల శింజాలమగు ప్రేమ మనస్సు నుండి నిర్గమించు వాక్కులు, విశ్వమానవ కళ్యాణ కాంక్షా పరిణామగు ఆత్మభావన, ఇంకనూ ఎన్నెన్నో అనన్య సామాన్య సిద్ధములగు లక్షణములు కళాకారునికి ప్రద్యోతకములు కావాలి. కళాశీతనగోన్నత శిఖరాగ్రమును ఆరోహించి, తద్దివ్య కళాధామం నుండి ధాత్రిపై దృష్టి సారించు ఉత్తమ కళాశీలికి లోన భూయిష్ఠమగు ఈ పాంచ భౌతిక ప్రపంచ క్రమము నందలి నిమ్నోన్నతములు, మంచి చెడుగులు, ఆనంద విషాదములు, సత్యాసత్యములు, చీకటి వెలుగులు లేక ఒకే ఉజ్జ్వల కాంతి పుంజము ఒకే విశ్వజనీన ప్రేమభావంతో సహస్రారుణ కిరణ పరివేష్టిత మూర్తిమంతమై ద్యోతకమౌతుంది. నిజానికి కళాకారుడు ద్వంద్వాతీతుడు కావాలి. ఇట్టి ఉత్తమ ధ్యేయాన్ని తన జీవిత పరమావధిగా ఎంచి, విశిష్టమైన ఆ కళకు అమూల్యమైన తన జీవితాన్నే అంకితమొనర్చగలవాడు నిజమైన కళాకారుడుగా భాసిస్తాడు.

మానవ ప్రకృతిని తీర్చిదిద్ది, సౌందర్య వికసితం గావించి, రంజింపజేసి, లలితంగా, కోమలంగా, ఉత్తేజపరచి సృష్టియందు [illegible], నిరంతరము [illegible] దోబూచులాడు ప్రకృతి రహస్యములను ప్రావీణ్యంతో అర్థం చేసికొని, మననం చేసికొని, తనలో లయింప చేసికొని, వినూత్నమగు కళా తత్త్వజనిత నిజ ప్రకృతిలో లోక కళ్యాణాన్ని కాంక్షించి, ప్రదర్శించేదే నిజమైన కళ. ఈ కళా విలాసములు, మాత్రలములు మానవుడు ఎక్కడ్నించి అభ్యసించాడు? దృశ్యమానమైన ఈ పాంచ భౌతిక విన్యాసమగు ప్రకృతి నుండే. తన నిరంతర నిశిత దృష్టితో, తపనతో ప్రతిక్షణము ప్రకృతి నుండి వెలువడుతున్న సౌందర్యాన్వితములైన సృష్టి రహస్యముల యొక్క తీరు తెన్నులను గ్రహించి, అందలి సూక్ష్మతలను తన నిజ ప్రకృతితో సమన్వయించుకొని, తాను సముపార్జించుకున్న ప్రజ్ఞా పాటవాలతో వానిని ప్రదర్శించి, తన జీవితాన్ని సార్థక పరుచుకుంటాడు కళాతపస్వి. ఆ విధంగా లోక కళ్యాణానికి రేఖలు దిద్దుతాడు. వరసాన్విత వజ్జవ మానవ భావన సంభరితమైనపుడు ప్రకృతిచే ఉపాలింపబడి, ఆత్మానంద బ్రాహ్మీ స్థితి పొంది లయిస్తుంది. కళవలన ఉపలబ్ధి పొందు ప్రయోజన మిదే. ప్రకృతి ప్రసాదితములై, మంజులములై, విజ్ఞానములై, మనఃశాస్త్రములై ప్రసిద్ధి పొందు కళలన్నిటికిని మాత్ర లక్ష్యమైన ఒక నిర్వచనం ఉంటుంది. కళా సృష్టికి ఈ సూత్రం ఆధారభూతమై నిలుస్తుంది.

నిజానికి సంగీత సభలు, సాహిత్య సమావేశాలు, లలిత కళా ప్రదర్శనలు మానసిక వికాసానికి హేతు భూతములు. వీని వలన వ్యక్తుల హృదయాల్లో దైవ భావన ప్రబలి, సాత్వికత పెరుగుతుంది. రాగద్వేషాలు నశించి, విశాల దృష్టి అలవడుతుంది. త్యాగరాజ గీతామృతము నాస్వాదించేవారు శ్రీరామచింతన చేయక మానరు. పోతన భాగవతాన్ని పఠించేవారు శ్రీహరి పాదారవింద ధ్యానమును విస్మరింప లేరు. జనబాహుళ్యాన్ని పంచి, ఆముష్మిక చింతనను పెంచగల పాటవము ముఖ్యంగా భారతీయ కళలకు ఉన్నదను విషయం నిర్ద్వంద్వంగా చెప్పవచ్చును. అట్టి కళలే లేనిచో మానవ జీవితం లౌకిక వ్యాపారాల్లో చిక్కుకొని పతనమైపోతుంది. ఈ సత్యాన్ని గుర్తించిన మహానుభావులు భగవత్ప్రాప్తి పొందడానికి సంగీత సాహిత్యాది కళలను చేపట్టారు. వారి జన్మములు చరితార్థములైనవి. ఈ విధంగా తాము తరించడమే గాక అశేష మానవాళికి ముక్తి మార్గాన్ని చూపించ గలిగారు. సామాన్యులుగా మన కనుల ముందు జన్మించిన మహానుభావులెందరో ప్రాక్తన జన్మ సుకృత ఫలితంగా కళ నారాధించి ధీమాన్యులుగా, అసామాన్యులుగా ప్రస్తుతింపబడి

దైవసాన్నిధ్యాన్ని పొందిన వారెందరో కలరు. వారు కళను ఒక తపస్సుగా మాత్రమే భావించి, ముక్తి మార్గాన్ని అన్వేషిస్తూ సాగిపోయారు. కాని కాలక్రమంలో ఆ కళ ముక్తి మార్గాన్ని అన్వేషిస్తున్నదని చెప్పడం సాహసం కాదు. ఈ విషయాన్ని శ్రీ పొత్తూరు సుబ్రహ్మణ్య శాస్త్రి గారు ఒక సందర్భంలో పేర్కొంటూ -

"నాటి వారికి దీటు కాగలిగిన వారు, నేడు ఏ కొందరో కలరు. పూర్వ విద్వాంసులలోగల పట్టుదల, దీక్ష దైవభక్తి నేటి వారిలో నున్నచో మన పెద్దల అంతస్థును చేరుకొనుట అసాధ్యం కాదు. నేటి శిష్యులు చిత్తమున ఏకాగ్రత, గురువుల ఎడ భక్తి శ్రద్ధలు, స్వభావమున వినమ్రత, అలవరచుకొనుట చాల అవసరము. అట్టి యువతరము మన ప్రాచీన సంప్రదాయానుసారమైన సంగీత శాస్త్రము పూర్వపు శోభతో వెలుగొంది, విశ్వ కళ్యాణాన్ని చేకూర్పగలదని విశ్వసించుచున్నాను"1 అని నేటి కాలపు కళాకారుల గురించి వ్యాఖ్యలను వారు పేర్కొన్నారు.

"కళానుశీలనము వల్ల ఆనందము సంభావ్యమౌతుంది" అని నుతింపబడిన కళ సదయోదాత్తమైనది. అనవద్య, అనంత, అయుతము విశాల విశ్వ మందలి స్పందనాత్మక మాధుర్య సౌందర్య సౌష్ఠవాలను రోతల్ని, మార్దవమ్ము, మా స్రష్టకులు సర్వ వ్యాపకమైన కళోపాసనా యజ్ఞములలో మానవుడు క్షణికమైన తన జీవితాన్ని, ఆనందమయంగా సార్థకపరచు ప్రయత్నంలో తన నిరంతర తపశ్శక్తి వలన జాగృతుడై, ఆధ్యాత్మికమును నంది నిలబడి నిర్మల తేజోవిలసితమగు ప్రకృతినుండి రమ్యకళా ప్రపంచము నుండి అమల రసానుభూతిని గ్రోలగలిగాడు. విస్మృతిలేని తన ఊపిరికి కొక వెలుగు రేఖ ప్రసాదించి, మహామానవునిగా చేసి, మానవాతీతునిగా కూడా రూపొంద చేస్తాయి. నిరంతర కళారాధన వలన స్పష్ట హృదయుడై, అసత్యమునుండి సత్యమునకు, తమస్సు నుండి జ్యోతిస్సునకు, మృతమునుండి అమృతత్వమునకు పయనించగలడు.

భారతీయ సంస్కృతి మందలి హృదయ ప్రజ్వలిత భావ జ్యోతుల వివిధ రూపముల ప్రకాశనముగ చెప్పదగిన ఆంధ్రుల పురాకృత సుకృత ఫలమో అన్నట్లుగా సంతరించిన ఉదాత్త ప్రక్రియా విశేషమైన ఈ హరికథకు శిక్షణనిచ్చు పద్ధతి ఏది?

కళాత్మక దృష్టి సౌందర్యపరమైనది. లలిత కళాభినివేశంతో సౌందర్య తత్త్వాన్ని

1. 'సంగీతోపన్యాసము' - నాట్యకళ - 1964 ఏప్రిల్, పుట 81

సందర్శించిన వ్యక్తి ప్రతి వస్తువులోను సౌందర్యాన్నే చూడడానికి ప్రయత్నిస్తాడు. నిజమైన కళారాధన యిదే. కళాదృష్టి లలితమైనది కాబట్టే కళాకారుడి హృదయం సర్వకాలాల్లోనూ ఆర్ద్రంగా, ప్రేమ రసభరితంగా ఉంటుంది.

సాధారణంగా పసితనంలోనే పిల్లలకు ఏ కళ పట్లైనా ఆసక్తిని కలిగించ గలిగితే ఆ తరువాత కాలంలో వారు ఆ కళలో నిష్ణాతులై ప్రపంచ ప్రఖ్యాతి పొందిన సన్నివేశాలు అనేకమున్నాయి. శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారు పసితనములోనే భాగవతాన్ని అమూలాగ్రంగా చదివి అందరినీ ఆశ్చర్యభరితులను చేశారని వారి జీవిత చరిత్ర మనకు సాక్ష్యమిస్తున్నది. పుంభావసరస్వతిగా రూపుదాల్చిన శ్రీ దాసుగారు ఆ తరువాత కాలంలో హరికథా పితామహులుగా యావద్భారత దేశమూ ఏక కంఠంతో అంగీకరించే విధంగా హిమవన్నగ సన్నిభమైన ఔన్నత్యాన్ని పొందగలిగారు. పువ్వుపుట్టగానే పరిమళిస్తుందన్న సామెత సాధారణంగా చాలా విషయాల్లో చాలా మందికి అనువర్తిస్తుంది. ఏ పుట్టలో ఏ పాముంటుందో ఎవ్వరూ చెప్పలేనట్లే ఏ పసివాని పలుకుల్లో భాగవత విధాత శాశ్వత స్థానాన్ని పొందగలడో ఏ అదృష్ట శాలి కమ్మని గళంలో భారతీ దేవి తన ఉనికిని స్థిరపరచుకొని ఉన్నదో, ఏ చిన్నారి పద విన్యాసంలో ఆది దేవుడు నటరాజ స్వామి అడుగు ముద్రలు అణిగి ఉన్నవో ఎవరూ ఊహించలేని సృష్టి రహస్యాలు. ప్రాక్తన జన్మ సుకృత ఫలితంగా లభించిన వారివారి అభిరుచులను విజ్ఞులైన పెద్దలు గ్రహించి ఆయా కళలలో వారికి సరియైన శిక్షణ కల్పించగలిగిననాడు ఆ కళలో ఆయా వ్యక్తులు ఎదురు లేని విధంగా తయారౌతారు. వారి కారణంగా ఆ కళ సహజత్వానికి మరింత మెరుగులు దిద్దబడి సువర్ణానికి సువాసన లభించినట్లు ద్విగుణీకృతమైన అందాలను సంతరించుకుంటుంది. కనుక ఏ కళకైనా శిక్షణ అతి ప్రధానమైనది. అయితే ఈ శిక్షణ విద్య నేర్చే విద్యార్థి సామర్థ్యాన్ని బట్టి అనేక రకాలుగా ఉంటుందని చెప్పడం ఎవ్వరూ కాదనలేని సత్యం.

ఒక కళలో శిక్షణ యిచ్చే గురువుపట్ల విద్యార్థికి ముందుగా గౌరవభావం కలగాలి. సదవగాహన కుదరాలి. అన్నిటికన్నా ముఖ్యమైనది తాను అభ్యసింప దలచిన కళ పట్ల ఆరాధన ఉండాలి. అప్పుడే ఆ వ్యక్తి ఆ కళలో పాండిత్యం గడించగల శక్తి సామర్థ్యాలను కలిగి ఉంటాడు.

శ్రీ మదజ్జాడ ఆదిభట్ట నారాయణ దాసుగారికి ప్రత్యక్ష శిష్యుడైన శ్రీ నేతి లక్ష్మీ నారాయణ భాగవతులు ఒక సందర్భంలో తమ గురువులైన శ్రీ దాసుగారిని గూర్చి యిలా చెప్పారు "గురువు గారంటే సంగీత సాహిత్యాలు మూర్తీభవించిన పుంభావ

సరస్వతి, వారు కథకు నిలబడి చెబుతూ ఉంటే సర్వశాస్త్రాలు, కళలు నవరస సమ్మేళనం పొంది ఆకాశ గంగా ప్రవాహాన్ని పోలిన గాన రసంతో పెల్లుబుకుతూ సాక్షాత్తు పరమాత్మని విశ్వరూపాన్ని తలపుకు తెచ్చేది"1 అని తమ గురువుగారి పట్ల తమకు గల పూజ్య భావాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ లక్ష్మీనారాయణగారు శ్రీ దాసుగారి వద్ద విద్యనభ్యసింప గోరి కొన్ని సంవత్సరాలు వారికి శుశ్రూషచేసి, కడకు వారికి ప్రియశిష్యులు కాగలిగారు. శ్రీ దాసుగారు తమ సహపంక్తిని భోజనం పెట్టించి, విజయ నగర సంగీత కళాశాలలో చేర్పించి విజయదశమి రోజున హరికథకు శిక్షణ యివ్వడం ప్రారంభించారు. "ఆ సంఘటన నా ప్రాక్తన జన్మ సుకృతంగా భావించి, జన్మ చరితార్థమైనదని పొంగిపోయాను" అని శ్రీ లక్ష్మీనారాయణగారు తమ మాట ద్వారా తెలియజేశారు. గురువుపట్ల శిష్యులకుండ వలసిన గౌరవ ప్రపత్తులు పైన పేర్కొన్న విధంగా ఉన్నవాడు గురువు వద్ద శిక్షణను పూర్తి చేసుకొని, స్వతంత్రంగా బ్రతక వలసి వచ్చిన వాడు కూడా గురుదేవుల ఆశీర్వాద బలంతో గురువును మించిన శిష్యునిగా గుర్తింపబడడానికి అవకాశం ఎంతైనా ఉన్నది.

సద్గురువును నిర్ణయించుకొనే విషయంలో శ్రీ యల్లాబండి తాతారావు భాగవతారుగారు కూడా ఒక సందర్భంలో తమ అనుభవాన్ని వివరిస్తూ, నా గురుదేవులు గాయక రత్న శ్రీ మునునూరి సూర్య నారాయణ భాగవతార్ గారిని ప్రప్రథమంగా భట్ల మగుటూరులో శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాల సందర్భంలో చూశాను. వారి కథను విన్నాను. వారికి శిష్యుడనై, వారి శిష్యునిగా గుర్తింపబడాలనే ఆకాంక్షతో పెద్దలు అంగీకరించక పోయినప్పటికీ, యింటిలో ఎదిరించి గురువుగారిని వెతుక్కుంటూ తణుకు చేరి వారివద్ద కేవలం 11 నెలల 15 రోజులు మాత్రం వారికి శుశ్రూష చేసి, విద్యనభ్యసించాను. అటు పిమ్మట స్వతంత్రంగా కథలు ప్రారంభించి, వారి అమూల్యమైన ఆశీర్వాద బలంతో సుమారు 30 సంవత్సరాల నుండి సుప్రసిద్ధ హరికథకునిగా హరికథా ప్రవచనం సాగిస్తున్నాను"2 అని పేర్కొన్నారు.

పై విషయాలను పరిశీలించి చూడగా ఒక కళలో శిక్షణ పొందవలసి వచ్చినప్పుడు సరియైన గురువును నిర్ణయించుకోవడంలోనే కళాకారుని ప్రజ్ఞ ఆధారపడి

---

1. వా. దా. జ. మ. పుట 8 - మా గురు దేవులు
2. ప్రత్యేక ఇంటర్వ్యూ – 20.10.1988

ఉంటుంది. ఇక రెండవది గురువు ఇచ్చే శిక్షణ పద్ధతి. ఈవిషయంలో హరికథా పితామహుల శిక్షణ పద్ధతి అత్యంత రమణీయమైనది, ఆసక్తి కరమైనది. వీరి శిక్షణ పద్ధతిని వివరిస్తూ శ్రీ నేతి లక్ష్మీనారాయణ గారు " విద్య ప్రారంభించిన మొట్ట మొదటి రోజున తప్ప మా గురువుగారు కూర్చోబెట్టి పాఠం చెప్పలేదు. కాలేజికి వెళ్లి వస్తూ, దారిలో సాయంకాలం ఘంటస్తంభం దగ్గర నిలబెట్టేవారు. సమస్త తాళగతుల్లోనూ నృత్యం చేయిస్తూ, నిత్యం బజారులోనే పాఠం చెప్పేవారు. రోజూ జనం తండోప తండాలుగా విరగబడి చూస్తుండేవారు" అని తెలిపారు.

ఈరకమైన శిక్షణకు అలవాటు పడిన శిష్యులు వేదికపై క్రొత్తలేకుండా వేలాది సామాజికుల ముందు ప్రదర్శనలను ఇవ్వగలుగుతారు. వారిచ్చే మొదటి ప్రదర్శనమే అనుభవజ్ఞుడనే అభిప్రాయాన్ని సామాజికులలో కలిగించి, వారి గౌరవాభిమానాలకు పాత్రుణ్ణిచేసి, వానిని సమర్థుడైన హరికథకునిగా గుర్తింపచేస్తుంది.

అయితే ఈనాడు శ్రీ నారాయణదాసవర్యుల వంటి గురువులుగాని, వారి శిష్యులంతటి వినయ సంపన్నులుగాని కానరావడం లేదని చెప్పడం సాహసం కాదు. నాటి దాసు గారు ఆట, పాట మాటలయందు మేటిగా గుర్తింపబడి వారికి వారే సాటియని ప్రస్తుతింపబడ్డారు. ఈ విషయాన్నే శ్రీ యాల్లండ తాతారావుగారు ఒక చిన్న పద్యంలో పేర్కొంటూ

"హరికథా ప్రక్రియకు ఆద్యుండు కవితలో
కాళిదాస పోతనలకు సాటి
ఆదిభట్ల బుధుడు అన్నిటన్ మొనగాడు
ఆట పాట మాట లందు మేటి"
అని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ దాసుగారి శిష్యుల్లో కొందరు వారి వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారని చెప్పబడినా పుంభావ సరస్వతిగా అవతరించిన శ్రీ దాసుగారి ప్రత్యేకత వారిదే వారికి ఎవ్వరూ సాటిరారని చెప్పడం సత్యదూరం కాదు.

కాలక్రమంలో కథకుల సంఖ్య పెరిగింది. అలనాటి దాసుగారిలో ఉండే ప్రజ్ఞా పాటవాలు వీరిలో కనీసం కొందరిలోనైనా కానరావడంలేదు. ఏ కొందరిలోనైనా శ్రీ దాసుగారి ప్రత్యేకతలు కానవచ్చినా వానిని ఆదరించి, ఆనందించే సహృదయులు ఈ నాటి సమాజంలో చాలా అరుదు. ఈ కథకులలో కొందరు ఒకటి రెండు

కథలను గురుముఖతా నేర్చుకొని, అటు పిమ్మట బ్రతుకు తెరువు కొసం ప్రాకులాడు తుండడం అందరికీ తెలిసిన విషయం. అట్టి వారిలో కూడా ముఖ్యంగా సద్గురువును నిర్ణయించుకొనే సమర్థత, వారివద్ద క్రమశిక్షణతో, సక్రమమైన పద్ధతిలో విద్యనభ్యసించే ఓపిక ముఖ్యం. అందుకే ఈ నాడు ఈ కళ ఒక నిర్దుష్టమైన పద్ధతిలో గాక ఎవరి అభిరుచిననుసరించి, వారు కథలు చెప్పి, 'ఇదే హరికథ' అని ప్రవచించే స్థితికి దిగజారిపోతున్నది. ఈ విషయాన్నే శ్రీ యస్.పి బి.కె. సత్యనారాయణ రావు గారు కూడా ఒక సందర్భంలో విమర్శిస్తూ, "సినిమా పాటలు నాలుగు నేర్చి, కొన్ని జానపద గేయాలను జతపరచి, కథలు చెప్పుకొని, కొందరు కథకులు కాలక్షేపం చేస్తున్నారు. దీనికి హరికథా కథనంలో తగిన శిక్షణనిచ్చే పాఠశాలలు లేకపోవడం ఒక కారణమైతే, ప్రాచీన గురుకుల పద్ధతిని విద్యనేర్చగల శిష్యులు లేకపోవడం రెండవ కారణం. కనుకనే హరికథల స్థాయి దిగజారుచున్నది"[1] అని పేర్కొన్నారు.

ఏ విద్యకైనా తగిన శిక్షణ అత్యంత ఆవశ్యకమైనది. గజిబిజిగా గీతలు గీస్తూ, బొమ్మలు వేయడం పట్ల ఆసక్తిని ప్రదర్శించే కుర్రవానికి చిత్ర లేఖనమందు శిక్షణ ఇప్పించ గలిగితే భావి కాలంలో భారతావనికే గర్వకారణమైన చిత్రలేఖకుని తయారు చేయవచ్చు. పశువుల కాపరి తన కాలక్షేపం కోసం శ్రవణ పేయంగా మురళిరాగం తీయడం విని, అతనికి సరిగమలలో సరియైన శిక్షణ యివ్వగలిగితే మరో మంగళం పల్లి బాల మురళీ కృష్ణను ఆంధ్రదేశం ఆనందోత్సాహాలతో అందుకుంటుంది. పొంతనలేని అక్షరాలను కూర్చడానికి ప్రయత్నించే కుఱ్ఱవానిని సరియైన శిక్షణతో తీర్చిదిద్ద గలిగితే అతనిలో సాహిత్యాభినివేశం కలిగి మరో కవి సార్వభౌముడు అవతరించగలడు. ప్రతి కదలికలోనూ వయ్యారాన్ని ఒలికించే చిన్నారి పాపాయిని చక్కని శిక్షణతో నాట్యరాణిని చేయవచ్చును. కనుక ఒక కళాకారుని పరిపూర్ణంగా తీర్చిదిద్ద గలిగేది శిక్షణ మాత్రమే.

కళయన్నది అందరికీ లభించేది కాదు. ప్రాక్తన జన్మ సుకృతఫలమే కళాకారునిగా సృష్టింపజేస్తుంది. జన్మాంతర సంస్కారం వ్యక్తికి కొంతవరకు దోహదం చేస్తే, సమృద్ధి చెంత పొందిన శిక్షణ అతనిని చక్కని కళాకారుడుగా తీర్చి దిద్దుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైయున్న గనులలోని బంగారం ప్రకృతి సహజంగా ఏర్పడ్డదే అయినప్పటికీ దానిని పరిశోధించి, పరిశీలించి, దాని ఉనికిని పసిగట్టడానికి శాస్త్రకారుడు ఎంత అవసరమో సంస్కారవంతులైన కళాకారులలో సహజమైన పాండితీ ప్రకర్ష

1. స్వాగతోపన్యాసం. హ.ను.ప్రజనం.పు 26

ఉన్నప్పటికీ దానిని తీర్చిదిద్ది, క్రమబద్ధం చేయగల నేర్పు, ఓర్పు ... మాత్రమే ఉంటాయి. కనుక ఏట్టి కళకైనా గురువు వద్ద శిక్షణ చాలా అవసరమన్నది ఎవ్వరూ కాదనలేని నిజం.

సంగీత, సాహిత్య, నృత్యాది లలితకళలు ఒక్కొక్కటి ఒక్కొక్క గురువు వద్ద శిక్షణను పొందడానికి వీలుగా ఉన్న కళలే కాని పైన పేర్కొనబడిన మూడు కళల యొక్క సమాహార రూపమైన హరికథలో శిక్షణను పొందడం అత్యంత కష్టసాధ్యమైన విషయం. మహత్తరమైన ఈ ప్రక్రియకు ఆచార్య పీఠాన్ని అలంకరించడానికి అర్హులైనవారే నేటి కాలంలో చాలా అరుదుగా ఉన్నారని చెప్పడం సాహసం కాదు. అట్టి వారు వేల సంఖ్యలో లేకున్నా వేళ్ళ సంఖ్యలోనైనా ఉన్నారన్నది నిజం. అయితే సమర్థులైన ఇట్టి గురువుల వద్ద విద్యనభ్యసించాలనే తపనగాని, ఉత్సాహం గాని ఉన్నవారు చాలా తక్కువ. ఇదే విషయాన్ని శ్రీ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులుగారు మరింత వివరంగా పేర్కొంటూ-

"నేడు పెక్కుమంది కథకుల్లో శ్రద్ధా జాడ్యము ఏర్పడుచున్నది. చక్కగా చెప్పు కథకులు లేరనుట లేదు. ఏదో పచ్చి పచ్చిగా నేర్చుట. ముక్కున బెట్టుకొని అప్పగించుట, స్వల్ప విషయములకు ప్రాధాన్యమిచ్చుట వంటివెన్నో కానవచ్చుచున్నవి" అని నేటి హరికథకుల వింత పోకడలను తీవ్రంగా విమర్శించారు. 'శ్లేష' అనవలసిన చోట 'శ్లేష్మ' కవిత్వమని పేర్కొనడం, "కటకములని" పలుకవలసినచోట "కీటకముల"ని పలకడం వంటి క్షమార్హముగాని పలుకులను కథకులు వేదికపై ఉచ్చరించుట వంటివి పరిశీలిస్తే అట్టి కథకులు ఆ కళకే తీరని కళంకాన్ని ఆపాదిస్తున్నారను విషయాన్ని సభ్య సామాజికులు సులభంగానే గ్రహించగలరు. అదే విధంగా "శ్రీ నారాయణ దాస విరచితమైన శ్రీ రామ జననము అను హరికథను ప్రవచించదలచాను" అను హరికథా పీఠికలో ... యొక్క పేరు ప్రఖ్యాతులను పేర్కొని తీరా కథ మొదలు పెట్టిన పిదప ఆ కథలో ... మంచి పద్యాన్నిగాని, కీర్తననుగాని పాడక కౌసల్య కైకేయి, ... పిల్లల వాంతులు మున్నగు విషయాలతో కాలక్షేపం చేసే కొందరు కథకులు ... కాలంలో అన్నిచోట్లా కలరను విషయం స్పష్టము".1

పైన పేర్కొన్న విషయాలను పరిశీలించి చూడగా నేడు ఈ కళకు ... తగినంతగా ఆదరాభిమానాలు లభించకపోవడానికి కారణం కేవలం ...

1. హ.సా.వి. నల. "కథాకథనంలో శిక్షణము" పు. 45

కాని ప్రక్రియాలోపం కాదనేది తేట తెల్లమౌతున్నది. కాబట్టి కథాకథనంలో శిక్షణ ఇచ్చే గురువులు పై విషయాలను పరిశీలించి సద్విషయాలకు ప్రాధాన్యతనిచ్చి, శిష్యులను సంఖ్యలో మాత్రమే మిన్నగా కాకుండా సమర్థతలో కూడా అధికులుగా తయారుచేయ గలిగిన నాడు మహోదాత్తమైన ఈ ప్రక్రియా విశేషం యావద్భారతావనిలోనూ వేళ్లూని, దివ్యమైన కళగా పదికాలాలపాటు పదుగురిలోను గుర్తింపబడి, నిజమైన సామాజిక ప్రయోజనాన్ని సాధించగలదని చెప్పడం అతిశయమూ అసత్యమూ కాదు.

కథా కథనంలో శిక్షణనిచ్చే ముందు గురువులు మొదట తాము విద్యగరపబోయే విద్యార్థిలోని శక్తి యుక్తులను కూలంకషంగా పరిశీలించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ విషయంలో సమగ్రమైన పరిశీలన అత్యంతావశ్యకము. తన వద్ద విద్యనభ్యసింప గోరు విద్యార్థికి శ్రావ్యమైన కంఠస్వరము, మేధాశక్తి, గానకౌశలము, సాహిత్య పరిజ్ఞానము, అనుకరణ శక్తి, ఆకర్షణ, సమయోచిత భాషణాపటిమ మున్నగు విషయాలనే గాక తదితర విషయాలను కూడ నిశితపరిశీలన గావించి గురువు కథాకథన విధానంలో శిక్షణను ఇచ్చుట ప్రారంభించవలెను.

కథలో వచ్చే కీర్తనలను నిర్దేశింపబడిన రాగాలలో చెప్పడమేగాక కీర్తనకు సరిపడు లయను, తాళాన్ని వింకడను పటిష్టం చేయవలసిన బాధ్యత పూర్తిగా గురువే స్వీకరించాలి. రసానుగుణములైన రాగాలను సమయోచితంగా నిర్ణయించి, సూచన ప్రాయంగా విద్యార్థి మనసుకెక్కునట్లు చేయవలెను. హావభావాల విషయంలో ఏమరపాటు లేకుండా పాత్రోచితమైన పరిపోషణము చేయు శక్తి యుక్తులను గురువుగారే శిష్యులకు తమశిక్షణ కాలంలో తెలియచెప్పవలెను.

వచనంలో చక్కని జిగి, సమయానుకూలమైన హాస్యము, లోకోక్తులు, సూక్తులు, సామెతలు ఇత్యాదులన్నీ కథావిధానానికి భంగం కలుగకుండా ఉపయోగించేలా విద్యార్థిని తయారుచేసి, కొన్ని కీర్తనలకు మరింత రక్తిని, సామాజికులకు ఆసక్తిని, కలిగించే విధంగా మధ్యమధ్య నృత్యం చేస్తూ కథను కొనసాగించగల సామర్థ్యం శిష్యులకు గురువు తన శిక్షణ ద్వారానే కలిగించాలి.

శిష్యుని స్వీకరించే సమయంలో గురువు అతని గుణశీల లక్షణాదులను కూడా బాగా పరిశీలించాలి. ఎందువల్లననగా దానం పాత్రుని విషయంలో పవిత్రంగానే ఉంటుంది గాని అపాత్ర దానం మాత్రం అనర్థహేతువౌతుంది. గురువు శిష్యునికి చేసే దానం విద్యాదానం. కనుక అట్టి విద్యాదానమందు కూడా పాత్రతా పాత్రతను

గుర్తించడం చాలా అవసరం. "Practice makes man perfect" అన్న నానుడిని ఆధారం చేసుకొని, విద్యార్థి శిక్షణ కాలంలో గురువు వద్ద నేర్చిన వానితోనే తృప్తి చెందక వినయశీలియై విషయజ్ఞానం కలిగిన విబుధులనుండి విజ్ఞానాన్ని సముపార్జించుకోవాలి. ప్రాచీన సాహిత్యాన్ని పరిగ్రహించి, అందలి అనేక విషయాలను తాను చెప్పబోయే కథకు అన్వయించుకుంటూ, దేశకాలానుగుణంగా కథను ప్రవచించ గలిగిన నాడు సామాజికులను ఆనందపరచి, వారి హృదయపూర్ణమైన ఆదరాభిమానాలను పొందగలుగుతాడు.

ఈనాటి రంగస్థల కళలన్నిటిలోను హరికథాగానం అత్యంత కష్టసాధ్యమైనదని చెప్పడం అతిశయంకాదు. కథకుడొక్కడే కథాంశమునకు సంబంధించిన పాత్రలన్నిటినీ సమర్థవంతంగా నటిస్తూ, నవరసాలనూ పరిపోషిస్తూ, సామాజికులకు హృదయ స్పందనను కలిగించాలి. ఇది అనన్య సామాన్యం. కనుకనే పూర్వకాలంలో హరికథలు నేర్చుకోవాలన్న కుతూహలమున్నవారు సమర్థులైన గురువులను తామే నిర్ణయించుకొని, వారి చెంతకువెళ్ళి, శుశ్రూషలు చేసి, గురుబోధనలు వింటూ హరికథకు అవసరమైన సంగీత, సాహిత్యనృత్యాది విషయాలలో సుశిక్షితులైన పిదపనే వేదికనెక్కి ఆరితేరినదిట్టలుగా ప్రజలచే గుర్తింపబడేవారు.

"లోకోభిన్నరుచిః" అనునట్లు సామాజికుల అభిరుచులు విభిన్నంగా వుంటాయి. కొందరు ప్రదర్శనా నైపుణ్యాన్ని ఇష్టపడితే, మరికొందరు సంగీత సాహిత్యాలకే ఆకర్షితులౌతారు. ఇంకా కొందరికి నృత్యమే అభిలషణీయంకాగా, మిగిలిన వారికి హాస్యమే ఆనందాన్నిచ్చి, ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. సమర్థుడైన కథకుడు తన కథద్వారా యింత మందిని సంతుష్టులను చేయవలసి ఉన్నది. కనుక అతడు అన్ని విషయల్లోనూ సర్వం కషమైన ప్రజ్ఞ కలిగి ఉండాలి. లేకున్నచో అతడు ప్రదర్శించే హరికథ శోభించదు. ఇంతటి ప్రజ్ఞానిధిగా కథకుని తయారు చేయవలెనన్నచో గురువు ఎంతటి శ్రమకు గురికావలసియున్నదో మాటల్లో చెప్పడం కష్టమే.

హరికథకులను తయారుచేయడంలో గురుపీఠాన్ని అధిష్ఠించి, అత్యధికసంఖ్యలో శిష్యులను తయారుచేసిన ఘనత కీ.శే. శ్రీ తెల్లాకుల వెంకటేశ్వర గుప్తగారికే తక్కుతుంది. వీరు సుప్రసిద్ధ కథకులేగాక కథారచయితలు కూడా. వీరి కథలు పండిత, పామర జనరంజకాన్ని కలిగి ఉండేవి, అదేవిధంగా వీరి శిష్యులలో గణింపదగినవారు శ్రీ వీరగంధం వెంకట సుబ్బారావుగారు, శ్రీ గోడావుల సీతారామయ్య చౌదరిగారు, (వీరిరువురూ విదేశాలలో హరికథా ప్రదర్శనలిచ్చి. ఈ

ప్రదేశము యొక్క ఔన్నత్యాన్ని, ఘనతను పాశ్చాత్యుల్లో కూడా ప్రతిష్టింపచేసినారు. శ్రీ గుప్తగారి కుమార్తె శ్రీమతి మామిడి సరస్వతి, శ్రీమతి చిన్నకోట రాజకుమారి, శ్రీమతి తాడూరి సుశీలారాణి మున్నగు కళాకారులు ఈనాడు దేశంలో వివిధ ప్రాంతాలలోను విశేషంగా పర్యటిస్తూ ఉత్తమ హరికథకులుగా గుర్తింపబడ్డారు. వీరేగాక ఇంకా అనేకమంది శ్రీ గుప్తగారి శిష్యులు హరికథా ప్రవచనం సాగిస్తూ పేరు ప్రఖ్యాతులు గడించుకున్నవారు గలరు.

కాని వీరిలో కొందరు వర్తమాన కాలంలో జీవనోపాధికై కావలసిన ధనార్జననే లక్ష్యంగా చేసికొని, కొన్ని సందర్భాలలో కథాకథన సత్సంప్రదాయాలను కాలపై పరిత్యాగానికి బలిచేయడం దురదృష్ట చిహ్నం. వీరిలో మరికొందరు హరికథా రచనల పుస్తకాలను సంపాదించి, వానిని స్వంతంగానే కంఠస్థంచేసి, కాలాను గుణంగా సామాజికుల ఆనందం మేరకు వేదికనెక్కి సినిమా పాటలతోను, అనుచితమైన సంభాషణలతోను, అవసరంలేని పాత్ర పోషణలతోను, కథాకథన ప్రయత్నం చేసి అపహాస్యం పాలవడం సర్వజన విదితమే. కనుకనే నేటి హరికథ కాలక్షేపంగా మాత్రమే గుర్తింపబడడం పరిశీలించదగిన విషయం.

హరికథలో సరియైన శిక్షణనిచ్చి, చక్కని శిష్యులను తయారుచేసిన వారిలో పేర్కొనదగినవారు కవికథక రత్న శ్రీమాన్ పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసుగారు, శ్రీ. అమ్ముల విశ్వనాథంగారు, శ్రీ రాజశేఖరుని లక్ష్మీపతిరావుగారు, శ్రీ యాళ్లబండి తాతారావుగారు, శ్రీ అక్కపెద్ది శ్రీరామాశర్మగారు మున్నగువారు.

వీరిలో శ్రీ రాజశేఖరుని లక్ష్మీపతిరావుగారి వద్ద విద్య నేర్చుకొన్న శిష్యులు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేకమైన స్కాలర్‌షిప్పులు పొందడం గమనార్హం. ఏదిఏమైనా ఈ విధమైన శిక్షణలో తయారైనప్పటికీ విద్యార్థులు వారివారి శక్తి సామర్థ్యాలను బట్టి కొందరు మాత్రమే ప్రతిభావంతులై ప్రజాభిమానాన్ని చూరగొన గలుగుతున్నారు

ఇంతటి విశిష్టమైన ఈ కళా సంపద నశించిపోకుండా, సహజ సౌందర్యానికి దూరం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికున్నది. ఒక దేశం యొక్క సంస్కృతి ఆ దేశంలో విలసిల్లిన కళలవల్లనే గుర్తింపబడుతుందని మరొక్కసారి పేర్కొనడం సముచితం. కనుక ఉదాత్తమైన ఈ ప్రక్రియా విశేషం శాశ్వతంగా నుండేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసికొనవలసియున్నది.

విశిష్టమైన ఈ కళను ఇతర శాఖలలో ఒకటిగా గుర్తించి, శిక్షణ యిస్తున్న సంస్థలు ప్రస్తుతం తిరుపతి ప్రభుత్వ సంగీత కళాశాల, విజయనగరం సంగీత కళాశాలలు మాత్రమే. కాని ఇక్కడ హరికథలకొక ప్రత్యేకమైన సిలబసులేదు. కనుకనే ఎవరి అభిరుచిననుసరించి వారు శిక్షణ యిస్తూ, శిష్యులను తయారు చేస్తున్నారు. తయారైన కళాకారులు కూడా ద్రవ్యదృష్టే తప్ప దివ్యదృష్టి లేనివారుగా వారివారి ఇష్టానుసారంగా కథా ప్రవచన సాగిస్తున్నారు.

అయితే ఇటీవలి కాలంలో పైన చెప్పిన లోటును భర్తీ చేస్తూ 1973 సంవత్సరములో తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వర పురం గ్రామంలో "సర్వారాయ ఎడ్యుకేషనల్ ట్రస్టు" నిర్వహణలో కేవలం హరికథలలో శిక్షణ నివ్వడం కొరకే హరికథా పాఠశాల ప్రారంభించబడి దినదిన ప్రవర్ధమానంగా కొనసాగుతూ వస్తున్నది. ఈ సుందర ఉద్యాన వనంలో వికసించిన సుకుమార సుమబాలలు తమ హరికథా సౌరభాన్ని కేవలం దేశభాషలో మాత్రమే గాక దేవభాషలో కూడా నాలుగువైపుల నలుమూలలా గుబాళింపచేస్తూ, పవిత్రమైన ఈ కళా వైశిష్ట్యంతో పాటు జాతీయ సమైక్యాన్ని కూడా చాటి చెప్పడానికి తీవ్రమైన కృషిసల్పుతున్నారు. అనుపమానమైన ఇట్టి ఈ సంస్థను స్థాపించి, హరికథాలోకానికే గర్వకారణంగా నిలిచిన శ్రీ సత్యనారాయణగారు సర్వదా అభినందనీయులు. హరికథకలోకం ఎల్లవేళలా వారికి కృతజ్ఞమై ఉంటుంది. ఒక ప్రత్యేకమైన పాఠ్యప్రణాళికను ఆధారం చేసుకొని యిక్కడ విద్యార్థినులకు శిక్షణ ఇవ్వబడుతున్నది. ఈ పాఠ్య ప్రణాళిక ననుసరించి ఇక్కడ తయారైన విద్యార్థినులు శిక్షణ పూర్తయిన పిదప లౌకిక ప్రపంచలో అడుగుపెట్టి కొంతమందివలె వింతవింత పోకడలకు అవకాశమివ్వక తాము పాఠశాలలో నేర్చిన సరణినే కొనసాగిస్తూ, ఆ రకమైన పురోభివృద్ధిని సాధించగలిగితే ఈ ప్రక్రియకు పూర్వ వైభవం తిరిగి తప్పకరాగలదని ఆశించవచ్చు.

ఈ సందర్భంలో కపిలేశ్వర పురం హరికథా పాఠశాలలో అనుసరింపబడుతున్న పాఠ్య ప్రణాళికలోకొన్ని మార్పులు చేయవలసి ఉన్నదని చెప్పడం సముచితం. పాఠ్య ప్రణాళికలో సూచింపబడిన హరికథల ఇతివృత్తాలన్నీ ఇంచుమించు పురాణ ప్రసిద్ధ గాథలే. కాని నేటి హరికథకు పరిధి చాలా విశాలమైనది. హరికథ సామాజిక ప్రయోజనాన్నీ, జాతీయ సమైక్యాన్నీ సాధించే ప్రబల సాధనంగా పేర్కొనబడుతున్న నేటి కాలంలో ఈ పాఠశాలలో శిక్షణ నిచ్చే కథల యొక్క ఇతి వృత్తాలలో కూడా మార్పు రావాలి. ఒక ప్రక్క ఇపుడున్న పురాణేతి వృత్తాలను బోధిస్తూ, వేరొకప్రక్క

స్వాతంత్ర్యోద్యమ కాలంలో అమూల్యములైన తమ అసువులను తృణప్రాయంగా అర్పించిన సీతారామరాజు, సుభాస్ చంద్రబోసు, ఝాన్సీరాణి, భగత్‌సింగు మున్నగు దేశభక్తుల అమర గాథలతో పాటు రాజారామమోహనరాయలు, గాంధీజీ, వివేకానందుడు మున్నగు మహనీయ నేతల జీవిత గాథలను ఆధారం చేసికొని సాంఘిక దురాచారాలపై ధ్వజమెత్తి సామాజికులలో నవచైతన్యాన్ని కలిగించగల మహత్తర సాధనాలుగా హరికథలు మలచబడాలి. అట్టి హరికథలకు కూడా ఇక్కడ శిక్షణ ఇవ్వడం ఎంతైనా అవసరం. ఈ విధమైన ఇతివృత్తాలను కూడా పాఠ్య ప్రణాళికలో పొందుపరచి హరికథా ప్రక్రియయొక్క పరిపూర్ణ ప్రయోజనాన్ని సాధించే విధంగా విద్యార్థినులను తయారు చేయడం ఉచితమని నా అభిప్రాయం.

ఇంచుమించుగా ఇదే అభిప్రాయాన్ని ప్రకటిస్తూ శ్రీ ప్రయాగ నరసింహ శాస్త్రిగారు కూడా "ఆదిలో ప్రేక్షకుల అభిరుచులు, నైతిక విలువలు పొందుపరచి సత్యం, ధర్మం, శీలం ప్రధాన లక్ష్యాలుగా కథాగానం చేసేవారు. హరికథకు జీవనాడి ప్రేక్షకులే కనుక కాలక్రమంలో యువతరంలో శృంగారం, వినోదం, హెచ్చుగా ఉండుటచేత హరిదాసులు తాము కంఠస్థంచేసిన కథావిధానానికి ఆనాటి దేశ పరిస్థితులు, స్థానిక వాతావరణం, ప్రేక్షకుల అభిరుచులు జోడించి రసవత్తరంగా కథాపరణి సాగించే అలవాటు బహుళ ప్రచారంలోనికి వచ్చింది. అయితే నేటి శాస్త్ర విజ్ఞానం గగనవీధులకు సైతం ప్రాకడంతో క్రొత్తపోకడలతో కథా సంవిధానము చేసి ఆధునాతన ప్రక్రియలు చూపి ప్రేక్షకుల మన్ననలను పొందడం అవసరం. అందువల్ల కేవలం పౌరాణిక గాథలే కాక అస్పృశ్యత, మద్యపానం, వరకట్నం, మున్నగు సాంఘిక దురాచారాలను రూపుమాపే ఇతివృత్తాలను, దేశ సమైక్యము మున్నగు అంశములనుగూడ తీసికొని ప్రేక్షకులకు విసుగు కలుగకుండ మధ్యమధ్య ఆధునాతన గేయములను గానం చేయుచు సామాజికులను రంజింపజేయడం ఎంతైనా అవసరం. తమ కథాగానాన్ని సమాజ వికాసానికి, నైతిక ప్రవర్తనకు ప్రచార సాధనంగా మార్చుకొని కథకులు ముందంజ వేయాలి"1 అనివారు పేర్కొన్నారు.

కనుక ఆనాటి దేశకాల పరిస్థితులను దృష్టి యందుంచుకొని, హరికథలో సక్రమమైన శిక్షణ ఇచ్చినచో ఈ ప్రక్రియ మరింతగా సామాజిక ప్రయోజనాన్ని సాధించగలదని చెప్పవచ్చును. అయితే సార్వజనీనకము, ధర్మ ప్రతిపాదకము, చతుర్విధ పురుషార్థ సాధనము, యశస్కరము, ఉపదేశ సహితము, సమ్యక్ జ్ఞాన

1. హా.మ.వి. నం. హరికథా ప్రక్రియలో క్రొత్తరీతులు పొందిక పు. 48

ప్రదము, సర్వశాస్త్ర సంపన్నము, సర్వశిల్ప ప్రవర్తకము [illegible] అగునట్టి హరికథా ప్రక్రియ సర్వదా సంప్రవర్ధమానమై, [illegible] కళాంగములకు దోహదకారి యగునట్లుగా దీని ఉనికికి, ఉన్నతికి [illegible] బాధ్యత ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులైన ప్రభుత్వ నిర్వాహకులపై కలదు. ప్రజా పాలక విషయంలో ప్రభుత్వానికి ఎట్టి బాధ్యత ఉన్నదో [illegible]. ఆధ్యాత్మిక దృష్టిని, సమత్వబుద్ధిని, విశాల హృదయాన్ని ప్రసాదించి, అంతులేని సామాజిక ప్రయోజనాన్ని సాధించ గల పరమ పవిత్రమైన ఈ మహత్తర కళ [illegible] కళా హృదయంతో, దూరదృష్టితో, క్రాంత దర్శిత్వంతో [illegible] బాధ్యతను కూడా స్వీకరించి కళయొక్క అభివృద్ధికి ఎనలేని కృషి ప్రభుత్వం చేయగలిగిన నాడు ఏ కళైనా శాశ్వతంగా నిలుస్తుంది.

"నృపధర్మేషు సర్వేషు కీర్త్యతే వ్య మహాఫలమ్ ప్రేక్షణీయ ప్రదానంతు సర్వదానేషు పూజ్యతే"1 సర్వదానములయందు ప్రేక్షణీయ (నాట్య ప్రయోగ) ప్రదానము ప్రశస్తమైనది. కావున నృప (ప్రభుత్వ) ధర్మములన్నింటి యందును ప్రేక్షణీయ ప్రదానము మహాఫలంగా కీర్తింపబడినది.

అవి నాటక ప్రక్రియను గురించి చెప్పబడినప్పటికీ సర్వోత్కృష్టమైన హరికథా ప్రక్రియకు కూడా ఇది అనువర్తిస్తున్నది కనుక ప్రభుత్వం ఈ హరికథా ప్రక్రియ విషయంలో తీసికొన వలసిన బాధ్యతలను గూర్చి మరొక్కసారి ప్రస్తావించడం సమంజసం.

---

1 భరతముని నాట్య శాస్త్రం - 36 వ అధ్యాయం.

ప్రభుత్వ కర్తవ్యం

"One must die as an artist to be reborn as a Yogi" అని చెప్పిన అరవిందుని సూక్తి కళాకారుని ఔన్నత్యాన్ని చాటుతుంది. కాని ఈ నాడు ఒక రకంగా కళలకు ప్రాచుర్యం తగ్గుతున్నదనే చెప్పాలి. కళాత్మ వెనుకంజవేయడం మనం గమనిస్తున్న విషయమే. తిరిగి దానిని చైతన్యవంతం చేయడం అందరి బాధ్యత. అందునా మానవాభ్యుదయాన్ని సంరక్షింపవలసిన భారాన్ని వహించిన నేటి పాలకులపై ఈ బాధ్యత మరెంతో అధికంగా ఉంటుంది.

నేటి మన దేశం అనేక సమస్యలకు ఆలవాలమై ఉంది. నిరక్షరాస్యత, అధిక జనాభా, ప్రాంతీయతత్వం, వర్గపోరాటాలు, కుల రాజకీయాలు – ఇత్యాది భయంకర సమస్యలతో సతమతమౌతూ వానినివారణ కొరకు అధికంగా ధనాన్ని వ్యయం చేస్తూ జాతీయ సమైక్యానికి కృషి సల్పుతున్నది.

కాని ఈనాటి ప్రభుత్వం జాతీయ సమైక్యం కోసం ఉపయోగించే ఇతర ప్రచార సాధనాలన్నింటికన్నా కళాకారుని ద్వారా జరిగే ప్రచారమే ఎక్కువ ఫలితాన్ని సాధిస్తుందని చెప్పడం అత్యుక్తి కాదు. అట్టి కళలకు తగిన ప్రోత్సాహమిచ్చి వానిని మరింతగా వినియోగించగలిగితే ఏ ప్రభుత్వమైనా సత్ఫలితాలను పొందగలుగుతుంది. అందునా అనేక కళల యొక్క సమాహార కళగా పేర్కొనబడిన హరికథా ప్రక్రియ ద్వారా జరిగే ప్రచారం సామాన్యమైనది కాదు. అనేక ఉదాహరణలతో, మూడు గంటలసేపు ఒక ఉదాత్త వ్యక్తి యొక్క జీవితాన్ని సామాజికులకు వినిపించే సందర్భంలో అతని ప్రతిపలుకు ప్రేక్షకుని సున్నిత హృదయాన్ని సుకుమారంగా తాకుతుంది. స్పందింపజేస్తుంది. అతనిలో నైతిక విలువలను పెంపొందింప జేస్తుంది. మానవ మనుగడకే ఒక అర్థాన్ని విడమరిచి చెబుతుంది. అట్టి ఉదాత్తమైన ఈ ప్రక్రియకు ప్రభుత్వపరమైన సహాయ సంపత్తులు తగిన విధంగా లభించడం లేదనేది అక్షర సత్యం. ఈ విషయాన్నే ప్రముఖులైన హరికథకులు హరికథలకు ప్రభుత్వం అందించవలసిన చేయూతను గూర్చి సహృదయంతో ఒక తీర్మాన రూపంలో వినయ పూర్వకంగా మనవి చేసుకున్నారు. వానిలో కొన్ని ముఖ్యమైనవి ఈ క్రింద పొందుపరచబడినవి.

1. ప్రముఖ హరికథా కేంద్రమైన కపిలేశ్వరపురం శ్రీ సర్వారాయ ఎడ్యుకేషనల్ ట్రస్టువారు నడిపించు హరికథా పాఠశాలకు అనుబంధ సంస్థలుగా హరికథా

గురుకులములు నిర్వహించుట.

2. పై అనుబంధ సంస్థలకు " శ్రీ నారాయణ దాస హరికథా పాఠశాల" అనిగాని లేదా హరికథా గురుకులమని గాని నామకరణము చేయాలి.

3. ఈ పాఠశాలలు సక్రమంగా నిర్వహింపబడి, అభివృద్ధి చెందుటకు అనుభవము కలిగిన హరికథకులను ప్రధానోపాధ్యాయులుగాను, సంగీతము, నాట్యము, సాహిత్యము మున్నగు శాఖలకు తగిన గురువులను తగిన వేతనములపై నియమించవలెను.

4. పై పాఠశాలలు నిర్వహింపబడుటకు తగు వసతి, శిక్షణావసరములకు ప్రక్క వాద్యములు, విద్యార్థులకు భోజన వసతి సౌకర్యములు ఏర్పరచి, సంగీత పరికరములు సమకూర్చవలెను.

5. సంగీత నాటక అకాడమీ వారి, సెంట్రల్ గవర్నమెంటు వారి స్కాలర్‌షిప్‌లు విద్యార్థులు పొందుటకు తగిన ఏర్పటు చేయవలెను.

6. సుప్రసిద్ధ హరికథకులచే దేవాలయములందు హరికథాగానములు విరివిగా ఏర్పటు చేయుచు హరికథా గురుకులము నందు యోగ్యతా పత్రములు పొందిన వారిచే కథా కాల క్షేపములు జరిపి, దేవాలయముల ఆదాయము ననుసరించి తగిన పారితోషకముల నిప్పించవలెను.

7. ప్రభుత్వ సంగీత కళాశాలలయందు, విశ్వవిద్యాలయముల యందును తప్పక హరికథా శాఖలను ఏర్పాటు చేసి, భక్తిజ్ఞాన వైరాగ్య ప్రబోధములను ప్రోత్సహించవలెను.

8. అశక్తులైన వృద్ధ కళాకారులకు పోషణ కల్పించి వృద్ధాప్యపు పెన్షను ఏర్పాటు చేయవలెను.

9. ఆంధ్రప్రదేశ్ హరికథాగాన అకాడమీని ఏర్పాటు చేయువలెనని ప్రభుత్వాన్ని ప్రార్థించుచున్నాము.

కథక మహాసభలో కపిలేశ్వరపురంలో 22-1-79 సంవత్సరములో కవికథకరత్న శ్రీమాన్ పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసుగారి అధ్యక్షతను సమావేశమైన సభ్యులందరూ ఏకగ్రీవంగా చేసిన తీర్మానాలు పైన పేర్కొన్న విషయాలు. నిజానికి ఈ తీర్మానాలు చేసిన వారు

సామాన్య కథకులు కారు. శ్రీ దీక్షిత దాసుగారితో పాటు కీ.శే. శ్రీపాతూరి మధుసూదన శాస్త్రిగారు, శ్రీ రాజశేఖరుని లక్ష్మీపతి రావుగారు, శ్రీ అమ్ముల విశ్వనాథంగారు, శ్రీ వీరగంధం వెంకట సుబ్బారావుగారు, శ్రీమతి రావుకమల కుమారి, శ్రీమతి కొలచిన ఇందిరాబాల మున్నగు ప్రసిద్ధ కళాకారులెందరో కలరు. వీరి కోరికలు చాలా చక్కగా ఉన్నవి. వీనిని పరిశీలించి, ప్రభుత్వం వారు సంగీత, సాహిత్య, నాట్యాది కళలకు ఏరకమైన ప్రోత్సాహాన్నివ్వగలుగుతున్నారో, ఈ మూడింటి సమాహార స్వరూపమైన హరికథకు కూడా అదే విధమైన ప్రోత్సాహాన్ని కలిగించి, ఈ మహత్తర కళను ఉన్నత శిఖరాలపై కెక్కించి ఆదరించగలరని ఆశించడం అత్యాశకాదు.

యూనివర్సిటీ పరీక్షలకు సంబంధించి డిగ్రీతరగతులలో సంగీతం యాన్సిలరీ సబ్జక్టుగా చాలా కాలం నుండి కొనసాగుతున్నది. తెలుగు, సంస్కృతాలు ప్రత్యేక భాషలుగా ఏనాటి నుండో ప్రోత్సహించబడుతూనే ఉన్నవి. నాట్యకళకు కూడా ఇతోధికమైన ప్రోత్సాహాన్నిచ్చి, ప్రభుత్వం వారు గుర్తింపు కలిగిస్తూన్నారు. మరి ఈ మూడు కళలను తనలో పొందు పరుచుకొని తౌర్యత్రిక కళగా అశేష ప్రజానీకము యొక్క ఆదరాభిమానాలను చూరగొంటున్న హరికథా ప్రక్రియకు ఇంతటి ఆదరణ ప్రభుత్వం నుండి లభించకపోవడం శోచనీయము.

సంగీతం వలెనే హరికథను కూడా విశ్వవిద్యాలయ పరిధిలో ఒక విషయంగా పరిచయం చేయగలిగితే చదువుకున్న వారిలో కూడా ఈ కళ పట్ల సరియైనఅవగాహన ఉంటుంది. అంతేగాక హరికథా పాఠశాలలు ప్రత్యేకంగా నిర్వహిస్తూ, సమర్థులైన కథకులను ఉపాధ్యాయులుగా నియమించినట్లయితే "ఏకక్రియా ద్వ్యర్థికరీబభూవ" అనట్లు అటు సమర్థులైన కథకులకు ఉపాధికల్పన, ఎక్కువ సంఖ్యలో చక్కని కథకులను తయారు చేయడం వంటివి సుసాధ్యం కాగలవు.

"మన దేశంలో వలె లలితకళల్ని ఇంత క్రమశిక్షణాత్మంగా, సమర్థవంతంగా, మానవజాతిని సంస్కరించి సముదాత్తపరచి, దైవ విశ్వాసాన్ని పెంపొందించేందుకు, జీవితంలో కళాత్మక దృష్టిని రూపొందించుటకు అనాది నుండి ఉపయోగించుకుంటున్న దేశం మరొకటిలేదు" 1 అని భారతావనిలో కళలకు గల ప్రోత్సాహం ప్రస్తుతించబడింది. అట్టి లలిత కళలలో ఉత్తమోత్తమంగా పేర్కొనబడిన ఈ హరికథా ప్రక్రియను కూడా సముచిత రీతిని ప్రోత్సహించి, ఆ కళనే నమ్ముకొని తమజీవిత కాలమంతా సేవచేసిన వృద్ధ కళాకారులను ఉపాధి కల్పన ద్వారా ఆదుకోవడమేగాక, ఈ ప్రక్రియను విస్తృత పరచి. ఈనాటి అనేక విషయాలలో ప్రచార సాధనాలకు కోట్లాది రూపాయలు ప్రభుత్వం వెచ్చిస్తున్న ఈ తరుణంలో అతి సులభంగా, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాన్ని

సాధించగల ఈ ప్రక్రియను ప్రోత్సహించవలసిన భాద్యత ప్రభుత్వానికెంతైనా ఉన్నది.

సాధారణంగా సమన్వయ సహకారాలు ఉన్నపుడే ఏ కళైనా సంపూర్ణంగా రాణిస్తుంది. ముఖ్యంగా లలిత కళలకు ఈ రకమైన సహకారం అత్యంత ఆవశ్యకం. కేవలం వ్యక్తులు, సంస్థలు మాత్రమేకాక ప్రభుత్వం వారుకూడా ఇట్టి కళలను గుర్తించి తగిన విధంగా చేయూత నిచ్చి ప్రోత్సహించగలిగిన నాడు కళలు సర్వతోముఖాభివృద్ధిని సాధించి, దేశ పురోభివృద్ధికి కారణం కాగలవని చెప్పడం అత్యుక్తి కాదు.

ఒకప్పుడు సంగీత నాటక అకాడమీ మన రాష్ట్రంలో సంగీత, నాటక, నృత్యకళా సంస్థలకు, కళాకారులకు తగిన చేయూతనిచ్చి, ఆయాకళల అభ్యున్నతికి ఇతోధికంగా తోడ్పడింది. అట్లే సాహిత్య అకాడమీ కవి పండితులను మిక్కిలిగా ప్రోత్సహిస్తుంది. అదే విధంగా లలితకళా అకాడమీ చిత్ర రచనాది లలిత కళలో కృషి చేసిన వారికి అండగా నిలిచి వారి పురోభివృద్ధికి కారణభూతమైనది. ఆనాటి సంగీత అకాడమీ కథాగాన కళాపరిషత్తును నిర్వహించి హరికథలకు విశేషమైన ప్రోత్సాహాన్నిచ్చింది. తాడేపల్లిగూడెంలో వైభవోపేతంగా జరిగిన హరికథా సెమినార్ల దృశ్యాన్ని ఈనాటికీ మరచిపోలేనంత ఉన్నతస్థితిలో నిర్వహించింది. అనేక మంది ఔత్సాహిక కళాకారులను మనస్ఫూర్తిగా సత్కరించింది. వృత్తి కళాకారుల నిజమైన బాధ్యతలను వారికి తెలిపి, హరికథల యొక్క ఉదాత్తతను ప్రచారం చేసింది.

దీని ఫలితంగా తరువాత కాలంలో ఉన్నతములైన చదువులు చదువుకున్న వారిలో కూడా చాలా మందికి ఈ కళపట్ల సదవగాహన ఏర్పడి, దీనిని స్వీకరించారు. నాటి సెమినార్లు నిర్వహించిన కాలంలో కంటె రెట్టింపు కళాకారులు ఈనాడు ఈ ప్రక్రియను స్వీకరించి, ప్రవచిస్తున్నారు. కాని ఆనాటి ప్రోత్సాహం ఈ కళకు ఈనాడు లేదు. నాటి సంగీత నాటక అకాడమీలు లేవు. హరికథకు సరియైన గుర్తింపు లేకపోవడం, ప్రభుత్వం నుండి ఏ విధమైన ప్రోత్సాహము లభించకపోవడమే ఈ కళ నానాటికీ దిగజారడానికి కారణమని చెప్పడం అసత్యం కాదు.

ఒకరకంగా మనరాష్ట్రంలో లలిత కళలకు విశేషమైన పద్ధతిలో సహాయ సంపత్తులను అందించడానికి పూనుకున్నది తెలుగు విశ్వవిద్యాలయం. జానపద కళారూపాలుగా చెప్పబడుతున్న హరికథలు, బుఱ్ఱకథలు మున్నగు ప్రక్రియా విశేషాలు ఈ విశ్వవిద్యాలయం ద్వారా గుర్తింపబడి ప్రోత్సహించబడతూ ఉండడం శుభసూచకమనే చెప్పవచ్చును.

ఈ తెలుగు విశ్వ విద్యాలయానికి కులపతిగారైన ఆచార్య శ్రీ దోణప్పగారు రచించిన "తెలుగు హరికథా సర్వస్వం" అత్యంత ఉన్నత ప్రమాణాలతో తీర్చి దిద్ధబడినది. హరికథలను గూర్చి, కథకులను గూర్చి వారు సేకరించనన్ని విషయాలు మరెక్కడా కానరావు. ఈ కళపట్ల అంతటి ఉదాత్త పురుషులకు ఒక సదవగాహన ఏర్పడడమే ఒక అదృష్టంగా భావించవచ్చును. వారి ఈ రచన హరికథా లోకానికే గర్వకారణం. ఉన్నత పదవిలో ఉండి, ఒక మంచి వ్యక్తిగా, సహృదయులుగా వారు ఈ కళకు ముందు ముందు ఇతోధికమైన సహకారాన్ని అందించగలరనే విశ్వాసం మిక్కిలి తక్కువ సమయంలో వారితో జరిపిన సంభాషణలో వ్యక్త పరిచారు. హరికథలకు ప్రస్తుత ప్రభుత్వం ఏరకమైన సహాయాన్ని అందిస్తున్నదన్న ప్రశ్నకు వారు సమాధానరూపంలో ఉత్సాహంగా పేర్కొన్న విషయాలను ఈ క్రింద పొందుపరచడం జరిగింది.

1. రాష్ట్రంలో మొత్తం అన్ని శాఖలలోను ఉన్నత కళాకారులలో సుమారు 300 మందిని తెలుగు విశ్వవిద్యాలయం నెలకు 150/- రూపాయల చొప్పున జీవన భృతినిస్తూ, ఆదుకుంటుంది. వారిలో సుమారు 30 మంది హరికథా కళాకారులే.

2.అదే విధంగా తెలుగు విశ్వవిద్యాలయం హరికథా రచయితలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో అత్యుత్తమ రచనకు రూ. 3000/- చొప్పున పారితోషికమిస్తూ రచయితలను ప్రోత్సహిస్తున్నది. ఇటీవలి కాలంలో శ్రీ రాజశేఖరుని లక్ష్మీపతిరావు గారి "మహారానా ప్రతాప సింహ" రచనకు ఈ బహుమతి లభించింది.

3.ప్రతి ఉగాది పర్వదినాన దేశంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన ప్రముఖ హరికథకులలో ఒక్కొక్కరిని సన్మానించడం తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న అపూర్వ కృషిలో ఒకటి. ఈ రకమైన సన్మానాలు గతంలో శ్రీ రాజశేఖరుని లక్ష్మీపతిరావుగారు, శ్రీ అమ్ముల విశ్వనాథంగారు మున్నగు ప్రముఖులకు జరిగినవి. ఈ సంవత్సరంలో ఉగాది రోజున గుంటూరు వాస్తవ్యులు ప్రసిద్ధ హరికథకులు శ్రీ కోట సచ్చిదానంత శాస్త్రిగారికి ఈ సన్మానం జరుగుతున్నది.

4.రసజ్ఞులు, విషయ పరిజ్ఞానం కలిగిన కొందరు కళాకారులను ఆంధ్రదేశం నలుమూలలకు పంపించి, సమర్థులైన హరికథకులలో 100 మందిని ఎంపిక చేసి,

వారిచేత హైదరాబాదు, తిరుపతి, రాజమండ్రి మున్నగు ప్రదేశాలలో పోటీలు నిర్వహించి, అందు విజేతలలో 12 మందికి సన్మానాలు జరిపి, మరి 8 మందికి చిత్తూరు జిల్లా మదన పల్లిలో హరికథ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, శిక్షణ యిప్పించే ప్రయత్నాలు జరుగుతున్నవి.

5. సీనియర్ హరికథకుల్లో సుమారు 50 మంది కథకులను ఎంపిక చేసి, వారిలో ఒక్కొక్కరి చేత 1గంట సుమారు హరికథలు చెప్పించి, వీడియో తీసి, ఆ కథలను సమయానుకూలంగా వినియోగించుకొనే ఏర్పట్లు తెలుగు విశ్వవిద్యాయలయం చేస్తున్నది. వీరిలో శ్రీ అమ్ముల విశ్వనాథం భాగవతార్, శ్రీ రాజశేఖరుని లక్ష్మీపతి భాగవతార్, శ్రీ వీరగంధం వెంకట సుబ్బారావు భాగవతార్, శ్రీ బోడేపూడి వెంకటేశ్వర భాగవతార్, శ్రీ బోడావుల సీతారామయ్య చౌదరి భాగవతార్ మున్నగు కళాకారులు పేర్కొన దగినవారు.

6. హరికథను ఒక పాఠ్యాంశంగా చేసి, డిగ్రీ స్థాయిలో పరిచయం చేయాలనే ఆలోచన తెలుగు విశ్వవిద్యాలయానికున్నది. ఆరకంగా చేయగలిగితే చదువుకుంటున్న వారిలో కూడా ఈ కళపట్ల సదవగాహన కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

7. లలిత కళా పీఠము అనే పేరుతో ఒక సంస్థను స్థాపించి, లలిత కళలుగా చెప్పబడే వానినన్నింనీ అమితంగా ప్రోత్సహించే ఏర్పాటు ఈ విశ్వవిద్యాలయం చేపట్టనున్నది.

8. కొన్ని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో సమర్థులైన హరికథకులచేత ప్రదర్శనలిప్పించి రూ.1116/- లతో వారిని సత్కరించడం జరుగుతున్నది"1

నేటి ప్రభుత్వం హరికథలకు, కథకులకు తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా అందిస్తున్న అందించదలచిన ప్రణాళికలు హరికథా లోకం ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉన్నదని చెప్పడానికి చక్కని నిదర్శనలు. అన్నింటి కంటే ముఖ్యమైన విషయం హరికథను పాఠ్యాంశంగా విశ్వవిద్యాలయం స్థాయిలో డిగ్రీ తరగతులలో ప్రవేశపెట్టనున్నారను అంశం. చక్కని ఈ ఆలోచన విశ్వవిద్యాలయం వారికి రావడం హరికథకులకు శుభ ఘడియలు వచ్చాయని చెప్పడానికి ఒక చక్కని ఉదాహరణ.

హరికథకులకు బాసటగా నిలిచిన ఆచార్య శ్రీ దోణప్పగారి ఆధ్వర్యంలో

---

1. ప్రత్యేక సంభాషణ - 5.4.89 హైదరాబాదు తెలుగు విశ్వవిద్యాలయము కులపతి కార్యాలయం.

ప్రభుత్వం హరికథా ప్రక్రియను ఒక మహోదాత్త ప్రక్రియగా గుర్తించి, దానికి తగిన ప్రోత్సాహాన్నివ్వడమేగాక నేటి భారతదేశంలోని అనేక సమస్యలకు తరుణోపాయాన్ని చూపే ఉన్నత ప్రచార సాధనంగా దీనిని ఉపయోగపరుచుకొని, సామాజిక ప్రయోజనాన్ని, జాతీయ సమైక్యాన్ని తప్పక సాధించగలదని మనసారా ఆశిద్దాం.

-oOo-

ఉపసంహారం

సమాజ శ్రేయస్కరము, సకల జనాకర్షకము, సరస భరితము, ఏకపాత్రాశ్రయమునైనది హరికథ. ఈ హరికథా గాన కళ అతి విశిష్ట వినూత్న ప్రక్రియగా, తౌర్యత్రిక కళగా పలువురిచే ప్రస్తుతింపబడినది. సంగీతము, సాహిత్యము, నాట్యము మున్నగు లలితకళల సమాహార పరిణామ రూప కళా విశేషమిది. గానలోలుని కరగించు సంగీతముతోను రసలోలుపహృదయుల నానంద పరచు సాహిత్యముతోను, తాండవలోలుని రంజింపజేయు నాట్య కళతోను భాసిల్లు భగవత్కథాగాన సంవిధానమే హరికథ.

యుగయుగాల నుండి తరతరాలుగా మానవ కోటికి భక్తిభావ ప్రభోదకంగా, ప్రచారితమౌతున్న ఆధ్యాత్మిక లలిత కళాదీప్తి ఈ ప్రక్రియ. ఇది ఒక వైజ్ఞానిక నిక్షేపం. హావభావ ప్రదర్శనానుగుణంగా ఆడిపాడుటకు ఒక నాట్య కళాదర్శ సునిష్ఠిత సంగీత సాహిత్య సమ్మేళనంగా వేనోళ్ల కొనియాడబడిన విశిష్ట ప్రక్రియా విశేషం ఈ హరికథా కళా స్వరూపం.

తౌర్యత్రికంగా తన ప్రతిభను చాటుకుంటున్న ఈ హరికథా కథనం అత్యంత బాధ్యతా యుతమై, అవధానధిషణైక సాధ్యమై, సమయోచిత విశిష్ట విజ్ఞాన విలసితమై బహుముఖ పాండితీ ప్రాశస్త్యానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక నిండు కళ.

చదువుల తల్లి స్తనద్వయంగా చెప్పబడే సంగీత సాహిత్యాల కిందు విశేష ప్రాధాన్యం కలదు. అంతేకాక కథకుడు తాళ గతుల ననుసరించి వివిధ భంగిమలతో లలితంగా, రసభావ స్ఫోరకంగా చరణ విన్యాస మొనర్చుచు సభ్యజన మనోరంజనం గావిస్తాడు. కనుక హరికథలో సంగీత సాహిత్యాలతో నాట్యం కూడా సమ ప్రాధాన్యం కలిగియున్నది.

దీనిని బట్టి సర్వజనాహ్లాదంగా, నృత్యవాద్యగీత సమ్మేళనంతో, మధుర గానంతో, మనోహరంగా ఆధ్యాత్మిక, ధార్మిక, నైతిక, సాంఘిక, విషయ ప్రవచనములచే ప్రచార మొనర్చుటకు, తద్వారా సామాజిక, జాతీయ, ప్రయోజనాలను సాధించుటకు అఖండ ప్రజ్ఞాబల సంపన్నమగు ప్రక్రియా రూపమే హరికథ అని చెప్పడం సమంజసం.

జాతిని తీర్చిదిద్ది, ధర్మరక్షణ కలిగించగల మాహాత్మ్యప్రస్ఫష్టమైన ఏకైక కళాసాధనం

హరికథ. హరికథాగానకళ హరిగుణ గానమొనర్చుటకే గాక, దేశాభ్యుదయానికీ, సంఘ సంస్కృతికిని సహాయ కారిగా కూడా అభివర్ణించబడినది. హరికథ భగవద్భక్తి ప్రబోధితమేకాదు. దేశభక్తి ప్రపూరితమైనది కూడా. ప్రజా జీవితాన్ని చైతన్యవంతంచేసి సాంఘిక దురాచారాలనణచి, సామాజిక ప్రయోజనాన్ని సాధించగల మహత్తర సాధనమిది.

"కథాగానం కేవలం రసానుభూతి కొఱకు ఉద్దేశింపబడలేదు. మనోహరమైన కావ్యకల్పనలనేగాక భగవత్‌స్తుతి సంబంధితమైనట్టివి, సచ్ఛీల సంప్రదాయములను పోషించునట్టివి అయిన ఇతివృత్తములనే కథాగాన వస్తువులుగా కథకుడు ఎన్నుకోవాలి"1అని చెప్పిన గ్రీకు దార్శనికుడైన ప్లాటో మాటలు అక్షరాలా పాటింపబడినచో ఈ ప్రక్రియ ఉన్నతోన్నతమైన ప్రమాణాలతో అత్యున్నత స్థానాన్ని పొందగలదని చెప్పడంలో ఎంతైనా వాస్తవముంది.

దేశకాల పాత్రలననుసరించి, మూలమునకు భిన్నం కాకుండా కథా సందర్భమున ఆయా కాలములందలి సాంఘిక రాజకీయ పరిస్థితులను చొప్పించి, లౌకిక ప్రజ్ఞా సమయస్ఫూర్తి, సభ్యతాసభ్యతల పరిశీలన కలిగి కథకుడు ప్రవచనం సాగిస్తాడు. కనుక ఇది సాధించినంతగా జాతీయ సమైక్యం మరొక ప్రక్రియ సాధించలేదని చెప్పడం ఎంతైనా సమంజసం.

ఒకనాడు మత సంరక్షణమే ప్రధాన లక్ష్యంగా హరికథ ప్రక్రియ ప్రవచింపబడింది. కాలక్రమంలో సందర్భాను సారంగా పురాణ గాథలనేగాక రాణాప్రతాప్, శివాజీ, బాపూజీ, మున్నగు దేశ భక్తి, రాజకీయ స్ఫూర్తి కలిగించే కథలను చెబుతూ, కడకునేడు కుటుంబ సంక్షేమం, వయోజనవిద్య, అంటరానితనం నిర్మూలన మున్నగు అనేక అంశాలతో ప్రచార సాధనంగా ఉపయోగపరచుకుంటూ, ఈ కళను ప్రభుత్వమే ధర్మపీఠంగా మార్చి వినియోగిస్తున్నది. తిరుమల తిరుపతి దేవస్థానం వారు హిందూమత ధర్మ పరిరక్షణకై పెద్దసంఖ్యలో ఉద్దండ పండితులగు హరికథకులను నియమించి, దేశవ్యాప్తంగా మత ప్రచారం చేస్తున్నారు. ప్రజ్ఞావంతులైన కథకులు తాము చెప్పే పురాణ గాథల్లో నేటి రాజకీయ, సాంఘిక, సంస్కరణలను, ప్రవేశపెట్టి ప్రజల్లో సామాజిక స్పృహను కలిగిస్తున్నారు. కనుక ఈ ప్రక్రియా విశేషం సామాజిక చైతన్యాన్ని కలిగించడంలో ప్రబల సాధనంగా పేర్కొనవచ్చును.

---

1. నాట్యకళ 1969 జూన్, పుట 7.

బహుముఖ ప్రజ్ఞా పాటవాదులతో హరికథకుడిచ్చే సందేశం ఆబాలగోపాలాన్ని చైతన్య వంతులను చేసి, ఆధ్యాత్మిక, లౌకిక, సంస్కృతులను ప్రసాదిస్తుంది. సంఘాన్ని, సంఘ నియమాలను, సామాజిక పరిస్థితులను దర్పణంలోవలె ప్రతిబింబింపజేస్తూ, ఈ ప్రక్రియ అడుగడుగునా ఉపమానోపమేయాలతో, జాతీయోక్తులతో జాతిని తట్టిలేపుతుంది. సమాజాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుంది. ఈ కళ యొక్క ప్రధాన ధ్యేయం సామాజిక ప్రయోజనమే. విశాల దృక్పథంతో పరిశీలిస్తే హరికథా ప్రక్రియ ఎంతటి సామాజిక ప్రయోజనాలను సాధించగలదో విజ్ఞులందరికిని స్పష్టపడుతుంది.

-0 మంగళమ్ 0-